ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము, జూలై 29, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- VI సంబరు --4

శక సంవత్సరము - 1926, శ్రావణం - 7

THURSDAY, THE 29th JULY, 2004

12 L.A. I (II) S. VOL-- VI No. - 4

7 - Sravan , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ప్రధాన అధికారులు

సభాపతి	ఃఃః

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ శాసనసభ)

(మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై ఎనిమిదవ రోజు)

గురువారము, జూలై **29, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

29-7-2004

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రకటన
4. సంతాప ప్రతిపాదన

   ఆంధ్రప్రదేశ్ మాజీ శసన సభ్యులు శ్రీ జి. కృష్ణం నాయుడు గారి మృతి పట్ల
5. సభా సమక్షములో ఉంచిన పత్రములు
6. ప్రకటన

   400 కె.వి. టవర్సు పై సభా సంఘం నివేదిక సమర్పణ
7. ప్రభుత్వ బిల్లులు

   1. 2004, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు
   2. 2004, ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు
   3. 2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినవి)
8. ప్రభుత్వ బిల్లులు

   1. 2004, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు
   2. 2004, ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు
   3. 2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ) బిల్లు

   (ఆమోదించబడినవి)
9. ప్రభుత్వ బిల్లు

   2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ప్రవేశపెట్టబడినది)
10. 2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు పై చర్చ
11. ప్రభుత్వ బిల్లు

    2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఆమోదించబడినది)
12. పన్నెండవ శాసనసభ మొదటి సమావేశ కాలంలోని రెండవ సమావేశపు గణాంక వివరములు

సభా కార్యక్రమము

MR.SPEAKER: I have received two notices of Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddygaru regarding the need to take necessary steps to uplift the handloom workers whose condition is pathetic is disallowed.

Adjournment Motion given notice of by Sri Komireddi Ramulugaru regarding need to make Metaplly a Revenue Division with R.D.O., D.S.P. Sub-Court is also disallowed.

Now, we go to the Question Hour.

Question No.528 is postponed at the request of the Minister. Question No.661 is postponed at the request of the Member. Question No.262 is postponed at the request of the Minister.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో రోడ్లను వెడల్పు చేయుట

ప్రశ్న నెం.226(497)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాఃు

ఎ) వేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ పరిసితుల దృష్ట్యా హిమాయత్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గంలోని రోడ్లను వెడల్పు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?
బి) అయితే, ఈ రోడ్లను ఎప్పటిలోగా వెడల్పు చేస్తారు?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ఃు

ఎ) అవునండీ.
బి) రోడ్లను వెడల్పు చేసే పని సుమారు 2006 నాటికి పూర్తవుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి ఃు అధ్యక్షా, ఈ రోజు హైదరాబాద్ నగరంలో రోడ్లు వెడల్పుకి సంబంధించి సరైనటువంటి విధానం ప్రభుత్వం రూపొందించడం లేదు. రూపొందించినప్పటికీ అవి సకాలంలో పూర్తి కావడం లేదు. రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమంనకు సరైనటువంటి కార్యాచరణ ప్రణాళిక లేకుండా, మాస్టర్ ప్లాన్ పాటించడం లేదు. ఒక వైపు రోడ్లు వెడల్పు చేస్తుంటే మరొక వైపు రోడ్లు వెడల్పు చేసిన ప్రాంతాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా? రోడ్లు వెడల్పు చేసిన తరువాత కూడా ఆ యొక్క రోడ్లను ఉపయోగించుకోవడం లేదు. అనేక ప్రాంతాలలో రోడ్లను వెడల్పు చేస్తున్నాము. మధ్య,మధ్యలో ఒక్కో బిల్డింగ్ కోర్టు స్టే ద్వారా ఆగిపోతుంది. ఒక్కొక్క రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం 10,15 సంవత్సరాలు జరుగుతుంది. రోడ్లను వెడల్పు చేసినప్పటికీ, భవనాలు కూల్చివేసినప్పటికీ కూడా అవి ఉపయోగం లేకుండా పోతుంది. అయితే రోడ్లను వెడల్పు చేసిన ప్రాంతాలలో కొత్తగా హాకర్స్ వచ్చేస్తున్నారు. షాపుల వాళ్ల ముందు ఇంకా ముందుకు ఎక్సెండ్ చేసి ముందుకు జరుగుతున్నారు. షాపుల వాళ్లు పెద్దయెత్తున ఆక్రమించుకుంటున్నారు. అదే విధంగా ఈ రోజున రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమంలో వివిధ షాపర్స్, వివిధ డిపార్టుమెంట్స్ మధ్య అసలు కోఆర్డినేషన్ లేదు. రోడ్లను వెడల్పు చేసిన తరువాత రోడ్ల మధ్యనే విద్యుత్ స్తంభాలు వుంటాయి. వాటిని తీసేసే వాళ్లు దిక్కులేరు. చెట్లు వుంటాయి. ఆ చెట్లను కొట్టడానికి ఎవరు పర్మిషన్ ఇవ్వాలా, ఎవరి చెట్టు కొట్టెయ్యాలా, దాని గురించి అర్థం కావడం లేదు. టెలిఫోన్ స్తంభాలు వుంటాయి. రోడ్లను వెడల్పు చేసినప్పటికీ కూడా రోడ్ల మధ్య వున్న టెలిఫోన్ స్తంభాలను సంవత్సరాల తరబడి తీసేటటువంటి పరిస్థితి లేదు. ట్రాఫిక్ డివైడర్స్ వుంటాయి.

రోడ్డును డివైడ్ చేసి, ట్రాఫిక్‌ను పక్కకు షిఫ్ట్ చేసి, రోడ్డు మధ్యలో వేయడం కోసం ట్రాఫిక్ డివైడర్స్ అలాగే వుంటున్నాయి. ఆర్.టి.సి. బస్ షెల్టర్స్ రోడ్లను డివైడ్ చేసినప్పటికీ కూడా ఆ రకంగానే వుంటున్నాయి. ఇంకా అనేక రకాలు అడ్డంకులు వుంటున్నాయి. కార్పోరేషన్‌కి, వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ లేదు. ప్రధానంగా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్, మునిసిపల్ కార్పోరేషన్, టెలిఫోన్ డిపార్టుమెంట్, ట్రాఫిక్ పోలీసుల మధ్య సరైన కోఆర్డినేషన్ లేదు. కొన్ని ప్రముఖ నగరాలలో రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమంనకు గాని, ట్రాఫిక్‌కు సంబంధించి గాని అర్బన్ మెట్రో ట్రాన్సిట్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మన హైదరాబాద్ నగరంలో కూడా ఆ రకమైన అథారిటీని ఏర్పాటు చేసి రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమం చేస్తే బాగుంటుందని చెప్పి కోరుతున్నాను. జనం విపరీతంగా వున్న ప్రాంతాలలో ఒక ప్రక్క రోడ్డు వెడల్పు చేస్తున్నాము, మరొక ప్రక్క మాల్స్‌కు, స్కూల్స్‌కు పెద్దయెత్తున అక్కడ రోడ్లు వెడల్పు చేస్తున్నాము. అక్కడ పార్కింగ్ కెపాసిటీ వుండదు. పార్కింగ్ ప్లేస్ వుండదు. రోడ్లు వెడల్పు చేస్తున్న ప్రాంతాలలోనే ఆ స్కూల్స్‌కి సంబంధించి పార్కింగ్ చేస్తున్నారు. విద్యార్థులు స్కూల్స్‌కి వెళ్లే టైంలో, ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్లే టైంలో ఆ రోడ్ల మీద వెళ్లాలంటే సుమారు ఒకటి, రెండు గంటల ముందు ప్లాన్ చేసుకొని వెళ్లవలసి వుంటుంది. నా నియోజక వర్గం హిమాయత్‌నగర్‌లోని రోడ్డు గత 15 సంవత్సరాలుగా వెడల్పు చేస్తున్నప్పటికీ ఇంకా పూర్తి కావడం లేదు. ప్రభుత్వం రోడ్లను వెడల్పు చేసేటప్పుడు ఏవైతే బిల్డింగ్‌లను అక్కుపై చేస్తుందో, ప్రభుత్వం తరపున ఎవరైనా Caveat file చేస్తున్నారా? చాలామంది కోర్టు నుండి స్టే తెచ్చుకొని వేస్తున్నారు. ప్రభుత్వం తరపున Caveat file చెయ్యడం లేదు. అదనపు అంతస్తులకు ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. చాలా మంది మేము ఇక్కడ నిర్మించుకోము, బయట ఇవ్వండి, మేము ఇక్కడ ప్రభుత్వానికి వదలి వేస్తామంటే ఇవ్వడం లేదు. హైదరాబాద్ నగరంలోని నా నియోజక వర్గమైన హిమాయత్ నగర్‌కు ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే సంవత్సరానికి రెండు కిలోమీటర్లు కూడా పూర్తి కావడం లేదు. మొత్తం హైదరాబాద్ కార్పోరేషన్‌కి రోడ్ల వెడల్పుకి సంబంధించి బడ్జెట్ సంవత్సరానికి 10,15 కోట్లు కేటాయిస్తుంది. కాబట్టి ఈ విషయం కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. ట్రాఫిక్ పాలసీకి సంబంధించి వన్‌వే ఎవరు చెయ్యాలి? రోడ్ల వెడల్పు ఎవరు చెయ్యాలి? అసలు కమర్షియల్ ఏరియా ఏమిటి? రెసిడెన్షియల్ ఏరియా ఏమిటి? ఈ రోజున అపార్ట్‌మెంట్స్ విపరీతంగా కడుతున్నారు. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ కడుతున్నారు, కమర్షియల్ ఏరియాలో రెసిడెన్షియల్ కడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వద్ద దానికి సంబంధించినటువంటి ప్లాన్ లేదు. హైదరాబాద్‌లో ఆర్ అండ్ బి., రోడ్లు వున్నాయి. అదే విధంగా మునిసిపల్ కార్పోరేషన్ రోడ్లు వున్నాయి. హుడా రోడ్లు కూడా కొన్ని వున్నాయి. వీరందరి మధ్య ఏ రకమైనటువంటి కోఆర్డినేషన్ లేదు. రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోడ్ల మీద చిన్న చిన్న గుళ్లు వుంటున్నాయి. చిన్న చిన్న దర్గాలు వుంటున్నాయి. ప్రభుత్వం ఆ వర్గాలందరినీ కూర్చోబెట్టి వారందరికీ ఆమోదయోగ్యముగా వాటిని షిఫ్ట్ చేయవలసిన అవసరం వుంది. అవి కూడా షిఫ్ట్ చెయ్యడం లేదు. దానికి ఏమైనా ప్లాన్ చేశారా? రోడ్లను వెడల్పు చేసేటప్పుడు చాలా ప్రాంతాలలో 20,30,50 ఇళ్లు వుంటాయి. కనీసం వారితో కూడా ముందు మాట్లాడడం లేదు. వారితో ముందు మాట్లాడి మీకు ఇంత డబ్బులు ఇస్తాము, లేకపోతే ఇంత స్లింత్ ఏరియా కట్టుకోడానికి ఇస్తామని చెప్పే విధంగా కోఆర్డినేషన్ చెయ్యడం లేదు. కాబట్టి మీ దృష్టికి తీసుకు వచ్చేది ఏమిటంటే హైదరాబాద్ నగరం ఈ రోజున కాంక్రీట్ జంగిల్‌గా మారిపోతుంది. కాబట్టి హైదరాబాద్ నగరంను రక్షించడం కొరకు రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమానికి కార్పోరేషన్ డబ్బులు ఇస్తుంది. ప్రభుత్వ పరంగా కూడా ఈ రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమానికి ఏమైనా డబ్బులు ఇవ్వబోతున్నారా?

ఉ.8.40

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు ప్రశ్నలు వేశారు కాని అవి ప్రశ్నల లాగ లేవు పెద్ద ఉపాన్యాసంలా ఉంది. ఇవన్నీ గుర్తుంచుకొని ఆయనకు సమాధానం చెప్పడానికి కొంచం ఇబ్బందికరం. ఆయన ఒక దాని తరువాత ఒకటి అడిగుంటే బాగుండేది. మేము ప్రభుత్వం ద్వారా 1998-99వ సంవత్సరంలో వారి నియోజక వర్గంలో దాదాపు 8 రోడ్లు వెడల్పు చేయడానికి కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించాము. దీనిలో మూడు రోడ్లు పూర్తి అయ్యాయి. వాటి కోసం 1.50 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. తరువాత మళ్లీ 5 రోడ్లు టేకప్ చేశాం. వాటి పని కూడా ప్రరంభం అయ్యింది. వాటి కోసం 7 కోట్ల 52 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది, ఆ డబ్బుని వినియోగిస్తున్నాం. అయితే, ఇవి జరగాలంటే కొంత ప్రాసెస్‌లో జరగాలి. భూమి యజమానులు వారంతట వారు వచ్చి వెడల్పు చేసుకోండి, ఇళ్లు పడగొట్టండని ఇచ్చే పరిస్థితి లేదు. ఆ విషయం గౌరవసభ్యులకి తెలుసు. వారు కోర్టుకి వెళ్లడం, లిటిగేషన్ క్రియేట్ చెయ్యడం ఆ తరువాత మేము కోర్టుకి వెళ్లడం అవన్నీ సరిచేసుకోడానికి కొంత టైం పడుతుంది. అదే విధంగా ట్రాన్స్‌కో, టెలిఫోన్, టి.నిలకు సంబంధించిన కేబుల్ స్థంబాల లైన్లు అడ్డురావడం జరుగుతుంది. అవన్నీ తొలగించాలంటే it will take some time. ఆయా డిపార్ట్‌మెంట్లకు తెలియజేయాలి. డిపార్ట్‌మెంట్ వారు రావాలి, దానికి తగిన కార్యక్రమాలు తీసుకోవాలి, అవి తొలగించాలంటే ఒక మాటతో అయ్యేది కాదు. రెండవది, కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ విధమైన అభ్యంతరాలు చాలా జరుగుతున్నాయి, మళ్లీ వెళ్లి వాళ్లు ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. అవి రొటీన్‌గా జరుగుతుంటాయి, మేము కూడా టాస్క్‌ఫోర్స్‌ని యం.సి.హెచ్‌లో ఏర్పాటు చేయాలని ఆలోచించాం, సి.యం గారికి రాసాము. వారి నుండి ఆదేశాలు రాగానే టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేసి ఇలాంటి అభ్యంతరాలను తొలగించడానికి మా అంతట మేము ఏజెంట్స్ ద్వారా ప్రయత్నం చేస్తాము. మేము ప్రారంభించినటువంటి కార్యక్రమాలు చాలా తొందరగా చేయాలనే anxiety ప్రభుత్వానికి ఉంది. మేము కూడా చేస్తున్నాము. త్వరలోనే మిగతా 5 రోడ్లు కూడా పూర్తి చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి(ఖైరతాబాద్): అధ్యక్షా, హిమాయత్ నగర్ నియోజక వర్గంలో రోడ్ వైడెనింగ్ గురించి, హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ గురించి సభ్యులు అడగడం జరిగింది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ బాగా పెరిగిపోయిన సంగతి తమకు తెలుసు. సెక్రటేరియేట్ నుండి ఎర్రగడ్డకు వెళ్లాలంటే గంట, గంటన్నర పడుతుంది. ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విధంగా రద్దీ ఉంటుంటే మళ్లీ పంజాగుట్ట చౌరస్తాలో మల్టీప్లెక్స్ థియేటర్‌కి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా పంజాగుట్ట గోల్డ్ స్పాట్ దగ్గర వితవుట్ పర్మిషన్ పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్ ఏడు ఫ్లోర్లు కడుతున్నారు. వీటి వల్ల ట్రాఫిక్ మరింత పెరుగుతుంది. చిన్న చిన్న ఇళ్లు కడితే మాత్రం మున్సిపల్ డిపార్ట్‌మెంట్ వాళ్లు అన్ ఆథరైస్డ్‌గా కూలగొట్టడం, చర్యలు తీసుకోడం జరుగుతుంది. పెద్ద బిల్డింగ్స్ కడుతుంటే మాత్రం ఎలా ఊరుకుంటున్నారు? వారి మీద ఏ చర్యలు తీసుకున్నారు? ట్రాఫిక్ రద్దీ కొరకు ఢిల్లీలో మెట్రో ట్రెయిన్ సిస్టమ్ ఏ విధంగా ఉందో ఆ విధంగా మెట్రో ట్రెయిన్ సిస్టమ్ ఇంట్రొడ్యూస్ చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, the Old city has been always neglected. I would like to know from the Hon'ble Minister as to the number of road widenings taken up. Always old city is being neglected.

MR.SPEAKER: The question pertains to road widening in Himayatnagar. If the Minister has the information, he will pass it on. Otherwise, you cannot really force the Minister.

SRI AKBARUDDIN OWAISI: I would like to know as to what are the proposals for the road widening for the old city. As far as my knowledge goes, in the year 1986, one road widening from famous road, it is supposed to be widened from Charminar to Falaknuma was taken up. Even after so many years, the project has not yet been completed. 24 roads were identified to be widened in the old city out of which four were taken up and only one was completed. Remaining three roads were taken up but they could not be completed. Sir, 18 road widenings are pending. For instance, the road widening from Khilwat to High Court is pending for the last 15 years. We would like to know as to when the works would be taken up. Sir, road widenings from Noble Talkies to Mehdipatnam, Saidabad to Chandrayanagutta cross roads, Salarjung bridge to Haribowli are all pending. Road widenings are taken up in parts in new city. But not a single road widening is taken up in the old city. Just now my Hon'ble friend Kishan Reddy was mentioning about removing of dargas and mandirs. Sir, dargas and mosques which come under road widening cannot be removed. If he is willing, he can remove mandirs. I am making it very clear that dargas and mosques cannot be removed from the places where they are. I would like to know as to whether there is any proposal for the same. If the Hon'ble Minister does not have the information right now, I request him to call for a meeting with the M.L.As. of Old City. We request the Hon'ble Minister to take up few road widenings in the old city also. Sir, whatever development has come up in the last nine to ten years, it is only in the new city. Old city is always being neglected. Not even a single fly over is there in the old city. Not even a single park or playground is developed.

SRI K.RANGA RAO: As our Hon'ble Speaker said, it is a separate question. But if the Hon'ble Member puts a separate question, I will give the entire information. 52 works are in progress in the old city. Quli Qutub Shah Urban Development Authority is looking after the developmental activities. The Hon'ble Member can put a separate question in the next Session. I will give the entire information. అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ పి. జనార్థన రెడ్డి గారు చెప్పినట్లు పర్మిషన్ లేకుండా కూడా కట్టడాలు జరుగుతున్నాయి. ఇవి రొటీన్‌గా జరుగుతున్నాయి. పర్మిషన్ లేకుండా కట్టిన కట్టడాలు మాత్రం తప్పకుండా మా డిపార్ట్‌మెంట్ కూల్చి వేస్తుందని మనవి చేస్తున్నాను. వారు ఇంకా కొన్ని విషయాలు అడిగారు. భవిష్యత్‌లో తప్పకుండా రోడ్ వైడెనింగ్‌కి, ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి ఒక అథారిటీని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. తప్పకుండా అథారిటీని కాన్స్‌టిట్యూట్ చేస్తాం. అదే విధంగా మెట్రో ట్రెయిన్స్ విషయం కూడా పరిశీలనలో ఉంది. మొత్తం మీద we have already started. కొన్ని ప్లాన్స్ ఆలోచిస్తున్నాం. ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అన్నీ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఉ. 8.50

ఇప్పుడు గల ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యడానికి, ఏజెన్సీని క్రియేట్ చెయ్యడానికి ఆలోచిస్తున్నాము. దానిని త్వరలో ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కంట్రోల్ చేస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, భవనాలు కట్టిన తరువాత కూలగొడుతున్నాము పర్మిషన్ లేకపోతే అంటున్నారు. అసలు కట్టడానికి ఎందుకు అనుమతించాలి? మునిసిపల్ ఉద్యోగులు, బిల్డర్స్ నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని పర్మిషన్ ఇస్తారు. ఎవరైనా కంప్లయింట్ చేస్తే, కూలగొడుతున్నారు. కట్టకముందే, అనుమతి లేని వాటిని కట్టకుండా చెయ్యాలి. లేఅవుట్ మునిసిపల్ డిపార్ట్‌మెంట్‌లో ఇస్తారు. దానిని అధిగమించి

ఎందుకు కట్టడాలు నిర్మిస్తున్నారు? మా నియోజక వర్గం, హిమయత్‌సగర్‌లో మెయిన్ రోడ్డు మీద ఒక కమర్షియల్ కాంప్లెక్స్‌లోని విద్యాసంస్థలో 1000, 1500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పార్కింగ్ ఉండదు. కమర్షియల్ కాంప్లెక్స్‌లో పార్కింగ్, ప్లే గ్రౌండ్ లేకపోవడం వల్ల చెన్నయ్‌లోని కుంభకోణంలో మాదిరిగా యాక్సిడెంట్స్ జరిగితే ఎవరిది బాధ్యత? మునిసిపల్ కార్పొరేషన్ వారు ఏ విధంగా అటువంటి పాఠశాలలకు పర్మిషన్ ఇస్తున్నారు? నా నియోజక వర్గంలో ఎన్ని సంవత్సరాల క్రితం రోడ్ వైడెనింగ్ ప్రారంభించారు? ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారు?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట)ః అధ్యక్షా, హిమయత్ నగర్ కానీ మలక్‌పేట కానీ, ముషీరాబాద్ కానీ అన్నీ కూడా హైదరాబాదులోనే ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ఇప్పటి వరకూ హైదరాబాదు, సికింద్రాబాద్ మునిసిపల్ పరిధిలో గల ఎన్ని రోడ్లను వైడెనింగ్ కోసం ఐడింటిఫై చేశారు? ఆ రకంగా చేసిన ఎన్ని రోడ్లను వైడెన్ చేశారు? మిగతావి ఎందుకు చెయ్యలేకపోయారు? కారణాలు చెబుతారా? పెద్దమనుషులెవరయినా వత్తిడి తెచ్చి, చెయ్యరాదని ఇబ్బంది పెడుతున్నారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు అడిగారు. 8 రోడ్లను ఐడింటిఫై చేశా. మూడు పూర్తి చేశాము. ఇంకా చెయ్యాలి. ఇవి అయిన తరువాత మిగతావి రోడ్లు కూడా టేకప్ చేస్తాము. అవి కూడా పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము. అక్బరుద్దీన్ గారు అడిగారు. దానికి సెపరేట్ డిస్కషన్ కావాలి. నేను మనవి చేసేది, ఫ్యూచర్‌లో తప్పకుండా మీటింగ్ ఏర్పాటు చేస్తాము. వారిని కూడా పిలుస్తాము. పర్మిషన్ లేకుండా కట్టడానికి ఎందుకు అనుమతిస్తున్నారని అడిగారు. ముందు మూడు, నాలుగు అంతస్తులకు పర్మిషన్ అడుగుతారు. తరువాత పై అంతస్తు పర్మిషన్ లేకుండా, మా నోటీసుకు రాకుండా కట్టే ప్రయత్నం చేస్తారు. మేము దానిని ఐడింటిఫై చేసిన తరువాత కూలగొట్టే ప్రయత్నం చేస్తాము. అసలు పర్మిషన్ లేకుండా చెయ్యరు. అదనంగా పర్మిషన్ లేకుండా ఫ్లోర్ కట్టి, తరువాత రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం చేస్తారు. మేము అటువంటివి కూలగొట్టినవి చాలా ఉన్నాయి. పర్మిషన్ లేకుండా కట్టే భవనాలను అసలు అనుమతించము. ఇటువంటివి ఫ్యూచర్‌లో రాకుండా చేసే ప్రయత్నం చేస్తాము. మా అధికారులు, ఓనర్స్ కుమ్మక్కయిన కేసులు ఉంటే, మా దృష్టికి తెస్తే తప్పకుండా, వాటి మీద విచారించి, తగిన చర్య తీసుకుంటాము.

రోడ్డు ప్రమాదాలు

ప్రశ్న. నెం. 224 (318)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్), జె. రంగారెడ్డి(మిర్యాలగుడ), ఎం.ఎ. గఫూర్(కర్నూలు), టి. వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(నిడుమోలు), కె. వెంకట నర్సయ్య(మధిర), ఎం.

నరసింహ(ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణమూర్తి(నాగూరు), సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాः

అ) రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగినందు వలన, మరణాల రేటు విపరీతంగా పెరిగిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి? అందుకు గల కారణాలు ఏమిటి?
ఇ) రోడ్డు ప్రమాదాలను, ఈ ప్రమాదాలలో మరణాలను తగ్గించేందుకు ఏవేని నివారక చర్యలను తీసుకోవడం జరిగిందా?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)ः

అ) అవునండీ.
ఆ) ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాలు 28,902. అవి 2002లో 34, 133కు, 2003లో 34, 826కు చేరాయి. రోడ్డు ప్రమాదాల మూలంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ ఉంది. రోడ్డు ప్రమాదాల వల్ల 2001లో 8,248 మంది, 2002లో 9523 మంది, 2003లో 9679 మంది ప్రాణాలు కోల్పోయారు. 1.1.2004 నుండి 31.5. 2004 వరకు జరిగిన మొత్తం ప్రమాదాలు 16,945. ఈ ప్రమాదాలలో 5174 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాలకు దారి తీసిన ప్రమాదాలను విశ్లేషించినప్పుడు సర్వసాధారణమయిన కారణాలు ఈ విధంగా వెల్లడయినవి. అంటే ఒకే వాహనంలో అనుమతించిన వారి కంటే ఎక్కువ మందిని తీసుకు వెళ్లడం, డ్రైవరు అలసిపోవడం, లారీలు, సరకుల రవాణా వాహనాల్లో ప్రయాణీకులను తీసుకువెళ్లడం, రోడ్లపై తిరిగే వాహనాలలో క్రమేణా పెరుగుదల కూడా ఉన్నది.
ఇ) ఈ మరణాలను అరికట్టే చర్యగా లారీలు, ట్రాక్టర్లు మొదలయిన సరకుల రవాణా వాహనాలలోని ప్రయాణీకులను తీసుకువెడుతున్నందుకు ఏడు సీటర్లు, 4 సీటర్లు, ఆటో రిక్షాలు, టాటాసుమో, క్వాలీస్, జీపులు వంటి మ్యాక్సీ క్యాబ్‌లలో అనుమతించిన దాని కంటే ఎక్కువ మంది ప్రయాణీకులను తీసుకు వెళ్లుతున్నందుకు వారిపై కేసులను నమోదు చేసి, జరిమానా విధించేందుకు రాష్ట్రంలోని సబ్ ఇన్స్‌పెక్టర్లందరికీ అధికారమివ్వాలని ప్రతిపాదించడమైనది. ప్రస్తుతం పోలీసు ఇన్స్‌పెక్టర్లు, అంతకు పై హోదా గల పోలీసు అధికారులే ఈ నేరాలకు జరిమానా విధించే అధికారం కలిగి ఉన్నారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ः మంత్రిగారి ఆన్సర్‌ని బట్టి చూస్తే ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. మరణాల సంఖ్య చూస్తే వేల మంది చనిపోతున్నారు. విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. వాహనాలలో ఎక్కువ మందిని తీసుకుపోతున్న వారి మీద కేసులు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాము అని అన్నారు. దాని వల్ల మరొక రకమైన వేధింపులు పెరుగుతాయి. ఆదాయం గవర్నమెంట్‌కి కాదు వచ్చేది. అందుకు నియమించిన వారికి ఆదాయం పెరుగుతుంది. రాష్ట్రంలో వెహికిల్ పాప్యులేషన్ ఎట్లా పెరిగింది? ఈ మధ్య క్రొత్త క్రొత్త వాహనాలు చాలా స్పీడ్‌గా పోయే విధంగా వస్తున్నాయి. వెహికిల్స్ సంఖ్య పెరిగింది. రోడ్స్ ట్రైంగ్తెనింగ్, వైడెనింగ్‌కి గవర్నమెంట్ ఏదయినా చేస్తోందా? హైవేస్‌లో వన్ వే చేస్తే, యాక్సిడెంట్స్ చాలా నివారించవచ్చును. ఒకే రోడ్డులోపోవడం వల్ల చాలా యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఎదురెదురుగా వచ్చి ఢీకొంటున్నాయి. నైట్ ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యాలి. డ్రయివర్స్ అలసిపోవడం వల్ల కూడా నేషనల్ హైవేస్‌లో యాక్సిడెంట్స్ అవుతున్నాయి. డ్రైవర్స్ వారం, పది రోజుల పాటు డ్యూటీ చేసే పరిస్థితి ఉంటుంది. డ్యూటీ చెయ్యకపోతే వారి ఉద్యోగాలు

పోతాయి. కంపల్సరీగా చెయ్యాలి. అలసిపోయి, పొరపాట్లు జరుగుతాయి. డ్రైవర్స్‌కి రెస్ట్ ఇవ్వాలని గతంతో కూడా సజెషన్ ఇచ్చాము. నైట్ ట్రాఫిక్ ప్రొహిబిట్ చెయ్యాలి. కనీసం గూడ్స్ వెహికిల్ ట్రాఫిక్ అయినా ప్రొహిబిట్ చెయ్యాలి. ఆ విధంగా చేస్తే, వారికి కొంత రెస్ట్ దొరుకుతుంది. వెహికిల్ పాప్యులేషన్ ఎంత పెరిగింది? రోడ్స్ ట్రైంగ్తెనింగ్ ఎంత జరిగింది? రోడ్ల యొక్క కిలో మీటర్లు ఎంత పెరిగాయి? నైట్ ట్రాఫిక్ ప్రొహిబిట్ చెయ్యకపోయినా, కనీసం రెగ్యులేట్ చెయ్యడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ(సోంపేట)ఃఅధ్యక్షా, ఈ యాక్సిడెంట్స్‌కు ప్రధాన కారణం ఓవర్ స్పీడ్ అనేది కూడా అని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. కనుక ఈ ట్యాక్సీ క్యాబ్స్‌కి, ఇతర 7 సీటర, ఆటోలకు, లారీలకు స్పీడ్ ఫిక్స్ చేసే ప్రతిపాదన ఉంటే బాగుంటుంది. ఏ విధమైన మెకానిజం ద్వారా నయినా స్పీడ్ లిమిట్ ఫిక్స్ చేసి, ఇంతకు మించి పోవడానికి వీలు లేకుండా చెయ్యాలి. ఆ రకమైన మెకానిజం ఉంది. దానికి అవకాశం ఉందా? డ్రైవింగ్ పరిస్థితి సరిగ్గా లేక కూడా యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఫోర్ రోడ్స్ విధానం డెవలప్ చేస్తున్నాము. 140 కి.మి స్పీడ్‌లో పోవడానికి అవకాశం కల్పిస్తున్నాము. దానికి తగిన డ్రైవింగ్ పద్ధతులు కూడా డ్రైవర్స్‌కి పూర్తి స్థాయిలో ఉండడం లేదు. డ్రైవర్స్‌కు మినిమ క్వాలిఫికేషన్ పెట్టాలి. డ్రైవింగ్ లైసెన్స్ లేని కొంత మంది వల్ల కూడా యాక్సిడెంట్స్‌కి కారణంగా చెప్పాలి. చాలా సందర్భాలలో లైసెన్స్ లేని వారే కారకులు అవుతున్నారు. మినిమం ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్‌తో లైసెన్సులిచ్చే పద్ధతి కఠినతరం చెయ్యాలి. ఫోర్ లైన్స్ విధానం పూర్తి అయితే, ఇంకా ఎక్కువ ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశముంది. విస్తృత చర్చ జరిపి, తగిన చర్యలు తీసుకుంటారా?
ఉ. 9.00

శ్రీమతి బి.షారా రాణి(పరకాల)ఃఅధ్యక్షా, పరకాల నియోజక వర్గంలో రోడ్డంతా కూడా వైడెన్ అయింది. బాగానే ఉంది కానీ బస్‌స్టాండ్ నుంచి కిలోమీటరు దూరం రోడ్డు వైడెనింగ్ కాలేదు. దానికి కారణం తెలుగు దేశం నాయకులు కిషన్ ప్రసాద్ అనే అతను రోడ్డు మీదకు ఇల్లు కట్టారు. దాని వల్ల కాలేదు. గత ప్రభుత్వం, వారి ప్రభుత్వమే కనుక చర్యలు తీసుకోలేదు. ఈ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుని, రోడ్ వైడెనింగ్ గురించి తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి(ఆలమూరు)ఃహైవేస్‌తో పాటు కొన్ని పట్టణాలలో డివైడర్స్ సరిగ్గా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మండపేటలో డివైడర్ ఉందో, లేదో తెలియక యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. డివైడర్స్ స్పెసిఫిక్‌గా ఎంత హైట్‌లో ఉండాలనేది పెట్టి, ప్రమాదాలను నివారించాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డిఃరోడ్ వైడెనింగ్‌కు సంబంధించి డివైడర్స్‌కి సంబంధించి సభ్యులు అడిగారు. ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి, డ్రైవింగ్ సర్టిఫికేట్స్‌కు సంబంధించి ఎడ్యుకేట్ చెయ్యడం కానీ క్వాలిఫికేషన్ ఉండడం కానీ ఆ విషయాలు ట్రాన్స్‌పోర్ట్ శాఖకు సంబంధించినవి. అయినప్పటికీ సభ్యులు ఇచ్చిన సూచనలు ఇంటర్ లింకేజ్‌గా ఉన్నాయి కనుక ఆ డిపార్ట్‌మెంట్స్ వారికి తెలియచేసి, అవసరమయితే కోఆర్డినేట్‌గా మూడు డిపార్ట్‌మెంట్స్‌ను కూర్చోబెట్టి, ఈ ప్రమాదాలు తగ్గేలా ఆ డిపార్ట్‌మెంట్స్ తరఫున తీసుకోవలసిన జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యల గురించి తప్పకుండా పరిశీలించి, తీసుకోడానికి ఏర్పాటు చేస్తాము. రోడ్స్ విషయంలో ఒక దానికి ఒకటి ఇంటర్ లింకేజ్ అయి ఉన్నాయి. ఎక్కువ భాగం యాక్సిడెంట్స్ సింగిల్ లైన్‌లో కాదు, డబుల్ అండ్ ఫోర్ లైన్స్ రోడ్స్‌లో జరుగుతున్న విషయం గమనించాలి. కారణం ఏమంటే ఓవర్ స్పీడ్. అందరూ చెప్పినట్లు డ్రైవర్స్ అలసిపోయి ఉండడం కూడా ఒక కారణం. ఎంత మంది డ్రైవర్స్‌కి లైసెన్స్ లేకపోవడం, దాని వల్ల జరిగే

యాక్సిడెంట్స్ గురించి అడిగారు. ఒక సంవత్సరంలో జరిగిన యాక్సిడెంట్స్‌లో లైసెన్స్ సర్టిఫికేట్స్ లేకుండా జరిగిన వాటి గురించి తెప్పించి, పరిశీలించి, తెలియచేయడంతో పాటు, ఈ కారణం ఎంత వరకూ ఉందనేది ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుంటుంది. ఇప్పటి వరకూ తీసుకుంటున్న చర్యల గురించి చెబుతున్నాను. హైవేల మీద 60 వెహికిల్స్‌ని నూతనంగా కొనుగోలు చేసి, పెట్రోలింగ్ డే అండ్ నైట్ చేసే ఏర్పాటు చేస్తున్నాము. డ్రైవర్స్‌కి తగిన విధంగా ఎడ్యుకేట్ చెయ్యడానికి, ఓవర్ స్పీడ్, ఇతరత్రా రూల్స్‌కి వ్యతిరేకంగా పోయిన వారిని, అందరినీ ఎడ్యుకేట్ చేయడం, జరిగిన యాక్సిడెంట్స్‌ని, ఇన్సిడెంట్స్‌ని ఇమీడియెట్‌గా ట్రేస్ చేస్తూ, తగిన విధంగా ఇప్పటి వరకూ వ్యవహరిస్తున్నాము. సభ్యులు చెప్పిన సూచనలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, చేస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. నగేష్(ఆలేరు)ః అధ్యక్షా, ఈ రోజు ప్రమాదాలకు ఎక్కువ కారణం, అమెరికాలోకానీ, బ్రిటన్‌లో కానీ చూసి, పెద్ద పెద్ద రోడ్స్‌గా వైడెన్ చేస్తున్నారు. అక్కడ మినెట్స్ డ్రైవర్స్ అని పెట్టారు. దానికి అనుగుణంగా వాహనాలను తయారు చేసి నడుపుతున్నారు. కానీ మన గ్రామీణ వాతావరణంలో ఒక కిలోమీటరుకు నాలుగయిదు గ్రామాలు వస్తాయి. గ్రామాల వద్ద ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల, ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఈ యాక్సిడెంట్స్‌ను ఏ విధంగా కవర్ చెయ్యాలంటే ఫోర్ ట్రాక్ రోడ్‌లో కానీ వైడెనింగ్ రోడ్‌లో కానీ కంటిన్యుయెస్‌గా మధ్యలో బ్లాకేజ్ పెడుతూ, కరెక్ట్‌గా టు వేస్ ప్లాన్ చెయ్యాలి. ట్రామా సెంటర్స్ పెట్టాలి. వాహనాలు స్పీడ్‌గా పోతున్నాయి కానీ దానికి అనుగుణంగా ట్రామా సెంటర్స్ పెట్టాలి. రోడ్డుకు ఇరు వైపుల నేషనల్ హైవేస్ మీద హాస్పటల్స్ లేవు. ఆర్థోపెడిక్, న్యూరాలజీలలో ట్రెయినింగ్ అయిన వారిని అసిస్టెంట్స్‌గా పెట్టి, పోలీస్ వ్యాన్ కాకుండా అంబులెన్స్‌లు కూడా పెట్టాలి.

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు)ః అధ్యక్షా, నేషనల్ హైవేస్‌లో స్పీడ్ వాహనాలు పోతాయి. పూనాలో, బాంబేలో ఎక్స్‌ప్రెస్ హైవేస్ ఉన్నాయి. ఆర్ అండ్ బి వారు, హోం శాఖ వారు కూర్చుని, హైదరాబాద్ నుంచి విజయవాడ, హైదరాబాద్ నుంచి విశాఖపట్నం– ఈ రకంగా ఎక్స్‌ప్రెస్ హైవేస్ పెడితే, ఈ స్పీడ్ వాహనాలు దాని మీద పోతాయి. ఆ విధంగా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?
ఉ.9.10

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, స్వాతంత్ర్య పోరాటంలో ఎంత మంది చనిపోయారో, రోడ్డు యాక్సిడెంట్స్‌లో అంత కంటె ఎక్కువ మంది చనిపోతున్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఫోర్ లేన్ రోడ్స్ వేసింది. అందులో మా శ్రీకాకుళం జిల్లాలో 140 కి.మీ.మేరకు రోడ్డు ఉంది. ఎక్కువుగా గ్రామాల మీదగానే ఈ రోడ్డు వెళ్లడం వల్ల అంతా కన్‌ఫ్యూజ్‌గా ఉంది. రేపు రోడ్డు పూర్తయిన తరువాత వెహికల్స్ అన్నీ కూడా 140 నుండి 150 కి.మీ. స్పీడ్‌తో వెళ్లతాయి. దానివల్ల కన్‌ఫ్యూజ్ ఏర్పడుతుంది. కాబట్టి ముందు జాగ్రత్తగా గ్రామస్థులను పోలీసుల ద్వారా ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఉంది. అది చేయాలని చెప్పి ఒకటి. రెండవది, మేము అధికారంలో ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్‌గారు హోమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, రోడ్డు మీద యాక్సిడెంట్ జరిగిన తక్షణమే క్షతగాత్రులను హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లి వారి ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశ్యంతో నేషనల్ హైవేస్ మీద హై వే పెట్రోలింగ్ వెహికల్స్‌ను ఏర్పాటు చేశాము. అయితే 100 కి.మీ.కు ఒక వెహికిల్ ఉండటం వల్ల ఒక దగ్గర యాక్సిడెంట్ జరిగిన తరువాత రెండవ దగ్గర వెహికల్ అందుబాటులో లేకపోవడం వల్ల యాక్సిడెంట్ జరిగిన వెంటనే క్షతగాత్రులకు

వైద్య సదుపాయం అందించకపోవడం వల్ల చాలా మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది--హైవే పెట్రోలింగ్ వెహికల్స్ యొక్క సంఖ్యను పెంచి, ప్రతి 10,15 కి.మీ.లకు ఒక వెహికల్‌ను పెట్టినట్లయితే, యాక్సిడెంట్ జరిగిన తరువాత కొంత మంది ప్రాణాలైనా రక్షించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ విషయమై మంత్రిగారు ఆలోచన చేసి, ఆ విధమైన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, యాక్సిడెంట్స్ ఎక్కువుగా రాత్రి వేళల్లో జరుగుతుంటాయి. ముఖ్యంగా రాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల సమయంలో బాగా జరుగుతుంటాయి. కాబట్టి ఆ టైమ్‌లో లారీలు తిరగకుండా ఉండటానికి చర్యలేమైనా తీసుకుంటారా? ఎక్కువుగా, లారీలు, బస్సులు, జీపులు, కార్లు వల్లనే రాత్రి వేళల్లో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఎందుకంటే లారీ డ్రైవర్లు వారం రోజులపాటు వరుసగా నిద్ర లేకుండా డ్యూటీ చేస్తారు. కాబట్టి వారు ఆ టైమ్‌లో నిద్ర పోవడం వల్ల ఎక్కువుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కాబట్టి రాత్రి 12 నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు లారీలు తిరగకుండా ఏమైనా చర్యలు తీసుకొంటారా? ఆ విధంగా తీసుకున్నట్లయితే యాక్సిడెంట్లను నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, యాక్సిడెంట్ల విషయానికి వస్తే, మీ నియోజకవర్గ మాజీ ఎం .ఎల్.ఏ, మాజీ మంత్రి రాజారామ్ మొదలుకొని మొన్నటి ఇంద్రారెడ్డి వరకు రోడ్డు యాక్సిడెంట్‌లోనే చనిపోయిన విషయం మీకు తెలుసు. హోమ్ మినిస్టర్ జానారెడ్డితోపాటు, జె.సి.దివాకర్‌రెడ్డిగారు, జక్కంపూడి రామ్మోహన్‌రావుగార్లు కూడా రోడ్లను బాగా స్ట్రెంథన్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అప్పుడే రోడ్డు యాక్సిడెంట్లు తగ్గుతాయి. దయచేసి జానారెడ్డిగారు వచ్చే సెషన్ లోపల ఈ మినిస్టర్స్ అందరితో కూర్చొని చర్చించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నా మెట్‌పల్లి నియోజకవర్గంలో ....

(సభలో నవ్వులు)

నేషనల్ హైవే 16 ఆర్మూరు నుండి జగిత్యాల వరకు ఉంది. దీని మీద ఈ మార్గంలో డివైడర్స్ వేస్తారా? అదే విధంగా ఈ నేషనల్ హైవేను ఆనుకొని గ్రామాలు ఏవయితే ఉన్నాయో, వాటి మీద వచ్చే సెషన్ లోపల , ఆ గ్రామాల యొక్క లింక్ రోడ్లను బాగు చేస్తారా?

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, రహదార్ల యాక్సిడెంట్లకు చాలా కారణాలున్నాయి. ఒక్క కారణం అని చెప్పే పరిస్థితి లేదు. ప్రధానంగా రోడ్ల టర్నింగుల్లో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వల్ల కూడా తరుచుగా రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్నట్లుగా మేము రాజీవ్ రహదారి మీద స్పష్టంగా చూశాము. కాబట్టి టర్నింగ్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్‌ను పెట్టినట్లయితే యాక్సిడెంట్లను చాలా వరకు నివారించవచ్చు. అదే విధంగా రాత్రిపూట ఇసుక లారీల్లో ప్రయాణీకులు కూడా వెళ్లుతుండటం వల్ల కూడా ఎక్కువుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క సందర్భంలో పది, పదిహేను మంది వరకు చనిపోతున్నట్లు తెల్లారి లేస్తే పేపర్లో వస్తున్నాయి. అందువల్ల ఈ విధంగా ఇసుక లారీల్లో ప్రజలు ప్రయాణం చేయకుండా కంట్రోలు చేయాలి. అదే విధంగా ఆటోలు తమ కెపాసిటీ కంటె ఎక్కువ మంది ప్రయాణీకులను తీసుకొని వెళ్లడం వల్ల కూడా బ్యాలన్స్ తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీని మీద ఆర్‌టిఏ వారు కూడా చర్యలు తీసుకోవాలి. జానారెడ్డిగారు చెప్పినట్లుగా ఈ

అంశం అనేక డిపార్టుమెంట్స్‌తో సంబంధం ఉన్నందు వల్ల సంబంధిత శాఖలన్నింటితో ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసి, ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. కిషన్ రెడ్డి : రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి నిత్యం 30 నుండి 35 మంది దాకా చనిపోతున్నారు. రాష్ట్రం మొత్తం మీద ప్రతి రోజు 150 దాకా చనిపోతున్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే యాక్సిడెంట్స్‌లో సంవత్సరానికి యావరేజ్‌గా 40 వేల మంది దాకా అంగవైకల్యం పొందుతున్నారు. మొన్న మే నెలలోనే 350 మంది దాకా చనిపోయారు. అందులో ఒక వారం లోపలనే 175 మంది చనిపోయారు. దీనికంతటికి ముఖ్య కారణం నేషనల్ హైవేస్ మీద వైన్ షాపులు, బార్లు ఉండటమే. కాబట్టి వీటిని తొలగించే విషయం ఆలోచిస్తారా? అదే విధంగా రాత్రి వేళల్లో వేగంగా తిరిగే వెహికల్స్ మీద ఇప్పటి దాకా కంట్రోలు లేదు. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

ఉ.9.20

శ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట) :అధ్యక్షా, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారు. ఈ మరణాలకు సంబంధించిన కేసుల విషయంలో ముఖ్యంగా ఐపిసిలోని సెక్షన్ 304(ఎ) కింద కేసును పోలీసులు రిజిస్టర్ చేస్తుంటారు. అయితే కొన్ని చోట్ల పోలీసు స్టేషన్స్‌లోనే బెయిల్ ఇస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులకు వెళ్లి బేయిల్ తెచ్చుకుంటున్నారు. పోలీసు స్టేషన్స్‌లోనే కొన్ని చోట్ల బేయిల్ ఇవ్వడం వల్ల అవినీతి బాగా చోటు చేసుకుంటున్నది. కాబట్టి మీ ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరేది, ఈ సెక్షన్ 304(ఎ)ను రాష్ట్రమంతటా ఒకే విధంగా అమలుపరుస్తారా? ఈ సెక్షన్‌ను అడ్డుపెట్టుకొని దళారీలు, న్యాయవాదులు లారీ యజమానుల దగ్గర నుండి వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఎటూ డిమాండ్స్ చర్చకు రాలేదనే భావనతో మీరు కూడా ఇంత మందికి అవకాశం ఇచ్చినట్లుగా కనపడుతున్నది.

అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. యాక్సిడెంట్స్‌కు ఒకటే కారణం కాదు. సభ్యులు చెప్పినట్లుగా చట్టాలను కూడా ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క రకంగా అమలుజరుపబడుతున్నాయి. కాబట్టి చట్టాలను పటిష్టంగా అమలుజరుపవలసిన అవసరం ఉంది. అదే విధంగా కొన్ని చోట్ల రోడ్స్ వైడ్‌గా ఉండటం వల్ల కూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. రాష్ట్రంలో వివిధ కారణాల వల్ల 2500 నుండి 3000 వేల మంది వరకు చనిపోతుంటే, ఒక్క రోడ్డు యాక్సిడెంట్స్ వల్లనే 10 వేల మంది దాకా చనిపోతున్న సంగతి చాలా బాధాకరం . ఈ విషయంపై గత ప్రభుత్వం కూడా సమావేశం జరిపి, చర్చించినట్లుగా నేను చూశాను. గతంలో వారు ఏమేమి చర్యలు చేపట్టాలనుకున్నారో తెలుసుకుని, ఆ నివేదికను తెప్పించుకోవడంతోబాటు, ఇక్కడ సభ్యులు చేసిన సూచనలన్నింటిని కూడా పరిగణనలోకి తీసుకొని, దీనికి ఇంటర్ లింక్డ్‌గా ఉన్న డిపార్టుమెంట్స్ అధికారులందరినీ కూర్చోబెట్టి, అవసరమయితే చట్టాలను మార్చేందుకు చర్యలు తీసుకుంటాము. అదే విధంగా డ్రైవర్లను ఎడ్యుకేట్ చేయడం, లైసెన్సు విధానంలో మార్పులు తీసుకొని రావడం, యాక్సిడెంట్స్ జరగకుండా సేఫ్టీ మెజర్స్ తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గతంలో చర్చ జరిగినపుడు, మాజీ హోమ్ మినిస్టర్ దేవేందర్‌గౌడ్‌గారు డివిజన్‌కు రెండు పెట్రోలింగ్ వెహికిల్స్ కేటాయించారు. అయితే ఈ వెహికల్స్ సంఖ్య తక్కువుగా ఉండటం వల్ల లాభం లేకుండా ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే ముందు ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ చేస్తారు. ఆ విషయం మీకూ తెలుసు. ఎఫ్.ఐ.ఆర్. ఇష్యూ చేసిన తరువాత, అసలు ఆ యాక్సిడెంట్ రోడ్డు యొక్క స్థితిగతులు బాగా లేకపోవడం వల్ల జరిగిందా, లేక వాహనం నడిపే చోదకుడి యొక్క నిర్లక్ష్యం వల్ల జరిగిందా చూడాలి. డ్రైవర్ యొక్క నిర్లక్ష్యం వల్ల అయితే ఆ కేసు మీ పరిధిలోకి వస్తుంది. కోర్టులో డిసైడ్ అవుతుంది. కాని రోడ్డు యొక్క స్థితిగతుల వల్ల అయితే , ఆర్ అండ్ బి మినిస్టర్ పరిధిలోకి వస్తుంది. కాబట్టి ఈ విషయానికి సంబంధించినంతవరకు నేను తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, మీరు మీ అధికారుల నుండి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని, పరిశీలించాలి. ఆ విధంగా రిపోర్టులను తెప్పించుకోవడానికి annual reports ను తెప్పించుకుని ఏమైనా చెక్ చేస్తారా? జిల్లాల్లో ప్రతి క్వార్టరుకు జిల్లా ఎస్.పి.లు రివ్యూ చేస్తుంటారు. ఆ రెవ్యూలో రోడ్డు ప్రమాదాలు ఎన్ని రోడ్డు సిత్థిగతులు బాగోకపోవడం వల్ల జరుగుతున్నాయా, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ఎన్ని యాక్సిడెంట్లు జరుగుతున్నాయి అని మీరు ఏమైనా వాటిని రెవ్యూ చేస్తారా? రెండవది, హోమ్ మినిస్టర్‌గారు ఒక మాట చెప్పారు. నాలుగు లేన్ల రోడ్ల వల్లనే యాక్సిడెంట్స్ జరుగుతున్నాయన్నారు. కాని అలా జరగడం లేదు. నేను స్వయంగా చూశాను, కమిటీ ద్వారా నేను టూర్‌కు వెళ్లినపుడు, కురుక్షేత్రం నుండి ఢిల్లీ దాకా చూశాను, అది ఫోర్ లేన్ రోడ్డే, ఎక్కడ కూడా రాత్రి సమయంలో యాక్సిడెంట్లు జరగలేదు. అదే విధంగా మా దగ్గర హైదరాబాద్ నుండి విజయవాడ దాకా ఫోర్ లేన్ రోడ్డు ఉంది. అక్కడా యాక్సిడెంట్స్ తక్కువే. అయితే మీరు నేషనల్ హైవేస్ మీద సైన్ బోర్డులు పెట్టడం లేదు. ఆ రకమైన చర్యలు తీసుకొంటారా? annual reports, quarterly reports తెప్పించుకుని రివ్యూ చేస్తారా?

శ్రీ ఇ.ప్రతాప రెడ్డి (ఆత్మకూరు): అధ్యక్షా, రోడ్ యాక్సిడెంట్స్‌ను నివారించడానికి ముఖ్యంగా బైపాస్ రోడ్స్ నిర్మిస్తున్నాము. దాని వల్ల పట్టణాల్లోకి ట్రాఫిక్ ఎంటర్ అవకుండా ఉంటుంది. అయితే బైపాస్ రోడ్లకు ఆనుకొని లోకల్‌గా ఉండే రియల్ ఎస్టేట్ వారు ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు. దాంతో మళ్లీ అక్కడ ట్రాఫిక్ పెరిగిపోతున్నది. కాబట్టి బైపాస్ రోడ్డు యొక్క ప్రాధాన్యతే లేకుండా పోతున్నది. అదే విధంగా గ్రామాల వెంబడి నేషనల్ హైవేస్ వెళ్లే దగ్గర సర్వీసు రోడ్లను ఏమైనా వేస్తారా? సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు మేయిన్ రోడ్డు మీదకు వచ్చి వెళ్లుతుంటారు. కాబట్టి వారు మేయిన్ రోడ్డు మీద రాకుండా, యాక్సిడెంట్స్‌ను నివారించడానికి సర్వీసు రోడ్లను వేస్తారా?

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, రాజీవ్ రహదారి హైదరాబాద్ నుండి, కరీంనగర్, గోదావరిఖని వరకు ఉంది. అయితే మొత్తం ఈ రోడ్డు మీద డివైడర్ లేకపోవడం వల్ల నిత్యం అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అంతేకాకుండా రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ లారీలను ఆపడం వల్ల కూడా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కాబట్టి, ప్రతి 10,15 కి.మీ.ల దూరంలో లారీల పార్కింగ్ పెట్టినట్లయితే యాక్సిడెంట్స్ తగ్గడానికి అవకాశం ఉంటుంది. రెండవది కోరుట్ల పట్టణంలో 100 అడుగుల రోడ్డు వేశారు కాని, దాని మీద డివైడర్ పెట్టకపోవడం వల్ల ఆ రోడ్డు మీద నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా నిజామాబాద్ నుండి జగదల్‌పూర్ వరకు వెళ్లే నేషనల్ హై వే కోరుట్ల పట్టణం గుండా పోతుంది. ఆ రోడ్డుపైన కూడా విపరీతంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మినిస్టర్‌గారికి సూచిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, through you I would like to bring to the notice of the Hon'ble Minister that all the metro cities, big cities and most countries of the world have made a stipulation that the drivers of two wheelers should necessarily wear helmet. I would like to know from the Hon'ble Minister for Home as to whether there is any proposal before the government to ensure wearing of helmet by two wheeler drivers as a must in the city of Hyderabad and the State of Andhra Pradesh as a whole?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, హెల్మెట్ విషయం అటు ప్రశ్నకు సంబంధించినది కాదు, ఇటు నాకు సంబంధించినది కాదు. అయినప్పటికీ సభ్యులు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుంది. ముఖ్యంగా హైవేస్ మీద పెట్రోలింగ్ వెహికల్స్ పెంచాలని చెప్పారు. అదే విధంగా డ్రైవర్లకు రెస్ట్ ఇవ్వాలని, లైసెన్స్ విధానంలో సరైన పద్ధతిని అమలు చేయాలని చెప్పారు. .. ...

మిస్టర్ స్పీకర్ : రెస్ట్ లేకుండా, నాలుగైదు రోజులపాటు డ్రైవర్లు వెహికిల్స్ నడపడం వల్ల కూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి, దాని విషయంలో చర్య తీసుకోవాలని సభ్యులు చెప్పారు. దాని గురించి చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి : సభ్యులు చెప్పిన విషయాలన్ని కూడా నేను నోట్ చేసుకున్నాను. రాత్రి 12 నుండి తెల్లారి 5 వరకు లారీల ట్రాఫిక్‌ను ఆపితే మొత్తం లారీ యజమానులు స్ట్రైక్ చేసే అవకాశం ఉంది. దాని గురించి సభ్యులు సమాలోచనలు జరపాలి. రవాణ ఆగిపోతే కొన్ని కోట్ల రూపాయల నష్టం వస్తుంది అనే అంశం కూడా ఇందులో ఇమిడి ఉంది. సరే ఏది ఏమైనప్పటికీ మీరు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని, అన్ని డిపార్టుమెంట్లకు ఆమోదయోగ్యమైన పద్ధతుల్లో యాక్సిడెంట్ల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో సమీక్షిస్తాము. నోముల నరసింహయ్యగారు చెప్పినట్లుగా దీనికి అనేక కారణాలున్నాయి. నివేదికలను వెంటనే తెప్పించుకొని, వెంటనే వాటిని ఆయా డిపార్టుమెంట్లకు పంపించి, పీరియాడికల్‌గా ఆలోచన చేయడానికి వీలు కలుగ చేస్తాము. ఆ తరువాత సంవత్సరానికి ఒకసారి సంబంధిత డిపార్టుమెంట్ల అధికారులందరినీ కూర్చోండబెట్టి మాట్లాడటం జరుగుతుంది. అదే విధంగా సెక్షన్ 304(ఎ) గురించి చెప్పారు. దానిని పరిశీలిస్తాము.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, సంవత్సరానికి ఒకసారి రివ్యూ చేసినట్లయితే దాని వల్ల రిజల్ట్ రాదు. దయచేసి తమరు సీరియస్‌గా ఆలోచించి మూడు నెలలకు ఒకసారి మీరు జిల్లా ఎస్.పి.లతో చర్చించి, రిపోర్టులను తెప్పించుకుని రెవ్యూ చేయండి. దాని వల్ల కొంత ఫలితం కల్గుతుంది. రోడ్డు మీద ప్రమాదం జరిగిందంటే పోలీసులకు కాసుల పంటే. నా నియోజకవర్గ కేంద్రం అయిన నకిరేకల్ పోలీసు స్టేషన్ ముందే రోజూ 20 వరకు యాక్సిడెంట్స్ జరుగుతుంటాయి. దాంతో అక్కడ పోలీసులకు కాసుల వర్షం కురుస్తున్నది. ఇప్పుడు వచ్చిన ఎస్.ఐ. మంచోడు కాబట్టి ట్రాఫిక్ జామ్ కాకుండా, యాక్సిడెంట్స్ జరగకుండా చూస్తున్నాడు. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, మూడు మాసాలకు ఒకసారి జిల్లా ఎస్.పి.ల నుండి రిపోర్టులు తెప్పించుకుని రివ్యూ చేయండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : సార్ మంత్రిగారు ఇప్పుడు చెప్పడం జరిగింది. 16 నుండి 17 గంటలపాటు డ్రైవర్లు లారీలను నడుపుతున్నారు, వారిని కనుక మనం ఆపినట్లయితే కోట్లాది రూపాయల నష్టం వస్తుంది అని అంటున్నారు. సార్ పని విషయంలో మనకు చట్టాలున్నాయి. ఎవరూ కూడా 8 గంటల కంటే ఎక్కువుగా

మెషినరీ మీద కాని, ఆఫీసుల్లో కాని పని చేయడానికి వీల్లేదు. కాబట్టి డ్రైవర్లు 17 గంటలపాటు ఎట్లా నడిపిస్తారు? దానిని చెక్ చేయడానికి ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ ఉంది. లేబర్ డిపార్టుమెంట్ ఉంది. లేబర్ యాక్ట్ ఉంది. ఈ యాక్ట్ ప్రకారం నేషనల్ హైవేస్ మీద డ్రైవర్లు రెస్ట్ తీసుకోవడానికి రెస్ట్ హౌజెస్ కట్టాలని ఉంది. డ్రైవర్లు రెస్ట్ తీసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కూడా ఉంది. అటువంటి వాటిని మీరు ఏమైనా ఏర్పాటు చేయగల్గుతున్నారా? చట్టాలు నిర్దేశించిన ప్రకారం చేయవలసినవి చేస్తారా లేదా?

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, the Hon'ble Minister has said that it does not come under his department or ministry. I really fail to understand what he said. Does his department is only responsible to just write a F.I.R., when people were killed in road accidents? Is that the only responsibility of his department or ministry? I would like to bring to your notice that maximum deaths that happen due to accident are only due to head injury. Does the Minister escaping to answer by saying that it does not come under the purview of his ministry? The entire world has a mandatory stipulation that two wheeler drivers should necessarily wear helmets but the city of Hyderabad is not having this rule. Now, for every thirty hours we are witnessing one death in the city of Hyderabad, which is caused due to head injury. The Hon'ble Minister said that my question does not fall under the purview of his department. But my question is very clear i.e., is the government going to implement the helmet regulation for two wheeler drivers or not?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ్యులు సూచించిన విధంగా ఆరు నెలలకు ఒకసారి నివేదికలు తెప్పించుకుని సంబంధిత డిపార్టుమెంట్లకు పంపించే ఏర్పాటు చేస్తాము. ఆ తరువాత మేము కూడా ఆరు నెలలకు ఒకసారి ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. ఆ తరువాత జనార్దనరెడ్డిగారు చెప్పినట్లుగా ప్రతి డ్రైవర్ 8 గంటల కంటే ఎక్కువ చేయకూడదు. కాని మేము ఇద్దరు ముగ్గురు డ్రైవర్లను పెట్టుకుని నడిపిస్తున్నామని చెప్పి లారీ యజమానులు తప్పించుకోవడానికి అవకాశం ఉంది. నేను ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గా ఉండగా.....

ఉ.9.30

నేను ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగా ఉండగా వనస్థలిపురం అవతల నేను ఇనాగరేషన్ చేసి, శంకుస్థాపన చేసి, రోడ్డు సేఫ్టీ గురించి సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫండ్సు తీసుకుని ఆర్ అండ్ బి మినిస్టరుగా అక్కడ రూమ్సు కూడా ఏర్పాటు చేశాను. కాని అక్కడ లారీలు నిలపడం లేదు. డ్రైవర్లూ ఆగడం లేదు. అది హైదరాబాదుకు చాలా దగ్గర. దూరం కూడా కాదు.

ఓవైసీ గారు చెప్పినది, నా డిపార్టుమెంటుకి సంబంధించింది కాదు. ట్రాన్స్‌పోర్టు మరియు హోం శాఖలకు సంబంధించింది. అందుకనే మీరు చెప్పిన విషయాన్ని ప్రభుత్వ దృష్టిలో ఉంచి, చర్చిస్తామని తెలియజేశాను. వారు రిసీవ్ చేసుకున్నట్లు లేదు. మీరందరూ చెప్పిన సూచనలు, అనేక కారణాలు ఇంటర్‌లింక్డ్ . అనేక డిపార్టుమెంట్సు, 'లా'స్ – వీటన్నిటినీ కో ఆర్డినేట్ చేయడానికి మేము సమావేశం చేసి సక్రమంగా అమలు చేయడానికి ఏర్పాటు చేస్తాము. ఆయా డిపార్టుమెంట్సుకు తెలియజేసి, ఎవరి డిపార్టుమెంటు తరపున రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలో పరిశీలించి విధంగా చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం మొత్తంగా మాట్లాడి నిర్ణయిస్తుంది.

కృష్ణా జిల్లాలో అటవీ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం.225(643)

Sri Devineni Rajasekhar - Will the Minister for Forests and Environment be pleased to state:

a) Whether it is a fact that the forest lands adjacent to Kotturu Tadepalli road in Kankipadu Constituency of Krishna District are being encroached; and
b) If so, the steps being taken by the Government to protect those Forest lands?

MINISTER FOR FORESTS (SRI S. VIJARARAMA RAJU):

a) Yes, Sir,
b) A detailed Statement is placed on the Table of the House.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఒక్క నా నియోజకవర్గంలో సోషల్ ఫారెస్ట్ ఉంది. దరిదాపుల 75 వేల హెక్టార్ల భూమి హరిజనులు గాని, గిరిజనులు గాని, బలహీన వర్గాల ప్రజలు గాని మొత్తం దానిని ఆక్రమించుకోవడం జరిగింది. సుమారు 50-60 సంవత్సరాల నుంచి ఆక్రమించుకుని, ఇళ్లు కట్టుకున్నారు. దానిలో అటవీ ప్రాంతానికి రెవెన్యూ పట్టాలు కూడా కొంతమందికి ఇళ్లు కట్టుకోడానికి ఇచ్చారు. నేను అడిగేది, ఇదంతా సోషల్ ఫారెస్టు. నా నియోజకవర్గంలోనే కాకుండా మైలవరం, నూజివీడు ప్రాంతాలలో కూడా చాలా హెక్టార్ల భూమి ఉంది. దానిలో హరిజనులు, గిరిజనులు ఏవో మొక్కలు పెంచుకుంటున్నారు. ఎందుకంటే ఆ ప్లేస్ అంతా ఓపెన్‌గా ఉంటుంది. దానిలో మామిడి, జీడి మొక్కలు పెంచడం, వీళ్లు వెళ్లి పీకడం చేస్తూ ఉంటారు. మిత్ర పక్షాల వాళ్లున్నారు. వారు చాలా సార్లు అక్కడికి వెళ్లి, పెద్ద ఉద్యమాలు చేసి, ఫారెస్టు వారితో తగాదాలు పడుతూ వుంటారు. ఈ విషయంలో సరైన నిర్ణయాలు చేయకపోవడం వల్ల సన్న, చిన్నకారు రైతులు, హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారు, పాపం, ఆ మొక్కలు పెంచుకున్నవి నాశనం అవుతున్నాయి. ఎట్లాగూ మీరు వన సంరక్షణ సమితి కింద కొంతమందికి పర్మిషన్లు ఇస్తున్నారు. కొంతమంది గిరిజనులు ఉండటం కూడా జరుగుతోంది. 20 – 30 సంవత్సరాలు ఎట్లాగూ ఖాళీగా ఉంటున్నాయి. గ్రీనరీ చేయాల్సిన అవసరం ఉంది. కౌలుదార్లుగా ఎలా చేసి, వాళ్లందరికీ మామిడి, జీడి మొక్కలు పెంచుకోడానికి అవకాశం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా? ఎందుకంటే ఇది సున్నితమైన సమస్య. మా ఏరియాలో ఎప్పటి నుంచో ఉద్యమాలు జరుగుతున్నాయి. నూజివీడు, మైలవరం ప్రాంతాల రైతాంగం నాశనం అవుతున్నారు. నిర్దిష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది వాస్తవమే. నేను కూడా ఏకీభవిస్తున్నాను. అక్కడ ఉండే కృష్ణా డివిజనుకి చెందిన కొత్తూరు రిజర్వ్‌డ్ ఫారెస్ట్ బ్లాక్ కి సంబంధించి 1903 హెక్టార్సుకు గాను 75.39 హెక్టార్సు భూమిని జక్కపూడి, కొత్తూరు, తాడేపల్లి, కుందరవారి కండ్రిగ, పాతపాడు, సీతారాంపురం, బోడపాడు, అంబాపురం గ్రామాలకు చెందిన గ్రామస్థులు దీనిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. వీరిని తొలగించడానికి మేము వాళ్ల మీద అటవీ నేరాల కేసులను నమోదు చేయడం జరిగింది. న్యాయస్థానాలలో ఎవరైతే ఆక్రమణదారులున్నాయో వారిపై ప్రాసిక్యూషన్ కేసులు ఫైలు చేయడం జరిగింది. తప్పకుండా యాక్షను తీసుకుంటాము.

గౌరవ సభ్యులు చాలా మంది మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు. మిగతా ప్రాంతాలలో లీజుకి ఇస్తే దానిలో సోషల్ ఫారెస్టు పెంచి, గ్రీనరీ చేయడానికి నా డిపార్టుమెంటులో ఈ ఆలోచన కూడా ఉంది. కాని లీజు ఇవ్వడానికి ఫారెస్టు రూల్సు ప్రకారం ఫారెస్టు కన్సర్వేషను యాక్టు 1980 ఒప్పుకోదు. ఉమ్మడి అటవీ సంరక్షణ యాజమాన్యం కింద ఫారెస్టు డిపార్టుమెంటు మరియు మిగతా వన సంరక్షణ సమితుల ద్వారా ఇది ఇవ్వడం జరుగుతుంది. అట్లా వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసుకుంటే, తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. ఫారెస్టు యాక్టు కింద క్రిమినల్ కేసులు పెట్టామని. హరిజనులు, గిరిజనులు మీద పెట్టారు. వాళ్లు కోర్టులకు తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ కేసులు ఎత్తివేస్తారా? వన సంరక్షణ సమితుల ద్వారా ఇస్తున్నారు. లీజుగా ఇవ్వడానికి సవరణ చేయండి. హరిజన, గిరిజనుల బ్రతుకుతున్నారు. వాళ్లకు ఇచ్చినట్లు అవుతుంది. ఏవో చెట్లు పెంచుకుంటారు. అది మీ కంట్రోల్ లోనే ఉంటుంది. ఎవరికీ శాశ్వతంగా ఇవ్వనక్కర లేదు. ఫారెస్టు అధికారుల కంట్రోల్‌లో ఉంటుంది. వాళ్లకు జీవనాధారం కల్పించిన వారవుతారు. మామిడి చెట్లు, జీడి చెట్లు పెంచుకుంటారు. వాళ్ల స్థితిగతులను మెరుగుపరచిన వారవుతారు. వారి మీద క్రిమినల్ కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయ రామ రాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆక్రమణలు చేసిన వారి మీద చర్యలు తీసుకున్నారా అంటున్నారు. చట్ట రీత్యా ఫారెస్టు యాక్టు ప్రకారం కేసులు పెట్టామంటే, ఆ కేసులను ఎత్తివేయాలంటున్నారు. వారు అడిగన దానిలోనే ద్వంద్వ వైఖరి కనిపిస్తోంది. ఫారెస్టు యాక్టు సెంట్రల్ యాక్టు. తప్పకుండా కేసులు పెడతాము. హరిజనులైనా, గిరిజనులైనా, పెత్తందార్లయినా, భూస్వాములైనా ఆ విధంగా చర్య తీసుకుంటాము. చట్టపరంగా కేసులు పెట్టాలి, తప్పదు. వాళ్లకు లీజుకి ఇవ్వమంటున్నారు. వన సంరక్షణ సమితులు అంటే ఉమ్మడి అటవీ యాజమాన్యం – దీనిలో ఫారెస్టు డిపార్టుమెంటు అజమాయిషీ ఉంటుంది. చేయాల్సినవి వీళ్లే చేస్తారు. లీజుకి ఇవ్వడం ఎట్టి పరిస్థితులలో జరగదు because as per the provisions of the Forest Act, the forest land cannot be given for lease.

ఉస్మాన్ సాగర్ పరీవాహక ప్రాంతంలో చట్ట విరుద్ధ నిర్మాణాలు

ప్రశ్న నెం. 268 (227)

శ్రీ పి. జనార్దనరెడ్డి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) చెరువులోకి వచ్చి చేరే వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉస్మాన్‌సాగర్ (గండిపేట) పరీవాహక ప్రాంతంలో మునిసిపలు కార్పొరేషనుకు చెందిన పట్టణ ప్రణాళికా అధికారులతో కుమ్మక్కై అక్రమ కట్టడాలు వెలసిన విషయం వాస్తవమేనా?

బి) ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు లేదంటున్నారు. కాని అక్కడ వాళ్లు చెప్పినట్లు లేదు. అనాథరైజ్డ్ కనస్ట్రక్షన్లు చాలా వచ్చాయి. హుడా వాళ్లకు అక్కడ పర్మిషను ఇచ్చే అధికారం ఉంది. కాని ఎవరో అనాథరైజ్డ్‌గా కట్టేక కూలగొట్టే హక్కు వాళ్లకు లేదు. ఉస్మాన్ సాగరు గాని, హిమాయత్ సాగరు గాని హైదరాబాదు ప్రజలకు 100 – 50 సంవత్సరాల క్రితం విశ్వేశ్వరయ్య గారు డిజైన్ చేసి కట్టించినవి. ఇపుడు సుమారు ఉస్మాన్ సాగరు నుంచి 25 ఎంజి నీళ్లు, హిమాయత్‌సాగరు నుంచి 28 ఎంజి నీళ్లు వస్తున్నాయి. వికారాబాదు నుంచి పై ప్రాంతాల నుంచి వస్తున్నాయి. ఉస్మాన్‌సాగరు కు 19, హిమాయత్‌సాగరుకు 10 కాలువ లున్నాయి. వీటి వల్ల నీళ్లు వస్తున్నాయి.

ఉ 9 . 40

దీనికి వచ్చే కాలువలకు అడ్డంగా కట్టలు, నిర్మాణాలు చేయడం వలన నీళ్లు రావడం కష్టం అవుతుంది . ఈ విధంగా చేయడం వలన గ్రావిటీ లెవెల్లో వచ్చే వాటర్ చాలా తక్కువ రేటులో హైదరాబాదుకు నీరు వస్తుంది . ఈ రెండు చెరువులు హైదరాబాదు, రంగారెడ్డి, జంటనగరాలు, పాతపట్నం ప్రజలకు గుండెకాయ వంటిది . ఇటువంటి ప్రాంతంలో ఈ రోజు విపరీతమైన ఫామ్ హౌస్‌లు రావడం జరిగింది . ఇంతకుముందు వచ్చినపుడు మేము ప్రతిపక్షంలో వున్నపుడు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేయడం జరిగింది . అందులో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, హుడా, మెంబర్ సెక్రటరీ, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రొఫెసర్ అండ్ స్పెషలిస్ట్ ఇన్ ఎన్విరానమెంట్ సైన్స్, ప్రొఫెసర్ ఇన్ లైఫ్ సైన్స్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ, డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్టు, చీఫ్ మేనేజరు ఓ అండ్ ఎం, సర్కిల్ నెం . 1 వీరంతా ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి హోటల్స్ ఫామ్ హౌస్‌లు దీనికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండరాదని చెప్పడం జరిగింది . అనాధరైజ్డ ఫామ్ హౌసెస్ వచ్చి డ్రైనేజి వెళ్లడం వలన ఉస్మాన్‌సాగర్, హిమయత్ సాగర్ పొల్యూషన్ అయితే, హుస్సేన్‌సాగర్ పరిస్థితి లాగా తయారవుతుంది . త్రాగడానికి ఈనీళ్లు పనికిరాకుండా అవుతుంది . దీనిపై మంత్రిగారు లేదు అని అంటున్నారు . రికార్డు ప్రకారం లేకుండా వుండవచ్చు . అక్కడ ఉన్నాయి . మేము చూపించగలుగుతాము . లావణ్య రియల్ ఎస్టేట్ వారికి సంబంధించిన పట్టాలు ఇచ్చారు, బిల్డింగులు కట్టారు . దీనిని డిస్‌మ్యాంటిల్ చేయించండి . చేసి ప్రజలను రక్షించండి . లేకపోతే విషపూరితమైన నీళ్లు తాగి మనమంతా చనిపోవడం జరుగుతుంది . త్రాగే నీళ్లకు ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయి, తగాదాలు అవుతున్నాయి, ప్రాణాలు పోతున్నాయి . ఇక వచ్చే నీళ్లను ఆపివేస్తే ఎట్లా అని అడుగుతున్నాను . దీనిపై ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కె రంగారావు : అధ్యక్షా, ఈ ప్రాంతంలో మొత్తం 84 గ్రామాలు, వీటిలో 12 గ్రామాలు హుడా పరిధిలో వున్నాయి . 36 గ్రామాలు ఎయిర్‌పోర్ట్ అథారిటీ వారి ఆధీనంలో ఉంది, 36 గ్రామాలు రంగారెడ్డి జిల్లా గ్రామపంచాయతీల పరిధిలో ఉంది . ఇవన్నీ కట్టడాలు వచ్చిన మాట వాస్తవం . అయితే గ్రావిటీ ద్వారా వాటర్ రావడానికి మనకు ఏ విధమైన అభ్యంతరం లేదు . దాదాపు 19 ఇంజనీరింగ్, ఒక మెడికల్ కాలేజ్ కూడా ఇక్కడ నిర్మించారు . ప్రభుత్వదృష్టికి, హుడా దృష్టికి వచ్చిన తరువాత దీనిపై రెస్ట్రిక్షన్ పెట్టడం జరిగింది . అదేవిధంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ వారు కూడా ఈ నిర్మాణాలకు వ్యతిరేకంగా కేసు పెట్టడం జరిగిందని గౌరవసభ్యులకు తమరిద్వారా తెలియజేస్తున్నాను . ఇది ఇలా ఉండగా, కొంతమంది వ్యవసాయదారులు, అక్కడ ఏ విధమైన నిర్మాణాలు జరుగకూడదు, దీనికి మే ము అంగీకరించమని గౌరవ ముఖ్యమంత్రిగారికి అపీల్ చేశారు . దానిపై గౌరవ ముఖ్యమంత్రిగారు 21 . 6 . 2004 న దీనిపై ఒక మీటింగ్ ఏర్పాటుచేసి ఇకముందు ఇలాంటి విషయాలు తలెత్తకుండా చూడాలనీ, సరస్సులను పరిరక్షించే ఆవశ్యకతను గురించి చర్చించడం జరిగింది . దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు . ఇవన్నీ పరిశీలనలో వున్నాయి . ఇంతేకాకుండా దీని విషయంలో ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ సంస్థను, ఈ విషయాన్ని పరిశీలించి ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించడం జరిగింది . ఆ రిపోర్టు వచ్చిన వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము . భవిష్యత్తులో అనాధరైజ్డ్ కనస్ట్రక్షన్ రాకుండా, ఈ రెండు సరస్సులను పర్రక్షిస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీ పి జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇంకా నిర్ణయం తీసుకోలేదని మంత్రిగారు అంటున్నారు . దీంట్లో క్లియర్‌గా ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది . దీనిమీద సుప్రీంకోర్టు ఆదేశం కూడా ఉంది . ఖురానా కంపెనీ ఒక పరిశ్రమను నిర్మిస్తామని సుప్రీంకోర్టుకు వెళితే, క్యాచ్‌మెంట్ ఏరియాలో పరిశ్రమలు రావద్దని ఆదేశించడరం జరిగింది . ఇంతకంటే పెద్ద సుప్రీం ఏముంది ? ఇది చాలా ముఖ్యమైనది, క్యాచ్‌మెంట్ ఏరియాకు చుట్టప్రక్కల 10 కిలోమీటర్ల లోపల మెడికల్ కాలేజ్‌లు, ఫామ్‌హౌస్‌లు, ఇండ్లు వచ్చాయి . ఇది హుస్సేన్‌సాగర్ లాగా మారిపోతుంది . మంచినీటికి చాలా కష్టం అవుతుంది . హైదరాబాద్‌కు 20 శాతం త్రాగునీరు ఇక్కడనుండే వస్తుంది . సింగూరు వాటర్‌కు ఉన్న ఇబ్బందులు దానికి ఉన్నాయి, అలాగే కృష్ణా వాటర్‌కు కూడా ఇబ్బందులు వున్నాయి . దీనివలన యూనిట్ రు 4 వస్తుంది . గ్రావిటీ లెవిల్లో తేడా వస్తుంది . మంత్రిగారిని కోరేది నిర్మాణం అయిన మెడికల్ కాలేజ్‌ని డిస్‌మ్యాంటిల్ చేస్తారా ? వారు హుడా పర్మిషన్ లేకుండా కట్టారు, గ్రామ పంచాయతీలు పట్టించుకోవడం లేదు . కాబట్టి దీనిపై ఒక స్పెషల్ స్క్వాడ్‌ను పెట్టి డిస్‌మ్యాంటిల్ చేస్తారా ? ప్రాణాలను రక్షించే పరిస్థితి . ఇవి విషపూరితం అయితే పూర్తిగా హైదరాబాద్ ప్రజలు చనిపోతారు . ..... మైక్ కట్ చేశారు, ఇదేమి న్యాయం సార్, మైక్‌కు ఇబ్బంది చేస్తే ఎట్లా సార్ ? తప్పు చెబుతున్నానా సార్ ? అన్ పార్లమెంటరీ మాట్లాడుతున్నానా ? మీకు ఎందుకు బాధ అవుతుంది ? నాకు అర్థం కావడంలేదు . హైదరాబాద్ ప్రజలకు ఏమన్నా అయితే ఎవరు బాధ్యులు సార్, పర్మిషన్ లేకుండా కట్టినపుడు మంత్రిగారు ఒప్పుకుంటారా ? ఇవన్నీ చెబుతున్నారు . మీరు మైక్ కట్ చేస్తున్నారు, మా గొంతు నొక్కితే ఎట్లా సార్ ?

(అపోజిషన్ బెంచెస్ నుండి హౌస్ కమిటీ వేయండి అని అనసాగారు)

హౌస్‌కమిటీ వేయండి . కాలేజెస్, ఫామ్ హౌస్‌లు, పర్మిషన్ లేకుండా కట్టారు . మెడికల్ కాలేజ్ ఎవరిదో వారిపై చర్య తీసుకోండి . కోట్ల రూపాయలు తీసుకుని గత ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లకు పర్మిషన్ ఇచ్చారు

? దీనివలన హైదరాబాద్, సికిందరాబాద్ ప్రజలకు నష్టం కలుగుతున్నది . మంత్రిగారు ఏదన్నా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పెట్టి డిస్‌మ్యాంటిల్ చేస్తారా అని అడుగుతున్నాను .

శ్రీ కె రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యుల ఆందోళనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను . కానీ అది మా పరిధిలో లేని కార్యక్రమం . పంచాయతీ పరిధిలో, ఎయిర్ పోర్ట్, గ్రామ పంచాయతీల పరిధిలో ఈ నిర్మాణాలు జరిగాయి . మా పరిధిలో వచ్చినవి చాలా కొద్ది గ్రామాలు ఉన్నాయి . మేము చాలా జాగ్రత్తగా చేస్తున్నాము . దీనికోసం అధ్యయన కమిటీని ఏర్పాటుచేశాము . దానికి కావలసిన ఆర్థికసహాయం కూడా ఏర్పాటుచేశాము . దానిని వెంటనే రిపోర్టు సబ్మిట్ చేయమని కోరడం జరిగింది . రిపోర్టు వచ్చిన తరువాత హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ పరీవాహక ప్రాంతాల కట్టడాలను పరిశీలించి, రిపోర్టు ఆధారంగా ఆక్రమణలు పరిశీలించి తప్పకుండా గౌరవసభ్యులు కోరినట్లు వెంటనే చర్య తీసుకుంటాము . ఈ రెండు సరస్సులను పరిరక్షించడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ పి జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గతంలో గండిపేట, ఉస్మాన్‌సాగర్‌లకు దగ్గరలో గెస్ట్ హౌస్, ఫైవ్‌స్టార్ హోటల్‌కు గత ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది . ముడుపులు తీసుకుని లీజ్‌కు ఇచ్చింది . దానిని క్యాన్సిల్ చేస్తారా ?
ఉ.9.50

సర్, ఈ ఫైవ్ స్టార్ హోటల్‌కు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు ? దాని మీద ఏ విధంగా చర్య తీసుకుంటారు ? వారి లైసెన్స్‌ను క్యాన్సిల్ చేయమని చెప్పండి, ఆ హోటల్ రాకుండా ఆపమనండి.

శ్రీ కోనేరు రంగారావు : సర్, పరిశీలన చేస్తాము.

నాబార్డ్ సహాయంతో రోడ్లు

ప్రశ్న నెం.228(211)

సర్వశ్రీ నాగం జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు), దూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు), కొత్తపల్లి సుబ్బారాయుడు(నర్సపూర్), చిన్నం బాబూ రమేష్ (ఎల్లపరం)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) గత పది సంవత్సరాలలో (1994-2004) రాష్ట్రంలో నాబార్డు, ఇతర సంస్థల ఆర్థిక సహాయంతో వేసిన రోడ్లు ఎన్ని ?

బి) ఇందుకోసం ఖర్చు చేసిన మొత్తమెంత ?

సి) లోగడ పంచాయతీరాజ్ శాఖ నుండి రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేసిన రోడ్లు వేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవనీయ రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ జక్కంపూడి రామమోహన రావు)ః

ఎ) నాబార్డ్ సహాయంతో 5,631 కి.మీ పొడవు గల రోడ్లను చేపట్టడమైంది. ఎ.పి.ఇ.ఆర్.పి., ఎ.పి.ఎస్.హెచ్.పి. క్రింద ప్రపంచ బ్యాంకు నిధులతో 5,802 కి.మీ. పొడవు గల 189 ప్యాకేజీలను అభివృద్ధి చేయడం జరిగింది. ఎ.పి.హెచ్.ఎం. ఇ.పి.ఆర్.పి. పథకం క్రింద 774 కి.మీ. పొడవు గల రోడ్లను అభివృద్ధి పరచడం జరిగింది.

బి) సదరు రోడ్ల కోసం నాబార్డు క్రింద రు.866 కోట్ల మొత్తాన్ని ఎ.పి.ఇ.ఆర్.పి., ఎ.పి.ఎస్.హెచ్.పి. క్రింద రు.2405 కోట్ల మొత్తాన్ని, ఎ.పి.హెచ్.ఎం. ఇ.పి.ఆర్.పి. పథకం క్రింద రు.283 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

సి) పంచాయతీరాజ్ శాఖ నుండి స్వాధీనం చేసుకున్న 5,631 కి.మీ పొడవు గల రోడ్లను నాబార్డ్ క్రింద అభివృద్ధి పరచడం జరిగింది. గ్రామీణాభివృద్ధి ప్రాజక్ట్ కార్యాచరణ ప్రణాళిక, అమలు కార్యక్రమం ప్రకారం గ్రామీణ ప్రాంతంలోని అన్ని రోడ్లను 2007 సంవత్సరం ఆఖరు నాటికి రోడ్లు, భవనాల ప్రమాణాల మేరకు తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః స్పీకర్ సర్, మీ ద్వారా మంత్రిగారిని ఒక సందేహాన్ని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. (ఎ) ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో వారు నాబార్డ్ సహాయంతో 5,631 కి.మీ. రోడ్డు అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అట్లాగే (సి) ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పంచాయతీరాజ్ శాఖ నుంచి స్వాధీనం చేసుకున్న 5,637 కి.మీ. రోడ్డును నాబార్డ్ క్రింద అభివృద్ధి పరచడం జరిగిందని చెప్పారు. నేను గౌరవ మంత్రిగారిని ఒకటే క్లారిఫై చేయమని కోరుతున్నాను. నాబార్డ్ సహాయంతో రాష్ట్రంలో ఆర్ అండ్ బి క్రింద ఎన్ని వేల కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి పరచడం జరిగింది ? అందులో పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి కు బదిలీ చేసిన రోడ్లు ఎన్ని కిలోమీటర్లు వున్నాయి అనేది ఒకటి.

మంత్రిగారు, రాష్ట్రంలో వివిధ ప్రాజక్ట్‌ల క్రింద గత 10 సంవత్సరాలలో 13,177 కి.మీ. రోడ్లను దాదాపు రు.3600 కోట్లతో చేపట్టినట్లు ఆయన సమాధానంలో చెప్పారు. ఈ సందర్భంగా మంత్రిగారిని నేను అడిగేది మొత్తం ఎన్ని కిలోమీటర్ల రోడ్డును పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి కు బదిలీ చేయడం జరిగింది ? ఈ బదిలీ చేసిన రోడ్లలో ఎన్ని కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయడం జరిగింది, ఇంకా ఎన్ని కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయాల్సిన అవసరం వుంది ? మిగిలిన రోడ్లను అభివృద్ధి చేయడానికి గతంలో ఒక ప్రణాళికను తీసుకున్నారు.

రాబోయే 5 సంవత్సరాలలో పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి కు బదిలీ చేసిన రోడ్లు అన్నిటినీ అభివృద్ధి చేయాలని ఒక ప్రణాళికను ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. మీరు మిగిలిన రోడ్లను, ఏవైతే పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి కు బదిలీ చేసిన రోడ్లు వున్నాయో, వాటిని ఎన్ని సంవత్సరాలలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రామమోహన రావు : సర్, పంచాయతీరాజ్ శాఖ నుండి సుమారు 19,565 కి.మీ. రోడ్లను ఆర్ అండ్ బి టేకోవర్ చేయడం జరిగింది. ఇందులో 5,631 కి.మీ. రోడ్లను పూర్తి చేయడం జరిగింది. మిగిలిన వాటిలో 13,500 కి.మీ. రోడ్లను 2007 లో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది. వీలైనంత త్వరలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ నుంచి కేటాయింపులు జరిపి కాని, లేక నాబార్డ్ నుంచి వచ్చే గ్రాంట్స్ ద్వారా కాని పూర్తి చేస్తాము.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఆల్‌రెడీ గతంలోనే కొన్ని టేకోవర్ రోడ్లను నాబార్డ్‌కు పంపించడం జరిగింది. అవి ఏమైనా ప్రభుత్వ పరిశీలనలోవున్నాయా ? ఎందుకంటే మా దగ్గర వున్నూరు – వల్లూరు రోడ్లను నాబార్డ్ క్రింద పంపించడం జరిగింది. అటువంటి రోడ్లు రాష్ట్రంలో ఎన్ని నాబార్డ్ పరిశీలనలో వున్నాయి, ఎప్పటిలోగా వాటిని పరిశీలన చేస్తారు ?

శ్రీ జె. రామమోహన రావు : అధ్యక్షా, నాబార్డ్ వారి పూర్తి స్థాయి పర్మిషన్ లేకుండానే గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఒక జి.ఒ.ను ఇస్యూ చేసి ఈ రోడ్డును టేకప్ చేయడం జరిగింది. రు.110 కోట్ల విలువ గల పనులను వారు పూర్తి చేసారు. వాటిని అన్నిటినీ యాక్షన్ ప్లాన్‌లో పెట్టి, వచ్చే బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని తగ్గింపు చేసి ఆ బిల్స్‌ను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఏవైతే శాంక్షన్ చేసామో, వాటిలో మార్పులు చేయడం లేదు. వాటిని అట్లాగే కంటిన్యూ చేస్తాము. కొత్త ప్రపోజల్స్ కూడా వస్తున్నాయి. వాటిని పరిశీలన చేసి, కొత్తగా వచ్చే నాబార్డ్ నిధులతో కాని బడ్జెట్‌లో కొత్తగా చేసే ఎలొకేషన్స్‌తో కాని ఫేజ్డ్ మేనర్‌లో పూర్తి చేస్తాము.

అదిలాబాద్ జిల్లాలో చల్లంపేట ప్రాజెక్టు

ప్రశ్న నెం.229(625)

sri N. Diwakar Rao(Luxettipet) - Will the Hon'ble Minister for Major Irrigation be pleased to state:

a) Whether it is a fact that Challampet Project in Luxettipet Assembly Constituency, Adilabad District
   is a supplementary Reservoir to the Kadam Project;
b) Whether it is also a fact that if the Challampet Project is completed, about 20,000 acres of tail end lands will get water; and
c) If so, the time by which the Challampet Project will be completed?

MINISTER FR MAJOR & MEDIUM IRRIGATION. (SRI P.LAXMAIAH)

a) No, Sir. There is no existing project by name Challampet Project. However, Challampet Project in Luxettipet Assembly Constituency in Adilabad District is under investigation (Survey).
b) The Scheme is under investigation. The ayacut that will get water will be assessed after completion of the Surveys.
c) Does not arise.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. అక్కడ వర్షపాతం రాష్ట్రంలోనే అత్యధికంగా వుంటుంది. 1200 మి.మీ. పైననే వుంటుంది. కాని ఎటువంటి మైనర్ ఇరిగేషన్

ప్రాజక్ట్‌నూ డపలప్ చేయలేదు. కడెం ప్రాజక్ట్‌కు అనుబంధంగా వుండే రిజర్వాయర్ నిర్మాణం చేపడితే అక్కడ టెయిల్ ఎండ్ వరకూ నీళ్లు వెళ్లి, మొత్తం 20,000 ఎకరాలకు నీరు అందుతుంది. ఈ ప్రాజక్ట్‌ను ఇన్ని సంవత్సరాల నుంచి ఎందుకు పెండింగ్ పెట్టారు, ఎందుకు దీని నిర్మాణం చేయలేదో చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. మీరు ఎప్పుడు దీనిని పూర్తి చేయగలుగుతారు ?

ఎందుకంటే, మాది వెనుకబడిన జిల్లా. అక్కడ వాటర్ అవైలబిలిటీ వుంది, దానికి సరియైన యుటిలిటీ లేక వృధాగా పోతోంది. అటువంటి చోట ఆ ప్రాజక్ట్‌ను సత్వరమే పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కడెం కెనాల్ దగ్గర, 68వ కి.మీ. దగ్గర ఈ అవకాశం వుందని ప్రభుత్వం దృష్టికి వచ్చిన తరువాత, 1995 లోనే హనుమంతరావు అనే రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గారిని 12-12-1995 నాడు అక్కడకు పంపించి తగు సూచనలు చేయమన్నాము. ఆ సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఈ మధ్యనే గౌరవ శాసన సభ్యులు దివాకర రావు గారు చేసిన సూచన మేరకు ఈ పరిశీలనను పూర్తి చేయడానికి, గతంలో పెండింగ్‌లో వున్న ప్రాజక్ట్‌లనే కాకుండా పెండింగ్‌లో, పరిశీలనలో వున్న ఇటువంటి చిన్న, మధ్య తరహా అంశాలన్నిటిని కూడా పరిశీలించి, నెల రోజుల లోపలే తుది సర్వే ఎస్టిమేట్స్‌ను పూర్తి చేసిన తరువాత ఈ ప్రాజక్ట్‌ను చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ ప్రాజక్ట్ ద్వారా, వారు చెప్పినట్లుగా 20,000 ఎకరాల ఆయకట్ట స్థిరీకరణ జరుగుతుందని, అదనంగా నీటిని కడెం కెనాల్‌కు ఉపయోగించే అవకాశం వుంది కాబట్టి తప్పకుండా దానిని చేపట్టే ప్రయత్నం చేస్తాము.

ఎన్నికైన సంస్థల రద్దు

ప్రశ్న నెం.230(.474)

.Sri Y. Ramakrishnudu(Thuni), T.Devender Goud (Madchal) and G. Sayanna (Secunderabad -Contonment) - Will the Hon'ble Minister for Panchayat Raj be pleased to state:

a) Whether it is a fact that the Government has taken a decision to supersede the existing elected bodies of Panchayats and Municipalities; and
b) If so, the reasons therefor?

MINISTER FOR PANCHAYAT RAJ (SRI J.C. DIWAKAR REDDY):

a) No, Sir.
b) Does not arise.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ గారూ, అధికారాల బదలాయింపు కార్యక్రమానికి సంబంధించి కొంత వరకూ గత ప్రభుత్వంలోనే ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. ఆ ఎక్సర్‌సైజ్‌ను ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు, ఎప్పటిలోగా లోకల్ బాడీస్‌కు బదలాయిస్తారనేది చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వం నామ మాత్రంగా జి.ఒ.ను మాత్రమే ఇస్యూ చేసారు కాని ఇప్పటికీ అధికారాల బదలాయింపు జరగలేదు. దానిని చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుంది. దానికి ఒక సబ్ కమిటీని వేసాము. ఏ రకంగా చేయాలి, సి.ఇ.ఒ.ను ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేయాలా, ఈ

బాధ్యతలను ఏ రకంగా బదలాయింపు చేసి, వారికి ఆర్థికంగా ఏ విధంగా చేయాలనే ఆలోచనతో ఒక సబ్ కమిటీని వేసాము.

ఉ.10.00

సబ్ కమిటినే కాకుండా, శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత, జిల్లాధ్యక్షులు, మండలాధ్యక్షులను కూర్చోపెట్టి ఖచ్చితంగా నూటికి నూరుపాళ్లు బదలాయింపు చెయడం జరుగుతుంది.

ప్రకటన

MR. SPEAKER : I am to announce to the House that as per the proviso to Rule 41 and 51 of the Rules of Procedures and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 98 Starred Questions, 18 Un-starred Questions, 77 Short Notice Questions not included in the List till 29-07-2004 are placed on the Table of the House and that they shall form part of the proceedings of the House.

I am to announce to the House that in respect of Starred, Un-starred and Short Notice Questions, issues under Rule 74, under Rule 304 which were admitted and communicated to the departments for which answers have not been received, the Ministers concerned are requested to furnish the replies directly to the concerned Members.

I am directing the Cabinet to ensure that the issues raised by the Members during Zero Hour are also duly furnished to the concerned Members.

సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ మాజీ శసన సభ్యులు శ్రీ జి. కృష్ణం నాయుడు గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri G. Krishnam Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri G. Krishnam Naidu represented Gompa Assembly Constituency, Visakhapatnam District during 1967-72 and 1972-78. He served as President, Panchayat Samithi from 1952 to 1967, and he also served as President of Co-operative Land Mortgage Bank from 1962 to 1972. He did a lot of service for the development of his constituency.

He died on 17th May, 2004. He was 75 years old.

We shall observe 2 minutes silence as a mark of respect to the departed soul.

(The House then observed silence for two minutes as a mark of respect to the departed soul.)

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 10.04 a.m. for Tea Break for ten minutes)

(The House re-assembled at 10.23 a.m. after the tea break with the Hon'ble Speaker in the Chair.)

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 44th Annual Report and Accounts of Andhra Pradesh State Warehousing Corporation for the year 2001-2002, in compliance with Section 31(11) of Warehousing Corporation Act, 1962.

2. A copy in each of the following Regulations made by the Andhra Pradesh Electricity Regulatory Commission, in compliance with Section 182 of the Electricity Act, 2003.

Sl.No.	Regulation	Name of Regulation	Date of Notification
1.	1 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Establishment of Forum and Vidyut Ombudsman for redressal of grievance of consumers).	06.02.2004
2.	2 0f 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Constitution of State Advisory Committee and its functioning), Regulation, 2004.	09.02.2004
3.	3 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Licensee's duty for supply of electricity on request) Regulation, 2004.	05.03.2004
4.	4 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Procedure for filing appeal before the Appellate Authority)Regulation, 2004.	10.03.2004
5.	5 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Electricity Supply Code) Regulation, 2004.	17.03.2004
6.	6 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Security Deposit)Regulation, 2004.	17.05.2004
7.	7 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Licensees' Standards of Performance) Regulation, 2004.	22.06.2004
8.	8 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Demand License Conditions) Regulation, 2004.	01.07.2004
9.	9 of 2004	Andhra Pradesh Electricity Regulatory Commission (Transitory Provisions for Determination of Tariff) Regulation, 2004.	01.07.2004

3. A copy of the Notification issued in G.O.Ms.No.112, Law Department, dated 13.09.2003, and G.O.Ms.No.113, Law Department, dated 13.09.2003, as required under Section 26 (1) of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 and the Section 24(1) of the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992, respectively.

4. A copy in each of the following Reports, as required under clause (2) of Article 151 of the Constitution of India:

   i) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2003 (Civil).
   ii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2003 (Revenue Receipts).
   iii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2003 (Commercial).

5. A copy of the Annual Accounts and the Audit Report thereon of Andhra Pradesh State Road Transport Corporation for the year 2001-2002, as required under Section 33(4) of Road Transport Corporation Act, 1950.

ప్రకటన

400 కె.వి. టవర్సు పై సభా సంఘం నివేదిక సమర్పణ

A Copy of the Report of the House Committee to enquire into the Collapse of 400 K.V., 220 K.V., and 132 K.V., Line Towers, which was presented to the Speaker on 13.11.2003, under Direction No.42 (vi) issued by the Speaker on 01.10.1999.

ప్రకటన

I am to announce to the House that a working lunch has been arranged in the inner lobbies of the Assembly Building at 1.00 p.m. today. Members are requested to participate in the lunch. Press is also requested to participate in the lunch arranged behind the Committee Hall No.I Assembly Buildings.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PINNAMENI VENKATESWARA RAO, MINISTER FOR HIGHER EDUCATION: Sir, I beg to move

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004 be taken into consideration."

MR.SPEAKER: Motion moved.

శ్రీ వై. రామకృష్ణుడుః సైలెంట్ ఫీచర్స్ చెప్పమనండి మాకు అర్థమవుతుంది.

మిస్టర్ స్పీకర్ః అమెండ్‌మెంట్ ఉద్దేశ్యం ఏమిటో బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః ఆచార్య నాగార్జున, ఆయన పుట్టిన ప్రదేశంలో యూనివర్సిటీని పెట్టడం . ఆయన పెద్ద వైద్య విజ్ఞాన శాస్త్రజ్ఞులుగా ఆ రోజుల్లో ఉండబట్టి ప్రత్యేకంగా ప్రసిద్ధి చెందారు. బౌద్ధ మత ప్రచారకులుగా ఉన్నారు. నాగార్జున యూనివర్సిటి 1976లో ఈ పేరుతో పెట్ట లేదు. కాబట్టి ఆచార్య

పేరు చేర్చాలని తీర్మానం మీద ఆచార్య పేరు చేర్చడం జరిగింది. జనవరి నెలలో శాసన సభ ప్రారంభం కాకపోవడంవల్ల ఇది కాలేదు. కాబట్టి ఈ రూపంలో తీసుకురావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: నాగార్జున్ యూనివర్సిటిని ఆచార్య నాగార్జున యూనివర్సిటిఅని పిలవడం జరుగుతుంది.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఆచార్య నాగార్జునుడు ఆనాడు బౌద్ధమత ప్రచారకులుగా గుంటూరు జిల్లాలోనే నందికొండ ఆ ప్రాంతంలో ఆ రోజుల్లోనే ప్రసిద్ధ కావడం, ఈనాడున్న నాగార్జునసాగర్ ప్రాంతంలో వారి పేరు మీద ఏర్పాటు చేయడం, అలాగే ఒక విశ్వవిద్యాలయాన్ని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేయాలని అనుకొన్నప్పుడు నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఆనాడు ఏర్పాటు చేసిన తరువాత దానికి ఈనాడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంగా మార్చడం చాలా సంతోషం. నేను గౌరవ మంత్రిగారిని విజ్ఞప్తి చేసేదేమంటే, పేరు మార్చడం చాలా సంతోషదాయకం. మన రాష్ట్రంలో మిగతా యూనివర్సిటీలతో పోలిస్తే, అనుబంధంగా అక్కడ ఇంజనీరింగ్ కళాశాలలు కూడా లేని పరిస్థితి చూస్తున్నాము. మెరుగైన సౌకర్యాలు లేని పరిస్థితి చూస్తున్నాము. యూనివర్సిటి ఉంది, కానీ విద్యావరంగా రావలసిన ప్రాధాన్యత ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వలేదన్న అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. మంత్రిగారిని విజ్ఞప్తి చేసేదేమంటే, ఈపేరుని ఆచార్య నాగార్జున పేరు మీద ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం, ఏ విధంగా ఆయన ప్రఖ్యాతి గాంచారో, యూనివర్సిటిని కూడా అదే స్థాయిలో తీసుకువెళ్లవలసిన అవసరం ఎంతయినా ఉంది. అది తమరు దృష్టిలో పెట్టుకోవాలి. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని రేపు రాబోయే రోజులలో యూనివర్సిటీని ఉన్నత స్థాయిలో తీసుకువెళ్లేందుకు ఆ యూనివర్సిటికి కావలసినది. మిగతా వాటిలో ఆ విధంగా, ఏదయినా రాష్ట్రంలో యూనివర్సిటీలు చూస్తే, ప్రతీ చోటా వాటికి అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. నాగార్జున యూనివర్సిటిలో మాత్రము కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఏర్పాటు చేసిన యూనివర్సిటీలకు అనుబంధంగా కనీసం ఒక ఇంజనీరింగ్ కళాశాల లేని పరిస్థితి ఉంది. కాబట్టి మంత్రిగారిని కోరేదేమంటే, ఆచార్య నాగార్జున పేరుగా ఏర్పాటు చేసుకున్న విశ్వవిద్యాలయం కాబట్టి దాని అభివృద్ధికి ప్రభుత్వపరంగా రాబోయే రోజులలో చర్యలు తీసుకోవాలి.

శ్రీ కొమిరెడ్డి రాములు: ఈ యూనివర్సిటితోబాటు, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ మధ్యలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఏరియాలో యూనివర్సిటీని స్థాపిస్తే, కరీంనగర్ నుండి ఆదిలాబాద్, నిజామాబాద్ ఈ మూడు జిల్లాలు ఎడ్జ్యుకేషన్‌వైజ్ వెనకబడి ఉన్నాయి. ప్రభుత్వం మీద పెద్ద ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉండదు. అక్కడ పెద్ద క్యాంపస్ ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ బిల్డింగ్స్ ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. దయచేసి ఈ అకడమిక్ ఇయర్‌లో ఒక యూనివర్సిటి ఏర్పాటు చేయాలని తమ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ మూడు జిల్లాల్లో ఎడ్జ్యుకేషన్ ఇన్స్‌ట్యూషన్స్ కరువుగా ఉన్నాయి. దయచేసి మెట్‌పల్లి కి ఇంజనీరింగ్ కాలేజ్ తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ , రంగారెడ్డి జిల్లా నుండి కోరుతున్నాను. శ్రీరాంసాగర్ క్యాంపస్‌లో అన్నీ ఉన్నాయి. యూనివర్సిటి పెడితే ఈప్రాంతానికి లాభం అవుతుంది. టెక్నికల్ ఎడ్జ్యుకేషన్ మినిస్టర్‌గారిని ఇంతకుముందు అడగడం జరిగింది. ఇప్పుడు మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ సభలో ఇక్కడ ఉండకపోవచ్చు. శ్రీరాంసాగర్ క్యాంపస్‌లో అక్కడంతా ప్రాపర్టీస్ వృధాగా ఉన్నాయి. అది ఎంతో పెద్ద క్యాంపస్. దయచేసి అక్కడ యూనివర్సిటీని స్థాపించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, నాగార్జునా విశ్వ విద్యాలయానికి ఆచార్య పేరును అదనంగా చేర్చడంలో మాకు అందరికీ అభ్యంతరం లేదు. అది అందరం సంతోషించవలసిన విషయం . ఆ విధంగా మహా వ్యక్తులు, ప్రముఖుల పేర్లను మరచి పోకుండా జ్ఞాపకం ఉంచుకోవడం జరుగుతుంది. అనేక రంగాలలో నిష్ణాతులైన అమర జీవులను స్మరించడం మంచిదే. కాబట్టి మీరు ఆ విధంగా పేరు పెట్టడం సంతోషం . కానీ ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. విశ్వ విద్యాలయాలకు పేర్లు మార్చినంత మాత్రాన కాకుండా, విశ్వ విద్యాలయాలలో ఉన్నటువంటి మిగిలి వారికి సంబంధించిన విషయాలను, విద్యను బోధించే వారి, విద్యావసరాలకు సంబంధించి లోతుకు పోయి ఆలోచించవలసిన ఒక తలంపు ప్రభుత్వానికి రావలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకో విషయమండీ, ఇప్పటి పరిస్థితులలో ఈ పేరు మార్చడం బాగుంది. ఇంకా కొంత ప్రాముఖ్యతకు తీసుకురావాలి. అటువైపు ఉన్నటువంటి ఆంధ్ర యూనివర్శిటీలో గానీ, ఇక్కడ ఉన్నటువంటి ఉస్మానియా యూనివర్శిటీలో గానీ అనేక రకాల ఒడిదుడుకులు, అవకతవకలతో అల్లాడుతున్న పరిస్థితి ఉంది. వీటి మీద మీరు దృష్టి సారించి ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని తీసుకుని తగిన విధంగా చేయాలి. విద్యను ఆర్జించవలసిన వారికి అక్కడ ఉన్న ప్రొఫెసర్స్ అనేక రకాలుగా సేవలు అందిస్తున్నారు. అయితే ఆ ప్రొఫెసర్స్ మనోవేదనకు గురి అవుతున్నారు. ఆ విధంగా వారికి మనోవేదన లేకుండా చూడవలసిన అవసరం మనకు ఉంది. అదే విధంగా ఆంధ్ర యూనివర్శిటీలోనూ, ఉస్మానియా యూనివర్శిటీలోనూ జరిగిన అక్రమాలకు సంబంధించి కేసులు కొన్ని ఉన్నాయి. వాటిని పరిశీలించి, వాటిని తొలగించవలసిన అవసరం ఉంది. అలాగే విద్యకు సంబంధించి, ఇతరత్రా అసదుపాయాలు చాలా ఉన్నాయి. వాటిని తొలగించి, తగు సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన వైఖరిని తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి
విజ్ఞప్తి చేస్తున్నాను.

పేరు మార్చడం పై మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దానిని మేము స్వాగతిస్తున్నాం. అయితే అది అక్కడ ' మేడి పండు పలె ఉండ రాదు . ' లోతుగా చూసినా కూడా లోతుగా కూడా అన్ని రకాలుగా మేడిపండు పైన ఎలా ఉంటుందో అలా ఉండాలి. మేడి పండు లోపలి పలె ఉండ రాదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్ . వెంకట రెడ్డి : అధ్యక్షా, నాగార్జున యూనివర్శిటీ పేరును, ఆచార్య చేర్చడంతో మార్చడానికి మేము కూడా స్వాగతిస్తున్నాము. అయితే దీనికి సంబంధించి పేరు మార్చడానికి మీరు ఎంత ఆలోచించారో, అలాగే ఆ యూనివర్శిటీలలో రానున్న కాలంలో విద్యా ప్రమాణాలను , అక్కడ ఉన్నటువంటి అడ్మినిస్ట్రేషన్ పరిపాలనకు సంబంధించి లోతుగా అనేక విషయాలపై ఆలోచించాల్సి ఉంది. ఈ యూనివర్శిటీలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా, కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్‌గా పని చేస్తున్నారు. వారికి ప్రమోషన్స్ విషయంలో చాలా గందరగోళం ఉంది. ఈ పేరు మార్చడంలో ఒక ఆదర్శ మూర్తి పేరును ఎప్పుడయితే పెడుతున్నారో, ఆ ఆదర్శమూర్తుల పేరే కాదు, వారి ఆదర్శాలను కూడా నిలబెట్టడాన్ని భవిష్యత్తులో కొనసాగించేలా ఉండాలి.

అందుకోసం పరిపాలనకు సంబంధించి చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాలను పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే మొత్తం భారత దేశంలో ఈ యూనివర్శిటీ బోధనా విషయంలో కూడా మంచి పేరు తీసుకు వచ్చే విధమైన భావనతో ప్రభుత్వం పరిశీలించాలని కూడా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఉన్నత విద్యా శాఖా మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును మేము బలపరుస్తున్నాం . సమర్థిస్తున్నాం . అదే సందర్భంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో వందలాది టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడం లేదు. అక్కడ రిక్రూట్‌మెంట్స్ లేవు. పని చేస్తున్న వారంతా కాంట్రాక్స్ బేసిస్‌లో, టెంపొరరీ బేసిస్‌లో చేస్తున్నారు. ఎంతో కాలంగా ఈ విధంగా పని చేస్తున్న వారంతా తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్, డెయిలీ వేజెస్‌తో పనిచేసే వారి పరిస్థితి ' గాలిలో ఉన్న దీపంలాగా ' ఉంది. వాళ్ల జీవిత మనుగడ చాలా కష్టంగా ఉంది. కాబట్టి వారందరినీ ఆ ఉద్యోగాలలో పెర్మినెంట్ చేయాలని, రెగ్యులరైజ్ చేయాలని , వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అప్పుడే విద్యా ప్రమాణాలను నిలబెట్టడం సులభతరం అవుతుందని తెలియజేస్తున్నాను.

విశ్వ విద్యాలయాల పేర్లలో మహానుభావుల పేర్లను పెట్టడం ద్వారా వారిని గుర్తుంచుకోవడం జరుగుతుంది. కాకతీయ విశ్వ విద్యాలయం పేరు కాకతీయ సామ్రాజ్యాన్ని గుర్తుకు తెస్తుంది. అదే కాకుండా ఇంకా విద్యా ప్రమాణాలను పెంచాల్సిన అవసరం కూడా ఉంది. ఈ రోజయ అలాంటి విద్యను చదువు తున్నారు. ఈ నాడు ఎలాంటి చదువులు చదువుతున్నారంటే, ఒక్కోసారి ఆశ్చర్యం వేస్తుంది.

' కట్నం డబ్బుల కోసం పట్నం చదువులు – కట్నం డబ్బుల కోసం పట్నం చదువులు,
చదువుల కోసం సూటూ బూటూ వేషం – నీటుగ అతికిన మీసం –
సూటూ బూటూ వేషం – నీటుగ అతికిన మీసం . పుట్టుడు మీసం కాదు '.

పుట్టుడు మీసం రావడం లేదు. అసలు మీసాలు రావడం లేదు. కాబట్టి విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని, అక్కడ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలిని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, అందరూ కూడా బిల్లును ఆమోదించినందుకు చాలా సంతోషం . అలాగే నరేంద్ర గారు, రాములు గారు చెప్పారు. రాములు గారు వేరే విషయం మాట్లాడారు. ఆ సబ్జెక్టు జిల్లాకు సంబంధించింది తర్వాత యూనివర్శిటీ గురించి మాట్లాడటం జరుగుతుంది. అలాగే నోముల నరసింహయ్య గారు , వెంకట రెడ్డి గారు చెప్పిన ప్రకారం ఆ ఆదర్శ మూర్తుల పేర్లు పెట్టడమే కాదు, దానికి తగినట్లుగా యూనివర్శిటీలో విద్యా ప్రమాణాలను పెంచాల్సిందిగా చెబుతున్నారు. తప్పకుండా వారు చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. యూనివర్శిటీలను పూర్తిగా బాగు చేయడానికి మెరుగు పడే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

అలాగే సత్యనారాయణ రెడ్డి గారు చెప్పినట్లు పెట్టుడు మీసాలు కాకుండా పుట్టుడు మీసాలు... ఇప్పుడు పుట్టుడు మీసాలు లేవు. కాకతీయ యూనివర్శిటీ గురించి ఆయన చెప్పినట్లుగా సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. అలాగే రెగ్యులర్ పోస్టులను ఫిలప్ చేయాలని వారు చెప్పారు. దానిని కన్సిడరేషన్‌లోకి తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మేము బిల్లును స్వాగతించాము. సపోర్టుచేశాం . మెరిట్ రీడర్స్‌కు సంబంధించి ఒక సమస్య ఉంది. ఉస్మానియా యూనివర్శిటీలో ఒక రకంగా, మిగిలిన చోట్ల ఒక రకంగా ఉన్న సమస్యల గురించి చెప్పారు. వాటికి సంబంధించి ఒక నిపుణుల కమిటీ వేసి, ఈ బిల్లుతోబాటు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఒక మాట ఎందుకంటే ఇది బిల్లు, (They are permitted to submit this thing here) నా రిక్వెస్టు ఏమిటి అంటే అందరికీ సమాన వేతన స్కేల్సు అమలు చేయాలని. ఉస్మానియా యూనివర్శిటీలో మెరిట్ రీడర్స్ కు వేతనాలు అందరితో సమానంగా ఇవ్వాలని వారు కోర్టుకు పోవడం జరిగింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పు వారికి ఫేవర్‌గా వచ్చింది. అయినప్పటికీ దానిని అమలు చేయాల్సి ఉంటుందని వారు ఆ తీర్పును ప్రక్కన బెట్టి , దానిని అమలు చేయకుండా ఉండటం కోసం మళ్లీ సుప్రీం కోర్టుకు వెళ్లారు. ఇది అన్యాయం . మన ఆంధ్ర దేశంలోని యూనివర్శిటీలన్నిటిలో సమాన వేతనాలు ఉండాలి. ఆ విధంగా లేకపోవడం మూలంగా ఉద్యోగులు మానసిక క్షోభకు గురి అవుతున్నారు. అలా కాకుండా ఉండాలంటే అన్ని రకాలుగా వ్యవస్థను బాగు చేసే విధంగా విశ్వ విద్యాలయాలనుంచి విద్యార్థులు వచ్చే విధంగా సేవలను అందిస్తున్న వ్యవస్థను, విద్యా బోధకుల సమస్యలను పరిశీలించి, తగు విధంగా వారి సమస్యలను పరిష్కరించాలని, అందుకోసం ఒక నిపుణుల కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్ : అధ్యక్షా, యూనివర్శిటీకి పేరు పెట్టినందుకు చాలా సంతోషం. అదే విధంగా రాష్ట్రంలో మెడికల్ కాలేజీలన్నింటికీ ఒక యూనివర్శిటీ ని విజయవాడలో పెట్టారు. దానిని హైదరాబాదులో పెట్టినట్లయితే బాగుంటుంది. కారణం అక్కడ క్లాస్ పార్టీలు ఉన్నాయి. ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ లేని పరిస్థితులున్నాయి. అవన్నీ హైదరాబాదులో అయితే బాగా దొరుకుతాయి. కాబట్టి ఒక డాక్టరుగా నేను మెడికల్ యూనివర్శిటీని హైదరాబాదులో పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, పైలు నోముల నరసింహయ్య గారు అడిగిన విషయానికి ఇప్పటికిప్పుడు సభలో సమాధానం చెప్పలేను. కానీ వారి సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని, నిపుణుల కమిటీ అవసరం అయితే తప్పకుండా వేస్తామని, ఆ విషయాన్ని అధికారులతో మాట్లాడి ఆ కమిటీ అవసరమా కాదాన్న నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.40

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PONNALA LAKSHMAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

శ్రీ బి.వేదవ్యాస్(మల్లేశ్వరం):అధక్షా, ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ చట్ట సవరణ బిల్లు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో వెయ్యి కోట్ల రూపాయాల నుంచి రెండు వేల కోట్ల రూపాయలు వరకు ఎన్ఆర్ఐ నుంచి ఇతర ఏజెన్సీల నుంచి ఈ కార్పొరేషన్ అప్పులు తెచ్చుకొని సాగు నీటి, త్రాగు నీటి, పరిశ్రమలు అలాగే రివర్ వ్యాలీ రిసోర్సెస్ పెంచడానికి ప్రయత్నం చేస్తుంది చాలా సంతోషం . ఇందులో అప్పుడే 270 కోట్ల రూపాయలు అప్పులు చూపించారు. ఇవి ఏ ఏజన్సీ నుంచి ప్రభుత్వానికి ఈ యొక్క కార్పొరేషన్‌కు వచ్చింది. ఎంతెంత వచ్చింది అట్లాగే ఎన్ఆర్ఐ దగ్గర నుంచి ఎంత మొత్తం వచ్చింది. ఏ ఏ పద్దుల క్రింద ఏ ఏ డిపార్టుమెంటు వారు ఖర్చు పెట్టారు. ఆ ఖర్చు పెట్టిన వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఈ యొక్క బిల్లు ద్వారా రాబోయే రోజుల్లో ఈ నీటి అవసరాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసిన అవసరం వుంది. అవి ఏ ఏ ఫేజ్ ఎక్కడెక్కడ చేస్తారు. దీని మీద నిర్దిష్టమైన ప్లాన్ ప్రభుత్వం దగ్గర ఉన్నదా? మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, నదీ జలాల వినియోగం కోసం సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులు చేపట్టడం కోసం గత ప్రభుత్వం ఈ బిల్లు చేయడం జరిగింది. ఈ కార్పొరేషన్ చేపట్టడం జరిగింది. వెయ్యి కోట్ల రూపాయలు వారు బారోయింగ్ కెపాసిటి ఈ రోజు ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలకి సీలింగ్ పెంచమని చెప్పి సభ ముందు పెడుతుంది. స్పెసిఫిక్‌గా ఏమైనా యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేసుకున్నారా? ఈ రెండు వేల కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు పెట్టబోతున్నారు. ప్రత్యేకంగా ఏమైన గుర్తించారా? ఈ వెయ్యి కోట్ల రూపాయలు బారోయింగ్స్ ఏ రకమైన ఇన్‌స్ట్రూమెన్స్ నుంచి తీసుకొనివస్తున్నారు. బాండ్సు రూపంలో ఎంత సేకరిస్తారు? బారోయింగ్స్ ఎంత? బాండ్సు ఎంత స్పష్టత ఇవ్వవలసిన అవసరం వున్నది. ప్రస్తుతం ఈ గవర్నమెంటు గ్యారెంటీ లిమిట్ ఎంత ఉన్నది? జిడిపిలో రీజనబుల్ లిమిట్ 9 శాతం వున్నది . అయితే దాని పరిధిలోనే ఉన్నామా? దానిని దాటు తున్నామా? వెయ్యి కోట్ల రూపాయలు తీసుకురావడం మూలంగా ఏ రకమైన పరిస్థితి ఉంటుంది. నాకు స్పష్టత కావలసిన అవసరం వుంది. ఎస్ఒఆర్‌లో చూస్తే డ్రికింగ్ వాటర్ కూడా పెట్టారు. భవిషత్తులో డ్రికింగ్ వాటర్ చేపట్టబోతున్నారా? స్పష్టంగా తెలియచేస్తే బాగుంటుంది. బాండ్స్ ఎంత? బారోయింగ్స్ ఎంత స్పెసిఫిక్‌గా యాక్షన్ ప్లాన్ కొంచము ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .అబ్దుల్‌గఫూర్ : అధ్యక్షా, 1997లో పెట్టిన బిల్లుకు సంబంధించి ఎమెండుమెంటు చేస్తూ ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఇప్పటికే చేస్తున్న అప్పులు వెయ్యి కోట్ల నుంచి రెండు వేల కోట్ల రూపాయల వరకు తెచ్చుకొనే దానికి పర్మిషన్ అడుగుతున్నారు. గతంలో ఆరోజున చెప్పినప్పుడు వెయ్యి కోట్ల రూపాయలు లిమిట్ పెట్టుకొని రాష్ట్ర ంలో వనరులు అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పుడు దాని నుంచి ప్రయోజనం ఏమైనా వుందా మాకు చెప్పలేదు. 270 కోట్ల రూపాయలు బాకీ వుందని చెప్పారు. ఈ 270 కోట్ల రూపాయలు అప్పుతోబాటుగా మిగతా డబ్బులు చెల్లించవలసి వుంటుంది. డబ్బులు తీసుకొనే దానికి

పర్మిషన్ ఇవ్వమని అడుగుతున్నారు. ఏమైనప్పటికి త్రాగు నీరు, సాగు నీరు సంబంధించి ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ ద్వారా సాగు నీరు, త్రాగు నీరు సమస్య తీర్చడం మంచిదే. కాని సమస్య ఏమంటే ఇరిగేషన్ డిపార్టుమెంటు ఏమి చేస్తారు. ఈ కార్పొరేషన్ డబ్బులు ఇరిగేషన్‌కు వాడతారా? డ్రింకింగ్ వాటర్‌కు వాడతారా? పంచాయితీరాజ్ ద్వారా వాడతారా? క్లారిటి ఇవ్వవలసిన అసవరం వున్నది. ఈ బిల్లులో రెండు మెర్జి చేశారు. సాగునీరు, త్రాగునీరు మీరు ఏ దానికి వాడబోతున్నారు. ఇంతకుముందు వచ్చిన రిజల్ట్స్ ఏమిటి? ఇంటరెస్టు రేటు బాండ్స్ ద్వారా ఎంత కలక్టు చేస్తున్నారు. ఇంటరెస్టు రేటు ఏమి ఇవ్వబోతున్నాము. తెచ్చినటువంటి డబ్బులు చాలా అత్యంత ప్రాధాన్యతగల సాగునీరు, త్రాగునీరు వెనుకబడిన ప్రాంతాలలో ఖర్చు పెడతారా? ఈ వెనుకబడిన ప్రాంతాలలో రెగ్యులరీ బడ్జెటు యాలకేషన్ పనులు ఇలాంటివి చేయగల్గితే ఈ కార్పొరేషన్ ద్వారా సేకరించిన డబ్బులు ఖర్చు పెడితే అభ్యంతరం లేదు. వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రత్యేకంగా మీరు ఏమైన కాన్‌సెంట్రేట్ చేస్తారా? ఈ బిల్లు ద్వారా మీరు తీసుకోవలసిన డబ్బులు ఏ ప్రాంతంలో ఖర్చు పెడతారు? ఏ ప్రాజెక్టుకు ఖర్చుపెడుతారు? ఇటువంటి వివరణ ఇవ్వవలసిన అవసరం వున్నది. బడ్జెటులో 4వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈ నాలుగు వేల కోట్ల రూపాయాలు కాకుండా మర్లా ఈరెండు వేల కోట్ల రూపాయలు కావాలని, అవసరాలు ఏమిటి? ఏ దానిలో ఖర్చు పెడుతున్నారు? ఇటువంటివి వివరిస్తే బాగుంటుంది. వడ్డీ లేకుండా కొన్ని ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తామని మేము డబ్బులు ఇస్తామని వడ్డీ అవసరం లేదని కొంతమంది ఎన్ఆర్ఐలు ప్రభుత్వానికి చెప్పినట్లు పత్రికల్లో చూశాము. ఇటువంటి ఎవెన్యూస్ మీరు ఏమైన వాడుకోదల్చుకున్నారా? ఏమైన ప్రయత్నం చేస్తున్నారా? జీరో రేటులో కనుక ఎవరన్నా మన దగ్గర డబ్బులు పెడితే అది మనకు ఉపయోగపడుతుంది. నాకు తెలుసు ఎన్ఆర్ఐ కొంతమంది కొన్ని ప్రాజెక్ట్స్ పేరుతో డబ్బులు పెడతామని చెప్పారు. మనం ఎటు చాలా యాంబిషియస్‌గా పెట్టుకున్నా ఆ ప్రాజెక్టులు అన్ని కూడా ఆ రకంగా వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు పర్టిక్యులర్ ప్రాజక్టుకు మేము డబ్బులు ఇస్తామని ఎన్ఆర్ఐలు చెబుతున్నారు. జీరో రేటులో మనం తీసుకున్నా అడిషనల్‌గా ఇంటరెస్టు బర్డెన్ ఏమి ఉండదు. కాబట్టి ఇటువంటి ఎవెన్యూస్ ఏమన్నా మీరు ఆలోచించారా? ఇవి అన్ని కూడా వివరించాలి, ఏమైనప్పటికి అప్పులు బాగా పెరిగి పోతున్నాయి. ఇప్పుడు ఎంతగా పెరిగిపోతున్నాయి అంటే వారి కాలంలో 58 వేల కోట్లరూపాయలు అంటే ఇంకా రాబోయే కాలంలో ఇంకా ఎక్కువ పెరిగిపోతాయి ఇవి కాకుండా మళ్లీ కార్పొరేషన్ పెట్టి అప్పులు తీసుకోబోతున్నాము. మొత్తం అప్పల భారం, వడ్డిల భారం, ఇవి అన్ని ఏమవుతాయి? ప్రయారిటిస్ ఏమిటి? వెనుకబడిన ప్రాంతాలలో ఈ డబ్బులు ఖర్చు పెడితే మాకు ఏమి అభ్యంతరం లేదు. మేము ఈ బిల్లుని బలపరుస్తాము.
ఉ.10.50

శ్రీ పి. లక్ష్మయ్య: అధ్యక్షా, ఋణ సేకరణకు, నియమ నిబంధనలకు కొంత వెసులుబాటు దొరుకుతుందనే ఉద్దేశ్యంతో ఈ కార్పొరేషన్‌ద్వారా లోన్స్ తీసుకోవాలని సంకల్పించటమైనది. 1997 లోపల 15.50% వడ్డీతో రూ.3.03 కోట్లు లోన్లు తీసుకోగా ఈమధ్య కాలంలో కెనరాబ్యాంక్, దీనాబ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్‌లనుండి 6.50% వడ్డీకి తీసుకురావటం జరిగింది. ఈరోజుకు రూ.303 కోట్లకుగాను ఇంకా రూ.166.69 కోట్లు పే చెయ్యాలి. రెండవ విడతగా 2003-04లో రూ.568.3 కోట్లు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోసం బ్యాంకులద్వారా తీసుకోవటం జరిగింది. కేటగిరి (ఎ) క్రింద రూ.187.67 కోట్లు 8% వడ్డీకి, కేటగిరి (బి) క్రింద రూ.389.36 కోట్లు 8.2% వడ్డీకి తీసుకోవటం జరిగింది. ఆర్.ఐ.డి.ఎఫ్. లోన్స్ 1 నుండి 5 వరకు 13% ఇంట్రెస్ట్‌తో సుమారు రూ.600 కోట్లు డబ్బును తీసుకురావటం జరిగింది. ఇండియన్ బ్యాంక్‌నుండి రూ.150 కోట్లు 7.25% వడ్డీతో, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్‌నుండి రూ.150 కోట్లు 7.25%

వడ్డీతో, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌నుండి రూ.200 కోట్లు 7% వడ్డీతో, అలహాబాద్ బ్యాంక్‌నుండి రూ.100 కోట్లు 7% వడ్డీతో, మొత్తం కలిపి రూ.600 కోట్లు తీసుకువచ్చి స్వాప్ చేయటం జరిగింది. సుమారు రూ.565 కోట్లతో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తీసుకున్నట్లు ఈ సంవత్సరం ప్రాంతాలవారీగా సమాన అభివృద్ధి అవకాశాలు కల్పించేవిధంగా 8 ప్రాజెక్ట్‌లు 2 సంవత్సరాల కాలంలో పూర్తిచేయటానికి ప్రస్తుత బడ్జెట్‌లో రూ.980.76 కోట్లు కేటాయించటం జరిగింది. ఇప్పటికి రూ.3,314 కోట్లు అవసరం. గత డిసెంబర్‌లో ఆర్డినెన్స్‌తో వచ్చారు. అది బిల్లు రూపంలో రావాలి. అందులో రూ.1000 కోట్ల మూలధనాన్ని సేకరించవచ్చని చెప్పారు. అయితే ఇప్పటికే రూ.1330 కోట్లు బాండ్ల రూపంలో కార్పొరేషన్ తీసుకున్నది. క్యాపిటల్ రిక్వైర్‌మెంట్ రూ.1000 కోట్లనుండి రూ.2000 కోట్ల వరకు ఉంది కాబట్టి బిల్లులో కూడా అట్లాగే పెట్టాము. 8 ప్రాజెక్ట్‌లను రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ఉద్దేశ్యంతో రూ.2000 కోట్ల క్లాజ్‌ను రూ.3000 కోట్లకు పెంచమని అఫిషియల్ ఎమండ్‌మెంట్‌ను కూడా ఈసందర్భంగా ప్రవేశపెడుతున్నాము. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్‌లను పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా 50% వడ్డీ రూపేణా, 50% బడ్జెట్ కేటాయింపులద్వారా సేకరించి పనులను వెంటనే చేపట్టటానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి(తుంగతుర్తి): సర్, మంత్రిగారు ప్రస్తుత ఎమండ్‌మండ్ గురించి చెబుతూ అఫిషియల్ ఎమండ్‌మెంట్ గురించి కూడా చెప్పారు. రూ.1000 కోట్లనుండి రూ.2000 కోట్లకు, రూ.2000 కోట్లనుండి రూ.3000 కోట్లకు పెంచారు. వడ్డీ శాతం ఒకటేనా? 15%, 8.2%, 6.5% వడ్డీకి తీసుకున్నారు. మరల ఇప్పుడు తీసుకోబోయే రూ.2000 కోట్ల అప్పు ఎంత పర్సెంట్ వడ్డీకి తీసుకోబోతున్నారు? గతంలో ఎందుకు 15% వడ్డీకి తీసుకున్నారు? ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద ఈనాడు నిధులు ఖర్చుపెట్టారు. అందులో చాలా అవకతవకలు జరిగాయి. ఫండ్స్ మిస్‌అప్రాప్రియేట్ అయిన విషయం మీ దృష్టికి వచ్చిందా? ఒకవేళ ఈ విషయం గతంలో మీ దృష్టికి రాకపోతే, ఇప్పుడు మేము మీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఎటువంటి చర్యలు తీసుకుంటారు? స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఈ డబ్బులో మంచినీటి సరఫరాకు ఎంత ఉపయోగిస్తారు? సాగినీటి కొరకు ఎంత ఉపయోగిస్తారు? ఇదివరకు సాగునీటి పథకాలకు, మంచినీటి పథకాలకు ఎంత ఉపయోగించారు?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: మనకు ప్రాజెక్ట్స్ చాలా ఇంపార్టెంట్. జీరో పర్సంట్ వడ్డీతో ఎన్.ఆర్.ఐ.లుగాని, ఇతరులుగాని పెట్టుబడి పెట్టే అవకాశాల గురించి పరిశీలించారా? జీరో పర్సంట్ వచ్చేప్పుడు 9%గాని, 7%గాని it is burden on the State's exchequer. అందువల ఎన్.ఆర్.ఐ.లవద్దనుండి గాని, సంపన్నులైన రైతులవద్దనుండి గాని జీరో పర్సంట్ ఇంట్రెస్ట్‌తో నిధులు తీసుకువచ్చే విషయం ఆలోచించాలి. అదేవిధంగా మంచినీటి సమస్యగురించి కూడా ఆలోచించారా?

శ్రీ పి. లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ కార్పొరేషన్ మంచినీటి కోసం, ఇండస్ట్రియల్ యూనిట్‌లకు నీటిసరఫరా కోసం, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు డబ్బు సమకూర్చుకోవటం ముఖ్య ఉద్దేశ్యాలుగా ఏర్పడింది. ఇరిగేషన్ శాఖకు సంబంధించినంతవరకు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లను కార్పొరేషన్ పరిశీలించి వాటిని ఆస్తులుగా చూపించి అప్పులు తీసుకుంటున్నది. మంచినీటి సమస్య, ఇండస్ట్రియల్ యూనిట్‌ల నీటి సరఫరా సమస్యలపై ఎవరైనా కార్పొరేషన్‌ను ఆశ్రయించి తగిన ఆస్తులు చూపించినట్లయితే అప్పు తెచ్చుకోవటానికి అవకాశం ఉంటుంది. ఇరిగేషన్‌శాఖ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఈవిధంగా చేసింది. గతంలో 15%, 11.5% మొదలగు రేట్లకు ఋణాలను తీసుకోవటం జరిగింది. మారిన ఆర్థిక పరిస్థితుల్లో ఇంట్రెస్ట్ రేట్లు తగ్గటంవల్ల ఆ పెద్ద

మొత్తాలను చెల్లించి తక్కువ వడ్డీకి ఋణాలు తీసుకునేవిధంగా రాష్ట్రానికి వడ్డీ రాయితీ కల్పించేవిధంగా వీటిని స్వాప్ చేయటం జరిగింది. గౌరవసభ్యులు మాట్లాడుతూ జీరో పర్సెంట్ ఇంట్రెస్ట్‌కు ఇవ్వటానికి ఎన్.ఆర్.ఐ.లు ఉత్సాహం చూపుతున్నారనే విషయం తెలియచేశారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎటువంటి ప్రతిపాదనలు రాలేదు. We welcome that kind of practice. కార్పొరేషన్‌కు అవసరమైన డబ్బు బాండ్స్ రూపంలోగాని, జీరో పర్సెంట్ ఇంట్రస్ట్‌కుగాని వస్తే తప్పకుండా ఆహ్వానిస్తాము. అటువంటివారికి పెద్దపీట వేస్తాము. గౌరవసభ్యులు ఆర్.ఐ.డి.ఎఫ్.లో అవకతవకలు జరిగాయని, ఆ విషయం మా దృష్టికి వచ్చిందా అని ప్రశ్నించారు. అవకతవకలు జరిగిన విషయం మా దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. ఈ బిల్లును పాస్‌చేయవలసినదిగా అభ్యర్థిస్తున్నాను.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

MR. SPEAKER : Now, the question is :

" The Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER : Now, I will put the Clauses There is only one amendment to the Bill and it is before the House.

Now, the question is :

MR. SPEAKER : There are no amendments to Clause-3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" That Clauses-3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clauses-3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER : I shall now request the Minister to move the Bill for Passing.

SRI P. LAXMAIAH : Sir, with your permission, I beg to move :

" that The Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004" be Passed.

MR. SPEAKER : Motion moved.

Now, the Question is :

" that The Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004" be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI J.C. DIWAKAR REDDY : Sir, with your permission, on behalf of the Minister for Rural Development, I beg to move :

" that The Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004", be taken into Consideration.

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" That the Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004", be taken into Consideration.

(Pause)

The motion was moved and the Bill considered.

MR. SPEAKER : Now, discussion on the Bill. Sri E. Pratap Reddy to speak first.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టం 2002ను సవరించుటకై తీసుకువచ్చిన ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ఈనాడు రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బోర్లు వేసుకున్నప్పటికీ నీరు పడక ఎన్నో ఇబ్బందులుపడుతున్నారు. ఈ సందర్భంగా రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ఈ బిల్లును సవరించి తీసుకురావటం హర్షణీయం. ఈ చట్టంలోకి డివిజన్ లెవెల్స్‌ను కూడా చేర్చటంవలన మరింత బలోపేతమై ఎఫెక్టివ్‌గా పనిచేయటానికి అవకాశం ఉంది.
ఉ.11.00

అధ్యక్షా, ఈ నాడు రైతులు నీరు లేక ఇబ్బందులుపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. అటువంటి పరిస్థితుల్లో రైతులు బోర్ల కోసం రిగ్గు యజమానుల దగ్గరకు వెళితే వాళ్లు సైంటిఫిక్ మెథడ్‌లో కాకుండా క్రూడ్ మెథడ్‌లో పాయింట్లు సూచించడం వల్ల అక్కడ నీరు పడక ఇంకొక చోట, అక్కడా పడక ఇంకొక చోటా ఈ విధంగా మూడు నాలుగు చోట్ల బోర్లను వేయడం వల్ల ఎక్కడా నీరు పడక అవి ఫెయిల్యూర్ అయిన సందర్భాలలో ఎంతో డబ్బు ఖర్చయినా నీరు పడక ఇబ్బందులపాలైన రైతులుగత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. దీనిని అరికట్టడానికి వీలుగా ఈ చట్టం ద్వారా రిగ్ యజమానులు

ఎక్సపర్ట్స్‌తోనో లేక రిజిస్టరైన నిపుణులతోనో ఫీజిబిలిటీ సర్టిఫికెట్ తీసుకువచ్చే విధంగా ఈ చట్టంలో నిబంధన విధించడం ఈ బిల్లు ముఖ్య వుద్దేశంగా వుండడం ఎంతో మంచిది. దీని వల్ల సైంటిఫిక్ మెథడ్‌లో బోర్ పాయింట్స్‌ను సెలెక్ట్ చేసే అవకాశముంది. ఇందులో ఇన్సూరెన్స్ కవరేజి కూడా కల్పించడం వల్ల బోర్ పాయింట్ సక్సెస్ అయితేనే రైతు ఆ రిగ్ యజమానికి డబ్బు చెల్లిస్తాడు. ఫెయిల్ అయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వారు చెల్లించడం జరుగుతుంది. దీనివల్ల రైతులు నష్టపోయే పరిస్థితి వుండదు కాబట్టి రైతులకు ఇది ఎంతో వుపయోగకారిగా వుంటుంది. కాబట్టి ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. రైతులకు ఉపయోగపడే ఈ బిల్లును సభ్యులందరూ బలపరచాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, WATER, LAND, TREES ACT వాల్టాను ప్రభుత్వం 2002లో తీసుకువచ్చిందన్న విషయం అందరికీ తెలిసిందే. Unlimited exploytation of ground water, దాని వల్లజరుగుతున్న నష్టాలను పూడ్చడం కోసం, బోరు బావులను క్రమబద్ధం చేయాలన్న ఆలోచనతో, భూగర్భ జలాలను పరిరక్షించుకోవాలన్న సంకల్పంతో, తగ్గిపోతున్న అడవులను కాపాడుకోవాలన్న ధ్యేయంతో తద్వారా లోపిస్తున్న పర్యావరణ సమతౌల్యాన్ని సకాలంలో సరిచేసుకోవాలన్న లక్ష్యంతో, ఒక స్పష్టమైన విధానంతో గతంలో తీసుకువచ్చిన ఈ బిల్లును సమాజం మీద తీవ్ర దుష్ప్రభావం చూపుతున్న అంశాలు వేగవంతం కాకముందే వాటిని అరికట్టడానికి వీలుగా కొన్ని సవరణలతో ఈ రోజు ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడం చాలా మంచిది. చట్టం ఏదైతే వుందో దానిని తీసుకురావడం ఒక ఎత్తైతే దాన్ని సమర్థవంతంగా అమలు చేయడం మరో ఎత్తు. అయితే ఈ చట్టం సమాజానికి ఎంతో ఉపయోగపడేది కాబట్టి ప్రభుత్వం దీని అమలు విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. ఈ బిల్లుకు కొన్ని సవరణలు తీసుకురావడం జరిగింది.నిజంగా ఒక రకంగా ఈ ఆలోచన మంచిదే. బోర్లు వేసుకొని నష్టపోతున్న రైతాంగానికిఇన్సూరెన్స్ ద్వారా ఉపశమనం కలిగించడానికి ఉద్దేశించిన ఈ బిల్లును ఈ రోజు సభ ముందు తీసుకువచ్చింది. అయితే ఇందులో రెండు, మూడు విషయాలు ఆలోచించవలసిన అవసరముంది. చాలా బ్రాడ్ మైండ్ సెట్‌తో చేసిన ఆలోచన ఇది. అయితే ఈ బిల్లు పెట్టేముందు ఇన్సూరెన్స్ కంపెనీలతో ప్రభుత్వం చర్చలు జరిపిందా అన్నది సభకు తెలియవలసిన అవసరముంది.

ఈ రోజు గ్రామాల్లో పరిస్థితి ఎలా వుందంటే ఆ గ్రామంలో ఎవరైనా తన పొలంలోబోర్ వేశాడంటే ఆ ప్రక్కనే వున్న పొలంలో మరొకరు, అన్న తన పొలంలో బోర్ వేశాడంటే తమ్ముడు కూడా తన పొలంలోవేయడం ఇలా ఒకరిని చూసి మరొకరు బోర్లు వేసుకుంటూ పోయి చివరికి అవి ఫెయిల్ అయి నీరు పడని పరిస్థితుల్లో వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆవిధంగా బోర్లు వేయడానికి కోఆపరేటివ్ బ్యాంకుల నుండో, లేక ఎవరైనా షావుకారు నుండో తెచ్చిన అప్పులను చెల్లించే సమయంలో కలుసుకొని మాట్లాడుకుంటున్న సందర్భంలో వాళ్లు పొందిన నష్టాల గురించి మాట్లాడుకోవడం మనం చూస్తున్నాము. రైతులకు అలాంటి నష్టాలనుండి ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు మంచిదే అయినప్పటికీ దీనిలో వున్న కొన్ని loop holesవల్ల అవినీతికి, అక్రమాలకు అవకాశం కల్పించే ఆస్కారం వుంది. ఎప్పుడో వేసి ఫెయిల్యూర్ అయిన బోర్లను చూపించి అధికారులు దుర్వినియోగానికి పాల్పడే అవకాశం వుంది. అందువల్ల ప్రభుత్వం వద్ద సర్వే నంబర్లతో సహా గతంలో వేసిన బోర్లకు సంబంధించిన సంపూర్ణ సమాచారం వుంచుకొని దాన్ని ఫ్రీజ్ చేసి, దాన్నే బేస్ డాక్యుమెంట్‌గా పెట్టుకొని ఆ తరువాత ఈ చట్టాన్ని అమలు చేయవలసిన అవసరముంది. లేకపోతేప్రభుత్వ ఖజానాపై భారం పడే పరిస్థితి వుంది. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఒక

సర్టిఫికెట్ తీసుకోవాలంటున్నారు. అయితే ఈ నాడు గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంటు ఏ స్థాయిలో వుందో, ఆ శాఖలో జియాలజిస్టులు కాని అవసరమైన సిబ్బంది కాని పూర్తి స్థాయిలో వున్నదీ లేనిదీ ఒకసారిసమీక్ష చేయవలసిన అవసరముంది. ఇప్పుడు రెవిన్యూ డివిజన్ పరిధిలోకి దీనిని తీసుకువస్తున్నారు కాబట్టి డివిజన్ స్థాయిలో వచ్చే రైతులు వేల సంఖ్యలో వుంటారు. అంత మంది రైతులకు అవసరమైన సమయంలో అదీ, సీజన్ దాటి పోకుండా ఫీజిబిలిటి సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఎంతవరకు సాధ్యమో ప్రాక్టికల్‌గా ఆలోచించవలసిన అవసరముందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మొత్తం ఈ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంటుకు ఎక్కువ అధికారం కట్టబెడుతున్నారు. మళ్లీ రైతాంగానికి కొన్ని నిబంధనలు పెట్టడం వల్ల అవి రైతాంగానికి అడ్డు కలిగించే పరిస్థితి రాకుండా చూడవలసిన అవసరముంది. అవినీతికి ఆస్కారం లేకుండా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, అధికారులకు ఎటువంటి డిస్క్రిషనరీ పవర్స్ లేకుండా చూడవలసిన అవసరముంది. ఇలాంటి సందర్భాలలో రైతులకు ఎన్ని రోజులలో ఆ సర్టిఫికెట్లు ఇవ్వాలన్న నిబంధనను ఈ బిల్లులో పొందుపరచవలసిన అవసరముంది. గతంలో వున్న చట్టాల మీద ప్రజలకు సరియైన అవగాహన కల్పించనందువల్ల అమాయకులైన వారు దోపడికి గురయిన పరిస్థితులను మనం చూశాము కాబట్టి ఈచట్టం తెచ్చిన వెంటనే పెద్దయెత్తున్న ఎన్‌లైటెన్ చేయవలసిన అవసరముంది. కాబట్టి ఈ బిల్లులో సర్టిఫికెట్లు ఇచ్చే సమయం గురించి ఒకటైమ్ లిమిట్ అనేది స్పష్టంగా వుండాలని కోరుతున్నాను. అదేవిధంగా మనం ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ చూస్తున్నాము. ఈ క్రాప్ ఇన్సూరెన్స్ అనేది భారత దేశం మొత్తం మీద క్రాప్ ఇన్సూరెన్స్‌గా కాదు లోన్ ఇన్సూరెన్స్‌గా మాత్రమే అది వుంది.ఎందుకంటేరైతులు బ్యాంకుల నుండి తెచ్చిన అప్పులను తిరిగి చెల్లించడానికి మాత్రమే ఇది వుపయోగపడుతున్నది కాని ఇది క్రాప్ ఇన్సూరెన్స్‌గా ఎక్కడా వుపయోగపడడం లేదు. కాబట్టి ఈ చట్టం కూడా అలా కాకుండా రైతులకు వుపయోగపడే విధంగా వుండాలని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

ప్రభుత్వం ఏదైతేఇన్సూరెన్స్ కవరేజ్ తీసుకొస్తున్నదో దాని గురించి ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు జరిపిన విషయం, అందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు పెట్టిన షరతుల గురించి ఆ షరతులు రాష్ట్ర ప్రభుత్వానికి, రైతులకు అనుకూలంగా వున్న విషయాల గురించి తెలియజేయాలని కోరుతున్నాను.ఒకవేళ రైతులు సొంతంగా వేసుకునే బోర్లకు కూడాఇలాంటి పర్మిషన్ తీసుకోవలసిన అవసరముందా అనే విషయం చెప్పాలి కోరుతున్నాను.

నా ఉద్దేశమేమంటే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం మేధావులతో కాని, వివిధ వర్గాల వారితో కాని చర్చించి సమగ్రమైన పద్ధతిలో ఈ బిల్లు తీసుకువస్తే బాగుంటుందని తెలియజేస్తూ దీని మీద ఇంకా స్పష్టత ఇవ్వవసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ సెహెచ్. వెంకట రెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల చట్టం, 2002 గురించి మేము జిల్లా స్థాయిలో అనేక సార్లు చర్చించడం జరిగింది. సమస్య ఏమిటంటే వాస్తవంగా మండల, జిల్లా స్థాయిలో వుండగా ఇప్పుడు డివిజన్ కూడా చేర్చారు. ఇది మంచి ఆలోచనే. తప్పనిసరిగా మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో రెవ్యూ చేయడమనేది చాలా అవసరం.ప్రస్తుతం దీనికి సంబంధించి మండల రెవిన్యూ ఆఫీసర్ అమలు చేసే అధికారి అని చట్టంలో పొందుపరచడం జరిగింది. అయితే ఇందులో సమస్య ఏమిటంటే ఒక చెట్టు కొట్టివేసుకోవడానికి దరఖాస్తు పెట్టుకున్నప్పుడు దానికి పర్మిషన్ పేరుతో ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు దగ్గరకు వెళ్లాల్సి

వుంటుంది. అది ఎంత మందికి సాధ్యమని నేను అడుగుతున్నాను. అందువల్ల దీనిని సులభతరం చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

ఉ.11.10

ఒక బావికి మరొక బావికి, అలాగే ఒక బోరుకు ఇంకొక బోరుకు రెండు వందల మీటర్ల దూరం ఉండాలని చట్టంలో చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి కొంచెం డబ్బున్న వాడు కోర్టుకు వెళ్లి స్టే కూడా తీసుకొచ్చాడు. చట్టాన్ని అమలు చేయడానికి కావలసిన యంత్రాంగం సరిగా లేక, దానిపై పట్టింపు లేక పేదవాడు బోరు వేస్తే ఇంకొకతను అక్కడే మరొక బోరు వేస్తాడు. మొదట వేసిన బోరు ఎండిపోతుంది, తర్వాత వేసిన బోరు సడుస్తుంది. దీని వల్ల ఎంత ప్రయత్నం చేసినా కూడా పేద వానికి న్యాయం జరగడం లేదు. చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపకపోవడం వల్ల ఈవిధంగా జరుగుతోంది. సన్నకారు, చిన్న కారు రైతులకు వుండే కమతాలు రెండు, మూడు ఎకరాలు మాత్రమే వుంటాయి. వాళ్ల భూముల్లోనే వాళ్లు బోర్లు వేసుకోవడానికి చట్టం ఆంక్షలు అడ్డు వస్తున్నాయి, బోర్లు వేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది. భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి, నీరు లేదు, చట్టం తీసుకరావడం అవసరం . తీసుకొచ్చిన చట్టాన్ని పక్షపాతం లేకుండా సరిగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. దానికి ఎంఆర్ఓ లను బాధ్యులను చేయాలి. ఉన్నటువంటి రిగ్స్‌ను రిజిస్టర్ చేయమన్నారు. పది వేల రూపాయలు కట్టి రిగ్స్‌ను రిజిస్టర్ చేయించుకోవాలి. ఆవిధంగా రిజిస్టర్ చేయించుకోవాలని చెప్పినా కూడా జిల్లా స్థాయిలో అది అమలు కాలేదు. దానికి ఎవరు బాధ్యులు? రిగ్స్ వస్తున్నాయి, రాత్రికి రాత్రే అర్ధరాత్రి వచ్చి బోర్లు వేసి పోతున్నాయి, వేసిన తర్వాత దానికి మోటర్ పెట్టుకుంటున్నాడు, కరెంట్ కనెక్షన్ తీసుకుంటున్నాడు, కాని దాన్ని ఆపే పరిస్థితి లేదు. కావున చట్టాన్ని అమలు చేయవలసిన యంత్రాంగాన్ని నిర్ధారించి వాళ్లకు రూల్స్, నిబంధనలు నిర్దేశించి చర్యలు తీసుకుంటే తప్ప ఇచట్టం అమలు కాదు. లేకపోతే ఇంకొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం వుంది. ఓవరాల్‌గా రిగ్స్ వేసిన తర్వాత బోర్లు ఫెయిల్ అవుతున్నాయి. ఇన్సూరెన్స్ గురించి చెప్పారు, చాలా సంతోషం, మంచిదే. దానికి ప్రీమియం కట్టడం, ఏరకమైన ఆంక్ష లున్నాయో చెప్పలేదు. నా ఉద్దేశ్యమేమంటే, ఈ రిగ్స్ రిజిస్టర్ కాకుంటే మనం కంట్రోల్ చేయలేం, అసలు జిల్లా స్థాయిలో ఎన్ని రిగ్స్ వున్నాయో, మండల స్థాయిలో ఎపుడు వస్తున్నాయి, ఎపుడు పోతున్నాయి తెలియకుండా వుంది. అందువల్ల రిజిస్ట్రేషన్ లేకుండా, పర్మిషన్ లేకుండా రిగ్స్ తిరిగే అవకాశం లేకుండా చట్టంలో మార్పులు చేసి అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ. గఫూర్ ः సార్, రెండు సవరణలకు సంబంధించి ప్రతిపాదన చేశారు. మండల, జిల్లా స్థాయిల్లోనే కాకుండా డివిజను స్థాయిలో కూడా ప్రాధికార సంస్థను ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి అభ్యంతరం లేదు, బలపరచవచ్చు . కాని రెండవ అంశం చాలా కష్టంగా కనబడుతోంది. పైకి చాలా మంచి మాటలు పెట్టారు, పైకి ఉద్దేశ్యం మంచిదిగానే కనబడుతోంది , కాని బహుశా ఇక రాష్ట్రంలో కొత్తగా బోర్‌వెల్స్ రావద్దనే ఉద్దేశ్యం కనబడుతోంది దీంట్లో . వీళ్లు పెట్టిన కండిషన్స్ ఏమంటే, ఒకటి – ఎవరైతే బోర్‌వెల్స్ వేసే రిగ్ ఓనర్ లేదా రిగ్ ఆపరేటర్ వుంటారో అతను బోర్‌వెల్ వేయడానికి ముందు గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు గాని, లేదా వాళ్ల దగ్గర రిజిస్టర్ అయిన ఎక్స్‌పర్ట్స్ నుండి సర్టిఫికేట్ తీసుకరావాలి. రెండవది – ఇన్సూరెన్స్ వాళ్లతో ఆ బోర్‌వెల్‌ను ఇన్సూర్ చేయించాలి, ఎవరు చేయించాలంటే రైతు కాదు, ఆ రిగ్ ఓనర్. రిగ్ ఓనరే పర్మిషన్ తీసుకోవాలి, రిగ్ ఓనరే ఇన్సూరెన్స్ చేయించాలి. సార్, ఆ రిగ్ ఓనరేమైనా ప్రజాసేవకుడా? ఇది గవర్నమెంటు చేయవలసిన పని . ఆ రిగ్ ఓనర్ ఆపని చేస్తాడా? ఆ రిగ్ ఓనర్ రైతుకు ఉపయోగపడుతాడా?

అల్టిమేట్‌గా ఆ బర్డన్ రైతు మీదే పడుతుంది. జియాలజిస్ట్ నుంచి సర్టిఫికేట్ తీసుకరావాలి, గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటులో ఎంతమంది జియాలజిస్టులున్నారు? ఆ డిపార్టుమెంటులో అసలు స్టాఫే లేరు. జిల్లాలో ఆ డిపార్టుమెంటు ఫంక్షనింగ్ నామినల్‌గా వుంది. మండల్, డివిజను స్థాయిల్లో గ్రౌండ్ వాటర్ ఆఫీసర్స్ ఎక్కడ వున్నారు? జిల్లా స్థాయిలో మాత్రమే వుంటారు, వాళ్లు అక్కడికి పోయి చూస్తారా? రైతు ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే వచ్చే సంవత్సరం ఏమైనా వాళ్లు పరిశీలిస్తారు . ఒకటి – గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటులో స్టాఫ్ లేరు . రెండు – జియాలజిస్టులు తగినంతగా లేరు . మూడు – రిగ్ ఓనర్ వెళ్లి పర్మిషన్ తెచ్చుకోవాలంటే ఎందుకు తెచ్చుకుంటాడు? రైతు మీద పెడతాడు . రైతు మళ్లీ అక్కడ డబ్బు చెల్లించి పర్మిషన్ తెచ్చుకోవాలి .

అధ్యక్షా, ఇక ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఏ కంపెనీ ఒప్పుకుందో చెప్పలేదు, ఏ కంపెనీ ముందుకు వచ్చి తాము సిద్ధంగా వున్నామని చెప్పారో స్పష్టం చేయలేదు. ఆ కంపెనీ కనుక ప్రీమియం రిసీవ్ చేసుకోకపోతే రైతు ఎక్కడికి పోవాలి అధ్యక్షా ? ఇన్సూరెన్స్ లేనిదే బోర్ వేయరు. ఇన్సూరెన్స్ తీసుకోవడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. అంటే అప్పుడు రైతు బోర్‌వెల్ వేయడం మానుకోవాలి. అంటే ఆచరణలో రాష్ట్రంలో భవిష్యత్తులో బోర్ వెల్స్ రాకుండా ఒక ప్రమాదకరమైన సిద్ధాంతమేదో కనబడుతోంది. ఎందుకంటే వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్కువ అవుతోంది కాబట్టి ఆపాలని అనుకుంటున్నట్లు కనబడుతోంది. లేకపోతే మేము ప్రాజెక్టులు తీసుకొస్తున్నాం, ఇక రిగ్గులతో అవసరం లేదని అనుకుంటున్నారా? స్పష్టంగా చెప్పాలి. దీనిపై వివరణ లేకుండా రైతులను మరింత వేధించడానికి ఇది ఉపయోగపడుతున్నట్లుగా వుంది, కావున దయచేసి దయచేసి పరిశీలించండి . ఉద్దేశ్యాలు మంచిగానే వున్నా ఆచరణలో సాధ్యమయ్యేటట్లు లేదు. గ్రామీణ స్థాయిలో అసలు డిపార్టుమెంటు గురించే తెలియని నిరక్షరాస్యులైన రైతులు ఏదో నీళ్లు పడతాయని బోర్లు త్రవ్వుకుంటున్నారు. అటువంటి వాళ్లను వేధించే పద్ధతుల్లో పోకుండా సహాయం చేయడానికి మీరు తోడ్పడండి. లేకపోతే మీరు వాళ్లకు ఎస్యూరెన్స్ ఇవ్వండి , ఒకవేళ ఇన్సూరెన్స్ కంపెనీల వాళ్లు ఎవ్వరూ రాకపోతే Government will insure the borewell అని చెప్పి అగ్రికల్చర్ డిపార్టుమెంటును ఆథరైజ్ చేయండి, ప్రీమియం తీసుకోండి, అక్కడ బోరులో నీళ్లు పడకపోతే అగ్రికల్చర్ డిపార్టుమెంటు తరపున పే చేయండి. ఆ పద్ధతుల్లో గవర్నమెంటు తరపున ముందుకెళ్లాలి తప్ప మీకు భారం లేకుండా రైతులకు బంధాలు వేసే విధంగా ఈ బిల్లును ప్రవేశ పెట్టారు, కావున దాని మీద పునరాలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్లు చట్టం, 2002 ను మండల, జిల్లా స్థాయిల్లోనే అమలు చేయడమే గాకుండా డివిజను స్థాయిలో కూడా అమలు చేయడానికి ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయడానికి తీసుకొచ్చిన ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యల మీద పరిశీలన జరిపితే, అందులో ఎక్కువగా రైతులు బోర్లు వేసి ఫెయిల్ కావడం, అప్పులు ఎక్కువై ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని గమనించి ఈ చట్టాన్ని సవరిస్తున్నారు, ఇది చాలా స్వాగతించదగ్గది. అంతేగాకుండా వీళ్లు బోర్లు వేసుకునే టపుడు తప్పనిసరిగా భూగర్భ జలాల శాఖ నుంచి సర్టిఫికేట్ పొందాలన్నది ఇందులో పొందుపరచడం కూడా చాలా మంచి పరిణామం . ఈ సందర్భంగా ఒకటి విన్నవించదలుచుకున్నాను. గత ప్రభుత్వంలో అధికారులు రూల్స్‌ను వాయిలేట్ చేస్తూ ప్రజలు డబ్బులిస్తే వాళ్లు అడిగినదానికి మంజూరీ ఇస్తూ ఎన్నో రకాల అవకతవకలకు పాల్పడడం జరిగింది. దాని వల్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పూర్తి స్థాయిలో అమలయ్యే అవకాశం లేకుండా పోయింది. కాబట్టి సంబంధిత శాఖా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ యాక్ట్‌ను రైతులకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకరావడం జరిగింది. ఇందులోఅవకతవకలు జరగకుండా, మీ స్వార్థ లాభం కోసం

డబ్బు తీసుకుని సర్టిఫికేట్స్ ఇచ్చినట్లయితే మళ్లీ అక్కడ బోర్లు ఫెయిలై పాత పరిస్థితి పునరావృతం అయ్యే అవ కాశం వుంది కాబట్టి, ఈ యాక్ట్‌ను నీతివంతంగా అమలు చేస్తూ, రైతులకు ఉపయోగపడేలా అధికారులు సహ రించాలని, ఆవిధంగా సహకరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : స్పీకర్ సార్, ఏదైతే Andhra Pradesh Water, Land and Trees Act, 2002 కు సవరణ చేస్తున్నారో, దీన్ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. కాని ఇంకా ఈ చట్టంలో మార్పులు తీసుకరావలసిన అవసరం ఎంతైనా వుందని ఈ సందర్భంగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మన వెనుకబడ్డ ప్రాంతంలో, డ్రై ఏరియాలో ప్రతి మండలంలో పూర్వం బావులు త్రవ్విన నాటి నుంచి ఈరోజు వరకు వేసిన బోర్ల ను సర్వే చేసిన తర్వాత కొన్ని ఏరియాస్ వైట్, గ్రే మరియు డార్క్ ఏరియాలుగా గుర్తించబ డ్డాయి. వంద సంవత్సరాల క్రితం త్రవ్విన బావులు కూడా లెక్కలోకి వచ్చాయి. ఈరోజు వరకు గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు వారు దాన్ని రీసర్వే చేయలేదు. గతంలో త్రవ్విన బావులు, బోర్లు ఎండిపోతున్నాయి, కొత్తగా వేసిన బోర్లు మాత్రమే ఉన్నాయి. డార్క్ ఏరియాలకు సంబంధించి బ్యాంకర్స్ లోన్లు ఇవ్వరు. రీసర్వే చేస్తే డార్క్ ఏరియా కూడా గ్రే అండ్ వైట్ ఏరియాగా వచ్చే అవకాశం వుంది కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరేదే మంటే మళ్లీ పూర్తిగా రీసర్వే చేయించాలి. ఎక్కడైతే బావులు గాని, బోర్లు గాని నీరున్న వాటిని పరిగణలోకి తీసు కుని రీసర్వే చేసిన తర్వాత డార్క్, వైట్ అండ్ గ్రే ఏరియాలుగా ఐడెంటిఫై చేయవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు వెంకట్‌రెడ్డిగారు, కేశవ్‌గారు చెప్పారు, ఒక బావికి ఇంకొక బావికి, అలాగే ఒక బోరుకు మరొక బోరుకు రెండు వందల మీటర్ల దూరం ఉంటేనే పర్మిషన్ ఇస్తారు. ఉ.11.20

ఈ చట్టంలో అది పొందుపరచబడింది. దీనికి సన్నకారు, చిన్నకారు రైతులు ఒక ఎకరం ఉన్నవారు ఆసాములున్నారు. పెద్ద కమతాలు ఉన్న వారు బోర్డర్‌లో బోర్ వేస్తే చిన్న కమతాలున్నవారు బాగా నష్టపోయే ప్రమాదం ఉంది. మన రాష్ట్రంలో సన్న , చిన్నకారు రైతులు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి దీనిని పునఃపరిశీలించవలసిన అవసరం ఉంది. లేదంటే వారు ఎక్కువగా నష్టపోయె ప్రమాదం ఉంది. గ్రౌండ్ వాటర్ జియాలజిస్టులు సర్వే చేసిన తరువాత ఈ బావులు నీటి వసతి ఉన్న చోట వేసే అవకాశం ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలి. దీనికి సంబంధించి ఇన్‌స్యూరెన్సు కంపెనీలు చాలా ముందుకు వచ్చాయని మంత్రిగారు చెప్పారు. దీనికి సంబందించిన ప్రీమియమ్ ను రిగ్ ఓనర్ కట్టాలా? లేక రైతులు కట్టాలా? లేక ప్రభుత్వం కడుతుందా? ఇన్‌స్యూరెన్స్ కంపెనీలతో ఎలా మాట్లాడారో తెలియదు. ఈ బిల్లులో కొన్ని సవరణలు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, జె.సి.దివాకర్ రెడ్డిగారు తెచ్చిన ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. ఇన్‌డిస్క్రిమినేట్‌గా చెట్లు కొడుతున్నారు. దానిని ఆపాలంటే మొత్తం సా మిల్స్ మీద మారటోరియం విధించి కాని, సీజ్ చేయడం కాని చేస్తారా? కరీంనగర్‌లో హరిత నగరం క్రింద తొంభై లక్షల చెట్లు పెడుతున్నారు. కాని రు.9 కోట్లు చెట్లు నరుకుతున్నారు. రోజుకు కొన్ని వందల లారీలు హైదరాబాదుకు వస్తూ ఉంటాయి. చెట్లు కొట్టడం ఆపితే బాగుంటుంది. మెట్‌పల్లి మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రంలో సా బిల్స్ బంద్ చేస్తే బాగుంటుంది. ఈ బిల్ తెచ్చినపుడు ప్రభుత్వం ఎగ్జామిన్ చేయకుండా తెచ్చారా? ఈ బిల్ ఏ సవరణకు పెట్టారో ఆమోదించాలని అభ్యర్థిస్తున్నాను. రిగ్ ఓనర్స్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే బోర్సు వేస్తూనే ఉంటారు. వాటర్

రాదు. రైతులు నష్టపోతారు. రిగ్ ఓనర్స్ మీద రెస్పాన్సిబిలిటీ పెట్టారు. ఇన్సూరెన్సు కంపెనీలు ప్రభుత్వ పరంగా ఎన్ని పాలసీలు తీసుకుంటారో , ఆ డబ్బు ఇన్స్యూరెన్సు కంపెనీలకు చెల్లిస్తున్నారు. వారి మీద మాన్‌డేటరీ పెట్టి ఇన్స్యూరెన్స్ చేయాలి. వారి మీద పర్‌స్యూ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన బిల్లు. దీనిలో అనేకమైన అంశాలు ఇమిడి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతానికి రైతాంగానికి, త్రాగునీరుకు, సాగునీరుకు, వ్యవసాయ రంగానికి సంబంధించి బోర్లు వేసే విషయంలో వాతావరణాన్ని సమత్యుల్యం చేసే విషయంలో ప్రవేశపెట్టిన బిల్లును కొంత ఆలోచన చేయాలని కోరుతున్నాను. బోర్లు విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయి. చిన్నకారు, సన్నకారు రైతులకు కరెంటు ఇవ్వడం ద్వారా చిన్న చిన్న భూకమతాల వారు బోర్లు వేసుకునే అవకాశం ఉంటుంది. దీనికి కొంత ఇబ్బంది ఉంటుంది. ఈ బిల్‌ను సెలెక్ట్ కమిటీకి పంపించి పాస్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అన్ని పార్టీలతో చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ నగేష్ఃఅధ్యక్షా, మండల, జిల్లా స్థాయిలో పెద్దలు దీనికి తోడుగా డివిజన్ చేర్చినట్లుగా ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. నీరు చెట్లు, భూమిలో గ్రౌండ్ వాటర్ వీట న్నిటి మీద ఇప్పటి వరకు తీసుకునే శాటిలైట్ పిక్చర్స్ ఆధారంగా ముందుగానే ఇన్ఫర్మేషన్ ద్వారా అనలైజ్ చేస్తున్నారు. ఆ శాటిలైట్ పిక్చర్స్‌లో సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లుగా పెరికి తుమ్మ మొక్కల వల్ల వచ్చే షాడోస్‌లో రాంగ్ ఇన్ఫర్మేషన్ వస్తుంది. డ్రాట్ పోన్ ఏరియాలలో శాటిలైట్ ద్వారా పిక్చర్స్ తీసుకొని జియాలజిస్టులు అక్కడికి వెళ్లి ఈ గ్రౌండ్ వాటర్ లేయర్స్‌ను కరెక్టుగా క్లారిఫై చేసుకొని ఈ జియాలజిస్టులు సర్టిఫికెట్ ఇస్తే బోర్, రిగ్ వారికి ఆ రిగ్‌ను షిఫ్ట్ చేసిన తరువాత మెటీరియల్ షిఫ్ట్ చేసిన తరువాత బోర్లు వేస్తే అన్యాయం జరగదు. ఆ విధంగా చేస్తే వారు నష్టపోరని , ఆ విధంగా ఆలోచించి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఉదయభానుఃఅధ్యక్షా, ఈ ఆంధ్ర ప్రదేశ్ నీరు, భూమి, చెట్టు బిల్లును స్వాగతిస్తూ సూచనలు చేయదలచుకున్నాను. గత ప్రభుత్వంలో 2002లో చట్టం చేసిన తరువాత ఆనాడు ప్రధానమైన నదుల ద్వారా ఇసుకను తీసుకోవాలని, ఉప నదుల నుండి ఇసుకను తీయకూడదని చట్టం చేశారు. మండల జిల్లా స్లాయి కమిటీలలో సమావేశాలు జరగలేదు. దాని వల్ల బిల్లు వరకే రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగలేదు. ఈ సవరణ ద్వారా రిగ్ ఓనర్స్‌ను తప్పకుండా లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలి. రాష్ట్రంలో అనేక చోట్ల రిగ్స్ వేశారు. ఓనర్స్‌తో రిజిస్ట్రేషన్ చేసి ఇన్స్యూరెన్సు కంపెనీలున్నారు. నేషనల్ ఇన్స్యూరెన్స్, ఓరియెంటల్ ఇన్స్యూరెన్స్,యునైటెడ్ 3న్స్యూరెన్సు కంపెనీలున్నాయి. లైసెన్సు తీసుకొని రైతు వద్దకు వెళ్లి బోరు వేసేటప్పుడు అడుగుకు ఇంత రేటు ఫిక్స్ చేసినప్పుడు దానికి ప్రీమియమ్ ఫిక్స్ చేసి అది కట్టిన తరువాత బోర్ ఫెయిల్ 1యినప్పుడు ప్రీమియమ్ ఎవరు కడతారు? రైతు కడతాడా? బోర్ యజమాని కడతాడా? తప్పనిసరిగా నిర్దేశించాలి. అలా కాకుంటే ఇది సరిగా అమలు జరగదు. దీని విషయంలో స్పష్టత ఉండాలి. దీని వల్ల గొడవలు జరగడానికి అవకాశాలుంటాయి. గత ప్రభుత్వం చేసిన భూమి, నీరు, చెట్టు చట్టం సరిగా అమలుకాలేదు. ఇప్పుడు ఇది చాలా ప్రధానమైనది. ప్రతి ఒక్క రైతులకు ఇది ఉపయోగపడుతుంది. ఇది సక్రమంగా అమలు జరగాలని కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ఃఅధ్యక్షా, మన రాష్ట్రం గత నాలుగు సంవత్సరాలుగా కరువు తీవ్రంగా ఉన్న పరిస్థితులలో మనం చూస్తున్నాము. బోర్లు మీద వ్యవసాయం కూడా విస్తీర్ణం రాను రాను పెరుగుతూ ఉంది.

భూగర్భ జలాల యొక్క లెవెల్స్ తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితిలలో ఈ చట్టంలో కొన్ని మార్పులు తేవడం సంతోషకరం . దీనిలో ఇంప్లిమెంటేషన్ అధారిటీలో డివిజన్ లెవెల్ ఒకటి పెట్టారు. దీనిలో ఎవరైతే కొత్తగా బోర్లు వేసుకునే రైతులకు గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ నుండి లేద ఆధరైజ్డ్ గ్రౌండ్ వాటర్ ఎక్స్‌పర్ట్స్ నుండి సర్టిఫికెట్ తేవాలని చెప్పారు. ఈనాడు మనం జిల్లాలలో తీసుకున్న గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో ఒక ఎఇకి మించి ఎవరూ లేరు. ఎఇ ఉంటే జిల్లా స్థాయిలో చూడడానికి అవకాశం ఉంది.
ఉ. 11.30

కాబట్టి ఈ బిల్లు కింద, మీరు గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ దగ్గర సర్టిఫికేట్ తీసుకోవాలి అనుకున్నప్పుడు, ఇప్పుడు మనకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ పరిస్థితులలో సరిపోతుందనేది మనందరికీ తెలిసినదే. కనుక గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్‌ను స్ట్రెంతెన్ చెయ్యడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. రెండవది రిజిస్టర్డ్ ఎక్స్‌పర్ట్స్ దగ్గర నుండి కూడా తీసుకోవచ్చు అని చెప్పారు. ఎంత మంది గ్రౌండ్ వాటర్ ఎక్స్‌పర్ట్స్ మన దగ్గర రిజిస్టర్ చేసుకున్నారో తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఎందుకంటే ఈ రోజుకీ మనం పల్లె ప్రాంతాలకు వెళ్లినప్పుడు చాలా మంది వారికి నమ్మకం వున్న వ్యక్తులకు చూపించి వారు నీళ్లు పడతాయని చెప్పిన చోటే బోర్లు వేసే పరిస్థితి మన దగ్గర వుంది. మూఢ నమ్మకాల పై ఆధారపడి బోర్లు వేసే పరిస్థితి కూడా వుంది. కాబట్టి ఎంత మంది గ్రౌండ్ వాటర్ ఎక్స్‌పర్ట్స్ రిజిస్టర్ చేసుకున్నారో తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను.

ఈ బిల్లులో ప్రధానమైనది ఇన్సూరెన్స్. ఒకవేళ బోరు కనుక ఫెయిల్ అయితే ఇన్సూరెన్స్ రిగ్ ఓనర్ దానిని భరించాలని చెప్పి ఒకటి ఈ బిల్లులో చెప్పారు. మనం ఒక విషయం గురించి ఆలోచించవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజున మనం చాలా మంది రైతులను, ఆత్మహత్య చేసుకున్న రైతులను చూస్తే వారిలో ఒక్కొక్కరు వారి పొలంలో 4,5 బోర్లు కూడా వేసిన వారు వున్నారు. రాను రాను భూగర్భ జలాలు పడిపోతున్నాయి కాబట్టి వాళ్లంతట వాళ్లే ఒకదాని తరువాత ఒకటి వేస్తున్న బోర్ల మూలంగా రైతులు చాలా తీవ్రమైన ఇబ్బందులలో వున్నారు అనేది మనందరమూ అంగీకరించవలసిన విషయం. ఈ రోజున ఇన్సూరెన్స్ గురించి ముఖ్యంగా చెబుతున్నాము. బోరు కనుక ఫెయిల్ అయితే ఇన్సూరెన్స్ చెల్లించవలసిన బాధ్యత రిగ్ ఓనర్ పైన పెట్టడం ఆచరణలో సాధ్యపడుతుందా? దీని గురించి చెప్పాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం దేనిలోనైనా భాగస్వామ్యం తీసుకొని, రైతాంగం తరపున ఏదైనా ఒక ఇన్సూరెన్స్ కంపెనీతో మాట్లాడి ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా? ఈ విషయం తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా మనం బోరు వేయాలనుకున్నప్పుడు, రైతులకు సరైన సమయంలో నీరు అవసరం కాబట్టి బోరు కోసం వెళ్లినప్పుడు, దాని అప్లికేషన్‌ను పరిశీలించడం, వెంటనే శాంక్షన్ చేసి, వారు బోరు వేసుకొనే అవకాశం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాబట్టి ఈ ప్రాసెస్‌లో ఎక్కడైనా ఆలస్యం జరగకుండా చూసేందుకు సరైన ప్రొవిజన్ లేకపోతే, అటు రైతులకు ఉపయోగం ఉండదు, ఇటు దాని వలన కరప్షన్‌కు కూడా అవకాశం వుంటుంది. దాని వలన రైతులు కూడా చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి ఎవరైనా సూపర్‌వైజర్‌ను గాని, మెకానిక్‌ను గాని ఏర్పాటు చేసి ఎవరైనా రైతు బోరు వేసుకోవాలంటే టైం లిమిట్ పెట్టి మీ అప్లికేషన్‌ను ఫలానా వారికి ఇస్తే ఒక వారం రోజులలో గాని, పది రోజులలో గాని క్లియర్ చేసేందుకు అవకాశం వుంటుందని రైతులకు చెప్పి, వారు బోరు వేసుకొనే అవకాశం కల్పించే విధంగా అప్పజెప్పితే తప్ప పని త్వరగా పూర్తవదు. వివిధ డిపార్టుమెంట్స్‌లో కరప్షన్స్ వున్నాయి. ఇవి రైతులకు

రాబోయే రోజులలో ఇబ్బందికరంగా కూడా మారే పరిస్థితులు వుంటాయి కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా మనం చాలా చట్టాలు చేస్తున్నాము. ఇప్పుడు గతంలో తీసుకువచ్చిన చట్టానికి మనం ఎమెండ్‌మెంట్ తీసుకుని వస్తున్నాము. ఈనాటి పరిస్థితులలో దీనిని ఖచ్చితంగా అమలు చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వ ఏజెన్సీలు వున్న చోట మనం చూస్తున్నాము. ఎందుకంటే చాలా జిల్లాలలో కరువు పరిస్థితులు వల్ల గ్రామాలలో గ్రౌండ్ వాటర్ లేదు. ఆర్‌డబ్ల్యుయస్ వారు మేము బోర్లు వెయ్యము లేదా ఈ చట్టం ప్రకారం బోర్లు వెయ్యడానికి వీలు లేదు అని తప్పించుకుంటున్న పరిస్థితులు కూడా మనం చూశాము. ప్రభుత్వానికి సంబంధించిన విభాగాలలో అయితే మనం అమలు చేస్తున్నాము కాని ఇతర ప్రయివేటు వ్యక్తులకు సంబందించిన వారు అమలు చెయ్యలేని పరిస్థితులు వున్నాయి. కాబట్టి ఈ చట్టాన్ని ఈ రోజు వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర అవసరాలను, రైతాంగము యొక్క భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా అమలు చేసేందుకు ఏ విధమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, దీనిలో రెండు విభాగాలు వున్నాయి. ఒకటి ఇది గత ప్రభుత్వం చేసిన చట్టం. రెండవది ఈనాడు దానిని అమెండ్ చేస్తూ తీసుకుని వచ్చిన బిల్లు. గత ప్రభుత్వం మాత్రం పది వేల రూపాయలు గ్రౌండ్ వాటర్ వారి దగ్గర డిపాజిట్ చేసుకొని రిగ్స్ రీస్ట్రక్చర్ చేసుకోవాలి అనేది వారు చెప్పినటువంటిది మరియు వారు పర్మిషన్ ఇచ్చిన చోట మాత్రమే వాళ్లు బోరు వెయ్యాలనేటటువంటిది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. అందుకే ఇవాల్టి ప్రభుత్వం దీనిని మరింత సమర్థవంతముగా తీసుకొని రావాలి. రాజశేఖర రెడ్డి గారు రైతుల యెడల ఏ రకంగా, ఎంత పక్షపాతిగా వున్నారో మీకందరికీ తెలిసిన విషయమే. రైతు రాజ్యంగా భావించిన తరువాత ఈ మధ్య జరిగినటువంటి ఆత్మహత్యల విషయంను గురించి కూలంకషంగా పరిశీలించినప్పుడు ఒక విషయం బయటకు వచ్చింది. అదేమిటంటే బోర్లు ఫెయిల్ అయినందు వలన కొంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని. ఈ బిల్లును మేము తీసుకొని రావడంలోని ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే రైతులు అనవసరంగా నష్టపడకూడదు. రైతులు ఖర్చు పెట్టిన డబ్బుకు ప్రతిఫలం సాధించాలి అనేటటువంటి సదుద్దేశంతో దీనిని తీసుకొని రావడం జరిగింది. ఇప్పటికే మేము నాలుగు ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అవి ఏమనగా 1. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ 2. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ 3. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ 4. యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ. ఈ రోజున 20 శాతం ప్రీమియం కట్టవలసిన అవసరముంది. వాస్తవంగా చెప్పాలంటే ఎవరు కట్టినా అది ఫైనల్‌గా రైతు పైనే భారం పడుతుంది. ఇది ప్రస్తుతం అమలులో వున్నటువంటి పద్ధతి. రిగ్ ఓనర్స్ వీళ్లతో ఒప్పందము చేసుకొని వాళ్లు ప్రీమియం కడతారు. ఈ రోజున వున్న దానిలో ఎక్కువగా రిగ్ ఓనర్సే ప్రీమియం కడుతున్నారు. ప్రీమయం కట్టిన తరువాత ఎక్కడైనా బోరు ఫెయిల్ అయితే, రిగ్ ఓనర్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా క్లెయిం చేసుకుంటారు. ఈ ప్రీమియం రైతులు కట్టినా, ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు కట్టినా అది ఫైనల్‌గా రైతుల మీదే భారం పడుతుందనే మాట కూడా చెప్పాలి. ఎప్పుడు అయితే ఫెయిల్ అవుతుందో అనాడు అతని మీద భారం పడుతుంది. అతని మీద పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ రకంగా తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. 200 ఫీట్ పెట్టారని సభ్యులు చెప్పారు. ఇవన్నీ కూడా రూల్స్‌లో ఎప్పుడైనా అవసరమయితే మనం మార్చుకోడానికి, వీలైన చోట చేసుకోడానికి కూడా అవకాశం వుంది. దానిని కూడా దీనిలో స్పష్టంగా తెలియపరచడం జరిగింది. ఎన్ని బావులు వున్నాయి, ఎన్ని బావులు రిజిష్టర్ అయినాయనే

మాట అడిగారు. నేను దీని గురించి కరెక్ట్‌గా చెప్పలేను గాని రెండు లక్షల ఇరవై వేల పైననే ఇప్పటికి రిజిస్టర్ అయినవి. ఇవన్నీ కూడా వున్నాయి. ఇవన్నీ కూడా ఎక్కడ జరిగాయి అని అంటే ఇంకా చట్టబద్ధంగా సరైన పద్ధతిలో వాటిని రిజిస్టర్ చెయ్యవలసిన అవసరం వుంది. దీనిలో ప్రధానంగా వున్న విషయమేమిటంటే రైతులు ఏ పరిస్థితులలో కూడా నష్టపోకుండా వారికి ఇన్సూరెన్స్ ఇవ్వాలి. రైతులు నష్టపోకూడదనేటటువంటిది ప్రధాన ధ్యేయంగా దీనిని తీసుకొని రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. మొట్టమొదటిసారిగా తెలుగుదేశం తరపున కేశవ్ గారు ప్రభుత్వానికి థాంక్స్ చెప్పారు. చాలా సంతోషం. ఈ ఒక్క విషయంలో అయినా మీరు ప్రభుత్వంతో ఏకీభవించి మంచి చట్టాన్ని తీసుకువచ్చారని చెప్పినందుకు మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు ఇచ్చినటువంటి సలహాలను, అవసరమయితే రూల్స్‌లో కూడా ఫ్రేం చేసుకొనడానికి అవకాశం వుంటుందని నేను మనవి చేస్తున్నాను. దీనిని గమనించవలసిందిగా మీ ద్వారా సభను కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఇటువైపు వున్నటువంటి వారు చేసిన విషయం తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేసేదేమిటంటే ఆనాడు బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించిన విషయం వాస్తవం. మీరు వున్నారు, మేము వున్నాము. అందరూ రోజుల తరబడి, నెలల తరబడి తిరిగి సెలెక్ట్ కమిటీలో చర్చించి, పాస్ చేసుకుని చట్టముగా తీసుకొని వచ్చాము. నా మనవి ఒక్కటే అధ్యక్షా. పేజి నెంబరు 9లో ఏమున్నదంటే అనేక సందర్భాలలో బోరు బావులు వైఫల్యం చెందడం మరియు కొత్త బొవుల తవ్వకానికి వెచ్చించిన మొత్తం వృధా కావడం జరుగుతున్నది. ఇది ఎవరి వలన అవుతుంది? కూలీకి వచ్చిన వ్యవసాయ కార్మికుడితో రైతుకి నష్టం జరుగుతుందా? బోరు బండివాడు దీనిని ఒక వ్యాపారం చేసుకొని తన దగ్గర వున్న ఇన్‌స్ట్రుమెంట్‌తో పనిచేసుకొని పోతున్నాడు. వ్యవసాయ డిమాండ్స్‌లో చెప్పాను, వ్యవసాయ మంత్రిగారితో చెప్పాను. ముఖ్యమంత్రి గారితో చెప్పాను. బోరుకు సంబంధించి గ్రౌండ్ వాటర్ వుందా, లేదా అని తేల్చి చెప్పే శాస్త్రం సార్. చంద్రమండలానికి వెళ్లి అన్నీ చేస్తున్నాము కాని ఆ శాస్త్రం లేదా సార్ ఇప్పుడు. మీరు ముందు దానిని తీసుకోండి. మండల స్థాయిదాకా, డివిజన్ స్థాయిదాకా, జిల్లా స్థాయి దాకా రైతుకి ఎవైలబిలిటీ వుండేలాగ చేయండి. చేదుకోడానికి నీళ్లు అందక పోతే చాంతాడు పెంచుతాము తప్ప బావిని పూడిస్తే నీళ్లు వస్తాయా? దయచేసి మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమిటంటే బోరు బండి వాళ్ల దగ్గరకు రైతులు వచ్చి వారాల తరబడి అక్కడ క్యూలో వుండిపోతారు గాని బోరు బండి వాడు మాత్రం రాడు. అతనికి అంత గిరాకీ వుంటుంది. మనం వాడిని రమ్మంటే వాడు ఎక్కడ వస్తాడు? కాకపోతే డబ్బులు వసూలు చేసుకొనే పని ఎక్కువ చేస్తున్నారు ఈ బిల్లు ద్వారా, ఈ సవరణ ద్వారా. మనం భేషజాలకు పోవలసిన అవసరం లేదు. నీరు, భూమి, చెట్టు విషయాలలో చర్చించడానికి ఇంతకు ముందు సెలెక్ట్ కమిటీకి పంపించాము. ఈ ప్రధానమైనటువంటి అంశాలు ఇప్పటికే ఒక వైపు నుండి నేను పర్సనల్‌గా చూస్తూనే వున్నాను. యం.ఆర్.ఓ.,గాని, ఇతర రెవిన్యూ ఆఫీసర్స్ గాని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు.

ఉ.11.40

అప్పుడో, ఇప్పుడో కొంతమంది పోలీసులు వసూలు చేసుకుంటున్నారు. ఇప్పుడు ప్రతి వాడు నువ్వు ఎక్కడ వేసుకుంటున్నావో లెక్క చూపించు, నెలనాడు మామూలిచ్చని పని చేయిస్తున్నాడు మంత్రిగారు అని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మీరు ఒకటి చెప్పారు. 'నీటి లబ్ధునికి సంబంధించి భూగర్భ జలాల శాఖ నుండి లేదా భూగర్భజలాల శాఖలో రిజిస్టర్ అయిన నిపుణుల నుండి' ఎవరు ఉన్నారు సార్? నేను ఇంతకు ముందు

చెప్పాను. ప్రతి రైతు డిసెంబర్ నుండి మార్చి వరకు, పెద్ద రైతు అయితే నాలుగు నుండి అయిదు బోర్లు డ్రిల్ చేసుకుంటున్నాడు అయినా నీళ్లు పడవు. అవసరం తనది. పంటను రక్షించుకోవాలి. ఆ పరిస్థితులలో ఒకటి వేసుకుంటేనే నీళ్లు పడేటప్పుడు నాలుగైదు బోర్లు ఎందుకు వేస్తాడు? తప్పు మన దగ్గర ఉంది. అంటే మన శాస్త్రాలను మనం అందించలేకపోతున్నాం, ఇది పాలకుల తప్పు. అటు వైపు నుండి ఆలోచించకుండా బోర్ బండి వానిని పెట్టమంటే, వాళ్లను అప్పుడో ఇప్పుడో ఎక్కడో గాయపరచైనా ఉండాలి లేకపోతే ఆ బోరు బండి వాళ్ల మీద వ్యతిరేకతైనా ఉండాలి. వారాల తరబడి ఉండి రైతు బోరు వేస్తాడు, ప్రైవేట్ వాని దగ్గర కూలీకి తీసుకుపోతాడు ఈ పని చేసి పోదువురా అని. వాడిని లైసెన్స్ తెచ్చుకో, డాక్టర్ దగ్గర నుండి సర్టిఫికేట్ తెచ్చుకో అంటే వాడు ఎక్కడ నుండి తెస్తాడు? It is our responsibility. ఇప్పటికైనా సరే, భేషజాలకు పోకుండా ఆల్ పార్టీస్‌ని పిలవండి, ఒక సారి చర్చించండి. దీని మంచి చెడులను చూసి అమెండ్‌మెంట్‌ని పెట్టండని మనవిచేస్తున్నాను. తొందర ఏమి లేదు, ఆర్డినెన్స్ మీద ఉంది, ఇది వారు పెట్టినదే, ఆర్డినెన్స్ మీద వచ్చే నష్టం లేదు. మనం చేసిన చట్టమే ఇంప్లిమెంట్‌షన్‌లో లేదు. దయచేసి, రైతు బందువనుకొని ఇది చెప్పి రోజూ వారిగా పల్లె బాటలకు పోకుండా ఈ పని చేస్తే రైతు, బోరుబండి వాడు ఇద్దరూ మన వెండ పడతారు. దయచేసి ప్రస్తుతానికి ఆపండి, ఆల్ పార్టీస్‌ని పిలవండి, ఒకసారి చర్చించండి. మళ్లీ పెట్టండి.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఆ రోజు చాలా సుధీర్ఘమైన చర్చ తరువాత సెలక్ట్ కమిటీకి వెళ్లి బిల్లు వచ్చింది అందుకని నేను ధన్యవాదాలు చెప్పాను. ప్రభుత్వం మంచి ఆలోచన చేసిందని కూడా చెప్పాను. రైతులకు నష్టం కలగకూడదనే ఉద్దేశ్యంతో బిల్లు తెచ్చామని చెబుతున్నారు. ఈ బిల్లు వారికి కష్టం మాత్రం ఖచ్చితంగా తెస్తుంది. దాంట్లో అనుమానం లేదు. చాలా క్లియర్‌గా ఉంది. నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు బోరుబావుడు చుట్టూనో, ఆర్.డి.ఒ చుట్టూనో, జియాలజిస్ట్ చుట్టూనో తిరగడానికే సరిపోతుంది. ఒక గ్రామం మొత్తం కలిపి ఎం.ఎల్.ఏ గారు చెప్పి, మంత్రి గారు చెప్పి, కలెక్టర్ గారు చెబితే ఒక డ్రింకింగ్ వాటర్ బోర్‌వెల్ పాయింట్ చూపించడానికి జియాలజిస్ట్ ఒక గ్రామానికి ప్రస్తుత పరిస్థితులలో 15 రోజులు 20 రోజులు పడుతుంది. అంటే, మిగిలింది పెడితే నెలలు కూడా దాటుతుంది. ప్రైవేట్ రైతులు వేసుకోడానికి, ప్రభుత్వ జియాలజిస్టు కాని నమోదు చేసుకున్న జియాలజిస్టు కాని వచ్చి చూపించడానికి ఎంతవరకు ఆచరణ సాధ్యం? ఎంతమంది అధికారులు జియాలజిస్టులు ఉన్నారు అనే దాని మీద ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. రెండవది, రిజిస్టర్ చేసుకున్న జియాలజిస్టులు ఎంత మంది ఉన్నారు? what is the success rate? ఈనాడు జియాలజిస్టు పది పాయింట్లు చూపిస్తే, ఎన్ని పాయింట్లు సక్సెస్ అవుతున్నాయి? గ్రామాలలో ఇప్పటికీ పురాతన పద్ధతులను అవలంభిస్తున్నారు. వేప పుల్లలు, టెంకాయలు పట్టుకొని తిరుగుతున్నారు. వాటి సక్సెస్ రేటు ఎంత? మీ టెక్నాలజీ సక్సెస్ రేటు, ట్రెడీషనల్‌గా వాటర్ డివైడింగ్ టెక్నిక్ సక్సెస్ రేటు రెండు సమానం అయినప్పుడు వాటిని ఇందులో చేరుస్తారా, చేర్చరా? సక్సెస్ రేటు చూడకుండా మంత్రి గారు తల అడ్డంగా ఊపుతున్నారు. what is the success rate? ప్రాబబుల్ థియరీ ప్రకారంగా రెండూ చూడండి. ఆచరణాత్మకంగా ఉంటుంది.

అధ్యక్షా, జె.సి. దివాకర్ రెడ్డి గారు ఇక్కడ ఉన్నప్పుడు ఈ చట్టం మీద చాలా సలహాలు ఇచ్చారు. రికార్డ్స్‌లో నేను చూశాను. వాటినన్నింటిని ఈరోజు అఫిషియల్ అమెండ్‌మెంట్ రూపంలో తెస్తారా? ఇప్పుడు రూలింగ్ పార్టీలో ఉన్నారు కాబట్టి వారిచ్చిన సలహాలను అఫిషియల్ అమెండ్‌మెంట్‌లో పెట్టమని కోరుతున్నాను. ముఖ్యంగా మనం సెంటిఫిక్ సక్సెస్ రేటు చూడాలి. రెండవది, టెం లిమిట్. యాక్ట్ అనేది పెట్టకపోతే రైతు పూర్తిగా నష్టపోతాడు. ఈ సభ రైతు పక్షపాతిగా ఉండాలి కాని మనం అధికార యంత్రాంగానికి ఏ మాత్రం

వెనులుబాటు కలిగించినా వాళ్లు ఆలస్యం చేస్తారు, అలసత్వం చేస్తారు. ఆ తరువాత తీరిగ్గా బాధ పడి ప్రయోజనం లేదు. దయచేసి ప్రభుత్వానికి మళ్లీ మళ్లీ చెబుతున్నాను. ఈ ప్రభుత్వం చాలా తొందరలో ఉంది. మంచి ఆలోచన అని ఒక వైపు సమర్థిస్తున్నాను. తొందర పడి పెళ్లి చేసుకుంటే సమస్యలు వస్తాయని పెద్దలు చెబుతారు. దయచేసి తొందర పడకండి. నేను సెలక్ట్ కమిటీ అన్నాను కాని నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు అన్ని పార్టీలను పిలవండి, అందరి మేధావులను పిలవండి, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ని పిలవండి, సలహాలు తీసుకోండి, సూచనలను పాటించండి. దయచేసి భేషజాలకు పోవద్దు. రెండవది, ఇన్సూరెన్స్ కంపెనీ కీలకం. 20 శాతం ప్రీమియం అన్నాయ. లక్ష రూపాయలంటే ఇరవై వేలు రైతు కట్టాలి. ఇరవై వేలంటే ఎంత అవుతుంది? ఆరు వేల రూపాయలు ఒక రైతు నుండి వసూలు చేసే ధారుణమైన పరిస్థితిని దాచిపెట్టే ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. ఈ పర్సెంటేజ్ విధానాన్ని మడిచిపెట్టండి. ఎందుకంటే మళ్లీ ఎస్టిమేట్స్ వస్తాయి. రేట్లు పెరుగుతాయి. ఒక రైతు బోరు వేసుకుంటే రాయలసీమలో 15 వేలతో బోరు డ్రిల్ అవుతుంది. అదే గవర్నమెంట్‌తో బోర్ డ్రిల్ చెయ్యాలంటే ఎస్టిమేట్స్‌లో రేటు అడుక్కి పోతుంది. ముప్పై అయిదు వేలు అవుతుంది. ముప్పై అయిదు వేల మీద ఇరవై శాతం అంటే ఎంత? ఇది సరైనది కాదు. వేరే విధానం పెట్టండి. వంద అడుగులకి ఇది, రెండు వందల అడుగులకి ఇది అనే ఒక విధానం పెట్టండి. రైతును నష్టాలలోకి నెట్టకూడదు. నష్టపోయిన రైతును కష్టపెట్టే ఆలోచన పెట్టొద్దు. పట్టింపులకు పోవద్దు. తొందర పడవద్దు. ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చి ఏదో ఒక చట్టం తెచ్చి చేతులు దులుపుకుని ప్రచారం చేసుకునే ముందు ఒకసారి ఆలోచించాలి. కనీసం వాళ్లకు మంచి చేయకపోయినా చెడు చెయ్యొద్దని చెబుతున్నాను. దయచేసి, అన్ని పార్టీల వారిని, టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లను తీసుకుని ఈ బిల్లు పాస్ చేయడాన్ని వాయిదా వేసుకొని మంత్రి గారు ఇచ్చిన సలహాలను అఫిషియల్ అమెండ్‌మెంట్‌గా తీసుకొచ్చే విధానాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఈ బిల్లుని సెలక్ట్ కమిటీకి గాని ఆల్ పార్టీ డిస్కషన్‌కి కాని పంపించవలసిన అవసరం లేదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఒక్క నిమిషం ఆలస్యమైనా కాని నిజంగా నష్టం జరుగుతుంది. చెట్లను నరకడం పై సుందర లాల్ బహుగుణ అనే ఆయన చిప్కో మూమెంట్ తీసుకొచ్చాడు. ఇది శాసనసభ్యులందరూ అర్థం చేసుకోవాలి. బోర్ల విషయంలో ఇన్సూరెన్స్ కంపెనీ వారితో చర్చించి ఇన్సూరెన్స్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. అంతకంటే ఎక్కువ అవసరం లేదు. ఈ ప్రభుత్వాన్ని, మంత్రి గారిని అభినందిస్తున్నాను. వెంటనే ఈ బిల్లుని పాస్ చెయాగలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోధర్ రెడ్డి: అధ్యక్షా, ఇరవై శాతం ప్రీమియం అంటే చాలా ఎక్కువ. 100 ఫీట్లు, 200 ఫీట్ల డెప్త్‌కి వెళ్లేసరికి రైతు పైన భారం ఎక్కువ పడుతుంది. ఈనాడు 400 ఫీట్లు, 500 ఫీట్లతో డ్రిల్ చేస్తున్నారు. దాని మీద రైతుకు భారం పడుతుంది. ఇది ఒకసారి ఆలోచించాలి. దయచేసి పునరాలోచించమని కోరుతున్నాను. 20% is very high. దీనిలో తక్కువ చేసి ఇన్సూరెన్స్ కంపెనీ వారితో మాట్లాడమని కోరుతున్నాము. 100 ఫీట్లకు, 150 ఫీట్లకు, 200 ఫీట్లకు దానిగురించి ప్రీమియం ఏమైనా ఆలోచిస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. బాబ్జి(పరవాడ): అధ్యక్షా, రైతులకు సాయం చెయ్యవచ్చు. అది మంచి పని. మా జిల్లాలో అధికారులు రిగ్ ఓనర్స్ అందరినీ బ్లాంక్ పేపర్ల మీద సంతకం పెట్టమని, ఒకొక్క రెగ్ ఓనరు పది వేలు కట్టాలని డిమాండ్ చేశారు. రిగ్ ఓనర్స్‌ని పే చేయమని, బ్లాంక్ పేపర్ల మీద సంతకం పెట్టాలని ప్రభుత్వం వారు ఇదేశాలిచ్చారా?

ఉ.11.50

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః అధ్యక్షా, రెండు పార్ట్స్ ఉన్నాయి. ఒకటి, గత ప్రభుత్వం చేసింది. అది సెలెక్ట్ కమిటీకి పోయింది. అందరూ చూశారు.చూసిన తరువాతనే ఇది వచ్చింది. ఈ ప్రభుత్వం చేసింది చిన్న అమెండ్‌మెంట్. రైతు నష్టపోరాదని, ఇన్స్యూరెన్స్ కవరేజ్‌ను ఇస్తున్నాము. ఇంత కంటే ఏమీ చెయ్యలేదు. ఏ పరిస్థితులలోను రైతు ఇబ్బంది పడరాదని పెట్టాము. ఇంత మాట్లాడుతున్నారు, రైతుకు ఇన్స్యూరెన్స్ కవరేజ్ వద్దు అనే మాట అనుకోవలసి వస్తుందా అని ప్రశ్నిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్ః 20 శాతం అంటే ఎక్కువని అంటున్నాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః 20 శాతం కానీ రూపాయి కానీ నష్టపోయేది ఎప్పుడు వస్తుంది? మొత్తం రిగ్ వచ్చి చేస్తేనే కానీ రాదు. నీరు సఫిషియెంట్‌గా వస్తే, అంతో, ఇంతో భరించాలి. నీరు రాకుండా బోర్ ఫెయిల్ అయితే ఆ ప్రసక్తే రాదు. రైతుకు భారం కాదు. గతంలో ఒక రిగ్ ఓనర్ ఒక అడుగు వెయ్యాలంటే రు. 60 అయితే, ఈ నాడు రు. 20, రు. 25లకి వచ్చారు. మనకు సఫిషియెంట్‌గా రిగ్స్ ఉన్నాయి. ఎంత మంది రిగ్ ఓనర్స్ రిజిస్టర్ చేశారంటూ 181 అన్నారు. అది కాదు. చాలా మంది రిజిస్టర్ చేశారు. స్టాఫ్ విషయం చెప్పారు. నిజమే. జియాలజిస్ట్ ఒక దానికి చేస్తే గొప్పగా ఉంటుంది. బయట నుంచి కూడా ఎక్స్‌పర్ట్స్ సహాయం తీసుకుంటామనే మాట చెబుతున్నాను. ఎందుకంటే, ఏ పరిస్థితులలో కూడా రైతు ఇబ్బందికి గురి కారాదు అని. కొన్ని సజెషన్స్ ఇచ్చారు. రూల్స్ ఫ్రేం చేసేటప్పుడు, వారంరోజుల లోనో, పది రోజులలోనో సర్టిఫికేట్ రాకపోతే స్వయంగా వేసుకోవచ్చు అనే మాట కూడా పెట్టుకోవచ్చు. గౌరవ సభ్యుల సజెషన్స్ తప్పకుండా కన్సిడర్ చేస్తాము. ప్రిమియం ఎక్కువ అన్నారు. నిజమే. కానీ రిగ్ ఓనర్స్ ఎక్కువ వెయ్యకపోతే, ప్రిమియం తగ్గుతుంది. ఎక్కువ బోర్స్, హోల్స్ వెయ్యడం మొదలు పెట్టినప్పుడు ఇది కూడా తగ్గుతుంది. ఏది ఏమయినా మళ్లీ ఒకసారి ఇన్స్యూరెన్స్ కంపెనీలతో మాట్లాడి ఎక్కువ ఉంటే, తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. కేశవ్ః స్లాబ్ విధానం పెడతారా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః రైట్. ఇందాకే చెప్పాను. ఈ ప్రభుత్వం రైతులకు కమిట్ అయి ఉంది. ఏది ఎంత వరకూ అవసరమో, ఎంత చెయ్యగలమో చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. సభ్యులు ఇచ్చిన సలహాలు రూల్స్‌లో పొందు పరచడానికి ఎటువంటి అభ్యంతరాలు లేవు. దీనిని ఆమోదించాలని కోరుతున్నాను. సెలెక్ట్ కమిటీ అవసరం లేదు.

శ్రీ పి. కేశవ్ః మంత్రిగారు గతంలో ఇచ్చిన సలహాలు కూడా అఫిషియల్ అమెండ్‌మెంట్‌లో పెడతారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల)ః బిల్లు బాగానే ఉంది. 10, 12 బోర్స్ వేసుకుని, దిక్కు తోచని పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకునేవారు ఉన్నారు. ప్రధానంగా రిగ్స్ వల్లనే. రిగ్స్ వద్దని, బావులు వద్దని చెప్పము. ఇవి రైతాంగానికి ప్రాణప్రదం. మంత్రిగారు నిబంధనలు తయారు చేసి, ఇన్స్యూరెన్స్ వారితో

మాట్లాడతాము అన్నారు. దానిని గవర్నమెంట్ రియంబర్స్ చెయ్యడానికి, గవర్నమెంట్ గ్యారంటీ ఇవ్వడానికి ఏదయినా వెసులు బాటు ఉంటే చూడాలి. రిగ్ ఓనర్స్ రైతులను బాధ పెడతారు. వెయ్యరు. కనుక గవర్నమెంట్ ప్రమేయం ఉంటే రిగ్ వెయ్యడానికి బాగుంటుంది. ఇన్స్యూరెన్స్ కంపెనీలతో మాట్లాడి, ఇన్స్యూరెన్స్‌ని 20 శాతం కాకుండా 10 శాతం చేసుకోవచ్చు. 10 శాతం గవర్నమెంట్ రియంబర్స్ చేసుకునే విధంగా చెయ్యాలి. ఆలస్యం తగ్గడానికి, రైతుల మీద భారం పడకుండా ఉండడానికి, రిగ్ ఓనర్స్ మీద భారం తగ్గడానికి ఉంటుంది. ఈ హామీ ఇస్తే, బిల్లు ఆమోదించడానికి మాకు అభ్యంతరం ఉండదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్: ఈ ప్రభుత్వం రైతు బంధువు. కానీ ఆచరణలో వారే ఉరి వేసినట్లు చేస్తున్నారు. ప్రిమియం ముందు కడతారా? తరువాత కడతారా? చెప్పండి. రిగ్ ఓనర్ ఎందుకు కడతాడు? కామన్‌సెన్స్ పాయింట్. రిగ్ ఓనర్ ఎందుకు కడతాడు? సర్టిఫికేట్‌కు డబ్బులు కట్టాలి, ప్రిమియం కట్టాలి అంటే రైతు నుంచి తీసుకుంటేనే చేస్తాడు. కనుక ప్రిమియం గవర్నమెంట్ పే చెయ్యాలి. ఈ ప్రభుత్వం రైతు బంధువు అంటారు. రైతు మీద భారం పెట్టవద్దు. గవర్నమెంట్‌కే ఉపయోగం ఉంటుంది. బోర్స్‌లో నీరు పడితే సంతోషమే. పడకపోతే ఇన్స్యూరెన్స్ కంపెనీ పే చేస్తుంది.ఆ విధంగా సవరణ చేస్తే ఆమోదిస్తాము. పెట్టకపోతే ఇది రైతు వ్యతిరేక బిల్లు అవుతుంది.

శ్రీ జి. బాబ్జీ: ఎక్కడ పడితే అక్కడ బ్లాంక్ పేపర్‌లో రిగ్ ఓనర్స్‌ను సంతకాలు పెట్టమని అంటున్నారు. బెదిరిస్తున్నారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఆ విధంగా ఉంటే చర్యలు తీసుకుంటాము. మా దృష్టికి రాలేదు. పోలీస్ ప్రొటెక్షన్ ఇప్పించడానికి అయినా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. క్రాప్ ఇన్స్యూరెన్స్ ఉంది. ఎవరు కడుతున్నారు? డబ్బు విషయం ఉంది. రైతు డైరెక్ట్‌గా కడుతున్నాడు. నేను ఆ మాట చెప్పడం లేదు. మనం ప్రాక్టికల్‌గా ఆలోచించాలి. రిగ్స్ ఎన్ని కావాలన్నా ఉన్నాయి. కాంపిటీషన్‌లో ఉన్నాయి. రైతులు వెళ్లి, రిగ్ ఓనర్ ఇంటి ముందు పడుకునే పరిస్థితి ఉందన్నారు. ఈ రోజులలో కాదు. గతంలో 5, 6 సంవత్సరాలు, 10 సంవత్సరాల క్రితం ఆ పరిస్థితి ఉంది. ఇప్పుడు రిగ్ ఓనర్స్ తిరుగుతున్నారు. ఎప్పుడు చెబుతారా, ఎప్పుడు బోర్ వేద్దామా అని చూస్తున్నారు. అది కాదు. పీపుల్ ఆర్ రెడీ. ఎన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టినా, అల్టిమేట్‌గా రైతు మీద పడుతుందనే మాట చెప్పారు. సక్సెస్ అయితే పడుతుంది. సక్సెస్ కాకపోతే రాగి పైసా కూడా రైతు మీద పడకుండా చట్టం ఉంది. రైతుకు సహాయం చెయ్యాలనే మేము వచ్చిన తరువాత చూస్తున్నాము. అనుభవం కొన్ని పాఠాలు నేర్పిస్తుంది. దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రూల్స్‌లో ఛేంజ్ చేసుకోవచ్చును. మళ్లీ సెలక్ట్ కమిటీకి పంపాలనడం సరైనది కాదు.

మిస్టర్ స్పీకర్: రూల్స్ ఫ్రేం చేసేటప్పుడు ఆ పాయింట్స్ కన్సిడర్ చెయ్యండి.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004 be taken into consideration:"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: Now I shall put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5 and Clause-1 Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 5 and Clause-1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 5 and Clause-1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI J.C. DIWAKAR REDDY (MINISTER FOR PANCHAYAT RAJ): Sir, on behalf of Minister for Rural Development, I beg to move:

"That the Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004 be passed."

MR. SPEAKER: Motion moved.

(Pause)

The question is:

"That the Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004 be passed."

(pause)

The Motion was adopted and the Bill was passed.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

MR. SPEAKER: I request the Hon'ble Minister for Finance to introduce the Andhra Pradesh Appropriation Bill, 2004.

SRI K.ROSAIAH (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2004"

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2004"

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

SRI K.ROSAIAH (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2004 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion on the Bill.

SRI N. KIRAN KUMAR REDDY: I would like to draw your attention to Rule 271. It reads, "The Speaker may, if he thinks fit, prescribe a time limit for speeches on any discussion that may take place in the Assembly."

Sir, you may fix time limit for discussion on this Appropriation Bill because we are nearly 185 Members and every Member wants to speak.

MR. SPEAKER: Now, it is about 12'O Clock. I would like to close discussion by 4'O clock - one hour for Congress, one hour for Telugu Desam and two hours for the rest of the Opposition. Thereafter, the Minister will reply.

మ 12.00

2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు పై చర్చ

శ్రీ టి దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఇంపార్టెంట్ అయింది అప్రాప్రియేషన్ బిల్. ఎప్పుడు జరిగినా మన రాష్ట్ర అసెంబ్లీ చరిత్ర మీకు తెలుసు. రాత్రి 12 గంటల వరకు మాట్లాడుకున్న సందర్భాలు ఉన్నాయి. అప్రాప్రియేషన్ బిల్ most important కనుక ఈ రోజు కొద్దిగా లిబరల్‌గా ఉంటే ఒపీనియన్స్ కూడా బాగా వస్తాయి. కనీసం మెయిన్ అపోజిషన్‌కి రెండు, మూడు గంటలు ఇవ్వకపోతే ఎలా?

SPEAKER: We have arranged Working Lunch. All the Members were invited. This will ensure that all the Parties will get adequate time.

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, జీరో అవర్‌లో మొదలవుతోంది కాబట్టి అపోజిషన్‌కు జీరో అవరే ఇచ్చినట్లు ఉన్నారు. మా సభ్యులు అడిగినట్లుగా కొంత టైమ్ ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఉంది. తమరు అపోజిషన్‌లో ఉన్నప్పుడు కూడా రెండు గంటలకు తక్కువ కాకుండా ఆ రోజు మీరు కాని, మీ నేత కానీ చాలా మాట్లాడారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు రెయిజ్ చేసింది total allocation of time గురించి కాదు. తెలుగు దేశం పార్టీకి ఎంత టైమ్ ఇస్తున్నారు అన్నది ఆయన రెయిజ్ చేశారు.

SRI N. KIRAN KUMAR REDDY(Vayalpadu): He said that discussion is not required. Please pass it straigt-away - అని చెప్పారు సర్. గుర్తు చేసుకోండి. ఇది అసలు డిస్కషన్ అక్కర్లేదు, నేరుగా పాస్ చేయమని చెప్పారు - when he was the Finance Minister.

SRI Y. RAMAKRISHNUDU: Kindly repeat.

SRI N. KIRAN KUMAR REDDY: You said that discussion is not required here for Appropriation Bill because total dicussion has taken place on the Demands. I don't know whether you remember or not.

శ్రీ వై. రామకృష్ణుడు:– తప్పకుండా. Next time we will honour. ఎందుచేతనంటే అన్ని డిమాండ్స్ ఇక్కడ డిస్కస్ అయి ఉంటే ఫర్వాలేదు. 26 డిమాండ్స్ గిలిటెన్ అయ్యాయి. అదే విధంగా అప్పుడూ అయ్యాయి. అవుతూ ఉంటాయి. కాదని అనడం లేదు. ఒకసారి మేము అన్నీ డిస్కస్ చేశాము. That is a different matter. నా టైమ్‌లో ఒకసారి టోటల్ డిమాండ్స్ డిస్కస్ చేశాము. రాజేశ్వర రావు గారు మాట్లాడారు. మిగతా నాలుగు సంవత్సరాలు డిస్కస్ చేయలేకపోయాము. గిలిటెన్ అయ్యాయి. మన హౌస్‌లో నాకు తెలిసినంతవరకు అప్రాప్రియేషన్ బిల్ డిస్కషన్ కాకుండా కాలేదు. ఎప్పుడూ డిస్కషన్ అయింది. ఇప్పుడు కూడా ఎంత టైమ్ అయినా కూర్చుందాము. మీరు అపోజిషన్‌లో ఉన్నప్పుడు గవర్నమెంట్‌కు కోఆపరేట్ చేశారు. మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు గవర్నమెంట్‌కు కోఆపరేట్ చేశాము. There is no time limit for Appropriation Bill becuase it is going to cover all the subjects in their totality.

అధ్యక్షా, ఇప్పటికి దాదాపు కొత్త గవర్నమెంటు వచ్చి 74 రోజులు పూర్తి అయింది. అదే విధంగా ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెటు, ఈ బడ్జెట్‌లో ఉండే ఏలకేషన్స్, ఈ ప్రభుత్వం మొట్టమొదటగా ప్రవేశపెట్టిన బడ్జెటు. అందుచేత రీసెంట్‌గా ఎలక్షన్స్ జరిగి, ఆ ఎలక్షన్స్‌లో వారి వ్యూస్ వారు చెప్పి, ఏ పొలిటికల్ పార్టీ వ్యూస్ వారు చెప్పి అల్టిమేట్లీ ప్రజల యొక్క మ్యాండేటరీ పొంది శాసన సభలో ప్రవేశించడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రభుత్వం తరఫున బడ్జెటు ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగింది. అందుచేత మొట్టమొదట ప్రవేశపెట్టిన బడ్జెటు కాబట్టి రాబోయే 5 సంవత్సరాలకు కావలసిన ఏలకేషన్స్ చేశారా అన్నది కాదు. మొత్తం 5 సంవత్సరాలకు సంబంధించి ఇప్పుడు ఏలకేట్ చేస్తారు అని ఎవరూ కూడా అనుకోరు, ఎవరూ కూడా ఊహించరు. ఇది ఫస్ట్ బడ్జెట్ కాబట్టి ఎలక్షన్స్‌లో ఏదైతే చెప్పారో ఆ విషయాలు ఫస్ట్ బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కావలసిన అవసరం ఉంది. బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కావడమే కాకుండా దానికి కావలసిన రాబోయే నాలుగు సంవత్సరాల వరకు కూడా రోడ్ మ్యాప్ ఇప్పటికే స్టార్ట్ కావలసిన అవసరం ఉంది. అందుచేత దాని మీద ఈ ప్రభుత్వం ఏ విధంగా ఏలకేషన్ చేశారు, ఏ సెక్టార్‌కు ఎంత చేశారు అన్నది ఇండివిడ్యుయల్‌గా చూడవలసిన అవసరం కూడా ఉంది. ఎందుచేతంటే రాబోయే 4 సంవత్సరాలలో ఇప్పుడు నాంది పలుకుతున్నారు కాబట్టి, ఆ నాందిని బేస్ చేసుకుని రాబోయే రోజులలో ఉంటుంది అన్నది నా యొక్క ఆలోచన.

అదే విధంగా రెండవ విషయం వారు చెప్పింది గత ప్రభుత్వం చేసింది కూడా ఇక్కడ రిఫర్ చేస్తూ వచ్చారు. డిబేట్స్‌లో కాని, బడ్జెట్ స్పీచ్‌లో కాని, ఇంకొక చోట కాని – దీనికి కూడా చెప్పవలసిన అవసరం ఉంది అని నేను భావిస్తున్నాను. అదే విధంగా ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే ప్రధానంగా ఎలక్షన్స్‌లో ఇచ్చిన ప్రామిసెస్‌కి, బడ్జెట్‌లో చేసిన ఏలకేషన్స్‌కు – promises may be for five years – ఆ five years Budjet ఈ one year భాగం. అయచేత ఈ ఇయర్ కూడా చేయవలసిన పనులు ఉంటాయి. ఈ ఇయర్‌కి కావలసిన ఏలకేషన్స్ కూడా ఉంటాయి. ఈ ఇయర్‌కి చేసే పనులకు సరైన ఏలకేషన్స్ లేనప్పుడు రేపు రాబోయే రోజులలో ఈ ప్రభుత్వం ఎట్లా చేస్తుంది అన్న అనుమానాలు కూడా వస్తాయి. అందుచేత ఈ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఏ విధంగా ఉందీ, ఏలకేషన్స్ ఏ విధంగా ఉన్నాయి, వారు ఇచ్చిన ప్రామిస్ లు ఈ బడ్జెట్ ఏలకేషన్స్ ట్యాలీ అవుతాయా లేదా అని చెప్పవలసిన అవసరం ఉందీ అని నేను భావిస్తున్నాను. చాలా ప్రామిస్‌లు చేశారు. ఆ ప్రామిస్‌లు అన్నీ కూడా ఎట్లా నెరవేరుస్తారు అన్నది ప్రజలకు అందరికీ అనుమానం ఉంది. మాకూ అనుమానం ఉంది. ఇక్కడ కూడా కొంతమందికి అనుమానం ఉంది. ఒకవైపు చెబుతున్నప్పటికీ మరొకవైపు అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే దీనికి కావలసిన ఎమౌంట్స్ చూస్తుంటే కొన్ని వేల కోట్ల రూపాయలు అదనంగా కావలసిన అవసరం ఉంది. అవి ఏ విధంగా మొబిలైజ్ చేస్తారన్న విషయానికి వచ్చేసరికి రాబోయే

డిబేట్‌లో చెబుతాను. తెలుగు దేశం ప్రభుత్వం ఆరోజు ఉన్నప్పుడు మేము ఒక పాలసీకి కట్టుబడి ఉన్నాము. లాంగ్ రన్‌లో మన ఎకనమిక్ సస్టెయిన్‌బిలిటీ రావాలి. ఎకనమిక్ సస్టెయిన్‌బిలిటీ రాకపోయినట్లయితే భవిష్యత్తులో చాలా ప్రాబ్లమ్స్ వస్తాయి. అందుచేత ఎకనమిక్ సస్టెయిన్‌బిలిటీ గురించి మా ప్రభుత్వం పని చేసింది. దాని రిఫారమ్స్ బేస్‌గా చేసుకుని మేము పని చేశాము. 1999 ఎలక్షన్స్‌లో మేము గెలిచాము. 2004 లో ఎలక్షన్స్‌కు వెళ్లాము. వారి మ్యాండేట్ వచ్చింది. వారి మ్యాండేట్ లో వారు ఇచ్చిన ప్రామిస్‌లు, గత ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి చేయలేదు అన్నదానికి కూడా నేను వస్తాను. ఇప్పుడు ఈ ప్రభుత్వం రాబోయే 5 సంవత్సరాలలో చేయడానికి ఏ విధంగా రోడ్ మ్యాప్ చేశారు, అది ఎంతవరకు అమలు జరగడానికి ప్రాక్టికాలిటీ ఉందో మనం చర్చించుకోవలసిన అవసరం ఉంది. తప్పకుండా వారు ఇచ్చిన ప్రామిస్‌లు అమలు చేయాలి. ప్రజలు నమ్మికతో వోట్లు వేశారు. మ్యాండేట్ ఇచ్చారు. అమలు చేయాలి. మా కోరిక కూడా అదే. ఏదైతే రాష్ట్రానికి ప్రజలకు మంచి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారో - definitely we welcome all their promises.

ఆ మంచి కార్యక్రమాలకు సంబంధించినంతవరకు ఆ విధంగా చేయమని కోరుతున్నాము. అయితే అన్నిటికంటే ముందు చూసేది మీ పైన ఉన్నటువంటి గాంధీగారి ఫోటో. ఈరోజున గాంధీగారి ఫోటోకు సెక్యూరిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. గాంధీ గారి ఫోటో స్థానే ఇంకొకరి ఫోటో వచ్చే ప్రమాదం కనిపిస్తున్నది. మావో, కృశ్చేవ్, మహాత్మాగాంధీతో బాటు మదర్ థెరెసాతో పోలుస్తూ మనం అడ్వర్టైజ్‌మెంట్స్‌లో వేస్తున్నాము అంటే నాకు కూడా అనుమానం వస్తున్నది. ఒకవేళ మహాత్మాగాంధీ గారి ఫోటో తీసి సోనియా గాంధీ ఫోటో పెడతారేమోనని – అందుచేత గాంధీ గారి ఫోటోకి సెక్యూరిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

మ.12.10

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. వారు ఆర్థికమంత్రిగా గడచిన నాలుగు సంవత్సరాల్లో ఏరోజు కూడా స్వంత ఆదాయం మీద కాకుండా, బయటి అప్పుల కోసం అర్రులుసాచి అమెరికా అప్పుకోసం ఎంతంటే అంతకు ఒప్పుకున్నారు. ' మనం మన కాళ్ల మీద నిలబడాలి. సామాజిక వనరులు సమాజపరం కావాలి' అని చెప్పిన మార్క్స్, లెనిన్, మావో, కృశ్చేవ్ గురించి అనడం తప్పు కాదా అధ్యక్షా? కళ్లజోడు మారినా పద్ధతులు మారకపోతే ఎలా? దయచేసి అటువైపు చూడండని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: కృశ్చేవ్‌తో పోలుస్తే కమ్యూనిస్టు లీడర్స్ బాధపడతారనుకున్నాను. కానీ చాలా ఆనందపడుతున్నారు. బయటి లీడర్స్ ఏమంటారో తెలియదు గాని వీరు మాత్రం చాలా ఆనందపడుతున్నారు. పర్సనాలిటీస్ ఏవిధంగా ఎసెస్‌మెంట్ చేసుకోవాలో తెలియని నడవడికలో మనం వున్నామంటే, చాలా బాధ వేస్తోంది. నోముల నర్సింహయ్యగారు నేను వారిని గురించి మాట్లాడినప్పుడు కూర్చొని ' మేము యింకా సపోర్ట్ చేస్తున్నాము' అనడం , – బహుశా వారు భగవంతుని నమ్మరేమో, మేము భగవంతుని నమ్ముతాము – భగవంతుడే వారిని రక్షించాలి అధ్యక్షా. అధ్యక్షా, యిది రీసెంట్ యిస్యూ. ముఖ్యమంత్రి క్లారిఫై చేశారు.

(ఇంటరప్షన్స్)

నేను రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌కు కూడా వస్తాను. This is also part of the expenditure of the Government because it is public money. అడ్వర్‌టైజ్‌మెంట్స్‌కు ఖర్చు చేసేది పబ్లిక్ మనీ . ఈ రోజు పేపర్ చూశాను. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చింది. ఇంచుమించు అన్ని పేపర్లలో వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియాలో "She was equated with Mahatma and Mother Teresa by all. On Wednesday, the Chief Minister Dr. Y.S.Rajasekhara Reddy crossed the boarders and gave a red coat to the comparison by equating her with Mao Zedong and Nikita Khrushchan, who presided over the destinies of China and Russia. వారు చైనా, రష్యా ఫేట్ మార్చిన మహానుభావులు. మహాత్మా గాంధీ మనకు స్వాతంత్ర్యం రావడానికి ప్రధాన కారకులు. మదర్ థెరిసా గురించి అందరికీ తెలుసు. ఇటువంటి వ్యక్తులతో పోల్చి , వారి ఫోటోస్ మేము ఎందుకు వేసుకోకూడదు అనడం అనేది ఎంత యిన్సెన్స్? పార్టీ అడ్వర్‌టైజ్‌మెంట్స్‌లో మీరు వేసుకోవచ్చు. పార్టీ కార్యక్రమాల్లో మీరు వేసుకోవచ్చు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఏవిధంగా వేస్తారనేది కొంచెం ఆలోచించాలి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker, Sir, time being wasted by interruptions from Ruling Party should not be counted in the time given to me.

MR.SPEAKER: Then don't deviate from the debate.

(Interruptions)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, I am not yielding because I respect the Members. నిన్న మెంబర్స్‌కు క్యాలెండర్స్ యిచ్చారు. క్యాలెండర్స్‌లోని అడ్వర్‌టైజ్‌మెంట్స్ చూస్తే ఒక విషయం స్పష్టంగా కనబడుతోంది. దీనికి సమాధానం కూడా చెప్పారు ముఖ్యమంత్రి. ' ఆవిడ నేషనల్ సియలొపి ఛైర్ పర్సన్ కాబట్టి , నేషనల్ కామన్ మినిమం ప్రోగ్రామ్ ఛైర్ పర్సన్ కాబట్టి , ఆవిడ పేరు వేయడంలో తప్పు ఏమి వుంది? ఆమెది క్యాబినెట్ ర్యాంక్' అన్నారు. చాలా ఛైర్ పర్సన్స్ పదవులు క్రియేట్ అవుతూ వుంటాయి. ఈ ప్రభుత్వంలో చాలామందికి క్యాబినెట్ ర్యాంక్స్ యిచ్చారు. క్యాబినెట్ ర్యాంక్స్ యిచ్చారని గవర్నమెంట్ డబ్బు ఖర్చు చేసి వారి ఫోటోస్ వేయడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఎస్, మీకు రెస్పెక్ట్ వుంటుంది. మీ లీడర్‌కు మీరు రెస్పెక్ట్ యివ్వాలి. మీరు గొప్పగా పొగడాలి. కానీ అది మీ పార్టీకి సంబంధించినంతవరకే. ఆ విధంగా కాకుండా యిలా చేయడం మంచిది కాదు. ఛైర్‌పర్సన్‌గా ఆమె ఫోటో వేశామని అంటున్నారు.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, సోనియా గాంధీ మెంబర్ ఆఫ్ పార్లమెంట్. ఆమె గురించి యిక్కడ డిస్కస్ చేయవచ్చా? ఆమె గురించి మాట్లాడే ముందు మినిమం కర్టెసీ ఏమంటే నోటీసు యివ్వాలి. ఒక పార్లమెంట్ మెంబర్ గురించి హౌస్‌లో డిస్కస్ చేస్తున్నాము. జూనియర్ మెంబర్స్ మాట్లాడితే అది వేరే విషయం . స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి హౌస్‌లో సోనియా గాంధీ గురించి మాట్లాడడం సమంజసం కాదు. Is it

the way? Let him clarify. She is the Member of Lok Sabha. ఢిల్లీకి అఖిల పక్ష సభ్యులు వెళ్లినప్పుడు దేవేందర్ గౌడ్‌గారు సోనియా దగ్గరకు వెళ్లి నీటిని గురించి అడుగుదామని అన్నారు. ఇప్పుడు సోనియా గురించి మరొక రకంగా మాట్లాడుతున్నారు. Why is he taking the name of Ms.Sonia Gandhi? Let him tender apology.

MR.SPEAKER: I advise the Members to maintain restraint.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా I am not going into the characteristics of Ms. Sonia Gandhi. సోనియా గాంధీ గురించి నేను ఏమీ మాట్లాడడంలేదు. ఆమె మంచి లీడర్ కావచ్చు. ఆమెను వారు పొగడవచ్చు. నేను సోనియా గురించి ఏమీ అనడం లేదు. వారు మంచి వారో , చెడ్డవారో, ఎక్కడివారో, అవేవీ నేను అనడం లేదు. నేను ఆవిషయాలలోకి పోవడం లేదు. గవర్నమెంట్ పబ్లికేషన్స్‌లో ఎవరి పేర్లు వుండాలి, ఎవరి పేర్లు వుండకూడదు అనేది చెబుతున్నాను. గవర్నమెంట్ పబ్లిక్ పర్స్ నుండి ఖర్చు చేస్తోంది కాబట్టి , ప్రొటొకాల్ ప్రకారం ఎవరి పేర్లు వుండాలి, ఎవరి పేర్లు వుండకూడదనేది చెబుతున్నాము. సోనియా గాంధీ ఎవరు, వారి మంచి చెడ్డలు ఏమిటి అనే విషయాలలోకి నేను పోవడం లేదు. సోనియా గురించి నేనెందుకు డిస్కస్ చేస్తాను? ఆమెతో నాకు సంబంధం లేదు. వారి పార్టీ లీడర్‌కాబట్టి వారు గౌరవిస్తారు. మా పార్టీ లీడర్‌ను మేము గౌరవిస్తాము. I am not touching upon that area. Therefore, my good friend shoudl not bother about that. అధ్యక్షా, ఆవిధంగా నేషనల్ కామన్ మినిమం ప్రోగ్రామ్ చేశారు. సియం గారు చెప్పిన సమాధానం కరెక్ట్‌గా లేదు. ఒక వైపు చూస్తే సోనియా గాంధీ ఫోటో వుంది క్యాలెండర్‌లో. క్యాలెండర్స్‌ను తమ పర్మిషన్‌తో అందరికీ డిస్ట్రిబ్యూట్ చేశారు. రాజశేఖరరెడ్డిగారు సియం కాబట్టి తప్పకుండా ఆయన ఫోటో వుంటుంది. అభ్యంతరం లేదు. రైట్ సైడ్ రాజీవ్ గాంధీ ఫోటో వుంది. రాజీవ్ గాంధీ ఫోటో యిప్పుడు ఏమిటి అధ్యక్షా? I know very well that late Sri Rajiv Gandhi is an ex-Prime Minister of India. He gave a lot of importance to Science and Technology. He stated that he was "Mr. Clean" and later what happened, every body knew. అది కాదు పాయింట్. ఎక్స్ ప్రైమ్ మినిష్టర్‌గా వారి ఫోటో వేశామని అంటున్నారు. ఎలక్షన్స్ టైమ్‌లో ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పిన వారు , సోనియా ప్రభుత్వం, రాజీవ్ గాంధీ ప్రభుత్వం అని ఎందుకు చెప్పలేదు? ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పినప్పుడు ఎక్స్ ప్రైమ్‌మినిష్టర్‌గా ఆమె ఫోటో ఎందుకు వేయలేదు రాజీవ్ గాంధీ బదులు?

మ.12.20

(అంతరాయం)

అదే విధంగా yes, I am asking the Government. ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని ప్రాపగాండా చేసి ఓట్లు సంపాదించారు కదా! సంపాదించినపుడు, ఇందిరమ్మ బొమ్మే వేయవచ్చు కదా !

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వేస్తాం వేస్తాం అన్నారు)

Don't worry. అదే విధంగా కాంగ్రెస్‌కు సంబంధించినటువంటి ఎక్స్ ప్రైమ్ మినిస్టర్స్ చాలా మంది ఉన్నారు. నెహ్రూగారు ఉన్నారు, లాల్ బహుద్దర్ శాస్త్రిగారున్నారు, ఇందిరాగాంధీ ఉన్నారు, సరే రాజీవ్ గాంధీ తరువాత వచ్చారు, ఆయన తరువాత పి.వి.నరసింహారావుగారు ఉన్నారు, సరే, పి.వి.నరసింహారావు ఆంధ్రుడు కాబట్టి వారికి ఇష్టం ఉండదు, వేయలేకపోవచ్చు, కాని జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదం చేసిన ఏకైక ప్రైమ్ మినిస్టర్

లాల్ బహుద్దర్ శాస్త్రిగారు ఉన్నారు, ఆయన పేరు ఎందుకు ఇగ్నోర్ చేశారు? ఈ విధంగా ఎక్స్ ప్రైమ్ మినిస్టర్స్ తో ఒక లిస్ట్ పబ్లిష్ చేసి ఉండవచ్చు కదా ! ఒక్క రాజీవ్ గాంధీగారి ఫోటోనే ఇక్కడ ఎందుకు వేయాలి? అంటే ఏ ఉద్దేశ్యంతో వేస్తున్నారు? ప్రజల యొక్క డబ్బుతో మీరు ఎందుకు వేయాలి? వేసినపుడు ఇంత కంటే గొప్ప వాళ్లు ఉన్నారు కదా ! మహత్మా గాంధీగారు ఉన్నారు.....

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారి ఉపన్యాసానికి నేను అడ్డం రాదలచుకోలేదు. నేను యాక్చ్యువల్‌గా వారి దగ్గర ఉన్న పుస్తకాలన్నీ చూసి పొద్దుటి నుండి పేక్ అవుతున్నాను, బహుశా ఆయన రెండు, మూడు రోజుల నుండి బాగా ప్రిపేర్ అవుతున్నట్లు ఉన్నారు, కాబట్టి వారికి ఎలా జవాబు చెప్పాలా? అసలు చెప్పగల్గుతానా లేదా అనే ఆలోచనలో పడ్డాను. అధ్యక్షా, ఇప్పటికి 22 నిమిషాలయింది మొదలుపెట్టి. ఈ 22 నిమిషాల్లో వారి చెప్పింది ఏమిటంటే, సోనియా గాంధీగారి ఫోటో ఎందుకు వేశారు? నేను ఒకటే డైరక్టుగా అడుగుతాను, మిగలిన వాటి జోలికి పోను. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా చేసి గతించిన వారు ఎందరో ఉన్నారు. కాని ఒక్క ఎన్.టి.రామారావు కోసమే 24 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చి, 59 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి ఎందుకు ఘాట్ కట్టించారు? అంత కంటే గొప్ప ముఖ్యమంత్రులు లేరా? అది మీకు ఇష్టం అయింది, మీకు నచ్చింది, మీ ప్రభుత్వ కార్యక్రమముగా పెట్టుకున్నారు. దానికి మేమేమి అభ్యంతరం చెప్పలేదు. మీకు నచ్చినట్లుగా మీరు చేసుకున్నారు, మాకు నచ్చినట్లుగా మేము మా నాయకురాలు సోనియా గాంధీగారి ఫోటో వేసుకున్నాము. భర్తను కోల్పోయి, ఈ దేశం విడిచి వెళ్లకుండా ఈ దేశ మట్టిలోనే కలిసిపోవాలని తన ఇద్దరు పిల్లలను పెట్టుకుని, రెండుసార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు అవకాశం వచ్చినా నాకు అక్కర్లేదని త్యాగం చేసిన ఆమెను మేము మా నాయకురాలు అనుకుంటున్నాము. దానికి మీకు వచ్చిన కష్టం ఏమిటి? పాపం, రామారావుగారిని మీరు ఎలా పైకి పంపించారో మీకు అస్సలు గుర్తు లేదా? రాజకీయంగా మీరందరూ చేరి, రాజకీయంగా ఆయన్ని కింద పడేస్తే, అది భరించలేక ఆయన అనంతవాయువుల్లో కలిసిపోయాడు. ఆయన కంటే గొప్పగా ఈ రాష్ట్రంలో ఎంత మంది ముఖ్యమంత్రులుగా పనిచేసి చనిపోలేదు? వారికి ఎక్కడైనా ఘాట్లు కట్టించారా?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నా బుక్స్ చూసి పేక్ అయ్యాయని చెప్పారు. నేను ఎప్పుడూ ప్రిపేర్ అవుతాను. మీరు భవిష్యత్‌లో ఇంకా పేక్ కావలసి వస్తుంది. పేక్ అయ్యే టైమ్ వస్తుంది. రెండవది అధ్యక్షా, ఎవరో త్యాగం చేశారన్నారు. లాల్‌బహుద్దర్ శాస్త్రిగారు దేశం గురించి రష్యాలో చనిపోయారు. రష్యాలో చనిపోవడానికి కారకులు ఎవరు అని ఆ రోజుల్లో పేపర్లో వచ్చింది. అందరికీ తెలుసు. ఇప్పటికీ బుక్స్ రిఫెర్ చూస్తే ఉంటుంది. డైరక్టుగానో, ఇన్‌డైరక్టుగానో వ్రాశారు. అటువంటి లాల్‌బహుద్దర్ శాస్త్రిని మీరు ఎందుకు మరచిపోయారండీ? లాల్‌బహుద్దర్ శాస్త్రిగారు త్యాగం చేయలేదా? ఆయన ఫోటో ఎందుకు వేయలేదు? ఎంతసేపూ సోనియా గాంధీ, రాజీవ్‌గాంధీ అంటే ప్రస్తుతం మన పబ్బం గడుపుకోవడానికి...

(అంతరాయం)

ఈ దేశం కోసం త్యాగం చేసిన వారు చాలా మంది ఉన్నారు. మహత్మా గాంధీ, లాల్ బహుద్దర్ శాస్త్రిలాంటి వాళ్లు దేశం కోసం త్యాగం చేశారు. మరి వీరి గురించి ఎందుకు మాట్లాడరు?

రెండవది అధ్యక్షా, ఎన్.టి.ఆర్.ఘాట్ కట్టారంటున్నారు. బహుశా రోశయ్యగారు సిటీ అంతా తిరిగే ఉంటారు. ఈనాడు రాష్ట్ర కేంద్రమైన హైదరాబాద్‌లో బ్రహ్మానందరెడ్డి పార్క్, చెన్నారెడ్డి పార్క్,

విజయభాస్కరరెడ్డి పార్క్, జలగం వెంగళరావు పార్క్‌లు కట్టించాము. రోశయ్యగారు కారులో తిరుగుతూ కళ్లు మూసుకుని వెళ్లి ఉంటారని నేను అనుకోను. ఆయన భూతద్దంతో పరిశీలిస్తుంటారు. కాబట్టి అవన్నీ చూసే ఉంటారు. ఈ రాష్ట్రానికి చెందిన ప్రధానమైన నాయకులందరి పేరున పార్క్‌లు కట్టించాము. దీనిని మీరు కాదంటారా? ఇది నిజం కాదా? మీరు చూడలేదా? అంచేత ఇవన్నీ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

ఈ రోజు ముఖ్యమంత్రిగారు స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే పబ్లిక్ పర్స్ నుండి ఖర్చు చేసే ప్రయత్నం కరెక్టు కాదు అని చెప్పవలసిన బాధ్యత ఈనాడు ప్రతిపక్షం మీద ఉంది. అది చెపుతున్నాను. అంతేకాదు అధ్యక్షా, ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌గారు ఉన్నారు. ఈ దేశానికి రిఫామ్స్ తీసుకొని వచ్చారు. ఎకనామిస్ట్‌గా ఆయనకు మంచి పేరు ఉంది. ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. అనేక రకాల సేవలు చేశారు. ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

because it is related to the public purse. నిజంగా ఈరోజున వీరికి కరెక్టు అయిన అభిప్రాయం ఉన్నట్లయితే ఈనాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌గారి ఫోటో వేసిన తరువాత మిగతా వాళ్లవి వేసి ఉంటే ఇంకొ రకంగా ఉండేది. ప్రోటోకాల్ ప్రకారం సి.ఎం. గారి కంటే ,అందరి కంటే పెద్ద, ఈ దేశాన్ని పరిపాలిస్తున్న ప్రధానమంత్రి, ఆయన ఎవరైనా కానివ్వండి, సిక్కు మతుస్థుడు కావచ్చు, ఇంకొక మైనార్టీకి చెందిన వాడు కావచ్చు, ఎవరైనా కావచ్చు, అటువంటి ఆయన ఫోటో లేకుండా మన ఫోటోలు వేసుకోవడం ఎంతవరకు సబబు అని కూడా ఇక్కడ చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఎందుకు ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఫోటో లేదు? స్టేట్ అమౌంట్ నుండి కాని, లోకల్ బాడీస్ నుండి కాని ఖర్చు పెట్టి, advertisement ఇచ్చినపుడు, ప్రైమ్ మినిస్టర్, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఫోటోలు వేస్తే ఎవరూ తప్పు పట్టరు. ఆ విధంగా ఇక్కడ ప్రధానమంత్రిది వేయకుండా, మహాత్మా గాంధీ ఫోటో లేకుండా , మీకు కావలసిన మీ పార్టీ నాయకులు, నాయకురాలు ఫోటోలు వేసుకోవడానికి పబ్లిక్ పర్స్ నుంచి ఖర్చు పెట్టే అధికారం వీరికి ఎవరు ఇచ్చారు? దానిని తెలుసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. దానిని మళ్లీ సమర్థించుకోవడానికి చేసే ప్రయత్నం ఎంతవరకు సబబు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నా. మీ ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి advertisement ఇచ్చుకున్నారు. దాంట్లో ఎవరూ తప్పు పట్టడం లేదు. అయితే ఫోటోలన్నీ కూడా వేసి ఈనాడు పబ్లిక్ పర్స్‌ను వేస్ట్ చేస్తున్నారు అనేది ప్రధాన అంశం.....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

I am coming to every point. I hope and trust that the Hon'ble Speaker will be kind enough to give me reasonable period of time.

MR.SPEAKER: You should conclude within the time allocated to you.

SRI Y.RAMAKRISHNUDU: Mr. Speaker, Sir. రాజీవ్ పల్లెబాట అన్నారు. జన్మభూమి కార్యక్రమం మాకు నచ్చలేదు, తీసేశామన్నారు. జన్మభూమి తీసేసి, రాజీవ్ పల్లె బాట పెట్టామన్నారు. ఓ.కే... మీ ఇష్టం, మీరు అధికారంలోకి వచ్చారు, మీరు పెట్టుకున్నారు. అయితే అసలు ఈ రాజీవ్ పల్లె బాటలో ఏమి

జరుగుతున్నదో ఎవరికీ తెలియడం లేదు. జన్మభూమితో రాజీవ్ పల్లె బాట కార్యక్రమాన్ని పోల్చి చూసినట్లయితే, జన్మభూమి కార్యక్రమంలో గ్రామ సభలు ఉండేవి. ఆ గ్రామ సభల్లో ప్రజా ప్రతినిధులు పార్టిసిపేట్ చేశారు. లోకల్ బాడీస్ రిప్రజెంటేటివ్స్ పార్టిసిపేట్ చేశారు. స్థానికంగా ఉండే self-help groups పార్టిసిపేట్ చేశారు. అధికారులు ప్రజల ముందుకు వచ్చి, ప్రజలకు accountability గా ఉండేవారు.
మ.12.30

కాని ఇటువంటి పరిస్థితి లేకుండా రాజీవ్ పల్లెబాట ఉంది. వారి సభ్యుల్లో చాలామందికి బాధగా ఉంది. ముఖ్యమంత్రి గారు ఒక్కరే వెళ్లి కార్యక్రమాలు ఇనాగరేట్ చేయడం, వెనక్కి వచ్చెయ్యడం. ఎమ్మెల్యేలు చాలామంది కేవలం స్పెక్టేటర్సుగా ఉండిపోవటం. వారికి సంబంధం లేదు. లోకల్ రిప్రజెంటేటివ్స్‌కి సంబంధం లేదు. లోకల్ ప్రజలు ఎవరూ పార్టిసిపేషన్ లేదు. ఎవరూ చెప్పుకోడానికి లేదు. గ్రామ సభలు లేవు. మొదట్లో చాలా ఉత్సాహంగా జరిపారు. రెండవసారి వచ్చేసరికి ఎక్కువ రిప్రజెంటేషన్లు, గ్రీవెన్సెస్ వస్తున్నాయని, స్టేట్‌మెంట్ మార్చడం జరిగింది, పర్సనల్ గ్రీవెన్సెస్ యాక్సెప్ట్ చేయబడవు అని. మేము కూడా పేపర్‌లో చూశాము. అందుచేత, ప్రజలలో ఉండే సమస్యలు పరిష్కరించ నపుడు 'రాజీవ్ పల్లెబాట' ఎందుకు? కొందరు 'పొలం బాట' అన్నారు. రేపు ఏం బాట అవుతుందో తెలియదు. చివరకు ఏం మిగులుతుందో తెలియదు. జన్మభూమిలో ఉండే ఉద్దేశం చూడాలి. మీరు పేరు మార్చారు. మారిస్తే మార్చారు, దానిలో ఉండే కాన్సెప్ట్, సబ్‌స్టాన్సు మీరు తీసుకోవలసిన బాధ్యత ఎలెక్టెడ్ ప్రభుత్వానికి ఉంది. గ్రామ సభలు కంటిన్యుయస్‌గా కాండక్టు చేయడం వల్ల అధికారులు అందరూ అక్కడకు వెళ్లడం వల్ల ఎకౌంటబిలిటీ పెరిగింది. అధికారులకు నేరుగా చెప్పుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారు దీనిలో పాల్గొంటే అది వెల్కం యాస్పెక్ట్. ఆ విధంగా చేయకుండా లీడర్‌షిప్ పెంచుకోవాలనే విధంగా, ఇండివిడ్యువల్‌గా తిరగాలనే ఉద్దేశంతో వెడుతూ వుంటే మిగతా ఎలెక్ట్ అయినవాళ్లు ఎందుకు? అక్కడ జరగాల్సినవి జరగడం లేదు. రాజీవ్ పల్లెబాట వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగపడవచ్చు కాని, ప్రజల గ్రీవెన్సెస్ తీర్చనంత వరకూ రాజీవ్ పల్లెబాట ఉపయోగం ఏమిటి? ఈ సందర్భంలో ప్రశ్నిస్తున్నాను. పబ్లిక్ పార్టిసిపేషన్ ఎంత వరకూ ఉంది ఈ రాజీవ్ పల్లెబాటలో? జన్మభూమిలో చాలా మంది శాసన సభ్యులు పార్టిసిపేట్ చేశారు. రాజీవ్ పల్లెబాట పేరు పెట్టారు. ఓ.కె. పెట్టుకోండి. కాని పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ గాని, అధికారులుగాని అక్కడుండే వారి పార్టిసిపేషన్ వచ్చేలాగా ఎకౌంటబిలిటీ అధికారుల నుంచి పెరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి ఉంది. అది తెలుగుదేశమా కాంగ్రెసా అని కాదు. కావాలంటే పేరు మార్చండి. కాని కాన్సెప్ట్‌లో ఉండే మంచిని తీసుకోకుండా ఊరికే యాత్రలకు వెళ్లేలా ఉండకూడదు.

వాళ్లు ఏమేమి ప్రారంభోత్సవం చేస్తున్నారు? మా టైములో అయినవి, మా టైములో శాంక్షను అయిన వాటికి శంకుస్థాపన చేస్తున్నారు. ఇంకా లోన్సు పెండింగు ఉన్నవి ఇప్పుడిస్తున్నారు. కొత్తదనం ఏముంది? రాజీవ్ పల్లెబాటలో ఎక్కడైనా ఒక గ్రామ సభ కండక్టు చేశారా? పబ్లిక్ పార్టిసిపేషను ఉందా? సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఉందా? మీరు పార్టిసిపేట్ అయ్యారా? ఏ విధంగా ఇంటరాక్షన్ అయింది? ఒకసారి చెప్పండి. నేను కూర్చుంటాను.

అధ్యక్షా, మనది గ్రామ స్వరాజ్యం కావాలంటే గాంధీ గారి చెప్పిన కార్యక్రమాలు, గ్రామాల యొక్క పరిపాలన – ఇవి మెరుగుపడాలి. పరిస్థితులు మెరుగుపడాలి. అనుకున్నపుడు గ్రామస్థుల ఇన్‌వాల్వుమెంటు అవసరం. మనం కూడా ఇక్కడ నుంచి వెళ్లాలి. అధికారంలో ఉన్నాం కాబట్టి. ప్రజల చేత ఎన్నుకోబడ్డాం కాబట్టి.

మనం వెళ్లడమే కాకుండా అక్కడి ప్రజలను ఆనాడు జన్మభూమిలో చేసినట్లు రాజీవ్ పల్లె బాటలో చేస్తున్నారా? That is my question. ఆ విధంగా చేయడం లేదని మనవి చేస్తున్నాను.

ఇకపోతే, చేస్తున్నది చెప్పాలి. చెప్పడం మా బాధ్యత. అపోజిషన్ బాధ్యత. చెప్పేక కూడా రోశయ్య గారు తప్పులు చేస్తామంటే మేమేం చెయ్యలేము. బడ్జెటులో చాలా వాగ్దానాలు చేశారు. 5 సంవత్సరాలలో చేస్తామన్నారు. అభ్యంతరం లేదు. కాని 5 సంవత్సరాలలో అమలు జరిపే వాగ్దానాలకు ఈ సంవత్సరం నాంది. ఈ సంవత్సరానికి ఏ ఎలొకేషను చేశారు? అన్ని రంగాలనూ సమానంగా చూడాలి. కాని కొన్ని ప్రభుత్వాలకు కొన్ని ప్రయారిటీస్ ఉంటాయి. మిగతా రంగాలను కూడ సమానంగా చూడాలి. రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకోడానికి ఏ విధంగా కృతకృత్యు లవుతున్నారో చూడాలి. It is left to his fate.

ఫైనాన్సు మినిస్టరు రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెటు చూస్తే 22.1 శాతం గ్రోత్ రెవెన్యూ రిసీట్స్ మీద పెట్టారు. టాక్సు రెవెన్యూ చూస్తే ఈ టాక్సు రెవెన్యూలో 22.1 శాతం గ్రోత్ రేటు పెట్టారు. ఫైనాన్సు మినిస్టరు గారిని నేను అడిగేది, గత 12 సంవత్సరాలలో కాంగ్రెసు, తెలుగుదేశం రెండూ కలుపుకుంటే ఏవరేజ్ గ్రోత్ రేటు 15 శాతం కంటే ఎక్కువ లేదు. రేపు మనం ఖర్చు చేసే ఎక్స్‌పెండిచర్ రెవెన్యూ మీద ఆధారపడి ఉంటుంది. టాక్స్ రెవెన్యూ గాని, బారోయింగ్సు గాని. ఈ టాక్సు రెవెన్యూ ఫస్టు యాస్పెక్ట్‌లో చూస్తే 22.1 శాతం గ్రోత్ రేటు చూపించారు. రూ.3 వేల కోట్లు పైచిలుకు అదనంగా కరెంట్ ఫైనాన్స్ ఇయర్‌లో రావాలి. Is it possible? దేనిని బేస్ చేసుకుని ఎలొకేషన్ చేశారు? పాసిబిలిటీ లేనపుడు అసలు ఈ ఎలొకేషన్స్ ఏ విధంగా ఫులఫిల్ చేస్తారు? This is my fundamental question to the Government. పాత హిస్టరీ చూస్తే ఏవరేజ్ మీద టాక్సు రెవెన్యూ గ్రోత్ రేటు15 శాతం దాట లేదు. దాటకపోతే దాని మీద మరో 7 శాతం వేసి, ఎట్లా టాక్సు రెవెన్యూ వస్తుందో చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ఈ రూ.3 వేల కోట్లు అదనంగా వేసిన దానికి టాక్సు పెంచే సూచనలు కనిపిస్తున్నాయి. ఈవేళ పేపర్లో వచ్చింది. బడ్జెటు స్పీచిలో చెప్పారు. శర్మ గారి కమిటీ ఉందని, వారి కమిటీ రిపోర్టు ఆధారం చేసుకుని, టాక్స్ బేస్ వైడెన్ చేయడానికి అవకాశం ఉంటుంది. అంటే, ఫైనాన్సు మినిస్టరు క్లారిఫై చేయాలి. ఆ రిపోర్టు బేస్ చేసుకుని ఈ అసెంబ్లీ అయ్యేక టాక్సు పెంచుతున్నారా? 22.1 శాతం గ్రోత్ రేటు పెట్టారా? అట్లా పెడితే ప్రజల మీద ఎంత భారం పడుతోంది? రూ.3,700 కోట్లు పైచిలుకు పెట్టే ప్రమాదం ఉంది. దీనికి ఏ విధమైన సమాధానం చెబుతారు? టాక్సు వేయకపోతే ఈ గ్రోత్ ఎట్లా వస్తుంది? రాకపోతే ఎలొకేషను ఎట్లా చేస్తారు? ఖర్చు ఎట్లా పెడతారు? వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ నుంచి రూ.265 కోట్లు అదనంగా రెవెన్యూ కలెక్షన్సు వస్తాయని చెప్పారు. మరి రోశయ్య గారు చెప్పాలి, స్టాంపులు మరియు రిజిస్ట్రేషను నుంచి ఫస్టు క్వార్టరు ఎంత, రెండవ క్వార్టరు ఎంత, ట్రెండ్ ఎట్లా ఉందో చెబితే తెలుస్తుంది. పాత హిస్టరీ చూస్తే ఇది ఇంపాసిబుల్‌గా కనిపిస్తోంది.

అదే విధంగా ఎక్సైజు బడ్జెటులో రూ.557 కోట్లు అదనంగా స్టేట్ ఎక్సైజు పెరుగుతుందని చెప్పారు. Is it possible? దాని తర్వాత రూ.557 కోట్లు కాదు, మేము వెయ్యి కోట్ల వరకూ పోతాం అన్న ఆలోచనతో ప్రభుత్వం వద్ద నుంచి ఒక సూచన వచ్చింది. మీ యొక్క ఎలక్షను ప్రామిసెస్‌లో ప్రొహిబిషను గురించి ఒక మాట చెప్పారు. I would like to express here as to how you have cheated the people. దానిలో ప్రొహిబిషను ఫేజ్డ్ మేనర్‌లో చేస్తామన్నారు. అంటే ఈ సంవత్సరం నుంచి మొదలవ్వాలి. ఈ సంవత్సరం

నుంచి మొదలు పెట్టి ఎంత వరకూ తగిస్తున్నారు? ఎక్సైజులో ఎన్ని బెల్టు షాపులు తగ్గిస్తున్నారు? ఏ ఏ ఏరియాలలో తగ్గిస్తున్నారు? అది చెప్పకుండా బడ్జెటులో రూ.557 కోట్లు అదనంగా వేసి, వెయ్యికోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ఎలా చెప్పగలుగుతారు? అంటే ఈ సంవత్సరం ప్రొహిబిషను ఇంపోజ్ చేయడానికి లేదని సుస్పష్టంగా తెలుస్తోంది. అది ఎలక్షన్ మేనర్ అనవచ్చు. అంటే ఇట్లాగే కంటిన్యూ చేస్తామని నెక్స్ట్ ఇయర్ నుంచి చేస్తామని అదైనా చెప్పండి . ఒక రెండు నెలల్లో కొత్త ఎక్సైజు రాబోతోంది. అట్లాగే ఇంకో రకమైన స్టేట్‌మెంటు వచ్చింది. బెల్టు షాపులు మేము ముట్టుకోము, కొత్తగా పెంచుకుంటాము, దాని వల్ల వెయ్యి కోట్లు పెరుగుతుందని అంటారా?

మ . 12 . 40

ఎక్సైజ్ విషయంలో మాట్లాడుతూ రోశయ్యగారు అంటారు, టిడిపి ఉన్నప్పుడు బాటిల్ పట్టి తాగించారు అంటారు . బాటిల్ పట్టకుండా ఎట్లా తాగిస్తారో, ఎక్కడనుండి తాగించిబోతున్నారో స్పష్టంగా చెప్పాలి . ఇంత ఘాటుగా విమర్శించడమే కాకుండా, ఒకె, చతురతతో మాట్లాడే శక్తి, అక్కడ మట్లాడగలరు, ఇక్కడ మాట్లాడగలరు, ఏ విధంగా నయినా మాట్లాడే శక్తి ఉంది . ఎలక్షన్లలో మీరు ప్రామిస్ చేశారు, అందులో మిత్రపక్షాలు ఉన్నాయి, వారికి సంఘాలు ఉన్నాయి, వాళ్లకు హామీ ఇచ్చారు . వాస్తవంగా మేము ప్రొహిబిషన్ పెడతామని అన్నారు, పెడతారో లేదో గానీ, అదనంగా, రు 1000 ఎక్సైజ్ సంపాదించాలనే దృఢనిశ్చయం ఈ ప్రభుత్వానికి ఉందని ఈ ప్రభుత్వం ఏ విధంగా పోతుంది, ఎలక్షన్లలో ఇచ్చిన ప్రామిస్ ఉందా, దానిని బ్రేక్ చేశారో ప్రజలు తెలుసుకుంటున్నారు అని తెలియజేస్తున్నాను . ఇచ్చిన ప్రామిస్ నెరవేర్చుకో లేకపోతున్నారు . వచ్చే సంవత్సరం పెడతామని చెప్పండి లేకపోతే ఈ సంవత్సరం బెల్ట్ షాపులు తీస్తామని చెప్పండి . అపోజిషన్‌లో ఉన్నప్పుడు బెల్ట్‌షాపులు తీయాలి, ప్రొహిబిషన్ పెట్టాలని ఎలక్షన్ క్యాన్‌వాసింగ్‌గా ఆర్గ్యూ చేసిన వారు , మీ మ్యానిఫెస్టోలో పెట్టినవారు ఈ రోజు పట్టించుకోకుండా ఎందుకు కామ్‌గా వున్నారు ? ఉండడమే కాకుండా బడ్జెట్‌లో రెవిన్యూ ఎట్లా చూపిస్తున్నారు ? అదనంగా ఇంతకుమునుపు ఎప్పుడూ చూపించని అదనపు ఆదాయాన్ని రాష్ట్రప్రభుత్వం చూపిస్తుంది . ఆ విధంగా ఇచ్చిన ప్రామిస్‌ను బ్రేక్ చేశారని చెప్పడమే నా యొక్క ఆలోచన అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

సేల్స్‌ట్యాక్స్‌కు వచ్చేప్పటికి రు 1729 కోట్లు ఎడిసల్‌గా చేస్తున్నారు . ఇది ఇంపాజిబుల్, ఇట్లా మేము మాట్లాడితే రోశయ్యగారు లేచి, లేకపోతే వారి సభ్యులు లేచి మేము వచ్చి మూడు నెలలయింది, రెండు నెలలయింది, 75 రోజులే అయింది ఇంకా చాలా టైం ఉంది వస్తుంది అని చెప్పవచ్చు . తరువాత ఒకేసారి బండారం అంతా బయటపడుతుంది . అప్పుడు కూడా మాట్లాడుకుంటాము . అందరం ఇక్కడే ఉంటాము . ఎక్కడికీ పోరు, 5 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉంటాము . ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టవచ్చు, ఈ 5 సంవత్సరాలలో లెక్కలు తేలుతుంది . ఆ విధంగా చెప్పవచ్చు . What I am trying to say is that whatever the revenues estimated by this Government, they are not practicable. So when revenues are not practicable, or practical, how the allocations would be practicable? When the allocations are not practicable, how the expenditure would be practicable? This is my question. ఇక ఎడిషనల్ కమిట్‌మెంట్స్, ఇది కాకుండా లాస్ట్‌టైం నేను రైజ్ చేసినప్పుడు రోశయ్యగారు చెప్పారు . ట్యాక్స్ రెవిన్యూ పరిస్థితి ఇట్లా ఉంటే ఎడిషనల్ కమిట్‌మెంట్స్ చేశారు . అది బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కావడంలేదు . ఎక్కడనుండి తెస్తారు అంటే అంత ఎడ్జస్ట్ చేస్తాము, ఇంత ఎడ్జస్ట్ చేస్తాము , బహుశా అల్లా ఉద్దీన్ ఉంటే వుండవచ్చు గానీ అద్భుతదీపం ఉండదు . అర్థ చేసుకోవలసిన అవసరం ఉంది . Additional commitment to meet promises. Waival of interest. ఎక్కడికక్కడి వైవల్ ఆఫ్

ఇంటరెస్ట్ చెబుతూ, , స్కై ఈజ్ లిమిట్ అని కామ్రేడ్ గఫూర్‌గారు అంటున్నారు . There is no sky at all. So where is the limit? ముఖ్యమంత్రిగారు చెప్పారు రు 1300 కోట్లు అవుతుంది అనారు . It is a given promise and that has been fulfilled. ఇందులో మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు . రైతులకు ఉపయోగపడుతుంది . ఈ ప్రామిస్‌కు ఎంతవరకు ఖర్చవుతుంది అనేది రు 1320 కోట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు . ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పి ఉండవచ్చు . కానీ బడ్జెట్‌లో రు 137 కోట్లు పెట్టారు . ఇంకా అదనంగా బడ్జెట్‌లో లేకుండా కావలసిన రు 1163 కోట్లు కావాలి . లేకపోతే ట్రాన్స్‌కో మునిగిపోతుంది . పోలవరం ప్రాజెక్టుకు రు 1300 కోట్లు అన్నారు . When I speak on irrigation, I will come to the real point. రు.1300 కోట్లు కావాలి . బాండ్స్ అప్పు తెస్తామని అంటున్నారు . ప్రాజెక్టులు గురించి మాట్లాడినప్పుడు దానిపై వివరంగా మాట్లాడుతాను . కృష్ణా పుష్కరాలకు రు 119 అన్నారు . ఇక్కడ బడ్జెట్‌లో రు . 100 కోట్లు పెట్టారు . ఫైనాన్స్ మినిస్టరుగారు రు 219 కోట్లు అన్నారు . మా ప్రభుత్వం ఉన్నప్పుడు రు 200 కోట్ల పైన శాంక్షన్ తెచ్చాము . దీనిపై ఏ విధమైన గందరగోళం జరిగిందో, కృష్ణా మీటింగ్స్‌ను చూస్తే అర్థం అవుతుంది . లోకల్ ఎంఎల్ఏలు ఎంత ప్రెషర్ చేశారో చూశాము . దానికి తగిన బడ్జెట్ ఎక్కడా పెట్టలేదు . దీనికి రు 119 కోట్లు కావాలి . ఇంకా ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, పులిచింతల ప్రాజెక్టులకు అదనంగా కావాలి . దానికి కూడా ఏదోరకంగా చేస్తామని అంటారు . మైనారిటీలకు, బిసిలకు ఎడిషనల్ గ్రాంట్లు ఇస్తామని అంటారు . ఇది కాక రేపు పిఆర్‌సి రిపోర్టు ఇస్తే, ఎడినల్‌గా ఎంతభారం పడుతుంది ? ఆ ఎడిషనల్‌గా పడే భారాలు, ఈ వాగ్దానాలకు ఇంచుమించు వేలకోట్లు దాటే పరిస్థితి ఉంది . I am not talking about the rest of the four years. I am talking only about this year. ఇటుపంటిపన్నీ చూస్తే వేల కోట్లు దాటే పరిస్థితి ఉంది . ప్రజలకు ఇచ్చిన ప్రామిసెస్, ఈ హౌస్‌కు ఇచ్చిన ప్రామిసెస్, మ్యానిఫెస్టోలో చేసిన ప్రామిసెస్, ఈ సంవత్సరానికి కొన్ని వేల కోట్లు అదనంగా కావలసి ఉంటే, రిసోర్సెస్ ఏ విధంగా మొబిలైజ్ చేసుకుంటారనేది చెప్పాలి . మీ బడ్జెట్ స్పీచ్‌లో ఎక్స్‌పెండిచర్ గురించి చాలా గొప్పగా చెప్పుకున్నారు . టోటల్ ఎక్స్‌పెండిచర్ ఎంత ? క్రిందటి సంవత్సరం 2003-04 కు రు 51,010 కోట్లు మేము ఖర్చుచేస్తే మీరు ఎలాట్‌మెంట్ చేసింది ఎంత రు 51,140 అంటే తేడా వచ్చి కేవలం రు 130 కోట్ల పైన ఉంది . అదేవిదంగా గ్రోత్ కూడా చూస్తే చాలా తక్కువగా 0 . 3 ఉంది . ఓవరాల్‌గా గ్రోత్ రేట్ పెంచింది కేవలం పాయింట్ 3 శాతం , ఎంత నామినల్ అంటే నేను దాదాపు 12, 15 సంవత్సరాలలో ఎప్పుడూ ఇంత నామినల్ గ్రోత్ ఇంత తక్కువ చూపించిన ప్రభుత్వం లేదు . ఇంతకుముందు వాళ్ల ప్రభుత్వం గానీ, మా ప్రభుత్వం గానీ, this Government is not able to expend large amount compared to last year. గత సంవత్సరం ఎక్స్‌పెండిచర్ రు 51 వేల కోట్ల చిల్లర అయితే, ఈ సంవత్సరం టోటల్ ఎక్స్‌పెండిచర్ ఇంచుమించు రు 137 కోట్లు చూపించారు . ఏ విధంగా ఖర్చుచేస్తారు, ఏ విధంగా ఈ స్కీములు చేస్తారు . గత సంవత్సరం ఖర్చుచేసినా, 5 . 6 శాతం ఇన్‌ఫ్లేషన్ ఉంది . కనీసం 5 . 6 శాతం ఇన్‌ఫ్లేషన్ కూడా ఎక్స్‌పెండిచర్‌లో లేదు . That is what I am pointing out. ఈ రోజు ఉన్న ఎక్స్‌పెండిచర్ 0 .3, ఇన్‌ఫ్లేషన్ రేటు 5 . 6 ఉంటే, ఇన్‌ఫ్లేషన్ గ్రోత్ కూడా చూపించలేక స్కీములు ఎట్లా చేపడతారు ? మొత్తం డబ్బంతా ఒకేవైపు ఖర్చుచేసి మిగతా స్కీములు కోల్డ్‌స్టోరేజ్‌లో పెడతారా ? క్లారిఫై చేయాలని ఈ సదర్భంగా మనవిచేస్తున్నాను . క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గురించి చెప్పాను . ఇందులో చూస్తే రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ 12 . 7 శాతం పెరిగింది . రెవిన్యూ పెరగకూడదు, పెరగకూడని రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ పెంచారు . ఏ ఏరియాలలో పెంచారో చెప్పాల్సిన బాధ్యత ఫైనాన్స్ మినిస్టరుగారి మీద ఉంది . రు 12 . 66 కోట్లు రెవిన్యూ ఎక్స్‌పెండించర్ పెరిగింది . క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే అగ్రికల్చర్ చాలా గొప్పగా చేస్తున్నామని చెబుతున్నారు . ఈ బుక్‌లో చూస్తే బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో చూడండి . If we look

at the Budget in Brief, in the last page, for agriculture and allied subjects 2004-05 లో రు 6 కోట్ల 84 లక్షలు కాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టారు . ఉంది .
మ.12.50

అంతకు ముందు సంవత్సరం కాని, ఏ సంవత్సరం అయినప్పటికీ కూడా 1996-97 నుంచి 2003-2004 సంవత్సరం వరకూ, ఏ సంవత్సరంతో పోల్చినప్పటికీ కూడా, The capital expenditure in agriculture and allied subjects is just only Rs. 6.84 crores. ఎంత లోయస్ట్ పెట్టారు ? నిజంగా వీరికి చిత్తశుద్ధి వుందనే చెబుతున్నారా ? మేము అగ్రికల్చర్‌కు చాలా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. యాక్చువల్‌గా క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్‌కు వచ్చేసరికి ఇందులో చూపించిన ఫిగర్స్, 1996-97 నుంచీ పరిశీలించి చూస్తే, This is the lowest figure for the last years' budgets. ఈ విధంగా పరిస్థితి వుంటే, ఊరికే మాటలు చెప్పుకుంటూ వుంటే ఎట్లా ? ఈ విధమైన పరిస్థితి ఎలొకేషన్‌లో కనిపిస్తుంది. That is what I am saying.

ఎందుకంటే, క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్ ఎప్పుడైతే లేదో, అసెట్స్ క్రియేషన్ ఏమీ వుండదు. ఒకవైపు ఎం.పి.ఇ.ఒ.లు వరండాలో తిరిగారు, వారిని తీసివేస్తామని సూచన ప్రాయంగా ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు, అవన్నీ తరువాత చెబుతాను. క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్ పరిస్థితి అట్లా వుంది. ఇక ఇ.ఎ.పి. ప్రాజక్ట్‌ల గురించి చూస్తే, అధికారంలో లేనపుడు ఒక మాట, అధికారంలో వున్నపుడు ఇంకొక మాట. అధికారంలో లేనపుడు మేము వరల్డ్ బ్యాంక్‌ను ముట్టుకోమే ముట్టుకోము, వారితో సంబంధం లేదని అన్నారు. అట్లా చెప్పకపోతే మిత్రపక్షాలు కలవరని భయమో, లేక కలవకపోతే వారికి ఓట్లు రావని భయమో తెలియదు కాని, వరల్డ్ బ్యాంక్ మాకు చాలా దూరం, వారి కండిషనాలిటీస్‌కు మేము చాలా దూరమని అన్నారు.

వరల్డ్ బ్యాంక్ నుంచి పైసా కూడా తేము అన్నారు. ఇప్పుడు ఎటువంటి డిస్కషన్స్ అవుతున్నాయో, ఏ విధంగా జరుగుతోందో ఇంతకు ముందు వచ్చింది, నేను మళ్లీ చెప్పదలచు కోలేదు. ఆ విధంగా వరల్డ్ బ్యాంక్‌కు వెళ్లడం, లోన్ తెచ్చుకునే పరిస్థితి రావడం ఒకటి. మేము వరల్డ్ బ్యాంక్‌కు వ్యతిరేకమని చెప్పడం లేదు. మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదు కూడా. ఎక్కడ లోయస్ట్ ఇంటరెస్ట్ రేటు వుందో, ఎక్కడ మారటోరియమ్ వుందో, ఎక్కడ తక్కువ వడ్డీ రేటుకు అప్పులు దొరుకుతాయో, ఎక్కడ గ్రాంట్ దొరుకుతుందో, అక్కడ నుంచి అప్పులను తీసుకుని ఇన్‌వెస్ట్ చేయాలి తప్ప, హై ఇంటరెస్ట్ రేటుకు అప్పులు తీసుకు రావడం ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం కాదు.

ఈనాడు వరల్డ్ బ్యాంక్ దగ్గరకు వెళతామని అంటున్నారు, ఎల్.ఐ.సి. దగ్గరకు వెళతామని అంటున్నారు, అప్టియా గవర్నమెంట్ దగ్గరకు వెళతామని అంటున్నారు, నాబార్డ్ దగ్గరకు వెళతామని అంటున్నారు. ఇ.ఎ.పి.కి సంబంధించి రు.2,761 కోట్లు ఏదైతే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వరల్డ్ బ్యాంక్ నుంచి ఇ.ఎ.పి. క్రింద స్కీమ్స్ తీసుకువచ్చామో, అవే స్కీమ్స్ వున్నాయి దీంట్లో కూడా. మీరు గొప్పగా చెప్పే రు.15000 కోట్ల పై చిలుకు ఎలొకేషన్ ఏదైతే వుందో, అందులో ఈ 2,761 కోట్ల ఇ.ఎ.పి. స్కీమ్స్ వున్నాయి.

నేను సూటిగా అడుగుతున్నాను. నేను ఈ హౌజ్‌లో ఇంతకు ముందు కూడా అడిగాను. ఇది అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అనుకున్నపుడు మీరు ఎందుకు చేస్తున్నారు ? దానికి ఆ రోజు సమాధానం చెప్పలేదు, ఈ రోజు కూడా ఏమైనా చెబుతారో లేదో తెలియదు కాని అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అని గొడవ చేయడమే కాకుండా, వరల్డ్ బ్యాంక్ నుంచి అప్పులు తెచ్చి అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేస్తున్నామనే భావన ప్రజలలో కలిగించారు, ప్రజలను తప్పుదోవ పట్టించారు. ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి కల్పించడం జరిగింది. మీరు చేస్తున్నది ఏమిటి ? మళ్లీ అదే వరల్డ్ బ్యాంక్ దగ్గరకు వెళ్లి, ఢిల్లీలో మీటింగ్ పెట్టుకుని వేలాది కోట్ల రూపాయలు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఆస్ట్రియా గవర్నమెంట్ నుంచి కూడా కొన్ని వేల కోట్ల రూపాయలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఆస్ట్రియా గవర్నమెంట్ బ్యాంకు పెట్టిన కండిషనాలటీస్ అన్నిటినీ మేము ఒప్పుకుంటాము, అంత కంటే ఎక్కువగా ఒప్పుకుంటాము, మాకు కావలసింది డబ్బే అనే స్టేట్‌మెంట్‌ను నేను పేపర్లో చూసాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఒక నిర్ణయం చేసారు. ఇండియన్ గవర్నమెంట్ కంటే చిన్న గవర్నమెంట్స్ ఏవైతే వున్నాయో, వారి నుంచి లోన్స్ తీసుకోకూడదని సర్క్యులర్ ఇస్యూ చేసారు. నేను దాని జోలికి కూడా పోవడం లేదు. ఆ విధంగా ఆస్ట్రియా గవర్నమెంట్ కండిషనాలటీస్ అన్నీ వారికి నచ్చుతున్నాయేమో.

ఆస్ట్రియా గవర్నమెంట్‌కీ, వరల్డ్ బ్యాంక్‌కీ చాలా డిఫరెన్స్ వుంది. వరల్డ్ బ్యాంక్‌లో మనం డైరక్టర్‌ము. దాంట్లో మన షేర్ కూడా వుంది. కంట్రీస్ ఎకానమీస్ బాగు చేయడానికి ఆ బ్యాంక్ ఏర్పడింది. వరల్డ్ బ్యాంక్ నుంచి తీసుకుంటామని అంటున్నారు, తీసుకు రండి, రాష్ట్రాన్ని బాగు చేయండి. కాని ఆస్ట్రియా గవర్నమెంట్ ఇచ్చిన కండిషనాలటీస్ అన్నీ ఒప్పుకుంటామని అంటున్నారంటే, ఆస్ట్రియా గవర్నమెంట్‌కి మీరేమైనా ఏజంట్లా ? ఆ రోజు మమ్మల్ని, వరల్డ్ బ్యాంక్ నుంచి అప్పు తీసుకొస్తే, వరల్డ్ బ్యాంక్ ఏజంట్లని అన్నారు. మరి మీరు ఈ రోజు ఆస్ట్రియా గవర్నమెంట్ నుంచి అప్పు తెస్తున్నారు కాబట్టి ఆస్ట్రియా గవర్నమెంట్‌కి మీరు ఏజంట్లా ? ఏజంట్లు అయి వుండే అప్పులు తెస్తున్నారా ?

MR. SPEAKER: Please conclude Ramakrishnudu garu.

శ్రీ వై.రామకృష్ణుడు : మీరు మాట్లాడమంటే మాట్లాడతాను, లేక కూర్చోమంటే కూర్చుంటాను. You have to allow us to ventilate our ideas. Preference should be given to the Opposition and not to the Government. అధ్యక్షా, కాంగ్రెస్ గవర్నమెంట్ కండిషనాలటీస్ గురించి మాట్లాడుతున్నారు. వారికి కండిషనాలటీస్ గురించి మాట్లాడే హక్కే లేదు. ఎందుకంటే, లెఫ్ట్ పార్టీస్ వారంటారా, అది వారి ఇష్టం. ఎందుకంటే, వారికి 1, 2 గవర్నమెంట్స్ వున్నాయి. వారి లోనింగ్ ప్యాటర్న్ ఎట్లా వుందో చెబుతారా ? వెస్ట్ బెంగాల్ కాని, కేరళ కాని చూస్తే, మన ఆర్థిక పరిస్థితి కంటే అద్వాన్నంగా వున్నాయనే విషయం వారు చెబుతారు. కాని వరల్డ్ బ్యాంక్ గురించి, అమెరికా గురించి, వరల్డ్ బ్యాంక్ ఏజంట్ అని మాట్లాడారు.

నేను ఒకటే ఒక విషయం చెబుతాను. ఎం.ఆదిత్య ముఖర్జీ వ్రాసిన బుక్ ఇది. అధ్యక్షా, 1947 నుంచి, 2000 వరకూ అప్పుడు వున్న గవర్నమెంట్ ఏ విధంగా కండిషనాలటీస్ ఫుల్‌ఫిల్ చేసారో మాట్లాడుతున్నాను. కాంగ్రెస్ గవర్నమెంట్ ఇంక ఎవరికీ కండిషనాలటీస్ తెలియవు అనుకుని, ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే కండిషనాలటీస్‌కు ఒప్పుకుందనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. అసలు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది ఎవరు ? ఒకే ఒక పార్టీ, అది కాంగ్రెస్ పార్టీ.

(తెలుగుదేశం సభ్యుల నుంచి చప్పట్లు)

వారు 32 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అధికారంలో వుంటే, ఈ దేశంలో 47 సంవత్సరాలు అధికారంలో వున్నారు. ఈనాడు ఈ ఎకానమీ ఈ పరిస్థితికి రావడానికి కాని, ఆర్థిక పరిస్థితి దెబ్బ తినడానికి కాని, ఫార్మింగ్ కమ్యూనిటీ దెబ్బ తినడానికి కాని, ఇండస్ట్రీస్ రాకపోవడానికి కాని ఎవరు కారకులు అనేది నేను చెప్పేది కాదు, మీరు కావాలంటే ఈ బుక్ చదవండి. ఆర్థిక వ్యవస్థే కాదు, అవినీతిలో కూడా మనం అగ్రతాంబూలంలోనే వున్నాము. ఇండియా 138వ పొజిషన్‌లో వుంది. ఒకప్పుడు ఇది యూనివర్సల్ ఫినామినా అన్నారు, ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు. ఇది యూనివర్సల్ ఫినామినా కాదు, కాంగ్రెస్ ఫినామినా అని అర్థం చేసుకోవాలి.

మీరు 9 సంవత్సరాల నుంచీ ప్రభుత్వంలో వున్నారని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ మీరే వున్నారని కాదు. మీరేమైనా కొత్త ప్రభుత్వమా ? తెలుగుదేశం ప్రభుత్వం రాక ముందు, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం రాక ముందు నుంచీ కాని, అదే విధంగా ఎన్.టి.రామారావు గారి ప్రభుత్వం రాకముందు నుంచీ కాని, 1983 కంటే ముందే మీరు అధికారంలో వున్నారు. 1989 నుంచీ 1994 వరకూ మీరు అధికారంలో లేరు. ఏదో కమ్యూనిస్ట్‌లు కాని, జనతా పార్టీ వారు కాని, సమాజ్ వాది పార్టీ వారు కాని అధికారంలోకి వచ్చి వుంటే, మేము ఈ రోజే అధికారంలోకి వచ్చాము కాబట్టి మేము ఇంకా సర్దుకోవాలి కదా, మూటా ముళ్లూ కట్టుకోవాలి కదా అంటే అర్థం చేసుకోవచ్చు. ఈ రాష్ట్రాన్ని మీరు 32 సంవత్సరాలు పరిపాలించారు. మీరు 32 సంవత్సరాలు పరిపాలించిన తరువాతనే 1982లో మా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. మీరు 9 సంవత్సరాలలో సర్వనాశనం చేసారు రాష్ట్రాన్ని, ఈ వరల్డ్ బ్యాంక్ అప్పులవీ వచ్చాయని అంటే ఎట్లా అర్థం చేసుకోవాలి ?

' ఇండియా ఆఫ్టర్ ఇండిపెండెన్స్ ' అనే ఈ పుస్తకాన్ని తమకు కూడా పంపిస్తాను, కావాలంటే చదవండి. The US in the President Johnson's words. It is written by M. Auditya Mukherji. The US in President Johnson's words wanted to keep India on a short lease so that she did not stray too much from the policies preperred by which they now start to pressurise India to accept. The US, World Bank and IMF wanted India to a liberalised trade and industrial controls. (b) devalue the rupee and (c) adopt a new agricultural strategy. As it happened the devaluation of the rupee and the trade liberalisation that was initiated by Prime Minister Indira Gandhi in mid 1960s got associated with continuing research and industrial inflation and the failure of exports to pick up; all of which was at least partly exceeded by extraneous circumstances like the seond major drought of 1966-67 and partly by the inadequate manner in which these policies were initiated. అధ్యక్షా, ఆ రోజు వరల్డ్ బ్యాంక్ కాని, ఐ.ఎం.ఎఫ్ కాని, యు.ఎస్. కాని, వారు చెప్పిన ఈ 3 కండిషన్స్‌ను ఎవరు అమలు జరిపారని అడుగుతున్నాను. ఆనాటి ఇందిరా గాంధీ గారి ప్రభుత్వం కాదా, కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అమలు జరిపింది ? ఈ రోజు మీరు కండిషనాలిటీస్ గురించి మాట్లాడుతున్నారు. యు.ఎస్.కు ఎవరు ఏజంట్స్ ? ఐ.ఎం.ఎఫ్.కు ఎవరు ఏజంట్స్ ?

ఈ రోజున మీరు ఎవరికి ఏజంట్లు ? దీనిని బట్టి ఏమనుకోవాలి ? I am not criticising. This is history. ఈ హిస్టరీ ఇట్లా వున్నపుడు, ఆ తరువాతనే గ్రీన్ రివల్యూషన్ వచ్చింది శాస్త్రి గారి టైమ్‌లో. Not

during Indira Gandhi time. ఆమెకు ముందే వచ్చారు శాస్త్రి గారు. అన్‌ఫార్చునేట్‌గా ఆయన చనిపోయారు. ఆ ఫేట్ ఎట్లా వుందో అందరికీ తెలుసు.
మ.1.00

శాస్త్రిగారి సమయంలో అలా జరిగింది. ఇటువంటి పరిస్థితి ఉంటే, You go to the history. We are not criticising the Congres Government. అప్పటి పరిస్థితు అలా ఉన్నాయి, ఆ రోజున తలపంచక తప్పలేదు. ఆ కండీషన్స్ ఇంప్లిమెంట్ చేయకతప్ప లేదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోనూ కండీషన్స్ ఇంప్లిమెంట్ చేశారు. ఆ రోజున మన పరిస్థితి ఆర్థిక వ్యవస్థ అలా ఉండింది. బిఓపి సర్వనాశనం అయింది. ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ ట్రాన్జాక్షన్‌కి డబ్బు లేదు. అటువంటి పరిస్థితి ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది. ఇది మన చరిత్రలో ఉంటుంది. అది మరచిపోరాదు. కాబట్టి కండీషనాల్టీస్ విధంచడం మంచిది కాదు. ఇప్పుడు ఏజెంట్లుఅని మమ్ములను అంటున్నారు, ఆ రోజు ఏజెంట్లు కాదా? ఆ రోజు ఏజెంట్లుఅని వారు ఒప్పుకుంటే ఇప్పుడు ఒప్పుకోవలసిన అవసరం ఉంది. అనాటి పరిస్థితి అలా ఉంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః తమరు రూలింగ్ ఇచ్చారు. సమయం అలాట్ చేశారు. దానిని బట్టి ఫాలో అవ్వాలి. Please let him confine to the subject. If he is going to be one speaker I do not mind. Please let him go according to the time.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః సభ్యుల సమాచారం నిమిత్తం నేను ఇది చెప్పదలచాను. 2000లో ఇనీషియేషన్‌గా డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి గం.1.40 ని.లు., 2001లో రెడ్యానాయక్‌గారు 2 గంటలు, 2002 లో గం.1.50 ని.లు., 2003 లో గం.1.30 ని.లు., ఇక వైండింగ్ అప్ నేను చేస్తున్నాను, అప్పుడు ఇబ్బంది పెట్టకుండా ఉంటారని దాని గురించి కూడా ఇప్పుడే చెబుతున్నాను. 2000లో సురేష్ రెడ్డిగారు గం.1.40 ని.లు., 2001లో సురేష్ రెడ్డి గారు గం.1.10 ని.లు., 2002 లో రఘువీరా రెడ్డిగారు గం.1.50 ని.లు., 2003లో సురేష్ రెడ్డిగారు గం.1.30 ని.లు., మాట్లాడడం జరిగింది. ఈసమయాలను దృష్టిలో పెట్టుకొని మాకు ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్యఃదేవేందర్‌గౌడ్‌గారితో పోటీ లేదు. కాంగ్రెస్ పార్టీకి ఆ రోజు 91 మంది సభ్యులు ఉంటే, ఈనాడు వారున్న సంఖ్య 47, ప్రొఫెషనల్‌గా లెక్క తీసుకుంటే సభ్యులు సమయం ఎలా కేటాయిస్తారు? ప్రెస్టింత్‌నిబట్టి కదా, అదనంగా కావాలని వారు అడిగి ఉంటే అభ్యంతరం లేదు. కానీ టైమ్ చదివి 90 మందికి ఇచ్చింది, 46 మందికి ఇవ్వమంటే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రోశయ్యగారు ఒప్పుకుంటే, నేను 1999కన్నా ముందువి తెప్పించమంటే తెప్పిస్తాను. వారు 26 మంది ఉన్నప్పుడు ఎంత సమయం ఇచ్చామన్నది కూడా చెబుతాను. అప్రాప్రియేషన్ బిల్లు, డిమాండ్స్ గిలిటెన్ అయ్యాయి.

శ్రీ వై. రామకృష్ణుడుః ఫైనాన్స్ మినిస్టర్ కావాలని అడగండి, ఇస్తామని అన్నారు. He is not the person to give us time. We are not the persons to ask him or beg him. రోశయ్యగారిని అడగవలసిన అవసరం లేదు. I want to request the Chair. It is left to the Chair to give us time. ఆ రోజు 26 మెంబర్స్ ఉన్నప్పుడు తమరు కూడా ఉన్నారు. మీరు నవ్వుతూ చెప్పారు. తప్పకుండా

తెలుస్తుంది. ఆ రోజున వారు 26 మంది సభ్యులున్నప్పుడు 50 శాతం సమయాన్ని తీసుకున్నారు, ఆనాడు రోశయ్యగారిని ప్రజలు ఎన్నుకోలేదు, పాపం వారికి అది తెలియకపోవచ్చు. వారు 26 మంది సభ్యులు ఉన్నప్పుడు గుర్తు చేసుకోవాలి. ఏది ఏమయినప్పటికీ, సమయాన్ని కేటాయించే విషయంలో ఛెయిర్‌కి వదిలిపెడుతున్నాము. 1990-91లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. In such a situation where formal lending had virtually dried up the Government was forced to sell 20 tonnes of Gold to the Union Bank of Switzerland in March, 1991 to tide over its immediate transactions. By July, 1991 the foreign exchange reserves were down to a mere two weeks import cover. Despite loans from the IMF the country was at the edge of default. దీనికి కారణం ఎవరు? అప్పటికే 1991కి ఇండియా డీఫాల్ట్ ఎడ్జ్‌లో ఉంది. అందుకే ఉన్న 20 టన్నుల బంగారాన్ని కూడా పి.వి.నరసింహారావుగారి సమయంలో అమ్మడం జరిగింది. దేశ ఆర్థిక వ్యవస్థను ఇంత చిన్నాభిన్నం చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని , మేము 9 సంవత్సరాలు పరిపాలించామని, మేమే కారకులం, మేమే కారకులంఅని రోశయ్యగారు యాక్షన్ చేసి చెప్పడం తప్పు కాదా?

శ్రీ కె. రోశయ్యః తమ ద్వారా వారితో చెప్పేదేమంటే, రాజేశ్వరరావుగారిచేత ఎంక్వయిరీ చేయిద్దామని చెబుతున్నాను. పి.వి. నరసింహారావుగారు వచ్చిన తరువాత బంగారాన్ని అమ్మారా, అంతకుముందున్న చంద్రశేఖరరావుగారి పరిపాలనలో బంగారాన్ని అమ్మారా, ఒక్కసారి విచారణ చేసి చెప్పమనండి. ఫ్యాక్ట్స్ చెప్పమనండి. సంతోషంగా నేర్చుకుంటాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో 20 టన్నుల బంగారాన్ని లండన్‌లో తాకట్టు పెట్టారు. ఆ తరువాత ఐ.యం.ఎఫ్ ద్వారా వదిలించుకున్నాము.

శ్రీ కె. రోశయ్యః పి.వి. నరసింహారావుగారు మే, 1991లో అధికారానికి వచ్చినప్పుడు ఫారెన్ రిజర్వ్స్ కేవలం మూడు రోజులకు సరిపోయే పరిస్థితి ఉండింది. బంగారాన్ని అమ్మారు. అప్పట్లో ఫ్రంట్ గవర్నమెంట్ కింగ్ పిన్ ఇక్కడే ఉన్నారు. నేషనల్ ఫ్రంట్‌అనీ, యునైటెడ్ ఫ్రంట్‌అని ఆంధ్ర భవన్‌లో పెట్టి, ప్రధానమంత్రులను చేసిన మహానీయులు ఇక్కడే ఉన్నారు. వీరు వీరి కాలంలో బంగారాన్ని అమ్మితే, పి.వి. నరసింహారావుగారు బంగారాన్ని విడుదల చేసుకొని వస్తే, ఈ ఫ్యాక్ట్‌ని అంగీకరించడానికి ఇష్టం లేకపోతే, ఇగ్నోర్ చేయమనండి. అంతేకానీ, ఇలా చెబితే ఎలా?

శ్రీ వై. రామకృష్ణుడుః పొలిటికల్ సిట్యుయేషన్‌కి పోనుకానీ, చంద్రశేఖర్‌గారిని ఎవరు కూర్చోబెట్టారు, చరణ్ సింగ్ గారిని ఎవరు దించారనేది తెలియనిది కాదు. అందరికీ తెలిసిన విషయమే. రైతు బాంధవుడు చరణ్‌సింగ్ ప్రధానమంత్రి అయితే, ఈనాడు రైతులూ, రైతులూఅని మొత్తుకున్న వారే ఆ రోజు శాస్త్రిగారికీ , చరణ్ సింగ్ గారికి ఆ గతి పట్టించారు. ఇవన్నీ జరగడానికి కారకులు ఎవరు? ఊరికే రోశయ్యగారు అనడం ఏమిటి?

శ్రీ కె. రోశయ్యః నేను రాజకీయాల్లోకి వెళ్లడం లేదు. వారిని చాలా వినమ్రతతో అడిగేదేమంటే, బంగారాన్ని అమ్మినప్పుడు ప్రధాన మంత్రి ఎవరు? పి.వి. నరసింహారావుగారు అమ్మారా? ఆ మాట కరెక్ట్‌గా చెప్పమనండి. ఇందాకే వారు దేశాన్ని కాంగ్రెస్ పార్టీ సర్వనాశనం చేసిందని చెప్పారు. ఆ మాటలు నేను వ్రాసి పెట్టుకున్నాను. నేనేమి అప్పుడు అడ్డం రాలేదు. వివరణ అడగలేదు. అవసరం వచ్చినప్పుడు చెబుదాము,

ఎవరు ఏమి చేశారో చెబుదామని అనుకున్నాను. వారు బుక్ పట్టుకొని ఫ్యాక్ట్స్‌ని డిస్టర్బ్ చేయకుండా, పి.వి. నరసింహారావుగారి కన్నా ముందు ఉన్న ప్రభుత్వం అంటే అది వేరు. మళ్లీ రాజకీయాల్లోకి వెళ్లి, ఆయనను ఎవరు పెట్టారు, ఎవరు పడవేశారుఅని అది కూడా మా మీద వేస్తే, నాకు అభ్యంతరం లేదు. కానీ ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి. ఆనాడు తెలుగుదేశం పార్టీ కీలకమైన పాత్ర పోషించి పార్లమెంట్ సభ్యులను ఆంధ్రప్రదేశ్ భవన్‌లో పెట్టి పూలందేవికి చీరలు కొనిపెడితే, ఆ బిల్లు మొన్నటి వరకూ చెల్లించకుండా ఉంటే, ఆ విషయాలు మరచిపోయి, వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో బంగారాన్ని అమ్మడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పి.వి. నరసింహారావుగారి నాయకత్వంలో మన్‌మోహన్ సింగ్‌గారి తోడ్పాటుతో ఆర్థిక రంగంలో మార్పులు తెచ్చి బంగారాన్ని విడుదల చేసుకుని వచ్చారు. ఈ ఫ్యాక్ట్స్‌ని కూడా అనడానికి వీలు లేదా? దయచేసి వారు హుందాగా, దీనిని కరెక్ట్ చేసుకొని బంగారాన్ని అమ్మింది, పి.వి. నరసింహారావుకారు కాదని అంటే గౌరవ ప్రదంగా ఉంటుంది, లేదూ, పి.వి. నరసింహారావుగారే అమ్మారు, నాకు తెలుసు, నేను చూశాను అంటే ఇక వారి ఇష్టం, ఓ.కె. నేను వదిలి పెడతాను.

శ్రీ వై. రామకృష్ణుడు : రోశయ్యగారు చెప్పిన ఫ్యాక్ట్స్ అన్‌ట్రూత్‌అని నాకు తెలియదు. ఇందాక రాజేశ్వరరావుగారు చెప్పారు. నేను పుస్తకంలోనిది చదివి వినిపించాను. ఇందులో వ్రాసింది చదివి వినిపించాను. నేను వ్రాసింది కాదు. ఒకవేళ తప్పు అయితే, పబ్లిషర్‌ని అడుగుదాము. ఇది పిలికాన్ పబ్లికేషన్, స్టాండర్డ్ పబ్లికేషన్. తమరు కూడా పుస్తకాలు చదువుతారు. వ్రాసింది బిపిన్ చంద్ర. వారంతా ఒకటే బేస్ చేసుకొని వ్రాశారు.

శ్రీ కె. రోశయ్య: ఆ లైన్ ఉంటే దానిని చదవమనండి. దానిలో పి.వి. నరసింహారావుగారు బంగారాన్ని అమ్మారని ఉన్నదా?
మ. 1.10

SRI Y.RAMAKRISHNUDU: In such a situation where foreign lending had virtually dried up, the Government was forced to sell 20 tons of gold to the Union Bank of Switzerland in March, 1991 to tide over its immediate transactions. By July, 1991 foreign exchange reserves were sufficient to a mere two weeks...

శ్రీ కె. రోశయ్య: 1991 మార్చ్‌లో ప్రధానమంత్రి ఎవరు? పి.వి. నరసింహారావుగారు ఎప్పుడు వచ్చారు. వారికి తెలియదా? ఎందుకు ఇంత విజ్ఞత కల వారు ఇన్ని పదవులు అనుభవించినవారు, అందరికి ఆదర్శంగా ఉండవలసిన వారు ఇంతగా డిస్టర్బ్ చేసి మాట్లాడితే ఎలా? పుస్తకంలోది చదివి వినిపించి 1991 మార్చ్ తరువాత ప్రధాని ఎవరు అంటే ఇలా మాట్లాడితే ఎలా? పొరపాటున నేనుకానీ, వారు కానీ స్లిప్ అయి అంటే, ఏదో 'సారీ' ఇది కాదంటే ఎంతో హుందాగా ఉంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, చరణ్‌సింగ్‌ని ఎవరు దింపారు, చంద్ర శేఖర్‌ని ఎవరు సపోర్ట్ చేశారో అందరికి తెలుసు. ఆ విషయంలో గొడవ లేదు. నేను నా సొంత మాటలు చెప్పడం లేదు. నేను పుస్తకాన్ని తమరికి పంపిస్తాను, చదవండి. నేను నా స్వంతంగా చెప్పడం లేదు. 1991 వచ్చేసరికి ఎంత మంది ప్రధానమంత్రులు వచ్చారు. మన దేశానికి ప్రధాన మంత్రిగా ఎవరు ఎక్కువ కాలం ఉన్నారు. చరణ్‌సింగ్ గారు ఒకటో, ఒకటిన్నర సంవత్సరమో ఉన్నారు. నాకు పిరియడ్ కరెక్ట్‌గా తెలియదు. ఆయన కాళ్లుపట్టి క్రిందకు

లాగారు, చరణ్ సింగ్‌ని మోసం చేసి, చంద్రశేఖర్‌ని ఎక్కించారు. 1991 నాటికి రోశయ్యగారి మాటల ప్రకారంగా, చంద్రశేఖర్ వచ్చిన నాలుగు నెలలకి దేశాన్ని ఎంతో సంక్షోభంలోకి తీసుకువచ్చిన పరిస్థితి ఉండింది. అంతకుముందు 1990 వరకూ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని సంక్షోభంలోకి తీసుకువచ్చిందని అర్థం చేసుకోవాలి. ఇప్పుడు వీరు చెబుతున్నారు. మేము వచ్చి రెండు, మూడు నెలలైంది, అంతకుముందు జరిగిన వాటికి మేము రెస్పాన్సిబుల్ కాదు, ఇంకా సెటర్‌రైట్ చేసుకుంటున్నాము, మూటాముల్లె కట్టుకుంటున్నామని అంటున్నారు. నాలుగు నెలల్లో చంద్రశేఖర్‌గారు దేశాన్ని ఎంతో సంక్షోభంలోకి నెట్టారు. దానికి కారకులు వీరే. ఆయన ప్రభుత్వానికి రాక ముందు అటువంటి పరిస్థితి ఉండింది. వీరిక్కడ వేదాలు వల్లిస్తూ ఉంటే మేము వింటామా? మాకు తెలియదా? I am sending the book to the Speaker for perusal. I am not describing anyone's character. I am describing the period where this has happened.

SRI GADE VENKAT REDDY: It is the opinion of the author.

SRI Y.RAMAKRISHNUDU: That is what I am saying. I am quoting from a specific book. ఒకవేళ తప్పు చేశారో లేదో నాకు తెలియదు కాని వారు రెస్పాన్సిబుల్. నాకు తెలిసినంతవరకూ జనతా ప్రభుత్వంలో చంద్రశేఖర్‌గారిని ఎక్కించి చరణ్‌సింగ్, రైతు బాంధవుడిని తీసివేసిన ఖ్యాతి గడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. అప్పటివరకూ ఏలిన కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఆ సంక్షోభానికి మొత్తం డౌన్‌ఫాల్ రావడానికి, ఈదేశం నష్టపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమనేది అందరికి తెలిసిన విషయమే.

మిస్టర్ స్పీకర్: ఎజెండాకి వెళదాము...

శ్రీ గాదె వెంకట రెడ్డి: చరణ్‌సింగ్‌ని ప్రధానమంత్రిగా చేశారు. He did not face the Parliament at all. He has resigned himself. ఇది ఒప్పుకోరు. దీనికి సంబంధించి వారు ఎన్నో చెబుతున్నారు. తమ ద్వారా వారికి మనవిచేసేదేమంటే ఇందిరాగాంధి గారి ప్రస్తావన వచ్చింది. ఇందిరాగాంధి గారు వరల్డ్ బ్యాంక్‌తో కలిసి ఏ పరిశ్రమని మూత వేయలేదే. అమ్మలేదే, ఏ స్పిన్నింగ్ మిల్లుని, షుగర్ మిల్లుని మూసి వేయలేదే. ఉద్యోగాలు తగ్గించమని చెప్పలేదే, ఇవన్నీ షరతులు పెట్టి యూజర్ ఛార్జీల గురించి చెప్పలేదే, ఇందిరాగాంధి తగ్గించ లేదు. ఎప్పుడూ అలా చేయలేదు. పరిశ్రమలు అమ్మలేదు. పరిశ్రమలు మూత వేయలేదు. ఉద్యోగస్తులను తగ్గించ లేదు. పుస్తకంలో వ్రాశారని మాట్లాడితే దానిలో అర్థం లేదు.

MR.SPEAKER: Before Mr.Chandrasekhar it was Mr. V.P.Singh, who was the Prime Minister.

SRI Y.RAMAKRISHNUDU: It is not a big issue. What I am saying is that let us take the years. ఆ సమయంలో ఎకానమి సంక్షోభంలో ఉండడానికి కారకులు ఎవరు? Let us talk about parties but not the characters or the individuals. నేటి ప్రధాన మంత్రి ఆ రోజు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అగ్రికల్చర్ గుర్తుకు రాలేదా, లేకపోతే గుర్తు వచ్చే ఎకనమిక్ రిఫార్మ్స్ ప్రవేశపెట్టారా. ఈ రోజు ఇంటింటికీ వెళ్లి, గడప గడపా ఎక్కి చెప్పి అధికారంలోకి వచ్చారు. ఆరోజు ఎకనామిక్ రిఫార్మ్స్ ఎందుకు పెట్టారు. ఆ రోజు అగ్రికల్చర్ గుర్తు రాలేదా . అగ్రికల్చర్ ఎకానమి మీద ఆధారపడి ఉంది. ఇండియన్ ఎకానమి గురించి ఎకనమిస్ట్‌గా ఉన్న అప్పటి ఫైనాన్స్ మినిస్టర్‌కి తెలియదా, ఆ రోజు వారు ఎందుకు ప్రవేశపెట్టారు ? ఈ రోజు అగ్రికల్చర్‌కి ప్రాధాన్యత ఇస్తామని అన్నప్పుడు

నిజానికి అగ్రికల్చర్‌కి అప్పటి నుండే ప్రాధాన్యత ఇచ్చి ఉంటే, ఈ రోజు ఈ దుస్థితి వచ్చే ఉండేది కాదు. ఆ విధంగా ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఆ రోజు వారు చెప్పారు. ఆ రోజు ఎందుకు ప్రైవెటైజ్ చేయలేదు. ఈ రోజు అగ్రికల్చర్ గుర్తు వచ్చిందా? వీరి కాలంలో అగ్రికల్చర్, మా కాలంలో అగ్రికల్చర్ ఎలా ఉందో చెబుతాను. ఫిస్కల్ డెఫిసిట్ వచ్చేసరికి ఈ సంవత్సరం, అధ్యక్షా మీరు అస్తమానం నా వంక చూస్తూ ఉంటే ఎలా చెప్పాలి...

మిస్టర్ స్పీకర్: సమయం గురించే నా దిగులు.

శ్రీ వై. రామకృష్ణుడు: కొన్ని టెక్నికల్ పాయింట్స్‌కి సంబంధించి నా దిగులు. ఎందుకంటే, దాదాపు 40 రోజుల నుండి ఏ సభ్యుడు లేచినా, మంత్రి లేచినా 9 సంవత్సరాలు, 9 సంవత్సరాలని అంటూనే ఉన్నారు. మరి అంతకుముందున్న 32 సంవత్సరాలు, 47 సంవత్సరాల పరిపాలనను వారంతా మర్చిపోతున్నారు. ఈ 9 సంవత్సరాలే అందిరికీ గుర్తుకు వస్తుందాఅని తమ ద్వారా అడుగుతున్నాను. మధ్యలోని 5 సంవత్సరాలు గుర్తుకు రావడం లేదా. కొత్త ప్రభుత్వ ఫిస్కల్ డెఫిసిట్‌కి వచ్చేసరికి, బయట రోశయ్యగారూ, అనేక మంది సి.ఎల్.పి లీడర్స్ చాలా చక్కగా చెప్పారు. ఫిస్కల్ డెఫిసిట్ పెరిగి పోతోంది. రాష్ట్రం అంతా దివాలా తీసిందని రోశయ్యగారు అన్నారు. ఈ రోజు వారు చేసింది ఏమిటంటే, వారే ప్రవేశ పెట్టడం జరిగింది. I am categorically saying that this is not my Budget. We have not prepared this Budget. We have prepared to the extent of four months. That is Vote on Account. అది కూడా ఓటాన్ అకౌంట్ లాస్ట్ ఇయర్ రివైజ్డ్ ఎస్టిమేట్ ఉందో, అదే విధంగా బడ్జట్ ఎస్టిమేట్ రు.43 కోట్లు దానిలో 4 శాతం తీసుకొని ఇన్‌విటబుల్ ఎక్స్‌పెండిచర్‌కి వోటాన్ అకౌంట్ ఎస్టిమేట్ చేసాము తప్ప ఈ సంవత్సరం రెవెన్యూస్‌కి సంబంధించినంతవరకూ ఎంతవరకూ వస్తాయి. ఏ విధంగా వస్తాయి ప్రాక్టికల్‌గా I never saw such revenues and estimated revenues. ఎందుకంటే, ఎన్నికల ముందు కాబట్టి ఎలక్షన్స్‌లో ఉన్నాము, చూడడం సమంజసం కాదు, మంచిది కాదని, లెక్కలు చూసుకోండని అధికారుల మీద వదిలిపెట్టాము. మీ లెక్కలు చూసుకోండి, కొత్త ప్రభుత్వం ఎవరు వస్తే వారు చూసుకుంటారని during the period of elections I need not see and I am not supposed to see all these accounts. నా దగ్గర ఉండే పేపర్లు కూడా వారికి హ్యాండోవర్ చేసాను. పొరపాటున ఎక్కడయినా లీకయితే ప్రమాదమని పాత పేపర్లు కూడా ఇచ్చాను. ఈ ప్రభుత్వం బడ్జట్ స్పీచ్ రోశయ్యగారు తయారు చేశారు. ఫిస్కల్ డెఫిసిట్ ఎందుకు పెరిగింది. గత 6 సంవత్సరాలు, 10 సంవత్సరాలు చూసినట్లయితే ఎప్పుడూ ఇంత ఎక్కువగా ఫిస్కల్ డెఫిసిట్ లేదు.

మ.1.20

ఇప్పుడు హైయ్యెస్ట్ ఫిస్కల్ డెఫిసిట్ రూ. 7,550 కోట్లు . లాస్ట్ ఇయర్ రూ. 7,3600 కోట్లు ఉంది. ఈ సంవత్సరం ఇంత ఉండటమే కాకుండా భవిష్యత్తులో , వీళ్లు ఇచ్చిన ఎడిషనల్ కమిట్‌మెంట్స్ గానీ చూస్తే ఒక వైపు టాక్సెస్‌కు రెవిన్యూ రాలేదు. రేపు బారోయింగ్స్‌కు వెళతారు. అందుచేత ఫిస్కల్ డెఫిసిట్ లో లార్జ్ డెఫిసిట్ ఏర్పడుతుంది ఫైనాన్స్ డెఫిసిట్ ఏర్పడుతుంది. ఇదంతా బారోయింగ్స్ తెచ్చుకోవాలి. ఈ ఇంపాక్ట్ తో డెట్ స్టాక్ పెరుగుతుంది. ఇవన్నీ కూడా యాక్చ్యువల్ రియాలిటీస్. ప్రాక్టికల్‌గా జరుగుతాయి. దీనితో ఫిస్కల్ డెఫిసిట్ ఇది కంటెయిన్ చేస్తాం, చేస్తాం అంటున్నారు కానీ కన్‌టెయిన్ చేయలేకపోయారు. మరి ఎందుకు చేయలేకపోతున్నారో చెప్పాలి. అదే విధంగా రెవిన్యూ డెఫిసిట్ చూస్తే, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.... ఫైనాన్స్ మినిస్టర్ గారు మాట్లాడారు దాని గురించి నాకు అంత ఐడియా

లేదు. ముఖ్యమంత్రి గారు మా టైములో మాట్లాడారు. ఈ టైములో మాట్లాడారు. లీడర్ ఆఫ్ ది పార్టీగా ఉన్నపుడు మాట్లాడారు. ఇప్పుడు మాట్లాడారు. 1993-94 ప సంవత్సరంలో మాకు సర్‌ప్లస్ ఉంది అన్నారు. What about 1990-91, 1991-92 1992-93 and 1994-95? మీరు ఉన్నటువంటి 5 సంవత్సరాలలో ఒక సంవత్సరం గురించి చెబుతున్నారు తప్ప మిగతా 4 సంవత్సరాల గురించి చెప్పడం లేదు. 4 సంవత్సరాలు రెవిన్యూ డెఫిసిట్ లేదా? లేదని చెప్పండి . లేదని చెబితే నేను ఫిగర్స్ చెబుతాను. ఎందుకంటే ఫిగర్స్ వారి వద్ద ఉంటాయి. Yes, ఫైనాన్స్ మినిష్టర్ గారు ఒప్పుకుంటున్నారు. 5 సంవత్సరాలలో ఒక సంవత్సరం సర్‌ప్లస్ ఉంది. మిగతా నాలుగు సంవత్సరాలలో డెఫిసిట్ ఉంది. రెవిన్యూ డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్ అన్నది అన్ని గవర్నమెంట్స్‌లో ఉంటుంది. దానిని కంట్రోలు చేయాలి తప్ప మరోటి కాదు. అందుకని మీడియం స్టాటిస్టికల్ ఫిస్కల్ పాలసీ తెచ్చారు. ఈ 2006 సంవత్సరం వచ్చేసరికి మేము రెవిన్యూ సర్‌ప్లస్ చేస్తామని ఈ నాడు బడ్జెట్‌లో చెప్పారు. లాస్ట్ ఇయర్ నా బడ్జెట్‌ను చూడండి. . అప్పుడు మీరూ ఉన్నారు. మాట్లాడారు. క్రిటిసైజ్ చేశారు. అందువల్ల 2005-06 సంవత్సరానికి టార్గెట్ పెట్టుకున్నాం . మీడియం స్టాటిస్టికల్ పాలసీలో అదే రిపీట్ చేశారు. O.K., it is well and good. మీరు దానికి కన్‌ఫైన్ అయి ఉంటే నేను దానిలోకి పోవడంలేదు. అదే విధంగా అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ గురించి చెప్పారు. I am speaking only of 2004-05 Budget అని వారు చెప్పారు. కానీ ఇప్పుడు రెవిన్యూ రిసీట్స్ చూస్తే, ఈ సంవత్సరం రూ. 32 వేల 181 కోట్లు ఉన్నాయి . అదే విధంగా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రూ. 35 వేల 753 కోట్లు . ఈ రూ. 753 కోట్లు బ్యాలెన్స్. అదే విధంగా రెవిన్యూ డెఫిసిట్ రూ. 1970 కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు? ఎక్కడ నుంచి తెచ్చి ఈ ఖర్చు పెట్టాలనుకుంటున్నారు. ఖర్చు పెట్టాలనుకుంటే ఇది అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ అవుతుంది కదా? ఎంత శాతం అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ అవుతుంది? లేదా ఇది మేము ఫైసా ఖర్చు పెట్టము అని అంటారా? అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్, అయినప్పుడు మేం కూడా అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ ఖర్చుపెడుతున్నాం . లేకపోతే మీరు ఉన్నప్పుడు మేము తప్పుగా మాట్లాడాం . అది కరెక్టు కాదు. ఇదే కరెక్టు అంటారా? ఏదో ఒకటి చెప్పవలసిన అవసరం ఉంది. ఇది ఎప్పుడు చూసినప్పటికీ కూడా మనకు రెవిన్యూ డెఫిసిట్ ఉంటూనే ఉంటుంది. ఏదో ఒక సంవత్సరం రెండు సంవత్సరాలు తప్ప , అప్పుడప్పుడు ఉండకపోవచ్చు తప్ప మరోటి కాదు. అందుచేత అన్ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ ఎంత అన్నది చెప్పాలి.

అదే విధంగా ఓవర్ డ్రాఫ్ట్ గురించి రోశయ్య గారు చెప్పారు. చూద్దాం . ' ముందుంది ముసళ్ల పండగ ' అనే సామెతేదో ఉంది. చూద్దాం . ఇంకా ఉంది. తమరు క్యాష్ మేనేజ్‌మెంట్ ఎలా చేస్తారో, ఆ చూసిన తర్వాత చెబుతాను. ఇప్పుడు చూడండి మేము ఎలా కంట్రోల్ చేశామో? మేము కొన్నికొన్ని బడ్జెట్ రిఫారమ్సు తెచ్చి దాని ద్వారా కొంత ఫైనాన్స్ కంట్రోల్, క్యాష్ మేనేజ్‌మెంట్ చేయడం వల్ల 173 రోజులకు తీసుకు వచ్చిన ఓవర్ డ్రాఫ్ట్ , కేవలం చూస్తే 26 రోజులకు తీసుకు రావడం జరిగింది. అంటే ఎంత డ్రాస్టిక్ ఛేంజ్ తీసుకువచ్చామో చూడండి. ఓవర్ డ్రాఫ్ట్ అన్నది ఏ గవర్నమెంట్‌కు కొత్త కాదు. కేంద్ర ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్ట్ తీసుకుంటుంది. కాకపోతే వాళ్ల చేతుల్లో రిజర్వు బ్యాంకు ఉంటుంది. కాబట్టి వాళ్లది బయటకు రాదు. ఈ రోజు ఆర్‌బిఐ రిపోర్టు లేటెస్ట్ 2003-04 ది చూడండి. All Governments are resorting to O.D. ఈ పరిస్థితి ఉంది. ఎవరూ కాదనడం లేదు. అందుచేత మనం అందరికంటే బెటర్. ఎందుకంటే అప్పుడు క్యాష్ మేనేజ్‌మెంట్ ప్రాబ్లెం అయింది. చంద్రబాబు నాయుడి గారి హయాంలో బడ్జెట్ రిఫారమ్సు తీసుకురావడం మూలంగా గ్రాడ్యుయల్‌గా ఆ ప్రాబ్లెమ్‌ను తగ్గించడం జరిగింది. ఇక ముందు ఎలా ఉంటుందో వారు చెప్పవలసిన అవసరం ఉంది.

I have got all information. They are all very important points for financial management of the State. రెండవ విషయం డెవలెప్‌మెంట్ ఎఫెయిర్ ఎందుచేత నంటే ఇరిగేషన్, అగ్రికల్చర్ కాబట్టి ఇవి డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు వ్యతిరేకం, అగ్రికల్చర్‌కు ఏమీ చేయడం లేదని, ఇరిగేషన్‌కు ఏమీ చేపట్టలేదని మామీద బురద జల్లారు, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అందువల్ల ఈ విషయాన్ని చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది. మేము చెప్పుకోవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

మీరు చెప్పేది చెప్పి, మీరు ఇంటికి పోవాలని అంటే కరెక్టు కాదు. It is not correct, Sir. You have to permit us. ఇండిపెండెన్స్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రఫ్‌గా చూస్తే రూ 57 వేల కోట్లు ఉందని చెప్పి ఫిగర్స్‌లో ఉంది. అదే విధంగా ఏ సంవత్సరం తీసుకు వచ్చినప్పటికీ కూడా ఒక సంవత్సరం హైయ్యెస్ట్ 2001-02 అనుకుంటాను. I remember, but subject to correction.. ఇది రూ. 7 వేల 600 కోట్లను గ్రాడ్యువల్‌గా సంవత్సరం సంవత్సరం కూడా బారోయింగ్స్ తగ్గించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నాము. తగ్గించగలిగాము. గత సంవత్సరం కూడా రూ. 7,300 కోట్ల వరకు వచ్చింది. కానీ ఈ రోజు ఈ ప్రభుత్వం బారోయింగ్స్ చూస్తే రూ. 8,803 కోట్లు అని ఇప్పుడు పెట్టారు. ఈ సంవత్సరం బారోయింగ్స్ highest since independence on annual average రూ. 8,803 కోట్లు ఓ.కె.. దీనితో పోతోంది అనుకుంటే, ఈ నాడు మీరు ఆస్ట్రియా వైపు చూస్తున్నారు, ఎల్.ఐ.సి వైపు చూస్తున్నారు, వాబార్డ్ వైపు చూస్తున్నారు, వరల్డు బ్యాంకు వైపు చూస్తున్నారు. లెక్క ఇరిగేషన్ ప్రాజెక్టులకు అంటున్నారు. మంచిదే. మాకు అభ్యంతరం లేదు. తీసుకోండి. తీసుకు వచ్చి ఖర్చు పెట్టండి . అయితే ఎంత తీసుకు వస్తారు? ఎంత డెట్ స్టాక్ పెరుగుతుంది? ఎంత పర్‌కాపిటా డేటా పెరుగుతోందో చెప్పాలి. రోశయ్య గారు చెప్పాలి. ఈ సంవత్సరానికే కాదు రాబోయే సంవత్సరాలకు కూడా టోటల్‌గా by the end of the term of Government, total debt stock ఎంత అవుతుంది? నా లెక్క ప్రకారం ఇప్పుడు రూ. 57 వేల కోట్ల వరకు తెచ్చారు. ఈ ఐదు సంవత్సరాలలో యావరేజ్ రూ. 10 వేల కోట్లు చొప్పున తెస్తే , అదీ సంవత్సరానికి రూ. 10 వేల కోట్ల చొప్పున, 10,000 **X** 5 **=** 50 కోట్ల రూపాయలు మినినిమం అవుతుంది. ఇంకా దానిపైనే తేవాల్సి ఉంటుంది. వారు చెబుతున్న ఎస్కలేషన్స్ ఈ విధంగా 5 సంవత్సరాలకు తెస్తే , by the end of the term of Congress Government, what will be the debt stock? It will be more than Rs.1 crore. అయినప్పుడు వను పర్ కాపిటా డేటా ఎంత? ఇవన్నీ కిరణ్ కుమార్ రెడ్డి గారూ మీరు ఇక్కడ మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ యొక్క పర్ కాపిటా డేటా పెరుగుతోంది. డేటా స్టాక్ విపరీతంగా పెరిగిపోయింది. చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతా బారోయింగ్స్ పెరిగాయని అన్నారు. ఎప్పుడయితే ఇండిపెండెన్స్ వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ రూ. 57 వేల కోట్లు ఉంది. మీరు 5 సంవత్సరాలలో మీరు రూ. 57 వేల కోట్లను దాటబోతున్నారు. దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు? ఇరిగేషన్ కు ఖర్చు పెట్టండి తప్పులేదు. మీ అంచనాలకు ఇప్పుడు ప్రాముఖ్యతలకు ఏ విధమైన సంబంధం లేదు. That is what I want to say. మీ అంచనాలకు, మీ ఎక్స్‌పెండిచర్ ప్రపోజల్స్‌కు , రెవిన్యూ రిజర్వేషన్స్‌కు గానీ మీరు చేస్తున్న ఊహలకు ఏవిధమైన సంబింధం లేకుండా మీరు అన్నీ

చేస్తున్నారు. దానివల్ల పరిణామాలు ఎలా ఉంటాయో చూడవలసిన అవసరం ఉందని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, వారు చెప్పిన మాట ఒకటి, లక్ష ల రూపాయలు ఖర్చు పెట్టారు అన్నారు. ఆ మాటకు వాళ్లు రూ. 50 వేల కోట్లు ఖర్చు పెట్టారు, ఆ అప్పు తెచ్చి మా నెత్తి మీద పెట్టారు. మా నెత్తి మీద పెట్టింది, ఆ రూ. 50 వేల కోట్లు దేనికంటే టోపీలకు పెట్టారు. అడ్వర్టైయిజ్‌మెంట్స్‌కు మా నెత్తి మీద ఇపెట్టారు. మేము రూ. 50 వేల కోట్లు పెడుతున్నాం అన్నారు. అది ఈ రాష్ట్ర ప్రజలకు, అదీ 50 లక్షల ఎకరాల భూమికి నీళ్లు ఇవ్వడానికి ఖర్చు పెడుతున్నాం . That is the only difference.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రోశయ్యగారు పెట్టలేక పోవచ్చు. ఎందుచేత నంటే 1989 వ ంసంవత్సరంలో వారు పవర్ సెక్టార్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు చాలా గొప్పగా లోపలికి వచ్చి చెప్పారు. కాబట్టి వారికి తెలుసు. అందుచేత ఆయన చాలా కేర్‌ఫుల్‌గా, కాషస్‌గా ఉన్నారు. ఇ కానీ దివాకర రెడ్డి గారు పైకి పైకి దూకుతున్నారు. ఎందుకంటే సంగతి తెలియక. రేపు ఏదయినా అయినపుడు దివాకర రెడ్డి గారు ఉరి తాళ్లు తెచ్చుకోవాలి అందుచేత నేను ఇందాకే చెప్పాను రూ. 3,500 వేలు ఈ సంవత్సరం అన్ ప్రొడక్టివిటీ యాక్టివిటీస్ ఎక్స్‌పెండిచర్‌కు ఖర్చు పెడుతున్నారు. Is it not a fact? లేకపోతే రూ 1970 కోట్ల రెవిన్యూ డెఫిసిట్ అది అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్‌కు ఖర్చు పెడుతున్నారు. ఆ గ్యాప్ ఫిలప్ చేయాలి కదా? ఎక్కడ నుంచి తెచ్చి చేస్తారు? These are the facts. మేము ఈఅన్ ప్రొడక్టివిటీకి ఖర్చు పెడుతున్నామని చెప్పి టోపీ పెట్టడం మోసం చేయడం వారికి తెలుసు. మీరు టోపీలు పెట్టుకుని, ఎదుటి వారికి టోపీ పెట్టి మీరు టోపీలు తీయడం కాదు. మీరు టోపీలు తీసుకుని , ఎదుటి వారికి పెట్టడం, మోసం చేయడం కాదు. వారికి చెవిలో పువ్వు పెట్టడం బాగా తెలుసు. గత హౌస్‌లోనే చెప్పాను. దివాకర రెడ్డి గారు చెవిలో పూవు పెడుతున్నారు ప్రక్క వారికి అంటే , రాజశేఖర రెడ్డి గారికి అని చెప్పాం . అలాగే అవుతోంది. ఫ్యాక్ట్స్ మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మ.**1.30**

1999లో సేమ్ పాలసీలు ప్రజలకు చెప్పారు కానిఓడి పోయారు. ఈసంవత్సరం ప్రజలు నమ్మారు మ్యాండేట్ సంపాదించారు. అటు అయితేనే ఇటు అయితేనే మ్యాండేట్ సంపాధించారు. ఈ మ్యాండేట్ సంపాధించడానికి వీళ్లు పడినటువంటి పాట్లు చూస్తే కాంట్రాక్టు ఎంప్లాయిస్, కోపరేటివ్ ఎంప్లాయిస్,అడ్‌హాక్ బేసెస్ మీద రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేశారు. హాస్పటల్సులో యూజర్సు చార్జిస్ తీసివేస్తామన్నారు, జూనియర్ డాక్టర్స్, ఎంపిఇఎస్ఒ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పిఆర్‌సి వెంటనే ఇంప్లిమెంటు చేస్తామన్నారు. ఏది ఎక్కడైంది, ఏమి అయింది ఎవరికి తెలియదు. ఇవి అన్ని కూడా కోపరేటివ్‌గా కన్‌వర్టు చేయబోతున్నారని పేపర్లో కనిపిస్తుంది. కోపరేటివ్ కన్‌వర్టు చేస్తే డ్వాక్రా గ్రూపుల పరిస్థితులు వాళ్లకి ఉన్నాయి, తమరికి తెలుసు, వ్యవసాయదారులకు 3 శాతం వడ్డికి ఇస్తామన్నారు, 5 శాతం వడ్డీకి ఇస్తామన్నారు, 7 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు 2 శాతం అన్నారు. కాని మర్చిపోతున్నారు. ముఖ్యమంత్రిగారు 3 శాతానికి ఇస్తామని 5 శాతానికి పెంచారు. అంటే రెండు శాతం మీరు పెంచారు, 3 శాతానికి ఇస్తామని 5 శాతానికి పెంచారు. ఇది మా బడ్జెటు కాదు వచ్చే సంవత్సరం చూస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. వచ్చే సంవత్సరం ఏ విధమైన పొల్టికల్ అట్మాసిఫియర్ ఉంటుందో, ఇప్పటికే

ఎంఎల్ఎలలో, మంత్రులలో అందరిలో కూడా కన్ఫ్యూజన్ ఉన్నది. ఇప్పుడు ప్రామిస్ ఫెల్యూర్ అయినటువంటివి చదువుతున్నాను. ఓన్లీ కోపరేటివ్ లోన్సుకు వర్తిస్తుంది, కమర్షియల్ బ్యాంక్స్‌కు వర్తించదు. ప్రయివేటు లోన్సుకు వర్తించదు. మారిటోరియం పెట్టి ఎటువంటి పరిస్థితులు వచ్చింది మనందరికి తెలుసు. మొన్నటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇచ్చారని పేపర్లో చూశాము. అది నిజమో, అసత్యమో తెలియదు. మారిటోరియం బిల్లు తీసుకొచ్చినప్పుడు చాలా గొప్పగా రైతాంగానికి అది చేస్తామని, ఇది చేస్తామని చెప్పారు. ఇంచుమించు రెండు నెలలు నోటిఫికేషన్ ఇవ్వడానికి ఎందుకు ఆలస్యం అయినది. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఈ వ్యాక్యమ్ రైతులు అందరు కూడా అర్థం చేసుకున్నారు. అందరు ఇంప్లిమెంటులో వున్నది అనుకున్నారు కాని యాక్టివల్‌గా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఈ నోటిఫికేషన్ నిన్న ఇచ్చినట్లు చెప్పుకొని వస్తున్నారు. నోటిఫికేషన్ ఇవ్వకపోవడానికి కారణాలు ఏమిటి? ఎందుకు రెండు నెలలు ఆలశ్యం చేశారు. నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఇంకొక 6 నెలలు ప్లస్ 2 నెలలు, మొత్తం 8 నెలలు అయినది. The present Government have to clarify that we have not made false promises to the people. ఇది క్లారిఫై చేయవలసిన అవసరం వున్నది. ఈ ప్రామిసెస్ ఎంప్లాయిస్‌కు సంబంధించినవి, యూత్‌కు సంబంధించినవి, మహిళలకు సంబంధించినవి, బలహీనవర్గాలకు పార్టీలో ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నాలు చేయడమో లేకపోతే ఇంప్లిమెంటు చేస్తు న్నట్టు కనిపించడమో, లేకపోతే మేజర్ పోరషన్సు అన్ని కూడా పోస్టుపోను చేసుకోవడమో ఇది మా బడ్జెటు కాదు వచ్చే సంవత్సరం చేస్తామని చెప్పడం తప్ప, వాళ్ల వరకు వచ్చేటప్పటికి పొల్టికల్ రిహాబిలిటేషన్ వచ్చి ఆఘమేఘాల మీద అర్జంటుగా కౌన్సిల్ కావాలని బిల్లు తీసుకొనివచ్చారు. ఆ బిల్లు ఫేట్ ఎ ట్లా వుందోకాని రిజల్యూషన్ తీసుకొనివచ్చారు. ఆ రిజుల్యూషన్ మేము అపోజ్ చేశాము. ఒక వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరొక వైపు అన్‌ఎంప్లాయిడ్ యూత్ అంతా రోడ్డు మీద ఉన్నారు. మీరు ఉద్యోగాలకు ఇవ్వలేదని రోశయ్యగారు అంటున్నారు. మీరు రికార్డ్సు చూడండి, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో మీ దగ్గర రికార్డ్సు ఉన్నాయి. మీరు ఏ విధంగా వాగ్దానం చేశారు. మేము ఇవి అన్ని ప్రామిస్ చేసి వచ్చారు. ప్రభుత్వంలో మ్యాడేంట్ తీసుకొని వచ్చిన తరువాత ఇంప్లిమెంటు చేసే బాధ్యత మీకు వుంది. అది పోస్టుపోను చేసుకొనే బాధ్యత లేదు. ఈరోజుల్లో చేయవలసినవి చేయాలి ఆ విధంగా వచ్చే సంవత్సరం చేసేవి వచ్చే సంవత్సరం చేయాలి . ఆ విధంగా 5 సంవత్సరలాలో పూర్తి చేయాలి. ఖీజ్జి జీట ఠీజ్జి ఐ ఛ్రుు ఛ్రుుఇజ్ఞిటఝ్ఛీజీఝ్ఛజ ఆ విధంగా పొల్టికల్ రిహ్యాబిలిటేషన్ మీరు ప్రజలకు వాగ్దానం ఇస్తే మీ మానిఫెస్టోలో పెట్టామని చెబుతారు. కాని ప్రజలకు వాగ్దానం ప్రజలకు దీనికి ఏ విధంగా సంబంధంలేదు. మీరు ఇచ్చిన వాగ్దానం ఏమంటే మీ టికెట్సు గడబిడలో ఎవరన్నా తిరగబడతారని ఉద్దేశ్యంతో వాళ్లకి ఆశ చూపించారు. 1400 పోస్టులు అదే విధంగా ఎంఎల్సిలు మనకు వస్తాయి, నామినేషన్సు మనకు వస్తాయి, మీరు అంతా గొడవ పడకండి ఇక్కడ చేసిన వాగ్దానం మరొకటి, ఆ విధంగా లెజిస్టేటివ్ కౌన్సిల్ తీసుకొని వస్తున్నారు. What is the benefit of Legislative Council ? దీనికి అదనంగా ఎంత భారం పెట్టారు. That is what I am trying to say. It is only meant for political rehabilitation, but should not yield any benefit to the people. బడ్జెటు లేదు. బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు ఇది కూడా ఎక్స్‌ట్రా ఎక్స్‌పెండిచర్ కదా? ఇది ఎక్స్‌ట్రా ఎక్స్‌పెండిచర్ అనుకున్నప్పుడు దీనివల్ల ఏమి అవసరం లేనప్పుడు రైతులు చాలా ఇబ్బందులో ఉన్నప్పుడు బలహీనవర్గాల బడ్జెటు తగ్గించారు, ఆర్ అండ్ బి బడ్జెటు తగ్గించారు. ఇక్కడకు వచ్చెటప్పటికి అడిషనల్ ఎక్స్‌పెండించర్ ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎంతవరకు సబబు అని చెప్పవలసిన అవసరం వున్నది. ఆవిధంగా ఉన్నదానికి ఎందుకు ప్రామిస్‌లు ఇవ్వాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, వారు మాట్లాడుతూ ప్రతి సెక్టార్లో కూడ తగ్గించారనే మాట చెప్పారు. పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో తగ్గించారని చెప్పారు. ఎక్కడ కూడా ఒక్క రూపాయి తగ్గించలేదు.

గతంలో ఉన్న మాదిరే ఉన్నది తప్ప పెంచలేదు. పెంచలేదని చెప్పండి I have no objection. ఎందుకు మీరు అసత్యాలు చెబుతారు ఎట్లా? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్లాన్ యాలకేషన్ చూడండి, ఎసెట్సు క్రియేషన్ చూడండి, పంచాయితీరాజ్‌కు ఎంత పర్సంటేజ్ ఇచ్చారు? ఆర్ అండ్ బికి ఎంత పర్సంటేజ్ ఇచ్చారు? ఒక్క ఇరిగేషన్, అగ్రికల్చర్ and allied subjects... తప్ప టోటల్ బడ్జెట్ పర్సంటేజ్‌లో మిగతా ఆల్ సెక్టార్సుకు కట్ చేసిన మాట వాస్తవమా? కాదా? ప్రయారిటీస్ మార్చుకొన్న మాట వాస్తవమా? కాదా? దీంట్లో అసత్యాలు చెప్పిడానికి ఏమి లేదు? అంతా రికార్డులో వున్నది. ఎర్రెగ్యులర్ ఎపాయింట్సు మెంట్సు కు అంత తొందర ఎందుకు? ఇప్పటికే వాళ్లు విత్‌డ్రా చేస్తారా? లేదా? According to Article-393(సి) మన మంత్రులు అందరు కానిస్ట్యూషన్ ప్రకారం ఓత్ తీసుకొని abide అయి ఉండాలి. ఆ విధంగా కానిస్ట్యూషన్ ఎబైడ్ ఉండాలని ఆర్టికల్ 188(3) క్రింద ఓత్ తీసుకున్న వాళ్లు కానిస్ట్యూషన్ వైలేట్ చేస్తారా? దీనికి సంబందించి చెప్పాలి కదా? వైలేట్ చేశారని మేము అంటున్నాము. లీగల్‌గా వున్నదా? మనకు కనిపిస్తుందా? ఒకసారి లేదా? I have no grudge against any person, but here the question is, we are going by the Constitution. ఇది క్లియర్‌గా వున్నది కానిస్ట్యూషన్ వైలేట్ చేసి అంత అర్జంటుగా అబ్రహంగారిని తెచ్చుకోవలసిన అవసరం ఏమి వున్నది. ఎందుకు తెచ్చుకున్నారు? సుప్రీం కోర్టులో 1997లో చాలా క్యాటగ్యారికల్‌గా చెప్పారు. ఇటువంటి అపాయింటుమెంట్సు చేయకూడదని చాలా క్లియర్‌గా చెప్పారు. సుప్రీం కోర్టు ముందుకు ఇటువంటి కేసులు వచ్చినప్పుడు , ఇది చేయడం సాంప్రదాయ కాదు, రాజ్యాంగానికి వ్యతిరేకం కానిస్ట్యూషన్ మ్యాండేట్‌ని దిక్కరించడం కరెక్టు కాదు అని ఆ జడ్జిమెంటులో వున్నది.
మ.1.40

అధ్యక్షా ఆ విధంగా ఆబ్రహాం గారిని అపాయింట్ చేశారు. అంతే కాదు అధ్యక్షా, అడిగితేరోశయ్య గారు లేచిఆయనది అపాయింట్‌మెంట్ కాదు. ఆయనను అడ్వైజర్‌గా వేశామనో, ఇంకొకటో చెప్పబోతారు. దటీజ్ నాట్ కరెక్ట్. కాబట్టి ఆయనేం ఫ్రీగా పని చేయడం లేదు. అడ్వైజర్‌గా అయినా ఇంకొకటైనాఇక్కడ ఎవరూ ఫ్రీగా సర్వీస్ చేయడం లేదు. వారికి మన పబ్లిక్ పర్స్ నుండే పేమెంట్ చేస్తున్నాము.ఆవిధంగాపబ్లిక్ పర్స్ నుండి పేమెంట్ చేస్తున్నప్పుడు దటీజ్ ఆల్సో యాన్ అపాయింట్‌మెంట్. ఎంప్లాయ్‌మెంట్ అనేపదం got Constitutional validity. కాబట్టి ఆ విధంగా చేసిన అపాయింట్‌మెంట్ అన్ కాన్స్టిట్యూషనల్ అపాయింట్‌మెంట్. మీరు రాజ్యాంగపరంగా ఓత్ తీసుకున్నప్పుడు అన్‌కాన్స్టిట్యూషనల్‌గా ఏమీ చేయమని చెప్పి ఇప్పడు ఈ విధంగా అన్‌కాన్స్టిట్యూషనల్‌గా ఎలా వెళతారు? అట్లా అపాయింట్‌మెంట్ ఇవ్వవచ్చా? దీనికి ఏమి సమాధానం చెబుతారు?

కాబట్టి అలా వెళ్లినందుకు ఇప్పటికైనా మీరు దీనిని రెక్టిఫై చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తారా అనేది చెప్పాల్సిన అవసరముంది.

MR. SPEAKER: Please conclude the your speech.

శ్రీ వై.రామకృష్ణుడుః అయిపోయింది అధ్యక్షా, ఏవో రెండు మూడు విషయాలు చెప్పి కన్‌క్లూడ్ చేస్తాను. I have to cut everything. ఆ విధంగానే అధ్యక్షా, తమరు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను రిక్వెస్ట్ చేసిఆయనను ఇక్కడకు తీసుకొచ్చి ఇటీవల ఆయన లెక్చర్‌ను మన శాసనసభలో ఇప్పించారు. ఆ సందర్భంలో

కాకర్ల సుబ్బారావు గారిని ప్రెసెడెంట్ గారికి రెఫరెన్స్ చేస్తూ హీ ఈజ్ ఎ రెనోన్డ్ డాక్టర్ అన్నారు. ఒక వైపు మీరు ఆ విధంగా పరిచయం చేయగా మరుసటి రోజు పేపర్లలో వచ్చింది. ఏమనంటే he was booked under section 420. ఈ విధంగా ఒకవైపుఅన్ కాన్స్టిట్యూషనల్‌గా వ్యవహరిస్తూ మరొకవైపు ఈ విధంగా డాక్టర్ సోమరాజు, కాకర్ల సుబ్బారావు లాంటి వారిని చీటింగ్ కేసుల్లో బుక్ చేస్తున్నారు. డాక్టర్ సోమరాజు గారి దగ్గర దాదాపుగా అందరం వైద్యం పొందినవారమే. ఇదేం పద్ధతి అధ్యక్షా? వేర్ దిస్ గవర్నమెంట్ going ?

శ్రీ పి.జనార్ధన రెడ్డిః అది ప్రైవేట్ కేసు. దానికి ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం లేదు కదా!

శ్రీ వై.రామకృష్ణుడుః ఓకె. It may be a private complaint. అది ప్రైవేట్ కంప్లెయింట్ అని చెబుతున్నారు. ఆ ప్రైవేట్ కేసు ఎవరు వేశారన్నది వేరే సంగతి. Let us not go into those facts.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, అది ప్రైవేట్ కంప్లెయింట్ అంటున్నారు మరి ఆ ప్రైవేట్ కంప్లెయింట్ ఎవరు వేశారో, ఆ ప్రైవేట్ కంప్లెయింట్ వెనుక ఎవరి హస్తాలున్నాయో అది చెప్పాలి కదాఅధ్యక్షా?

శ్రీ పి. జనార్ధన రెడ్డిః అది మీరే తెలుసుకోవచ్చు కదా!

శ్రీ వై.రామకృష్ణుడుః తెలుసుకుంటాము. పోనీ ఒక ఎంక్వయిరీ వేయించండి. లేకపోతే ఒక హౌస్ కమిటీ అయినా వేయండి. Let a House Committee be constituted to inquire into the matter. అధ్యక్షా, అది నేను చెప్పలేదు. డైరెక్ట్‌గా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గారే ఇక్కడ అందరికీ లెక్చర్ ఇచ్చినప్పుడు చెప్పారు. అటువంటి డాక్టర్ సోమరాజు గారి గురించి అందరికీ తెలుసు. ఆయనను కూడా చీటింగ్ కేసులో బుక్ చేయడం జరిగింది. ఏమైనా అంటే సీఎమ్‌గారు always tells let the law take its own course. అంటే బుక్ చేసేది బుక్ చేస్తూనేవుంటారు. తరువాత లా విల్ టేక్ ఇట్సోన్ కోర్స్ అంటుంటారు. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.రామకృష్ణుడుః అయిపోయింది అధ్యక్షా, ఏవో రెండు మూడు పాయింట్స్ మాత్రమే చెబుతాను. అధ్యక్షా, ఇక ప్రైవేటైజేషన్ గురించి..... ఎస్, మేము మా గవర్నమెంట్ పాలసీల గురించి చెప్పాము. మేము మా పాలసీ ప్రకారం కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసుకున్నాము. ఆ గైడ్‌లైన్స్ ప్రకారంట్రాన్స్‌పరెంట్‌గా మేముప్రైవేటైజ్ చేశాము. దానిపై మీ అనుమానాలు మీకున్నాయి. బట్ వాటీజ్ యువర్ policy on that. మరి మీ పాలసీ ఏంటో చెప్పరేం? ఇందాకనే గఫూర్ గారు చెప్పారు. నోముల నర్సింహయ్య గారు చెప్పారు. కానిమీ పాలసీ ఏంటో చెప్పరేం? అధ్యక్షా ఇక్కడ చెప్పరు. కాని అక్కడ మీరు ప్రజల్లోకి వెళ్లినప్పుడు మాత్రం బ్రహ్మాండంగా yes we are behind you అంటారు. మేము ప్రైవేటైజేషన్ చెయ్యమని చెబుతారు. ఇక్కడకు వచ్చిన తరువాత కొన్ని ఫ్యాక్టరీలను ప్రైవేటైజ్ చేస్తామంటారు. కొన్ని ఫ్యాక్టరీలకు ఔట్ సోర్సింగ్ చేస్తామంటారు. కొన్ని ఫ్యాక్టరీలను రెస్టోర్ చేస్తామంటారు. కొన్ని ఫ్యాక్టరీలను రివైవ్ చేస్తామంటారు. Actually, which is the policy are your following ?ఈ గవర్నమెంట్ ఒక పాలసీ అనేది లేకుండా ముందుకు వెళుతుందా? అధ్యక్షా, ఘంటసాల గారి పాట ఒకటుంది. కుడి ఎడమైతే పొరపాటు లేదని. కాని ఆ పాట ప్రకారం వారి మిత్రులు ఎడమ కుడి

అయ్యే పరిస్థితి వస్తే మాత్రం ఎటువంటి ప్రాబ్లమ్స్ వస్తాయో! అందుచేత ఎడమ ఎడమగానే వుండాలి కాని కుడి అవకూడదు. అందుచేత వాళ్లు అలర్ట్‌గా వుండాలి.

శ్రీ ఎన్. నర్సింహయ్యఃఅధ్యక్షా, లెఫ్ట్ ఎప్పుడూ అలర్ట్‌గా వుంది కాబట్టే ప్రపంచబ్యాంకు విధానాల విషయంలో కాని, రీస్ట్రక్చరల్‌కు సంబంధించి కాని ప్రజా వ్యతిరేకమైన వాటి విషయంలో ఎదురొడ్డి పోరాడి కాల్పులకు గురై ముగ్గురు చనిపోగా వందలాది మంది కేసులపాలయ్యారు కాబట్టే వాళ్లను అటు నుంచి ఇక్కడికి లాక్కువచ్చాము. ఇప్పుడు మీరు పశ్చాత్తాప పడి మీ తప్పిదాలను సరిదిద్దుకుంటామని ప్రజల ముందు చెప్పడానికి రావడం లేదు. ప్రజలు మిమ్మల్ని ఎందుకు శిక్షించారో ఆ తప్పిదాలను ఒప్పుకోవాలి.కాబట్టి లెఫ్ట్ ఆల్వేజ్ అలర్ట్ అని నా భావన సార్.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డిఃఅధ్యక్షా, లెఫ్ట్ లెఫ్ట్‌గానే వుంటుంది. ఎప్పుడూ లెఫ్ట్ రైట్ కాదు. వారు మాత్రం రైట్ నుంచి లెఫ్ట్‌కు రావచ్చు. అదేవిధంగా లెఫ్ట్ నుంచి రైట్‌కు రావచ్చు. కాని మేము మాత్రం ఎప్పుడూ లెఫ్ట్‌గానే వుంటాము. అయితే ఒక విషయం ఏమంటే వారు చెప్పినట్లు ప్రపంచబ్యాంకు విధానాలకు వ్యతిరేకంగాఅప్పుడు పోరాడాము. ఇప్పుడూ పోరాడుతున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పటికీ మా విధానాల గురించి చెప్పాము. ప్రైవేటైజేషన్ పైన మీ విధానం ఏమిటని ప్రభుత్వాన్ని మేము అడుగుతాము. కాబట్టి మాకు రామకృష్ణుడు గారు సూచనలు ఇవ్వవలసిన అవసరం లేదు. మాకు తెలుసు లెఫ్ట్ ఏ రకంగా వ్యవహరించాలో, ఏరకంగా వ్యవహరిస్తే బాగుంటుందో అరకంగానే వ్యవవహరిస్తాము. మేము ప్రజల మధ్య న వుండి పని చేస్తున్నాము కాబట్టి మేము లెఫ్ట్‌గానే వుంటాము.

శ్రీ వై.రామకృష్ణుడుఃఅధ్యక్షా, ఏమిటంటే ఏచూరి గారి స్టేట్‌మెంట్ చూసి నాకు ఎంతో బాధ కలిగింది. ఆ విషయం గురించి నేను మా మిత్రులతో కూడా చెప్పి బాధపడ్డాను. సరే, దానివివరాల గురించి నేను పోవడం లేదు.నేను వారిని అడిగేది ఎమంటే పశ్చాత్తాప పడాలి అంటే ఎవరు పశ్చాత్తాప పడాలి అధ్యకా? వారు మిత్రులుగా కలిపి పోటీ చేశారు. వారు చేసిన ప్రామిస్‌లను నెరవేరుస్తారని వారితో కలిశారు. వారు నెరవేర్చడం లేదు. ఇప్పుడు ఎవరు పశ్చాత్తాప పడాలి అధ్యక్షా? వారు చెప్పిన ప్రామిస్‌లను నెరవేర్చడం లేదు కాబట్టి who has to realise? who has to reconcile? whether they or we?

అధ్యక్షా, ఇక సిక్ యూనిట్స్ గురించి ఏమైందో తెలియదు. చేస్తామన్నారు కాని ఇంతవరకు చేయలేదు. అధ్యక్షా, మొన్నటివరకు బ్రహ్మాండమైన పబ్లిసిటీ జరిగింది. మరో సంజయ్ గాంధీ రాబోతున్నాడని. అధ్యక్షా, ఏదైనా కొత్త సినిమా వస్తుందంటే దాని గురించి టీవీలో బ్రహాండంగా పబ్లిసిటీ చేస్తారు. ఆ మధ్య ఒక సినిమా వచ్చింది జగన్ అని. ఆ సినిమాకు బ్రహ్మాండమైన పబ్లిసిటీ వచ్చింది. చూస్తే సినిమాలో ఏమీ లేదు. ఇట్లాంటి పబ్లిసిటీలు చాలా వస్తున్నాయి. కాని ఎందుకు మారిపోతున్నాయో అర్థం కావడం లేదు.పబ్లిసిటీ మాత్రం బ్రహ్మాండంగా వస్తుంది. ఎందుచేతంటే ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీస్ ఇప్పటికే పెరిగివున్నారు. ఇంకా ఈ ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీస్ పెరిగాయంటే ఈ రాష్ట్రం ఎక్కడికి పోతుందో, ఏవిధంగా అవుతుందో, ఏమై పోతుందో అన్న ఆందోళన ప్రజల్లో పెరిగిపోతుందేమోనన్నదే మా భయం తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఇప్పుడు ఫైనాన్సెస్ గురించి కొన్ని చెప్పాము. రోశయ్య గారి ఫోటో పేపర్లలో చాలా అందంగా పడింది. నెగటివ్‌గా కాదు. చాలా పాజిటివ్‌గా చెబుతున్నాను. రోశయ్య గారు అనుకున్నారో లేదో తెలియదు కాని ఆయన అనుకున్నట్లుగా రాశారు.

"రాజశేఖరా భారమేలరా"
"ఆర్థిక శాఖ పద్దు మరేదైనా సర్దుకుంటా"
"హామీల బరువు మోయలేనంటున్న రోశయ్య" అంటూ...

వారు చెప్పారని నేను అనడం లేదు. పేపర్లో వచ్చింది కాబట్టి చెబుతున్నాను. అందుచేత ఏ ఫైనాన్స్ మినిస్టర్‌కైనా బాధ వుంటుంది అధ్యక్షా లోపల. ఎందుకంటే ఇది ఎట్లా కూడగట్టాలని.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, నాకు రాజశేఖర రెడ్డి గారికి మధ్య ఎటువంటి అవగాహన వుంది అనేది వేరే విషయం. మీరు అనుభవం మీద ఆ మాట చెబుతున్నారంటే మీరు మీ ముఖ్యమంత్రితో బాధపడ్డారన్నమాట. అంటే చంద్రబాబు బాధితులేనా మీరు? అధ్యక్షా, రామకృష్ణుడు గారు వారి అనుభవంతో చెబుతున్నారు. అయితే నాకు ఇంకా అనుభవం రాలేదు. మా ఇద్దరి మధ్య వున్న అవగాహన మేరకు మేము పరస్పరం మాట్లాడుకునే వ్యవహారాలు చేస్తున్నాము. మీరు మాత్రం ఏ ఆర్థిక మంత్రికైనా ఈ బాధ తప్పదని అన్నారంటే వారు చంద్రబాబు బాధితులేనన్న మాట.అంటే చంద్రబాబుతో బాధలు పడ్డారన్నమాట.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఏ ఆర్థిక మంత్రికైనా ఈ బాధ వుంటుంది. అందుకే చెప్పాను. నేను వున్నప్పుడు అన్ని సెట్‌రైట్ చేసి చక్కగా తీసుకొచ్చాను.
మ.1.50

అధ్యక్షా, ఏ ఆర్థికమంత్రికైనా ఈ బాధ, వర్రీ ఉంటుంది. I have set the right fiscal prudence. కావాలంటే రోశయ్యగారు 2003-04 సంవత్సరానికి సంబంధించిన fiscal prudence parameters చూస్తే తెలుస్తుంది. మరొక విషయం ఏమంటే నాకంటే రోశయ్యగారు చాలా సీనియర్. నాకంటే ఆయనే ముందుగా ఫైనాన్స్ మినిస్టర్‌గా పనిచేశారు. అప్పుడప్పుడు నేను కలిసినప్పుడు ఆయన బాధపడుతూ చెబుతుంటే నేను కూడా బాధపడ్డాను. అధ్యక్షా, పేపర్లలో వస్తోన్న విషయాలు ఇట్లా పోతే బాగుండదు.

MR. SPEAKER: Please conclude.

SRI Y. RAMAKRISHNUDU: Once I was there in that Chair. So it is irksome position for me. I am quoting from Times of India. "Democracy has Mafia warfare. It is not a small paper, it is a national paper." Y.S. Rajasekhara Reddy became economic and political warfare in Cuddapah district. Elections would be cleared in his favour and his men would ensure monopoly in contracts." This is not my word. I am just reading it. ఇంకా గవర్నమెంట్ పరిస్థితి ఎట్లా ఉందంటే ఎక్కడ చూసినా ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్ పెరిగిపోతున్నారు. ఢిల్లీలో ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటి ఉన్నారు. ఇదేదో క్రొత్త సినారియో మొదలైంది. ఇక్కడ కూడా అదే పరిస్థితి వచ్చేది. ఇక్కడ స్టాప్ గ్యాప్ అనేది వచ్చింది. ఇక్కడ కూడా ఎప్పటికైనా వచ్చే పరిస్థితి ఉంది. కమిటీస్ విషయానికి వస్తే 12 కమిటీలు వేశారు. మాకు అభ్యంతరం లేదు. We will participate in the Committees and we will participate in all the committee. ఈ కమిటీస్‌గురించి మేము

భయపడమని మా లీడర్ అనేక సందర్భాలలో చెప్పారు. I do not want to expand that competent monitoring system that has been mentioned by the Chief Minister. రఘువీరారెడ్డిగారు వారి లీడర్ మీద పోటీగా 'పొలంబాట' అని పెట్టారు. రాజీవ్ బాట, పొలం బాట, రాజశేఖరరెడ్డి బాటలు వస్తున్నాయి. వీటన్నింటికీ డబ్బులు ఇచ్చే రోశయ్యగారు ఏ బాటలు పెట్టుకోలేదు. రోశయ్యగారిని మాకు వదిలేసి మీరు బాటలు పెట్టుకున్నారు. మీరు మాత్రమే బాటలు అంటే ఎట్లా? రోశయ్యగారిని కూడా కొద్దిగా కలుపుకోండి.

ప్రవేశపు పన్నును తీసివేయాలి. బడ్జెట్ స్పీచ్‌లో టాక్సెస్ పెంచబోతున్నట్లుగా ఫైనాన్స్ మినిష్టర్‌గారు చెప్పారు. లేకుంటే వీరికి ఆ రూ.3,175 కోట్లు రావు. వీరు పన్నులు పెంచబోతున్నారు. శర్మ కమిషన్ అన్నారు. ఆ కమిషన్‌గురించి రోశయ్యగారు బడ్జెట్ స్పీచ్‌లో మెన్షన్ చేశారు. టాక్స్ బేస్‌ను వైడెన్ చేసుకోవటం కోసమే శర్మ కమిషన్ పేరును తీసుకువచ్చారు. కమిషన్ రిపోర్ట్ వచ్చిన తరువాత పనులు పెంచబోతున్నారని ఈరోజు పేపర్లో వచ్చింది. ప్రవేశపన్నును తీసివేయాలి. ఎంట్రీ టాక్స్ పెట్టాలనేదానిపై ఒక సూచన కన్పిస్తోంది. టాక్సెస్ వేసి అధికంగా సంపాదించాలనే సూచనలు కూడా కన్పిస్తున్నాయి. వ్యాట్ ఇంట్రడ్యూస్ చేస్తారా, లేదా అనేది చెప్పమనండి. మరొకవైపు మార్కెట్ కమిటీస్‌పైన ఆదాయపు పన్ను వేస్తామని అంటున్నారు. మార్కెట్ కమిటీలు డెవలప్‌మెంట్ కోసం పెట్టుకున్న కమిటీలు. వాటిపై ఆదాయపు పన్ను వేస్తే డెవలప్‌మెంట్ కోసం ఖర్చుపెట్టే ఎమౌంట్ తగ్గిపోతుంది. దీనిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారితో టేకప్ చేయాలి. ఆదాయపు పన్ను వేయకుంటే మనకు వచ్చే ఆదాయం రాష్ట్రాభివృద్ధికి, రూరల్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చుచేయవచ్చు.

MR. SPEAKER: Please conclude and you can pass it on to me.

SRI Y. RAMAKRISHNUDU: I am concluding, sir. It is my treasury. Any way, I have lost my treasury. This is another treasury, which I have to keep it for the next five years. పేపర్లలో వచ్చిన వార్తలు చదువుతున్నాను. I am not blaming any one. ''పైరవీకారులతో రాజధాని కిటకిట'', ''ఇది ఉంచు, నన్ను మార్చు'', ''అడ్డు వచ్చినా అవసరమైన సవరణలు'', ''కార్పొరేషన్ కాదు కౌన్సిల్, ఎమ్.ఎల్.ఎ.ల దిగాలు''. కౌన్సిల్ తీర్మానం గురించి మేము చాలా స్పెసిఫిక్‌గా చెప్పాము. ఇక్కడ వారి పార్టీ ప్రవేశపెట్టింది కాబట్టి చెయ్యి ఎత్తారు. మంత్రిపదవులు తగ్గిపోయాయి, కాంపిటీషన్ పెరుగుతోందనే చర్చ అంతటా జరుగుతోంది. 'వై.ఎస్. మాటలకు అర్థాలే వేరులే''. కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వ్యవహారంపై రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. దీనిపై వారియొక్క స్పెసిఫిక్ పాలసి ఏమిటో చెప్పాలి. యూజర్ ఛార్జెస్ తీసివేశారు. మీ పాలసి అది. I can understand. యూజర్ ఛార్జెస్ స్థానే వేరే ఏమైనా పెట్టారా? ఏమైనా ఎలొకేట్ చేశారా? ఇప్పుడు హాస్పటల్స్ పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. పేదవాడికి వైద్యం అందటంలేదు. క్లీన్‌చేసే ఎంప్లాయీస్‌ను తీసివేడేశారు. చెప్పేది ఒకటి చేసేది మరొకటి. ''బదిలీల జాతర'' అనే పేరుతో ఒక ఆర్టికల్ వచ్చింది. నావద్ద ఉన్న సమాచారం అంతా పక్కాగా కావాలంటే మీకు పాస్ ఆన్ చేస్తాను. మీరు జాగ్రత్తగా చదువుకుని నాకు పాస్ ఆన్ చేయాలి. రాష్ట్రంలో ఈవిధమైన పరిస్థితి ఉంది. ఈనాడు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను అరికట్టలేకపోయారు. మారటోరియం విధించినా ఆల్టర్‌నేటివ్ క్రెడిట్ ఫెసిలిటీస్ చూపించలేదు. ఈవిధంగా రైతుల సమస్యలు చాలా ఉన్నాయి. ఇవన్నీ పరిశీలించవలసిన ప్రభుత్వం ఇప్పటివరకు మొదలుపెట్టే ప్రయత్నమే చేయలేదు. మొదలుపెట్టి పరిష్కరించాలి. ఆవిధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. హైదరాబాద్‌లో పరిస్థితి అంతా చాలా ఇబ్బందికరంగా ఉన్నది. అసెంబ్లీ పాస్‌లు ఎవరు ఇస్యూ చేస్తున్నారో తెలియదుగాని ఇక్కడనుండి బయటకు వెళ్లలేకపోతున్నాము. సిమెంట్‌తో వాల్

కట్టినట్లుగా ఉంది. ఇక్కడకు వారిని ఎవరు తెస్తున్నారో, ఏమో తెలియదుగాని అంతమంది వస్తున్నారు. అసెంబ్లీ, సెక్రటేరియట్, హోటల్స్ అన్నీ బిజీగా ఉన్నాయి. ఈనాడు కావలసిన బిజినెస్ అంతా పడిపోయింది. కొందరు పైరవీలు చేసుకుని బ్రతికేస్తున్నారు. ఇన్‌వెస్ట్‌మెంట్ అంతా పోతోంది. భవిష్యత్తులో ఎకానమీ దెబ్బతింటోంది. కూలి పనులు చేసుకుంటూ పెడ్డులలో బ్రతికే సుమారు 6 లక్షల మంది బయటకుపోతున్నారు. హైదరాబాద్‌కు మైగ్రేట్ అయి ఇక్కడ తలదాచుకుని పనిచేద్దామనుకునేవారికి పనులు లేవు. వారు మరలా ఎక్కడకు మైగ్రేట్ అవ్వాలో తెలియటంలేదు. వారిని హైదరాబాద్‌లో షెల్టర్‌లెస్ పీపులుగా చేయటం జరుగుతోంది. ఇటువంటి ప్రధానమైన సమస్యలపై ఆలోచన చేయాలి. ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు సంబంధించి రెండు పాయింట్ చెప్పదలచుకున్నాను.

మిష్టర్ స్పీకర్: మీరు ఎక్కువ సమయం తీసుకుంటే you will lose your time. Please conclude. Leave something to Devender Goud also.

SRI Y. RAMAKRISHNUDU: I am concluding Sir. ఇరిగేషన్‌కు సంబంధించి మా టైమ్‌లో ఖర్చుపెట్టింది, మీ టైమ్‌లో ఖర్చుపెట్టింది చెబుతాను. 1994-2003 మధ్యకాలంలో రూ.9,000 కోట్లు ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, అభివృద్ధి కోసం ఖర్చుపెట్టగా 1989-94 మధ్య కాలంలో రూ.2,400 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. వారి టైమ్‌లో ఎక్కువ ఖర్చుపెట్టారా? అప్పుడు ఇరిగేషన్‌ను ఎందుకు నెగ్లెక్ట్ చేశారు? ఈరోజు ఇరిగేషన్‌కు పెద్ద పీట వేస్తున్నామని అంటున్నారు. ఆయకట్టు విషయానికొస్తే 1989-94 మధ్యలో డెవలప్ చేయబడిన ఆయకట్టు 1.6 లక్షల ఎకరాలు. Bridged ayacut is nil. 1994-2003 మధ్యకాలంలో డెవలప్ చేయబడిన ఆయకట్టు 10 లక్షల ఎకరాలు. Bridged ayacut is 18 lakh acres. ఈ వాస్తవాలు నేను క్వోట్ చేసేవి కావు. ఇది 'ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ సెస్' కాపీ. దీనినిబట్టి గవర్నమెంట్ దీనిని ఏవిధంగా నెగ్లెక్ట్ చేసిందో తెలుస్తుంది. "The slow down in public investment in irrigation in the 70s might have resulted in the slow growth in canal areas in 80s. The trends in irrigation indicate the public investment in irrigation started declining and in private investment growing at accelerated growth in mid 70s. " ఈ పీరియడ్‌లో అధికారంలో ఎవరు ఉన్నారు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు ఇరిగేషన్‌ను ఎందుకు నెగ్లెక్ట్ చేశారు? ఈరోజు ఏదో చేస్తామని ఎందుకు అంటున్నారు?

మ.2.00

ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్‌కు మేమే ఎక్కువ ఎలోకేట్ చేశాం . I am going to the Plan. Plan విషయం కూడా చెబుతాను. మీరు టైమ్ ఇస్తే అంతా చెబుతాను. Except agriculture and irrigation allied sectors మిగతావన్నీ కూడా మైనస్ గ్రోత్‌లో వున్నాయి. కావాలంటే వివరాలు సెపరేట్‌గా పంపిస్తాను. We will sit together. మీరు ఎప్పుడూ అంటుంటారు కదా స్పీకర్‌గారి ఛేంబర్‌లో మాట్లాడుకుందామని, స్పీకర్‌గారిని టైమ్ ఇవ్వ మనండి, అక్కడ కూడా మాట్లాడుదాం .

అధ్యక్షా, ఇరిగేషన్ ఎలోకేషన్స్ చూద్దాం . This is very important, ఒక్కటే విషయం చెబుతాను. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ కు టోటల్‌గా రూ. 86749కోట్లు కావాలన్నారు. తెలుగుదేశం హయాంలోనే 34 ప్రాజెక్టులను మొదలు పెట్టాం, అది వారి రికార్డులోనే వుంది . ఇప్పటివరకు రూ. 10970 కోట్లు ఖర్చు పెట్టాం . అంటే what does it mean? All these Porjects have been started during TDP-

NCP period . మేము రూ. 10 వేల కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టాం . ఇంకా రూ. 46వేల కోట్లు కావాలి. వీళ్లు బడ్జెటులో ఎలోకేట్ చేసింది రూ. 4245కోట్లు . ఇంకా రాబోయే ఐదు సంవత్సరాలో ఎంత ఎమౌంట్ కావాలని అడుగుతున్నాను. ఆ ఎమౌంట్ ఎక్కడి నుంచి తీసుకొస్తారు, ఆ ఎమౌంట్ తీసుకోస్తే అది ఎంత అవుతుంది? రెండు సంవత్సరాలలో కొన్ని కంప్లీట్ చేస్తామని, ఐదు సంవత్సరాలలో కొన్ని పూర్తి చేస్తామని వీళ్లు చేసిన వాగ్దానాలు అమలు కావాలంటే ప్రతి సంవత్సరం రూ. 5వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్లు కావాలి. ఆ ఎమౌంటును ఎక్కడి నుంచి తెస్తారో చెప్పవలసిన అవసరం వుంది. Whether it is going to be practical or impractical, దాన్ని దృష్టిలో పెట్టుకుని forecast చేయవలసిన అవసరం వుంది. దీంట్లో అనేక సమస్యలున్నాయి. వాటిని పరిష్కారం చేసుకోవలసిన అవసరం వుంది. I am going into details. సంవత్సరానికి యావరేజ్ గా రూ. 10 వేల కోట్లు కావలసివుంటే మీరు కేవలం రూ. 4250 కోట్లు పెడితే ఈ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేస్తారు?

అధ్యక్షా, మా ప్రాజెక్టుల గురించి చెబుతాను . పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి మేమంతా రిక్వెస్ట్ చేస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాకు శాంక్షన్ ఇచ్చారు. రూ. 298 కోట్ల ప్రాజెక్టు అది. ఆ ప్రాజెక్టుకు మేము రూ. 7కోట్లు ఖర్చు పెట్టాం . ఈ సంవత్సరం రూ. 49కోట్లు ఇచ్చారు. మేమైతే ఫైనాన్సెస్‌ను బట్టి దీన్ని ఈ సంవత్సరంలో కంప్లీట్ చేయాలనుకుని టార్గెట్ పెట్టుకున్నాం . కాని వీళ్లు రెండు సంవత్సరాలలో దీన్ని పూర్తి చేస్తామంటున్నారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పి 2004–2005 లో రూ. 49 కోట్ల బడ్జెట్ పెడితే రాబోయే సంవత్సరానికి ఎంత పెట్ట వలసిన అవసరం వుంది? చెప్పాలని కోరుతున్నాను. పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు ఫర్‌దర్ రిక్వైర్‌మెంటు రూ. 240 కోట్లు కావాలి. రేపు వచ్చే సంవత్సరం కావలిన నిధులు కేటాయించి ఈ పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేస్తారా? చేసిన హామీ లను నెరవేరుస్తారా? మీరు అసెంబ్లీకి వాగ్దానం చేశారు . రూ. 240 కోట్లు వచ్చే సంవత్సరం కేటాయిస్తారా? లేదా? చెప్పాలని కోరుతున్నాను.

అలాగే పులిచింతల ప్రాజెక్టు గురించి చెప్పాలి . పోలవరం, ఇచ్ఛంపల్లి, ఎల్లంపల్లి, పులిచింతల వీట న్నింటికీ టోకెన్ గ్రాంట్స్ పెట్టారు. రోశయ్యగారు అంటున్నారు, వాటిని enhance చేస్తామని. ఆస్ట్రియాకు వెళుతున్నారు, ఇంకెక్కడికో వెళుతున్నారు, తెస్తున్నారు . అసలు ఈ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తి అవుతాయి? ఎప్పటికి fruitful అవుతాయి, ఎప్పటికి పూర్తి చేస్తారు? ఒకరోజు చూస్తే సి.ఎం . గారు ఆస్ట్రియా ప్రయాణం అంటారు, ఇంకొక రోజు ఆస్ట్రియాకు వెళ్లడం లేదని అంటున్నారు. వెళ్లకుంటే లోన్ ఎలా వస్తుంది? అసలు లోన్ తెస్తున్నారా, లేదా? ఇవన్నీ ప్రజలకు అనుమానాలున్నాయి. ఊరికే మాటలు చెబుతున్నారా? చేస్తారా? అనే అనుమానాలున్నాయి.

అధ్యక్షా, lastly, I am coming to Polavaram Project. ఈ ప్రాజెక్టు రూ. 9వేల కోట్ల పైన అవు తోంది. ఈ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి వారిచ్చిన డీటెయిల్స్ చూడండి. రూ. 1320 కోట్లు నిన్న ఏదో చేశారు. మాకు పోలవరం ప్రాజెక్టు రావాలి, దాంట్లో అనుమానం లేదు. రైట్ బ్రాంచ్ కెనాల్‌కు రూ. 1320 కోట్లు ఇస్తామన్నారు. ఇంకా రూ. 1200 కోట్లు లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు కావాలి. డ్యాము మొదలు పెట్టం, లెఫ్ట్ బ్రాంచ్ కెనాలు మొదలు పెట్టం, పవర్ ప్లాంట్ మొదలు పెట్టం, రైట్ బ్రాంచ్ కెనాల్ మొదలు పెట్టడానికి మాకు కొంత స్కోపు వుంది, ఆవిధంగా చేసి ఈలోపు క్లియరెన్స్ తీసుకొస్తామంటున్నారు. కాని అక్కడ గోదా వరి మీద హెడ్ స్లూయిస్ పెడతామన్నారు. హెడ్ స్లూయిస్ పెట్టి మొత్తం వాటర్‌ను డ్రెయినవుట్ చేసే

ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ సెంట్రల్ డెల్టా ఏమి కావాలి, ఈస్ట్రన్ డెల్టా ఏమి కావాలి, వెస్ట్రన్ డెల్టా ఏమి కావాలి, గోదావరి డెల్టా ఏమి కావాలి? yes, పోలవరం ప్రాజెక్టు as it is గా కట్టాలి, that is our demand. రూ. 9వేల కోట్లు తెస్తామన్నారు కదా, తెచ్చి కట్టండి, పీసెస్‌గా కడతామంటే ఎలా? ఈరోజు కృష్ణా డెల్టాలో agitation జరుగుతోంది కాబట్టి వాళ్ల మీద నీళ్లు చల్లడానికి గోదావరి వాటర్ తెస్తామంటున్నారు. అది వెళ్లేది, చచ్చేది లేదు, అది తర్వాతి విషయం . ఇప్పుడు పరిస్థితి ఏమిటి? ఈ మూడు డెల్టాలలో ఎదురు చూడవల సిన పరిస్థితి వుంది. అటుంటి సమస్యలున్నపుడు ఎందుకు హర్రీబరీగా నిర్ణయాలు తీసుకుంటున్నారు? First you get clearance, తర్వాత ఫైనాన్షియల్ టైఅప్ చేసుకోండి. ఈ పోలవరం ప్రాజెక్టుకు రూ. 9వేల కోట్లకు గాను ఒక్కొక్క సంవత్సరం రూ. 3వేల కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేయండి, we will appreciate. మేమందరమూ మంచి సన్మానం చేస్తాం మీకు. That is not the point. ఈస్ట్రన్, వెస్ట్రన్, సెంట్రల్ డెల్టాలన్ని కూడా స్మాష్ అయ్యే పరిస్థితుల్లో వాటర్ తీసుకెళ్లి అక్కడ పెడతాం, డ్యాము కట్టం, పోల వరం కట్టం, ఏమీ కట్టం, ఒట్టి కెనాల్ కట్టి , హెడ్ స్లూయిస్ పెట్టి తీసుకెళతామనే పద్ధతిలో మాట్లాడితే, who will listen to your promises, who will appreciate this type of activities ? Who will listen this type of promises if they are going in that way . So, be cautious. Sources ను మోబ లైజ్ చేయండి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి క్లియరెన్సెస్ తీసుకరండి. ఇప్పటివరకు ఒక్క ప్రాజె క్టుకు కూడా క్లియరెన్స్ రాలేదు. అక్కడ వీళ్లే, ఇక్కడ వీళ్లే, తెచ్చుకోవడానికి అవకాశం వుంది. కర్ణాటకలో కూడా వీళ్లే . ఎక్కడి నుంచి కావాలంటే అక్కడి నుంచి తెచ్చుకోవచ్చు . ఇవేమీ మాట్లాడరు, కేవలం కంటి తుడుపు చర్యగా ఎనౌన్స్ చేసి వెళ్లిపోదామనే పద్ధతి మంచిది కాదు. ఇటువంటి వాటికి స్వస్తి చెప్పి, రియల్‌గా, ప్రాక్టికల్‌గా కార్యక్రమాలను చేసి రైతులు, రాష్ట్ర ప్రజల మెప్పును పొందాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, రోశయ్యగారిని రెండు, మూడు విషయాలు డిమాండ్ చేస్తున్నాను, చెప్పాలని కోరుతున్నాను. First quarter లో Tax revenue ఎలా వుంది? Second quarter already start అయింది, ట్రెండ్ ఎలా వుంది? స్టేట్ ట్యాక్స్ రెవెన్యూ మీద వైట్ పేపర్ పెడతారా? Fiscal parameters మీద వైట్ పేపర్ పెడతారా? పెట్టాలని అడుగుతున్నాం . Fiscal responsibility Bill ఒకటి వుంది, Fiscal responsibility Bill వస్తే తప్ప Fiscal parameters లో discipline రాదు. మేము వున్నపుడే దాన్ని తయారు చేసి పెట్టాం . State Legislature కు సంబంధించి Subject Committees ను ఏర్పాటు చేసే విషయం ఒకటి వుంది, తమరికే క్రెడిట్ వస్తుంది, Subject Committees ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే మెంబర్సందరూ పార్టి సిపేట్ చేసే అవకాశం ఇక్కడ లేదు, బడ్జెటు మీద, డిమాండ్స్ మీద అందరూ మాట్లాడే పరిస్థితి కూడా లేదు, డిమాండ్స్ గిలిటన్ అవుతున్నాయి. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి Subject Committees వేస్తే ఇక్కడ వుండే మెంబర్సందరికీ డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం వుంటుంది. అలాగే Legislature కు గవర్న మెంట్ వుండే accountability కూడా పెరుగుతుంది. అది ఎప్పుడు చేస్తారో Legislative Affairs Minister గారు చెప్పాలని కోరుతున్నాను.

అలాగే వ్యాట్ కు సంబంధించి అది ఒకరోజు వస్తుందంటారు, మరొక రోజు రాదంటారు. ఎలక్షన్ టైములో వాళ్లే అపోజ్ చేశారు. వ్యాట్ వస్తే కొంతవరకు రెవెన్యూ రావడానికి అవకాశం వుంటుంది. అయితే are you giving compenstion to the initial losses? or not. రెండవది – సర్వీసు ట్యాక్స్ మీద మీ అభిప్రాయం ఏమిటి? సెంట్రల్ సేల్స్ ట్యాక్స్‌ను ఎబాలిష్ చేయమని అడిగాం ఆరోజు . మీరు అబాలిష్ చేయ మని అడుగుతున్నారా? వ్యాట్‌ను ఇంప్లిమెంట్ చేసే ముందు ఈ మూడింటిని చేస్తేనే వ్యాట్‌కు ప్రాధాన్యత

పెరిగి స్టేట్‌కు లాభం జరుగుతుంది. వ్యాట్ అమలైనప్పటికీ ఈ మూడు జరగక పోతే స్టేట్ రెవెన్యూస్ ఫర్‌దర్‌గా దెబ్బతినే పరిస్థితి వుంది. దీని మీద మీ అభిప్రాయం ఏమిట? వీటన్నింటి గురించి చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తూ ఇంత సమయం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడు గారిని అభినందిస్తున్నాను. వారు రెండు గంటల పది నిముషాలు మాట్లాడారు. వారు మాట్లాడిన ఖర్చు దాదాపు రూ. 9లక్షలు . ఇది నేను మాట్లాడిన భాష కాదు, వాళ్లు ఇంతకు ముందు మాట్లాడిన భాషే. నేను అక్కడ ఛేంబర్‌లో జూనియర్ డాక్టర్స్ విషయం మాట్లాడుతున్నపుడు కూడా వారి ప్రసంగాన్ని విన్నా ను, ఏదైనా చెబుతారనుకున్నాను. ఒక్కటి కూడా కొత్తది లేదు. ఒక్క సలహా లేదు, ఒక్క సూచన లేదు. ఏదైనా అక్కడడక్కడ మాట్లాడింటే మా మధ్యలో రగడ పెట్టడానికి కొంచెం ప్రయత్నం చేశారు. అంతకు మించి ఏమీ లేదు. కాగ్ రిపోర్టు ఇక్కడ వుంది, కాగ్ రిపోర్టులో వున్న ఒకటి, రెండు విషయాల గురించి మాట్లాడతారేమోనని అనుకున్నాను.

మ.2.10

The Central subsidy of Rs. 63.39 crores meant for execution of Pradhana Manthri Gramodaya Yojana Scheme was shown utilised by converting the houses already constructed under State's sponsored RPHS. దాని గురించి ఎందుకు మాట్లాడలేదు. ఎక్కువగా చెప్పను. కాగ్ వాళ్లు పదలిపెట్టారా? The Commissioner and Director of Collegiate Education sanctioned BCA Course in 27 Government Degree Colleges without ascertaining its demand. The Course was however not started in any College for want of candidates running the expenditure of Rs. 2.33 crores on purchase of computer equipment, accessories and books unfruitful. ఈ విధంగా పరిపాలన చేసింది వారు. ఈ విధంగా మాట్లాడడం సరైంది కాదు. పొలం బాట అన్నారు. మీరు వ్యవసాయ శాఖను ఏవిధంగా చేశారంటే కేవలం టెలీ కాన్ఫరెన్సులకు, వీడియో కాన్ఫరెన్సులకు గదులలో బంధించారు. వ్యవసాయ శాఖాధికారులను పొలంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానిని తప్పు పడుతున్నారు. మీరు అందరూ తొమ్మిది సంవత్సరాలు ప్రపంచబ్యాంకు చక్రంలో ,వీడియో కాన్ఫరెన్స్ చక్రంలో ఇరుక్కుపోయారు. మా ముఖ్యమంత్రిగారు పొలలకు వెళుతున్నారు. Can you find fault with it? It is our priority. ఆఫ్టియాకు వెళ్లడాన్ని, పోకపోవడాన్ని కూడా తప్పు పడుతున్నారు. మా ప్రియారిటీస్ మాకున్నాయి. తొమ్మిది సంవత్సరాలు చేసిన ఫెయిల్యూర్స్‌ను ఒక్క మాటలో పశ్చాత్తాపం వ్యక్తం చేస్తారని అనుకున్నాను. I regret.

SRI NADENDLA MANOHAR: Sir, firstly, I want to thank you and our leader for giving me this wonderful opportunity. But, after waiting here for two hours listening to the speech of Mr. Y. Ramakrishnudu I feel like a student of X Class giving his Viva examination how best and how much are the financial implications he has shown. పెద్దలు గౌరవనీయులు ఆర్థికశాఖామాత్యులు రోశయ్యగారు ప్రవేశ పెట్టిన ద్రవ్య వినియోగ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ప్రభుత్వం వివిధ రంగాలకు జరిపిన కేటాయింపులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి దోహద పడతాయని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. ఈ ప్రభుత్వానికి దూరదృష్టి, పారద ర్శకత ఉన్నాయని చెప్పడానికి ఏమాత్రం సందేహించడం లేదు. అందువల్ల సగటు మానవునికి ఉపయోగపడే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గ్రామీణ ఆర్థిక విధానానికి గత ప్రభుత్వం ఎనలేని నష్టం చేసింది. దానిని సరిదిద్ది చక్కవరిచి రైతులు, రైతు కూలీల శ్రేయస్సు

కొరకు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు నాయకత్వం ఈ బడ్జెట్ రూపు రేఖలు దిద్దుకుంటుంది. ఏ బడ్జెట్ ప్రాతిపదికలకు అయినా ప్రాధాన్యాలుంటాయి. వ్యవసాయానికి , గ్రామాలకు, గ్రామ ప్రజానీకానికి ప్రాధాన్యత ఇచ్చింది. గత ప్రభుత్వ పరిపాలన లోపాల వల్ల మన రాష్ట్రంలో ఆ కార్యక్రమాలకు ఎమర్జెన్సీ నెలకొంది. దీనికి గత తొమ్మిది సంవత్సరాలుగా రైతులను, రైతు కూలీలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గత ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం జరిగింది. The citizens of Andhra Pradesh have paid a very heavy price for a vision that was unfortunately turned into a very poor illusion. విజన్ 2020 అన్నారు. ఆ డాక్యుమెంటులో గత ప్రభుత్వం చెప్పింది, మన రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న 80 శాతం జనాభాను 2020లో 40 శాతానికి తగ్గించాలన్నారు. ఈ సేమ్ విజన్ 2020 It was a blue-print for mass starvation. ఈ రోజు విజన్ 2020 డాక్యుమెంట్ కేవలం ప్రభుత్వం పద్ద 40 పర్కింగ్ డేస్ అయిన కొద్ది రోజులకే క్రిటిసైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నారు. పదే పదే స్వర్ణాంధ్రప్రదేశ్ అని మభ్య పెట్టి లక్షలాది మంది రైతులను, రైతు కూలీలను వలస పంపించిన ఘనత గత ప్రభుత్వానికి దక్కింది. గత ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వక, టెక్నాలజీ, పబ్లిసిటీ మోజులో పడి ఈ రాష్ట్రాన్ని ప్రజల యొక్క ఆశయాలకు విరుద్ధంగా పరిపాలించారు. వ్యవసాయం అవసరం లేదని, దండగని అన్నారు. గ్రాస్ డొమెస్టిక్ప్రొడక్షన్ జిఎస్డిపి ఆధారంగా చేసుకొని దేశ ఆర్థిక స్థోమత లెక్క కడతారు. The main ingredient is agriculture. In our State the substantial subscription of GDP comes from agricultural products. I wish to give some figures. 2001-02లో స్టేట్ జిఎస్డిపి was 4.67 and all India GDP was 5.78. 2002-03లో our State GDP all India was 3.98. 2003-04లో స్టేట్ జిఎస్డిపి 7.08 ఆల్ ఇండియా జిఎస్డిపి 8.05. ఈ 9 సంవత్సరాల ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేస్తారని అన్నారు. I will give you one example. In 1980s Andhra Pradesh was number 4 in terms of GSDP growth in the country. In 1990s it slipped into 8th position. There was shortfall of 100% in terms of our GSDP growth. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా వ్యవసాయానికి ప్రాధాన్యతను కల్పించింది. 2004-05 సంవత్సరంలో వ్యవసాయానికి రు.933 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ఇది గత ప్రభుత్వం చేపట్టిన బడ్జెట్తో పోలిస్తే చాల ఎక్కువ కేటాయించాము. వారు రు.655కోట్లు మాత్రమే కెటాయించారు. This year there is an increase of 43% in the allocation for the agriculture sector. Paradise shift towards agriculture and rural development. రీసెంట్గా మూడు రోజుల క్రితం మన ముఖ్యమంత్రిగారు నేషనల్ డెయిరి డెవలప్మెంట్ వారితో మాట్లాడి అదనంగా రు.315 కోట్లు ఇన్వెస్టిమెంట్ను మన రాష్ట్రానికి తేబోతున్నారు. కాని ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టిని వ్యవసాయంపై కేంద్రీకరించి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్గారికి మన రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తేగలిగారు. మన రాష్ట్రంలో అత్యధిక ప్రజానీకం కార్మికులు , రైతులు, రైతు కూలీల మీద ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. After all, agriculture is the backbone of our country. అలాంటి ముఖ్యమైన వ్యవసాయ రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనికి అనుగుణంగా మన ముఖ్యమంత్రిగారు అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ స్థాపించారు. ఇందాక రామకృష్ణుడు గారు Where are your actions? Where are your words? అన్నారు. But, this, itself, shows our sincerity, our translation of words, our commitment to our manifesto that we are translating our words into actions. Our Government is very keen on improving the most vital sector of GSDP, which is agriculture without any hike, publicity and wasteful expenditure. Today, even the suited and booted people of our society have recognized the importance of agriculture and have agreed with our Government policies and that a healing touch is required for the farmers.

మ.2.20

ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఆహార ధాన్యాలను ఇస్తున్న అన్నదాతలు మన ఆంధ్ర రాష్ట్రములో వున్నారు. వారి సంక్షేమాన్ని గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. తత్ఫలితంగా భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వేల సంఖ్యలో మన అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రైతుల ఆత్మహత్యలు కేవలం కొత్త ప్రభుత్వంలో పెరిగిందని కొంతమంది సభ్యులు ఈ సెషన్‌లో అనడం చాలా దురదృష్టకరం. గత తొమ్మిది సంవత్సరాల నుండి వారిని ప్రభుత్వం విస్మరించి ఏ మాత్రం ఆదుకోనందు వలననే ఎంతో దుంఖముతో, గతి లేక వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. స్పీకర్ సర్, ఎంతో గర్వంగా బతికే రైతాంగం సడెన్‌గా ప్రభుత్వం మారినందుకు ఆత్మహత్యలు చేసుకోవడం లేదు. గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుండి చేపట్టిన రైతు ప్రజా వ్యతిరేక కార్యక్రమాల వలన మన సమాజంలో వారు ఈ రోజున బతకలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సిగ్గు చేటు. ఆర్థిక సహాయం కోసమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇది ఎంత అన్యాయం. రైతులకు 2001-02లో కూడా కాంపెన్సేషన్ విత్‌డ్రా చేశారు. అయినా కాని రైతులు అప్పుడు ఆత్మహత్యలు చేసుకోలేదా? రైతుల ఆత్మహత్యల గురించి మా ప్రభుత్వం శత విధాలుగా ప్రయత్నిస్తున్న సందర్భంలో ప్రతిపక్ష నాయకులు పదే పదే ఈ సమస్యకు మా ప్రభుత్వం స్పందించడం లేదని అనడం భావ్యం కాదు. ప్రభుత్వం రాగానే రైతులకు ఉచిత విద్యుత్, గతంలో వున్న 1200 కోట్ల విద్యుత్ బకాయిలు మాఫీ చేయడం జరిగింది. ఇవి షార్ట్ టర్మ్ మెజర్స్‌తో బాటు లాంగ్ టర్మ్ మెజర్స్ చూస్తే We have improved the income levels and purchasing power among the rural poor. With a view to help the affected families not only we have set up help-lines in all the districts but we are monitoring those help-lines. We are also trying to provide rural employment on a large-scale like never before. Our Government is very transparent and sincere. ఎన్నడూ కూడా సూసైడ్స్ గురించి గాని, ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు గాని దాచలేదు. ప్రతిరోజూ Anybody can check the figures and they can always compare. అధ్యక్షా, ఇటువంటి major calamity అయినప్పుడు an important support system like the Panchayathi Raj system has been completely demolished by the previous Government. Then Andhra Pradesh State was the biggest violator of the 73rd Amendment to the Constitution. It has the dubious honour of completely neglecting the elected representatives. Andhra Pradesh was being run by the infamous Chief Executive Officer, the World Bank, I.M.F and thousands of expensive consultants based on the advice of consulting firm from the USA called Mecancy. ఒక విధంగా చూస్తే it was the return of the East India Company. బ్రిటీష్ వాళ్లు ఎంతో మంచిగా పరిపాలించారు. వాళ్లు కూడా ఖచ్చితంగా పంచాయితీ రాజ్ సిస్టం యొక్క ప్రాధాన్యతను గుర్తించి లోకల్ బాడీస్‌కి చాలా పవర్ ఇచ్చారు. రాను,రాను గ్రామ పంచాయితీని, సర్పంచ్‌ను కంప్లీట్‌గా ఇగ్నోర్ చేశారు. The local democracy has died and sadly then, the Panchayathi Raj has become percentage raj during their rule. Our Government has decided to once again bring the focus back on the Panchayathi Raj. We want to give msore powers to local bodies. This has been some thing which was envisaged by our late leader Sri Rajiv Gandhi. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట ఇందుకు ఒక నిదర్సనమని మీకు మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు రామకృష్ణుడు గారు రాజీవ్ పల్లెబాటను జన్మభూమి ప్రోగ్రాంతో కంపేర్ చేశారు. జన్మభూమి ప్రోగ్రాంతో కంపేర్ చేస్తూ రాజీవ్ పల్లెబాటలో ఏమి జరుగుతుందో కూడా తెలియజేయడం లేదని అన్నారు. కేవలం హెలికాప్టర్ టూర్స్ పెట్టుకొని జన్మభూమిలో ప్రతి ఒక్కరికి బ్లూ టోపీలు పంచలేదా? అక్కడ వున్న అధికారులను నిలదీస్తూ it is not a programme being well run. రాజీవ్ పల్లెబాటలో పల్లెలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అక్కడకు వెళ్లినపుడు రిప్రజెంటేషన్స్ తీసుకొని మూడు రోజుల లోపల వాటికి ఒక స్పష్టమైన హామీలు గాని, రిప్లయ్‌లు గాని ఇవ్వడం జరుగుతుంది. అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో ఒక మల్టీబ్రాండ్ అప్రోచ్

కనబడుతుంది. ఏ రంగాన్ని కూడా విస్మరించలేదు. ముఖ్యంగా పరిశ్రమలు, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ సర్వీసెస్ కూడా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంలో మన రాష్ట్ర ఇండస్ట్రియల్ గ్రోత్ గురించి చెప్పదలచుకున్నాను. గత సంవత్సరం కేంద్ర ఇండస్ట్రియల్ గ్రోత్ 6.6 శాతం అయితే మన రాష్ట్రంలో కేవలం 4.4 శాతం ఇండస్ట్రియల్ గ్రోత్ మనం తేగలిగాము. అలాగే ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ చూస్తే ఇతర దక్షిణాది రాష్ట్రాల కన్నా మనం చాలా వెనుకబడిపోయాము. There has been a significant decline in the rank of industry for Andhra Pradesh in 1990s. It slipped from number 5th position to 9th position. In the case of service sector it slipped from number 2 position to number 12th position. There was no industrial development. It was only individual development. The employment growth rate during 1983-84 was 2.4% per annum. This has declined to a shocking figure of 0.29% during 1994-2000. Skilled workers lost their jobs. Public Sector Units were closed down. Co-operative Sugar Factory Units were sold out. Spinning Mills were shut down. This was the state of our industrial growth. With regard to the amount spent by Andhra Pradesh on repayment of public debt - I would like to remind the august House once again that the previous Government had borrowed loans to the extent of Rs. 54,000 crores. In 1990-91 Andhra Pradesh was paying only 20% of revenue to service the public debt. By the time we reached the year 2001 we were paying 71% of our revenue to service the repayment of public debt. Revenue generating projects were completely ignored. There was a widening gap between the assets and the liabilities. ఫారిన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ చూస్తే పదే పదే పార్టనర్ షిప్స్ సమ్మిట్స్ అన్నారు. ఇతర దేశాలకు ఎంతోమంది ఆఫీసర్స్ మరియు ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా తిరిగి రావడం జరిగింది. Andhra Pradesh got only 4.6% of Foreign Direct Investment in the year 2001-02. If you compare this with other States including Maharastra, Delhi, Tamil Nadu, Karnataka and Gujarat you find that they got 52% of F.D.I that came into this country. The growth of per capita income was the lowest among all Southern States. ఇక్కడ సి.ఈ.ఓ., సైబరాబాద్ అంటే చంద్రబాబు నాయుడు గారు చాలా సంతోషపడే వారు. All magazines used to say that he was the Chief Executive Officer. సైబరాబాద్ లిటరసీ రేటు చూస్తే ఏడవ స్థానంలో వున్నాము. బీహార్ లాంటి రాష్ట్రంలో వున్న పాట్నా, రాంచీ టౌన్స్ కూడా మనకంటె ముందంజలో వున్నాయి. This is a big blot on our economy and our State. One thing that Andhra Pradesh has always remained on top among all the Southern States is the highest amount of loans borrowed. There was a total collapse of industrial sector. ఇండస్ట్రియల్ గ్రోత్‌కి అవకాశం కల్పించే విధంగా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చే విధంగా చిన్న మరియు మధ్య తరగతి పరిశ్రమలకు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ముఖ్యంగా అందులో చేనేత రంగానికి మన ప్రభుత్వం ఒక మంచి ప్యాకేజీ రూపొందించబోతుంది. దీని వలన నిరుద్యోగ యువకులకు మరియు కొత్త పారిశ్రామిక వేత్తలకు ఒక మంచి అవకాశం కల్పించబోతుంది. ఇందుకు రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ఒక సందర్భములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్స్ కూడా చెయ్యలేదని అన్నారు. I wish to remind the Hon'ble Members of this House that it was during the Congress rule that we got projects like BHEL, ECIL and all the defence projects like DRDL, DMRL, RCI and NFC established in Hyderabad and the surrounding areas of Hyderabad.

మ.2.30

అధ్యక్షా, ఈమధ్యనే మన రాష్ట్రపతి గారు ఈ శాసనసభలో మనందరినీ వారి భావాలతో ఉత్తేజపరిచారు. President, Kalam is a living legend. He is also a nuclear physicist. When he had identified the agriculture as a number one mission, why could not the previous Government did not give importance to this sector since Sri N. Chandrababu Naidu has come from rural background. మన గౌరవనీయులైన రాష్ట్రపతి గారు మనకు ఒక మంచి టెన్ పాయింట్

మిషన్‌ని ఐడెంటిఫై చేసి మన సభకు గుర్తు చేశారు. Accordingly, మన రాష్ట్రప్రభుత్వం వ్యవసాయం తోబాటు సేద్యపు నీటి సదుపాయాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక మంచి కార్యక్రమాన్ని చేపడుతోంది. దాదాపు 26 సేద్యపు నీటి ప్రాజెక్టులను నిర్ణీత అయిదేళ్లలో పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉంది. In this endeavor, we are very proudly supporting this Government as it is creating assets for the State. This Government is not mis-utilising the money borrowing from various financial institutions. మా ప్రభుత్వం తెచ్చిన అప్పులను దుర్వినియోగం చెయ్యమని, సద్వినియోగం చేస్తామని ఖచ్చితంగా చెబుతున్నాము. Please, do not forget the fact that the previous Government had borrowed debts to a tune of Rs. 54,000 crores, out of which only 8% of the amount was spent on irrigation. ఈనాడు నీటి రంగాలు బ్రహ్మాండంగా కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం వాటర్ మేనేజ్‌మెంట్ సరిగ్గా చేయలేని కారణంగా ఈరోజు గ్రామ ప్రజానీకం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. గత ప్రభుత్వం నీరు - మీరు అనే కార్యక్రమం పెట్టారు. అది కాస్త వారు - వీరు అయ్యింది. నీరు-మీరు కార్యక్రమానికి 1640 కోట్లు ఖర్చు పెట్టారు. Where is the infrastructure today? ఒకసారి చూపించమనండి. ఈరోజు వాటర్ ప్రోగ్రామ్స్ కాని చెక్ డామ్స్ కాని ఎక్కడైనా ఉపయోగిస్తున్నారా అని రైతాంగాన్ని అడిగి తెలుసుకుందాం. ఒక బాధ్యతతో వ్యవహరించవలసిన ప్రతిపక్ష పార్టీ ఈరోజు నీటి సమస్య గురించి ప్రాంతానికో మాట చెబుతున్నారు. ఒక ప్రాంతంలో ఒక మాట, ఇంకొక ప్రాంతంలో ఇంకో మాట చెబుతున్నారు.

(అంతరాయం)

వినండి, వినండి. పేపర్ కటింగ్స్ కూడా చూపిస్తాను. ఉన్న నీటి వసరులను సక్రమంగా వినియోగించుకునే పద్ధతి అవలంభించినట్లయితే ఈరోజు మన రైతాంగం ఇన్ని అవస్థలకు గురయ్యే వారు కాదు. బలహీన వర్గాల గృహ నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో 775.81 కోట్లను ఈ ప్రభుత్వం కేటాయించింది. గత ప్రభుత్వం ప్రీవియస్ బడ్జెట్‌లో 535 కోట్లు కేటాయించారు. There is an increase of 45 percent for Rural and Poorer Sections Housing. గూడు కల్పించడం ఎంతైనా అవసరమని మా ప్రభుత్వం ఈ సంవత్సరం ఆరు లక్షల ఇళ్లు నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. ఈ ధ్యాచ్డ్ హౌసెస్ తరచుగా అగ్నిప్రమాదాలకు గురవుతుంటాయి. ఈ మధ్య కాలంలో నా తెనాలి నియోజక వర్గంలో ఒకటే కాలనీలో ఉండే 165 ఇళ్లు మరియు అందులో నివసించే 45 కుటుంబాలు తీవ్ర స్థాయిలో నష్టపోయారు, ఇద్దరు ప్రాణాలు కూడా కోల్పోయారు. మన ముఖ్యమంత్రి గారు మానవతా ధృక్పదంతో నేను అడగగానే ఈ హౌసింగ్ స్కీమ్ క్రింద 165 పక్కా గృహాలకు ఇమ్మీడియేట్‌గా అనుమతినిచ్చారు. ఈ సహాయం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. It is not out of context. ఈరోజు కాగ్ రిపోర్ట్‌లో I wish to draw the attention of the House that the 11th Financial Commission has granted 11.78 crores for new fire station. కాని ఇందాక రఘువీరా రెడ్డి గారు చెప్పినట్లు గత ప్రభుత్వానికి వాళ్లు చివాట్లు పెట్టారు. ఏమనంటే, ఈ డబ్బును దేనికి ఉపయోగించారంటే they did not buy new fire engines but only to maintain the old one. However, the previous government has purchased new luxury cars. ఇది వాళ్లు చేసింది. 2002-2003 కాగ్ రిపోర్ట్‌లో the response time for fire accidents was shown as 3 to 10 times than the prescribed limits. In the same report, it was mentioned that the Eleventh Finance Commission has recommended a mid term objective for the State to endeavour to keep interest rate ratio at 18%. It was however observed that the interest payments were more than the revenue receipts which are mentioned in the report. 18 కాదు 19 కాదు they went as high as 23%. ఇంకొక పర్టిక్యులర్

ఇర్యాలో నాన్ యుటిలైజేషన్ అఫ్ ఫండ్స్ during maintenance of Irrigation and Command Area Development గురించి వాళ్లకు చాలా ఖచ్చితంగా చివాట్లు పెట్టడం జరిగింది. ప్రతిసారి, ఏ ప్రాజెక్టు తీసుకున్నా కూడా they have been showing an increase in the estimated cost including the irrigation more than 500 crores. అధ్యక్షా, గత ప్రభుత్వం ప్రతిసారి ఫైనాన్షియల్ డిసిప్లైన్ చూపించకుండా they have always misused the ways and means. ఇందాక రామకృష్ణుడు గారు over-draft has become a way of public life అన్నారు. కాని, nobody uses the over-draft more than 50% in a year. There was no financial discipline. చరిత్రలోనే ఒక అధ్యాయాన్ని ఆనాటి ముఖ్యమంత్రి గారు సృష్టించారు. ముందస్తు ఎన్నికలను పెట్టుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో అయిదు సంవత్సరాలకు ఎన్నుకోబడిన మన శాసనసభను గడపు అవ్వకముందే రద్దు చేశారు. తాను మునగడమే కాకుండా కేంద్రప్రభుత్వాన్ని కూడా ముంచారు.

(అంతరాయం)

వారు ఉన్నా లేకపోయినా మేము మాత్రం ఖచ్చితంగా ఉండేవాళ్లం. అంతేగాక, బడ్జెట్‌ను పక్కదారిరో తీసుకురావడానికి ఎన్నో విధాలుగా రాజ్యంగ విరుద్ధమైన పద్ధతుల ద్వారా ప్రయత్నం చేశారు. Budget is the prerogative of this august House. It is the absolute function of the Legislative. దీనిని పక్కదారిన పెట్టి అన్‌కాన్స్‌టిట్యూషనల్ మెథడ్స్‌తో ఓటానకౌంట్ బడ్జెట్‌ని చివరికి ఒక ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్ గారి చేత పాస్ చేయించారు. ఈ కేర్ టేకర్ గవర్నమెంట్ ఎన్నో ఇల్లీగల్ ఆర్డర్స్ పాస్ చేశారు. అందులో ప్రప్రధమైనది ఇది. అసలు ఒక విధంగా చెప్పాలంటే, ఈ అప్రాప్రియేషన్ బిల్లును యునానిమస్‌గా పాస్ చేస్తే బాగుంటుంది. దీనిలో ఏ మాత్రం division of opinion కావలసిన అవసరం లేదు. దీనికి కారణం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటీరెమ్ బడ్జెటును ఆధారం చేసుకొని అందులో పొందుపరచిన వాటిని తీసివేయకుండా, ప్రజానీకం మాకిచ్చిన మ్యాన్‌డేట్‌ని ఆధారం చేసుకొని ప్రయారిటీస్ నిర్ణయించుకున్నాం. కావున ఈ ద్రవ్య వినియోగ బిల్లును బేదాభిప్రాయం లేకుండా ఏకగ్రీవంగా ఆమోదిస్తే వారికి ప్రజలలో గౌరవం పెరుగుతుందని భావిస్తున్నాను.

మ. 2.40

('' రిప్లయ్ చెబుతున్నారా'' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

వారు రెండు గంటలు మాట్లాడిన తరువాత, ఇది చాలా తక్కువ. ఇంకా వినవలసినవి చాలా ఉన్నాయి. ఆర్టికల్ 203 ఆఫ్ కాన్‌స్టిట్యూషన్‌ని ఎట్లా మిస్‌యూజ్ చేశారు అనేది చెప్పాలి. I wish to highlight before this august House. Estimates related to the expenditure are required to be submitted to the Legislature and as per the Article 204 of the Constitution of India, the Legislative Assembly has to pass the Appropriation Bill so as to get permission to draw the money from the Consolidated Fund. In fact, the previous Government has illegally and unconstitutionally drawn the money and incurred by means of passing an Ordinance. Now they have to respect and regard the Hon'ble Minister for Finance & Legislative Affairs for having been replaced that Ordinance with the Appropriation Bill. I wish to conclude my speech by once again reminding this august House that despite such a financially tightened up situation, this Government is going ahead with the implementation of its manifesto. మన ఆర్థిక మంత్రిగారు చాలా డెలికేట్ అండ్ బ్యాలెన్స్‌గా ఉంచుకుని మంచి బడ్జెట్‌ను ప్రతిపాదించారు. దీనికి సభ్యులందరి సహకారం చాలా అవసరం. ఖచ్చితంగా ఈ

అప్రాప్రియేషన్‌ను యునానిమస్‌గా రెజల్యూషన్ ద్వారాప్రపోజ్ చేసే పద్ధతి చెయ్యాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, రామకృష్ణుడు గారు ఉన్న కాడికి ఆర్థిక పరమైన అంశాలన్నీ హెచ్చులు, తగ్గులు, వేస్టేజ్‌లు, మిగలడం, వీరు చెయ్యవలసింది, చెయ్యబోతున్నది, వారు చేసింది అన్నీ చెప్పారు. కానీ కొన్ని పద్ధతులు మరచిపోయారు. తెలుగు దేశం వారు పరిపాలన చేసి ఇటు వచ్చారు. కాంగ్రెస్ పరిపాలన చేస్తున్నది. కాబట్టి మా మీద చెప్పవలసిన బాధ్యత ఉంది. వీరివయినా, వారివయినా చెప్పాలి. వారేమంటున్నారు, ప్రతిదీ కూడా రాజ్యాంగపరంగా ఖర్చు చేశాము, వీరు మాత్రం కన్సల్టెంట్స్‌ను తెచ్చి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలసీ చేస్తున్నారు, ఇది తప్పు అని అంటున్నారు. కానీ ఇది మన రాష్ట్రానికి సంబంధించిన మొత్తం సమస్య. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పౌరుడికి సంబంధించిన సమస్య. తెలుగు దేశం పార్టీ వారు అధికారంలోకి వచ్చిన నాటికి ఉన్న అప్పు రు. 13 వేలో, 15 వేల కోట్లో ఉండాలి. అందులో రామారావుగారి 6 సంవత్సరాల కాలం కూడా ఉంది. వీరు ఒక్కరూ (చంద్రబాబునాయుడు) చేసిన అప్పు సుమారుగా రు. 59 వేల కోట్లు.

శ్రీ వై. రామకృష్ణుడు ః పాత పాటే.

శ్రీ నోముల నర్సింహయ్యః పాత పాట కాదు. రు. 59 వేల కోట్లు. ఏ రాజ్యాంగ స్ఫూర్తితో, కనీసం హౌస్‌ని అయినా కాన్ఫిడెన్స్‌లోక తీసుకుని చేశారా? హౌస్ నడిచేటప్పుడే చాలా తెచ్చుకున్నారు. హౌస్‌ని విశ్వాసంలోకి తీసుకోడానికి చేత కాదు. ఎదుటి వారికి నీతులు చెబుతున్నారు. వారు మాత్రం నీతుల వైపు రారు. పాత పాట కాదు, క్రొత్త పాట కూడా చెబుతాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అదే లైన్‌లో పోతే పాత పాట కాక క్రొత్తది ఏముంటుంది?

శ్రీ నోముల నర్సింహయ్యః మళ్లీ సారికి వారి పరిస్థితి మారుతుందని అనుకుంటాను. జనం చెబుతారు. మార్చి చివరి రోజున ద్రవ్య వినియోగానికి సంబంధించిన బిల్లు మీద చర్చ జరిగితే ఎఫెక్టివ్‌గా ఉండదు. అది ఎటు వైపు చేస్తారు, మార్చి, ఏప్రెల్ వరకు ఎటు వైపు పోతున్నారు అని ప్రశ్నిస్తే చాలా సూటిగా ఉండేది. కానీ రాజ్యాంగ స్ఫూర్తికి అవకాశం లేకుండా, విరుద్ధంగా, ప్రజల మాన్‌డేట్‌కు విరుద్ధంగా, అవసరం లేకుండా అసెంబ్లీని రద్దు చేసి,ఈ పరిస్థితికి తీసుకు వచ్చారు.

శ్రీ వై. రామకృష్ణుడుః రాజ్యాంగం పర్మిట్ చేసింది.

శ్రీ నోముల నర్సింహయ్యః అందుకే ప్రజలు ఇటు వైపుకు పర్మిట్ చేశారు. నేను అనేది, రాజ్యాంగంలో అనేక హక్కులు ఉన్నాయి. కానీ ప్రజలను కూడా విశ్వాసంలోకి తీసుకుని ఉంటే, ప్రజాస్వామ్యయుతంగా ఉంటుంది. ఆ రకంగా చెయ్యకపోవడం పెద్ద పొరపాటని గమనించడం లేదు. ఈ బడ్జెట్‌కు సంబంధించి కొన్ని వివరాలు చెబుతాను. దానికి సంబంధించిన రూపు రేఖలు, తీరు తెన్నులు, ఆర్థిక పరమైన అంశాలు వారు చెప్పారు. సోషల్‌గా వారేం నిర్లక్ష్యం చేశారో, ఈ ప్రభుత్వం ఏం చూడాలో చెబుతాను. ప్రధాన ప్రతిపక్షం వారు ఇప్పుడు మాట్లాడిన తీరేమిటి? 8 నెలల బడ్జెట్ కోసం ఉంది. అందులో 4 నెలలు రామకృష్ణుడుగారే ఫైనాన్స్

మంత్రిగా ఉండి గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ పెట్టి మరీ చేయించారు. అప్పుడు నేను అనుకున్నదే చేశారు. రోశయ్య గారికి భారం పెట్టరు, వీరిదే నాలుగు మాసాల బడ్జెట్ ఉంది కదా అనుకున్నాను. ఇదే పద్ధతిలో చెప్పారు. ఒక అంశం తమరి ద్వారా కోరేది, ఈ ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది? గత ప్రభుత్వం మొత్తం సంవత్సరంలో 24 రోజులు మినహా, ఓవర్ డ్రాఫ్ట్‌తోకాలం గడిపినట్లు మన వద్ద ఎ.జి రిపోర్ట్స్ చెబుతున్నాయి. 24 రోజులు మాత్రమే మనవి. మొత్తం నెలలో 29 రోజులయితే, సుమారు 25 రోజులు బయట నుంచి తెచ్చారు. వారి ధైర్యానికి జేజేలు. వారంటున్నారు, చాలా స్థిమితంగా ఉంచామని అన్నారు. ఎందుకు ఓవర్ డ్రాఫ్ట్‌కి పోయారు?

శ్రీ వై. రామకృష్ణుడు ః వెస్ట్ బెంగాల్‌లో సంగతి చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్యఃబరియల్ గ్రౌండ్ ఉంటుంది. ఏదో ఒకరోజు అక్కడికి పోవడం అనివార్యం. కాదనను. తారు రోడ్డు వేసి, రోజూ అక్కడికి పోతామంటే ఎట్లా కరెక్ట్? అది సరైనది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడుఃఅధ్యక్షా, నోముల నర్సింహయ్యగారు ఖచ్చితంగా ఏ కాన్ఫరెన్స్‌లకో వెస్ట్ బెంగాల్ వెడుతూనే ఉంటారు. ఒక సారి వెళ్లి అక్కడి ఫైనాన్స్ మినిస్టర్ గుప్తాగారిని అడగమనండి. వారు నాకు క్లోజ్ ఫ్రెండ్. ఆయనని అడిగితే చెబుతారు. వెస్ట్ బెంగాల్ పరిస్థితి ఎట్లా ఉందనేది చెబుతారు. అదొక సారి ఇక్కడ చెబితే మనందరం కూడా వినవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్యఃరామకృష్ణుడు గారికి మరొకసారి ధన్యవాదాలు. బెంగాల్ విషయం తీశారు. బెంగాల్‌లో చిన్న తరహా పరిశ్రమలు వేలాదిగా మూత పడలేదు. ఇక్కడ 40 వేల పరిశ్రమలు మూత పడ్డాయి. పేదల కొనుగోలు శక్తి ధ్వంసమయింది. అక్కడ పేదల కొనుగోలు శక్తి పెరిగింది. అక్కడ భూసంస్కరణలు అమలు చేసిన భూములలో 12 లక్షల ఎకరాలు వారివే. ఇక్కడ వీరు మాత్రం కార్పొరేట్ వ్యవసాయం కోసం పెట్టారు. కార్పొరేట్ వ్యవసాయానికి పోయారు. వారు అటువైపుకు పోతున్నారు. బెంగాల్ వారు వీరికి మిత్రులే కానీ వీరు అటు వైపుకి మాత్రం పోలేదు. ఇది బాధాకరం. ఇప్పుడు గల పరిస్థితులలో నేను మనవి చేసేది, అనేక విషయాలలో ఎప్పుడ చెప్పినా కానీ పాత ప్రభుత్వం విజన్–2020, స్వర్ణాంధ్ర. స్వర్ణాంధ్ర మాట లేకుండా ఒక్క మాట కూడా రాలేదు. ఆ కోరస్ ఎప్పుడు ఊరుకుంది? ఈ క్రొత్త ప్రభుత్వం ఏం చేస్తుంది? స్వర్ణాంధ్రను ఎటు వైపుకు తీసుకుపోతారు అంటే ఈ ప్రభుత్వం తమ ప్రయారిటీగా వ్యవసాయాన్ని ఎంచుకుంది. ప్రభుత్వం ప్రతి నిత్యం దాని మీద కమిట్ అయి ఉంది. ప్రజల మేన్‌డేట్ అన్నారు. '' మీకు మేన్‌డేట్ ఇచ్చారు'' అని అన్నారు. మేన్‌డేట్ ప్రజలు ఇవ్వలేదు. వారిని తిరస్కరించి, వీరికి ఇచ్చారు. వారి సంస్కరణలను తిరస్కరించారు. కనీస అవసరమయిన వ్యవసాయాన్ని గుర్తించాలని చెప్పారు. వ్యవసాయాన్ని గుర్తిస్తే ఇంత దయనీయమైన పరిస్థితి తెలుగు దేశానికి ఎందుకు వస్తుంది? 1996–97కి సంబంధించి మొత్తం బడ్జెటులో 3.27 శాతం ఖర్చు ఉంది. 2001–02కి వచ్చేసరికి 1.70 శాతానికి పడిపోయింది. ఎంత ప్రయారిటీ ఇచ్చారో చూడండి స్వర్ణాంధ్రకు. 2002–03కి వచ్చేసరికి ఎన్నికలు దగ్గరకు వచ్చాయని తెలిసి కూడా 2.39 శాతానికి కొంత ప్రయత్నం చెయ్యబోయారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారు. ఈ రోజున ఈ ప్రభుత్వం కూడా వ్యవసాయానికి ప్రయారిటీ ఇస్తున్నప్పుడు, ఈ వ్యవసాయ శాఖ ఇప్పటి వరకూ ఎక్కడ ఉందో అంచనా లేకుండా ఉంది.
మ 2.50

ద్రవ్యం మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది దాని మీద. ఇప్పుడు వ్యవసాయ శాఖకు సంబంధించి కర్షక పరిషత్తు పేరుతో పక్కకు తీశారు. మరలా దానిని ఇప్పుడు ఇన్‌క్లూడ్ చేయలేదు. గాలిలో తేలిపోతున్నారు. తమకు చెప్పినా పట్టించుకోవడం లేదు. తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేసేది గత పాలకులు చేసిన తప్పు గమనించమని కోరుతున్నాను. వ్యవసాయానికి సబంధించినటువంటి పరపతి సౌకర్యం. ఆ పరపతి కూడా 38 లక్షల మంది రైతులు అర్హులైనటువంటి వారు మాకు అప్పులు కావాలంటే బ్యాంకర్స్ కానీ, ఇతర సంస్థలు కానీ వాస్తవాలు ఒప్పుకున్నాయి. కానీ ప్రభుత్వం చెప్పిన ప్రకారం చూస్తే 8 లక్షల పైచిలుకు ఇస్తాము అంటున్నారు. మిగతా వారు ఎక్కడికి పోతారు? మారటోరియం పెట్టాము. సంతోషం. ప్రైవేటు వారు అప్పులు ఇవ్వడం లేదు. మనం అయినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉండాలి కదా? అటు వైపు ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎమ్‌పిఓలను 7 వేల మందిని పెట్టారు. 7 వేల మంది ఎమ్‌పిఓలకు సంబంధించినంత వరకు ఏది బేస్ చేసుకుని ఎక్కడ నుంచి వేతనం ఇస్తాము అనుకున్నారు. ఆ రోజు ఆర్థిక మంత్రిగా రామకృష్ణుడు గారే ఉన్నారు. సాలీనా రు.3 కోట్లు పైచిలుక అవుతుంది. ఎక్కడా ఏలకేషన్ లేదు. వారిది అరణ్య రోదనే. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి వారి సంతృప్తి కోసం తూ తూ మంత్రం చేశారు. అందుకని ఈ పరిస్థితులలో భ్రమల్లో పెట్టి అనేక రకాలుగా వ్యవసాయాన్ని తప్పుదోవ పట్టించారు. ఇప్పటికైనా సరిచేయడానికి ప్రభుత్వం అటువైపు నుంచి ద్రవ్యం వినియోగించడానికి సిద్ధంగా ఉన్నదా, లేదా? ఇంకో విషయం కల్తీ విత్తనాలు అరికడతామని మీరు చెబుతున్నారు. చర్యలు కాగితం మీదే మిగులుతున్నాయి. ఆ చర్యలు ఆచరణలోకి రావడం లేదు. 4 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క వరంగల్ జిల్లాలో 1500 కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విచారణ లేదు. ఎప్పుడు పరిష్కరిస్తారు? ఎమ్.ఓ.యులకు సంబంధించి ఆ రైతాంగానికి నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తుందా? కంపెనీలు ఇస్తాయా? ఎవరు ఇస్తారు? చెప్పవలసిన అవసరం ఉంది. అప్రాప్రియేషన్ బిల్లులో మనం వాడవలసిన ద్రవ్యాన్ని మిస్‌అప్రాప్రియేషన్‌కి వెళ్లకుండా ఎందుకోసం కేటాయించామో, ఎందుకు ఉద్దేశించబడిందో అందుకోసమే వెళ్లవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ కార్మికులకు సంబంధించి మొత్తం ఆంధ్ర దేశంలో 7.50, 8 కోట్ల మంది ప్రజలు ఉంటే సుమారుగా 1.50 కోట్లు వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరికి ప్రధానమైనది భూసమస్య. వ్యవసాయ కార్మికులలో మెజారిటీ ప్రజలు దళితులు, అణగారిన వర్గాల వారు ఉన్నారు. వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఏమి చేస్తున్నది అని ఆలోచించినప్పుడు మాత్రం గత ప్రభుత్వం వీరిని ఎంతసేపు పాపులుగా వాడుకుంది. ప్రజలే దేవుళ్లు అని చెప్పింది. దేవుళ్లు అంటే నిజంగా దేవుళ్లమే అనుకుని వ్యవసాయ కార్మికులు నమ్మారు. ‘‘**దేవుళ్లు అంటే మా దగ్గర ఒక కథ చెబుతారు. తల్లికి తండ్రికి అన్నం పెట్టడం లేదు పాలకులు గతంలో ఉన్నవారు. అన్నం పెట్టకపోయే సరికి వారేం చేశారంటే మాకు అన్నం పెట్టడం లేదని చెప్పి ఆ తలిదండ్రులు పెద్ద మనుషుల దగ్గరకు ఫిర్యాదు పోయారు. వారిని పిలిపించి ఏమయ్యా అన్నం పెట్టడం లేదు మీ తలిదండ్రులకు అంటే – నేను అన్నం ఎందుకు పెట్టడం లేదు, మంచిగా పెడుతున్నాను, మా నాయనను,అమ్మను దేవుళ్ల లాగ చూసుకుంటున్నాను అన్నారంట. నిజమే. వ్యవసాయ కార్మికులను, పేద ప్రజలను దేవుళ్లలాగే చూసుకుంటున్నారు. ఏమయ్యా నీ పిల్లలు నిన్ను దేవుడిలాగా చూసుకుంటున్నారట కదా అంటే నిజమే నా పిల్లలు దేవుడిలాగానే చూస్తున్నారు, మంచోళ్లే కానీ నాకు కాళ్లూ లేవు, చేతులూ లేవు. నా ముందు అన్నీ పెడతారు మళ్లీ తీసుకుపోయి వాళ్లే తిం టారు, నేను తిండికి లేక నానా ఇబ్బందులూ పడుతున్నాను అన్నాడట. అలా ఉంది’’. అందుచేత వ్యవసాయ కార్మికులకు, పేదలకు కేటాయింపులు తక్కువ. ప్రత్యేకంగా వ్యవసాయ కార్మికులు పొట్ట చేతపట్టుకుని మొత్తం గ్రామాలు, పల్లెలు వదిలి**

పెట్టిపోతున్నారు. గ్రామగ్రామానికి 95 శాతం పేదవారు వదిలిపెట్టినవి ఉన్నాయి. **అటువైపు** నుంచి ఆలోచించమని చెప్పాము. వారికి తగిన విధంగా ప్రయారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు ఆలోచించండి. వ్యవసాయ కార్మికులకు వైద్యం అందుబాటులో లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చే పెన్షన్స్ మూడు, ఆరు మాసాల నుంచి రానే లేదు. జన్మభూమిలో పెట్టారు. మొత్తం పెన్షన్ తీసుకునే పెద్దమనుషులే జన్మభూమిలో ఉండేది. అందుకని వ్యవసాయ కార్మికులకు తగిన విధంగా వారి సంక్షేమానికి సంబంధించి సమగ్రమైన చట్టం తేవాలని గతంలో మా వైపు నుంచి సభలో పెట్టాము. అది ఇంకా యథావిధిగా మిగిలి ఉంది. ఇప్పటికైనా సరే వ్యవసాయ కార్మికులకు వారి సంక్షేమం కోసం తగిన విధంగా చట్టాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. బంజరు భూములు, సముద్రతీర భూములు, డీఫారెస్ట్ భూములు, దేవాలయ భూములు, లోతట్టు భూములు, ఇంకా ఇతర భూములు ఉన్నాయి. ఈ భూములను వికేంద్రీకరించి వీరికి హస్తగతం చేస్తే కొద్దిగా వెసులుబాటు వస్తుంది. వెసులుబాటుతోబాటు కొంత ఆర్థిక పరిపుష్టిత వస్తుంది. వ్యవసాయం తరువాత మరింత ప్రధానమైనది చేతివృత్తులు. ఈ చేతి వృత్తులకు సంబంధించి కూడా పెద్దలు ఇప్పటికే చాలా విషయాలు చెప్పారు. చేతివృత్తులు పోయాయి. వాటినే పట్టుకుని వేలాడవలసిన అవసరం లేదు కాని ఆల్టర్నేటివ్ లేదు. వృత్తి పోయింది. వేరే పని లేదు. ఏమి చేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారు. దీనికి తగిన విధంగా ప్రభుత్వం వ్యవహరించవలసిన అవసరం ఉంది. దీనికి ప్రధానమైన కారణం భూసమస్య. ఈ వృత్తులలో ఉన్న మెజారిటీ వారు గీత కార్మికులు, నేత కార్మికులు. రజకులు. స్వర్ణకారులు. కమ్మరి, కుమ్మరి, వడ్డెర, మట్టిపని చేసేవారు. గొర్రెల కాపరులు ఉన్నారు. వీరికి సంబంధించి చేసిన చర్యలకు వచ్చేసరికి నామ మాత్రంగా ఉంది. ద్రవ్యం వీరి కోసం వినియోగించబడలేదు. ఈ మొత్తం జనాభాలో వీరు సగభాగం ఉన్నారు. వీర కోసం వినియోగించిన ఈ ద్రవ్యం అంతా మరొక రకంగా మెయిన్‌టెనెన్స్ కోసం ఖర్చు పెడుతున్నారు. ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గతంలో ఎన్ని చర్యలు చేపట్టినా 'ఆదరణ', 'కోటిపరాలు' పెట్టినా ఉపయోగంలోకి రాలేదు. ఉపయోగంలోకి వచ్చే కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉంది.

కొంతమంది స్వర్ణకారులు మా దగ్గరకు వచ్చారు. అయ్యా మంగళ సూత్రాలు తిరుపతిలో తయారు చేస్తున్నారు. ఆఖరుకు గ్రామాలలో ఉన్న మా చిన్న స్వర్ణకారులకు పని లేకుండా పోతోంది. గతంలో ఉన్న ప్రభుత్వానికి చెప్పినప్పుడు వారు ఆపేశారు. ఈ ప్రభుత్వం వారు ఆపేట్లు లేరు అని చెప్పారు. టిటిడి ఇ.ఓ పేపరు ప్రకటన ఇచ్చారని చెబుతున్నారు. తిరుపతిలో మంగళ సూత్రాలు చేసే వారు మెషిన్ మీద చేయవచ్చు, మరొకరకంగా చేస్తుండవచ్చు. ఇప్పుడున్న పరిస్థితులలో స్వర్ణకారుల పని హరించవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుచేత ఇప్పుడున్న పరిస్థితులలో వీరికి సంబంధించి ఏదైనా దొంగతనం జరిగితే రికవరీ పేరుతో విపరీతమైన ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ రికవరీ పేరుతో పోలీసులు వీరిని వేధిస్తున్న పరిస్థితి ఉంది. ఈ విషయంలో తగిన విధంగా ఆలోచన రావలసిన అవసరం ఉంది.

నేత కార్మికులకు సంబంధించి రాయితీలు ఇస్తాము అన్నారు. ఇంతవరకు వారికి ఏ రాయితీలు ప్రకటించలేదు. రంగులు, నూలు మీద ఏ రకంగా ఈ రాయితీ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకోసం ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించాలి. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. నూతనంగా వచ్చిన ప్రభుత్వంలో మేము స్టాక్స్ ఖరీదు చేస్తాము అన్నారు. చేనేత కార్మికులకు ఉన్నటువంటి ఇబ్బందులను అధిగమించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడున్నటువంటి

పరిస్థితులలో అనేక రకాలుగా కునారిల్లుతున్న వారిని ఆదుకోవడానికి వారికి ఆర్థిక పరిస్థితిలో వెసులుబాటు కల్పించడానికి చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మహిళలు మన జనాభాలో సగభాగం ఉన్నారు. కానీ ఎంత బాధాకరం అంటే జన్మించే హక్కు లేకుండా పోతోంది. జన్మించిన తరువాత జీవించే హక్కు లేకుండా పోతోంది. మనం మహిళాసాధికారత తెచ్చాము. మహిళలను ఎంతో వృద్ధి చేశామని చెబుతున్నాము. కానీ ఈ రోజు ఈ పరిస్థితి దాపురించింది. ఈ వ్యవస్థలో ఉన్నటువంటి అనేక దుర్గణాలు పెరుగుతుండడం దీనకి కారణం. వీటిని అన్నిటినీ ఖచ్చితంగా అరికట్టవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఉన్న పరకట్నాలు, పరకట్న వేధింపులు వీటిని అన్నిటినీ చూసి ఆడపిల్లలను కనాలన్నా కనలేని స్థితిలో తల్లులు ఉన్నారు. దీనిని పాలకులు ఆలోచించవలసిన అవసరం ఉంది. మహిళలకు సంబంధించి మేము అన్ని రకాలు సహాయక చర్యలు చేశాము అంటున్నారు. ఇంతకు ముందు సభలో చర్చకు వచ్చింది.

మ.3.00

ఇంతకుముందే సభలో చర్చకు వచ్చింది. వేధింపులు లేకుండా వుండాలని సుప్రీంకోర్టు డైరెక్షన్ యిచ్చింది. ఎటువంటి వేధింపులు వున్నా, మహిళలను వేధించిన వారిపై కేసులను రిజిస్టర్ చేయాలని చెప్పింది. సుప్రీంకోర్టు డైరెక్షన్ యిచ్చినప్పటికీ చట్టం మాత్రం ఆ పనిలో లేదు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోంది, మహిళలను మాత్రం విస్మరిస్తోంది. అందుచేత యిప్పటికైనా ఈ విషయాలన్నింటిని గమనించి మహిళలకు తగు విధంగా రక్షణ కల్పించవలసిన అవసరం వుంది. అంగన్‌వాడీ కార్యక్రమాల విషయానికి వచ్చినప్పుడు , గతప్రభుత్వంలో వారిని గుర్రాలతో తొక్కించారు. వారికి నెలవారీగా జీతాలు అందక యిబ్బంది వుంది. బడ్జెట్ కంట్రోల్ అంటూ లేకుండా వుంటే నెలవారీ జీతాలు వస్తాయి. ఆశీర్వాదాలు యిచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన ప్రభుత్వం ఎట్లా వేతనాలు చెల్లిస్తుందనేది చెప్పాలి. లేనట్లయితే మహిళలు శపిస్తారు. ఈ విషయం ప్రభుత్వం గమనంలో పెట్టుకోవాలి. ఏది ఏమయినా సోదరులు కొంతమందికి యిదంతా వినసొంపుగా లేదు. వారు వ్రాసి యిచ్చింది చదువుతే , వారి భజన చేస్తే వినసొంపుగా వుండేది. నేను బాధ్యతారహితంగా చెప్పడంలేదు. నేను చెప్పేది ప్రజల సమస్యలను, ప్రజల యిబ్బందులను గురించి . ఎప్రాప్రియేషన్ బిల్ It should be in a proper manner. ఈనాడు అనేక తప్పిదాలు జరుగుతున్నాయి. అధ్యక్షా, కల్తీ మందుల విషయం . ఎక్కడ చూసినా కల్తీ మందులు వున్నాయి. కొన్ని మందులలో సుద్దపొడి కలుపుతున్నారు. డాక్టర్స్ ఎక్కువగా వున్నారు, గమనించవలసిందిగా కోరుతున్నాను. క్రోసిన్‌కు సంబంధించి ఈ సిరప్‌ను కొన్ని సాల్వెంట్స్‌తో చేస్తున్నారు. సింథోరియం యింజెక్షన్‌ను డిస్టిలిరీ వాటర్‌తో నింపుతున్నారు. ఆస్థమాకు సంబంధించి కాంబిడైట్ 100 యంజి వుండే దాన్ని 200 యంజి చేశారు. అందులో లేబుల్స్ మార్చినట్లు పత్రికల్లో వచ్చింది. ఇదంతా పేదలకు సంబంధించిన వైద్యం . పెద్దలు అనేక రకాలుగా వైద్యం చేయించుకుంటారు. మన ద్రవ్యం ఎక్కడికి పోతోందో, ఎవరికి పోతోందో, ఎలా ఉపయోగపడుతుందో ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడు వైద్యానికి సంబంధించి ఆసుపత్రుల పరిస్థితి దారుణంగా వుంది. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో , మండల స్థాయిలో ఆసుపత్రులు మాత్రమే మిగిలాయి. గాంధీ హాస్పిటల్ పెద్దగా వుంది.

కానీ దానిలో కనీస అవసరాలు తీర్చడానికి ఏ రకమైన వసతులు లేవు. ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి కూడా అదే విధంగా వుంది. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి దాకా వున్న ప్రభుత్వ ఆసుపత్రులలో , ప్రభుత్వం తగు చొరవ తీసుకొని వైద్య వసతులను కల్పించవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మన అందరికీ తెలుసు. కూడు, గూడు, నీండతోబాటు వైద్యం కూడా యివ్వాలి. మనం నాగరిక సమాజంలో వున్నాము. ఊరు ఊరంతటికీ విష జ్వరాలు వస్తున్నాయి. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఎంప్లాయీస్ టెంపరరీ పోస్టులలో పనిచేస్తున్నారు. వారికి మూడు మాసాలకు ఒకసారి వేతనాలు వస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో వారు బాధ్యతగా పనిచేస్తారా? కాంట్రాక్ట్ డాక్టర్స్‌ను పెట్టారు. వారికి మూడు మాసాలకో, ఆరుమాసాలకో వేతనాలు యిస్తున్నారు. పరిస్థితులు ఈవిధంగా వుంటే వైద్యం ముందుకు సాగుతుందా? వైద్య రంగానికి సంబంధించి ప్రభుత్వం తగు విధంగా ఆలోచించకపోవడం వల్ల ఈ రకమైన యిబ్బందులు వస్తున్నాయి. ఇప్పటికైనా సరే ప్రభుత్వం తగు విధంగా ఆలోచించవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పటి పరిస్థితుల్లో మనలను నడిపే ప్రధానమైన శాఖ ఎగ్జిక్యూటివ్ శాఖ . అంటే ఉద్యోగులు. ఆయా శాఖలలో ఎంతమంది ఉద్యోగులు వున్నారు? వారి తీరు ఏమిటి? జాబ్ ఛార్ట్ ఏమిటి అనేది ఆలోచిస్తే , జాబ్ ఛార్ట్ అనేది లేకుండా పోయింది. అప్పటి ముఖ్యమంత్రి అధికారులకు అధికారిగా ప్రతినిత్యం ఉద్యోగులతో కాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సులు పెట్టారు తప్ప ఉద్యోగులు ఎక్కడివారు, ఏజాబ్ చేశారు అనేది ఒక జాబ్ ఛార్ట్ లేకుండా పోయింది. తగు విధంగా ఉద్యోగులు ఎవరి బాధ్యతను వారు నిర్వహించడం కోసం ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. ఇప్పటి పరిస్థితుల్లో మడల అభివృద్ధి అధికారులకు, మినిస్టీరియల్ అధికారులకు మూడు మాసాలకు, ఆరు మాసాలకు వేతనాలు వస్తున్నాయి ఇంతక ంటే దయనీయమైన పరిస్థితి ఎక్కడ వుంటుంది? యంపిడివో ఆఫీసులో పనిచేసే సూపరింటెండెంట్‌కు , క్లరికల్ స్టాఫ్‌కు , మూడు మాసాలకు, ఆరు మాసాలకు వేతనాలు వస్తే వారు ప్రజలను కొట్టుకు తినకుండా వుంటారా? పరిపాలన అవినీతిమయం కాదా? పరిపాలకులకు ఎక్కడ చూసినా రివ్యూలే. ఇప్పుడు ఈ ప్రభుత్వమైనా స్పృహలోకి రావాలి. మీరు యిచ్చే వేతనం ఎలా అయినా వస్తుంది. ఆ యిచ్చేదేదో ఖచ్చితంగా, రెగ్యులర్‌గా ప్రతి నెల యివ్వాలని కోరుతున్నాను. గ్రామ పంచాయతీ టీచర్స్ రకరకాలుగా వున్నారు. రు. 398 యిస్తే మేస్త్రీ కూడా రాడు. అతనికి రోజుకే రు. 390 వస్తాయి. కానీ టీచర్స్ నెల జీతం రు. 398. ఇప్పటికైనా ఒక క్రమ పద్ధతిలో చేయడం కోసం రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. గ్రామసేవకులు ఈ రాష్ట్రంలో 58 వేలమంది వున్నారు. ఇందులో 98 శాతం మంది యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీల వారు వున్నారు. వీరి సౌకర్యాలను మెరుగుపర్చాలని చెప్పాము. గత ప్రభుత్వం వారు మెరుగుపరుస్తామని చెప్పి వారిని తీసుకుపోయి పూర్తిగా గ్రామ పంచాయతీ హ్యాండ్‌ఓవర్ చేశారు. మీరైనా తగు విధంగా వ్యవహరించాలని చెబితే, గతంలో వారు చేసిన వాగ్దానాలను నెరవేరుస్తామని చెప్పారు. రెవిన్యూ మంత్రిగారు చేస్తామని చెప్పారు. ఇంతమటుకు అవి ఒక రూపానికి రాలేదు. వారి మానసిక క్షోభను అర్థం చేసుకోవలసిన అవసరం వుందని చెప్పాము. ఎయిడెడ్ టీచర్స్ పరిస్థితి అరణ్య రోదనగా వుంది. వారికి వేతనాలు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు రావో తెలియని పరిస్థితి వుంది. ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, 610 జీవో వుంది. ఏమయినా అంటే 610 జీవో మేమే తెచ్చామంటారు తెలుగుదేశం పెద్దలు. రామారావు గారి కాలంలో దీన్ని వెలికితీయించారు. లేనట్లయితే ఈ పెద్దలు చేసేవారు కాదు. అటువైపు చూసేవారు కాదు. తదుపరి హౌస్ కమటీ వేశారు. యింటీరిం రిపోర్ట్, ఫైనల్ రిపోర్ట్ కూడా యిచ్చాము. కానీ యిప్పటివరకు చర్యలకు పూనుకోలేదు. It is basing on six point formula. దీన్ని ఎవరు

అమలుచేయాలి? ప్రభుత్వమే కదా అమలుచేయాలి. వారికి ఆ ఆలోచన లేదు. రిపాట్రియేట్ చేయవలసిందిగా కొంతమంది ఉద్యోగులు మొత్తుకుంటున్నారు. రిపాట్రియేట్ చేయడానికి యిబ్బంది ఏమిటి? అటువైపు చూసే పరిస్థితి లేదు. పోలీస్ అధికారులకు సంబంధించి 610 జీవో ఆధారంగా అనేక వెతలకు గురి చేస్తున్నారు. వారి పబ్బం గడుపుకోవడానికి అనేక మాటలు చెప్పారు. మేము యివన్నీ హౌస్‌కమిటీలో చెప్పాము. శాసనసభలో దీనిమీద వాయిదా తీర్మానం యిచ్చాము. చేస్తామన్నారు. దేవేందర్ గౌడ్ గారు పోలీసు అధికారులను పిలిచి మీటింగ్స్ పెట్టారు. కానీ ఫలితం సూన్యం . ఎంత కాలం యిదంతా? ఎప్పుడు మీకు స్పృహ వచ్చి ఈ పని చేస్తారు? ఇప్పటికైనా గమనంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న ఉద్యోగుల్లో అవినీతి పేరుకుపోయింది. అవినీతికి కారణం ఎవరూ కాదు, ప్రభుత్వ విధానాలే. ఎందుకంటే యిచ్చే వేతనం అతి తక్కువ వుండడమే కాకుండా, నెల నెలా సక్రమంగా రాకపోతే , అన్ని విధానాలను సులభతరం కాకుండా కఠినతరం చేస్తూ వుంటే తప్పకుండా అవినీతి పెరుగుతుంది. అవినీతికి కారణం మన విధానాలే. ఉద్యోగుల్లో అవినీతి పేరుకుపోయింది. ఈ పాలిటిక్స్‌లోవున్న కొంతమంది రాజకీయ నాయకుల అవినీతి కంటే ఈ బ్యూరోక్రాట్స్ అవినీతి కొండలా పేరుకుపోయింది. ఈ బ్రూరోక్రాట్స్ అవినీతిని పూర్తిగా అరికట్ట వరలసిన అవసరం వుంది. అవినీతిని లేకుండా చేయవలసిన అవసరం వుంది.
మ.3.10

ఇకపోతే అధ్యక్షా, నేను అనేది ఏమిటంటే, ఐ.బి., ఆర్ అండ్ బి కి సంబంధించిన ఇంజనీరింగ్ వర్క్స్‌లో జరుగుతున్న అవకతవకలను ఒకసారి చూస్తే కళ్లు మొత్తం కమ్మిపోతాయి. ఎక్కడికక్కడ ఏమి చూసినా ప్రజల సొమ్మే. మనం ఒక బోర్ వేసి, మీటర్ ఫిట్ చేయించుకుంటే 30, 40 వేల రూ.లు అవుతుంది, ప్రభుత్వం అయితే 50 వేలు 60 వేల రూ.ల దాకా వస్తుంది. సుమారుగా 25 నుండి 30 శాతం వరకు అదనపు పేమెంట్ ఇస్తున్నాము మనం . ఇది ఎవరి సొమ్ము? ఎందుకు ఇస్తున్నాము? కనీసం మేము చేస్తామని చెప్పి ఈ నూతన ప్రభుత్వం ఇటు వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే నిన్న మొన్న చూశాను. 20, 26 తేదీల్లో ఎన్నికలు జరిగితే, 28 నాడు 300 కోట్ల రూ.ల విలువ చేసే పనులను అప్పజెప్పి పోయారు పెద్దలు. కావాలంటే రికార్డ్సు ఉన్నాయి, నేను ఇప్పిస్తాను. ఎవరి కోసం ఇది? ప్రజల్ని మరచి పరిపాలన చేయడం కాదు, ప్రజలను గమనంలోకి తీసుకుని, ప్రజలను విశ్వాసంలోకి తీసుకుని, ప్రజలు ఇస్తున్న ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో కుంభకోణాలకు లెక్కే లేదు. చెప్పడానికి వీల్లేదు. 2003 ఆగస్టులో వచ్చినటువంటి సీరిస్ అన్నీ తీస్తే పేపర్లో వచ్చినవి, అది ఒక పెద్ద లైబ్రరీ అవుతుంది. దీనికి సంబంధించి ఎవరికీ పట్టలేదు. It is a common thing అన్నట్టు నెట్టేసుకొనిపోతున్నారు. అలా జరగడానికి వీల్లేదు. వీటిలో ఉన్న అవినీతి, కుంభకోణాలు అన్ని విషయాలను బయటకు తీయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు వచ్చిన అనేక రకమైన మార్పులను బట్టి అవినీతిలో వచ్చే గుణపాఠాల నుండి మనం నేర్చుకోవలసిన అవసరం ఉంది. మనం కూడా సర్‌కాస్ట్‌గా వెళ్లితే ఈ నూతన ప్రభుత్వానికి కూడా తగిన విధంగా ఇబ్బందులు రాకతప్పదని ఈ సందర్భంగా నేను హెచ్చరిస్తున్నాను.

ఇకపోతే, నీరు-మీరు. అది చెప్పడానికే వీల్లేదు. నీరు-మీరు అంటే చెరువులో ఉన్న మట్టిని తీసి పక్కన వేయడం, మళ్లీ అది వరదలకు చెరువుల్లోకి కొట్టుకొని రావడం. దానికి ఒక వారం రోజుల ప్రోగ్రామ్.

పచ్చదనం పరిశుభ్రం కోసం ఒక వారం రోజుల ప్రోగ్రామ్. ఎన్ని వేల చెట్లు నాటరండీ? ఎన్ని చెట్లు పెరిగాయండీ? అందుకని శాస్త్రీయమైన పద్ధతుల్లో చెట్లు పెంచాలి. ప్రభుత్వ భూములున్నాయి, కాలువ గట్ల మీద భూములున్నాయి. వీటన్నింటి మీద శాస్త్రీయమైన పద్ధతుల్లో చెట్లను పెంచవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఇకపోతే, జన్మభూమి. పెద్దలందరూ జన్మభూమి గురించి పొగిడి, పొగిడి పోయారు. జన్మభూమిని మేమేమి వ్యతిరేకించడం లేదు. జన్మభూమిలో జరిగిన పనులు చూస్తే, దేవుడిని అడ్డం పెట్టుకుని, నైవేధ్యం తినేసిట్లుగా ఉంది. మీరు చేస్తున్నది ఏమిటని ఇక్కడి నుండి అడిగారు. కాబట్టి ఈ నూతన ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన సూచన చేయదలచుకున్నాను. మీరు కూడా మూడు మాసాలకో, రెండు మాసాలకో ఒకసారి అధికారులను కూర్చోబెట్టి రివ్యూ చేసి, మండల స్థాయిలో జరుగుతున్నటువంటి కార్యక్రమాలు ఏమిటి, పరిపాలన సక్రమంగా జరుగుతున్నదా, అమలు అవుతున్నదా, వాటి రిజల్ట్స్ ఏమిటి, దాని వల్ల జరుగుతున్నది ఏమిటి అని మంచి చెడ్డలు గురించి ఆలోచించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఇకపోతే, 73,74 రాజ్యాంగ సవరణలు. దీనిని పేరుకు మాత్రమే పెట్టారు. నిన్ననే దీనికి సంబంధించి బిల్లు పెట్టారు. ఆర్డినెన్స్‌నే యధావిధిగా బిల్లు రూపంలో తీసుకొని వచ్చారు రోశయ్యగారు. ఇప్పటికైనా హాఫ్ ఆఫ్ ది లోకల్ రిప్రజెంటేటివ్స్ ఉండాలని చెప్పినపుడు, ఇప్పటికే జిల్లా పరిషత్తుల్లో పూర్తి రివ్యూలు జరగడం లేదు. అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధి తనకు ఉన్న ఆందోళన అంతా అరిచేసుకుని, వెళ్లిపోతున్నాడు. రెవ్యూ చేయడానికి తగిన రెవ్యూ ఉండాలి. 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం గ్రామ పంచాయితీలకు, జిల్లా పరిషత్‌లకు తగిన అధికారాలు ఇవ్వమని చెప్పడం జరిగింది. మరి ఇప్పుడు ఈ నూతన ప్రభుత్వం అటు వైపుగా వెళ్లుతున్నట్లుగా అగుపడటం లేదు. అది లేకుండా పోతే మనం చరిత్రను మరచిన వాళ్లమవుతాము అని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక పరిశ్రమల విషయానికి వస్తే, అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. వాటిని తెరిపించడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు? పరిశ్రమల్లో ఇబ్బందులకు గురై, రక్తం చిందించిన వాడు, ఉత్పత్తి చేసిన వాడు, సంపద సృష్టించిన కార్మికుడి గురించి ఏమి చేస్తున్నారో ఆలోచించమని కోరుతున్నాను. అసంఘటిత రంగంలో ఉన్న ప్రధానమైన కార్మికులు భవన నిర్మాణ కార్మికులు. వీళ్లు దాదాపు 30 లక్షల మంది దాకా ఉంటారు, 26 రకాలు పనులు చేస్తున్నారు. వీరి కోసం తమిళనాడు,కేరళ, వెస్ట్ బెంగాల్లో ఒక చట్టం ఉంది. మరి మీరు ఏమైనా వారి సంక్షేమ కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తారా?

ఇకపోతే అధ్యక్షా, విద్యార్థులు. వారిది అరణ్య రోధన. ఎక్కడ చూసినా కార్పోరేట్ విద్య. ఒక్క ఇంటర్మీడియేట్ బోర్డును ఒకసారి ఆలోచిస్తే, రెండు ,మూడు కాలేజీలు మొత్తం ఇంటర్మీడియేట్ బోర్డును శాసించే విధంగా విద్యార్థుల సంఖ్య ఉంది. దీనిని ఎట్లా కంట్రోలు చేస్తారు మీరు? దీనికి ఏ రకమైన బ్రేకులు వేస్తారో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ విద్యా వ్యాపారాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది.

ఇకపోతే, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చెంది పేద పిల్లలకు సంబంధించి ఉపకారవేతనాలు. ఉపకార వేతనాలు రాక ఇప్పటికీ కూడా విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం ఆలోచించాలి. గతంలో పెంటపడితే, అప్పుడు దేవేందర్‌గౌడ్ లాంటి వారు సపోర్టు చేసేది. అయితే అప్పుడు

ఉన్న ఆర్థిక మంత్రి ఏ మాత్రం కదలకుండా ఉన్నా సరే మేము సప్లిమెంటరీ గ్రాంట్స్ ద్వారా స్కాలర్‌షిప్స్ ఇప్పించాము. ఇప్పుడు స్కాలర్‌షిప్స్ తక్కువుగా ఉన్నాయి, డబ్బు లేదు. వాళ్లు చదువుకు దూరమవుతున్నారు. దానిని ఆలోచించమని మీ ద్వారా ఆర్థిక మంత్రిని కోరుతున్నాను.

ఇకపోతే సహకార రంగం . ఈ రంగాన్ని మూడు ముక్కలుగా చేశారు. దీనిని ఎంత మూల ఉంచితే అంత మంచిది అన్నట్లుగా ఆలోచిస్తున్నారు. ఈ విషయం కూడా చూడాలి. ఇకపోతే, ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యుత్ రంగం . ఇక్కడ కూడా అరణ్య రోధనే. రోశయ్యగారేమో 50 వేల కనెక్షన్స్ కంటె ఎక్కువు ఇవ్వమంటున్నారు. మంచిదే 50 వేలు ఇవ్వండి. అయితే ఇప్పుడు వరకు ఉన్న కనెక్షన్స్ ఏమి కావాలి? వాటిని ఏ రకంగా మీరు రెగ్యులరైజ్ చేస్తారు? కొత్తగా వచ్చిన వాటిని ప్రక్కన పెట్టండి. ఇప్పుడు ఉన్న వాటినైతే చేయాలి కదా !అది చేయకపోవడం వల్ల వినియోగదారుడు ఏ రకంగా నాశనం అవుతాడో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. పిపిఏలకు సంబంధించి అనేక రకాల కథలు వస్తున్నాయి. నిన్న, మొన్న కూడా మనం ఈ విషయం గురించి అసెంబ్లీలో చర్చించాము. ముఖ్యమంత్రిగారి దృష్టిలో కూడా ఉంది. దీనిని ఏమి చేయబోతున్నారు? పారదర్శకంగా వ్యవహరించి తగిన విధంగా మీరు ఈ విద్యుత్ రంగాన్ని కాపాడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ల విషయం చెప్పడానికే వీల్లేదు. నిన్న, ఇవ్వాళ వచ్చింది కాదు ఈ సమస్య. మీ ద్వారా పెద్దలు రోశయ్యగారిని కోరేదేమిటంటే, ఇంతకు ముందు కూడా ఉన్నాయి. మీరు ఏమి చేయబోతున్నారు? రైతుల మీద ఆ భారం వేస్తారా? వారి మీద జుర్మానా వేస్తారా? జైలులో పెడతారా? లేక రెగ్యులరైజ్ చేసి, ఇక ముందు జరగకుండా చూడాలని చెపుతారా? దాని గురించి చెప్పాలి. పాపం పెద్దలు గతంలో జుర్మానా వేయడం వల్లనే వారు ఇటు వైపు వచ్చారు.

ఎనర్జీ ఆడిట్ చేయించాలి. అది లేకపోవడం వల్ల బోలెడంత జరిగిపోతున్నది. ఎవరు ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి. గత కాలంలో ఉన్న పెద్దలే ఇప్పుడు కూడా వారికి సంబంధం లేని అన్నిటిలో వేలు పెడుతున్నారు. టవర్స్ కమిటీ సందర్భంగా మేము విజయవాడకు వెళ్లితే, అక్కడ పనులు చేసిన కంట్రాక్టరు ఎక్కడ ఉన్నాడో తెలియదు, ఒక డైరక్టరే ముందు, ముందుకు వచ్చి, చెప్పడం మొదలుపెడితే, నేను అన్నాను, అయ్యా చేసిన వాడు ఎక్కడ ఉన్నాడో తెలియదు, నీకెందుకు బాధ అని. ఆ విధంగా ఇంకా వాళ్లే చలాయిస్తున్నారు. వీరిని ఏమి చేయాలనుకుంటున్నారు? మొత్తం మీద విద్యుత్ రంగం నాశనం కావడానికి ఇటువంటి దుర్వినియోగమే సగం కారణం . దాని తరువాత పిపిఏలు. పెద్దలు వాడుకుంటున్న లాసెస్ కూడా ఇందులో ఉంది. అందుకని దానిని రెగ్యులేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? అధ్యక్షా, విద్యుత్ సంస్థలోని ఉద్యోగుల విషయానికి వస్తే, జె.ఎల్.ఎం.లు ఉన్నారు. వారు కంట్రాక్టర్ల దగ్గర పనిచేస్తుంటారు. మనం డబ్బు ఈ కంట్రాక్టర్లకు ఇస్తే, ఆ కంట్రాక్టర్లు ఈ పనివాళ్లకు, కొంత మినహాయించుకుని ఇస్తున్నారు. ఈ విధంగా మధ్యదళారీలు దోచుకోకుండా ఖచ్చితంగా కష్టం చేసిన వాడికి, శ్రమించిన వాడికి వెళ్లవలసిన అవసరం ఉంది.

శాంతిభద్రతలు. దీనికి సంబంధించి గతంలో దేవేందర్‌గౌడ్‌గారు ఎక్కడా ఏది జరగనీయనని చెప్పారు. ఇప్పుడు జానారెడ్డిగారూ, ముందుగా మీ పోలీసు డిపార్టుమెంట్‌లోని మీ మహిళా హోమ్‌గార్డ్స్ విషయం ఒకసారి చూడండి. వాళ్ల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఒకసారి ఆలోచించండి. మనం

ఇస్తున్న ఆ వేయి, రెండు వేల రూపాయలు ఏ మాత్రం సరిపోవడం లేదు. అనేక విధాలుగా వేధింపులకు గురవుతున్నారు. ఆత్మహత్యలకు ప్రయత్నం చేస్తున్నారు. మీ వాళ్లను మీరు సరి చూసుకుంటే సరిపోతుంది. ఈ విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది. దానిని ఆలోచించమని కోరుతున్నాను.

ఇకపోతే, ప్రమోషన్లు. దీని గురించి ఇంతకు ముందే చెప్పాము. ఎవరు అయితే సంచి మోసి, ఎస్ బాస్ అంటాడో వాడికే ప్రమోషన్. తప్పులు చేసినా ఎస్...బాస్ అన్నవాడికే ప్రమోషన్. స్యాటిస్ఫ్యాక్టరీ కాదు, గుడ్ కాదు, వెరీ గుడ్ ఉంటేనే ప్రమోషన్. ఆ రకంగా అల్లాడుతున్నారు. దాని విషయంలో పోలీసు డిపార్టుమెంట్ ఆలోచించవలసిన అవసరం ఉంది. నిజాయితీగా పనిచేసే పోలీసు ఆఫీసర్లను లూప్ లైన్లో వేసిన చరిత్ర ఉంది.

మ. 3.20

మీరేం చేస్తున్నారు? లూప్‌లైనులో వేసి, వారి సేవలు తీసుకోలేదు. ఇంటిలిజెన్సు ఫెయిల్యూర్సు అన్నీ వచ్చాయి. ఇంటిలిజెంట్‌గా ఉండే ఉద్యోగులను ఎంచి, తగిన విధంగా కర్తవ్యాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

అసెంబ్లీ ముందు, మనకు కావలి కాసే వారిని చూడండి. మన బాడీ గార్డ్సుకి, గన్‌మెన్‌కు ఎలెవెన్సు, కనీస అవసరాలు రావు. వారి సహాయం లేకుండా మనం ఉదయం నుంచి ఒక్కజానెడు దూరం కూడా కదలలేము. వీళ్ల విషయం ఆలోచనా రహితంగా ఉంది. గతంలో, కనపడని గుప్త నిధులు పోలీసు డిపార్టుమెంటులో ఖర్చు అయ్యేవి. ఇప్పుడా విధంగా గుప్త నిధులు ఖర్చు అయ్యే అవకాశం లేదు. మీకు అవార్డులు, రివార్డులు అవసరం లేదు. కాబట్టి పోలీసు డిపార్టుమెంటులో పని చేసే వాళ్ల మనోధైర్యం పెంచండి . వాళ్ల కనీస అవసరాల గురించి ఆలోచించండి. పోలీసులకు సైకిల్ ఎలవెన్సు అంటున్నారు. సైకిల్ తొక్కే పోలీసులు ఇప్పుడెవరున్నారు అధ్యక్షా. పోనీ వాళ్లకు ఆ సైకిల్ ఎలవెన్స్ అయినా ఇవ్వండి. అందరూ కూడా వాడుకుంటున్నా మంటున్నారు. ఈ రోజులలో ఇబ్బందులకు గురయ్యే వ్యవస్థ, శాంతిభద్రతలు కాపాడవలసిన ఈ వ్యవస్థలో సేఫ్ గార్డ్సు పోలీస్ మెన్. వారి విషయం పట్టించుకోకుండా రాజకీయ జోక్యం పెట్టి, గతంలో ఇష్టం ఉన్న వారికి పోస్టులు వేసుకున్నారు. ఎన్ని మెడల్సున్నా పేపరు కింద పెట్టేశారు. ఆ మెడల్సుకు గుర్తింపు ఇవ్వండి. వారి సేవలు గుర్తించండి.

ఇక జైళ్ల సంగతి. జైళ్లు అధ్వాన్న మైన పరిస్థితిలో ఉన్నాయి. పెద్దలు హోం మినిస్టరు గారు సభలో ఉన్నారు. రకరకాలైన నేరాలు చేసిన దొంగలు ఈ రోజు చెర్లపల్లి జైలులో ఉన్నారు. అన్ని రకాల క్రైమ్సు, నేషనల్, ఇంటర్నేషనల్ నేరాలు చేసిన వారు పకడ్బందీగా ప్రణాళికలు అక్కడనే ప్లాను వేసుకుంటున్నారు. అందుకే వారిని వేర్వేరు చోట్ల ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నేరాలు అరికట్ట వలసిన అవసరం ఉంది. అందుకోసం ద్రవ్యం వినియోగమే తప్ప వీటిని గుర్తించకపోవడం అన్యాయం. జైలులో పని చేసే గార్డులు. వీరి విషయం మీ ద్వారా హోం మినిస్టరు గారిని కోరేది, వారికి వచ్చే జీతం మూడు నాలుగు వేల

రూపాయలు. శ్రీకాకుళంలో పని చేసే మనిషి హైదరాబాదు వాడు. హైదరాబాదుకి ఒకటి రెండు సార్లు పోతే అతని జీతం అయిపోతుంది. రాష్ట్ర వ్యాప్తంగా చిన్న ఉద్యోగి. ఇప్పటికైనా జోన్‌వైజ్ చేయండి. జైలు గార్డులు ఆ విధంగా అల్లాడుతున్న పరిస్థితి. ఈ కొత్త ప్రభుత్వం పద్దకు ఈ విషయం చేరలేదు. పాత ప్రభుత్వానికి చేరినప్పటికీ వారి ప్రయారిటీస్ వారికి ఉన్నాయి. అవి పైకి పోయాయి. మీరైనా ఆలోచించండి.

ఇప్పుడున్న పరిస్థితులలో నేను కోరేది, యూనివర్సిటీస్. వీటికి సంబంధించి ఇప్పటి వరకూ ఇచ్చిన ఎపాయింట్‌మెంట్సును పరిశీలించండి. ఎక్కడ చూసినా, హైదరాబాదులో గాని, వరంగల్లులో ఎక్కడ చూసినా సిక్స్ పాయింట్ ఫార్ములా ఏ మాత్రం కూడా అమలు కాలేదు. వి.సి.లు వస్తే ఒక వైపు నుంచే. ఒక వర్గం నుంచే. పద్మశ్రీ అవార్డులు ఇచ్చినప్పటికీ ఒక వర్గం వాళ్లకే. సేవలు ఇచ్చిన వాళ్లను అర్థం చేసుకోండి . మీరిస్తున్న బిరుదులు ఎవరికి పోతున్నాయని చూడకండి. కొంతమంది పెద్దలకు పోతున్నాయని చూడకండి. సేవలు చేసే వాళ్లను చూడండి. మీరు ఇచ్చే పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషను స్థితిగతులు ఆలోచించండి. చూడకుండా సామాజిక స్థితిగతులను గురించి ఆలోచించకుండా ఏదో ఒక వర్గం వైపు పోతామనకండి.

చివరగా, ఆర్థిక శాఖా మంత్రి గారిని కోరేది, ఇప్పటికైనా కొన్ని అం శాలను దృష్టిలో ఉంచుకుని, ఎప్రాప్రియేషన్ బిల్లు ఆమోదించబోయేటప్పుడు కనీసం మాతోనైనా ఏం చేయబోతున్నారో మా కోసం ఆ వివరాలు చెప్పండి. వారికి అవసరం లేదు. స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ ఒప్పందాలు వారు చేసినవే. మీరు చేసినవి కావు. వాటిని ఏం చేస్తారు? వాటిని అలా కంటిన్యూ చేస్తారా? వాటిని సమీక్షిస్తారా?

పెన్షన్ స్కీము. వ్యవసాయానికి సంబంధించి, విద్యుత్‌కి సంబంధించి మీరు ఏమి చెబుతున్నారు? వారే అడుగుతున్నారు. శ్వేత పత్రం అడుగుతున్నారు. ఆర్థిక పరిస్థితి మీద ఆర్థిక మంత్రి గారిని స్టేటస్ అడుగుతున్నారు. మీరివ్వండి . స్టేటస్ ఇచ్చి ఎవరెవరు ఏం చేశారో చెబితే అద్దం ముఖం ముందు పెట్టినట్లు చాలా బాగా ఉంటుంది. దాచి పెడితే ఏదో అనుకుంటారు. That benefit of doubt goes to the otherside. అది పోకుండా వాస్తవాలు ప్రజల ముందు పెట్టండి. వాస్తవాలు ప్రజల ముందుంచండి.

ఇకపోతే వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి, ఒక ప్రణాళికబద్ధ మైన కార్యక్రమాన్ని ఏమైనా తయారు చేస్తారా? నిన్ననే పోలవరం చేశారు. మంచిగా ఉంది. అప్పుడే గోదావరి డెల్టాలో ఒక పాట మొదలు పెట్టారు. నిన్న కాక మొన్న ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం, పూర్తిగా 200 టిఎంసి సముద్రం పాలవుతోంది. అది అక్కర్లేదా వీరికి? గోదావరి డెల్టా ఎండిపోతుంది అంటున్నారు. అప్పుడే పోలవరంలో నీళ్లు నిలబడిపోయినట్టు, 86 లక్షల తెలంగాణా ప్రాంతంలో పారినట్లు. ఆలి లేదు, చూలి లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్లు. పెద్దలు రామకృష్ణుడు గారికి గోదావరి డెల్టా ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. అది ఎండిపోవాల్సిన అవసరం లేదు. సముద్రంలోకి పోయే నీళ్లను పోకుండా మన హక్కును కాపాడుకోవలసిన అవసరం ఉంది. గోదావరి పుష్కరాలు చేసి జబ్బలు ఎగరేసుకోవడం కాదు. గోదావరి సాగునీరు, త్రాగునీరు కోసం చేయాలి.

ఇప్పుడున్న పరిస్థితులలో వీటిని గమనించి, పెద్దలు రోశయ్యగారు ... ఎక్కువ అవసరం లేదు, నేను ఎవరినీ విమర్శల వైపు పోకుండా మాట్లాడుతున్నాను. మనకు ద్రవ్యం 8 నెలల కోసం ఉంది. పాప కోసం ఒక నెల తక్కువ. మీ ప్రయారిటీస్, స్ట్రక్చరల్ అడ్జస్టుమెంటు క్లారిటీ రావడానికి తగిన విధంగా అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ కోసం నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(శ్రీ నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను ఎవరినీ నేమ్ చేయలేదు. నిన్ననే నేను అంటే కొంతమంది బాధ పడ్డారు. వెనకటికి, ఆంజనేయులూ అని పేరు పెట్టి పిలిస్తే, దగ్గర కొచ్చి, నా పేరు నీకెట్లా తెలిసింది అన్నాడట. నీ చేష్టలని బట్టి నీ పేరు తెలిసింది అని అన్నాడట. నేను ఎవరిని ఉద్దేశించీ అనలేదు. మీ పరిపాలన తగిన విధంగా ఉండాలి. ఎప్రాప్రియేషన్ మిస్ఎప్రాప్రియేషన్ గా ఉండకూడదని కోరుతున్నాను. సామాజిక అవసరాలకు వినియోగింపబడాలి. సామాజిక సెక్షన్సు కి ఉండాలని చెప్పానే తప్ప ఎవరి పేరు చెప్పలేదు. ఎవరికైనా ఇబ్బంది ఉంటే నేను దానికి బాధ్యుడను కాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను మొదటిసారి అసెంబ్లీలోకి వచ్చాను. నోముల నరసింహయ్య గారిలాగా నాకు అనుభవం లేదు, పెద్ద విషయాలు చెప్పడానికి. రామకృష్ణుడు గారి వంటి పండితుడిని కాను గ్రంథాలకు గ్రంథాలు రాయడానికి. రాయాలన్నా తీరిక లేదు. రామకృష్ణుడు గారికి బాగా పురుసత్ ఉంది కాబట్టి పెద్ద గ్రంథాలు రాసుకుని వచ్చాడు. కొద్ది విషయాలే చెబుతాను. దయచేసి వినాలి. మిత్రులు జనార్దన రెడ్డి గారు అడ్డు పడకుండా ఉంటే త్వరగా ముగిస్తాను. రోశయ్య గారు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెటును స్వాగతిస్తూ పన్నులు వేయకుండా బడ్జెటు సమర్పించినందుకు అభినందిస్తూ నేను ప్రారంభిస్తున్నాను. మామూలుగా బడ్జెట్ వస్తోంది అంటే, జనం భయ పడేవారు దీని మీద టాక్సు పెరుగుతుందోనని.

మ . 3 . 30

ఈ బడ్జెట్‌ను పన్నులు వేయకుండా సమర్పించినందుకు చాలా సంతోషంగా ఉంది . ఇంతకు ముునుపు బడ్జెట్ అంటే భయపడే వాళ్లం . ఫుట్‌పాత్ మీద అప్పుడప్పుడూ చిన్న చిన్న ప్రదర్శనలు చేసి అడుక్కునే గారడి పహి ల్వాన్ ఉంటారు . అలాగే ఒక ఫుటపాత్ మీద ఒక గారడీ పహిల్వాన్ పదిమందిని పోగేసి, డోలుగొట్టి ఒక టేబుల్, దానిమీద రెండు గ్లాసులు, నిమ్మకాయలు పెట్టి, ఏదో చెప్పారు, ఆయనేదో చేశారు, తరువాత ఆడియన్స్‌నుండి ఒకరిని పిలిచి నిమ్మకాయలు రెండుముక్కలుగా సమానంగా కోయాలి అంటే కోశారు . సగం నిమ్మకాయ చెక్క గ్లాసులో పిండితే సగం గ్లాసు నిండింది . వీడు అన్నాడు రెండవ నిమ్మకాయ చెక్క నుండి ఇంకో గ్లాసులో సగం గ్లాసు ఇట్లాగే పిండితే నేను రు 1000 బహుమానం ఇస్తానని ఛాలెంజ్ చేశాడు . ఎవరికీ ధైర్యం రాలేదు . సగం నిమ్మకాయకు సగం రసం ఎట్లా నిండుతుంది . ఇంతో బక్కగా వున్న వాడు సందులో నుండి వచ్చి , నేను పిండుతాను అన్నాడు . నిండితే బహుమానం ఇస్తానన్నాడు గా, ఇక వండి, పిండి పహిల్వానుకంటే గ్లాసు నిండా పిండాడు . పహిల్వాను ఓడిపోయాడు . వాడు గజగజలాడిపోయి రె ండుచేతులు ఎత్తి దణ్ణం పెట్టి , నేను పహిల్వానుని అని అహంకార పడ్డాను . ఇక పట్టు వెయ్యి రూపాయలు, అన్నా ఇంతకూ నువ్వేం పనిచేస్తావు తమ్మీ అంటే, నేను చంద్రబాబు గవర్నమెంట్‌లో, కమర్షియల్ ట్యాక్సెస్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తాను అన్నాడుట . అమ్మ కొడుకో, జూనియర్ అసిస్టెంట్‌గా సగం గ్లాసు పిండితే, కమర్షియల్ మినిస్టరు ఎంత పిండాలి, ముఖ్యమంత్రి ఎంత పిండాలి ? పోయిన ప్రభుత్వంలో బహుశా రీసెర్చ్ చేసి ఉండాలి, ఎన్ని రకాల పన్నులు ప్రజలమీద వేయగలుగుతారో వేసి రోశయ్యగారి జమానా వచ్చేప్పటికి దేనికీ అవకాశం లేకుండా నిండా గొరిగారు కాబట్టి ఏరుకుని తినడానికి కూడా లేకుండా మొత్తం పన్నులు వేసిపోయారు . రకారకాల పన్నులు . రెండు రకాల

తీర్లతో, ఒకటి ప్రత్యక్ష పన్ను, ఒకటి పరోక్ష పన్ను, చాలా నైపుణ్యంతో ఆరిక్థమంత్రి ఎటువంటివారో ఏమో గానీ చాలా నైపుణ్యంతో వడ్రంగి దగ్గర రెండురకాల మొలలు ఉంటాయి . చెక్కకు ఒక మొల పెట్టి బాడిశ వెనక్కు మళ్లేశి కొడితే ఆ చప్పుడుకు చెక్క విరిగిపోతుందని బాధ కలుగుతుంది . రెండవరకం మొలలు చెక్కకు పెట్టి ఉలిబెట్టి తిప్పుతుంటే, నొయ్యకుండా చప్పుడు కాకుండా దిగుతుంది . ఇది ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ . ఇన్ని తీర్లుగా, పంచాయతీ ప్రెసిడెంట్ వసూలు చేస్తే డైరెక్ట్, ల్యాండ్‌రెవిన్యూ వసూలుచేస్తే డైరెక్ట్, సబ్బుబిళ్ల, అగ్గిపుల్ల మీద, పసిపాపలు త్రాగే పాలడబ్బాల మీద, నాగటికర్ర మీద, గొడ్డలి, వస్త్రాలు అమ్మితే ట్యాక్స్ , కొంటే ట్యాక్స్, టర్నోవర్ ట్యాక్స్, ఎంట్రీట్యాక్స్ ఇన్నిరకాల ట్యాక్స్‌లు వేసి వేల కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు దగ్గర అప్పుతెచ్చారు . ఏముంది ? ఈ రోజు అభివృద్ధి అంటే గ్రామాలలో త్రాగడానికి మంచినీరు లేదు . నీళ్లు ఎక్కడకు పోయినయి ? నేను రైతును సార్, మా తాత ముత్తాతలు వేసింది కోనేరంత బావి ఉంది . అందులో ఒక లక్ష పెట్టి మరమ్మతు చేస్తే , నిలువు బోర్లు అడ్డం బోర్లు వేసినా, సర్వీసు బోర్లు 300 ఫీట్లు వేసినా ఎక్కడకు పోయినాయో ఆ నీరు ? మా తాతలు మోటలు కట్టి పారించిన బావిలో ముంచుకుంటే వచ్చే నీళ్లు ఎక్కడకు పోయినాయో ? ఎక్కడకు పోయినయి సార్ ఆ నీళ్లు ? ఈ గొలుసుకట్టు చెరువులు, నాశనమై, చెరువుకుంటలలో నీటినిల్వ సామర్థ్యం అడుగంటిపోయినందున, వర్షంనీరు తెలంగాణా ప్రాంతంలో ఆగకపోతే , భూగర్భజలాలు అడుగంటిపోయినాయి . పాతాళానికి ఇంకి పోయినాయి . నీళ్లు ఇంకుడు గుంతలు త్రవ్వుతారట సార్, ఇంకుడు గుంతలు, నీళ్లు సూరుక్రింద ఇంకుడు గుంతలు త్రవ్వితే, ఆ ఇంకుడు గుంతల నుండి నీరు లోపలికి పొతయ్యట . అందులో ఎవరన్నా ముసలోడు, ముసల్ది ఉంటే రాత్రిపూట మూత్రం చేస్తారు . అది మళ్లా మేము చేదుకుని తాగాలి . ఇది ఇంకుడుగుంతల కార్యక్రమం . నీళ్లు లేవా సార్, ఇప్పుడే సర్సింహయ్యగారు చెప్పారు . 700 టిఎంసి పైన పోయి సముద్రంలో కలుస్తున్నది . ఈ నీళ్లు ఆపడానికి ఏమి ప్రయత్నం చేశారండీ ?ఏది అగినా, పైసలు లేవు, బడ్జెట్ చేసుడు, పైసలు లేవు . ఇక దేవాదుల , దయాకార రావు గారికి కోపం వస్తున్నది, నా దిక్కే చూస్తున్నాడు, ఆఘమేఘాల మీద పోయి, ఆ మంత్రం చదివే ఆయనను కూడా హెలికాప్టరులోనే పట్టుకుపోయి, శంకుస్థాపన చేసి రెండేండ్లలో 5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని . ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది . ఎక్కడకు పోయింది అది, ఏమయింది దేవాదుల ప్రాజెక్టు ? అంటే నిధులు లేవు . ప్రపంచబ్యాంకు అప్పు ఎక్కడికి పోయింది ? ఫుట్‌పాత్‌ల మీద రంగులు వేయించుకున్నందుకు ఐపోయినయ్యా ఆ పైసలు ? ప్రజల కనీస అవసరాలు, కూడు, గూడు, గుడ్డ, వైద్యం, విద్య ఏ ప్రభుత్వం అయినా కనీసం మినిమం నీడ్స్ ఇది సమకూరినయ్యా ? ఎక్కడపోయింది ఈ పైసలు ? అంతూపొంతు లేకుండా విచారణ సంఘాలు, సభా సంఘాలు వస్తున్నాయి . అక్కడకు పోయినయి ఈ పైసలు . అంతులేని అవినీతి . దేనికి విజిలెన్స్ కమిటీలు, విజిలెన్స్ ఆఫీసర్స్ లంచగొండితనం . పట్టుకునే వాళ్లు ఎవరు ? జైలుకు పోయిన ఒకరిని నువ్వు ఎందుకు జైలుకు వెళ్లావు అంటే లంచం తిన్నందుకు వెళ్లాను కానీ మళ్లీ లంచం తినబెట్టి బయటకు వచ్చాను అన్నాడుట . విపరీతంగా పెరిగిపోయి, సమాజం మూలుగ పీల్చివేస్తున్నది ఈ అవినీతి . ఈ నూతన ప్రభుత్వం రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం ఈ అవినీతిని తీవ్రస్థాయిలో అరికట్టకపోతే, ఎన్ని ప్రణాళికలు వేసినా, రాజీవ్‌గాంధీ చెప్పారు, ఢిల్లీ నుండి ఒక రూపాయి బయలుదేరితే లబ్ధిదారునికి చివరకు 15, 20 పైసలు చేరుతుంది అని చెప్పారు . ఇనే పరిస్థితి కొనసాగుతున్నది . అంతూపొంతూ లేని విధంగా పెరిగిపోయింది . మీకు రామాయణం తెలుసు . అందరూ ఓడిపోతుంటే కుంభకర్ణుని ఇక నీవంతు వచ్చింది లేవరా అని లేపారు . అప్పటికి ఆరు నెలలు అయింది . గడ్డాలు మీసాలు గడ్డిమోపంత పెరిగింది . వాడిని లేపి యుద్ధానికి పొమ్మంటే, మంగలాయనను పిలిపించారు . ఈయన నిద్రమబ్బు, గుర్రు పెడుతున్నాడు, నోరు తెరిచి ఉన్నాడు, మంగలాయన చేతిలో కత్తి పొరబాటున ఆయన నోట్లోకి జారిపడింది . అయ్యా, దొరా, పొరబాటయింది కత్తి

నోట్లో పడిందంటే వాడు తీసివ్వలేదు, నోట్లో చెయ్యబెట్టి తీసుకోమన్నాడు . లోపలికి చెయ్యిపెట్టినా కత్తి దొరకలేదు . అయ్యా దొరా, లొపలకు చెయ్యి పెట్టినా దొరకలేదు అంటే లోపలికి దిగి తెచ్చుకోమని అనాడు . ఆయన లోపలకు దిగితే ఏమీ కనిపించడంలేదు, గాలిలేదు, వెలుతురు లేదు . చిమ్మ చీకటి, చేపను పట్టినట్లు ఆ కత్తికోసం వెతుకుతుంటే, ఇంతకుముందే ఎవరో ఉన్నారు . అరే ఎవడ్రా నువ్వు అన్నాడు, అయ్యా నేనిప్పటివరకు మంగలి మల్లయ్యను, కత్తి లొపలబడితే దొర పోయి వెతుక్కోమన్నాడు అని అంటే , అంతకుముందున్నవాడు, ఓరి పిచ్చొడా, వీని కడుపులో నీ కత్తి ఏడ తొరుకుద్ది, నా బర్రె వీని గడ్డం గడ్డిమోపనుకుని వీని కడుపులో బడ్డది, ఆరునెలలయిందినాకు దొరకడంలేదు అన్నాడుట . కుంభకర్ణుని కడుపు ఎంత విశాల ంగా ఉందో ఎంత లోతుగా ఉందో, గత 10 సంవత్సరాల నుండి ఈనాడు ప్రభుత్వ యంత్రాంగంలో, రాజకీయ క్షేత్రంలో అవినీతి అంత పెరిగిపోయింది . సమాజం మూలుగు తీస్తుంది . మీరు ఇచ్చిన హామీలు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అన్నారు . ప్రజలకు క్షేమం, రైతులకు మేలు కలిగిస్తామని అన్నారు . మీరు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలంటే, అన్నిరంగాలలో వుండే అవినీతిని కూలంకషంగా నిర్మూలించాలి . మీ హామీల విషయంలో మీలో ఎంత చిత్తశుద్ధి ఉన్నా సిన్సియారిటీ వున్నా, లక్ష్యం పట్ల ఎంత పట్టుదల వున్నా సామాన్యుడికి చేరదు . ఇది పొంచివున్న ప్రమాదం . దీనిని తగ్గించి, అరికట్టాలని కోరుతున్నాను . రెండవది చాలామంది మిత్రులు అడుగుతారు . రోశయ్యగారి బడ్జెట్ గమ్మత్తుగా ఉంది, ఎక్కడనుండి తెస్తారు ఈ పైసలన్నీ అంటారు . పన్నులు వేయరు ? ఎక్కడనుండి వస్తుంది ?

(కాంగ్రెస్‌పార్టీ వైపు నుండి సార్ పాట పాడండి అని అడుగపాగారు)

స్పీకర్‌గారిని అడగండి . ఆటలపోటీలు పెట్టారు గానీ పాటల పోటీలు పెడితే బాగుండేది .

మ.3.40

అగ్గిపుల్లకూ పన్ను, సబ్బు బిళ్లకూ పన్ను
పసిపాప త్రాగేటి పాల డబ్బాకు పన్ను,
అమ్మబోతే పన్ను, కొంటే ఇంకొక పన్ను,
పన్ను బాధకు చస్తే చచ్చినందుకూ పన్ను
టర్నోవర్ టాక్సూ పన్నేరా, ప్రజల పాలిట వెన్ను పోటేరా
(పద్యాన్ని పాడి వినిపించారు)
(సభలో చప్పట్లు)

అయ్యా ఇన్ని తెచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, జపాన్ దేశాల మీద బాంబులు పడి సర్వనాశనం అయిపోయాయి. ఆ యుద్ధంలో యువతీ యువకులు దాదాపు 90 శాతం వరకూ చనిపోయారు. మిగిలింది పసిపాపలు, ముసలాళ్లు. అటువంటి జర్మనీ, జపాన్ వారు ప్రపంచాన్ని అబ్బుర పరచే విధంగా పైకి వచ్చారు. జపాన్ వారి దగ్గర నుంచి మనం అప్పు తీసుకుంటున్నాము. మనం సిగ్గు పడాలి. వారు ఎట్లా పైకి వచ్చారు, ఎందుకు పైకి వచ్చారు ? వారిలో ఆ నిజాయితీ వుంది, వారిలో అవినీతి లేదు. మనం ఆ వైపుగా ఆలోచించాలని, ఇటు వైపు పేరుకుపోయిన అవినీతిని నిర్మూలించాలని కోరుతున్నాను.

అన్నిటి కంటే మన దేశం ఆయువు పట్టు ఎక్కడుంది ? విజయవాడలో లేదు, వరంగల్‌లో లేదు, గుంటూరులో లేదు, విశాఖపట్నంలో లేదు. మన దేశం యొక్క ప్రాణం, ఆయువు పట్టు గ్రామాలలో వుంది.

70 నుంచి 80 శాతం మంది ప్రజలు బ్రతికేది గ్రామాలలోనే. గుర్రాలను మేపేటాయన, బర్రెలు కాసేటాయన, తట్టలు చేసేటాయన, బుట్టలు నేసేటాయన, బట్టలు కుట్టేటాయన, బట్టలు అమ్మేటాయన, కల్లు గీసేటాయన, నెత్తిన గుండు గొరిగేటాయన, చెప్పులు కుట్టేటాయన, డప్పు కొట్టేటాయన, కమ్మరి, కుమ్మరి, సమస్త ప్రజలు గ్రామాలలో వున్నారు. మీ ఉర్లో వున్నారు, మా ఊర్లో వున్నారు. అటువంటి గ్రామాలు ఎందుకు ఖాళీ అవుతున్నాయి ?

ఈ రోజు హైదరాబాదులో జనాభా విపరీతంగా పెరిగిపోతున్నారు. గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. వ్యవసాయ రంగానికి, గ్రామీణాభివృద్ధికీ టాప్ ప్రయారిటీ ఇవ్వని కారణంగా ఈనాడు ఈ దుస్థితి దాపురించింది. నీటి పారుదల ప్రాజక్ట్‌లకు మీరు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. మీరు అన్న గడువు లోపల నీటి ప్రాజక్ట్‌లకు నిజంగా టాప్ ప్రయారిటీ ఇచ్చి, గ్రామీణాభివృద్ధిని చేపట్టాలి. నీటి వనరులు పెరిగిన నాడు, ప్రతి పొలానికీ నీరు దొరికిన నాడు, ప్రతి చేతికీ పని దొరుకుతుంది. '' కరాగ్రే వసతే లక్ష్మీ '' అని మన పెద్దలు పూర్వం చదివే వారు. లక్ష్మి మన చేతులలో వుంది. చేతులలో లక్ష్మి వుందంటే జేబులు కత్తిరించడం, బ్యాంకు దోపిడీలు కాదు. కష్టం చేయాలి. కాయ కష్టం చేయాలి.

సృజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన, పని ద్వారా మనిషి సమాజానికి ఉపయోగపడాలి. అప్పుడే కడుపు నిండుతుంది. పేద వర్గాల వారికి ఉపాధి దొరకాలి. ఉపాధి ఎక్కడ దొరుకుతుంది ? ఉపాధి హైటెక్ సాఫ్టైటీ సిటీలో 4 కంప్యూటర్లు పెడితే దొరుకుతుందా ? భూమి మీద ఉపాధి దొరుకుతుంది. పొలానికి నీరు వస్తే, చేతికి పని వస్తుంది. మన ప్రణాళికలు, మన ప్రయారిటీలు అటు వైపు వుండాలి. పోయిన ముఖ్యమంత్రిగారు వ్యవసాయమెందుకు, దండగ అన్నారు. అంటే అన్నారు, పాపం ఆయనెందుకు అన్నారో ? ఇప్పుడు ఈ దృష్టితో మనం ఆలోచించి, గ్రామీణ రంగానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. గ్రామీణాభివృద్ధి జరగాలి.

గ్రామాలలో ఉద్రిక్తతలు వస్తున్నాయి, ఆర్థిక అసమానతలు వస్తున్నాయి. ల్యాండ్ సీలింగ్ అన్నారు. మా కమ్యూనిస్ట్ సోదరులు ఎప్పటి నుంచో ల్యాండ్ సీలింగ్ గురించి అంటున్నారు. మేమూ కూడా మాట్లాడాము కాని, మా కంటే ఎక్కువగా వారు మాట్లాడతారు. Land Ceiling is nothing but the mind feeling. ఆ ఫీలింగ్ ఏమిటంటే, భూమి వున్న వాడికి పోతుందనే ఫీలింగ్, లేని వాడికి వస్తుందనే ఫీలింగ్. వాడికి పోలేదు, వీడికి రాలేదు. ఈ సీలింగ్‌లో ఏమి జరిగింది ? సామాజిక ఉద్రిక్తతలు అనండి, తీవ్రవాదం అనండి, ఇంకేమైనా అనండి, ఇవన్నీ ఎందుకు వస్తున్నాయి ?

ఈ సామాజిక, ఆర్థిక అసమానతలే దానికి దారి తీస్తున్నాయి. దళిత, గిరిజన, అట్టడుగు, బలహీన వర్గాల, అల్ప సంఖ్యాక వర్గాల వారి సంక్షేమాన్ని, అగ్ర కులాలలో నిరుపేదల సంక్షేమాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలి. పి.వి. నరసింహారావు గారు ఈ దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. అయితే బ్రాహ్మణులంతా బలిసిపోయారా ? అది సరి కాదు. బిచ్చమెత్తుకునే పేద బ్రాహ్మణులు కూడా వున్నారు. బ్రహ్మానంద రెడ్డిగారూ, విజయ భాస్కర రెడ్డిగారూ, ఇప్పుడు మన రాజశేఖర రెడ్డి గారూ ముఖ్యమంత్రులయ్యారు. అయితే మా వరంగల్ జిల్లాలో చేపలు పట్టే రెడ్డి వున్నాడు, బట్టలు ఉతికే రెడ్డి వున్నాడు.

నేను అనేది అగ్రవర్ణాలలో కూడా నిరుపేదలైన వారు వున్నారు. వారి సంక్షేమాన్ని గురించి కూడా ఆలోచించాలి. అప్పుడే ఈ సామాజిక ఉద్రిక్తతలు తగ్గుతాయి. మనం ఏదైతే శాంతి సమృద్ధిగా వుండాలని,

సుఖశాంతులు వుండాలని కోరుకుంటున్నామో, అవి బయట ఉపన్యాసాలు ఇస్తే రావు. ప్రాధమికంగా కనీసావసరాలు తీరిన నాడే ఈ ఉద్రిక్తతలు తగ్గుతాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలసలు పోతున్నారు. గ్రామాలు నిర్మానుష్యం అవుతున్నాయి. గ్రామాలలో గుడిసెలు కూలిపోతున్నాయి. పల్లెలు ఖాళీలవుతున్నాయి. పట్టణాలలో జనాభా విపరీతంగా పెరిగిపోతోంది. పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారి దృష్టికి ఈ విషయం వచ్చిందా లేదా ? 2001వ సంవత్సరంలో తీసిన జనాభా లెక్కల ప్రకారంగా పట్టణాలలో జనాభా విపరీతంగా పెరుగుతోంది. ఎందుకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి, ప్రజలు వలసలు పోతున్నారు ? రాయలసీమ పట్టణాలలో, ఇటీవలి కాలంలో 15 శాతం జనాభా పెరిగింది వలసల కారణంగా. సర్కార్ ఆంధ్రలో 37 శాతం వలసలు పెరిగాయి. అదే తెలంగాణాలో కరువు ఇంకా విపరీతంగా వుంది కనుక గ్రామాలు మరింత ఖాళీ అవుతున్నాయి కనుక తెలంగాణాకు చెందిన పట్టణాలలో జనాభా అభివృద్ధి వలసల కారణంగా 47 శాతానికి పెరిగాయి.

పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారు, మునిసిపల్ శాఖా మంత్రిగారు, వారి నిధుల కేటాయింపులో ఎంతో తలసరి ఆదాయపు లెక్కలు వేసారు. మీరు ఆలోచించండి. ఈ పెరిగిన జనాభాను తట్టుకునేటట్లు నగరాలలో అభివృద్ధి జరుగుతోందా ? జరగడం లేదు. ఊరి నుంచి వచ్చిన వాడు ఏదో ట్యాంక్ బండ్ మీద పెట్టిన రంగు లైట్లను చూసి, నెక్లెస్ రోడ్డును చూసి వస్తే కడుపు నిండుతుందా వాడికి ?

బంజారా హిల్స్‌లో బాబు బంగళారా, దండుకుంటే మాకు కడుపు నిండునా,
నెక్లెస్ రోడ్డులో రంగుల లైట్లు, నగరమంతా చీకట్లు పోవునా,
గల్లీ గల్లీలో మోరీ కంపు, సందు గొందులో పందుల గుంపు ,
కొండ దోమలు, గండు చీమలు, పట్టదు నిదుర, వుట్టును దురద,
ఏమి నరకమందురో అన్నా, ఏమి నగరమందురో అన్నా, ఏమి బ్రతుకురో అన్నా.
(పద్యాన్ని పాడి వినిపించారు)

ఈ నాడు నగరం పరిస్థితి అట్లా వుంది. నెక్లెస్ రోడ్డులో వుండే లైట్ల వల్ల నగరమంతా చీకటి పోతుందా, ఆ రంగులు నగరమంతా వెలుగులను విరజిమ్ముతాయా ? మనకు అప్పు ఇచ్చిన వాడు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే, వాడిని ముందుగా ఫ్లైఓవర్ మీద తీసుకొచ్చి, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్.టి.ఆర్. సమాధి మీదుగా తీసుకొస్తే, వాడు అవన్నీ చూసి ఎంత బాగుందిరా అనుకుంటాడు. చార్మినార్ దగ్గర ఏముందో చూడమనండి, నింబోలి అడ్డ దగ్గర ఏముందో చూడమనండి, మలక్‌పేట దగ్గర ఏముందో చూడమనండి, అప్పుడు హైదరాబాదులో అద్భుతం ఏముందో తెలుస్తుంది.

కాబట్టి నేను పురపాలక శాఖా మంత్రిగారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. నేను పల్లెటూరులో పుట్టిన రైతును. అయినా ఇప్పుడు పట్టణంలో వున్నాను. హన్మకొండలో వున్నాను. నాకు సగం ఓట్లు పల్లెటూరువి, సగం ఓట్లు పట్టణానివి. నా సమస్యలు నాకున్నాయి. దున్నపోతును నీడకు గుంజమన్నట్లుగా వుంది నా బ్రతుకు.

నగరాలలో మంచి నీటి సమస్యను సరిగ్గా చూడాలని కోరుతున్నాను. వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి, గ్రామాలలో ఎవరైతే తరతరాలుగా కరువు కాటకాలకు గురవుతున్నారో, వారికి టాప్ ప్రయారిటీ ఇవ్వండి. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారుగా 35 లక్షల మంది జనాభా సర్కారు వారి లెక్కల ప్రకారమే వుంటే, 14 లక్షల మంది రైతులు, కూలీలు వలసలు పోయారంటే వారి దుస్థితి ఏమిటి ? 300 కిలోమీటర్ల మేరకు కృష్ణా నది మహబూబ్‌నగర్ జిల్లాలో పారుతోంది.

మ. 3.50

నల్గొండ జిల్లాలో 100 కి.మి పారుతుంది. వలసలు ఎందుకు వస్తున్నాయి? గోదావరి 600 కి.మి తెలంగాణాలో పారుతుంది. అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం దాటి సర్కారు జిల్లాలలో అడుగుపెడుతుంది. ఇంత విస్తారమైన నీటి సంపద ఉంటుంది. వాగులు, వర్రెలు ఉంటాయి. ఒక్క ఉదాహరణ చెబుతాను. ఒక్క అదిలాబాద్ జిల్లాలోనే నదులు, ఎన్నో సెలయేర్లు ఉన్నాయి. కానీ ఒక్క బ్యారేజీ పుర్తి కాదు. పెనుగంగ ఉంది. వరదలు వస్తే, ఊర్లోకి నీరు పోయి, పంటలు ఖరాబవుతాయి. వర్రెలు పడి నీరు పోయి,గోదావరిలో పడుతుంది. అదిలాబాదు జిల్లాలో భూములు ఎండిపోతాయి. ఇదేం న్యాయం? కరవుతో రాయల సీమ భూములు ఎండిపోయి, కలకలం అయి, వెతలపాలు అయిన వాటికి కానీ, తెలంగాణాలో నీటివనరులకు కానీ టాప్ ప్రయారిటీ ఇవ్వండి. సర్కార్ నాయకులు, డెల్టా ప్రాంత రైతులకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను. ఒక్క సంవత్సరం డెల్టా భూములు పండకపోతే, గుండెలు బాదుకుంటున్నారు. 10,15, 20 ఏళ్ల నుంచీ మేము కరవు కాటకాలతో నష్టపోతున్నాము. మా పరిస్థితి ఏమిటి? సింగూరు కట్టారన్నారు. నిజాంసాగర్‌కి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అన్నారు. ఏమయింది సింగూరు? రిజర్వాయరులో5 టి.ఎం.సిలకు పట్టాలంటే మొత్తం నీరు పట్టదయ్యా? మహబూబ్ నగర్ ఉంది. ''ఏడ్చేవాడి కళ్లు తుడిచినట్లు'' జూరాల కట్టారు, నీకేమయింది అంటారు. పూర్తయిందా? కాల్వలు తవ్వలేదు. జూరాల నుంచి ఆర్.డి.ఎస్‌కి జుట్టు ముడేశారు లింక్ కెనాల్ పెట్టి. ఇదేం పరిస్థితి?

''సింగూరు, మంజీర నీరు పట్నం పంపి,
సిరులు పండే భూమి బీడుగా మార్చారు
జూరాల నిండునని ప్రజల మురిపించారు
పంట కాల్వలు తవ్వుడే మరిచారు, సీమ,
నెట్టెంపాడు,కోయిల్ సాగర్, పాలమూరు
కరవు కడతేర్చునన్నారు. నమ్మి ఉంచాము
ఇన్నాళ్లు, ఎదురు చూపుల బ్రతుకు ఎన్నాళ్లు?

అయ్యా, రోశయ్య గారూ, మీరు రాజశేఖర రెడ్డి గారికి చెప్పండి. మాది వెనుకబడిన ప్రాంతం అంటారు. మేము వెనుకబడి లేము. వనరులు ఉన్నాయి. వెనుకవెయ్యబడి ఉన్నాము. పరిష్కరించకపోతే, ఎంత సేపు, చంద్రబాబు నాయుడుగారు చేసిన తప్పుల గురించే చెబుతూ జనాన్ని జోకొట్టలేము. ఎవరయినా సరే అన్యాయం చేస్తే, సరిచెయ్యాలి. చెయ్యెత్తి నమస్కరిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

(బెల్)

అధ్యక్షా, రామకృష్ణుడు గారు 2 గంటల 10 నిమిషాలు మాట్లాడితే, అందులో 30 నిమిషాలు ఖరాబయింది. మిగతా సమయం మాట్లాడారు. మేము 25 మందిమి ఉన్నాము. అందులో సగమన్నా ఇవ్వరా? నేను మొదలు పెట్టి 15 నిమిషాలయింది. మరొక 10 నిమిషాలు ఇవ్వండి.

నేను అనేది, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగానికి ప్రాధాన్యత ఇవ్వండి. శ్రీశైలం నీరు హైదరాబాదు వరకూ వస్తాయి. 30 టి.ఎం.సిలు బచావత్ అవార్డ్ ప్రకారం మనకు ఇవ్వాలి. ఎలిమినేటి మాధవ రెడ్డి కాలువ అన్నారు. పుట్టంగంటి వద్ద ఎత్తిపోతలు అన్నారు. ఏడ్చేవానికి కళ్లు తుడిచినట్లు చేశారు. ఇది కొనసాగుతుందా? నాగార్జునసాగర్ టెయిల్ పాయింట్‌ను పూర్తి చెయ్యండి. కేంద్రము, పర్యావరణము పర్మిషన్స్ ఇచ్చారు. శాంక్షన్ అయింది. టెయిల్ పాయింట్ పూర్తి చేసి, రివర్సబుల్ పంప్స్ ద్వారా సాగర్‌లో నీరు నింపండి. మా వరద కాలువ, పెనుగంగకి ప్రయారిటీనివ్వండి. మీకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను. దాని వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. గ్రామ సీమలు కళకళలాడుతాయి. రాజకీయాలు పోతాయి. ఉద్రిక్తతలు సన్నగిల్లుతాయి.

విద్యఃవిద్య అనేది చూస్తే, విపరీతంగా పాఠశాలలు పెరిగాయి. నేను లెక్కలు చూస్తున్నాను. అసలు పెరగలేదు అనే మూర్ఖుడిని కాను. కళ్లు మూసుకుని లేను. కానీ ఎంత పెరగాలి? ఎంత పెరిగింది? సర్కార్ విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలు ఎందుకు పడిపోతున్నాయి? కారకులు ఎవరు? విచ్చలవిడిగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు వస్తున్నాయి. అవి సామాన్యులకు అందుబాటులో ఉన్నాయి. రైతులకు, బీద కూలీలకు అందుబాటులో ఉన్నాయా? ఎక్కడ చూసినా – వరంగల్‌లో కానీ, హైదరాబాదులో కానీ, బడీచౌడీలో కానీ, కోఠీలో కానీ కనిపిస్తాయి. '' కలర్ గ్యారంటీ, మ్యాచింగ్ గ్యారంటీ – పాస్ గ్యారంటీ సెంటర్''. పాస్ గురించి సెంటర్స్. చదువు గురించి కాదు. సర్టిఫికేట్ ముక్కలు వస్తాయి. చదువు లేని సర్టిఫికేట్ ఎందుకు? ఏం కోరుకుంటున్నాము? పాస్ గ్యారంటీ కాలేజీలో ఒకరు చదివారు. తరువాత రాజకీయాల కోసం వచ్చారు. ఢిల్లీకి పోయి ఏం చెబుతాడు? హిందీ రాదు. పాస్ గ్యారంటీ వద్ద చదువుకున్నాడు కదా వచ్చీ, రాని భాష ఇంగ్లీషు. అక్కడ ఏం అడుగుతారు? కాలేజీ వారు ట్రెయినింగ్ ఇచ్చారు. వయసు అడుగుతారు, అనుభవం అడుగుతారు, పార్టీకి లాయల్‌గా ఉంటావా, నాయకుడికి లాయల్‌గా ఉంటావా అని అడుగుతారు, ఈ రకంగా చెప్పాలి అని ట్రెయినింగ్ ఇచ్చారు. "" What is your experience in public life అని అడుగుతారు, దానికి 40 years అనాలి, What is your age అంటారు, 60 అనాలి. Whether you are loyal to party or leader అంటారు both అని చెప్పాలి అని చెప్పారు. సరే, అక్కడకు పోయాడు. "" What is your experience అంటే 60 years అన్నాడు, పాస్ గ్యారంటీలో కదా చదివింది? What is your age అంటే 40 years అన్నాడు. దాంతో అవతలి వ్యక్తి whether you are fool or myself అన్నాడు. దానికి both అని చెప్పాడు. ఆ విధంగా ఉంటుంది.విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఎవరిది బాధ్యత? సర్కార్ పాఠశాలలలో ఎవరు చదువుతున్నారు? సర్కార్ స్కూల్‌లో టీచర్ పని చేస్తారు. వారి పిల్లలను బయట చదివిస్తారు. సర్కార్ స్కూల్‌లో ఎందుకు చేర్చరు? ఇదేం న్యాయం? ఆ పాఠశాలలలో విద్య మీద వారికే నమ్మకం లేదు.ఈ స్థితి మారాలి. విద్యాశాఖ మంత్రిగారు ఈ పూట రాలేదు. ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు కూడా లేరు. అరణ్య రోదన అవుతుందా? ఉన్న మంత్రులెవరయినా వారికి చె ప్పాలి.

వైద్యం ఃరోగాలు వస్తే పందలాది మంది గిరిజనులు చస్తారు. అంటు రోగాలు వస్తే గొర్రెలు, పశువులు చస్తున్నాయి. మందులు అందుబాటులో లేవు. సర్కార్ హాస్పటల్స్ గ్రామాల ప్రజలకు అందుబాటులోకి రావాలి. యూజర్ ఛార్జెస్ రద్దు చేశారు. అందుకు ధన్యవాదాలు. వైద్య సౌకర్యాలు, ప్రమాణాలు కూడా పెంచాలి.

సామాన్యులకు అందుబాటులోకి తీసుకు రండి. ఉపాధి అవకాశాలు లేవు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లోను కాంట్రాక్ట్ , డెయిలీ వేజెస్, మరొకటి ఏదో ఉంది – అవే. వారిని కూడా పది సంవత్సరాలుగా పర్మనెంట్ చెయ్యరు. రెగ్యులరైజ్ చెయ్యలేదు. కాంట్రాక్ట్ లేబర్, డెయిలీ వేజెస్ మీద చేసే వారు ఏం పని చేస్తారు? ఉంటామో, పోతామో, ఉంటామో, పోతామో అనుకుంటూ ఏం పని చేస్తారు? వారందరినీ రెగ్యులరైజ్ చెయ్యండి. నాకు 25 పిటిషన్స్ వచ్చాయి. అగ్రికల్చర్ మినిస్టర్‌కు, ఫారెస్ట్ మినిస్టర్‌కు ఇచ్చాము. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఒకటి వస్తున్నాయి. పర్మనెంట్ చెయ్యమని అడగమని ఇస్తున్నారు. వారికి ఏజ్ బార్ అవుతోంది. రెగ్యులరైజ్ చెయ్యండి. పుణ్యం ఉంటుంది. చివరకు ఒక్క విషయం చెప్పాలి. భ్రమలు పెట్టకండి. నిన్న చంద్రబాబు నాయుడుగారు పెట్టినా ఈ రోజు రాజశేఖర రెడ్డిగారు భ్రమలు పెట్టినా మంచిది కాదు. భ్రమలు పెట్టే పనులు చెయ్యరాదు. ప్రజలు గమనిస్తున్నారు. ఏదో చేస్తామని మాయాజాలం చేస్తే, నమ్మరు. రైతులు కన్నీరు పెట్టారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఉండదు అంటారు. అదే జరిగింది. రైతులు కన్నీరు పెట్టారు. కరెంటు బిల్లులు తగ్గించండి అంటే కాల్చి చంపారు. దాని వల్ల అనుభవించారు. రైతు రాజ్యం తెస్తామన్నారు. రైతు కన్నీరు తుడవండి. రైతుకు భరోసా ఇవ్వండి. భ్రమలో పెట్టకండి. పిల్లకు ఆకలి వేస్తుంది. కన్న తల్లి ఏం చెయ్యాలి? పాలయినా ఇవ్వాలి, బిస్కట్ అయినా, అరటిపండయినా ఇవ్వాలి. ఏదో ఒకటి పెట్టకుండా,గొడ్రాలి లాగా దర్వాజా గొళ్లెం కొట్టి, కాకి చూడు, కారు చూడు, బస్సు చూడు అంటే ఎంత సేపు మరుస్తుంది? కొద్దిసేపు. తరువాత కడుపులో మంట, జఠరాగ్ని కాలితే ఇవేవీ పని చెయ్యవు. కాకి, బస్సు పని చెయ్యవు. చంద్రబాబు నాయుడుగారు గొళ్లెం చూపారు, కాకిని చూపారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, నీరు–మీరు, పచ్చదనం–పరిశుభ్రం, వెలుగు – ఈ రకంగా నాలిక తిరగపు.

సా.4.00

ఈ రోజు చెప్పినవి రేపటికి మర్చేపోయారు. ప్రజల్ని భ్రమలో పెట్టారు. ప్రజల జఠరాగ్ని మండాక భ్రమలు పనిచేయలేదు. జన్మభూమిలో నోడల్ ఆఫీసర్స్‌ని పెట్టరు. ఈ ప్రభుత్వం నోడల్ వ్యవస్థను రద్దు చేసింది. సర్పంచ్, మండల ఆఫీసర్స్‌కి ఆ ప్రభుత్వ హయాంలో పని లేదు. ప్రజలచే ఎన్ను కోబడ్డ వార్ని ఉత్సవ విగ్రహాల్లాగా తయారు చేశారు. 'జన్మ భూమి' కార్యక్రమానికి మూడు ' P ' లు వచ్చేవారు. ఫస్ట్ P అంటే Protesters. వీరు మాకు అవిలేవు, ఇవి లేవు, ప్రభుత్వం భూములు ఇప్పించాలని, అది, ఇది అని ప్రొటెస్ట్‌చేసేవారు. పోలీసులు వారిని తరిమేస్తే వెళ్లిపోయేవారు. రండవ P అంటే, Petitioners వీరు మాకు రేషన్ కార్డులు ఇప్పించాలని, ఆ జగా, ఈ జగా ఇప్పించాలని పిటీషన్స్ ఇచ్చేవారు. వీరి నుండి పిటీషన్స్‌ని తీసుకొని పింపించేవారు. మూడవ P అంటే పెన్షనర్స్. ముసలి వాళ్లు. ఈ మూడు P లతో జన్మభూమి కార్యక్రమం నడిచేది. చంద్రబాబు నాయుడు గార్కి ఎవరు సలహాలు ఇచ్చే వారో గానీ..... ప్రజల జఠరాగ్ని మండుతుంటే..... 'జన్మ భూమి ఒక భూటకం, ప్రజల కోపం ముదురుపాకం, చల్లబరిచే పానకం, చంద్రయ్యకి వచ్చిన పూనకం. జన్మభూమిలో హాస్టల్ బిల్డింగ్స్‌కి, స్కూల్ బిల్డింగ్స్‌కి సున్నం వేయడం తప్ప ఏమి జరిగింది.

''అన్నమడిగితే సున్నం వేసి, పాత గోడకు సోకు చేసి, ఇల్లు అలికితే పండగ అగునా, కన్నీరు తుడిచేది ఎవడురా, కష్టాలు బాపేది ఎవడురా ''

రామకృష్ణుడు గారు కౌన్సిల్‌ని ఏర్పాటు చేయవద్దని చెప్పారు. వారికి మెజారిటీ లేదనో ఏమో నాకు తెలియదు. కౌన్సిల్ గతంలో ఉండేది రద్దు అయింది. దీన్ని పునరుద్ధరించడం వల్ల ప్రజాధనం

దుర్వినియోగమౌతుందని ఆయన చెప్పారు. మీకు కౌన్సిల్ దండగనే అభిప్రాయం ఉంటే, కౌన్సిల్ రద్దు, రాజ్యసభ ముద్దా. చంద్రశేఖరరెడ్డి గారు చిన్నారెడ్డి గారి పై ఓడినప్పుడు ఆయనను రాజ్యసభకు పంపించారు. ఓడిపోయిన ఆయనకు ఉపాధి కల్పించడానికి రాజ్యసభ ఉండాలా. ఇక్కడ కౌన్సిల్ రద్దు కావాలా?

(అంతరాయం) (ఒక గౌ.సభ్యుని నుండి 'రాజ్యసభ' కూడా రద్దు చేసుకోమనండి)

రాజ్యసభ రద్దు మీరు కోరుకొంటుంటే అనాడు మీరు సపోర్టు చేసిన వి.పి. సింగ్ ప్రభుత్వం, దేవగౌడ ప్రభుత్వం, వాజపేయ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు రద్దు చేయించుకోలేదని అడుగుతున్నాను. కౌన్సిల్ మేధావుల సభ. ఎన్నికల్లో ఓడిపోయిన వారికి ఉపాధి కోసం పెట్టింది కాదు. మాలాంటి చదువులేని వారు, పల్లెటూరి రైతులు ఎదో మా దుఃఖం చెప్పుకోడానికి ఇక్కడకు వస్తాము. కౌన్సిల్‌లో మేధావులు వారి అడ్వయిజెస్ ఇవ్వాలి కదా.

అధ్యక్షా, మా టి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఈ బడ్జెటుని స్వాగతిస్తున్నాను. కడుపు మాడిన వారికి రెండు పూటల తిండికి ఇవ్వాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, సత్యనారాయణ రెడ్డి గారు పెద్దలు. ఆయనలాగా చలోక్తులు విసరడం నాకు రాదు. జన్మభూమి గురించి మాట్లాడారు. మూడు ' పి ' ల గురించి చెప్పారు.

(అంతరాయం)

బియ్యం అంటే మీకు భయం. మీరు రోజు తింటారు కదా. మీలాగా బోఫోర్సు, సబ్‌మెరైన్స్, హవాలా లాంటి స్కామ్స్‌లో లేము. నేను ఒక సిన్సియర్ డాక్టరుగా పనిచేసి ప్రజా జీవితంలో పనిచేశాను. గుండెధైర్యం ఉన్నవాడిని. చెప్పాలనుకొన్నవి చెపుతాను. సత్యనారాయణ గారు మాట్లాడుతున్నారు గానీ, వీరి పార్టీకి (టి.ఆర్.ఎస్) ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య. వారి నాయకుడు ఢిల్లీకి, విందులకే పరిమితమై పోయారు.

(అంతరాయం)

తెలుగుదేశం ప్రభుత్వం గత 9 సంవత్సరాల్లో ఏమీ చేయలేదని అంటున్నారు. మా ప్రభుత్వం గ్రామ గ్రామానికి రోడ్లను వేసింది. మంచినీటి స్కీమ్స్ ఇచ్చింది. స్కూల్ బిల్డింగ్స్ కట్టించింది. వాటర్ షెడ్ స్కీమ్, ఇంకుడు గుంటల ప్రోగ్రామ్ చేసింది. వాటర్ షెడ్ స్కీమ్ పెద్ద ఎత్తున చేపట్టింది....

(మైక్ కట్ చేయబడింది.)

ఛైర్మన్ :- జనార్ధనరెడ్డి గారు మీరు కూర్చోండి. వెంకటరెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- తెలుగుదేశం ప్రభుత్వం గత 9 సంవత్సరాల్లో ఏమీ చేయలేదని అంటున్నారు. కాబట్టి ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేయమన్నాము. ప్రతి దానికి, గ్లోబెల్ ప్రచారం మాత్రం చేసుకొని మీరిద్దరు కలిసి అధికారంలోకి వచ్చారు. ఎవరెవరేం చేశారో ప్రజలు మెల్లమెల్లగా అర్థం చేసుకొంటున్నారు. సత్యనారాయణ రెడ్డి

గార్ని అడుగుతున్నాను, 1993-94వసంవత్సరంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 5 నిమిషాల పాటు కరెంటు ఇస్తే అరగంట పాటు కరెంటు పోయేది. చేలు ఎండిపోయాయి పశు గ్రాసం దొరక్క రైతులు ఇబ్బంది పడ్డారు. అగ్రికల్చర్‌లో, ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో, విత్తనాలు ఇవ్వడంలోకానీ, ఇరిగేషన్‌లో కానీ, ...

(మైక్ కట్ చేయబడింది.)

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు వైండింగ్ అప్ స్పీచ్ ఇస్తున్నారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :-సత్యనారాయణ రెడ్డి గారు చెప్పిన మాటలకు జవాబు చెపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- రామకృష్ణుడు గారు చర్చను ఇనీషియేట్ చేస్తే, దేవేందర్ గౌడ్ గారు వైండింగ్ అప్ చేస్తామన్నారు. మధ్యలో వీరు లేచి మాట్లాడుతుంటే, ఇంకా మీరు ఇక్కడ (పాలకపక్షంలో) కూర్చునట్లు భ్రమలో ఉంటే ఎట్లా?

ఛైర్మన్ :- కూర్చోండి. మీ పార్టి తరఫున రామకృష్ణుడు గారు రెండు గంటలపాటు మాట్లాడారు.
సా. 4.10

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను త్వరగానే ముగిస్తాను. ఈ నాడు టిఆర్ ఎస్ నాయకులు , ఒక వేళ తెలంగాణా పార్టీని వదలుకొని కాంగ్రెస్ పార్టీలో విలీనం అయితే మాకు అభ్యరతరం లేదు. దానిని మేము స్వాగతిస్తాం . అందుకు మేము వెనుకకు పోం . కానీ రోశయ్య గారు ఎన్నో సార్లు మధ్య మధ్యలో లేచి మాట్లాడుతూ ఉంటారు. వాళ్ల మంత్రులు కూడా మాట్లాడతారు. మా పార్టీ వారిపై, మా పార్టీ మీద దుమ్మెత్తి పోస్తే మేము ఇంటర్‌ఫియర్ కాకూడదా? ఇలా మాట్లాడితే ఎలా? ఈ నాడు సత్యనారాయణ రెడ్డి గారు, పెద్దలు పద్యాలు, పాటలు బాగా పాడతారు. రేపటి నుంచి మొత్తం తెలంగాణా అంతా తిరగమని చెప్పండి. పద్యాలు, పాటలు పాడు కుంటూ ఉండమని చెప్పండి. ఢిల్లీలో ఆయనను రొట్టెలు చేయమని చెప్పి, ఈ రోజు పాటలు పాడటానికి ఈ రోజు టిఆర్ఎస్ ఉంది అంతకు తప్పించి తెలంగాణా ఇంక దేనికీ లేదు.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడినంత సేపూ, కాంగ్రెస్ పార్టీ సభ్యులు, మా మిత్రులు కమ్యూనిస్టు పార్టీ వారు, మజ్లిస్, జనతాపార్టీ, సమాజ్ వాదీ, అందరూ కూడా సంబర పడ్డారు. వాళ్లు కూడా చాలా ఆసందంగా విన్నారు. కానీ జనార్దన రెడ్డి గారికి ఒక అనుమానం వచ్చింది. మీరు కూడా ఇంత మంచిగా ఎందుకు విన్నారని చంద్రబాబు నాయుడు గారు ఏమైనా కోప్పడతారని , అందుకే ఈ అడ్డం తిరుగుడు తప్ప ఇంకోటి కాదు. వారు రాజీవ్ గాంధీ గారికి బోఫర్స్ విషయంలో సంబంధం ఉన్న విషయం చెప్పారు. బోఫర్స్ కేసు విషయంలో ఏళ్ల తరబడి నాని నాని నాని చివరకు అది ఫైసలా అయింది.

(అంతరాయం)

అయ్యా, జనార్దన రెడ్డి గారూ మీకు తెలియకపోతే నేనేం చేయాలి? మీకు తెలియకపోతే వినండి. ఎప్పుడయినా మనిషి తెలిసి అయినా మాట్లాడాలి. లేకపోతే చెప్పింది అయినా వినాలి. రాజీవ్ గాంధీ గారికి

బోఫర్స్ కేసుతో సంబంధం లేదని , వారిపై అనవసరంగా ఆరోపణలు వచ్చాయని కోర్టు చెప్పింది. అయినా ఇంకా వారు మళ్లా దానిలోకి వెళ్లడం , సభలో లేని టిఆర్ఎస్ అధ్యక్షుల ప్రస్తావన తేవడం సీనియర్ పొలిటికల్ నాయకులు, మంత్రిగా చేసిన వారుగా ఉండీ వారు అలా అనడం మంచిది కాదు. ఆయన కూడా తెలంగాణాలో జై జై తెలంగాణా అని తిరిగిన వారే. ఈ రోజు ఆత్మను అమ్ముకునిపోయి అందులో కలిసి పోయారు. ఈ రోజు వారు ఏమి మాట్లాడతారు? నేను మాట్లాడానని చెప్పారు. బహుశా మీరందరూ సాక్షులు. నేను అసలు అభివృద్ధి జరగలేదు అనేంత మూర్ఖుణ్ణి కాదు. ఎంతయితే అభివృద్ధి జరగాలో ఎన్ని పన్నులు మా వద్ద వసూలు చేశారో, మా బొర్రలు కొట్టి, మా జేబులు పిండి, మా రక్తం పీల్చి, ఎన్ని అప్పులు అయితే తెచ్చారో, ఆ మేరకు అభివృద్ధి అయినా జరిగిందా? అది ఎక్కడ పోయిందని నేను అన్నాను తప్ప మీరు అసలు చేయలేదని అనలేదే?

అయ్యా మీరు రోడ్లు రోడ్లు అని ప్రతి సారీ మాట్లాడుతున్నారు. ప్రొద్దున కూడా అడుగుతున్నారు. ఒక మాట, ఒక గవర్నమెంట్ వచ్చినపుడు అక్కడ మట్టి రోడ్డు పోసారు. తర్వాత సర్కార్ వచ్చి దానిపై మొరం పోశారు. ఆ తర్వాత ఇంకో గవర్నమెంట్ వచ్చి మెటలింగ్ చెసింది. తర్వాత మీరు వచ్చి దాని మీద ఇంత డాంబరు పోశారు. ఇప్పుడు ఈ రోడ్డు అంతా మాదే అంటే ఎలా? ఒక ఇల్లు కట్టడంలో ఒకరు త్రవ్వుతారు, ఒకరు ఫౌండేషన్ వేస్తారు, ఒకరు బేస్‌మెంట్ వేస్తారు. మరొకరు ఫస్ట్‌ఫ్లోర్ వేయడం, మరొకరు, రూఫ్ వేయడం , ఒకరు కట్టడం జరుగుతుంది. ఆ తర్వాత మరో ఫ్లోర్ ఇంకోరు కడతారు. కొసకు జనార్దన రెడ్డి గారు వచ్చి సున్నం వేస్తారు. సున్నం వేసి నేను కట్టాను అంటే ఎలా?

శ్రీ చాడా వెంకట్ రెడ్డి : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు ఈ అప్రాప్రియేషన్ బిల్‌కు సంబంధించిన రూ. 51,289,94,056 వేల కోట్ల డబ్బుకు ఈ శాసన సభలో అనుమతి కోసం చర్చకు తీసుకు వచ్చారు. దీనికి సంబంధించి బాధ ఒకటి ఉంది . ఈ రోజు సభలో జరుగుతున్న చర్చ చూస్తే సీరియస్‌గా లేదు. ఒక రకంగా ఈ ఆంధ్ర దేశం ప్రజలకు రానున్న 8 మాసాలకు సంబంధించిన అందరి బాగు కొరకు, వారి సంక్షేమం కొరకు పెట్టబడిన బడ్జెట్, దీనిని సీరియస్‌గా చర్చించడానికి అవకాశం లేకుండా పోయింది. మనకు తెలుసు 26 డిమాండ్స్ పైన చర్చ లేకుండానే గిలిటన్ అయ్యే పరిస్థితి వచ్చింది. అది చర్చించబడలేదు. ప్రజల సంక్షేమానికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. అందువల్ల మేము బాధపడి, ఆవేదన చెందుతున్న సమయంలో మా పార్టీకి ఉన్నటువంటి అభిప్రాయాలూ, సలహాలను సూతనంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న సంకల్పంతో ఆలోచనతో ఉన్నాం . ప్రధానంగా మన ఆంధ్ర దేశం వ్యవసాయానికి నిలయం . దాదాపు 70 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఆ విధానం మనకు తెలుసు. ఈ రోజు కొత్త ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి కొంత , రైతుల సంక్షేమానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నది. గత ప్రభుత్వం ఏమి చేసిందీ, ఏలా చేసిందీ అన్నది ఇక్కడ పదే పదే విమర్శించడం సమంజసం కాదు. రైతుల సంక్షేమం మరచారు కాబట్టి , రైతుల కన్నీళ్లే గత ప్రభుత్వం ఓడి పోవడటానికి కారణమని మనకి అర్థం అవుతున్నది. అయితే ఈ రోజు, కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ రోజు ఇంకా ఆత్మ హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. రావణుని కాష్టంలా అది ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇక్కడ మీరు వారికి ఒక ప్యాకేజ్ ప్రకటించారు. కాబట్టి చని పోతున్నారని ఒక చర్చ పెట్టినా, ఈ రోజు ఒక లక్ష, 50 వేల రూపాయల కోసం వారు చనిపోతున్నారని అనడం మానవత్వం లేని మాట. సమస్యకు సంబంధించి గతంలో కూడా జనార్థన రెడ్డిగారు చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాలో మానిక వైకల్యంతో రైతులు చనిపోయారన్నారు. నేను దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రైతులు కావాలని రూ. లక్ష లేక 50 వేల రూపాయలకు చనిపోరు. అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యల పాలు అవుతున్నాడు అంటే దానికి గల కారణాల గురించి మనం ఒకసారి ఆలోచించాలి ఈ రోజు వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. వ్యవసాయం అవసాన దశలో ఉం. రైతు లకు అవసరమైన విత్తనాలు, ఎరువులు , క్రిమి సంహారక మందులు అన్నీ కల్తీలే ఉండటం ఈ వ్యవస్థలో మనం చూస్తున్నాం . అందువల్ల రైతు చితికి పోయిన బ్రతుకును ఈడుస్తున్నాడు. కాబట్టి , దీనిని మీ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఈ రోజు వ్యవసాయాభివృద్ధి కొరకు చాలా చర్యలు తీసుకోవాలి. అందువల్ల ప్రత్యేకంగా తమ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు వ్యవసాయ అధికారులకు సంబంధించి మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను కూడా కంట్రాక్టు బేసిస్‌లో నియమించారు. దానితో వ్యవసాయ శాఖ ఎక్కడ ఎలా పని చేస్తుందన్నది అర్థం కావడం లేదు. వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉద్యోగులను నియమించడం జరిగింది. అందువల్ల ఆ శాఖ యొక్క బాధ్యతలు, విధులు ఏమిటో కూడా తెలియని పరిస్థితి ఉంది.

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రూ. లక్ష, లక్షన్నర ప్రభుత్వం ఇస్తున్నదో దాని గురించి మేము ఎన్నడూ ఏమీ చెప్పలేదు. వారికి ఎవరు చెప్పారో చెప్పమని చెప్పండి. . అది గవర్నమెంటు యొక్క పాలసీ. దానిని మేము ఇంకా చేనేత కార్మికులకు కూడా ఎక్స్‌టెండ్ చేయమని చెప్పాలని , మా నాయకుడు మొన్న కోరారు. అంతే గానీ మానవత్వం లేదని అనడం జరగలేదు. వాళ్ల పాలసీ వాళ్లం . ఈ విధంగా మా మీద దుమ్మెత్తి పోయడం , బురద జల్లడం మంచిది కాదని నేను వెంకట రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, జనార్దన రెడ్డి గారు స్పందించినందుకు వారికి నా అభినందనలు. ఆయన మంత్రి గా ఉన్నపుడు మహబూబ్ నగర్ జిల్లాలో రైతులు మానసిక వైకల్యం మూలంగా చనిపోయారని చెపితే, సురవరం సుధాకర్ రెడ్డి గారు అక్కడకు ప్రెస్‌ను తీసుకు వెళ్లి, ఆ ప్రాంతంలోని ఒక్కొక్క కుటుంబాన్ని విచారించి, పరిశీలించి వాస్తవాలను బయటకు తెచ్చిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

సా.4.20

ఆ రోజున ప్రతి రైతు చెప్పినట్టిది మానిసికంగా కాదు, ఆర్థికంగా చితికిపోయాము, ఆర్థికంగా దిగజారిపోయాము, అందువల్ల ఆత్మహత్య చేసుకున్నామని చెప్పారు, తప్పు కప్పిపుచ్చుకోవడం వారికి న్యాయం కాదు. అందువల్ల సురవరం సుధాకరరెడ్డిగారు అక్కడకు వెళ్లిన మాట నిజం కాదా అని నేను అడుగుతున్నాను. నిజం కాకపోతే చెప్పమనండి, వారు వాస్తవాలు తెలుసుకొని పరిశీలించి వచ్చారు.

(అంతరాయం)

నేను వాస్తవం మాట్లాడినాను, అసత్యం మాట్లాడవలసిన అవసరం నాకు లేదు. ప్రెస్‌లో వచ్చింది, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చింది, ాకాబట్టే చెప్పాను తప్పు ఏమిటి? దొంగలు, దొంగలు అంటే భుజాలు తడుము కునట్లుగా జనార్దనరెడ్డిగారు ఉలికి పడాల్సిన అవసరం లేదు. అందువల్ల ఇది న్యాయం కూడా కాదు. నేను మాట్లాడితే జోక్యం చేసుకోవడం మరి అన్యాయం . తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో రైతులు ఎంతోమంది చనిపోతే 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు రైతుల మీద ప్రేమ ఉలకబోస్తావుంటే అప్పుడు ఎందకు ఇవ్వలేదు?

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, అప్పుడు ఈ సభలో వెంకటరెడ్డిగారు సభ్యులు కారు, సభలో లేరు. నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ 284 పర్శనల్ ఎక్స్‌ప్లనేషన్ నా మీద ఒక ఎలిగేషన్ చేసినప్పుడు, నేను నా నియోజకవర్గంలో కాని జిల్లాలో కాని ఏమి అన్నాను, ఆ రోజు, ఈ రోజు గతంలోకూడా 10 సార్లు హౌస్‌లో మాట్లాడాను, ఆ నాడు గంగాపురం అనే గ్రామంలో 4గురు రైతులు ఆత్మహత్యలు పరుసగా చేసుకున్నారు. చేసుకుంటే ఆ రోజు అన్నది ఏమంటే ఆ యొక్క కుటుంబాలు బాధలతో ఉన్నారు తరువాత రైతులు పరుసగా చనిపోతున్నారు, వాళ్లకి కొంత కౌన్సిలింగ్ చేయవలసిన అవసరం వుందని చెప్పి ఆ నాడు చెబితే నన్ను తప్పుపట్టారు. ఇప్పుడు మంత్రిగారు టివి9, ఈ టివి 2 ప్రక్కన కూర్చొని మాట్లాడే పరిస్థితి వున్నది. ఆ రోజు నేను చెప్పింది కరెక్టు అనేది సైక్రాస్టిట్ అసోసియేషన్ వారు నన్ను సమర్థించారు. కాని ఈ వెంకటరెడ్డి అటువంటి వాళ్ల మైండ్ మాత్రం ఇంకా సెట్ కావడం లేదు. ఆ పార్టీకి కూడా మైండ్ సెట్ కావలసిన అవసరం వుందని చెప్పి మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్.వెంకటరెడ్డి: అధ్య క్షా, మా మైండ్ గురించి మా పార్టీ ఆలోచనా విధానం గురించి జనార్దనరెడ్డిగారు చెప్పనక్కరలేదు. మా పార్టీ వుట్టిన నాడు జనార్దనరెడ్డి పార్టీ వుట్టలేదు. ఆ విషయం కూడా అర్థం చేసుకొని తెలుసుకుంటే మంచిది. నేను చెప్పేది యథార్థం , ఆయవత్తు ఆంధ్రదేశంలోనే కాదు ప్రపంచం అంతా కూడా ఖండించింది. జనార్దనరెడ్డిగారు మానిసికస్థితివల్ల చనిపోయారని చెప్పారు అది కరెక్టు కాదు. దాని విషయంలో వారు అర్థం చేసుకుంటే మంచిది. వ్యవసాయశాఖను ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆర్డర్‌లోకితెచ్చి రైతులకు ఉపయోగపడే పద్ధతుల్లో సలహాలు ఇచ్చే పద్ధతుల్లో సహాకారం అందించే పద్ధతుల్లో

దాని రూపురేఖలు తీర్చిదిద్దవలసిన అవసరం వున్నది. ఈ ప్రభుత్వం మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు సంబంధించి కూడా ఒక తుది నిర్ణయం తీసుకోవలసిన అవసరం వున్నది. వాళ్ల యొక్క భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వున్నది. దాని కొరకు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, క్రిమిసంహారక మందులు విషయంలో ఒకచట్టం తీసుకురావాలని సభలో అనేక సందర్భాలలో చర్చించాము. ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించాల్సిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణాకు సంబంధించిన విషయాలు 1954లోనే సర్వే అండ్ సెటిల్‌మెంటు వాళ్లు సర్వే నెంబరు వారిగా హద్దులు ఏర్పాటు చేసినారు. ఇప్పుడు జరుగుతున్నది ఏమంటే హద్దులు పెట్టిన రాళ్లు అన్ని పోయాయి గట్ల దగ్గర కొట్లాటలు జరుగుతున్నాయి. అనవసరమైన పద్దతుల్లో కొట్టుకోవడం లేకుంటే హత్యలు చేసుకోవడం కోర్టుల చుట్టు తిరగడం, అనేక రకాలుగా వాళ్లు నిరాశానిస్పృహలకు గురౌతున్నారు. ఈ ప్రభుత్వం తెలంగాణా రెవెన్యూ యాక్టుకు సంబంధించి పరిశీలన చేసి సర్వే సెటిల్‌మెంటు డిపార్టుమెంటును తప్పనిసరిగా మరొకసారి రిసర్వే జరపడానికి చర్యలు తీసుకొంటే బాగుంటుందని చెప్పి నేను అభిప్రాయపడుతున్నాను. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు సంబంధించి ఇంకా అందరికి అందలేదు. చాలామందికి కూడా ఇవ్వవలసిన అవసరం వున్నది. ఇప్పుడు మళ్లీ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామనే పద్దతి కాకుండా తిరిగి మరొకసారి సమయం ఇచ్చి రైతులయొక్క వాస్తవంగా ఎవరు సాగుచేసుకున్నారు, వాళ్ల తాతాలు, తండ్రుల నుంచి ఎట్లా వచ్చింది వాటిని పరిశీలించి వాస్తవంగా సాగుచేసుకొనేటటువంటి వాళ్లకి సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కూడా స్టాంపు కుంభకోణం తరువాత మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు ఎట్లా వుంది అంటే ఈ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లితే ఒక రు.100/- స్టాంపు ఇస్తారు. ఆ తరువాత బ్యాంకులోడబ్బు కట్టాలి, అక్కడ నుంచి చలానా తీసుకొచ్చి ఇక్కడ ఇవ్వాలి. ఆ తరువాత రు. 100/- స్టాంపు మీద వాల్యు అక్కడ వేస్తారు. ఒకవేళ ఎవరైన రిజిస్ట్రేషన్ చేసుకోని పక్షంలోతిరిగి డబ్బు ఇవ్వడానికి ఎవరు ఇవ్వాలి? చెప్పి, బ్యాంక్‌లో డబ్బు చెల్లించబడుతుంది. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లితే మాకు బాధ్యత లేదు అంటున్నారు, బ్యాంక్ వాళ్లు మాకు బాధ్యత లేదు అంటున్నారు. ఆర్‌డిఓలకు ఇంకా ఉత్తర్వులు రాలేదు. అందువల్ల దీని మీద కూడా సరైనటువంటి పరిశీలన చేసి ఈ రిజిస్ట్రేషన్ విధివిధానాలను మరొకసారి ప్రత్యేకమైన పద్దతుల్లో ఆలోచన చేసి మార్పు చేయవలసిన అవసరం వుందని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. గ్రామీణప్రాంతాలలో ఉన్న వ్యవసాయ కార్మికులకు సంబంధించి రైతులతోబాటు వ్యవసాయ కూలీలకు సంబంధించి 3 1/2సంవత్సరాలుగా కరువు వున్నది. రైతును ఆదుకోవడం ఒక భాగం అయితే కూలీకి కడుపు మాడ్తావుంది ఆకలితో అల్లాడిపోతున్నాడు. అందువల్ల వ్యవసాయ కార్మికులకు సంబంధించి వాళ్లకి ఉపాధి కల్పించడానికి కరువులో ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. గతంలో పనికి ఆహారం పథకం, బియ్యం అంతా ఇవాళ గందరగోళం అయినది బియ్యం దెయ్యం లాగా కనబడుతావున్నది. మనం అనుకుంటే దయ్యం అయినప్పటికి కూడా దానిని మార్పు చేసేందుకు చర్యలు తీసుకొని పకడ్బందిగా చట్టం చేసి దాని విధివిధానాలు ఏర్పాటు చేసి తద్వారా పేదలకు పనికి ఆహారం పథకం కల్పించి ఆకలితో అలమటించే వాళ్లకు కనీసం వాళ్ల కూలి బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. గతంలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నడు ల్యాండ్‌లెస్ అగ్రికల్చర్ వర్కర్సు పెన్షన్ ఉండేది. అది తీసివేసినారు. ల్యాండ్‌లెస్ అగ్రికల్చర్ వర్కర్స్ పెన్షన్ సంబంధించి అది ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ కార్మికులు ప్రత్యేకమైన పెన్షన్ పథకం గురించి కొనసాగించాల్సిన వాళ్లు అవుతారు, దానికి ఆలోచన చేయమని చెప్పి నేను ఈసందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొనవస్తున్నాను. అదే విధంగా ఎక్సైజ్ పాలసీకి సంబంధించి పరిశీలిస్తే

బెల్టు షాపులు గతంలో ఉన్నాయి ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది ఆ విధివిధానం గురించి మరొకసారి లోతుగా అధ్యయనం చేసి పరిశీలించి ఏ రకంగా మార్పులు చేస్తే బాగుంటుందో అనే దానిని మీరు ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. గీసే వానికే చెట్టు అనే విధానం ఈ రోజున గీసే వాళ్లు కాదు వాళ్ల పేరతోటి బినామీ పేరుతోటి కూడా ఈ చెట్టు ఎక్కుతున్నటువంటి పరిస్థితి వున్నది. పెద్దపెద్ద వ్యాపారాలు చేసే వాళ్లు ఉద్యోగాలు చేసే వాళ్లు చెట్టు ఎక్కుతున్నారు. అందువల్ల గీసే వాళ్లకే చెట్టు వర్తించే పద్ధతుల్లో చట్టాన్ని మరింత పకడ్బందిగా మార్పులు చేయవలసిన అవసరం వుంది. చెట్టు మీద నుంచి పడితే లేదా చనిపోతే అలాంటి వాళ్లకు ఎక్స్ గ్రేషియా సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తుంది. ఆఫీసు చుట్టు తిరిగవలసి వస్తుంది. నాదగ్గర ఒక కేసు వున్నది 3 సంవత్సరాల నుంచి ఫైలు కరీంమ్‌నగర్ నుంచి హైద్రాబాదుకు వచ్చి కమీషనర్ నుంచి ప్రభుత్వానికి పోయింది. ఇప్పటివరకు సెటిల్ కాలేదు. ఈ రకమైన కాలయాపన గీత కార్మికులు మాకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వడం లేదని నిరాసపడుతున్నారు. అందువల్ల దానికి సంబంధించి కూడా ప్రత్యేకమైన ఆలోచన చేయాల్సిన అవసరం వున్నది. తక్షణం వారం, 10 రోజుల్లో ఎక్స్‌గ్రేషియో చెల్లించే అట్లాంటి నిబంధనలు తీసుకురావలని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.4.30

అదేవిధంగా రెంటల్స్ కనీసం 75% తగ్గించటానికి ఆలోచించాలి. గృహవసతి, విద్య, వైద్యం వారికి కూడా వర్తింపచేయటానికి కృషిచేయాలి. వాణిజ్య పన్నులకు సంబంధించి సత్యనారాయణరెడ్డిగారు బ్రహ్మాండమైన పద్యం చెప్పారు. ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రకంగా భావ వ్యక్తీకరణ చేస్తాడు. అది వారికి ఉన్న కళ. నైజాం రాజుల కాలంలో డైరెక్ట్ టాక్సెస్ ఉండేవి. ప్రజాస్వామ్యంలో పరోక్ష పన్నులు విధిస్తున్నారు. సేల్స్ టాక్స్, ఇన్‌కమ్ టాక్స్, టర్నోవర్ టాక్స్ మొదలగు అనేక రకాలైన పన్నులు ఉన్నాయి. వారు చెప్పినట్లుగా అగ్గిపెట్టె మీద, సబ్బు మీద, సిగరెట్ మీద, అన్నింటి మీద టాక్సెస్ ఉన్నాయి. అయితే అది చాలామంది ప్రజలకు తెలియదు. ప్రభుత్వం అంటే ఎక్కడో, ఎవరో అనే భావన ప్రజల్లో ఉన్నది. ప్రజలు వస్తు రూపంలో చెల్లిస్తోన్న పన్నులవల్లనే ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయనేది చాలామందికి తెలియదు. వ్యాపారస్తులందరూ జీరో వ్యాపారం చేస్తున్నారు. బిల్స్ ఇవ్వటంలేదు. సేల్స్‌టాక్స్, ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లవారు మామూళ్ల వరకే పరిమితమై వసూళ్లు చేయటంలేదు, వస్తువులు పరిశీలించటం లేదు. గత ప్రభుత్వం చేసిందా, ఈ ప్రభుత్వం చేస్తోందా అనే విషయం ప్రక్కనపెడితే చాలా సంవత్సరాల తరబడి, ప్రజాస్వామ్యం వచ్చిన తరువాతనుండి ఈ పరోక్ష పన్నుల విధానం కొనసాగుతోంది. వాణిజ్య పన్నులశాఖవారు ఈరోజు రూ.213,67,29,000 సభ ఆమోదం కొరకు పెట్టారు. అనేక వందల కోట్ల రూపాయల టాక్స్ ఎగవేయబడుతోంది. దీనిని లోతుగా అధ్యయనం చేయాలి. వస్తువుల రూపంలో ప్రజలు కడుతున్న పన్నులు మరలా ప్రభుత్వ ఖజానాకు రావటంలేదు, మధ్యలోనే పోతున్నాయి. వాటిని వసూలు చేయటానికి డిపార్ట్‌మెంట్‌లవారు ప్రత్యేకమైన శ్రద్ధ కనపరచాలి.

హోంశాఖామాత్యులకు సంబంధించి మనం పరిశీలన చేస్తే వారు మార్పులు జరుగుతున్నాయని చెబుతున్నారు. నక్సలైట్స్ సమస్యను సామాజిక, ఆర్థిక సమస్యగా గుర్తించి వారితో చర్చించి సమస్యలు పరిష్కారం చేసి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నారు. దానికి అభినందనలు. ఇది సరిపోతుందా అని అడుగుతున్నాము. నిరుద్యోగ యువకులు నిరాశా నిస్పృహలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిలేక వందలాది మంది, వేలాదిమంది దిక్కుతోచక ఉన్నారు. సత్యనారాయణరెడ్డిగారు చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీవారు భూసంస్కరణల చట్టం తీసుకురావాలని కోరుతున్నారని వారు చెప్పారు. ఇప్పటికే ఈ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు చెప్పాము. రాష్ట్రంలో చాలా ఖాళీ భూములు ఉన్నాయి. వాటిని పంచాలి. దీనిపై

సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది. గత ప్రభుత్వం చేయలేదు. ఈ ప్రభుత్వం వ్యవసాయదారుల, కూలీల, గ్రామీణ ప్రజల సంక్షేమంగురించి ఆలోచించే ప్రభుత్వమైతే తప్పనిసరిగా ఈ భూసంస్కరణలను పరిశీలించాలి. గతంలోనే ఈ విషయాలను చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాము. అనేక మిగులు భూములు రాష్ట్రంలో ఉన్నాయి. బంజరు భూములు, ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయి. వాటిని బయటకుతీసి భూదాన ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తే కొంతవరకైనా ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి అవకాశం ఉన్నది.

నిరుద్యోగ యువకులందరకూ ఈనాడు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాల పరిస్థితి ఏమిటో ఈనాడు తెలిసిపోయింది. ప్రపంచబ్యాంక్ ఉత్తర్వులకు లోబడి అనేక డిపార్ట్‌మెంట్స్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగులను పెట్టారు. పురపాలకశాఖలో హెల్త్‌కేర్ తీసుకోవటానికి అక్కడ హెల్త్ వర్కర్స్‌ను పెట్టారు. ఇప్పుడు వారందరూ వస్తే మంత్రిగారివద్దకు తీసుకెళ్లి మాట్లాడితే చాలా పురపాలకసంఘాలలో ఈ పరిస్థితి వచ్చినట్లు తెలిసింది. విద్య, వైద్యం ప్రైవేటుపరం అవుతున్నాయి. ఆఖరకు స్త్రీ, శిశు సంక్షేమశాఖకు కూడా ప్రైవేటు జాడ్యం వ్యాపించినది. కన్‌సాలిడేటెడ్ శాలరీస్ పేరుతో ఈ రకమైన పద్ధతి ఈ రాష్ట్రంలో వ్యాపించినది. వేరెక్కడా లేదు. అంతా ప్రైవేటుమయం అనిపిస్తోంది. రోశయ్యగారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించారని, వారందరినీ రెగ్యులరైజ్ చేయాలంటే సుమారు రూ.1092 కోట్లు ఖర్చయ్యే అవకాశం ఉందని, ఏమి చేయాలనేది ఆలోచిస్తున్నామని చెప్పారు. ఈనాడు కాంట్రాక్ట్ లేబరర్స్ అందరూ ఆవేదనలో, నిరాశా నిస్పృహలలో ఉన్నారు. వారి బాధలను అర్థంచేసుకుని దీనికి తప్పనిసరిగా ఒక ఫార్ములా రూపొందించుకుని ఈ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటానికి, వారి బాధలు తొలగించటానికి ప్రత్యేకమైన కృషిచేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రవాణా రంగాన్ని పరిశీలిస్తే మంత్రిగారు మొన్న ఆర్.టి.సి. గురించి ఒక విషయం చెప్పారు. ఆర్.టి.సి.కి ఎందుకు నష్టాలు వస్తున్నాయి? పుండు ఎక్కడ ఉంది? ఎలాంటి మం దుతో ఈ పుండు తగ్గుతుంది? 1997-98 నుండి ఆర్.టి.సి.కి నష్టాలు వస్తున్నాయి. 2003-04 సంవత్సరానికి రూ.1000 కోట్ల నష్టం వచ్చింది. ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల వరకు వడ్డీ చెల్లించవలసి వస్తోంది. ఆర్.టి.సి.పై భారం పడుతోంది. దీనికి కారణం ఏమంటే అనధికారికంగా అనేక బస్సు సర్వీసులు రూట్స్‌లో తిరుగుతుండటమే. ఒక బస్సు నంబరుతో మూడు బస్సులు మార్చిమార్చి తిప్పుతున్నారు. ఆర్.టి.ఓ. డిపార్ట్‌మెంట్‌వారు మామూళ్లు తీసుకుని ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. అనధికారికంగా అనేక బస్సు సర్వీసులు వివిధ రూట్స్‌లో తిరుగుతున్నాయి కాబట్టే నష్టాలు వస్తున్నాయి. అనాథరైజ్డ్ వెహికిల్స్‌ను కంట్రోల్ చేయగలిగితే తప్పనిసరిగా రూ.450 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. లారీల సమ్మె జరిగిన సందర్భంగా ఆర్.టి.సి.కి ఒక్క రోజుకు రూ.50 లక్షల కలెక్షన్ ఎక్కువ వచ్చింది. ప్రొద్దున రోడ్డు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే దానిపైన డిస్కస్ చేశాము. వాటిని అరికట్టటానికి, లారీలలో ప్రయాణికుల ప్రయాణం నిషేధించి అనాథరైజ్డ్‌గా తిరిగేవాటిని కంట్రోల్ చేయగలిగితే ఆర్.టి.సి.కి లాభాలు వస్తాయి. కర్ణాటక, తమిళనాడులలో రూరల్‌లో 5.2%, అర్బన్‌లో 1.2% టాక్స్ వసూలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 12.5%, 12.10% ఆర్.టి.సి. బస్సులపై టాక్సెస్ వసూలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుని ఈ టాక్స్‌ను మనం తగ్గించగలిగితే రూ.100 కోట్లు ఆదా అవుతుంది. ఆర్.టి.సి.లో 100%, 50% కన్‌సెషనల్ పాసెస్ ఉన్నాయి. వాటిక్రింద రూ.100 కోట్లు, రూ.50 కోట్లు చెల్లించవలసి వస్తోంది. వాటిని ప్రత్యేకంగా ఆలోచించాలి.

మన రాజ్యాంగం ప్రజలకు కూడు, గుడ్డ, విద్య, ఆరోగ్యం హక్కులను ప్రసాదించినది. రోజురోజుకి విద్యారంగంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాము. ఈనాడు సర్వశిక్షా అభయాన్ పథకం క్రింద తరగతి గదుల కొరతను నివారించటానికై క్రొత్త తరగతి గదులను మంజూరుచేసే అవకాశం వచ్చింది. ఈ దిశలో ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ పెరగుతున్న జనాభాకు తగినన్ని సౌకర్యాలు అందించటంలో వైఫల్యం చెందటం జరుగుతోంది. ఈ విషయమై తప్పనిసరిగా ఆలోచన చేయాలి. ఈనాడు అక్కడ ఒక హైస్కూలు, ఇక్కడ ఒక హైస్కూలు ఉంది. మండల స్థాయిలో బాలికల హైస్కూల్స్ లేవు. ప్రతి మండలానికి ఒక బాలికల హైస్కూల్ ఏర్పాటుచేయాలి. అదేవిధంగా 20, 30 సంవత్సరాలుగా స్కూల్స్‌లో స్వీపర్స్ పనిచేస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయలేదు. దానిగురించి కూడా ఆలోచించాలి. అదేవిధంగా ప్రత్యామ్నాయం చూసిన తరువాతనే విద్యా వాలంటీర్ల వ్యవస్థను రద్దుచేయాలి. లేకపోతే ప్రజలనుండి వ్యతిరేకత వస్తుంది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి వంట గదులు అక్కడ ఒకటి, ఇక్కడ ఒకటి ఉన్నాయి. వర్షం వచ్చినప్పుడు వంట స్కూల్స్‌లోనే చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. గత ప్రభుత్వం ప్రత్యేకంగా గదులు కట్టిస్తామని చెప్పినప్పటికీ కట్టించలేదు. ఇప్పుడైనా వాటిని కట్టించకపోతే మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగా నిర్వహించలేము. ఉన్నత విద్యకు సంబంధించి మాట్లాడవలసి వస్తే జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో అందరూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ పనిచేస్తున్నారు. వారిని కనీసం రెన్యువల్ చేయమన్నాము. రెన్యువల్ చేస్తామన్నారు. దీనిపై తొందరగా నిర్ణయం తీసుకోవాలి. జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. కనీసం 100 సీట్లు పెంచాలని కోరుతున్నారు. విద్యార్థులు పెరుగుతున్నారు కాబట్టి లెక్చరర్స్ సంఖ్యను కూడా పెంచాలి. ప్రభుత్వం తప్పనిసరిగా పాజిటివ్‌గా ఆలోచించి వీరి సంఖ్యను కూడా పెంచాలి.

సా.4.40

అధ్యక్షా, మీరు మండలానికొక జూనియర్ కాలేజీ, నియోజకవర్గానికొక డిగ్రీ కాలేజి కొప్పున ఏర్పాటు చేస్తామని అన్నారు.వాటిని తప్పనిసరిగా ఏర్పాటు చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ నాడు ప్రైవేట్ విద్య చాలా కాస్ట్‌లీ అయిపోయింది. ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా ఆలోచించాలి. సాంకేతిక విద్య విషయానికి వస్తే మన రాష్ట్రంలో 234 ఇంజనీరింగ్ కాలేజీలున్నప్పటికీ సరియైన ప్రమాణాలు వున్నవి కేవలం 70 మాత్రమే వున్నాయి.దాదాపుగా అన్ని కాలేజీల వాళ్లు నిబంధనలకు నీళ్లొదిలి డబ్బు సంపాదించాలనేధ్యేయంతో కేవలం వ్యాపారాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కాలేజీ స్థాపించడం కోసం NOC తీసుకునే సమయంలో 20 ఎకరాల స్థలం చూపించి AICTE వారికి 10 ఎకరాల స్థలం మాత్రం చూపించిఅబద్దాలు చెప్పి ఒకే భవనంలో ఇంజనీరింగు, ఎమ్. సి. ఎ. కాలేజీలను నిర్వహిస్తున్నారు. మా కరీం నగర్ జిల్లాలో వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ మరియు ప్రకాశం జిల్లాలోని ఒక కాలేజీకి సంబంధించిన విషయం గౌ.ముఖ్యమంత్రి గారిదృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంజనీరింగ్ కాలేజీల వాళ్లు సంవత్సరానికి రు.75 వేల ఫీజును వసూలు చేయవలసివుండగా విద్యార్థుల తలిదండ్రులపై ఒత్తిడి తెచ్చి ఏదో కన్సెషన్ ఇస్తామని చెప్పి నాలుగు సంవత్సరాల ఫీజును ఒకేసారి వసూలు చేస్తున్నారు. ఆ కాలేజీలలో సరియైన క్వాలిటీ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఇక వైద్య రంగం విషయానికివస్తే ప్రభుత్వ కాలేజీలు వున్నవి వున్నట్లుగానే వున్నప్పటికీ ప్రైవేట్ రంగంలో ఎన్నో కాలేజీలు వచ్చినప్పటికీ వాటిలో కూడ సరియైన ప్రమాణాలు కొరవడ్డాయని చెప్పకతప్పదు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల విషయానికి వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన అప్పుతో అందమైన సుందర భవనాలను నిర్మించింది. అందులో డాక్టర్లు మొదలుకొని ఏ ఎన్ ఎమ్‌లు, పారిశుధ్య పని వారలతో సహా మొత్తం కాంట్రాక్ట్ బేసిస్ నియామకాలు జరపడం వల్ల వారు సక్రమంగా పని చేయడం లేదు. అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన యూజర్స్

ఛార్జీలను ఈ ప్రభుత్వం రద్దు చేస్తానంటున్నది. దానిని రద్దు చేసినట్లయితే దానికొక ప్రత్యామ్నాయం చూపవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఈనాడు వైద్య ఖర్చులు ఎంతగా పెరిగిపోయాయంటే వాటిని ధనవంతులు కూడా భరించలేని సరిస్థితి వుంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండె, కిడ్నీ లాంటిఖరీదైన వైద్యాల విషయంలో పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా వైద్యం కల్పించవలసిన అవసరముంది. మేము ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. అక్కడ సరియైన బెడ్స్ లేక రోగులు కిందనే పడుకునే పరిస్థితి వుంది. కాబట్టి వైద్య రంగం విషయంలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించి పేద వర్గాల వారికి వైద్య సౌకర్యం కల్పించవలసిన అవసరముంది. ఇక మునిసిపాలిటీల విషయానికి వస్తే 74వ రాజ్యాంగ సవరణ ద్వారా వాటికి 18 అంశాలను ప్రభుత్వం దారాదత్తం చేయవలసిన అవసరముంది.ఈరోజు వరకు మీరు ఎన్ని చేశారని అడుగుతున్నాను. ఈ నాడు కేరళ, పశ్చిమ బెంగాల్, కర్నాటక రాష్ట్రాలలో స్థానిక సంస్థలకు బడ్జెట్‌లో 30 శాతం, 40 శాతం, 50 శాతం కేటాయించి వాటిని ఆర్థికంగా పరిపుష్టం చేయడంతో పాటు అన్ని అధికారాలనుకూడా కట్టబెట్టడం జరిగింది. కాని మన రాష్ట్రంలో అలా జరగడం లేదు. ఇంతకు ముందే మన గౌరవ సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు మన మునిసిపాలిటీలలో కంపు కొడుతున్న మురుగు కాలువల గురించి ఒక పాట రూపంలో వర్ణించడం జరిగింది.

కాబట్టి మునిసిపాలిటీలలో ప్రధానంగా మంచినీరు, డ్రైనేజి, వీధి దీపాల విషయంలో అత్యంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. అలాగే మునిసిపాలిటీలలో కాంట్రాక్ట్ నియామకాల విషయంలో కూడా సమగ్రమైన పద్ధతిలో ఆలోచన చేయవలసిన అవసరముంది.

ఇక పంచాయతి రాజ్‌కు సంబంధించి స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా ప్రజా ప్రతినిధులే. వారు కూడా ప్రజలతో ఎన్నికకాబడ్డవారే. కాబట్టి వారికి కల్పించవలసిన అధికారాలు, విధుల విషయంలో కూడా ప్రభుత్వంతగిన చర్య తీసుకోవలసిన అవసరముంది. పంచాయతి రాజ్ సంస్థలకు ప్రభుత్వం 29 అంశాలను దారాదత్తం చేయవలసిన అవసరముంది. గత ప్రభుత్వం కొన్నింటిని చేశామని చెప్పింది కాని అవన్నీ తప్పుల తడకలే. కాబట్టి ఈ ప్రభుత్వమైనా ఆ 29 అంశాలను ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(బెల్ మోగింది)

అధ్యక్షా, నేను ఇతర విషయాలు ఏమీ మాట్లాడడం లేదు. డిమాండ్ల మీద మాట్లాడ లేదు కాబట్టి ఇప్పుడు మాట్లాడుతున్నాను. నేను అనవసరంగా ఒక్క విషయం కూడా మాట్లాడడం లేదు. మా సలహాలూ, సూచనలూ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరముంది.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడ వలసి వుంది కాబట్టి గౌరవ సభ్యులు తాము మాట్లాడవలసింది క్లుప్తంగా మాట్లాడవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్ వెంకట రెడ్డిః అధ్యక్షా, నేను అనవసర విషయాలు ఏమీ మాట్లాడడం లేదు. నేను సభా సమయం వృథా చేయడం లేదు. తెలుగుదేశం మరియు కాంగ్రెస్ సభ్యులే ఒకరినొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ సమయం వృథా చేయడం జరిగింది. మేము కమ్యూనిస్టులము. ప్రజలకు సంబంధించిన సమస్యలనే ప్రస్తావించడం ద్వారా వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము.

వాటిని కూడా వినే ఓపిక లేకపోతే ఎలా? మేము ఈ సభలో నవ్విస్తున్నామా, లేకపోతే పాటలు పాడుతున్నామా? ప్రజా సమస్యలపరిష్కారం గురించి ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము.

అధ్యక్షా, ఇక బీసీ సంక్షేమంవిషయంలో నిధులు తక్కువగా కేటాయించడం జరిగింది. మేము గతంలో కూడా పాయింటౌట్ చేశాము. ముఖ్యంగా చేనేత కార్మికుల విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరముంది. ఈ మధ్యనే కొండా కిష్టయ్య అనే సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు తన కుటుంబ సభ్యులకు విషమిచ్చి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అతని పిల్లలను తీసుకొచ్చి వారిని ఆదుకోవాలని మేము ముఖ్యమంత్రి గారికికూడా చూపించడం జరిగింది. ఈ నాడు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకోవలసిన అవసరముంది. వారి బ్రతుకులు అత్యంత దయనీయ పరిస్థితుల్లో వుండడం వల్ల పోచంపల్లి, గట్టుప్పల్, చుండూర్, సిరిసిల్ల మొదలైన చోట్ల దాదాపు60, 70 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈనాడు తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని సిరిసిల్లలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.

కాబట్టి ప్రభుత్వం వారిని తప్పకుండా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పెద్దలు రోశయ్య గారికి చేనేత కార్మికుల సమస్యలు బాగా తెలుసు. వారు ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రులు కాబట్టి వారు తప్పకుండా వారిని ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో చొరవ చూపిస్తారని ఆశిస్తున్నాను. కాబట్టి చేనేత కార్మికుల ఆత్మహత్యలను తప్పకుండా ఆపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబానికి లక్షరూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను. అలాగే రాష్ట్రంలో మత్స్యకారులు, గొర్రెల పెంపకందారులు, కమ్మర, కుమ్మరి, వడ్రంగం రజక,మొదలైన చేతివృత్తులు చేసుకునే వారికివున్న సమస్యలు కోకొల్లలు వారి సమస్యల పరిష్కారం విషయంలో తగిన శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో చేతి వృత్తుల వారి కోసం ప్రవేశపెట్టిన ఆదరణ పథకంను అటక ఎక్కించిన పరిస్థితి వుంది. ఈ ప్రభుత్వం చేతి వృత్తుల వారికి సరియైన న్యాయం చేస్తామని మొన్న కూడా ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పారు. కాబట్టి వారికి తప్పకుండా న్యాయం చేయాలని నేను కోరుతున్నాను. ఇక స్త్రీ, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమం విషయానికొస్తే ఈ రాష్ట్రంలో ప్రధానంగా 50 శాతం జనాభా వున్న మహిళల సంక్షేమం కోసం , బాలికల సంక్షేమం కోసం కనీస సౌకర్యాలు కల్పించి దారిద్ర్య రేఖకు దిగువన వున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన వాందరికీ ICDS ద్వారా అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ప్రపంచబ్యాంకు సహాయంతో ముందుగా 42 ICDS ప్రాజెక్టులు ఆ తరువాత వంద ప్రాజెక్టులు మంజూరయ్యాయి. వాటిలో CDPOలను, అసిస్టెంట్ CDPOలను సూపర్వైజర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం చేసివున్నారు.కాని వారికి జీతాలు చెల్లించనందువల్ల వారు ఈ రోజున బజారులో పడ్డారు. వారి భవిషత్తు అగమ్యగోచరంగా వుంది.వారి గురించి తగిన చర్యలు తీకోవలసిన అవసరముంది. అదేవిధంగా స్వశక్తి గ్రూపులకు చెందిన మహిళలకు మూడు శాతం వడ్డీకే రుణాలిస్తామని చెప్పడం జరిగింది.దాని గురించి నిన్న కూడా చెప్పారు. కాబట్టి ఆ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.
సా.4.50

అలాగే ఈ సహకార రంగానికి సంబంధించి డిమాండ్స్ మీద మాట్లాడినపుడు చెప్పాను, అంతకంటె ఎక్కువ చెప్పదలుచుకోలేదు. అందరి సలహాలు తీసుకుంటామని మంత్రిపర్యులు చెప్పారు, ఆవిధంగా తీసుకుని సహకార రంగాన్ని తప్పకుండా పునర్‌వ్యవస్థీకరించి, మార్పులు చేసి ప్రజలకు అందుబాటులో వుండేలా

చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి చూస్తే, ఈరోజు మెట్ట ప్రాంతాలలో నీరు అందే పరిస్థితి లేదు. Central Protective Water Supply Scheme(CPWSS) వంటి కాంప్రెహెన్సివ్ స్కీములను చేపట్టవలసిన అవసరం వుంది. దానికి సంబంధించి 25 శాతం, కేంద్రం 75 శాతం పెట్టుకుని అటువంటి పథకాలు ఏర్పాటు చేసి, ఎక్కడెక్కడైతే ప్రాజెక్టులున్నాయో అక్కడి నుంచి లిఫ్ట్ పెట్టి తద్వారా గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రజలందరికీ ఫిల్టర్ బెడ్స్ ద్వారా శుభ్రమైన నీటిని అందించే విధంగా ఆలోచన చేయాలి.

గత ఎన్నికల ముందు దీపం పథకం ముందు గ్యాస్ కనెక్షన్ ఇచ్చారు. ఆ ప్రొసీడింగ్స్ మహిళల చేతుల్లో వున్నాయి. అసలు కనెక్షన్స్ రావడం లేదు. గ్యాస్ ఏజన్సీకి పోతే ప్రభుత్వం ఆపమని చెప్పిందని అంటున్నారు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన వారికి గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ కొంచెం నిర్వీర్యంగా వుంది. ఒక రకమైన గందరగోళం అక్కడ వుంది. అసలు అర్హులైన వారికి రేషన్ కార్డులు లేవు. మనమంతా గ్రామాలకు వెళితే పరిస్థితి తెలుస్తుంది. చాలా మంది మాకు బియ్యం రావడం లేదు, కార్డులు లేవని చెబుతున్నారు. అందువల్ల ఈ వ్యవస్థను పటిష్టపరచడానికి చర్యలుతీసుకొని అమలు పరచాలి. దానికి సంబంధించి రూ. 30వేల ఆదాయ పరిమితిని పెట్టుకుని తద్వారా మళ్లీ సర్వే చేసి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించి వాళ్లను ఆదుకోవాలని కోరుతున్నాను.

అలాగే కార్మికశాఖకు సంబంధించి అసంఘటిత రంగంలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వాళ్లకు గ్రాట్యుటీ గాని, ఫిఎఫ్ గాని ఏర్పాటు చేయబడలేదు. పబ్లిక్ సెక్టారును కాపాడవలసిన అవసరం వుందని మొన్న కూడా చెప్పాను. స్వావలంబన పేర ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను నిలబెట్టడానికి రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయమని చెప్పాం . ఇప్పుడు కూడా అదే చెబుతున్నాను. అసంఘటిత కార్మికుల పరిస్థితి గురించి కూడా ఆలోచన చేయ వలసిన అవసరం వుంది. పబ్లిక్ సెక్టారును కాపాడడం ద్వారా ప్రైవేటు సెక్టారునుంచి వచ్చే పోటీని ఎదుర్కోవచ్చని గతంలో కూడా చెప్పాం . ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈరోజు ప్రైవేటు సెక్టారు బలపడింది, పబ్లిక్ సెక్టారు బలహీనపడే దశలో వుంది. దాన్ని బాగు చేయవలసిన అవసరం వుంది. అలాగే సాంఘిక సంక్షేమానికి సంబంధించి ఎస్.సి. హాస్టల్స్‌కు చాలా చోట్ల బిల్డింగులు లేవు. ఈ బిల్డింగులకు సంబంధించి బడ్జెటులో కేటాయింపులు చేయలేదు. చాలా చోట్ల ఎస్.సి. పిల్లలందరికీ కూడా సరైన వసతి లేక , చదువుకోవడానికి వీలు లేక హాస్టల్స్ వుండే వారి విద్యా ప్రమాణాలు తగ్గిపోయే పరిస్థితి కనబడుతోంది. కావున తక్షణమే ఎస్.సి. హాస్టల్స్‌కు బిల్డింగులు ఏర్పాటు చేసి, విద్యా ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజన సంక్షేమానికి సంబంధించి కొన్ని మార్పులు తీసుకొచ్చి ఐటిడిఏ పథకాలు తీసుకొస్తామని బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. ఐటి డిఏ లు ఏర్పాటు చేసి ఆ గిరిజనులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ న్యాయ పాలనకు సంబంధించి న్యాయ పంచాయతీలు ఏర్పాటు చేయాలని గతంలో అనేకసార్లు చర్చలు జరిపాము. మన రాష్ట్రంలో ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల మధ్య వచ్చే పొరపొచ్చాలు,భేదాభిప్రాయాలు, తగవులకు సంబంధించి పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగీతిరిగీ నిరాశ పడుతున్నారు. అందుకుగాను దానికి ఒక ప్రాతిపదిక తీసుకుని న్యాయ సంచాలక వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా పేద ప్రజలకు అందుబాటులో వుండేలా న్యాయాన్ని ఏర్పాటు చేయాలి. ఈరోజు న్యాయవ్యవస్థ ఏవిధంగా వుందో మనకందరికీ తెలుసు . నేను కామెంట్ చేయడం లేదు . మూడు, ఐదు సంవత్సరాలకు గాని తీర్పులు వచ్చే పరిస్థితి లేదు. దానిగురించి సీరియస్‌గా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇలాంటి సమస్యలపై డిమాండ్స్‌లో చర్చించి, పరిపుష్టంగా

మాట్లాడడానికి అవకాశం వుండేది, కాని నేడు డిమాండ్స్ మీద చర్చించే అవకాశం లేక, పరిమితమైన సమయంలో అనేక అంశాల మీద మాట్లాడాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. ఏ డిమాండ్‌కు ఆ డిమాండ్ మీద మాట్లాడితే ప్రయోజనకరంగా వుంటుంది.

అలాగే ఉచిత విద్యుత్‌కు సంబంధించి ప్రభుత్వానికి అభినందనలు తెలిపాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకరావాలి. ఉద్యోగుల బాధ్యతలేమిటి? వారిలో జవాబుదారీతనం పెంచాలి. క్రింది స్థాయి ఉద్యోగులకు అసలు పట్టింపే లేదు. బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. దాన్ని స్ట్రీమ్‌లైన్ చేసి, మార్పులు తీసుకరావాలి. ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్ మెయిన్‌టెనెన్స్ ఇవన్నీ కాంట్రాక్ట్ బేసిస్‌లో వున్నాయి. వాటిని మార్పు చేసి కాంట్రాక్ట్ బేసిస్‌లో కాకుండా ప్రభుత్వ రంగంలో ప్రభుత్వం ద్వారా నిర్వహించే విషయాన్ని ఆలోచించాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏదేమైనా ప్రాజెక్టులను పూర్తి చేయాలనే పట్టుదలతో కనబడుతున్నారు. నిన్న కూడా మేమంతా కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాదసాగర్ ప్రాజెక్టుగా నామకరణం చేసి శంఖుస్థాపన చేశాం . చాలా సంతోషంగా వుంది. ఎందుకంటే తెలంగాణాకు గోదావరి జలాలు తప్ప మరొక మార్గం లేదు. గోదావరి జలాలు వంపులో పోతున్నాయి, తెలంగాణా మిట్టమీద వుంది. ఈ విషయంపై చాలా కాలంగా ఉద్యమాలు నిర్వహించినా ఫలితాలు రాలేదు. ఇప్పుడు ప్రభుత్వం స్పందించి ఐదు సంవత్సరాలలో 26 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. వీటికి అదనంగా నాలుగు ప్రాజెక్టులను తీసుకుంటామని కూడా చెప్పారు. దుమ్ముగూడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులు అటు పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా గోదావరి జలాలు వృధా గాకుండా, సముద్రంలో కలిసిపోకుండా, మన తెలంగాణాను సస్యశ్యామలం కావడానికి తోడ్పడాలని కోరుతున్నాను. అందుకే గతంలో కూడా చెప్పాం, ఈ బడ్జెటులో వెనుకబడ్డ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకమైన బడ్జెటు రూపకల్పన చేయబడలేదు. అందులో ప్రధానంగా చారిత్రాత్మకంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం విషయంలో ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ ఏర్పాటు చేసి వుంటే బాగుండేది. ఈ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వం దాని గురించి ఆలోచించి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేసి అమలు చేయడానికి పూనుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను. చేనటుపంటి బడ్జెటు కేటాయింపులన్ని కూడా సక్రమంగా ఖర్చు చేసి ప్రజల సంక్షేమానికి తోడ్పడి తద్వారా ప్రజల బాగుకు తోడ్పడం ద్వారా పేద ప్రజలను దారిద్ర్య రేఖ పైకి తీసుకరావడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ ద్రవ్య వినిమయ బిల్లును పూర్తిగా ఆమోదిస్తూ బలపరుస్తున్నాను. గత ప్రభుత్వం ఐ.టి. నే బ్యూటీ అని అన్నది. వ్యవసాయం దండగన్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలందరూ కూడా రైతుకు న్యాయం జరగడం లేదనే ఉద్దేశ్యంతో , 75 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడిన జీవన విధానానికి జీవం పోసేలా ఈ రైతు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కాపున రైతు ప్రభత్వంగా గుర్తింపు తెచ్చుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది.

వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినందువల్లే రైతుల ఆత్మహత్యలు జరిగా యనే విషయం మనకందరికీ తెలుసు . అటువంటి పరిస్థితుల నుంచి రైతులను కాపాడడానికి ఈ ప్రభుత్వం ప్రకటించిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గాని, అదే విధంగా వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యతను ఇచ్చి పెద్ద పీట వేస్తూ బడ్జెటు కేటాయింపులు చేయడం జరిగింది. సాగునీటి ప్రాజెక్టులలో కొన్నింటిని మూడు సంవ త్సరాలలో, మరి కొన్నింటిని ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం తాను చెప్పిన మాట మేరకు ఆ ప్రాజెక్టులను సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయడానికి గట్టిగా కృషి చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా మా పాలమూరు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా . గతంలో కూడా మేము చెప్పాం, మొన్న కూడా మేము సభలో చాలాసార్లు విన్నవించుకోవడం జరిగింది. ప్రభుత్వాన్ని మరొకసారి గట్టిగా కోరుతున్నాను, మా జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ మూడు సంవత్సరాలలో పూర్తి చేసి, వలసలకు నెలవైన మా జిల్లాను ఆదుకోవా లని. మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలు అత్యధికంగా వున్నాయి. దేశంలో ఎక్కడ చూసినా పాలమూరు కార్మి కులే కనిపిస్తారు. హైదరాబాదులోని టోలిచౌకిలోగాని, ఇంకెక్కడైనా సరే కూలీ కనిపిస్తే అతను పాలమూరు చెందిన వాడై వుంటాడు. వందల, వేల మంది కార్మికులు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వలస వచ్చారు. వీళ్లందరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో వీరికి ఉపాధి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆవిధంగా వారికి ఉపాధి కల్పించడానికి ఎటువంటి కార్యక్రమాలు చేయ దలుచుకు న్నారు, ఏవిధంగా ఉపాధి కల్పిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

సా.5.00

క మహబూబ్‌నగర్ జిల్లా కరువుకు నిలయమైన జిల్లా. వలసలతో, కరువుతో, త్రాగునీటికి కూడా ఇబ్బంది ఉంది. గ్రామ గ్రామంలో బోర్లు ఎండిపోయి, వందల ఫీట్లు లోతుకు పోయినా నీళ్లు రాక , రెండు, మూడు కి. మీ వెళ్లినా త్రాగునీరు తెచ్చుకునే పరిస్థితి లేదు. సైకిల్సు మీద, బండ్ల మీద పెట్టుకొని నీరు తెచ్చుకొనే పరిస్థితి ఉంది. మాజిల్లాలో శాశ్వత మంచినీటి పథకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా నియోజక వర్గానికి సంబంధించి జూరాల ప్రాజెక్టు మా ప్రాంతంలో ఉంది. ఆ నీటిని ఉపయోగించుకునే పరిస్థితి లేదు. ఆ ప్రాజెక్టు క్రింద ఎన్నో గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు లేని పరిస్థితి నెలకొంది. ఆ నీటిని ఉపయోగించుకునేలా శాశ్వతంగా త్రాగునీటి పథకాన్ని చేపట్టాలని , ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరాకు ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయించి, ఆ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహబూబ్ నగర్ జిల్లాలో రైతులు కరెంటు సమస్యను ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్లు సర్వే నెంబర్ల ప్రకారం ఇస్తే వాటిని కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్నారో, స్వంత పొలాలకు ఏర్పాటు చేసుకున్నారో తెలియదు. కాని, ఆ ట్రాన్స్‌ఫార్మర్లను తెచ్చి ఆ సర్వే నెంబర్లలో పెట్టేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. లో ఓల్టేజి సమస్య ఎక్కువగా ఉండడం వల్ల మంచినీటి కోసం మోటర్లు వేసుకునే పరిస్థితి లేదు. అటువంటి చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, లోఓల్టేజి సమస్యను తీర్చాలని కోరుతున్నాను.

మా ప్రాంతం ఎడ్యుకేషన్‌లో కూడా చాలా వెనుకబడి ఉంది. జిల్లా మొత్తం ఎక్కడకు వెళ్లినా చదువులో వెనుకబడి ఉన్నారు. మా జిల్లాలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, మండలానికి ఒకటి చొప్పున, మహిళా జూనియర్ కాలేజి, మహిళా డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. జూనియర్ కాలేజీలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. మండలం లెవెల్‌లో చిన్న చిన్న స్కూల్సును అప్‌గ్రెడేషన్ చేయవలసిన అవసరం ఉంది. మండల హెడ్ క్వార్టర్సులో సరైన టీచర్స్ లేక సరైన నదుపాయాలు లేక స్కూలు బిల్డింగ్‌లు లేక పిల్లలు చెట్ల క్రింద పాఠాలు చదువుకునే పరిస్థితి ఉంది. స్కూల్సుకు కాంపౌండ్ వాల్స్ లేవు. సరైన వసతులు కల్పించాలి. స్కూల్సులో ఉన్న పిల్లల స్ట్రెంగ్త్‌ను బట్టి ఉన్న స్కూల్ బిల్డింగ్ నిర్మించాలని, కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా బిసి, ఎస్‌సి, గర్ల్స్ హాస్టల్సు కొరత ఉంది. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో ఒక హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి. మండల హెడ్ క్వార్టర్సులో బిసి హాస్టల్సుతోబాటు, ఆడపిల్లలకు హాస్టల్సును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దూర ప్రాంతాలకు ఆడపిల్లలను పంపే పరిస్థితి లేదు. బిసి రెసిడెన్షియల్ స్కూల్సు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కాలేజీలు లేవు అందువల్ల వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హాస్టల్సులో సీట్లు పెంచవలసిన అవసరం ఉంది. గ్రామాలలో వారి పిల్లలను మంచి స్కూల్సుకు పంపి చదివించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. చదువుకునే అవకాశం కల్పించాలంటే కొత్త కొత్త హాస్టల్సును ఏర్పాటు చేయాలి.

మెడికల్ అండ్ హెల్త్ : హాస్పిటల్సులో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. అక్కడ స్టాఫ్ ఒకరికొకరు సరిగా ఉండరు. స్టాఫ్ సరిగా లేని కారణంగా సరైన సేవలు అందించే స్థితిలో లేమని అంటున్నారు. డాక్టర్లు లేని చోట డాక్టర్లను నియామించాలని కోరుతున్నాను. గద్వాల్‌లో వంద బెడ్స్ ఏరియా హాస్పిటల్ ఉంది. దానిలో 70 బెడ్స్ కూడా పట్టే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. చుట్టూ పందులు తిరుగుతున్నాయంటే ఎటువంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవాలి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని హాస్పిటల్సులో శుభ్రమైన వాతావరణం ఏర్పడేలా , 30 బెడ్స్ హాస్పిటల్ స్థలంలో స్టాఫ్ క్వార్టర్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

/అంతరాయం/

కొత్త వాళ్లకు మాట్లాడి అలవాటు చేసుకునే అవకాశం కల్పించాలి.

హౌసింగ్ గురించి ఆరు లక్షల ఇళ్లు కట్టిస్తామని గవర్నమెంట్ చెబుతుంది. 8,9 నెలల నుండి హౌస్ సైట్స్ పెండింగ్‌లో ఉన్నాయి. మా జిల్లాలో హౌస్ సైట్సును సెలెక్ట్ చేసి చాలా రోజులు అయినప్పటికీ గ్రామాలను విజిట్ చేయడం కాని, బెనిఫిషియర్సును గుర్తించడం కాని జరగలేదు. బెనిఫిషియర్సును గుర్తించి ఇళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ గురించి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రు.225 ఇస్తామన్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు డబ్బులు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఆరు నెలలకు, ఎనిమిది నెలలకు కూడా డబ్బులు ఇవ్వలేదు. జన్మభూమి ప్రోగ్రామ్‌కు రప్పించడం కోసం ఆరు నెలలకొకసారి ఆ కార్యక్రమానికి రావడం కోసం అలవాటు చేశారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఓల్డేజి పెన్షన్ నెల నెలా ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఇవ్వాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా చిన్న సలహా ఏమిటంటే రు.225 ఇచ్చే బదులు రు.100లు చేసి ఇచ్చినట్లయితే కొన్ని వేలమందికి ఈ డబ్బును ఇవ్వగలుగుతామనే అభిప్రాయం ఉంది. గ్రామాలలో ఎంతోమంది తిండి లేని వారు, దిక్కులేని వారున్నారు. ఎక్కువ మందికి లాభం చేకూర్చితే బాగుంటుంది. మహిళలకు రివాల్వింగ్ ఫండ్ ఎక్కువ చేస్తామని అన్నారు. గ్రామాలకు వెళితే మహిళలు రివాల్వింగ్ ఫండ్ గురించి అడుగుతున్నారు. రు.10 వేలు రివాల్వింగ్ ఫండ్ ఉన్నా రాని వారు చాలామంది ఉన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఏమి చేసిందో తెలియదు. మూడు, నాలుగు సంవత్సరాల నుంచి కట్టిన వారికి కూడా రివాల్వింగ్ ఫండ్ రాలేదు. అటువంటి గ్రూప్స్‌కు మహిళా సాధికారిత గురించి మాట్లాడడం కాదు. మనం వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

సా 5.10

మనం అటువంటి మహిళా గ్రూపులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పాము. మహిళా సాధికారిత గురించి మాట్లాడాము. కాబట్టి మనం ఖచ్చితంగా మహిళా గ్రూపులకు న్యాయం చెయ్యాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీరు–మీరు గురించి చెప్పవలసి వస్తే నీరు–మీరులో ఎనలేని అవకతవకలు జరిగాయి. ఎన్నో అవినీతి కార్యక్రమాలు జరిగాయి. చెక్ డ్యాంలు, చెక్ డ్యాంలని లెక్కలేనన్ని కోట్ల రూపాయలు తినేశారు. ఆ చెక్ డ్యాంల దగ్గర చెక్‌లు, డ్యాంలు లేవు గాని కోట్ల రూపాయల డబ్బులు మాత్రం వాళ్ల జేబులలోకి వెళ్లాయి. మనం ఆ స్థలంలోకి వెళ్లి చూస్తే అసలు ఒక్క చెక్ డ్యాంకూడా మన కళ్లకు కనబడని పరిస్థితి వుంది. మనం ఏ కార్యక్రమం చేపట్టినా డబ్బులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి వుందని కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల గురించి, రోడ్ల సౌకర్యాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో చాలా రోడ్లు వేసి బ్రహ్మాండముగా చేశామని గత ప్రభుత్వం చెబుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లు ఎక్కడా బాగుపడలేదు గాని వాళ్ల కార్యకర్తలు మాత్రం బాగు పడ్డారు. గత ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో వీళ్లు శాంక్షన్‌లు తెచ్చి, కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారు. ఈ రోజున ఆ కోట్ల రూపాయల అప్పులు దుర్వినియోగం అయ్యాయి. ఎక్కడా కూడా ప్రజలకు అందలేదు. సంక్షేమ పథకాల ద్వారా గాని, రోడ్ల ద్వారా గాని ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టినా దానిలో ప్రజలకు చేరింది మాత్రం చాలా తక్కువని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లన్నీ కూడా మరమ్మత్తులు చేయవలసిన అవసరం వుంది. రోడ్లను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. గ్రామ, గ్రామానికి బస్సును పంపే విధంగా మనం చర్యలు తీసుకోవాలి. ఇంత అధునాతనంగా రోజు, రోజుకి హైటెక్, హైటెక్ అని వాళ్లు అన్నారు. ఇంతగా అభివృద్ధి చెందుతున్నా, ఈ రోజుకి కూడా గ్రామాలకు బస్సులు వెళ్లని పరిస్థితి వున్నదంటే మనమందరమూ సిగ్గు పడవలసిన అవసరం వుంది. గ్రామ, గ్రామానికి బస్సు వెళ్లడానికి రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

ప్రజా ప్రతినిధులందరికీ కూడా ప్రభుత్వ కార్యాలయాలలో సరైన ప్రాధాన్యత, గౌరవం దొరకడం లేదని చాలా మంది ప్రజా ప్రతినిధులు బాధపడుతున్నారు. జిల్లా లెవల్‌లో గాని, సెక్రటేరియట్ లెవల్‌లో గాని ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం, గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశించాలని కోరుతున్నాను. ఈ ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదిస్తూ, అన్ని విధాలా ఈ బిల్లు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అయ్యేలా, ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గౌరవనీయులు రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లుకు సంపూర్ణముగా మద్దతు తెలుపుతున్నాను. రామకృష్ణుడు గారు చెప్పేటప్పుడు మ్యానిఫెస్టోలో వున్న అంశాలన్నీ ఈ బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కాలేదని అన్నారు. మ్యానిఫెస్టోలో వున్న ప్రతి విషయం బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ చేసినందుకు రాజశేఖర్ రెడ్డి గారిని, రోశయ్య గారిని, ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మ్యానిఫెస్టోలో వున్న విషయాలే కాకుండా, మ్యానిఫెస్టోలో లేని సోనియా గాంధీ గారి బొమ్మ వుంటే, ఆ బొమ్మతోటి కూడా రిఫ్లెక్ట్ చేసినందుకు మరొకసారి అభినందిస్తున్నాను. ఒక సజెషన్‌ను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, వ్యవసాయం, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, విద్య వీటన్నింటికీ కూడా అధిక అలొకేషన్ చేయడమే కాకుండా, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో నిన్న మా కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు వచ్చి శ్రీపాదరావు గారి ప్రాజెక్టుకు ఫౌండేషన్ స్టోన్ వేసినందుకు వారిని అభినందిస్తున్నాను. నేను అసెంబ్లీకి వచ్చిన తరువాత గమనించినదేమంటే వాస్తవానికి వీకర్ సెక్షన్స్ నుండి మాల, మాదిగ కులాలకు మంచి సౌకర్యాలు దొరకలేదు. గ్రామాలలో వున్న వీరందరూ ఇంకా అట్టడుగు జీవితమే గడుపుతూ, అట్టడుగు దశలో వున్నారు. వీరికి సంబంధించి ప్రభుత్వంలో రిజర్వేషన్స్ వున్నాయి. నిజానికి వీరిలో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా వుంది. బ్యాంకుల దగ్గరకు వెళితే వీరికి రుణాలు లభించడం లేదు. ప్రభుత్వం నుండి ఏలాంటి సదుపాయాలు లభించడం లేదు. ఇప్పుడైనా వారికి అన్ని సదుపాయాలు కల్పించి, వారిని కూడా సమాజంలో ఒక స్థాయికి తీసుకురావాలని, అభివృద్ధి చెయ్యాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి సంబంధించి వీరిలో నేత కార్మికులు, కుమ్మరి వాళ్లు వున్నారు. మా జిల్లాలోని నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. లల్లూ ప్రసాద్ యాదవ్ గారు రైల్వే మినిష్టరు అయిన తరువాత కుమ్మరి వాళ్లకు ప్రాధాన్యం లభించింది. రైల్వేలలో మట్టి ముంతలను, చెంబులను వాడుతున్న తరువాత వీరికి, చేనేత వస్త్రాలను వాడుతున్న తరువాత చేనేత రంగంలోని వారికి ప్రాముఖ్యత లభించింది. ఈ విధంగా ఆ కులాల వారికి ప్రభుత్వ ప్రోత్సాహం వుంటేనే వాళ్లు బ్రతుకుతారు, కుల వృత్తులు బ్రతుకుతాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేనట్లయితే కుల వృత్తులు పైకి రావని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అదే విధంగా స్వర్ణకారులు వున్నారు. వారిని అవుసులోళ్లు అంటారు. వీళ్లు ఎంతపని చేస్తారో తెలియదు కాని, వీరి మీద రికవరీకి సంబంధించి పోలీసుల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. స్వర్ణకారులకు సంబంధించి కర్నాటక రాష్ట్రంలో జీవో వున్నది. ఆ జీవో ప్రకారంగా మన రాష్ట్రంలోని స్వర్ణకారులను కూడా ప్రొటెక్ట్ చేసేందుకు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. మిగతా కులాలు అనగా రజకులు, మంగలులు, వడ్డెరలు, కమ్మరులు, వడ్రంగులు, గంగ పుత్రులు, బెస్త, గుండ్ల, యాదవలు వున్నారు. యాదవులలో గొల్లవారు, కుర్మరులు వున్నారు. ఈ కులాల వారందరికీ సొసైటీలు వస్తున్నాయి అని చెబుతున్నారు కాని వీరికి ఎలాంటి సదుపాయాలు దొరకడం లేదని, వీరందరినీ తప్పనిసరిగా ప్రభుత్వం ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

డియస్సి., టీచర్లు, వర్క్ ఛార్జ్ ఉద్యోగులు, ఐసిడియస్ ఉద్యోగులు, సిడిపిఓలు, ఎసిపిఓలు, సూపర్‌వైజర్స్ వీరందరూ గత ప్రభుత్వ కాలంలో ఎంప్లాయిమెంట్ పోగొట్టుకొని బయటకు వచ్చారు. ప్రభుత్వం దయతలచి వీరందరినీ మరలా ఉద్యోగాలలో తీసుకోవాలని చెప్పి మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు ప్రధానమంత్రి గారు ఇక్కడకు వచ్చినప్పుడు రోశయ్య గారు ఆల్ పార్టీ డెలిగేషన్‌ను వారి దగ్గరకు తీసుకువెళ్లి, రైల్వే లైను విషయం గురించి చెప్పారు. కరీంనగర్ – నిజామాబాద్ రైల్వే లైను వయా మెట్‌పల్లికి సంబంధించి మా రిప్రజెంటేషన్‌ను వారికి ఇచ్చినందుకు నా ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో ఇది మిస్ అయినది కాని ఈసారి ఏదైనా సప్లిమెంటరీ బడ్జెట్‌లో కరీంనగర్ – నిజామాబాద్ వయా మెట్‌పల్లి రైల్వే లైను తెప్పించేందుకు ప్రయత్నం చెయ్యాలని మీతో మనవి చేస్తున్నాను.

షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో లంబాడా తెగ వారు మా ప్రాంతములో వున్నారు. వీరికి గ్రామాలలో కాని, తండాలలో కాని ఏలాంటి సౌకర్యాలు ఇంతవరకూ రాలేదు. దయచేసి ఈ బడ్జెట్‌లో వీరికి ఎక్కువ అవకాశం వచ్చేందుకు, ఎక్కువ లాభం జరిగేందుకు ప్రయత్నం చెయ్యాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఇందిరా గాంధీ గారి హయాంలో ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను తీసుకువస్తే దేశంలో ఒక విప్లవం వచ్చింది. సామాన్యుల చేతులలో నుండి భూమి వెళ్లిపోయిన పరిస్థితి వచ్చింది. రాజశేఖర్ రెడ్డి గారికి, రోశయ్య గారికి, ఈ ప్రభుత్వానికి అప్పీలు చేసేదేమిటంటే హైదరాబాదులో గాని, గ్రామాలలో గాని వున్నవాళ్ల చేతులలో ఒక్కొక్కరి దగ్గర ఆరు,ఏడు ఇళ్లు కూడా వుంటాయి. ఒక్క ఇంటిలో యజమాని వుంటాడు, మిగతా ఇళ్లకు తాళాలు వుంటాయి. ఇళ్లు లేని వారు లెక్కలేనంత మంది వున్నారు. తప్పనిసరిగా వారందరికీ ఇళ్లు వచ్చేందుకు ప్రయత్నం చెయ్యాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మెట్‌పల్లి ఇంజనీరింగ్ కాలేజీని హైదరాబాదుకు తీసుకువచ్చారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నైనా ఆ కాలేజీని తిరిగి మెట్‌పల్లికి తీసుకురావాలి. ఈ విషయం గురించి గతంలో బడ్జెట్ చర్చ సమయంలో కూడా నేను ప్రభుత్వానికి అప్పీలు చేయడం జరిగింది.

జెడ్‌పిటిసిలు, మండల పరిషత్ ప్రెసిడెంట్స్, గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్స్, వార్డు మెంబర్స్‌కు ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఎస్యూరెన్స్ ప్రకారంగా వారికి సంపూర్ణ అధికారాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

పోలీసులకు సంబంధించి వీరిలో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే గన్‌మెన్‌లు, కానిస్టేబుల్స్, సబ్ ఇన్‌స్పెక్టర్స్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్స్ యొక్క పేస్కేల్స్ వారికి పనికి తగినట్లుగా లేక, వారికి శాలరీస్ సరిగా రావడం లేదు కాబట్టి వారికి శాలరీస్ ఎక్కువ చెయ్యాలని చెప్పి మనవిచేస్తూ, మరలా ఒకసారి రాజశేఖర్ రెడ్డి గారిని, రోశయ్య గారిని అభినందిస్తూ, ఈ ఎప్రాప్రియేషన్ బిల్లును ఆమోదించాలని అప్పీలు చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను, నమస్కారం.

సా 5.20

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు రోశయ్య గారు ప్రవేశపెట్టినటువంటి ద్రవ్య వినిమయ బిల్లులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ఇరవై ఎనిమిది రోజులుగా ఈ శాసన సభ సమావేశాలు జరుగుతున్నాయి. అందులో ప్రధానమైన శాఖలకు సంబంధించిన బిల్లులు గిలిటన్ కావడం చాలా దురదృష్టకరం. అందులో పంచాయితీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, రూరల్

డెవలప్‌మెంట్, మెడికల్, ఎడ్యుకేషన్, ట్రాన్స్‌పోర్ట్, హోం, లా అండ్ ఆర్డర్, ఇండస్ట్రీస్, ఎంప్లాయిమెంట్, లేబర్, పబ్లిక్ సెక్టార్ కంపెనీలు వంటి ప్రధాన పద్దుల మీద ఈ రోజు చర్చ కాకుండా మొత్తం గిలిటన్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కార్యకలాపాల పైన చర్చ జరిగి అందులో నుండి మంచి సారాంశమును తీసుకొని, అవి ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ విధంగా గిలిటన్ కావడం చట్ట సభలకు, మనకు అవమానం. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత పాలకపక్షం పార్టీది, ప్రధాన ప్రతిపక్షానిదే కాకుండా ఇక్కడ వున్న శాసన సభ్యులందరిదీ. అన్ని శాఖలకు, అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించినటువంటి చర్చకు సహకరించవలసిన అవసరం వుంది. ఏ లక్ష్యం కోసం అయితే ఈ విధాన సభను రాజ్యాంగములో పొందుపరచడం జరిగిందో ఆ విధానసభ వ్యవస్థకు ప్రజలు వారి పవిత్రమైన ఓట్లు వేసి, మనలను గెలిపించి వారి సమస్యల పైన చర్చించి ఒక దిశా నిర్దేశం ఇవ్వడం కోసం మనలను పంపించారో ఆ పరిస్థితి ఈ చట్ట సభలలో ప్రతిబింబించడం లేదనే విషయాన్ని మనందరమూ గుర్తించవలసిన అవసరం వుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏ రకంగా కూడా ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కాని, జారీ చేసిన ఆదేశాలు గాని అన్నీ కూడా అసంఖ్యాక ప్రజానీకానికి సంతృప్తిపరిచే విధంగా లేదు. ఇందులో ప్రధానమైనది ముస్లింలకు విద్య, ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో నెంబరు 33ని జారీ చేయడం ద్వారా కుహనా లౌకికవాదాన్ని ప్రతిబింబించే విధంగా, ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రతిబింబించే విధంగా వుందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రాజ్యం వస్తుందని చెప్పి గొప్పలు చెప్పుకోవడం జరిగింది కాని రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోయారు. రైతుల రుణం మీద మారటోరియం విధించడం వలన రైతులకు ఆ బిల్లు వలన లాభమో, నష్టమో పాలక పార్టీ మరియు ప్రభుత్వం నిజంగా ఆలోచించవలసిన అవసరం వుంది. రైతులకు ఉచిత విద్యుత్ అన్నారు కాని బడ్జెట్‌లో మాత్రం అందుకు సరిపడా నిధులు కేటాయించలేదు. ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమని ప్రజలు ఈరోజున అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి రైతులకు ఎన్ని గంటలు ఉచిత విద్యుత్ ఇస్తారో ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వాలి.

(అంతరాయం)

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు కిషన్ రెడ్డి గారిని చూస్తే నాకు చాలా జాలి వేస్తుంది. వారి పార్టీ వారు బయట ఏమి రాసి పంపితే అదే చదవాలి తప్ప అతనికి స్వేచ్ఛ లేదు. అతని చూస్తే జాలి వేస్తుంది కాబట్టి కిషన్ రెడ్డి గారిని ధైర్యంగా మాట్లాడమని ఈ సభలోని అందరమూ అతనికి అభయమిస్తున్నాము. ఎందుకు మీరు ఆత్మను చంపుకొని మాట్లాడతారు? మొదటి రోజున మాట్లాడిన దానికి మేము వ్యతిరేకం కాదు. It is on records. మీ పార్టీ వారు రాసి పంపింది చదువుతున్నాపు. ఆత్మను చంపుకొని మాట్లాడవద్దు. అది సరియైనది కాదు. వాళ్ల పార్టీ వారు చాలా కన్‌ఫ్యూజన్‌లో వుండి, ఏదో కూలిపోయినట్లు రోడ్ల వెంబడి ఆందోళన కూడా చేస్తున్నారు. వాళ్ల పరిస్థితి స్పష్టంగా అర్థమవుతుంది. ఈ మాటలన్నీ వాళ్ల పార్టీ వేదికల పైన మాట్లాడుకోమని చెప్పండి. అసెంబ్లీలో అందరూ ఒప్పుకున్నటువంటిది, సమాజమే ఒప్పుకున్నదానికి ఆ విధంగా మాట్లాడడం సరియైంది కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున కూడా నేను బి.జె.పి. తరపున మాట్లాడుతూ మంత్రిగారు అడిగారు కాబట్టి చెబుతున్నాను. నేను రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు గాని మతపరమైన రిజర్వేషన్స్

వుండకూడదు, ఆర్థిక పరమైన రిజర్వేషన్లు వుండాలని గతంలో చెప్పాను మరలా ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ విషయం గురించి మీ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఈ విషయం హైకోర్టులో సబ్‌జ్యుడీషియస్‌లో వుంది కాబట్టి దాని గురించి కిషన్‌రెడ్డి గారు ఎట్లా మాట్లాడతారు?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, రిజర్వేషన్స్ అనేవి సామాజిక పరంగా జరిగేవి తప్ప, మత పరంగా, కుల పరంగా జరిగేవి కాదు. ఈ విషయం రాజ్యాంగములో ప్రత్యేకంగా వుంది. సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్స్ ఏర్పాటు చేయబడ్డాయి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సామాజికమైనవి అంటే అంటరానిపరంగా, సామాజిక వివక్షత వున్న వర్గాలకు చట్టపరంగా, రాజ్యాంగ పరంగా మనము రిజర్వేషన్లను ఇస్తున్నాము. కాని మతపరమైన రిజర్వేషన్స్ ద్వారా మత రాజకీయాలను, కుహనా లౌకికవాదాలను ప్రోత్సహించడం అవుతుంది. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భారత రాజ్యాంగము రిజర్వేషన్ కల్పించింది. నదీజలాలను సద్వినియోగం చేస్తామని, నీటిపారుదల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన ప్రభుత్వం కృష్ణా నదీజలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే దిశలో ప్రయత్నించడం లేదు. కర్నాటక నుండి మనకు రావలసిన నీటిని రాబట్టుకోలేక పోతున్నాము. కృష్ణా నదీజలాలను ఆల్మట్టి రిజర్వాయర్ నుండి విడుదల చెయ్యమని కర్నాటక రాష్ట్ర ప్రభుత్వమును అడగడంలో మనకు న్యాయపరమైన హక్కు వుందా, లేదా? ఈ రోజున బడ్జెట్ సమావేశముల సందర్భముగా చెప్పవలసిన అవసరం వుంది.

రైతు రాజ్యం వస్తుందని, సాగునీటి ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పి కోటి ఆశలతో కలలు కంటున్న రైతాంగానికి ఈ రోజున ప్రభుత్వం ఆల్మట్టి మీద మనకు అధికారం లేదని చెప్పడం వలన రైతులు తీవ్రమైన నిరాశా, నిస్పృహలతో వున్నారు. నదీ జలాలే కాకుండా, అక్కడి నుండి పశుగ్రాసాన్ని తీసుకొని రావడానికి కూడా వీలుండడం లేదు. గత అనేక సంవత్సరాలుగా మహబూబ్ నగర్ జిల్లాకు కర్నాటక సరిహద్దు నుండి పశుగ్రాసంను తీసుకువస్తున్నాము. ఏ విధమైన పశుగ్రాసం కర్నాటక నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులకు వెళ్లకూడదని చెప్పడమే కాకుండా, దానికి సంబంధించిన జీవోను కూడా తీసుకు రావడం జరిగింది. ఈ జీవో వలన కర్నాటక సరిహద్దుల నుండి పశుగ్రాసమును కొనుగోలు చెయ్యడానికి వెళ్లిన మన రైతులను అరెస్ట్ చెయ్యడం, వారి వాహనములను సీజ్ చెయ్యడం, వారిని పోలీసు స్టేషన్‌లలో పెట్టడం జరుగుతుంది. ఈ వివరాలను గతంలో నేను ప్రభుత్వానికి అందించిన విషయాన్ని మీద్వారా మరొకసారి గుర్తుచేస్తున్నాను.

వ్యవసాయ రంగం తరువాత ఈ రాష్ట్రములో అత్యధిక జనాభా చేనేత రంగము మీద ఆధారపడి వున్నది. సరైన ఉపాధి సౌకర్యాలు లేక చేనేత రంగం చాలా వివక్షకు గురౌతుంది. చేనేత రంగానికి సంబంధించి నిధులను ఈ బడ్జెట్‌లో పొందుపరచలేకపొయ్యాము. కాబట్టి ఈ రంగములోని వారిని ఆదుకోవలసిన అవసరముందని ఆర్థిక మంత్రి రోశయ్య గారిని కోరుతున్నాను. అత్యధిక జనాభా వ్యవసాయ రంగము తరువాత ఈ రంగం మీద ఆధారపడి వున్నారు కాబట్టి ఈ రంగాన్ని ఆదుకోవడం కోసం అన్ని రకాలైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. గతంలో ఆకలి చావులతో చనిపోయినటువంటి సంఘటనలను మనమందరమూ కూడా చూశాము. ఈ రంగములోని వారంతా ఆకలితో అలమటిస్తున్నటువంటి పరిస్థితి

వుంది. వాళ్లు చేస్తున్న ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, మార్కెట్ లేని పరిస్థితి వుంది కావున వీరందరినీ ఆదుకోవలసిన అవసరం వుంది. గ్రామీణ వృత్తిదారుల సమస్యలు కాని, గీత కార్మికుల సమస్యలు కాని, చేనేత కార్మికుల సమస్యలు కాని ఈ సభలో ఏ రకంగానూ చర్చించుకోలేనటువంటి పరిస్థితి ఏర్పడింది.

సా 5.30

ఖాయిలా పడిన పరిశ్రమలు తెరిపిస్తాము అన్నారు. కానీ ప్రస్తుత సమావేశాలలో మాటవరుసకైనా సరైన పద్ధతిలో దానిని వివరించలేకపోయింది. విద్యార్థుల సమస్యలు కాని, ఉపాధ్యాయుల సమస్యలు కానీ వారి గురించి ఎటువంటి చర్యలు ఈ సభలో చేపట్టలేకపోయాము. జూనియర్ డాక్టర్ల సమస్యలు ఈ రోజు ఏ రకంగా ఉన్నాయో చూస్తున్నాము. మీరు అధికారంలోకి రాకముందు జూనియర్ డాక్టర్ల గురించి ఏ రకంగా మాట్లాడారు? ఈరోజు అధికారంలోకి వచ్చిన తరువాత ఏ రకంగా వారి గురించి స్పందిస్తున్నారు అన్నది మీరు చెప్పవలసిన అవసరం ఉంది. వారి ఆందోళన చూస్తే, జూనియర్ డాక్టర్లను అడిగితే మీకే తెలుస్తుంది. ఆరోజు మీరు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఖాళీలు ఆరు నెలల్లో భర్తీ చేస్తాము అన్నారు. రెండు నెలలు పూర్తి అయ్యాయి. ఇంకా నాలుగు నెలలు ఉన్నాయి. ఈ నాలుగు నెలల్లో 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తారా? ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు వాటిని భర్తీ చేస్తారా? పే రివిజన్ కమిషన్ వేసి నాలుగు నెలలు అయింది. ఇంతవరకు దానికి సంబంధించిన స్టాఫ్‌ను కూడా నియమించలేదు. సంవత్సరం లోపల రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ నాలుగు నెలలయినా స్టాఫ్ కూడా ఇవ్వకపోతే పి.ఆర్.సి ఎప్పుడు సమావేశం అవుతుంది? ఎప్పుడు రెవ్యూ చేస్తుంది? ఎప్పుడు అవగాహన చేసుకుంటుంది? ఎప్పుడు నివేదిక ఇస్తుంది? ఆ నివేదిక ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుంది? దీనిని ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీసం ఇంటిరిమ్ రిలీఫ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉపాధ్యాయుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వీరికి సర్వీస్ రూల్స్‌ను పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. ఎయిడెడ్ టీచర్లకు సంబంధించిన సమస్యలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మూడు, నాలుగు, ఐదు నెలలయినా జీతాలు రావడం లేదు. ఎయిడెడ్ టీచర్లకు కూడా ప్రభుత్వ పరంగా ఉన్న ఉద్యోగస్థుల స్థాయిలో వీరికి కూడా అన్ని రకాల హక్కులు కల్పించవలసిన అవసరం ఉంది. వీరికి మనం ఇస్తున్న శాలరీస్ విషయంలో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఆ యొక్క మేనేజ్‌మెంట్, అధికారులు కుమ్మక్కయ్యి కమిషన్ తీసుకుని, లంచాలు తీసుకుని 25 శాతం మాత్రం ఇచ్చే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తున్నది. ఎయిడెడ్ టీచర్ల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యా వాలంటీర్ల సమస్యలు కానీ, అప్రంటీస్ ఉద్యోగస్థుల సమస్యలు కానీ పరిష్కరించి, వారిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్ర జనాభాలో 50 శాతం బిసిలు ఉన్నారు. బిసిల సంక్షేమం పట్టించుకోవలసిన అవసరం ఉంది. వారి సంక్షేమం గురించి పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశాము. నేను బిఏసి సమావేశంలో కూడా చర్చించాను. ప్రత్యేక చర్చ తీసుకుంటామని ప్రభుత్వం అంగీకరించింది. అధ్యక్షా తమరు కూడా అంగీకరించారు. అన్ని విషయాలు చర్చించాము. అనేక రకాల అంశాల పైన ప్రత్యేకమైన చర్చలు జరిగాయి. నేను మీ పైన, ప్రభుత్వం పైన ఆరోపణ చేస్తున్నాను. బిసిల సమస్య అంగీకరించిన తరువాత, ప్రత్యేకమైన చర్చ జరుపుతామని అంగీకరించిన తరువాత కూడా ఈ సభలో మనం చర్చించలేకపోయాము. ఈ రాష్ట్రంలో 50

శాతం బిసి జనాభా ఉన్న సంగతి బిఏసిలో అంగీకరించాము. కానీ ఈ దర్యాప్తుల గొడవలు, ఒకరి పైన ఒకరు ఆరోపణలు చేసుకోవడం, బురద చల్లుకోవడంతో ప్రధానమైన సమస్యల మీద చర్చ జరగకుండా పోయింది. బిసి విద్యార్థుల ఫీజుల విషయంలో తిరిగి చెల్లిస్తాము అని మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అనేక రకాలుగా ఆందోళన జరుగుతోంది. విద్యార్థులు జైలుకు వెళ్లారు. రోడ్లపైన ఊరేగింపులు చేస్తున్నారు. అయినా ఈ ప్రభుత్వం ఎందుకు పరిష్కారం చేయడం లేదు?

హరిజన, గిరిజన సమస్యలు మనం ప్రధానంగా చర్చించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. మ్యానిఫెస్టో తీశారు. అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సమావేశాలు. రోడ్ మ్యాప్ 5 సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వం ద్వారా ప్రజలకు వివరించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ దిశలో సానుకూలమైన చర్చ జరపలేదు. ప్రతిపక్షంలో ఉండగా ఉద్యోగులకు సంబంధించి, నిరుద్యోగులకు సంబంధించి , కంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి క్యాజువల్ లేబర్, డెయిలీ వేజెస్‌లో పని చేస్తున్న వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికి తెలియకుండా ఒకరు హామీ ఇచ్చారు. వారు ఈరోజు అసెంబ్లీ ముందు నిలబడ్డారు. అనేక సంఘాల వారు ఈ అసెంబ్లీలో వారి సమస్యల పరిష్కారాల గురించి ఏ రకమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోబోతోంది అని అసెంబ్లీ రోడ్డు మీద ఎదురు చూస్తూ, దరఖాస్తులు, పిటిషన్స్ పట్టుకుని శాసన సభలోకి వెళుతున్న, వస్తున్న ప్రతి శాసనసభ్యునికి తమ గోడు వినిపిస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. ఈ విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తుందా అని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే వాస్తవాలు గమనిస్తున్నారు. కాబట్టి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊహాలోకంలో విహరింప చేశారు. అరచేతిలో స్వర్గం చూపించారు. చేతి గుర్తుపై ఓటు వేయించుకున్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత అరచేతిలో స్వర్గం చూపించడానికి శత విధాల ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయవలసిందిగా ఆ దిశలో ప్రయాణించవలసిందిగా కోరుతున్నాను. ఈ రెండు నెలల్లో పూర్తి అవుతాయని అనుకోవడం లేదు. కానీ ఆ దిశలో అడుగులు వేయవలసిందిగా కోరుతున్నాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

స్థానిక సంస్థలకు విధులు, నిధులు లేవని అనేక రకాలుగా ఆందోళన చేశారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలను పరిపుష్టి చేయవలసిన అవసరం ఉంది. 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలను బలపరచవలసిన అవసరం ఉంది. కానీ ఈరోజు బడ్జెటులో దానికి సంబంధించి ఏ రకంగా స్థానిక సంస్థలను పరిపుష్టి చేస్తారో ఒక్క మాట కూడా చెప్పలేదు. అధికారాలను బదలాయించవలసిన అవసరం ఉంది అని చెప్పి అన్ని పార్టీలు కోరాయి. ఢిల్లీలో కూడా కేంద్రప్రభుత్వానికి సంబంధించి అనేక రకాల ఆదేశాలు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:– కిషన్ రెడ్డి గారూ త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:– రేషన్ కార్డుల విషయంలో బోగస్ కార్డులను రద్దు చేయండి. భారతీయ జనతా పార్టీ రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తుంది. బోగస్ రేషన్ కార్డుల పేరుతో, బోగస్ ఓట్ల పేరుతో ఏ రకంగా ఉన్న ఓట్లకు ఎసరు పెట్టారో మీకు తెలుసు. ఆ దిశలో అనేక మంది అర్హులైన వారికి కార్డులు తీసి వేశారు. మేము ఎలక్షన్స్ ప్రచారానికి వెళ్లినప్పుడు, గ్రామీణ ప్రాంతాలలో తిరిగినప్పుడు మాకు రేషన్ కార్డులు

లేవని బిలో పావర్టీ లైన్ ఉన్నవారు శాసన సభ్యులను అడిగితే ఏమీ చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం నిర్ణయాత్మకమైన చర్య తీసుకోవాలి. ఇదే కాదు – సభలో అనేక విషయాలను చర్చించలేకపోయాము. చాలా వాటికి ప్రభుత్వం సమాధానం ఇవ్వలేకపోయింది.

భూసంస్కరణల చట్టం గురించి ప్రభుత్వం ప్రకటన చేయలేకపోయింది. ఈ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టం అమలు చేస్తుందా, లేదా, అని తమ ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయాలనుకున్నాను. దున్నకుండా ఉన్న బంజరు భూములు, బీడుభీములు, మిగుల భూముల పరిస్థితి, పేదలు ఇప్పటికే సాగుచేస్తున్న అటవీ భూముల పరిస్థితి ఏమిటి? ఈ భూమిని పేదలకు పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయం గురించి మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పారు. అనేక మంది అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎత్తివేస్తారని ఎదురు చూస్తున్నారు. మీరు ఎత్తివేస్తారా? మీ పాలసీ ఏమిటీ అని ప్రశ్నిస్తున్నాను. దీని విషయం వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

రోజు రోజుకు జనాభా పెరిగిపోతోంది. ఈ బడ్జెట్‌లో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు నిధులు తగ్గించారు. అన్ని పార్టీల సభ్యులము పార్టీలకు అతీతంగా హైదరాబాదుకు సంబంధించిన సమస్యలపైన ఆర్థిక మంత్రి గారిని కలిశాము. రు.50 కోట్ల నిధులు తగ్గించారు. ఇక్కడ ఉన్న పత్తిడి మేరకు ఆలోచన చేసి హైదరాబాదుకు మీరు తగ్గించిన రు.50 కోట్లు ఇవ్వవలసిన అవసరం ఉంది. పెద్ద ఎత్తున అనేక రకాలుగా ప్రభుత్వానికి ఫండింగ్ వస్తోంది కాబట్టి హైదరాబాదును అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది అని రోశయ్య గారిని అన్ని పార్టీల శాసన సభ్యులము కలసి అడిగాము. ఈ ద్రవ్యవినియోగ బిల్లులో గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారు హైదరాబాదుకు సంబంధించి రు.50 కోట్లు విడుదల చేస్తారా, లేదా అడిషనల్‌గా ఇస్తారా అని ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు పలు అంశాల పట్ల ప్రభుత్వ విధానాలు కూడా ఆత్మహత్యా సదృశంగా ఉంది. ఏ ఉదేశ్యంతో అయితే ఈ ప్రభుత్వం అవలంభిస్తున్నదో అది చాలా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక్కడ అనేక రకాల అలయెన్స్ గ్రూపులు ఉన్నాయి. అనేక రకాలుగా అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. మీరు పులి మీద స్వారీ చేస్తున్నారు. నిప్పుతో చెలగాటమాడుతున్నారు. మీరు పులి మీద కూర్చుని తిరుగుతుంటే రెండు, మూడు నెలలు హాయిగా అనిపించవచ్చు. ఇంతకు ముందు సత్యనారాయణ రెడ్డి గారు పాటలు పద్యాలు పాడుతుంటే మంత్రులు అందరూ ఆహా, ఓహో అని బల్లలు చరిచారు.

సా.5.40

వారంతా బల్లలు చరిచారు. ఆటలు కాదు, పాటలు కాదు, అన్నీ అవుతున్నాయి. ఏ దిశలో ఈ ప్రభుత్వం పోతుందో చూడాలి. సత్యనారాయణరెడ్డిగారు పాటలు పాడుతున్నారు. ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో ఈ రోజు పోలీసుల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లు ఉంది. రాయలసీమలో హత్యలలో, రాజకీయ పార్టీ కార్యకర్తల హత్యల కంటే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలవి ఎక్కువగా జరుగుతున్నాయి. కానీ ఏ హత్య అయినా, జరిగిన దానిని అరికట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. పోలీసులు సరయిన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. తెలంగాణా రాష్ట్ర విషయంలో కూడా అనేక నినాదాలు వస్తున్నాయి. అంతేకాక, ప్రత్యేక రాయలసీమ కావాలనీ, ప్రత్యేక కోస్తా ఆంధ్ర కావాలని లేకపోతే ఉత్తర్వు నెం610 విషయంలో అన్నింటిలోనూ ఒక క్లారిటీ అనేది అవసరం. క్లారిటి

అనేది ఉండాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కొంత మంది ఒక విధంగా ప్రకటిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఒక విధంగా ప్రకటిస్తున్నారు. ఈ సభలో ప్రశ్నించే అధికారం ప్రతి ఒక్కశాసనసభ్యుడికి ఉంది. ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి ప్రధానమైన అంశాలలో క్లారిటి కావాలని కోరుతున్నాను. నేను ఎవరినీ విమర్శించడం లేదు.

గుడిసెకి ఉచిత బల్బులని అన్నారు. 50 యూనిట్ల విద్యుచ్ఛక్తికి సబ్సిడీ ఇస్తామనిఅన్నారు. సహకార వ్యవస్థలో మార్పుఅని అన్నారు. రైతుల ఆత్మహత్యల విషయంలో మారటోరియం అన్నారు. దేనికీ క్లారిటీ లేదు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంత వరకూ క్లారిటీ లేని కారణంగా, రైతలు ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. ఈనాడు పత్రికలలో కూడా వస్తూనే ఉంది. కరువు ప్రకటించిన ప్రాంతాలలో రైతులు బకాయిలను చెల్లించకుంటే, నూతనంగా అప్పు ఇవ్వడం లేదు. బ్యాంకులుకానీ, కోఆపరేటివ్ బ్యాంకులుకానీ ఎవరూ అప్పులు ఇవ్వడం లేదు. గోదావరి నదీ జలాల సద్వినియోగ విషయంలో కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నికర జలాల విషయంలో ఆల్‌మట్టి నీటిపై మన రాష్ట్రానికి ఉన్న హక్కు విషయంలోకానీ, నక్సలైట్ల సమస్యకానీ, రేషన్ కార్డుల విషయంలోకానీ, ఉద్యోగాల సమస్యకానీ, నిరుద్యోగుల సమస్యకానీ, మద్యం అమ్మకాల విషయంలోకానీ క్లారిటి లేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే, బెల్ట్ షాపులను రద్దు చేస్తామని అన్నారు. రోశయ్యగారు బడ్జట్‌లో రు.500 కోట్లు అదనంగా రెవెన్యూ తీసుకువస్తామని అన్నారు.

ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తెచ్చే విషయంలో మాజీ ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పారు. ఇప్పుడు వీరు అధికారంలో ఉన్నారు, ఇప్పుడొక మాట అంటున్నారు. వీరు ఇంతకుముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడారు. ప్రపంచ బ్యాంక్ నుండి అప్పులు తెచ్చుకునే విషయంలో బిజెపి సమర్థిస్తోంది. కానీ ముందుగా వీరికి క్లారిటి అనేది ఉండాలని కోరుతున్నాను. బయట ఒక మాట, పేపర్ మీద ఒక మాట ఉండరాదు. కరువు ప్రాంతాలలో కేంద్ర సహాయం నిమిత్తం, ప్రధానమంత్రిగారు వచ్చి వెళ్లారు. వారు ఏమి తెచ్చారో, ఏమి ఇచ్చారో మాకు అర్థం కావడం లేదు. ప్రధానమంత్రిగరు వచ్చి వెళ్లిన తరువాత, ఆంధ్రప్రదేశ్ రైతాంగం తమకు ఎంతో మంచి జరుగుతుందని ఊహించింది. కరువు ప్రాంతాల్లో ఆకలి చావులు, ఆత్మహత్యలతో అలమటిస్తున్న వారు మొదలైన వారిని ఆదుకోవడం కోసం, రైతుల సంక్షేమం కోసం, ప్రధానమంత్రి అయిన తరువాత మొట్టమొదటగా ప్రధానమంత్రి గారు ఇక్కడికి రావడం సంతోషమే. కానీ వారు ఏమి తెచ్చారు, ఏమి ఇచ్చారుఅనేది చెప్పవలసిన అవసరం ఉంది.

మిర్చి రైతులకు, పసుపు రైతులకు గిట్టుబాటు ధర విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, అసలు వారి కన్నీటి గాధలు చెప్పనలవి కాదు. మూత పడిన పరిశ్రమలను తెరుస్తామని అన్నారు. పేదల గృహ నిర్మాణం విషయంలో, కేటాయింపులు చేయాలి. కలెక్టర్‌ద్వారా కేటాయింపులు చేయాలి. స్థానిక సంస్థల ద్వారా కేటాయింపులు చేయాలి. ఇంతవరకూ దేని మీదా క్లారిటి లేదు. ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరేదేమంటే, త్వరగా, నిర్ణయం తీసుకుంటే, బాగుంటుంది. ఏ విధంగా అయిన కేటాయింపులు జరగాలి. వీటిని త్వరంగా ప్రారంభించాలని కోరుతున్నాను. చక్కెర పరిశ్రమలు తెరుస్తారా? విద్యుదుత్పత్తి మీద టారిఫ్ ఏమిటి? కృష్ణా ట్రిబ్యునల్ పని చేస్తుందా? దాని మీద మన ఆంధ్రప్రదేశ్ వాదన ఏమిటో, ఒక వైపు న్యాయపరమైన హక్కులు, కృష్ణావాటర్‌లో లేదని చెబితే, ఏ విధంగా చేస్తారో తెలియదు. కేంద్ర బడ్జట్‌నుండి ఈ నాడు రాష్ట్రానికి ఎంత లభించింది? గత 10 సంవత్సరాల రైల్వే బడ్జట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి ఎన్ని నిధులు వచ్చాయో, ఈ సారి ఎందుకు

తగ్గాయో ఆలోచించాలి. ఆ రోజు అడగాలి. ఈ విషయంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించి బడ్జట్‌లో రైల్వే బడ్జట్‌కి సంబంధించిన అన్యాయాన్ని ఢిల్లీలో వినిపించి, రాష్ట్రానికి న్యాయం చేకూర్చేటట్లు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

శాసనసభ సమావేశాల్లో ప్రతిపక్షంకానీ, అధికార పక్షంకానీ విధాన పరమైన అంశాలలో దాడి చేస్తూ ఉంటే, తప్పు లేదు. కానీ ఈనాడు రాజకీయపరమైన అంశాలలో బురద చల్లుకోవడానికి మాత్రమే పరిమితమయింది. ఈ రోజు సమావేశంలో అధికారం పక్షం ప్రతిపక్షం మీద దాడి చేసింది. ఆర్థిక శాఖామంత్రిగారు 72 సంవత్సరాల వయస్సులో కూడా ఈ విధంగా ఉన్నారు. పెద్దలు వారంటే వ్యక్తిగతంగా గౌరవం. వారి నామాన్ని వారు సార్థక నామం చేసుకున్నారు. రోశయ్యగారంటే, రోశం ఎక్కువని ఈ రోజు చూపించారు. గతంలో నేను రోశయ్యగారికి కోపం రాదని అనుకునేవాడిని. కానీ ఈ అసెంబ్లీ సమావేశంలో ఈ రోజు చూశాను. యువకులం , మాకు కోపం ఉండవచ్చు కానీ మాకన్నా ఎక్కువగా వారికి కోపం వస్తుంది. కానీ వారెంతో అనుభవజ్ఞులు. పెద్ద మనిషి. వయస్సుంది. వారు మాటలతోనే కాకుండా, యాక్షన్‌తో కోపాన్ని ఏ విధంగా ప్రదర్శించారో మన సభ్యులందరూ అనేకసార్లు చూశారు. టి.వీల్లో ప్రజలూ చూస్తున్నారు. మా పార్టీ కార్యకర్తలు, బంధువులు నన్ను అడుగుతున్నారు. ఆ రకంగా ఎందుకు శివతాండం చేస్తున్నారని వారు అడుగుతున్నారు.

శాసనసభ సమావేశాల సంధర్భంగా రాష్ట్రపతి గారిని సభకు ఆహ్వానించినందుకుగాను నేను సభాపతిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మనం చేయవలసిన కార్యక్రమాలను నిర్ధేశిస్తూ, శాసనసభ్యులకు, ప్రజలకు ఒక అజెండా ఇచ్చారు. దానిని అందరం ఆలోచన చేయాలి. రాజకీయాలకు అతీతంగా గౌరవ రాష్ట్రపతిగారు ఏదైతే అజెండా ఇచ్చారో, దానిని నిర్లక్ష్యం చేయరాదు. గౌరవ సభాపతిగారిని కోరేదేమంటే, వచ్చే సమావేశాల్లో, రాష్ట్రపతిగారు ఇచ్చిన అజెండా మీద ప్రత్యేక చర్చ జరిపి దాని ఇంప్లిమెంటేషన్ విషయంలో చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ పవిత్ర శాసనసభలో గౌరవ రాష్ట్రపతిగారు ఏ సందేశం ఇచ్చారో, నిజంగా అది మనకు గైడ్‌లాగా దానిని చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆయన శాసనసభలో, రాష్ట్ర ప్రజలు ఏ విధంగా మార్గదర్శకంగా ఉండాలో, ఆదర్శంగా ఉండడానికి ఏ కార్యక్రమాలు తీసుకొవాలనే విషయాలను చెప్పారు.

ప్రస్తుత సమావేశాలు బడ్జట్ సమావేశాలు కావు. ఈ సమావేశం అంతా కూడా దర్యాప్తు సమావేశాలుగా మారిపోయాయి. సభా సమయం వృధా అయింది. నేను గౌరవ సభాపతిగారిని కోరేదేమంటే, ఈ దర్యాప్తులకు సంబంధించి ఎంత సేపు చర్చించాము, ప్రజల సమస్యల మీద ఎంత సేపు చర్చించాము, రాజకీయారోపణల మీద ఎంత సేపు చర్చించాము, ఇవన్నీ ఒక్కసారి ఆలోచన చేయాలి. సభా సమావేశాలు ప్రారంభం కాక ముందు ప్రతి ధ్వనిలో లోక్‌సత్తా కార్యదర్శిగారు జయప్రకాశ్‌గారు నాకొక అజెండా ఇచ్చారు. ఈ గ్రామీణ వ్యవవస్థలో ఉన్న వైద్య రంగం పరిస్థితి, పేద ప్రజల ఇబ్బందులు, వైద్య సౌకర్యాలు, విద్య లేక ఏ విధంగా పేదవారు ఇబ్బందులు పడుతున్నారు, రూరల్ ప్రాంతాల అభివృద్ధిలో మంచినీట సమస్య, రోడ్లు ఇవి లేక ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో మొదలైనవి మీరు శాసనసభ సమావేశాల్లో లేవనెత్తాలిఅని ప్రతి ధ్వని లోక్‌సత్తా జయప్రకాశ్‌గారు నాకు నోట్ ఇచ్చారు. కానీ దురదృష్టం ఏమిటంటే, ఆయన ఆ విషయాలు చెప్పారు. ఆ విషయానికి సంబంధించి ఒక్క డిమాండ్ మీద కూడా చర్చ జరగకపోవడం మనం ఆలోచించవలసిన విషయం.

ఏది ఏమయినా, ఈరోజు అవినీతి జరిగినా, అక్రమాలు జరిగినా విచారణ జరగాలి. ఆ నేపధ్యంలోనే, సభా సమయం వృధా చేయడం జరిగింది. ఈప్రభుత్వానికి చెప్పదలచేదేమంటే, అధికారం అనేది ఎవరికీ శాశ్వతం కాదు. ఈ రోజు వారు అధికారంలో ఉంటారు. రేపు ఇంకొకరు వస్తారు. ఈ విషయమై ఒక కథ చెప్పి ముగిస్తాను. ఒక గ్రామంలో రైతులు, పశువుల కాపర్లు అందరూ కూడా సాయంత్రం చీకటిపడే సమయానికి ఇళ్లకు వెళుతున్నారు. అప్పుడు మిణుగురు పురుగులు వచ్చాయి. వారు వెళుతూ ఉంటే, వారి ముందుకు వచ్చి మేము దారి చూపిస్తానని అన్నాయి. కొద్ది సేపటికి అవి దారి చూపించిన తరువాత నక్షత్రాలు వచ్చాయి. ఆ నక్షత్రాలు రైతులముందుకు వచ్చి మీకు దారి చూపిస్తామని అన్నాయి. కొంత సేపయిన తరువాత అవి తప్పుకున్నాయి. చంద్రుడు వచ్చాడు. నక్షత్రాలు వెళ్లిపోయాయి. మీరు నడవడానికి కారణం మా వెలుగేనని అంటూ నక్షత్రాలు అంతకుముందు గర్వపడ్డాయి. చంద్రుడు రాగానే అవి తలవంచుకుని వెళ్లిపోయాయి. చంద్రుడు వచ్చి నేను రైతులకు, రైతు కూలీలకు అందరికీ వెలుగు చూపిస్తానని చూపించడం జరిగింది. రెండు గంటలు అయిన తరువాత సూర్యుడు వచ్చాడు. సూర్యుడు వచ్చిన తరువాత చంద్రుడు కనిపించలేదు. కాబట్టి ఎవరూ శాశ్వతం కాదు. మనందరం కూడా ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి. ఏ ప్రభుత్వం కూడా శాశ్వతం కాదు. ఆ దృష్టితో ఆలోచన చేయాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

సా.5.50

SRI AKABARUDDIN OWASISI : Sir, before I speak on the Appropriation Bill, for the current financial year, I would like to air my views on the Budget Session of the House.

Today is the last day of the sitting. We, the smaller parties have a feeling that our voice has not been heard and we had not been given an opportunity to raise many of the important questions. During the present session of the house, we thought of discussing 50 to 60 issues under Rule 304 but hardly a few notices were being taken up. Unfortunately, the time of the House has been consumed by other unnecessary matters, which have been raised by both the ruling party and the main opposition party, with the result, the smaller parties have been literally caught in the cross fire.

Sir, it is unfortunate that the House could not attend to the basic objective of the budget session, namely, to hold a detailed discussion on the Demands of various Departments. Sir, I am sorry to say, only 16 demands were discussed in the House, while the remaining 24 demands have got guillotined. These demands were the very important ones. They were pertaining to Panchayat Raj, Municipal Administration, Textiles, Commercial Taxes, Revenue, Higher Education, Medical and Health Services, Industries, Tourism etc. and these carries an expenditure of thousands of crores of rupees. But the House has simply guillotined these demands without having any discussion on them even for a minute.

Sir, I am sure that the Hon'ble Speaker would tell after some time as to how much expenditure is being incurred on every hour and every day, when the House is in session. I request the Hon'ble Speaker to kindly give us that information. Sir, actually I want to speak many of the important demands which have been guillotined. But many of us could not get an opportunity to speak on them. As the time being short, I would like to raise some of the important points and through you I would like to seek intervention of the Government for finding solutions to these problems.

Sir, first of all, I would like to speak with regard to the functioning of Home Department. Sir, a comparative crime statement, upto 30th April has been placed on the Table of the House, while the Budgetary Demands of the Home Department upto July 19th have been placed on the Table of the House. Here my question is, why not the up-to-date information pertaining to crime situation has not been placed on the Table ? why the information from May to July 15th has been skipped off. Sir, that was the period when the Congress Party was in rule. Therefore, it is not possible for us to say with authority as to how the crime situation has been during these two months of Congress rule.

Sir, at the outset my Party welcomes the initiative of the State Government in inviting the People's War Group for peace talks. The State Government wants to find a lasting solution to the problem that has been nagging the State for the last 33 years, right from 1968. It is a pre-requisite that this problem has to be solved, if we really wants an alround development of the State. There are no two opinions on this. Maintenance of Law and Order is essential for peace and tranquility of the State and safety and security of its citizens. Sir, therefore, my party fully supports the peace talks by the Government and sincerely hope that both the parties would act with maturity and farsightedness to ensure a lasting solution to this problem. I hope that PWG and other frontal organizations will go a long way to create a congenial atmosphere to ensure that the peace talks will be progressed as expected and proves successful.

Sir, it is a matter of satisfaction that the communal situation has been peaceful. But the police needs to be on alert, keeping in view the activities of certain organizations to disturb the communal situation in the name of giving 5% reservation to the backward sections of the Muslims. Sir, the Sangh Parivar is alive and it is an wounded tiger and its activists must be kept under careful watch of the Government as well as law enforcing agencies.

Sir, coming to the current law and order situation, I am sorry to say that some of the recent incidents have been shaken the confidence of the common man and created a doubt in his mind with regard to the effectiveness of the law and order machinery in the State. The murder of an MCA students, Kum. Sri Lakshmi, by her classmate, in the very class-room, in a PG College in Vijayawada, on June 22nd and the killing of four persons in the faction ridden Cuddapah district are the disturbing signs in the existing law and orders situation.

Sir, I would like to remind the Hon'ble Home Minister that what we need is an impartial and effective police force but not a force which harasses the citizens and pay no heed to human rights. Sir, we should be cautious about this thing. Sir, the recent economic crimes committed by the dubious finance companies have gone unabated and Hyderabad got a dubious distinction for such crimes, followed by Cyberabad, Vijayawada and Visakhapatnam. The present Government has taken sufficient preventive steps and now the police are acting effectively to deal with these white collar offences.

Sir, in this very august House I have raised the issue regarding the arrest of an innocent person by name Mr. Anees Mohiuddin. Mr. Anees Mohiuddin was taken away into police custody by the counter intelligence agency. The Hon'ble Minister in this very House had stated that POTA had not been put on Mr. Anees Mohiuddin. But yesterday when we have filed for the case, a counter has been filed by the Government in which the Government pleader had said that there is POTA on him, hence, bail can not be granted to him. Sir, when the Central Government is going to repeal POTA, I do not know as to why the State Government still continuing with the act and putting POTA cases on innocent persons. Sir, in this very august House, the Hon'ble Home Minister

went on record saying that POTA will not be put on Anees Mohiuddin, but cortrary to his statement the POTA has been put on him. So, the POTA is very much there and it is going to be there.

Sir, I want to refer to one more case, by name Sri Khadeer, a police constable. In the communal riots occurred in the year 1990, he shot dead one ACP, by name Sri Sattaih. For the last 14 years, he is in jail and is being denied parole also. Sir, we have requested to grant him a parole and the answer given from the Government's side was that he was not mentally fit to get parole. Sir, through you, I would request the Government to extend justice to Sri Khadeer, as he comes from a very poor family. He may be kindly brought back from Rajahmundry to Hyderabad, because due to poor financial condition his family members are feeling extremely difficult to go all the way to Rajahmundry and see Khadeer in jail. I, therefore, request Hon'ble Home Minister through you to kindly instruct the officials concerned to bring back Khadeer from Rajahmundry to Hyderabad. I also request the government to grant him parole on 15th of August.

Sir, now, I want to say something about the Counter Intelligence Wing. I do not know the reason for the existence of this wing. I personally think that there is no need to continue this wing, when we have so many other agencies such as task force, CB CID etc., there is no reason why we would continue this wing and spend lakhs of rupees on its maintenance. Sir, this counter intelligence has only one duty to perform, namely, to harass the Muslims, create sensational stories, put Muslim youth in jails and ultimately bring a bad name to Muslim community. Sir, that is its objective. I, therefore, request through you the Government to wind up this Department and utilize the money spent on it to some other welfare activity.

Sir, next, I would like to mention about the Church land located near Ritz Hotel. The police say it is a Government's land, but Endowments records say it is a Church Land. Inspite of Endowment Records saying that, the said land has been given to Police and the police are constructing Saifabad Police Station over the land. Sir, in fact, the land belongs to Christian minorities, therefore, through you, I would like to request the Government to immediately stop the construction of police station over there.

ఏ.6.00

Sir, recently, the hostel students of Osmania University were agitated over the poor quality of food and went to the vice-chancellor to complain about the same. But instead of getting redressal, the students were beaten black and blue and the most unfortunate thing was even the physically handicapped students, a boy and a girl, were also beaten in similar manner, by the Circle Inspector and ACP of YMCA. Sir, through you, I would request the Government to have an immediate inquiry into that and punish the concerned Circle Inspector and ACP for performing such heinous crime.

Sir, with regard to the crime in both the Commissionerates of Hyderabad, in the year 2002, there were 110, for the year 2004 there were 103 murders and upto June 2004, the figure has already touched 61 mark.. With regard to Cyberabad, it was 145 murders during 2002/03 and before end of Jun 2004, the figure was alarming with 65 murders. Sir, murders with regard to land disputes, under the

Hyderabad Commissionerate, during the year 2002/03, found to be 15 but till the end of June 2004, it has already reached a figure of six.

Sir, every year, atrocities are increasing. In the year 2002/03, 590 cases are pending with regard to this. In 2003/04, the number of cases were found to be 1082. But upto the end of June 2004, the cases with regard to harassment for dowry and misbehaviour were found to be 600 and the figure is certainly going to be increased at alarming rate. During the Telugu Desam Party's rule, many Tata Sumos and other vehicles were purchased and given to police personnel to have effective patrolling. But it is unfortunate, these mobile police stations were unable to reduce the overall crime rate and the atrocities on women, and in fact, they are increasing.

Sir, the Government was unable to fix the responsibility on erring officers. According to recent press release, a person has raped two minor girls under Shamshergunj Police Station, presently named as Falaknuma Police Station, and later killed them. But due to police inaction and ineffective argument of the Public Prosecutor, that person has gone without any sort of punishment. Later, that fellow shifted his residence to Attapur in Rajendranagar area and committed similar offence and raped two more minor girls and killed them. Thus, he killed four girls and he is not yet punished.

Sir, there is one Circle Inspector of Police in Narayanakhed by name Mr. Venkataswamy . In Medak district he married one lady by name Hatia Ruksana in the year 1977, when he was Circle Inspector of Balanagar, Ranaga Reddy District. In order to convince her, he converted himself to Islam in March 1996 and renamed himself as Mohd. Usman. He became father of two children, aged five and half and four years. Sir, he maintained them upto 2003 and later deserted them. When she approached her, he shot her with his service revolver. During investigation, the entire thing came to light. Sir, apart from this, thrice he was involved in duplicate receipt books scandal running into lakhs of rupees. Sir, all these atrocities have been widely reported in the electronic and print media, but no action is so far taken against him. He is absconding for the last one year and the police is not taking any action against him. The police are not even able to trace him.

Lastly Sir, with regard to Home Department, I would like to bring to your notice that the police constable previously used to get Rs.75/- as Cycle Allowance. Now, the TDP Government has removed the said Cycle Allowance to poor constables for the past three years.

پولیس والوں کو سیکل الاؤنس دیا جاتا تھا خود تلگو دیشم پارٹی کا نشان سیکل تھا لیکن تلگو دیشم حکومت نے ان پولیس والوں کا سیکل الاؤنس دینا بند کر دیا-اب عوام نے ہاتھ کے نشان کو اقتدار میں لائی -اب آپ کی کانگریس پارٹی کی حکومت ہے میں امید کرتا ہوں کہ آپ کو حکومت ان غریب پولیس والوں کو جو سیکل الاؤنس بند کر دیا گیا تھا جاری کر دیا جائے اب ان لوگوں کو ہاتھ نہیں دینا چاہئے بلکہ آپ سیکل الاؤنس جاری کر دیں یہ غریب پولیس والے آپ کو یاد کرینگے -

Sir, with regard to budget allocation to Minorities Welfare, I am sorry to say that only Rs.39.00 crores has allocated in the present budget. Sir, I would like to go on record and say that it has been a great disappointment for the Muslims and also for the other minorities of Andhra Pradesh that such a meager amount was earmarked for their development. But during the budget discussion, the Hon'ble Finance Minister has given an assurance that as and when the requirement will be there, the said allocation would be enhanced. I sincerely hope that he will stand by his word and would certainly increase the amount whenever the requirement is found. We also request that from the next year, the budget allocation for minorities would be increased by three fold.

Sir, here I once again reiterate my demand as to why the budget allocation for minorities should be increased ? Minorities constitute nearly 12% of the State's population and the State's Budget is found to be Rs.51,142 crores this year. Therefore, if we view the budget allocation as per the population and the State's total budget, an allocation of Rs.100 crores for Minorities Welfare would be a pittance, considering the poor economic conditions of the Muslims and other minorities in the State. I, therefore, request the Government through you to allocate atleast Rs.100 crores for minority welfare from the next year.

Sir, with regard to Minorities Welfare Corporation, I would like to say a few words. Sir, the Congress Party in its election manifesto has promised so many things to Muslim minorities. But unfortunately, there seems to be some contradictions. Sir, through you, I would like to draw the attention of the House to Page No. 28 and 29 of the Congress Party election manifesto, which says that " interalia that special measures will be taken to provide employment to youth among minorities, through A.P. Minorities Welfare Corporation by additional allocation in the budget. Not only the margin money would be released but the banks will also be asked to extend loans to minorities." Sir, unfortunately, no such allocation was so far made. I hope this would get a place at least in the next year's budget. Sir, with regard to margin money, the banks are not releasing their part of money. When this matter was brought to the notice of the Hon'ble Finance Minister, before this Assembly Session, he had promised that direct loaning would be extended by the Minorities Welfare Corporation to the minorities. But that has not been so far done. It was also mentioned in the Congress Manifesto that a Minority Women Welfare Corporation would be established, but there was no mention about the same in the budget document.

పా.6.10

Sir, many a time I had stated on the Floor of the House and I want to reiterate it again that inquiry should be conducted on the irregularities took place in both the Minorities Welfare Corporation and the Urdu Academy. Sir, there was huge extent of misappropriation of funds. Sir, the Minorities Welfare Corporation had spent amount to the tune of Rs.8.50 lakhs on prepartion of survey reports, only to benefit Telugu Desam Party.

Also Sir, even after the election, after the Congress Party came to power, Urdu Academy has purchased computers worth Rs.59 crores. Sir, this should be inquired into to find out as to why these computers were purchased and where these computers have been used and for what purpose they have been used. Sir, there are many such misappropriations.

Sir, with regard to Urdu Language, I want to say a few words. Sir, I am sorry to say that Urdu has not been given its rightful place as State's Second Official Language. Sir, if a petition is given in Secretariat in Urdu in any of the department, they have to run pillar to pole to get it translated. Therefore, I would request that every Department should have Urdu Translator, so that action on the applications received in Urdu, would not be delayed for want of translation. Sir, even in Old city of Hyderabad, where Urdu speaking people are residing, the staff in the police stations are unable understand applications written Urdu, with the result that the action is being delayed. Therefore, I would request Urdu knowing people posted in the police stations situated in Old city and if possible, Urdu Translators may be posted in these police stations.

Sir, unfortunately, the implementation of Urdu as Second Official Language, is only confined to the poor. Sir, many a time, I had raised in this august House requesting for the creation of separate Language Commissions to both Urdu and Telugu. If it is not possible, both the responsibilities may be entrusted to a competent officer and he will be bestowed with the powers for necessary implementation.

Sir, next I want to say a few words with regard to functioning of Wakf Board. Sir, many of the Wakf Properties are under encroachments. Sir, in this august House, many times we have discussed about the Wakf Property being encroached by the Police Department. It was assured in this august House that action should be initiated in this direction, but so far no action has been taken on this.

Sir, recently an amount of Rs.3.00 crores has been deposited by the Chairman, Wakf Board, in the Global Trust Bank, without the consent and knowledge of the Members of the Wakf Board. Though you, I would request the Government to kindly look into the matter and find out as to what was the motive behind such a thing, as to what made the Chairman to put such a huge amount in Global Trust Bank, without the knowledge of the Board Members. Sir, I would also like to bring to the notice of the Government that for the last three years, so many banks have been collapsed. Therefore, a G.O. was issued by the Government stating that Government Institutions should not put any deposits or any accounts in co-operative banks. A few days later, again another G.O. was issued by the then Telugu Desam Government, giving permission for the Government Institutions to open accounts in a few banks and in that list of banks Global Trust Bank was there. Sir, what was the reason behind this ? It is nothing but the vested interest of Telugu Desam Party Government. Sir, therefore, Telugu Desam Party Government should be held responsible for the crores of rupees which have been lost by the poor people of Andhra Pradesh. Sir, the Chairman, Wakf Board, should be removed immediately and an inquiry should be initiated to bring out the truth in this regard.

Regarding schools, I want to say that they are in a very bad condition. Sir, in Hyderabad district, we have a total number of 53,362 schools and the teacher

strength is 1,73,000. Sir, Upper Primary schools, we have 15,000 and in old city we have 453 schools. We have recognized schools of 700. There are a total number of 2 lakh teachers. Sir, these figures include schools in slums, Balajyothi schools and all that. Sir, I have so much of details, but the time being short, I could not put before the House all of them.

Sir, in the year 2001, the State Government has sanctioned 1040 schools and out of that 227 are for Hyderabad and 200 of them have been opened and the remaining are yet to be opened. Sir, in old city we have so many schools. Sir, I would like to bring to your notice that one school in one building are 223, Two schools in one building are 52, Three schools in one building are 13, four schools in one building are 3, Five schools in one building are 3 and 6 schools in one building is one. Sir, through this information we can now visualize the plight of the students studying over there. This is the reason for a large number of dropouts in the entire State and in particular in the old city. Sir, lack of effective implementation schemes, lop-sided recruitment of teachers, mistakes and pilferation by State Government officials are found to be the main causes. Sir, the academic year has been started and even after a lapse of four and half months, the students are running pillar to poll for want of textbooks. Sir, this is the state of affairs. There is even severe shortage in the case of Urdu textbooks.

Sir, I will take this opportunity to once again request the Government to restore Postgraduation Course in Urdu in Osmania University. Osmania University has stopped postgraduation course in Urdu on 22nd and this should be restored. Sir, through you I would like to request the Government to take a serious note of the same.

MR. SPEAKER : Kindly conclude the speech. You have taken considerable time.

SRI AKBARDUDDIN OWAISI : Sir, my party would only raise matters which are useful. We will only play a constructive role and give good suggestions. Kindly bear with me for few minutes.

Sir, in Hyderabad we have prestigious school, by name Hyderabad Public School. Many of us had our education in that school. Sir, this school is also known as Jagirdar's school. But recently, every day, one controversy or the other taking place in this school. Sir, the school is in serious crisis. The governing body over there is creating lot of hurdles in not allowing a qualified and learned Principal to come over there. The school has more than hundred acres of land. In this school a child can get an alround development including sports and education. The teachers are also facing lot of problems in this school. Sir, we have to save that school. Sir, therefore, I request through you the Hon'ble Minister for Education to call a meeting with all the city MLAs. A meeting could be called and the school should be saved.

Sir, regarding health, I wish to say that it is in a pathetic condition. Sir, there are Unani Hospitals at Charminar and Chandrayanagutta and both have been

neglected in many aspects. So many times it has been represented to shift Ayurvedic College from the premises of Unani Hospital, but it has not been done. A G.O. was also issued but it has not been implemented.

Sir, there is a shortage of ARV, Anti Rabis Vaccine. A recent press report revealed that due to increase in dog population and decrease in the supply of ARV, as led to the increase of rabies affected persons. Therefore, Government has to either control the dog population or to increase the supply vaccine, so as to control the rabies cases.

Sir, with regard to MHJ Cancer Hospital, I want to say a few things. Sir it is a very important issue. This hospital has done a great service to the cancer affected patients. It has got the only Oncology wing in the State. Inspite of that no DM and DH courses have not been started in this institute. Sir, in the previous TDP Government…..

(Interruptions from Telugu Desam Party benches)

ఏ.6.20

Sir, they can not stop me from saying this. Sir, there is a private trust run hospital in Jubilee Hills, which has violated all the rules according to the press reports. Sir, I do not mention the name of the institute and leave to the guessing of the learned brothers in the opposition.

Sir, I am sorry to say that Andhra Pradesh State tops in AIDS cases. Sir, the State has been registered more number of AIDS cases in India. Sir, we have to very serious and should look upon as to what should be done. According to the Government reports, Dengue cases have been noticed each in Ananthapur, Rangareddy, Karimnagar and Mahaboobnagar districts, nine in Kurnool district, four in Warangal District and two in Hyderabad district.

Sir, about blood banks. the Government hospitals do not have blood banks. The only thing that the Government is doing is privatizing blood banks. Sir, the blood is the main ingradient for the life of a man. Sir, the common man is facing untold hardship to get blood at required times. Therefore, through you, I would request the Government to establish blood banks in every Government hospital.

Sir, we have so many Degrees and Diplomas in Medical Courses. We have got more thn 36 of them. But these are recognized by the Medical Council of India. Sir, the Hon'ble President has come over here. He had mentioned the name of Sri Kakarla Subba Rao. Sir, it is unfortunate that Sri Kakarla Subba Rao's degree on Rediology was not recognized by the Medical Council of India, because it is a degree from Andhra Pradesh.

Sir, I want to something about Post Gradution in nursing. Sir, of late there is turning of considerable number of qualifying nursing grduates. Sir, my learned friend Dr. N Janardhana Reddy is a doctor by profession and he may like to agree

with me. Sir, these qualified graduates in nursing are on an exodus to gulf countries, UK or USA in search of better opportunities. Sir, in order to meet this demand, the State Government has permitted the establishment of 18 private nurnsing colleges, but to handle these colleges we need postgraduates. Sir, at present there are 60 PG seats in the Government Nursing College at Hyderabd and 10 seats in SVIMS at Tirupathi. Sir, every nursing college needs at least 15 PG qualified teachers for an intake 50 seats.

Sir, I hope that somebody is taking note of my saying. I am telling so much on so many things and passing considerable information to the Government and sobody should take care of it. I hope that somebody is noting down my points.

Sir, with regard to Municipal Administration, I want to make a view points. My friend, Sri Kishan Reddy has already mentioned about the budget being reduced to Muncipal Corporation of Hyderabad by Rs. 50 crores. Sir, the Finance Minister is here. When he gets up to answer, I hope he will certainly give an assurance to give these Rs.50 crores which has been reduced in the budget. Sir, I would like to remind once again that MIM and Congress are the parties which are ruling the Municipal Corporation of Hyderabad. Sir, together both these parties have to try and change Hyderabad. They have to work for Clean Hyderabad and a different Hyderabad. Sir, we do not want development only at high tech city. We want development in real Hyderabad, a true Hyderabad, that is the Hyderabad where Kohinoor was found, where pearls were found, where love and affection was shown and where Bhagmathi was loved by Kuli Kutab Shah. Sir, I hope the Finance Minister will give us an assurance on these Rs.50 crores.

Sir, the old city of Hyderabad has always been neglected. Sir, if we compare the old city with the new city, we can find a lot of difference. Sir, in the new city there are fly-overs, play grounds, so many parks. But in the old city, we do not have parks, fly-overs and do not have a single stadium and not even sports academy. Sir, I hope in future this injustice should not be done to the people of old city. Sir, I request that an All Party Delegation be sent to old city to see things over there. Sir, how it has become like that ? The old city has become worse than a slum during the 9 years rule of Telugu Desam Party, which has extended a step motherly treatment. Sir, why the High Tech City was built in new city, why the Pharmaceutical Park was built in old city, why the multiplex was built in old city ? Why was these things not built in old city. Sir, what is there in old city. Sir, Afro Asian Games were conducted in new city but not even a Kabaddi event was conducted in old city as a part of National Games.

Sir, to conduct the Afro Asian Games, the Gatchibouli Stadium has been constructed. Sir, why not even a small stadium for badminton game was not conducted in old city ? Because, the only reason was that MIM Party was ruling over there, and the Telugu Desam Party had an alliance with communal forces such as Sangh Parivar and BJP and that alliance did all these things. Heavy price has been paid in the form of negligence of old city. Sir, Kuli Kutub Shah Development Authority should also be given sufficient funds. Last year, Rs.10 crores was given but this year instead of getting an increase, the allocation has

been decreased. Kuli Kutub Shah Development Authority was only given Rs.5 crores in this year's budget. Sir, is it justified ? I would like to know from the Government that what they have allocated is a justified allocation ? Sir, we fought with them together and faced the elections. We fought shoulder to shoulder with them against the communal forces and what we got in return of that ? We got a return in the form of reduction in the allocation to the extent of Rs.5 crores. Sir, I hope that this Government do justice in this regard. Sir, we have hopes and expectations from this Government and I hope in the next budget session a huge amount may be allocated for the Municipal Corporation of Hyderabad and Kuli Kutab Shah Development Authority for the development of old city.

Regarding Krishna Waters, the First Phase has been completed and the Second Phase needs to be completed. Already 4.5 tmc of Krishna Waters have been brought in the first phase and in the second phase an equal quantity of water has to be brought, only after constructing sufficient storage facilities. Sir, I hope that this Government would complete the Second Phase within a short time.

Next Sir, Hyderabad city has been denied the Metro Status, namely, A1 Grade City Status. The previous Telugu Desam Government was a part of NDA Alliance and the BJP MP from Secunderabad was used to be then Minister in the Union Cabinet. But inspite of that, Hyderabad had not secured the A1 Grade City Status. Sir, what is required for A1 Grade City Status ? The city's population should exceed 45 lakhs. Sir, as per 2001 census, the population of the city of Hyderabad had exceed 50 lakhs. Sir, through you, I would like to request the Hon'ble Chief Minister, Hon'ble Minister for Municipal Administration and the elderly learned Finance Minister to kindly pursue the matter with the Government of India and get A1 Grade Status to the city of Hyderabad. Sir, this would certainly contribute to the development of old city. Sir, the employees' salaries would also be enhanced by 25 to 30 percent.

Sir, I want to say a few words about HUDA. Sir, as we know, HUDA has a governing body of its own. But Sir, for the past so many years, HUDA never had a representative of old city on its governing body. Therefore, I request through you the Government that at least one Member of old city Legislators on the Governing Body of HUDA so that he can try for the Development old city through HUDA.

Sir, regarding Urban Land Ceiling act, the Central Government had already scrapped the act and the people of the State are also hoping that the present Government would scrap it. Sir, the said act has not served the purpose for which it has been enacted. I hope that the State Government would certainly act on that.

Sir, regarding Almatti, my dear friend Sri Kishan Reddy had told some thing. Right now he is here. My learned friend Sri Kishan Reddy had moved an Adjournment Motion yesterday, asking to bring water from Karnataka. In this connection, I would like to advice him that in Karnataka, BJP Legisltors has stated that even if a drop of water is given to Andhra Pradesh, they will commit suicides. I want to tell Sri Kishan Reddy to kindly manage his party Legislators in Karnataka and rest we will see and certainly get water from Karnataka.

(Claps from the Treasury Benches)

Sir, two and half lakh ration cards have been issued before the previous elections. But nothing has been issued on these ration cards. Not even rice, kerosene or any kind of foodgrain has been issued on these ration cards. They are merely pieces of papers. I would like to request the present Government to kindly look into that.

Sir, I would like to place on record sincere thanks on behalf of my party and myself to the Hon'ble Chief Minister Dr. Y.S. Rajasekahara Reddy Garu, for extending 5% reservation to the backwad sections of the Muslim Community. We are highly thankful to him for that. This would go a long way in improving the social, economic and educational condition of the Muslims. Sir, my learned fiends Sri Devender Goud and Sri N. Janardhana Reddy and all the other TDP Leaders will always fight in this House with regard to the welfare of the Muslims. We are thankful for them for that. They say that they are in favour of the reservation for Muslisms. I am thankful to them for that. But what I am failed to understand is that their friends outside would fight against the Muslims.
ఏ.6.30

SRI AKBARUDDIN OWAISI

సోనియాగాంధీ నుంచి మనకు కావేరీ జలాలు రావాలంటే సోనియాగాంధీ నుంచి మనకు కృష్ణా జలాలు రావాలంటే సోనియాగాంధీ నుంచి మనకు ముస్లింలకు రిజర్వేషన్లు రావాలంటే సోనియాగాంధీ నుంచి మనకు ఏది రావాలన్నా సోనియాగాంధీ నుంచి రావాలి -ఎలక్షన్ కు ఎలక్షన్ కు

and George Fernandez's telka scam etc. They talk about secularism. We are secular. We love this country. This is our country. We have given this country the Red Fort, the Muslims of this country had given the beauty of Taj Mahal, and we have given Qutub Minar. The Muslims of India have given this country the Charminar, Mecca Masjid. We

ہم سیکولر ہیں مسلمان سیکولر ہے اکبر کے دور میں مان سنگھ نے جودابائی کو لاکر پیش کیا تھا ہم نے قبول کیا ہم نے گھر کی بہو بنایا یہ سیکولرازم کی نشانی ہے شہر حیدر آباد قلی قطب شاہ نے بھاگ متی سے محبت کی اور بھاگ متی ہم نے اپنی گھر کی بہو بنایا- حیدر محل بنایا اور حیدر آباد بسایا- یہ تو سیکولرازم ہے - ہم سیکولر ہیں یہ کیا ہم سے سیکولرازم کی بات کرتے ہیں- یہی لوگ زمہ دار ہیں جو سیکولرازم کی دھجیاں اڑادیں، بابری مسجد کو شہید کردیا یہ سیکولرازم حملہ کیا- ہندوستان انھیں کبھی معاف نہیں کرسکتا- گجرات کے فسادات کیا سیکولرازم پر حملہ نہیں ہے- مودی کا مسلمانوں پر حملہ، قتل وغارت گیری کیا یہ سیکولرازم پر حملہ نہیں ہے- واجپائی اور ایسے کئی لیڈرس ہیں جنکا میں نام لینا نہیں چاہتا وہ انگریزوں کے مخبر بن کر انگریزوں کے پاس جاکر معافی نامہ لکھ کر دیتے ہیں- ملک سے غداری کر کے آتے تھے- وہ ہم سے غدداری کا ثبوت مانگ رہے ہیں- ہم وفادار ہیں ہم ملک سے محبت کرتے ہیں- ہم ریزرویشن کا خیر مقدم کرتے ہیں ہم امید کرتے ہیں کہ ریزویشن کی کسی بھی صورت میں عمل آوری ہوگی- ہائی کورٹ کا جو بھی فیصلہ ہوگا اس کے مطابق ریزرویشن دیا جائے اگر اسمبلی سیشن ختم بھی ہوجائے تو گورنر کے زریعہ آرڈیننس جاری کیا جائے اس کے بعد آئندہ اسمبلی میں ایک بل لاکر پاس کیا جائے- کیونکہ چیف منسٹر صاحب نے زبان دی ہے وہ اس پر قائم رہیں- مجھے امید ہے کہ مسٹر راج شیکھر ریڈی صاحب مسلمانوں کے ریزرویشن کے تعلق سے ایک میٹنگ بلوائی تھی اس وقت ہم سب ملکر دیکھے وہ بہت ہی سنجیدہ تھے اور ہم امید کرتے ہیں کہ ہمارے ساتھ انصاف کیا جائے-

loved this country for thousands of years and we can proudly say that we are secular.

Lastly, I would like to draw the attention of the Hon'ble Minister for Finance about his assurance given to this House. In his reply to the discussion on the State Budget on July second, he said that they would constitute Regional Development Boards for all the three regions of State including the backward region of Telangana. He had given that assurance and four weeks have passed but no follow up action has been initiated in that regard. Will the Finance Minister fix up a time frame for fulfilling his assurance? I once again would like to reiterate my demand of special package of Rs.5000 crores for the region of Telangana region. When the Congress lead U.P.A. (United Progressive Alliance) can provide a special package to the backward State of Bihar, I do not see any reason why a similar package for backward region of Telangana could not be announced. The precious land was given, sugar factories, industries and so many other things were given. But atleast the people who came to power on the name of Telangana

صدارتی حکم نامہ کیا ہوا، چھ نکاتی فارمولہ کیا ہوا اس پر عمل آوری کیوں نہیں کی گئی-

have also forgotten about Telangana. What is the fate of President of India's mention? What is the fate of 610 G.O? What is the fate of Six Point Formula?

I was reading today's newspaper in which the naxalite leader said

چندر شیکھر صاحب نے متحدہ آندھرا پردیش کیلئے تلنگانہ کو بیچ دیا۔

(Interruptions from Smt. Padma Devender Reddy)

I read it. It is in the newspapers. Instead of joining in the power, instead of joining in the cabinet, the T.R.S. could have really taken some development package for the people of Telangana.

(Interruptions from the T.R.S. Legislature Party Members)

With these few words, I support the Appropriation Bill and thank the Chair for giving me this opportunity.

(అంతరాయం)

SRI G. KISHAN REDDY: He has taken my name. I should be given opportunity to speak.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఆల్‌మట్టి విషయంలో కృష్ణా నదీ జలాలను మనకు విడుదల చేయాలని ఆంధ్ర ప్రదేశ్‌లో మన ముఖ్య మంత్రిగారు అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే, కోస్తా జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులు ఒక రకంగానూ, రాయలసీమ జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులు ఒక రకంగానూ, తెలంగాణా జిల్లాలకు చెందిన శాసన సభ్యులు ఒక రకంగానూ, మాట్లాడారు. ఇక కర్నాటక రాష్ట్రంలోని బి.జె.పి. కి సంబంధించి నేను ఎట్లా చెప్పగలను ?

(అంతరాయం)

సర్, నా మీద ఆరోపణలు వున్నాయి. నా పార్టీ తరపున నేను క్లారిఫికేషన్ ఇచ్చుకోవాలి. ముఖ్యమంత్రిగారు కర్నాటక రాష్ట్రానికి సంబంధించిన కృష్ణా నదీ జలాలపై న్యాయపరమైన హక్కేమీ మనకు లేదని చెప్పిన తరువాత, కర్నాటక వారు మనకు నీరు ఎట్లా ఇస్తారు ? ఈ విషయం మీద ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి సమాధానం చెప్పాలి.

(మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER: You have made your point. Please take your seat now.

SRI D. SRIDHAR BABU(Manthani): Speaker sir, I would like to to thank you for giving me this opportunity to speak on the Appropriation Bill.

(తిరిగి శ్రీ జి.కిషన్ రెడ్డిచే అంతరాయం)

MR. SPEAKER: You will get a chance in clarifications. Please take your seat. ఇప్పుడు సమయం 6.40 అయింది. శ్రీధర్ బాబు గారూ, మీరు 20 నిమిషాలలో పూర్తి చేయండి. మళ్లీ దానిపై రిప్లయ్ వుంటుంది. Please conclude in twenty minutes so that we can go for the reply.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY)

You have made your point. Please take your seat. You will get an opportunity in clarifications.
సా.6.40

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: శ్రీధర్‌బాబుగారూ, మీకు 20 నిమిషాల సమయం ఇస్తున్నాను, మాట్లాడండి, తరువాత రిప్లయి ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఇది న్యాయం కాదు, నన్ను మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రిప్లయి తరువాత మాట్లాడడానికి అవకాశం ఇస్తాను... మీరు కూర్చోండి.....

(అంతరాయం)

ఆల్‌మట్టి మీద మీ స్టాండ్ క్లియర్‌గా చెప్పారు. క్లారిఫై చేశారు. కావాలంటే మళ్లీ క్లారిఫికేషన్‌లో మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు: నాకు ముందుగా మాట్లాడడానికి ....

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి: నేను మజ్లీస్‌ని తిట్టలేదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. ప్రజలు బయట చూస్తున్నారు...

మిస్టర్ స్పీకర్: రిప్లయి ఉంటుంది, తరువాత మాట్లాడండి.

(అంతరాయం)

కిషన్ రెడ్డిగారూ, మీరు ఒకసారి కూర్చోండి. నేను మాట్లాడేటప్పుడు కూర్చోవాలి.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, మీరు ఎవరికి అయినా అవకాశం ఇవ్వవచ్చు కానీ, ఈ విధంగా ప్రెషర్స్ స్పీకర్ మీద బిల్డప్ చేసి ఒక రకమైన బ్లాక్ మెయిల్ చేసి, అవకాశం ఇవ్వాలని చెప్పే దానికి స్వస్తి చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పారు. మీరు మాట్లాడారు, మిగతా సభ్యులు ఉన్నారు. మీరు 40 నిమిషాలు మాట్లాడారు. టైమ్‌ని ఎలొకేట్ చేయాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః నేను మాట్లాడే పదాలు శాసనసభలో వాడవలసిన పదాలకు వ్యతిరేకం కాదు. ఒక్క పదం అబద్దం ఉన్నా, శాసనసభకు వ్యతిరేకంగా ఉన్నా నన్ను అనండి. పార్టీకి ఒక్క సభ్యుడు ఉన్నా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. అల్‌మట్టి విషయంలో ఉపన్యాసాలు చెప్పను. ఈ రోజు బి.జె.పిని విమర్శించే అధికారం ఎవరికీ లేదు. ఈ రోజు ఢిల్లీలో అఖిల పక్ష సమావేశానికి తీసుకువెళ్లి పత్రికా విలేఖరుల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ...

మిస్టర్ స్పీకర్ః మీరు రైజ్ చేశారు. క్లారిఫికేషన్‌లో ఉపన్యాసం ఏమిటి? పాయింట్ పైన చెప్పండి. ఉపన్యాసం ఎందుకు?

శ్రీ జి. కిషన్ రెడ్డిః ముస్లింలకు వ్యతిరేకం కాదు. బి.జె.పి ఆందోళన చేయడం లేదు. మేము చేస్తున్న ఊరేగింపులో ముస్లింలు కూడా వచ్చారు. బి.జె.పి., ముస్లింలకు వ్యతిరేకం కాదు. ముస్లిం పేరు మీద మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగంలో ఇచ్చిన మతపరమైన రిజర్వేషన్‌కి వ్యతిరేకం తప్ప మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు.

శ్రీ డి. శ్రీధర్ బాబుః ఆఖరికి మాట్లాడే వాతావరణం కల్పించిన మా తోటి సహచర శాసనసభ్యులకు నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈనాడు ప్రజాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవి. ఎంతో కష్టతర నిర్ణయాలను ఒక దృఢ నిశ్చయంతో, ప్రజా శ్రేయస్సు గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. నేను తమ ద్వారా ఒక్క విషయం చెప్పదలచాను. గత అసెంబ్లీలో మేము ఆ ప్రక్కన కూర్చున్నప్పుడు ఇక్కడ కూర్చున్న చాలా మంది పెద్దలు అందరూ కూడా ప్రతిపక్షంలో ఉన్నవారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనుగానీ, చేపట్టే కార్యక్రమాల్లో ఏదయినా లోపాలు ఉంటే, వాటిని ఎత్తి చూపెట్టి, ఆ కార్యక్రమాలను సమర్ధవంతంగా ఇంప్లిమెంట్ చేసే విధంగా, ప్రధాన బాధ్యత వహించవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. వారికి ఇది ఒకసారి గుర్తు చేస్తూ, ఒక చిన్న మాట చెబుతున్నాను.

పెద్దలు రామకృష్ణుడుగారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి 75 రోజులు అవుతోంది, ఇంకా పని చేయాలనే తపనతో ఉన్నారని వారన్నారు. చాలా సంతోషం. మనం ఓటు వేసినప్పుడు వేలికి ఇంక్ మార్క్ పెడతారు. ఆ మార్క్ ఇంకా చాలా మంది శాసన సభ్యుల వేళ్లపైన పోని పరిస్థితి ఉంది. ఇంక్ మార్క్ చెరగక ముందే ఈ ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకొని నిధులు ఖర్చు బెట్టి 5 సంవత్సరాల్లో చేపట్టే కార్యక్రమాలను ఏ విధంగా చేస్తారని వారు చాలా ఆందోళన చెందుతున్నారు. పెద్దలు రామకృష్ణుడుగారు ఈనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించి కొన్ని విషయాలను సభా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాల విషయంలో ఖచ్చితంగా, ముఖ్యమంత్రిగారు మ్యానిఫెస్టోలో ఉన్న ప్రతీ కార్యక్రమాన్ని చిత్త శుద్ధితో ఇంప్లిమెంట్ చేయాలనే తపనతో ఒకటి తరువాత ఒకటి వాగ్ధానాలను ఇంప్లిమెంట్ చేసే విధంగా పోతున్నారు. ప్రజలందరూ హర్షిస్తున్నారు.

ఈ వాగ్ధానాల అలొకేషన్స్ గురించి మాట్లాడారు, అనుమానాలు వారు వ్యక్తం చేశారు. వారు చెప్పిన విధంగా, వారి ప్రభుత్వం 9 సంవత్సరాలు, దానికి ముందు 1983 నుండి 1989 వరకూ తీసుకున్న నిర్ణయాలు ఈనాడు లాంగ్ టైమ్ ఎకనమిక్ సబ్‌స్టాన్‌షియాలిటి గురించి మాట్లాడారు. దాని గురించి కూడా నేను మాట్లాడతాను. దానికి ముందుగా ఒక్క విషయం చెప్పదలచాను. ఈనాడు నేషనల్ కామన్ మినిమం ప్రోగ్రాం విషయం సభ దృష్టికి తీసుకువచ్చి వారు మా నాయకురాలు సోనియాగాంధి ఫోటో ఎందుకు పెట్టారని అడిగారు. దాని గురించి చర్చ చేయడం జరిగింది. తమ ద్వారా నేను అడిగేదేమంటే, గౌరవ ప్రతిపక్ష నాయకులు, అల్‌మట్టి వాటర్ రిలీజ్ చేయాలంటే, మీ నాయకురాలు సోనియా గాంధి దగ్గరకి వెళ్లాలని చెబుతున్నారు. ఇప్పుడు ఇలా అంటే, మరి అప్పుడు ఆమె గుర్తుకు రాలేదా? ఈనాడు,కేవలం నేషనల్ కామన్ మినిమం ప్రోగ్రాం విషయంలో ఫోటో వేస్తే అభ్యంతరం చెబుతున్నారు.

సా.6.50

అప్పుడో అర్ధం, ఇప్పుడో అర్ధమా అని ప్రశ్నిస్తున్నాను. పెద్దలకు, సభలో లేని వారికి కూడా ఒక విషయాన్ని చెప్పదలచుకొన్నాను. మూడు సంవత్సరాల క్రితం అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ గారు మన రాష్ట్రం వచ్చినప్పుడు, ఒక ప్రక్క చంద్రబాబునాయుడు గారి ఫోటో మరో ప్రక్క బిల్ క్లింటన్ గారి ఫొటో మాత్రమే ముద్రించారు. ఇంకెవరి ఫోటోని ముద్రించలేదు. అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్న రామకృష్ణుడు గారి ఫోటో ఖచ్చితంగా వారు రిలీజ్ చేసే బడ్జెటులో వీరి ఫొటో ఉంటుందని చాలా మంది ప్రజలు, నా మిత్రులు అనుకొన్నాము. కానీ లేకపోవడం వల్ల ఆశ్చర్యపోయాము. Are we really sitting in the Council of States of India? లేకపోతే Are we really sitting in the US Council of States? లో ఉంటున్నామా? అనే సందేహాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈనాడు మేము చెపుతున్నాము. సోనియా గాంధీ గారు మా నాయకురాలు. దేశంలో ఉన్నతమైన పదవిని ఆనాడు ప్రజలు ఇచ్చినా, ప్రధాన మంత్రిగా ఎన్నికైన తరువాత, ఆ పదవినే త్యాగం చేసిన ఒక మహిళా మూర్తిని గురించి, మీకిలా మాట్లాడడం సమంజసం కాదని నేను మనవి చేస్తున్నాను.

వ్యవస్థకి మూల కారణమైన రెండు విషయాలను చె పుతాను. చంద్రబాబునాయుడు గారంటే ప్రత్యేకమైన అభిమానం ఉంది. కానీ, అప్పుడున్న వ్యవస్థని, పూర్తి స్థాయిలో తప్పుదారి పట్టించే విషయంలో, హిందూ పేపర్ జర్నలిస్ట్ క్రిటికల్‌గా కామెంట్ చేయడం జరిగింది. రెండు, మూడు సెంటెన్స్‌లు చదవి వినిపిస్తాను. Mr.Naidu began with much goodwill earned by public acceptance as NTR true successor. His energy, his attitude towards technology, if not, his grasp of it seemed refreshing at that time. All this went on well. As did his impatience with bureaucracy. But, in the next few years it became clear that the policies driven by that enthusiasm were disastrous for millions of the poor people in the State. Further, the more he disconnected from the poor the more the corporate world loved him. He was now the champion of reforms, the darling of international donors. The state of affairs today, definitely relates to this comment made by the senior journalist. అని నేను చెపుతున్నాను. There are so many endorsements made. He is from the World Bank. Bill Gates. Bill Clinton and other billionaires. ఈనాడు కొన్ని ప్రముఖమైన వరల్డ్ జర్నల్స్‌లో We were so proud when Wall Street Journal saw him as a model for fellow State leaders. When Time magazine - everybody knows about Time Magazine declared him South Asian of the year. Newsweek responded by crediting Mr. Naidu with Ph.D. An important

reference that I would like to make to the House through you. 'గార్డియన్' అనే ప్రముఖమైన ఇంగ్లాండ్‌లో ఉన్న జర్నలిస్ట్ విషయపరంగా After the elections they made a critical commentary about this State's economy. గార్డియన్ పరంగా జార్జ్ మెన్‌బెరీ అనే ఫేమస్ జర్నలిస్ట్ వరల్డ్ సర్కిల్‌లో the caption blare portrait. He is an out rider for India's ruinness. Free marketing experiment has been voted out. దీంట్లో India's ruinness - free marketing experiment. In this reference is only about Andhra Pradesh which was governed by Sri N. Chandrababu Naidu at that time. He said - I would like to quote a few lines with your permission. The Guardian Newspaper had said. Tony Blair lost his election.

(Interruptions)

Definitely, there is a reference for this appropriation. Tony Blair has lost election. It is true that he was not standing. But, we would not split it. His policies have, just, been put to test by the great Telugu Desam by an electorate, which has viable opposition and crushed. In throwing him out of their lives the voters of Indian State of Andhra Pradesh may have destroyed the world's most dangerous economic experiment. Kindly, make a note of it. How they went about it when Chandrababu Naidu, the State Chief Minister was the best favourite Indian. Tony Blair and Bill Clinton both visited him at Hyderabad, the State Capital. The Time Magazine has named as I earlier put it that Chandrababu Naidu garu also realised that to sustain power he must surrender it. But, he had surrendered it to different countries, multi-nationals and multi-national donors. ఈనాడు గార్డియన్ న్యూస్ పేపర్ ప్రకారంగా మనందరం చూస్తే, రియల్ సిట్యుయేషన్‌ని అర్థం చేసుకోకుండా పూర్తి స్థాయిలో, మీడియా హైప్‌తో వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొకుండా misappropriate decisions గానీ, misappropriate నిర్ణయాలు మీరు తీసుకొన్నారు. ఈనాడు మీరు తీసుకొన్న misappropriate నిర్ణయాలను, పెద్దలు రోశయ్య గారు అప్రాప్రియేట్ చేయాలని అంటున్నాము. ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈనాడు, మన రాష్ట్ర భవిష్యత్తును, ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం, దేశంలో అతిపెద్దదైన మెకెన్సీ కన్‌సల్టేన్సీ ద్వారా విజన్ 2020 ద్వారా మన రాష్ట్రంలో ఉన్న 8 కోట్ల జనాభాని వారి చేతుల్లో పెట్టి నిర్ణయాలు తీసుకోమని వారికి చెప్పారు. దీని వల్ల జరిగిందంతా మీరు చూశారు. మెకెన్సీ కన్సల్‌టెన్సీ కార్ రేసింగ్ విషయంలో ప్రత్యేకంగా, ఫార్ముల్యా 1 ఎమ్.డి. ఎకిల్‌స్టన్ ఎవరైతే ఉన్నారో వారికి ఇవ్వాలని, వారికి పూర్తి స్థాయిలొ వారి వారి పరంగా ప్రయత్నాలు చేసి, ఫార్ముల్యా 1 రేసింగ్‌ని వారికి ఇవ్వడం జరిగింది. అలాగే, ఆనాడు ఇంగ్లాండ్‌లోతీసుకొన్న నిర్ణయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. ఈ ఎకిల్‌స్టన్ ఫార్ముల్యా 1 రేసింగ్‌కి సంబంధించిన పెద్ద మనిషి ఆనాడు పన్‌బిలియన్ డాలర్స్ లేబర్ పార్టీకి ఇచ్చారు. అక్కడ స్ట్యాచుటరీ లెజిస్లేషన్ అయిన ఎబాకో పరంగా కూడా ఆనాడు స్ట్యాచుటరీ రిలీఫ్ తీసుకొన్నారు. అలాగే కొన్ని డాక్యుమెంట్స్ రివీల్ చేయడం జరిగింది. ఈనాడు సిగరెట్ల పరంగా వారికి పర్మిషన్ ఇచ్చే విధంగా మెకెన్సీ గానీ ఎకిల్‌స్టోన్ చేసిన ప్రయత్నాలను బట్టబయలు చేయక తప్పదు. ఒకసారి చూస్తే, మెకెన్సీకి 8 కోట్ల జనాభా భవిష్యత్తుని దారిలోకి తీసుకువెళుతుంటే, ఎకిల్‌స్టన్ రేసింగ్ చూస్తూ ఉంటే, మల్బరో సిగరెట్స్ ద్వారా ఈనాడు మన వ్యవస్థను ముందుకు ఉరికిస్తుంటే..... దేశంలో మన రాష్ట్ర ంలో కనీసం బీడీ కార్మికుల గురించి ఎప్పుడైనా ఆలోచన చేశారా?

రా. 7.00

బీడీ కార్మికులు అయితే పోనీ మన రాష్ట్రానికి సంబంధించిన వారు. ఎన్‌ఎస్ సి వారు గోదావరిలో పోయి , వారిని పంపించమంటే పంపించే విధంగా ప్రయత్నాలు జరిగాయి. పెద్దలు రామకృష్ణుడు గారు

ఇంకో విషయం ప్రస్తావనకు తెచ్చారు. మన రాష్ట్రానికి సంబంధించిన గోదావరికి ఫస్ట్ ఫేజ్ ఆఫ్ ఎకనమిక్ రిఫారమ్సులో అగ్రికల్చర్ సెక్టారుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మీ ద్వారా దానిని వారి దృష్టికి తెస్తున్నాను. ఆర్ఐడిఎఫ్ అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టింది అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ డా. మన్మోహన్ సింగ్ . దాని ద్వారా మీడియం అండ్ మైనర్ ఇరిగేషన్ల పరంగా చాలా మంది రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తున్నారు. అప్పుడు పి. వి. నరసింహా రావు గారు, మన్మోహన్ సింగ్ గారు ఉన్నారు. మరి ఈ నాడు ఇరిగేషన్ పొటెన్షియల్ పెంచాలని ఈ నిర్ణయాలు తీసుకుని ట్రూ రియల్ ఎసెట్స్ను క్రియేట్ చేయమని ఆలోచన చేశారు. ఫస్ట్ ఫేజ్ ఆఫ్ ఎకనమిక్ రిఫారమ్సుల్ ఈ ఆర్ఐడిఎఫ్ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం ద్వారా మీరు , గత ప్రభుత్వం ఇక్కడ కూర్చు?న్నపుడు ఆర్ంఐడిఎఫ్ను ఉపయోగించి ఎన్నో కార్యక్రమాలను చేయాలని ఆలోచించడం జరిగింది. అది మీరు గమనించాలి.

ఈ నాడు ఫైనాన్స్ రీసోర్సెస్ గురించి పెద్దలు చాలా తపన పడుతున్నారు. ఈ నాడు ఒక ఫేజ్ గుర్తుకు వస్తుంది Pesimist is in difficulty in every opportunity. The optimist seizes the opportunities in every difficulty. This is quoted by famous economist. Sir, where there is a will there is a way. ఒక కామన్ ఫ్రేజ్ ఉంది. అయితే రూ. 45 వేల కోట్ల అవసరం ఉన్నాయి. 26 ప్రాజెక్టులకు కావలసిన నిధులు దాని పరంగా ఈ రీసోర్సెస్ను పెంచుతారా అని పెద్దలు 5, 6 సార్లు అడగడం జరిగింది. మేము చెబుతునే ఉన్నాం. ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారు పది సార్లు చెప్పారు. పబ్లిక్ ఫండ్స్ గానీ, పబ్లిక్ ఫిస్కల్ మేనేజ్మెంట్ రీస్ట్రక్చరింగ్ చేసిన తర్వాత, అదే విధంగా చాలా అనుభవం ఉన్న పెద్దలు ఈ ప్రక్క ఫైనాన్స్ మినిస్టరుగా కూర్చుని ఉన్నారు. ఆయనపై మాకు చాలా నమ్మకం ఉంది. తప్పకుండా ఈ 5 సంవత్సరాల తర్వాత మళ్లీ ప్రజలలోకి వెళ్లి ఖచ్చితంగా ప్రజలకు దీని గురించి వారు చెప్పగలరు. ఆ నమ్మకం మాకు ఉంది. ఈనాడు ఒక చిన్న పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ గురించి పెద్దలు రామకృష్ణుడు గారు మాట్లాడారు. మేము చెబుతున్నాం . వారు ఉన్నపుడు ఆ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లను బడ్జెట్ పరంగా ఇచ్చిందని చెబుతున్నారు. ఈ సారి కూడా నిధులు బడ్జెట్ పరంగా కేటాయించడం జరిగిందని చెబుతున్నాను. మేము చెప్పిన కమిట్మెంట్ . దానిని ఎట్టిపరిస్థితులలోనూ ఖచ్చితంగా చేయడం జరుగుతుంది. కమిట్మెంట్ను ,చెప్పిన దానిని పూర్తిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మా కమిట్మెంట్ ద్వారానే మీ సందేహాలు తీర్చే అవకాశం ఉందని కూడా మీకు చెబుతున్నాను. ఈ నాడు మీ అందరికీ నేను ఎందుకు కోట్ చేస్తున్నానో ఆ విషయం అందరికీ తెలుసు.

గత 9 సంవత్సరాలుగా గానీ, 8 సంవత్సరాలలో గానీ వారు చేసిన నిర్ణయాలు తప్పుడు నిర్ణయాలు. వాటి పరంగా ఈ నాటి వ్యవస్థమూలంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయంలోగానీ, చేనేత కార్మికుల విషయంలోగానీ ఈ నాడు స్వయం ఉపాధి పథకాలకు పూర్తి స్థాయిలో ఫుల్స్టాప్ పెట్టిన ఘనత వారిది.

మెకెన్సీల విషయమై ఒక మాట చెప్పారు. విజన్ 2020 గురించి నేను ఒక మాట చెబుతాను. 1980 సంవత్సరంలో ' చిలీ అనే దేశంలో ఈ మెకెన్సీ 2020 డాక్యుమెంట్స్ పరంగా ఒక ఎక్స్పరిమెంట్ చేయడం జరిగింది. అక్కడ ఉన్న జనరల్ పినోసెంట్ గారు ఈ ఎకనమిక్ మేనేజ్మెంట్ని ఒక గ్రూప్కి అప్పగించారు. ఆ గ్రూప్ పేరు ఆ చిలీ లో ' చికాగో బాయిస్ ' అన్నారు. పకడ్బందీగా విజన్ 2020 డాక్యుమెంట్స్ ఇక్కడ కూడా ఈ గ్రూపును తప్పకుండా ఆ నాడు ఉన్న ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు

నాయుడు గారి టీమ్ గానీ, మెకెన్సీ బాయిస్‌గా చాలా మంది గుర్తించడం జరిగింది. అందువల్లనే అక్కడ జరిగిన దానిని చెబుతున్నాను. సోషల్ ప్రొవిజన్స్ అన్నిటినీ ప్రైయివేటైజ్ చేశారు. వర్కర్స్‌ని అందరినీ పూర్తి స్థాయిలో ఉద్యోగాల నుంచి తీసి పేశారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థను పూర్తి స్థాయిలో మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పగించడం జరిగింది. జాతీయ కంపెనీలను అస్తవ్యస్థం చేయడం జరిగింది. చాలా పెద్ద బిజినెస్ హౌసెస్‌ను పూర్తి స్థాయిలో నడుస్తున్న దానిని పూర్తి స్థాయిలో పబ్లిక్ డెట్స్‌లో ముంచేశారు. మొత్తం దేశం నిరుద్యోగంలో మునిగిపోయింది. పూర్తి స్థాయిలో కనీసావసరాలు తీర్చలేని పరిస్థితిలోకి దేశం చేరింది. చాలా మంది పేద వారికి ఇళ్లు లేని వ్యవస్థగా మారింది.

అదే విధంగా మాల్ న్యూట్రీషన్ విషయంలో కూడా ఖచ్చితంగా ఇక్కడ రిఫ్లెక్ట్ అయ్యే విధంగా ఒక బిల్ ఎక్స్‌పరిమెంట్‌ను కూడా ఇక్కడ చేయబోతున్న తరుణంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. మేము ఆ నాడు ఈ విధంగా జరగబోతుందని , పార్టీ నిర్ణయాలు ఈ విధంగా ఉన్నాయని ప్రజలకు చెప్పాము. వాటికి ఖచ్చితంగా స్వస్థి చెప్పవలసిందిగా ప్రజలకు చెప్పాము. ఆ విధంగా చేయడం మూలంగా ఈ రోజు కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తేవడం జరిగిందని మనవి చేస్తున్నాను. చాలా మంది చాలా విషయాలను ఇక్కడ చెప్పడం జరిగింది. I am coming back to the appropriation bill. ఈ నాడు దాదాపు అన్ని డిమాండ్సు మీద మీరు గానీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మా లెజిస్లచర్ ఎఫైర్స్ మినిస్టర్ గారు గానీ , అదే విధంగా ఇక్కడ ఉన్న మా చీఫ్ విప్ ఖచ్చితంగా డిమాండ్స్‌పై చర్చ జరపాలన్న ఉద్దేశ్యంతో మీరు ఇచ్చే కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజాన్ని ప్రభుత్వం గుర్తించి ముందుకు పోవాలన్న ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో ఉన్నాం . ఈనాడు పూర్తి స్థాయిలో డిమాండ్స్ పైన చర్చ జరపడానికి ప్రయత్నం చేసే ప్రతి పక్షపార్టీ చాలా విషయాలలో అడ్డు తగలడంతో ఈ రోజు పూర్తి స్థాయిలో డిమాండ్స్ పై చర్చ కాలేదు. అలాగే గ్రామీణ వ్యవస్థ గురించి బడుగు బలహీన వర్గాల గురించి వ్యవసాయ రంగం గురించి చాలా మంది చెబుతున్నారు. ఈ రంగాన్ని పూర్తి స్థాయిలో ఆ నాటి విస్మరించింది. దాని మూలంగా ప్రజలు ఆనాడు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసు. అలాంటి విషయాలలో ఎంత బర్డన్డ్ లయబిలిటీలను నెత్తిపైన వేసుకుని ఈ ప్రభుత్వం మరెన్నో నిర్ణయాలు, ఫిస్కల్ అండ్ రెవిన్యూ ప్రూడెంట్ మెజర్స్ తీసుకోవలసిన బాధ్యత మాపై ఉందని గమనించి ఈనాడు తీసుకున్న నిర్ణయాలు ఎక్కడ చూసినా ఇంతకు ముందే హన్మకొండ శాసన సభ్యులు చెప్పారు.

టాక్స్ ఫ్రీ బడ్జెట్‌గా రైతుల పరంగా ఉండే బడ్జెట్‌గా ఈనాడు ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారు. రెవిన్యూ డెఫిసిట్ ను ఎంతవరకూ కంట్రోల్ చేయగలమో దాని కొరకు ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ ప్రభుత్వం వెనుకకు పోదు. ఆ విధంగా ముందుకు తీసుకుపోతున్న తరుణంలో గత సంవత్సరం ప్లాన్ ఔట్ లే లో మరి రూ.10 వేల 970 కోట్లు చేస్తే ఈసారి ప్లాన్ ఔట్ లే రూ. 13,291,20 కోట్లని అంటే దాదాపు 21.15 శాతం పెంపు చేశారు. దీనిలో ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఆ నాడు కేవలం ఎలక్షన్స్‌లోకి పోతున్నాం అన్న దృష్టితో వారు యాన్యువల్ ఔట్ లే ప్లాన్ ని కేటాయించారు. కానీ వారు చిత్త శుద్ధితో ఖచ్చితంగా ప్రజలకు మేలు చేయాలనీ , రాష్ట్రాన్ని అభివృద్ధి పధంలో తీసుకు పోవడానికి చేయలేదు. ఎలక్షన్స్ కొరకు షార్ట్ టైం గెస్టర్స్ అడాప్ట్ బేసిస్ పై ప్రభుత్వాన్ని నడిపించుకునే తరుణంలో ఈ నాడు రూ 57 వేల కోట్ల పైగా రుణం తెచ్చినా గానీ పూర్తి స్థాయిలో మనం fiscal and revenue prudent measures కంప్లీట్ చేయకుండా ఏ ఒక్క ఎస్సెట్‌నూ కూడా పూర్తి స్థాయిలో నిలుపలేకుండా చెప్పలేని పరిస్థితిలో వారు ఉన్నందుకు చాలా శోచనీయంగా ఉంది.

ఈ నాడు. మనం యూనివర్శల్ హెల్త్ స్కీం గురించి ప్రతి మనిషికీ, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ బీమా పథకాన్ని యూనివర్శల్ హెల్త్ స్కీం పథకాన్ని అమలు చేయాలి. ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతోమనం ఉన్నాం . ఎందుకంటే అది ఇంతకు ముందు అని ఎవరికీ అందుబాటులో లేదు. మరి మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పారు. ఆ పరంగా హాస్పటిల్స్‌లో పని చేస్తున్నాయో, ఎంతఖరీదు అయిన వైద్యం అయిందరో, ఆ పరంగా ఒక యూనివర్శల్ హెల్త్ స్కీం తీసుకు వచ్చి ప్రతి ఒక్కరికీ వైద్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. అదే విధంగా ఈ నాడు లిట్రసీ రేట్‌ల విషయంలో గానీ, ఇండస్ట్రియల్ యాక్టివిటీ విషయంలో గానీ అదే విధంగా ఈ నాడు ప్రత్యేకంగా రైతుల విషయంలోగానీ, నీటి పారుదల విషయంలో , పవర్ జనరేషన్, గ్రామీణ వ్యవస్థ విషయంలో కూడా ఖచ్చితమైన నిర్ణయాలతో ముందుకు పోతున్నాము. రా.7.10

అధ్యక్షా, నీటిపారుదల, పవర్ జనరేషన్, మరి గ్రామీణ వ్యవస్థ విషయంలో ఈ నాడు ఖచ్చితమైన నిర్ణయాలతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఈ నాడు రైతులకు ఉచిత విద్యుత్ సంబంధించి వారికి 1300 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం రద్దు చేసింది. క్రాప్‌లోన్సు, అగ్రికల్చర్ టర్మ్‌లోన్సు, ఇంటరెస్టు సబ్సిడీ, కోపరేటివ్ అగ్రికల్చర్ లోన్సు విషయంలో చాల మంచి నిర్ణయాలు ఈ ప్రభుత్వం తీసుకొన్నది. వారు ఆ ప్రక్క అంటున్నారు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని . ఫ్రంట్‌లైన్ మ్యాగ్జైన్ స్పెషల్ ఇస్యూ జులై 2, రైతుల ఆత్మహత్యలు మీద తీసుకురావడం జరిగింది. ఈ నాడు ఎందుకు రైతుల ఆత్మహత్యలు జరిగాయి అన్నది వారు ఎనాలసిస్ చేసే ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి ఆలోచన చేసి వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి, వీకర్ సెక్షన్సు హౌసింగ్‌కు, పవర్ జనరేషన్‌కు పెద్ద ఎత్తున కేటాయింపులు చేయడం జరిగింది. వ్యవసాయానికి దాని అనుబంధ రంగాలకు 42.34 శాతం బడ్జెట్ పెంచడం జరిగింది. నీటిపారుదలకు సంబంధించి గత సంవత్సరం యాలకేషన్ కంపేర్ చేస్తే ఈ నాడు 94.85 శాతం కేవలం ఇరిగేషన్ పొటన్షయల్ పెంచాలని తద్వారా రైతులను ఆదుకోవాలని లక్షలాదిబీడు భూములను సేద్యం చేయాలనే ఒక ఆలోచన దృక్పధంతోను 26 ప్రాజెక్ట్సును యుద్ధప్రాతిపదికన తీసుకుని 5 సంవత్సరాలలో పూర్తి చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నది. మా ప్రక్కనే కళ, కళ, పారే గోదావరి నది గురించి ఇంతకు ముందే పెద్దలు మాట్లాడం జరిగింది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజానీకం ఎప్పుడు ఎవరస్తారని ప్రాజెక్టులు కట్టి మమ్ములను ఆదుకుంటారని ఆలోచనతో ప్రత్యేకమైన ఆశతో ఇన్నీ రోజులు వేచి చూశారు. మేము చెప్పిన సమయాన్ని దృష్టిలో పెట్టుకొని 70 రోజులైన ఇచ్చిన వాగ్దానం దృష్టిలో పెట్టుకొని నిజంగా రేపొద్దున జీవిత కాలంలో జీవనం ఎలా బాధలో ఉండి రైతులకు ఆశ కల్పించి ఆ ఆశను నిజం చేయాలనే ఆలోచనతో భగీరధుడుగా డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు అక్కడకి వచ్చి ఎల్లంపల్లి గ్రామంలో ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఇంకా 15, 20 రోజుల లోపల కార్యక్రమం మొదలై 5 జిల్లాలకు సంబంధించిన రైతు సోదరులు ఈ నాడు నిజంగా డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిని మరవకుండా ఉంటామా? జీవితంలో ఎప్పుడు ఈ పరంగా చూస్తామని అనుకోలేదు. డ్యామ్‌లు కట్టి ఈ నాడు నీరు చూస్తామని అనుకోలేదని ఒక ఆశ వాళ్లలో పెదచల్లింది. ఈ ఆశలు కూడా వారు ఇవ్వలేకపోయినందుకు ఆ నాడు ప్రభుత్వం తీసుకొన్న తప్పుడు నిర్ణయాలు పరంగా జరిగింది. ఈ నాడు హౌస్‌ంగ్ విషయంలో ప్రతి ఒక్కరికి కూడా వసతి కల్పించాలి నిర్ణయంతోనే 417 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం బడ్జెటు కేటాయింపు చేసి 63.42 శాతం గత సంవత్సరానికి మించి కేటాయింపులు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ఈ సంవత్సరం 6 లక్షల ఇళ్లు కట్టిస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు అందరికి ఉండేందుకు ఇల్లు ఒకటి ఉండాలని చారిత్రాత్మకమైన నిర్ణయంతో ముందుకు తీసుకువెళుతున్నారు. ఆ నాడు ఇందిరాగాంధీ గారు తీసుకొన్న నిర్ణయంతో ఈ నాడు ఏ

గ్రామనికి పోయినా ఆ బీద ప్రజానీకం అడిగేది ఆ నాడు ఇందిరమ్మ కట్టించింది ఇళ్లు మళ్లీ ఈ నాడు మళ్లీ తిరిగి కట్టిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొని వస్తామని ఒక దృఢ నిశ్చయంతో ఎన్నికల వాగ్దానం ప్రకారం ఈ నాడు ఇళ్లు కేటాయింపులు చేయడం జరుగుతున్నది. ఈ బడ్జెటులో చెప్పడం జరిగింది. బిసి, ఎస్.సి., ఎస్.టి. విషయంలో అడ్‌హాక్ మెజర్సు, పాలసీలు తీసుకున్నారు తప్ప పూర్తి స్థాయిలో బడ్జెటు కేటాయింపుల విషయంలో తదుపరి దానిని ఇంప్లిమెంటు చేస్తామని చిత్తశుద్ది లేకుండా ఆ నాడు 1999లో ఆదరణ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు, చేయూత కార్యక్రమం తీసుకుంటామన్నారు, మైనారిటిస్ రేషిణి కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాలకు బడ్జెటు కేటాయింపులు లేకుండా కేవలం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందామని అడ్‌హాక్ మెజర్సుతో కాలం గడపటంతో ఈనాడు వారు అటుపోవలసిన పరిస్థితి వచ్చింది. ఆ పరంగా కాకుండా మేము 10.61 శాతం బడ్జెటులో పెంచడం జరిగింది. ఈ నాడు ఎన్నికల వాగ్దానలకు సంబంధించి ఒక బుగ్గ ఉన్న వారికి ఫ్రీగా 50 యూనిట్సి వరకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం జరుగుతోంది. 60 రోజుల్లో పూర్తి స్థాయిలో మేము ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం సాధ్యం కాదని వారికి తెలిసి కేవలం క్రిటిసైజ్ చేద్దామని ఉద్దేశ్యంతో క్రిటిసైజ్ చేస్తున్నారు. పిసికల్‌గా కాని రెవెన్యూ డిఫిసెట్ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రూడెంటు ఎకానిమిగా తీర్చిదిద్దాలని ఆలోచనతో నిర్ణయాలు తీసుకున్నామని మినిస్టర్‌గారు చెప్పడం జరిగింది. సిఐజి అబ్జర్వేషన్ ద్వారా మనం తెలుసుకొనే అవకాశం వున్నది. ప్రజలు కూడా తెలుసుకోవల్సిన అవసరం వున్నది. సిఐజి అబ్జర్వేషన్ మనకు
last year the share of expenditure on Social Services and economic services in total expenditure is declined by 3% మీరు చూడండి,డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ ఉన్నది ప్రత్యేకంగా సోషల్ సర్వీసెస్ మీద సామాన్యప్రజనీకానికి కావలసిన కనీస ఎమినిటిస్‌పైన 3 శాతం వారు బడ్జెట్ కేటాయింపులు తక్కువ చేసి ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. సిఐజి రిపోర్టులో తప్పు పట్టడం జరిగింది. ఎసెట్సు లైబిల్టీ రాను రాను ఆ గ్యాప్ ఉన్నది పూర్తి స్థాయిలోగ్యాప్ పెరుగుతున్న దృష్ట్యా ఇది గమనించాలి సిఐజి నోట్ కూడా ఇచ్చింది ఇన్‌కంప్లీట్‌గా ఉన్న 23 ప్రాజెక్ట్సు వారు ఒక్క మారు కూడా ప్రత్యేక దృష్టిలో చూడలేదు. ఈ నాడు 26 ప్రాజెక్ట్సు 45 వేల కోట్ల రూపాయలతో 5 సంవత్సరాలు ఖచ్చితంగా పూర్తి చేసి చూపెడతాము. ఆ నాడు సిఐజి ఇచ్చిన రిపోర్టు ద్వారా 8,692కోట్ల రూపాయలు వారు తీసుకొచ్చిన అప్పులలో ఈ 8 వేల కోట్ల రూపాయలు పెద్ద ఇన్‌వెస్టుమెంటు కాదు 23 ప్రాజెక్ట్సు పెడింగ్ ప్రాజెక్ట్సు ఖచ్చితంగా పూర్తి చేసి వుంటే ఎంతోమంది బీద రైతులను ఆదుకొనే వారుగా వారు నిలబడి పోయేవారు.
రా.7.20

వారు ఈ రోజు ఇక్కడ ఉండేవారని మనవి చేస్తున్నాను. ఈనాడు కాగ్ అగ్రికల్చర్ విషయంలో ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఇంతకు ముందు పెద్దలు రామకృష్ణుడుగారు మాట్లాడుతూ' ఈ విషయంలో అన్ని నిర్ణయాలు తీసుకున్నామని, వ్యవసాయ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేశామని, రైతులకు అందుబాటులో ఉన్నామని, వ్యవసాయ ఉత్పత్తి పెంచామని' అన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా బాగా మెరుగుపరిచామని చెప్పారు. 80 శాతం మంది వ్యవసాయ ఆధారిత ఎకానమీ పైన ఆధారపడిన రైతులు వున్నారు. జిఎస్‌డిపి రేషియో 33 శాతం ఉంటే తప్ప , ఈనాడు 70 శాతం మంది అగ్రికల్చర్‌పై ఆధారపడి న వారికి సరిపోదు. కాని అగ్రికల్చర్ ఆ పరంగా లేదు. కాగ్ రిపోర్ట్ ఒక పాయింట్ రిఫర్ చేసింది. ప్లాన్ అవుట్‌లే for agriculture was only 3% of the annual plan outlay although 75% of the expenditure is under non-plan from 1998 to 2003. కాగ్ రిపోర్టు పరంగా ఎన్నో అబ్జర్వేషన్స్ వచ్చాయి. ఫైనాన్షియల్ ఇంప్రాప్రిటీ పరంగా వారు తీసుకున్న నిర్ణయాలు అడాప్ట్ చేయడం ఎలక్షన్సును

దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. ప్రజలను మభ్య పెట్టడానికి తీసుకున్న నిర్ణయాలను చూస్తే ఆ రిపోర్టులోనే 21 వ పేజిలో financial rules require the Government expenditure should be evenly distributed through out the year and the rush of expenditure at the end of financial year is a breach of financial irregularity which should be avoided. ఒకసారి ఆలోచన చేయండి. ఉన్న పద్దును బడ్జెట్‌ను కేటాయింపులు చేసి కేవలం కొద్దిపాటి వరకు ఉపయోగించుకొని లాస్ట్ మినిట్ లో రష్ ఆఫ్ ఎక్స్పెండిచర్ చేసి బడ్జెట్ లో ఫైనాన్షియల్ ఇరెగ్యులారిటీస్ చేశారు. దీజ్ ఆర్ ఆల్ అవాయిడెడ్. కాగ్ అబ్జర్వేషన్ ఇచ్చింది. ప్రతిసారి చెబుతున్నాము. రు.57 కోట్లు రుణం తీసుకోవడం జరిగింది. ప్రజలను మభ్య పెడుతున్నారని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. కాగ్ రిపోర్టు మాత్రం మేము కాని, మీరు కాని చెబితే తయారు చేయరు. 4.2 సెక్షన్‌లో అవాయిడబుల్ ఎక్స్పెండిచర్, అనవాయిడబుల్ ఎక్స్పెండిచర్ క్రింద ప్రతి డిపార్ట్‌మెంటులో కోట్లాది రూపాయలను అనవసరంగా క్రియేట్ చేసి కొన్ని కోట్ల రూపాయలను దుబారా చేసి చాలా వరకు ఖర్చు పెట్టాలనే పరిస్థితిలో మీరున్నారు. దీనిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందని కాగ్ రిపోర్ట్‌లో ఉంది. వీటిని మేము వ్రాసుకోవడం జరిగింది. అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో, స్కూల్ బిల్డింగ్సులో, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో, ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో , హాస్పిటల్స్, మెడికల్ సర్వీసెస్ విషయంలో , ఇరిగేషన్ విషయంలో, నాగార్జున సాగర్, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, తెలుగు గంగ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయితీ రాజ్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఈ విధమైన వేస్ట్‌ఫుల్ ఎక్స్పెండిచర్ ఎక్కువగా చేశారని కాగ్ రిపోర్ట్ చెప్పింది. దానిని ప్రజల దృష్టికి తీసుకురాదలచుకున్నాము. దానితోబాటు ఎక్కడైతే నిధులు అవసరం లేదో ఆ నిధులను కూడా కోట్లాది రూపాయలు ఐడిల్‌గా ఇన్‌వెస్ట్‌మెంట్ చేశారు. ఐడిల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఉపయోగించి చాలా ఎక్కువ ఖర్చు చేశారు. దాని వల్ల ఫండ్సు అన్నీ బ్లాక్ అయ్యాయి. అందువల్ల అభివృద్ధి జరుగలేదు. ఈనాడు చాలా వరకు స్కీమ్సుకు చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఖచ్చితంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తుంది. కమీషన్ కావాలని స్కీమ్సును అడ్మినిస్ట్రేషన్ బిల్‌తోపాటు కమీషన్ చేసే ఏర్పాటు విషయంలో జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఆనాటి ప్రభుత్వానికి ఉంది. దీని వల్ల కోట్లాది రూపాయలు నష్టపోయారు. అది ప్రభుత్వ డబ్బు. డెట్ సర్వీసింగ్ విషయంలో రేషియో విషయంలో ఆలోచన చేస్తే ఏ పరంగా డెట్ సర్వీసింగ్ చేయాలనే ఆలోచన మాలో కలిగింది. ఈ ప్రభుత్వం డెట్ సర్వీసెస్‌ను ఏ పరంగా తీసుకున్న నిర్ణయాలు అనుత్పాదక రంగంలో వారు తీసుకున్న నిర్ణయాలను దృష్టిలో పెట్టుకొని ఉత్పాదక రంగంలో ఏ పరంగా సమకూర్చాలనే దృష్టితో లక్ష కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి, ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రొడక్టివ్ సెక్టార్‌లో ఉపయోగిస్తే దాని పరంగా డైరెక్ట్లీ ఆర్ ఇన్ డైరెక్ట్లీ రెవెన్యూ పెరుగుతుందనే దృక్పథంతో మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఆ విధంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పరంగా ప్రభుత్వం కేంద్రీకరించింది. ఈనాడు చాలా విషయాలను చెప్పే అవకాశం మీరు ఇస్తారని అనుకుంటున్నాము. ఆ విధంగా మేము కూడా చాలా మెటీరియల్ ప్రిపేర్ చేయడం జరిగింది. కేవలం అగ్రికల్చర్ పరంగా గ్రామాలలో ఉంటున్న వ్యవసాయ ప్రాంతానికి సంబంధించిన మిత్రులు హర్షించడం లేదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఈ రోజు చెబుతున్నాము. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, పిటి వారు కూడా ఈనాడు బడ్జెట్‌లో ఏ పరంగా కేటాయింపులు చేశారో దాని పరంగా హర్షం ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం ఇండస్ట్రీస్ పరంగా రిహాబిలిటేషన్ బోర్డు సిక్ ఇండస్ట్రీస్ పరంగా తీసుకొని ఇండస్ట్రియల్ సెక్టార్‌లో క్లోజ్ అయిన ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించే విధంగా చేసింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెండింగ్ పైన హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ పరంగా ఈనాడు తీసుకున్న నిర్ణయాలను సిఐఐ, పిటి గారు కాని పూర్తి స్థాయిలో హర్షించడం జరిగింది. ఈ నిర్ణయాలను సెకండరీ సెక్టార్‌లో తీసుకున్న నిర్ణయాలు ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అవుతుందని దాని వల్ల అసెట్ క్రియేట్ అవుతుందని, సోషల్ సెక్యూరిటీ వచ్చే పరిస్థితి ఉందని పావర్టీ ఎలివేషన్ అవుతుందని

నిర్ణయంతో ఇన్ని నిర్ణయాలు తీసుకున్నా ఈ ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేయాలని చేస్తున్నారు తప్ప ఇంకేమి లేదు. చాలా రోజుల నుండి వ్యవసాయ రంగానికి సంబంధించిన సెకండ్ గ్రీన్ రెవెల్యూషన్ రావాలని తపన తృష్ణ, చాలామంది చదువుకున్న శాస్త్రజ్ఞులు ఈ దేశం గురించి, రాష్ట్రం గురించి ఆలోచన చేశారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ద్వారా వ్యవసాయానికి వ్యవసాయ ఉత్పాదనకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఆనాడు ప్రతిపక్ష నాయకుడుగా రాజశేఖర్ రెడ్డిగారు అక్కడ కూర్చున్నప్పుడు దీని విషయంలో ప్రస్తావన తెచ్చారు. ఆ విధంగా పరిష్కారం తీసుకురావడం జరిగింది. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా ఫార్మింగ్ ప్రొడక్టివిటీలో ఎఫిషియెన్సీ తీసుకురావాలని దానిని తీసుకురావడం జరిగింది. కేవలం సైబరాబాద్ వరంగా పరిమితం చేసిన ఇన్ఫరేషన్ టెక్నాలజీని గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ , బయో టెక్నాలజీ ద్వారా పూర్తి స్థాయిలో సీడ్స్‌ను ఇంప్రూవ్ మెంట్ చేసి తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకువెళుతున్నాము. ఏ కార్యక్రమం తీసుకున్నా చిత్తశుద్ధి ఉండాలి. ఎక్కడ లోపం అయిందో ఆ వరంగా ఆలోచన చేస్తున్నాము. పొలిటికల్ విల్ ఉన్నా, అడ్మినిస్ట్రేటివ్ విల్ లేదు. రెండు విల్స్ లేకుండా రాష్ట్రంలో ఉన్న జనాభాను ప్రక్కన పెట్టి ఇష్టా రాజ్యంగా అప్పుడున్న వ్యవస్థ తీసుకున్న నిర్ణయాల వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. చాలా విషయాలకు వస్తే పారామీటర్సు గురించి చాలా చెప్పాలి. ఈనాడు జిఎస్‌డిపి, ఎన్ఎస్‌డిపి, పర్‌కాపిటా ఇన్‌కమ్ విషయంలో ఆల్‌రెడీ మాట్లాడడం ఫిస్కల్ రెవిన్యూ డెఫిసిట్ విషయంలో పబ్లిక్ డెట్ విషయంలో ప్రతి సంవత్సరం గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎక్కుతూ పోయింది. రెవిన్యూ ఎక్స్పెండిచర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ పరంగా ఖచ్చితంగా మంచి నిర్ణయాలను తీసుకు వెళ్లాలని తపనతో ఫైనాన్స్ మినిస్టరుగారున్నారు.

రా.7.30

అధ్యక్షా, గత ప్రభుత్వంలో అప్పటిముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు లక్షా 11 వేల 370 కోట్ల రూపాయల ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్ తీసుకువస్తామని చెప్పడం జరిగింది. కాని గత ఐదు సంవత్సరాల్లో మన రాష్ట్రంలో వచ్చిన ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్ చూసినట్లయితే అది కేవలం 14 కోట్లు మాత్రమే వుంది. అంటే పెట్టుకున్న టార్గెట్‌లో కేవలం 12 శాతం మాత్రమే సాధించడం జరిగిందని నేను గుర్తు చేస్తున్నాను. అనాటి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో స్మార్ట్ గవర్నమెంట్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అని చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నీతిపంతమైన పాలన ఇస్తామన్నారు. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్స్ పెట్టారు. ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రులు కూడా ఆకస్మిక తనిఖీలు జరిపారు. డయల్ యువర్ సీ ఎమ్ అన్నారు.వీడియో కాన్ఫరెన్సులు పెట్టారు. చాలా సంతోషం . కాని ఇవన్నీ కూడా సమాన్య ప్రజానీకానికి ఏమాత్రం ఉపయోగపడలేదన్న వాస్తవ పరిస్థితిని వారుగమనించాలని కోరుతున్నాను. We have to think global definitely, but we have first act as locally. కాని అధ్యక్షా, They have thought globally, acted globally, they have made all their optimist to act globally అధ్యక్షా. ఇది వారు గమనించవలసిన అవసరముంది. జన్మభూమి గురించి చాలా ఎక్కువగా మాట్లాడారు.అదేవిధంగా రాజీవ్ పల్లెబాట గురించి చాలా విమర్శలు చేశారు. జన్మభూమి స్ఫూర్తితో రాజీవ్ పల్లెబాట కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మీరు చెప్పినట్లు జన్మభూమి స్ఫూర్తితో ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదది. గతంలో కాంగ్రెస్ శాసనసభ్యులు 90 మంది వున్నారన్న వుద్దేశంతో జన్మభూమి పేరుతో నోడల్ వ్యవస్థకు మీరు నాంది పలకడం జరిగింది. ఆ విధంగా ఒక ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ వ్యవస్థకు మీరు నాంది పలికి అనాటి పంచాయతిరాజ్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం జరిగింది. అలాంటి వ్యవస్థను పక్కన పెట్టాలనే వుద్దేశంతోనే

రాజీవ్ పల్లెబాట కార్యక్రమాన్ని కొత్తగా తీసుకురావడం జరిగింది. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలని ఏవిధంగా కలలు కన్నారో ఆకలలను నిజం చేయాలన్న వుద్దేశంతో మా గౌరవనీయ ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు రాజీవ్ పల్లెబాట అనే నూతన కార్యక్రమాన్ని తీసుకువచ్చారు తప్ప మీరు చెప్పినట్లు జన్మభూమి స్ఫూర్తితో కాదన్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. అనాటి ప్రభుత్వంలో ప్రజలచేత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి కేవలం అధికారులతోఒక నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎన్నుకోబడిన శాసనసభ్యులను పక్కన పెట్టి తమ పార్టీకి చెందిన మాజి శాసనసభ్యులను వేదికపై తీసుకురావడానికి ఒక ప్లాట్‌ఫామ్‌గా వుపయోగించుకోవడం జరిగింది. కాని ఈనాటి రాజీవ్ పల్లెబాటలో ముఖ్యమంత్రి గారు నేరుగా ప్రజలను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకొని ప్రజల నుంచి మరియు ప్రజా ప్రతినిధుల నుంచి దర ఖాస్తులను మధ్యలో ఎలాంటి అధికార వ్యవస్థ లేకుండా నేరుగా ముఖ్యమంత్రి గారే తీసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతున్నది.

ఇందులో ఏ శాసనసభ్యునికికూడా ఏ పార్టీకి చెందినప్పటికీ ఏలాంటి భంగపాటు కలగకుండా వారు ఇచ్చిన రెప్రజెంటేషన్స్ విషయంలో ప్రభుత్వ పరంగా స్పందించి ఈ కార్యక్రమంలో వారిని కూడా భాగస్వాములను చేయడం జరుగుతున్నది. కాబట్టి మీరు జన్మభూమి కార్యక్రమంతో రాజీవ్ పల్లెబాట కార్యక్రమాన్ని కలిపి వేసి ఆ కార్యక్రమాన్ని వేరే దారి పట్టించే ఆలోచన చేయ వద్దని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రత్యేకంగా చాలా విషయాలు చెప్పాలనుకున్నప్పటికీ సమయాభావం వల్ల చెప్పలేకపోతున్నాను. హార్టికల్చర్‌విషయంలో బృహత్తరమైన కార్యక్రమాలు, మైక్రో, ఎమ్.ఐ.పి. ద్వారా కాని ఇతర విధాలుగా గాని చేపట్టడానికి, అదే విధంగా సెరికల్చర్ విషయంలో కూడా చేపట్టబోయే కార్యక్రమాలు అవి నిజంగా పేదప్రజలకు, సన్న, చిన్న కారు రైతులకు ఉపయోగపడే విధంగాఈబడ్జెట్‌లో అధికంగా కేటాయింపులు చేసిన తరుణంలో ప్రతి పక్షం వారు మాప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్ ఏవిధంగా వుందో, వాళ్ల కమిట్‌మెంట్ ఏ విధంగా వుండిందో ఒకసారి పోల్చి చూసుకోవలసిందిగా కోరుతున్నాను.అదేవిధంగా రాష్ట్రంలోని 294 మార్కెటింగ్ కమిటీలను స్ట్రెంగ్తెన్ చేయడానికి వీలుగా చర్యలు తీసుకోవడం చాలా సంతోషం. అదే విధంగా ప్రతి విభాగానికి సంబంధించి all sectors of economy ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో bold promises ద్వారా ఒకటి తరువాత ఒకటి చొప్పున అన్నింటిని పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేసి రాష్ట్ర ప్రజానీకానికి వున్న ఇబ్బందులను తొలగించి వారిని అన్ని విధాలుగా అభిసృద్ధి చేసి ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తున్న దృష్ట్యా ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు అందరూ మద్దతు పలికి అప్రూవ్ చేయాలని కోరుతూ నా ప్రసంగాన్ని ముగించే ముందు ప్రభుత్వానికి ఒక చిన్న మనవి చేస్తున్నాను. గతంలో అమలులోవున్నటువంటి Constituency Development Fundను ఆనాటి ప్రభుత్వం ఆపివేయడం జరిగింది.ఈనాడు నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరేదేమంటే Constituency Development Fundను రివైవ్ చేసినట్లయితే నియోజకవర్గాలలో ఎమర్జన్సీ గా చేపట్టవలసినపనులకు ఎంతో ఉపయెగపడుతుంది. ఈనాడు పార్లమెంటు సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు రెండు కోట్ల రూపాయల చొప్పున Constituency Development Fundను కేటాయిస్తున్నట్లే రాష్ట్రంలో ఒక కోటి రూపాయల చొప్పున కేటాయించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఇటీవల మన రాష్ట్రానికి వచ్చి మన శాసనభలో ప్రసంగించిన మన రాష్ట్రపతి గారు కూడా he was under the impression that the Constituency Development Fund is being given in the state of Andhra Pradesh. ఎందుకంటే మన రాష్ట్రంలో స్మార్ట్ గవర్నమెంట్, ఇ. గవర్నెన్స్ అమలులో వున్నాయి కాబట్టి ఆయన ఆ అభిప్రాయంతో వున్నారు. పార్లమెంట్ సభ్యులకు ఏవిధంగా Constituency Development ఇస్తున్నారో శాసనసభ్యులకు కూడా కోటి రూపాయల

చొప్పునConstituency Development ఇవ్వాలని గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఈ అప్రాప్రియేషన్‌బిల్లు అప్రూవల్ విషయంలో శాసనసభ్యులందరూ మద్దతు పలికి సహకరించాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, ఈ అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం విషయంలో జరిగిన చర్చను వైండింగ్ అప్ చేయడానికి నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

డా. ఎన్.జనార్థన రెడ్డి: అధ్యక్షా, శ్రీధర్ బాబు గారు Constituency Development Fund స్కీమ్‌ను రివైవ్ చేయాలని ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరిన సందర్భంలో ఫైనాన్స్ మనిస్టర్ గారు సభలో లేరు. ఆయన ఇప్పుడు వచ్చారు కాబట్టి శ్రీధర్ బాబు గారికి మరొకసారి అవకాశమిస్తే మళ్లీ ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడుగుతారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, జనార్థన రెడ్డి గారి దగ్గర చాలా డబ్బు వుంది. ఆయన దగ్గరున్న డబ్బు ఇచ్చినట్లయితే దానిని రెవైవ్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు.

రా.7.40

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద వైండింగ్ అప్ చేయడానికిగాను నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎన్నికల తరువాత రాష్ట్రంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారి సంకీర్ణ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఏర్పడింది. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముట్టమొదటి బడ్జెట్ సమావేశాలు ఇప్పుడు ఏర్పాటు చేసుకున్నాము. ఈ బడ్జెట్ సమావేశంలో సహజంగా చాలా కొత్త విషయాలు ప్రభుత్వం ఇక్కడ తెలియచేస్తుంది. అనేక రకాలైన మార్పులకు నాంది పలుకుతుందని మేము అంతా ఆశించాము. కానీ గత 40 రోజులుగా, జరుగుతున్న శాసనసభ కార్యక్రమాలన్నీ కూడా ఒక్కసారి నెమరువేసినట్లయితే, కొత్తగా వచ్చిన ప్రభుత్వం వచ్చే 5 సంవత్సరాల కాలంలో ఏమి చేయబోతుందో, అదే విధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు ఏ విధంగా నెరవేర్చబడతాయో మొదలైన విషయాల మీద చర్చ జరుగుతుందని అనుకున్నాము. కానీ దురదృష్టవశాత్తు ఈ సభలో, అధికార పక్షం ఎక్కువ సమయాన్ని మా ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడానికి, మేము చేసిన కార్యక్రమాలపై ఎక్కువ ప్రస్తావన తీసుకురావడం జరిగింది. కాని తమరు ఒకసారి వాటిని నెమరువేసినట్లయితే, మాట్లాడిన సభ్యులు ఎన్నికల సంధర్భంగా వీరు చెప్పిన అంశాలు కాకుండా, ఇంకా ఏదయినా అదనంగా ప్రజానీకానికి చెప్పదలచుకున్నారేమో, కొత్త విషయాలు తీసుకువచ్చారేమోనని ఆలోచించమంటున్నాను.

డెమాక్రసిలో ఎన్నికలు సహజం. ఎన్నికల సంధర్భంలో, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పాలసీలు కూడా మారుతూ ఉంటాయి. ప్రజలు మంచి ప్రభుత్వాన్ని యాక్సెప్ట్ చేస్తూ ఉంటారు. ఎన్నికల తరువాత ఆశతో

చూస్తూ ఉంటారు. ఈ ఎన్నికల్లో చాలా ప్రత్యేకత ఉంది. ఎన్నికల్లో ప్రచారానికి సంబంధించి నాకు తెలిసి ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున ప్రచారం జరగలేదు. చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా మొదటిసారి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాంగ్రెస్‌పార్టీ పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. ఎట్టి పరిస్థితిలోనూ అధికారంలోకి రావాలనే వాంఛ వారిని పొత్తు వైపు మళ్లించింది. ఇక్కడ గెలిచి వచ్చిన రాజకీయ పార్టీలు, మేము తప్ప అన్ని రాజకీయ పార్టీలతోనూ వారు పొత్తు ఏర్పాటు చేసుకొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడుతున్న వారు, వారి మిత్ర పక్షాలు ఏకధాటిగా మేము చేసిన కార్యక్రమాలపైన విమర్శ చేయడానికి ఎక్కువ సమయం కేటాయించుకోవడం జరిగింది.

ఎన్నికలు జరిగాయి. అధికారం వారి చేతుల్లోకి వచ్చింది. మొట్టమొదటిసారి బడ్జెట్ సమావేశాలు జరుపుకుంటున్నాము. ఒక్కసారి కేటాయింపుల గురించి ఆలోచిస్తే, ఎన్నికలప్పుడు అనేక అంశాల మీద ప్రస్తావన తీసుకువచ్చారు. ఒక మౌలికమైన అంశాన్ని కూడా ప్రస్తావనకు తీసుకువచ్చారు. మేము ఖచ్చితంగా, తెలుగుదేశం ప్రభుత్వం సరైన ఆర్థిక విధానాలను అవలంభించలేదనీ, తీసుకువచ్చిన డబ్బు అప్పు తెచ్చినదానిని ప్రధాన్యతా క్రమంలో సరిగ్గా ఎంచుకోలేదని అన్నారు. ఖర్చు పెట్టిన పద్ధతులు పరిపాలనా విధానం ఏదీ కూడా బాగా లేదని అన్నారు. పాదయాత్రలు చేశారు. ఊరూరా తిరిగారు, బస్సు యాత్రలు చేశారు. గ్రామ గ్రామానికి తిరిగి అనేక అంశాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. ప్రత్యామ్నాయంగా ఏమి చేస్తారోనని కొన్ని అంశాలు తీసుకువచ్చారు. కొద్ది కొద్దిగా అనేక విషయాల మీద వాగ్ధానాలు చేశారు. ఆ విధంగా పూర్తి మార్పు చేయబోతున్నామని రాష్ట్రాన్ని అంతా కలియతిరిగి చెప్పారు. అనేక విధాలైన మార్పులు తీసుకువస్తామని చెప్పారు. ఈనాడు బడ్జెట్ గురించి ఒక్కసారి చూసినట్లయితే, ఈ మార్పు ఏ విధంగానూ స్పష్టంగా కనిపించలేదు. ఏదయినా మాట్లాడుకోవచ్చు. చాకచక్యంగా మాట్లాడవచ్చు. ఒకరైతే ఏకంగా పద్యాలు, భజనలు చేయవచ్చు. ఇక్కడ అది కాదు. ఫైనల్‌గా గ్రామస్థాయిలో వీరి మార్పు యొక్క ప్రభావం సామాన్యుడి వరకూ చేరుతుందాఅనేది ఇక్కడ ఆలోచించాలి. మనందరం శాసనసభలో ఇక్కడ ఉన్నాము. ఆలోచన చేసుకోవాలి. ఈ బడ్జెట్‌లో ఏమి మార్పు వచ్చింది ఏమిటనేది చూసుకోవాలి. ఇందులో ఎంత మంది బడ్జెట్ చదివారు అనేది నాకు తెలియదు. కొత్త బడ్జెట్‌కి, ఈ బడ్జెట్‌కి పోలికలు ఉన్నాయా అనేది ఎంత మంది చదివారో నాకు తెలియదు. ఆమోదం కోసం ఆమోదించవలసిందిగా చెబుతున్నారు. ఆమోదం కోసం అందరం సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. మేము అపోజ్ చేసినా ఆమోదం అవుతుంది. ఎందుకంటే వారికి సంఖ్యాబలం ఉంది కాబట్టి అవుతుంది.

ఈనాడు ఏ విధమైన కార్యక్రమాలు తీసుకున్నారో ఆలోచన చేయాలి. రు.51,000 కోట్లు గత బడ్జెట్, ఈ బడ్జెట్‌కి వ్యత్యాసం కనబడుతోంది. శ్రీధర్‌బాబు చెబుతున్నారు. అగ్రికల్చర్‌ని టోటల్‌గా ఇంతకుముందు నెగ్లెక్ట్ చేశారని చెప్పారు. సి.ఏ.జి. రిపోర్ట్‌లో మూడు శాతంకన్నా ఎక్కువ లేదని చెప్పారు. ఆ విధంగా చూస్తే, వీరు ఎంత వరకూ పెట్టారనేది అడుగుతున్నాను. ఎంత ఇన్‌క్రీజ్ చేశారు. కార్యకర్తల నుండి ముఖ్యమంత్రి వరకూ మాట్లాడితే మేము రైతులకు, రైతులకు అని మాట్లాడుతున్నారు. దీనిలో ఏమి కొత్తదనం తీసుకువస్తారనేది ఒక్కసారి ఆలోచించాలి. ఒక్కసారి శాసనసభ్యులందరిని బడ్జెట్ చదివారా అని తమద్వారా అడుగుతున్నాను. క్రిందటి వారంలో ఒక గ్రామానికి నేను వెళితే, సరిగ్గా వర్షాలు పడక ఇంకా మేము పంటలు వేసుకోలేదని చెప్పారు. ప్రభుత్వంలో కొంత మార్పు ఉందని నేను చెప్పాను. రైతాంగానికి కొంత వరకూ మేలు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని నేను చెప్పాను. ఏదో రకంగా కొత్తది వస్తుందని అంటే, రైతులు ఒక్కటే నాతో అమాయకంగా చెప్పారు. అవును, మేమూ వింటున్నాము. చూస్తున్నాము. టి.విలో

చూస్తున్నాము. ఎవరు మాట్లాడినా, రైతుల గురించి అంటున్నారు, బహుశా, ఏమయినా వస్తుందేమో, ఇంతవరకు అయితే, మాకు ఏమీ అందలేదని చెబుతున్నారు.

(అంతరాయం)

40 రోజులు చాలా విషయాలు రకరకాలుగా మాట్లాడుకున్నాము. వీరిని ఏదో రకంగా విమర్శించడానికి కాదు. మనం ఒక్కసారి అపోజిషన్ పార్టీ, అధికార పార్టీ వారి పైన ఒక విధంగా, స్టడీ చేసి కొన్ని విషయాలు ముందు పెట్టాలని, వారు మాట్లాడేటప్పుడు రకరకాల కామెంట్స్ చేసినా వింటూ మధ్యలో ఆపకూడదని అప్పటి నుండి కూర్చున్నాము. టి.ఆర్.ఎస్., వారు మాట్లాడుతూ, రకరకాల పద్యాలు చదివారు. రకరకాలుగా humiliate చేసినా కూడా ఇక్కడే కూర్చున్నాము. మేము చెప్పినా వినిపించుకోకుండా చాలా విషయాలు మాట్లాడుతున్నారు. వీరు ఇప్పుడే ప్రారంభంలో ఉన్నారు కాబట్టి కొంత మార్పు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయమని అంటున్నాను. కొద్దిగా ఆలోచన చేయాలని చెబుతున్నాను. శాసనసభ అంతా కూడా మొత్తం కమిటీలు వేయడానికో, ఎంక్వయిరీలు వేయడానికో గతంలో మేము చేసిన కార్యక్రమాలను చూసుకొని ఆనందపడుతున్నారు. ఒకరి మీద ఒకరు పోటి పడి తిడుతున్నారు. వ్యక్తిగత విమర్శలకు ఒకరిపై ఒకరు వెళుతున్నారు. గతంలో మీరు ఇది చేశారనీ, అది చేశారనీ అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని వారన్నారు. నిజంగా మంచి రాజ్యం వస్తుందని అనుకున్నాము. కానీ ఇంకొకవిధంగా చూస్తే అలా కనబడడం లేదు. ఇందిరమ్మ అంటే మాకెంతో గౌరవం ఉంది.

రా.7.50

తప్పనిసరిగా వారిని గౌరవిస్తాను. వారు డైనమిక్‌గా ఉండే లేడి. అయితే రెండవ కోణం కూడా ఉన్నది. ఈ దేశంలోని ప్రజాప్రతినిధులను, అపోజిషన్‌ను ఏమాత్రం గౌరవించే సాంప్రదాయం ఆమెకు ఉండేది కాదు. దేశంలో ఎమర్జన్సీ పెట్టిన చరిత్ర వారికి ఉన్నది. ఈనాడు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటుంటే సంక్షేమ రాజ్యం తెస్తారని అనుకుంటున్నానుగాని అపోజిషన్ గొంతు నొక్కి మాట్లాడే అవకాశం లేకుండా చేసే రాజ్యం తీసుకురావటం సమంజసం కాదు. దానిని విరమించుకోండి. If that is your opinion, ఇందిరమ్మ రాజ్యం తాత్పర్యం అది అని మీరనుకుంటే మీరు పొరపాటు చేస్తున్నట్లే. దయచేసి అటువంటి రాజ్యం తీసుకువచ్చే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను.

ఈనాడు చాలా ఎంక్వైరీస్ వేశారు. మేమెప్పుడూ కాదని అనలేదు. మీరు అడిగారు కనుకే వేశామని అంటున్నారు. అధికారం మీ చేతులలోనే ఉంది. కనుక ఏ సమాచారమైనా తెప్పించుకోవటానికి మీకు అవకాశం ఉంది. ఏ సమాచారంపైనైనా యాక్ట్ చేయటానికి మీకు అవకాశం ఉంది. దీనిని ఎవరూ కాదనలేరు. ఎంక్వైర్ చేయటానికి మీకు ఈ సభయొక్క ఆమోదం కూడా అవసరంలేదు. ఇక్కడ చర్చలు పెట్టటం, దానిపై కేకలు వేయటం, సాధించటంచేసి తరువాత ఎంక్వైరీ వేస్తున్నామని చెప్పటం తప్ప ఏమి కార్యక్రమాలు చేస్తున్నాము, ఏమి చేయదలచుకున్నాము, బడ్జెట్‌లో ఏవిధమైన మార్పులు తీసుకురావాలి, పరిపాలనలో ఏవిధమైన మార్పులు తీసుకురావాలి అనేవాటిపై మీ దృష్టి కేంద్రీకరించాలి. ఈ పొరపాటును సరిదిద్దుకోవాలని అధికారపక్షాన్ని విన్నవించుకుంటున్నాను.

ఈరోజు మీరు చెబుతున్న అంశాలగురించి ఒక్కసారి ఆలోచించాలి. రైతాంగం, ప్రాజెక్ట్‌లు, నీటిగురించి మీరు ఎక్కువగా మాట్లాడుతున్నారు. రైతాంగంగురించి మాట్లాడుతూ అగ్రికల్చర్‌లో హరితాంధ్రప్రదేశ్‌ను తీసుకురాబోతున్నామని గౌరవ ముఖ్యమంత్రిగారితో సహా ప్రతిఒక్కరు మాట్లాడుతున్నారు. అగ్రికల్చర్ సెక్టార్‌కు ఈనాడు ఉన్న ప్రాబ్లమ్స్ ఏమిటో ఎవరైనా పూర్తిగా ఆలోచన చేస్తున్నారా? మీరు దానిపై లోతుగా పరిశీలన చేసారా? దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నది. ఒకవైపు ప్రొడక్షన్ పెరుగుతున్నది, రెండవ వైపు పెరుగుతున్న ప్రొడక్షన్‌కు మార్కెట్ లేదు. తయారుచేసే వస్తువులకు మార్కెట్ లేదు. ప్రొడ్యూసర్స్‌కు గిట్టుబాటు ధర రావటంలేదు. ప్రొడక్షన్ పెంచటానికి కూడా అవకాశం లేని పరిస్థితులు ఉన్నాయి. మనం ఇష్టానుసారంగా ప్రొడ్యూస్ చేస్తే మార్కెటింగ్ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలి. You are going to face this type of situation. ఒకవైపు కరువుతో అల్లాడుతోన్న రైతాంగం, రెండవ వైపు పండించిన పంటకు గిట్టుబాటుధర లేకపోవటం దేశం మొత్తంలో రైతాంగం ఎదుర్కొంటోంది. ధరలు లేకపోవటంవలన మార్కెట్‌యార్డ్స్ కూడా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి. దానిని ఏవిధంగా అధిగమించాలో ఆలోచించకుండా రైతులకు ఏదో చేస్తున్నాము, ఏదో చేస్తున్నామని మాట్లాడుతున్నారు. లాంగ్‌టర్మ్ మెజర్స్ ఏవి ఎనౌన్స్ చేశారు? Is there any agriculture policy with you? దానిపైన ఏదైనా ఆలోచన చేశారా? ఆవిధంగా పరిశీలనచేయకుండా చేసే మీ చర్యలు వీటిని ఇంకా కాంప్లికేట్ చేయటానికి ఉపయోగపడతాయి తప్ప లాంగ్‌టర్మ్‌లో రైతాంగ సమస్యలకు మీరు వెదుకుతున్న పరిష్కారమేమి కన్పించటం లేదు.

ఫ్రీ మార్కెట్ వరల్డ్‌లో మనం ఉన్నాము. పండించే పంట ఒక జిల్లానుండి రెండవ జిల్లాకే పోనటువంటి పరిస్థితి ఉన్నది. దేశంలో ఎక్కడికైనా వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసుకునే సౌలభ్యం మనం చట్టప్రకారం కల్పించాము. ఆ దిశలో మీరు ఈనాడు ఆలోచించండి. గత మూడు సంవత్సరాలు రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులను ఎదుర్కొన్నాము. త్రాగటానికి నీరు కూడా దొరకలేదు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కృష్ణానది మొత్తం ఎండిపోయే పరిస్థితి దాపురించినది. కృష్ణా డెల్టాకు నీరివ్వలేని పరిస్థితిని మనం ఏనాడైనా విన్నామా? అటువంటి భయంకరమైన పరిస్థితులు దాపురించినప్పటికీ అగ్రికల్చరల్ కమొడిటీస్ విషయంలో మనకు ఎక్కడా షార్టేజ్ కన్పించలేదు. అవి ఏదో ఒక ప్రాంతంనుండి మనకు అందుబాటులోకి వచ్చాయి. ఆవిధంగా బయటనుండి ప్రొడ్యూసెస్ రావటంవలన మనం పండిస్తున్న ప్రొడ్యూసెస్‌ను బయటకు తీసుకుపోవటానికి అవకాశం లేకుండా పోయినది. మనం బోర్లు వేసి కూడా పంటలు పండిస్తున్నాము. రేపు కూడా ఇటువంటి పరిస్థితులు మనం ఎదుర్కొనబోతున్నాము. దీనిపైన మీరేమైనా ఆలోచన చేస్తున్నారా? రాత్రికిరాత్రి దీనిని మార్చటానికి అవకాశం ఉందా? ఒక్కసారి ఆలోచించండి. There should be a long term programme for the agriculture. నూటికి 70% మంది ప్రజలు భూమినే నమ్ముకుని బ్రతుకుతున్నారు. వారు ఇంకొక పని చేయజాలక, ఇంకొక పనిలో స్కిల్ లేనందువల్ల, ఆల్టర్‌నేటివ్‌గా రెండవ అవకాశం లేకపోవటంవలన వారు భూమినే నమ్ముకుని బ్రతుకుతున్నారు. దానివలననే మనకు అగ్రికల్చరల్ ప్రొడక్షన్ మనకు ఎక్కువగా వస్తోంది. అటువంటి వారందరికీ మనం గిట్టుబాటు ధరలు కల్పించాలి. అవసరమైతే స్టోరేజ్ యూనిట్స్ పెట్టండి. ఎక్స్‌పోర్ట్ ఓరియెంటెడ్‌గా ముందుకు వెళ్లండి. క్వాలిటి ప్రొడక్ట్స్ తయారుచేయండి. వాటిపై ఏవిధంగా ఆలోచన చేయాలనేదానికి ఎంతవరకు మీరు సిద్ధపడుతున్నారు? మీ బడ్జెట్‌లో దానికొరకు ఏ మాత్రం కేటాయింపులు చేశారు? అందుకొరకు ఈనాడు బడ్జెట్‌లో కేవలం 5% కేటాయింపులను మాత్రమే పెంచారు. 0.6% కేటాయింపులను మాత్రమే పెంచిన మీరు అగ్రికల్చర్ రంగంలో రైతులను ముందుకుతీసుకుపోతున్నామని, హరితాంధ్రప్రదేశ్‌ను తీసుకురాబోతున్నామని మాట్లాడితే మీ

మాటలను ఏవిధంగా నమ్మాలి? రూపాయి లేకుండా అది ఎట్లా సాధ్యం? దీనిపై ఆలోచన చేయండి. అవసరమైన లాంగ్‌టర్మ్ ప్రోగ్రామ్స్ తీసుకోండి.

Now a days horti-culture is considered as an effective form of agriculture. దానిపై దృష్టి కేంద్రీకరించండి. దానికి కావలసిన వసతులు సమకూర్చండి. మనకు అందుబాటులో ఉండే ఎక్స్‌పోర్ట్ ఓరియెంటెడ్ ప్రొడక్ట్స్ తయారుచేయటానికి ప్రయత్నం చేయండి. ఉత్పత్తి ఎంత, కన్‌జంప్షన్ ఎంత అనేది ఆలోచన చేయండి. ముందు దీనిని ఎంకరేజ్ చేయండి. క్రొత్త సమస్యలు ఎట్లాగూ వస్తాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సరైన ప్లానింగ్‌తో ముందుకు వెళ్లాలి.

గత మూడు సంవత్సరాలనుండి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. గ్రామాలలో నీరు కూడా దొరకటంలేదు. కమర్షియల్ క్రాప్స్ మీద, రైతుల ఆత్మహత్యల మీద మీరు ఎనలైజ్ చేయించండి. 90% మంది కమర్షియల్ క్రాప్‌కు వెళుతున్నారు. అందువలన రిస్క్ ఫాక్టర్ ఎక్కువ అవుతున్నది. పంటలో నష్టం వస్తే వారి ఆర్థికపరిస్థితి అస్తవ్యస్తంగా తయారవుతోన్నది. దానిపై మనం దృష్టి కేంద్రీకరించాలి. ఈ శాసనసభలో అవకాశం దొరికిన ప్రతిసారీ క్రెడిట్ ప్లాన్‌గురించి ఇన్‌సిస్ట్ చేస్తున్నాము. Because that is the lifeline. 91% రైతాంగం క్రెడిట్‌పైన ఆధారపడి ఉన్నారు. మీరు వారి కొరకు ఏవిధమైన ఏర్పాట్లు చేయబోతున్నారు? తక్కువ వడ్డీకి వారికి క్రెడిట్‌కు వచ్చేట్లు చూడాలి. సుమారు రూ.11,000 కోట్లు క్రెడిట్ ప్లాన్‌లో పెట్టారు. అయితే ఎనిమిది, తొమ్మిది కోట్లకంటే మనం మించి ఇవ్వలేకపోయాము. గత సంవత్సరం రూ.9,000 కోట్లు ఇచ్చాము. రూ.11,000 కోట్లు ఇస్తామని మీరు చెప్పినప్పటికీ ఏ రైతుకు ఎంత ఇచ్చారో ఇప్పటికీ మీరు చెప్పలేకపోతున్నారు. మొన్న మినిస్టర్‌గారిని అడిగితే ఏడు, ఎనిమిది వందల కోట్లు ఇచ్చామని చెప్పారు. దానిపై మీరు దృష్టి కేంద్రీకరించాలి. మీరు మారటోరియం బిల్లు తీసుకువచ్చారు. ఆరోజే మేము చెప్పాము. జనరల్ మారటోరియం విధిస్తే అప్పులు దొరకవని చెప్పాము. రూ.25,000 కోట్లనుండి రూ.30,000 కోట్లవరకు అగ్రికల్చర్ సెక్టార్‌కు ఎప్పుడైనా అప్పు అందుబాటులో ఉండాలి. మనం ఇచ్చే రూ.11,000 కోట్లు మినహాయించినప్పటికీ సుమారు రూ.20,000 కోట్లు ప్రైవేటు వ్యక్తుల వద్దనుండి అప్పులు తెచ్చుకొని రైతాంగం పంటలు పండించుకుంటోంది. జనరల్ మారటోరియం విధించకుండా కావాలంటే ఒక కాంపిటెంట్ అథారిటీని క్రియేట్‌చేసి, ఎమ్.ఆర్.ఓ. లేక మరొక కాంపిటీటివ్ అథారిటీని క్రియేట్‌చేసి ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు ఒత్తిడితెస్తే, ఇబ్బందులుపెడితే అటువంటి వారి వరకే ఈ మారటోరియంను పరిమితం చేయండి. మీరు జనరల్ మారటోరియంను తీసుకురావటంవలన గ్రామాలలో ఎవరూ కూడా అప్పులు ఇవ్వని పరిస్థితి ఏర్పడుతోంది.
రా.8.00

కనుక దీని వల్ల ఇంకా మీకు జటిలంగా తయారయిపోతున్నది ఆ సమస్య. సరే, చనిపోయిన రైతులకు మీరు ఏదో హెల్ప్ చేస్తామంటున్నారు. చేయండి. వాళ్ల పరిస్థితి ఏమి బాగోలేదు. కాబట్టి మాకేమి అభ్యంతరం లేదు. కాకపోతే ఈనాడు రైతుల ఆత్మహత్యల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతున్నది. మీ ప్రభుత్వం వచ్చిన ఈ 70 రోజుల్లో 854 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అది ఆగడం లేదు. రోజూ పది, పదిహేను మంది చనిపోతున్నట్లు పేపర్లో వస్తున్నది. You have to find some solution for it. దాని గురించి మీరు ఏమి చేయదలచుకున్నారు? మీరు దీనికి సొల్యూషన్ కనుగొనకుండా ఏదో రకంగా చేతులు ఎత్తేసి, మేము చేసిన కార్యక్రమాల వల్లే చనిపోతున్నారంటున్నారు. ఇంకా ఎన్ని రోజులు మీరు ఈ విధంగా

మాట్లాడుతారు? మీ ప్రభుత్వం వచ్చింది. గత సంవత్సరం ఎంత మంది చనిపోయారు అంటే 13 మంది అని మేము చెపుతున్నాము. తప్పు అయితే మీరు ప్రూవ్ చేయండి. మీరు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఒక్క నెలలోనే 854 మంది చనిపోయారు. ఎందుకు చనిపోయారు? దీని గురించి ఏమి చేయాలని మీరు ఆలోచిస్తున్నారు? మీరేమి చర్యలు తీసుకుంటున్నారు? చనిపోయిన వారికి మీరు డబ్బులు ఇస్తామంటున్నారు తప్ప, చనిపోకుండా ఉండటానికి మీరేమి చర్యలు తీసుకుంటున్నారు? పోనీ, కౌన్సిలింగ్ ఏమైనా జరుపుతున్నారా వారిలో మార్పు తీసుకొని రావడానికి. మీరు ప్రకటిస్తున్న ప్యాకేజీ రైతాంగం నుండి వెళ్లిపోయి ఇతర కార్యకర్తల దాకా వెళ్లిపోతున్నది అది. ...

(బెల్)

If you want to give time for me you give.

దీనిపైన మీరేమి చేయదలచుకున్నారో ఆలోచన చేయాలని చెప్పి తెలియచేసుకుంటున్నాను. ఆత్మహత్యలను ఆపడానికి మీరు సరైన విధానాన్ని అవలంభించవలసిన అవసరం ఉంది. దీనికి మీరు కరెక్టుగా ప్లాన్ చేయడం లేదు. ఈ ఆత్మహత్యలను ఆపడానికి మీరు తీసుకుంటున్న చర్యల్లో ఇంతవరకు స్పష్టత మీకు ఎక్కడా కనిపించడం లేదని చెప్పి తెలియచేసుకుంటున్నాను.

అదే విధంగా ఈనాడు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఈనాడు లక్ష్మయ్యగారు చాలా హుషారుగా ఇటు అటు చాలా యాక్టివ్‌గా తిరుగుతున్నారు. చాలా సంతోషం. ఎందుకంటే, He is the most wanted person in the State. ఎవరైనా ప్రతి రోజూ టి.వి. ఆన్ చేయగానే ఎవరి మాటలైనా తియ్యగా వినపడుతున్నాయంటే, అవి లక్ష్మయ్యగారి మాటలే. ముఖ్యమంత్రిగారి తరువాత లక్ష్మయ్యగారి మాటలే. ఎందుకంటే మా మిత్రుడు జనార్దన రెడ్డి మొన్న బడ్జెట్ స్పీచ్ పైన మాట్లాడుతూ ప్యాంట్ పైకి లేపుకో, పైకి లేపుకో, అసెంబ్లీలోకి నీళ్లు వచ్చేటట్లుగా ఉన్నాయని అన్నాడు. నేను దానిని అనదలచుకోలేదు కాని, ఆయన మాటలు వింటుంటే ఇదిగో ఇక్కడి నుండి గోదావరి వచ్చేస్తున్నది, అదిగో అక్కడి నుండి కృష్ణా వచ్చేస్తున్నది అన్నట్లుగా మాట్లాడుతున్నాడు. నిజంగా అవి జరిగిపోతున్నట్లుగానే ఇంప్రెషన్ ఇస్తున్నాడు. మాట్లాడితే ఓ 1500 కోట్ల రూ.లకు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చామంటున్నారు. మరో 1400 కోట్ల రూ.లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వాళే ఇచ్చామని మరో పక్క అంటున్నారు. పాపం ఆ రోశయ్యగారికి ఎట్లా నిద్ర పడుతున్నదో ఏమైపోతున్నాడో, వారి ఆరోగ్య పరిస్థితి గురించి నాకు చాలా నిజంగా ఆందోళనగా ఉంది. పెద్ద మనిషి. ఈ కోట్లు కోట్లు విని విని ఆయన ఇన్ని కోట్లు ఎక్కడి నుండి తీసుకుని వస్తారో ఏమో ! ఈ బడ్జెట్ కాకుండా ఏదైనా స్పెషల్‌గా ప్రొవిజన్ పెట్టారేమో నాకు తెలియదు. లేదా ఈనాడు అన్ని కోట్లు ఎక్కడి నుండి తేదలచుకున్నారు ఈ 46 వేల కోట్ల రూపాయలను.

శ్రీ పి. లక్ష్మయ్య : అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు నాకు చాల మంచి మిత్రులు. నా గురించి పాపం ఏదో టి.వి.లో చూస్తే, తాను చెప్పడం కంటే, జనార్దన రెడ్డి ఏమన్నాడో చెపుతూ, వారి తత్త్వం గురించి చెపుతూ నేను మాత్రం అనడం లేదంటున్నారు. అధ్యక్షా, వాళ్లు చాలా గొప్పవాళ్లు, చాలా సంవత్సరాల పాటు పరిపాలన చేశారు. వారి పరిపాలనలో బిల్‌గేట్స్, బిల్ క్లింటన్ గురించే మాట్లాడారు. ఉత్తరాలు వ్రాశారు. వచ్చారు. మేము కేవలం రైతుల గురించే మాట్లాడుతున్నాము. నీళ్ల గురించే మాట్లాడుతున్నాము. మాకు *తృతుద్ధి ఉంది. రేపే ఎటువంటి ఎలక్షన్స్ లేవు. అయినప్పటికీ కూడా ఈ ప్రాజెక్టులు తీసుకుని వద్దాం అనే సంకల్పంతో*

మాత్రమే మేము అసెంబ్లీలోనూ, బయటా మాట్లాడుతున్నాము. ఈ రాష్ట్రంలో నూటికి డెబ్భై శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని మీరు విడిచిపెట్టి, అభివృద్ధి, అభివృద్ధి అని గొంతెత్తి మాట్లాడారు. అసలు అభివృద్ధికి నిర్వచనం ఏమిటి అధ్యక్షా? 70 శాతం ప్రజలు బ్రతికే దానిని ప్రక్కన పెట్టి, నిర్లక్ష్యం చేసి, దాని గురించి మాట్లాడకుండా , గ్రామీణ ప్రాంతాలను పట్టించుకోకుండా ఈవేళ మీరు చాలా గొప్పలు చెపుతున్నారు. అందుకే ప్రజలు మిమ్మల్ని అక్కడ పెట్టారు. మేము ఖచ్చితంగా మాట్లాడుతాము. ఈ ప్రభుత్వం నీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నది. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ రెండు సంవత్సరాల లోపల గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలే కాదు, ఉచిత కరెంటే కాదు, తక్కువ రేట్లే కాదు, ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్థుల నుండి రైతులను రక్షించేందుకు మారటోరియం బిల్లు తీసుకొని వచ్చాము. అదే విధంగా జాతీయ బ్యాంకుల నుండి మారటోరియం డిఫర్‌మెంట్ తీసుకుని వచ్చాము. అదే విధంగా నూతన విత్తన చట్టాన్ని తీసుకొని వస్తున్నాము. మీరు గత పది సంవత్సరాలుగా ఈ విషయాన్ని కేంద్రం మీద నెట్టేసి, ఇక్కడ అవసరం ఉన్నప్పటికీ, విత్తన చట్టాన్ని తీసుకుని వచ్చే ఆలోచన చేయకుండా ఉన్నారు. ఖచ్చితంగా మేము చేస్తాము. పల్లెబాటకు వెళ్లతాము, తప్పకుండా ప్రజల దగ్గరకు వెళ్లతాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : చాలా థ్యాంక్స్. భారత రాజ్యాంగం ఈ దేశంలో ప్రతి పౌరుడికి వాక్ స్వాతంత్ర్యము ఇచ్చింది. మీరైతే మినిస్టర్ కూడా. నేను మీ నుండి ఎక్సెపెక్ట్ చేసేది చేయమనే చెపుతున్నాము. మీరు ఇంకా ఎన్ని రోజులు మాట్లాడుతారు? స్టార్ట్ చేయమనే చెపుతున్నాము. కనుక You show it in action. మీరు యాక్షన్‌లో చూపండి. ఎందుకంటే అధ్యక్షా, ఏ చరిత్ర లేనటువంటి ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చి, మేము విషయాలను చూస్తామంటే మేము నిజంగా కొంత ఆలోచనలో పడేవాళ్లము. కాని మీకు ఒక చరిత్ర ఉంది. అదే నాకు డౌట్ వస్తున్నది. మీరు 1989-94 లో అధికారంలో ఉన్నారు. 1989కు ముందు మేము ఆ రోజున అధికారంలో ఉన్నప్పుడు మీరు ఇదే విధమైన పాదయాత్రలు చేశారు ప్రాజెక్టులు కట్టిస్తామన్నారు. కాని 89-94ను కనుక ఒకసారి మీరు చూసుకున్నట్లయితే మీ అయిదు సంవత్సరాల పాలనలో కేవలం రెండు వేల కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇట్లాగే మాట్లాడారు అప్పుడు కూడా. రాయలసీమను అంతా సస్యశ్యామలం చేస్తామని రాజశేఖర్‌రెడ్డి రకరకాలుగా చెపుతూ జిల్లాలు తిరిగారు. కాని అయిదు సంవత్సరాల్లో ఖర్చు పెట్టింది కేవలం రెండు వేల కోట్ల రూ.లు మాత్రమే. ఈనాడు మీరు 46 వేల కోట్ల రూ.లు ఖర్చు పెడతామంటున్నారు. అధ్యక్షా, నా వర్రీ అంతా ఇంతకు ముందు వేరు, ఈనాడు వేరు. ఈనాడు వాళ్లు బిగినింగ్‌లోనే ప్రాజెక్టులు వెంటనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తీసుకుంటూ పోతున్నారు. వాటిని రోశయ్యగారు ఏమైనా అప్రూవ్ చేస్తున్నారా లేదా? వారి సంతకాన్ని మీరు అడుగుతున్నారో లేదో కూడా తెలియడం లేదు. ఆయన పెట్టిన బడ్జెట్ చూస్తుంటే ఏ ప్రాజెక్టు చూసినా కోటి, రెండు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఇక్కడేమో మీరు 1400,1500 కోట్ల రూ.లకు అడ్మినిస్రేటివ్ శాంక్షన్ ఇచ్చుకుంటూ పోతున్నారు. You take anything. You take Yellampally. పోలవరం తీసుకోండి, గతంలో దానికి ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారు. అసలు మీరు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చే ముందు ఫైనాన్స్ డిపార్టుమెంట్ నుండి రూట్ అవుతున్నదా? లేకపోతే మీరే సెపరేట్‌గా ఏదైనా పెట్టుకుని చేస్తున్నారా అనేది నాకు డౌట్ వస్తున్నది. మీరైతే ఇచ్చుకుంటా పోతున్నారు. మా వర్రీ అంతా మీరు తొందరపడుతున్నారు. ఒకసారి సమగ్రంగా ఆలోచన చేయండి. రాష్ట్రంలో మొత్తం నీటి వనరులు ఎన్ని ఉన్నాయి? ఏ ప్రాజెక్టులు మనం తీసుకోదలిచాము? ఏ ప్రాజెక్టులకు ఎప్పటిలోగా డబ్బులు ఇస్తారు? మీరు తొందరపడుతున్నారనేది నా యొక్క అభియోగము. ఈనాడు 30 ప్రాజెక్టులను అయిదు సంవత్సరాల్లో కంప్లీట్ చేస్తామంటున్నారు.

నిజంగా ఆ విధంగా చేసినట్లయితే ముఖ్యమంత్రిగారికి, లక్ష్యయ్యకు భారత రత్న అవార్డు ఇప్పించవచ్చు. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. 5 సంవత్సరాల్లో ఈ 30 ప్రాజెక్టులు కంప్లీట్ చేయిస్తామని చెప్పేసి, 65 లక్షల ఎకరాలకు మేము సాగునీటి కల్పిస్తామని మీరు చెపుతుంటే వారి గుండెలు ఎంత గట్టివో ! రెండూ ఉంటాయి, ఒకటి చెప్పి చేయకపోవడం, రెండవది, అర్థం కాకపోవడం . అర్థం అయి మాట్లాడుతున్నారో, అర్థం కాక మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ప్రయత్నం చేస్తామంటూ మీరు పరుగెడుతున్నారు. ఈ ప్రయత్నంలో మేము ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఆ ప్రయత్నంలో రాష్ట్రం నష్టపడకూడదనేది నా యొక్క ఉద్దేశ్యం .

రా.8.10

నిజంగా మీరు చేసే ప్రయత్నమా? ఇంతకు ముందు శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, ప్రజలు ఓట్లు వేశారు, ఆ మరక కూడా పోక ముందే మీరు ఇన్ని విమర్శలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా చాలా మంది మిత్రులు, మంత్రులు మాట్లాడుతూ, రెండున్నర నెలలు కాలేదు మీరు ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. వ్యక్తులుగా ఎవరైనా ఒకరు వాళ్ల ఇంటి గురించో, వాళ్ల స్వంత విషయాల గురించో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు. కాని, you are the Goverment. మీరు తీసుకున్న ఏ నిర్ణయమైనా సరే పూర్తిగా రాష్ట్రం పై ప్రభావం పడుతుంది. రాష్ట్రం యొక్క జన జీవన శ్రవంతి పై దాని ప్రభావం పడుతుంది. మీరు తీసుకున్న నిర్ణయాలలో మొదట్లోనే తొందరపాటు మాకు కనపడింది. దానిని మేము సరిచేయాలని, తొందర పడొద్దని మీ దృష్టికి తీసుకొచ్చాము తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. ఇప్పుడేమి ఎన్నికలు లేవు, మళ్లీ 5 సంవత్సరాలు పడుతుంది. మీ లాంటి పార్టీ, మీ లాంటి పొత్తులున్న పార్టీ ఆరు నెలలో మేము పద్దన్నా అనేక విషయాలు అందజేస్తారు. చాలా విషయాలు రాబోతున్నాయి. దానిగురించి కాదు. తొందరపాటుతో ఈ రెండు నెలలలోనే చాలా నిర్ణయాలు తీసుకున్నారు. అదే మా ఆందోళన. సాగునీటి గురించి, అగ్రికల్చర్ గురించి ఎక్కువ మాట్లాడుతున్నారు, సాగునీటి ప్రాజెక్టుల గురించి మీరు ధీర్ఘంగా ఆలోచన చేశారా! నలుగురు ఎక్స్‌పర్ట్స్‌ని కూర్చుండబెట్టారా! ఏ విధమైన ప్రాజెక్టులను టేకప్ చేయదలచుకున్నారు? ఉన్నటువంటి డబ్బు ఎంత? ఇచ్చిన డబ్బునంతటిని ఒక దగ్గర ఇటుక, ఒక దగ్గర ఇసుక, ఒక దగ్గర నాలుగు సిమెంట్ సంచులను పెట్టి రకరకాల ప్రాజెక్టులకు ఇంతింత పంచిపెట్టి, ఏది పూర్తికాకుండా నాన్ ఫార్మల్ అసెట్స్‌ని క్రియేట్ చేస్తున్నారు. చాలా ప్రాజెక్టులు రేపు పూర్తిగా ఎన్.పి.ఎ అవుతాయి. శాసన సభలో వారు మాట్లాడింది, మేము మాట్లాడింది అంతా కూడా రికార్డ్ కావాలి. అడ్వాన్స్‌గా మేము హెచ్చరిక చేస్తున్నాం. కొన్ని ప్రాజెక్టులకు నీటి కేటాయింపు లేదు, కొన్ని ప్రాజెక్టులకు పర్మిషన్ లేదు, కొన్ని ప్రాజెక్టులకు మీ ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారు. నీరు ఎక్కడుందో అక్కడ ఖర్చు పెట్టడానికి సరైన నిర్ణయాలు తీసుకోడం లేదు. ఈనాడు కృష్ణా నది పైన మనకు అనేక ప్రాజెక్టులున్నాయి. అల్‌రెడీ కృష్ణా నదిపైన అనేక సమస్యలున్నాయి. ఎస్.ఆర్.పి.సి కట్టి రెండు సంవత్సరాలైనా చుక్క నీరు లేదు, తెలుగు గంగలో ఒక్క చుక్క నీరు వదలలేకపోతున్నాము. మూడు వేల కోట్లు ఖర్చు పెట్టి ఇంకా ప్రాజెక్టులు కన్సీవ్ చేస్తున్నాం దానిపైన నీళ్లు ఎక్కడ నుండి తెస్తామో మనకే తెలియదు. ఒకొక్క రీజన్‌లో మనకు అవసరాలున్నాయని నేను ఒప్పుకుంటాను. బ్యాక్ వార్డ్ రీజన్స్ ఉన్నాయి. దానికి మనం ఏమి చేయదలచుకున్నాం?

అధ్యక్షా, ఈనాడు మనకు నలభై యాభై కోట్ల రూపాయలు అప్పు పుడతాయి. I am very proud. భారతదేశంలో మనం ఈనాడు ఈ సిచ్యుయేషన్‌లో ఉన్నామంటే మనకు ఇదొక బ్రహ్మాండమైన అవకాశం. చైనా తరువాత జి.డి.పిలో భారతదేశం ముందు ఉంది. చాలా వేగవంతంగా ఎకానమీ ముందుకు పోతుంది. 6

నుండి 7 శాతం గ్రోత్ రేట్‌తో ముందుకు పెళ్తున్నాం. అడ్వాన్స్‌డ్ కంట్రీస్‌లో కూడా ఇంత గ్రోత్ రేట్ లేదు. దీని మూలంగా ఈనాడు వెసులుబాటు కొంత అందుబాటులోకి వస్తుంది. మనకు కావలసిన అప్పులు ఏదో రకంగా కొంత పుట్టడానికి అవకాశాలున్నాయి. మనకు ఎక్కడైతే ఇమ్మీడియేట్‌గా రిజల్ట్ వస్తుందో అక్కడ ఖర్చు పెట్టాలి తప్ప అనవసరమైన చోట ఖర్చు పెట్టినట్లయితే నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ క్రియేట్ అవుతాయి. చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. దయచేసి, ఆలోచించి, తొందరపడకుండా ఎక్స్‌పర్ట్‌తో సంప్రదించాలి. ఆల్ పార్టీస్‌ని పిలవండి, మాకున్న ఎక్స్‌పీరియన్స్‌తో మా అభిప్రాయాలు చెబుతాం. ఏ ప్రాజెక్ట్ ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో చెబుతారు తప్ప అప్పు తీసుకొచ్చి తలా అయిదు వేలు, తలా పది వేలు ఖర్చు పెట్టి ఏది సరిగ్గా కాకుండా ప్రాబ్లం క్రియేట్ అవుతుందని నా అనుమానం. అదే విధంగా మనకు నదులలో ఉన్న జీవనది గోదావరి. గోదావరిలో బ్రహ్మాండంగా ఈనాటికి సర్‌ప్లస్ వాటర్ ఉంది. మనం ఆ వాటర్‌ని యుటిలైజ్ చేసుకోలేపోతున్నాం. గోదావరి నీళ్ల పై మనం సమగ్రంగా ఆలోచించాలి. వెనుకబడ్డ ప్రాంతాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. తెలంగాణా జిల్లాలో గోదావరి పైన ఆరు వందల కి.మిలలో పోతున్న టువంటిది మనం చూస్తున్నాం. క్రింద గోదావరి ఉన్నా పైన త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితులలో లేము. వీటికి ఏ విధంగా సమస్యను పరిష్కరిస్తారో ఆలోచన చెయ్యాలి. ఈనాడు మీరంతా అంటున్నారు, కేంద్రం కూడా గుర్తించింది. న్యాయంగా మేము కూడా గోదావరి పైన గోదావరి అథారిటీ క్రియేట్ చేసిన తరువాత చాలా సమగ్రంగా దాని పైన డీటెయిల్స్ వర్క్ అవుట్ చేశాం. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి గోదావరి వరకు ఏ ఏ ప్రాజెక్టులు ఏ విధంగా వస్తాయో సమగ్రమైన ప్రణాళికలు, సర్వేలు అన్ని చేయించాం. కొన్ని ప్రాజెక్టులను టేకప్ చేయడం కూడా జరిగింది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ కానివ్వండి, మొన్ననే ఇచ్చంపల్లికి వెళ్తాం అన్నారు, దుమ్ముగూడెం చేస్తాం అన్నారు. ఆస్ట్రియాకి మొన్న వెళ్తాం అన్నారు, ఇప్పుడేమో వెళ్లమంటున్నారు. మాకేమి అర్థం కావడం లేదు. గోదావరిలో వాటర్ ఉంది. మిమ్మల్ని కోరేదేమిటంటే, స్టేట్ లోని ప్రాజెక్టులకు ఈ ఫైనాన్స్ సరిపోదు. కాబట్టి కేంద్రం పై ఒత్తిడి తీసుకురండి. ఆనాడు ఉన్నటువంటి నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో వాజ్‌పాయి గారు ఇక్కడికి వచ్చినప్పుడు ఇంటర్ లింకేజ్ ఆఫ్ ది రివర్ విషయం వచ్చినప్పుడు చాలా డిస్కషన్ జరిగింది. దాని పై మేము వ్యత్తిరేకం కాదని చెప్పాం. ఖచ్చితంగా అది చేయల్సిందే! ప్రతి ఒక చుక్క నీళ్లను మనం వాడుకోవాలి. వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజల కోరికలను మొదలు తీర్చాలి. వారి అవసరాలను తీర్చాలి. ఆ విధంగా మీరు లింకేజ్ ప్రాజెక్టులను తయారు చెయ్యాలి. కనకు దానిని ఇవ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం దానికి ఫైనాన్స్ చేయాలని ఆనాడు చెప్పాము. దానికి వాళ్లు అంగీకరించారు. ఆనాడు వాజ్‌పాయ్ గారు ప్రతి ఎలక్షన్ మీటింగ్‌లో చెప్పారు. ఈసారి ఖచ్చితంగా ఎక్కువ నిధులు కేటాయించాలని గోదావరి గురించి స్పెషల్ మెన్షన్ చేశారు. ఇప్పుడున్న మీ ప్రభుత్వాన్ని ఒప్పించండి. ఎక్కువ నిధులు తీసుకురండి. లక్ష్మయ్య గారు దేవాదుల ప్రాజెక్టు గురించి చెప్పారు. 5 టి.యం.సి ల వాటర్ కోసం గోదావరి ప్రాజెక్టు అంతా తీసుకొస్తాం అంటున్నారు. 200 టి.యం.సిల వాటర్ అవైలబుల్‌గా ఉంది. లిఫ్ట్ తప్ప ఇంకా ఎక్కడైనా ఆల్టర్నేట్ సోర్స్ ఉందా? ఏ ఎక్స్‌పర్ట్‌ని అయినా అడగండి. అక్కడ ఉన్నటువంటి ప్రాజెక్టులపైన లిఫ్ట్ తప్ప ఏమి లేదు.

ఉ.8.20

శ్రీ యం. శశిధర్ రెడ్డి(సనత్ నగర్): అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవనీయులైన దేవేందర్ గౌడ్ గారు గోదావరి జలాల వినియోగం గురించి ఎంతైనా అవసరం ఉందనేటువంటి విషయాన్ని చెప్పారు. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతాల గురించి, దేవాదుల క్రపాజెక్టు గురించి ప్రస్తావ న జరిపారు. ఆయన ప్రక్కన కూర్చున్నటువంటి చంద్రబాబు నాయుడు గారు 15 జూన్ 2001న శంఖుస్థాపన చేసి 2003 ఆఖరికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని వారు చెప్పినటువంటి సంగతిని బహుశ దేవేందర్ గౌడ్ గారు

మరిచిపోతున్నారనుకుంట! ఎక్కడ ఉంది దేవాదుల ప్రాజెక్టు? ఈరోజు దానిగురించి స్పష్టంగా ఆలోచన చేస్తున్నటువంటి ప్రభుత్వం చర్యలు తీసుకుని, ఎల్లంపల్లి బ్యారేజ్‌కి శంఖుస్థాపన చేసిన ఈ తరుణంలో ఈ విధంగా మాట్లాడటం చాలా దురదృష్టకరం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్టు అంటే ఇదేమైనా కంట కథనా! It requires lot of problems. ఎల్లంపల్లి ఈనాడు రెడీగా ఉందన రాయి పెట్టారు. యల్లంపలి తీసుకురావడానికి మేము ఎంత వర్క్ అవుట్ చేశాము. దాని గురించి క్లియర్‌కట్‌గా ప్లెయిన్ షీట్ మీద మీకు పెట్టి ఇచ్చాం. ఎల్లంపల్లి మీద ఎన్నో సర్వేలు చేశాం, చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేసి దానిని తీసుకొచ్చాం. దానిపై ఎన్.టి.పి.సి అన్ని కూడా ప్రతి నెగోసియేషన్స్ పూర్తి చేసి రెడిగా ఉన్నాము. దానిపై అవెలబుల్ అఫ్ వాటర్ గురించి మళ్లీ ఒకసారి రివెరిఫై చేయండి అంటే అది చేయడానికి కొంత డిలే అయ్యింది. మాకు ఉన్నటువంటి ఫైనాన్షియల్ లిమిటేషన్స్ గురించి ఎంత చెప్పినా వినకుండా ఈరోజు నీళ్లు చాలా మాట్లాడుతున్నారు. పిండి ఎంత ఉంటే రొట్టె అంత అవుతుంది. ఆ విధంగా బడ్జెట్‌లో మాకు ఉన్నటువంటి ప్రయారిటీస్ మాకున్నాయి. ఆ విధంగా మేము ఇరిగేషన్‌కి పెట్టాం, మూడు వేల కోట్ల గత సంవత్సరం ఇరిగేషన్‌కి పెట్టి సీరియస్‌గా ట్రై చేసినా స్పెంట్ చేయలేకపోయాం. మీరు చెప్పిన ప్రకారంగా 46 వేల కోట్లంటే 50 వేల కోట్లు ప్రతి సంవత్సరం పది వేల కోట్లు ఖర్చు పెట్టాలి. బడ్జెట్‌లో 4 వేల కోట్లు కేటాయించామని రోశయ్య గారు చూపించారు. మళ్లీ ముఖ్యమంత్రి గారు నిన్న ఇంకా రెండు వేల కోట్లు యాడ్ చేసుకోమన్నారు. ఫస్ట్ ఇయరే ఈ విధంగా వేస్తే మీరు అంటున్న ముప్పై ప్రాజెక్టులు ఎన్ని వేల కోట్లు పెడితే కంప్లీట్ అవుతాయి? పది వేల కోట్లు ఖర్చు పెట్టదలచుకుంటే దీనికి తగ్గ యంత్రాంగం ఏది? దానికోసం దృష్టి కేంద్రీకరించాలి. నలుగురు ఏ.ఇ లను నలుగురు ఇ.ఇలను తెచ్చి కంప్లీట్ చేస్తామన్నారు. అదంతా కూడా వాళ్లను చేయమని చెప్పండి, నాకు అభ్యంతరం లేదు. You, kindly lift that water. గోదావరి వాటర్‌ను లిఫ్ట్ చేయండి. లిఫ్ట్ చేసి ఈ ప్రాంతాన్ని కంప్లీట్‌గా శశ్యస్యామలం చేయడానకి ప్రయత్నించండి. విషయాన్ని స్టడీ చేయండి. శ్రీశైలంలో తీసుకెళ్లి ఎక్కడో పడేస్తామంటున్నారు. మీరు తీసుకెళ్లి పడేయడానికి ఎక్కడైనా అవకాశాం ఉందా? I am not a technical expert. లాట్ అఫ్ టెక్నికాలిటీస్ మనకు అందుబాటులో ఉన్నాయి. బ్రహ్మాండమైన టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చింది. ఆ విధంగా స్టడీ చేయండి. పులిచింతల స్టార్ చేయించారు. అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చామని చెబుతున్నారు. దానికి మాకు అభ్యంతరం లేదు. అక్కడ కూడా అవసరం ఉంది. కృష్ణా డెల్టాకి వాటర్ తీసుకెళ్తామంటున్నారు. ఎక్కడైతే బేసిన్ ఛేంజ్ అవుతుందో ఇమ్మీడియేట్‌గా పులిచింతల స్టార్ట్ చేసి సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ వచ్చిన రోజే 35 టి.యం.సిల కృష్ణా వాటర్ పోతున్న సంగతి మీరేమైనా ఆలోచించారా? 80 టి.యం.సి అఫ్ వాటర్ పోతుంది, ఆటోమ్యాటిక్‌గా రైట్ అవతలి వాళ్లకు వస్తుంది. 35 టి.యం.సి అఫ్ వాటర్ మహారాష్ట్రకి, కర్నాటకి ఆటోమ్యాటిక్‌గా రైట్ వస్తుంది. కృష్ణాలో నీళ్లు లేవు. మీరేమో ఇక్కడ స్టార్ట్ చేస్తామంటున్నారు. అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చామంటున్నారు. ప్రాజెక్ట్ అయినా కంప్లీట్ చేసుంటే, పోతే పోయింది 35 టి.యం.సిలు అనుకోవచ్చు. ఆ ప్రాజెక్టు కడతారో, కట్టరో! పోలవరం కట్టడానికి పది వేల కోట్లు కావాలి. అది కంప్లీట్ కాకముందే, పునాది వేసిన ఫస్ట్ రోజే 35 టి.యం.సిల వాటర్ పోతుందని మీరు ఆలోచించారా? దాని పైన మీ ఆలోచన ఏమిటి? కృష్ణాలో నీళ్లు లేవంటే పది ప్రాజెక్టులు కన్సీవ్ చే స్తామంటున్నారు. మీరు తొందర పడుతున్నారని నేను పదే పదే చెబుతున్నాను. మీరు తీసుకొస్తున్న డబ్బున్న ఎన్.పి.ఎ అవుతుంది. You are going to create NPA in the State. దీనిపైన మీరు ఎక్స్‌పర్ట్స్‌ని కూర్చోబెట్టండి. వాటర్ ఎంత అవైలబుల్‌గా ఉంది, ఎక్కడ నుండి తీసుకెళ్లాలి, ఏ విధంగా తీసుకెళ్లాలి దానిపై సమగ్రమైన ప్రణాళిక చేసి ముందుకు పోండి తప్ప మీ ఇష్టానుసారంగా డబ్బుని ఖర్చు పెడితే, ఈనాడున్నటువంటి యాభై కోట్ల అప్పుతో

మరొక యాభై కోట్ల మీరు తెస్తామంటున్నారు. మొత్తం లక్ష అవుతుంది. ఇప్పటికే 8 వేల కోట్లు ఇంట్రస్ట్ మనం పే చేస్తున్నాం. రేపు 16 కోట్ల ఇంట్రస్ట్ పే చేసే పరిస్థితి వస్తుందని మీరు మరచిపోవద్దు. దానికి తగ్గట్లుగా మంచి అసెట్స్‌ను మీరు క్రియేట్ చెయ్యాలి. ఆనాడు మేము తీసుకొచ్చాం. పవర్ సెక్టార్‌కి ఖర్చు పెట్టాం. అదే విధంగా హ్యూమన్ రిసోర్స్ పైన, ఎడ్యుకేషన్ పైన పది వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఆ విధంగా సమగ్రంగా ముందుకు వెళ్లాం. మీదగ్గర సమగ్ర ప్రణాళికలు కనిపించడం లేదు. తొందరపడకుండా ఒకసారి మీరు ఆలోచించాలి. అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేయమని రోశయ్య గారు ఇప్పుడే ఇంట్రొడ్యూస్ చేశారు. మేమందరం కూడా సీరియస్‌గా డిస్కస్ చేసుకున్నాం. బిల్ పాస్ చొయ్యొద్దంటే మాత్రం మీరు ఊరుకుంటారా! ఖచ్చితంగా పాస్ అవుతుంది. మెజారిటీ కూడా ఉంది. నేను ఒక్క విషయం అడగదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఉండి ఉంటే బాగుండేది. ముఖ్యమంత్రి గారు లేరు, రోశయ్య గారు ఉన్నారు, వారు కూడా బాగా చూసుకుంటారు. ఈ అప్రాప్రియేషన్ ఎన్ని రోజులకు పెడుతున్నారు? ఎందుకంటే అవతల మీకు మిత్ర పక్షం ఉంది. వాళ్లేమో డిసెంబర్‌కల్లా తెలంగాణా వస్తుందని అంటున్నారు. మరి ముఖ్యమంత్రి గారి పరిస్థితి ఏమిటి? అప్రాప్రియేషన్ అడుగుతున్నటువంటి రోశయ్య గారి పరిస్థితి ఏమిటి? నాగ్‌పూర్ దాకా వచ్చేసింది తెలంగాణా అని వారు మాట్లాడుతున్నారు. ఈ అంధ్రప్రదేశ్ శాసనసభ ఇప్పటితో ముగిసిపోతుంది. వచ్చేది తెలంగాణా శాసనసభ కనుక వచ్చే సీట్లలో ఎవరు ఉంటారో, ఎవరు ఉండరో మరి! ఎన్ని రోజులకి అప్రాప్రియేషన్ పాస్ చేస్తున్నారని రోశయ్య గారిని అడుగుతున్నాను. మాకు ఇక్కడ ఒక కన్‌ఫ్యూజన్ ఉంది. టి.ఆర్.ఎస్ వాళ్లొచ్చి ఇక్కడ చేరారు. వాళ్ల పరిస్థితి ఒకసారి ఆలోచించాలి. తెలంగాణా ప్రాంతం అన్ని విధాలా దోపిడీలకు, ఇబ్బందులకు గురైన ప్రాంతం, పేదరికం ఈ ప్రాంతంలో ఉంది. దీంట్లో ఏ మాత్రం రెండవ అభిప్రాయం లేదు. దానికి మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాం. సాధ్యమైనంతవరకు మాకు అందుబాటులో ఉన్న వనరులను ఇక్కడ ఎక్కువ ఖర్చు పెట్టాం. కావాలంటే రికార్డ్స్ తీసుకొని చూడండి. ఎవరైనా పాయింట్ అవుట్ చేస్తే మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాను. అవైలబుల్ ఫండ్స్‌లో మ్యాక్సిమమ్ ఈ ప్రాంతానికి కేటాయించే ప్రయత్నం చేశాం. ఆ విధంగా చేసి చాలా విధాలుగా ముందుకు తీసుకెళ్లాం. ఈనాడు టి.ఆర్.ఎస్ వాళ్లు మీతో కలిసారు. అనేక విషయాలు కూడా వాళ్లు మాట్లాడారు. అనేక విషయాలలో ఎన్నో సంధర్భాలలో వాళ్ల నాయకుడా కూడా మాట్లాడాడు. ఆయన మాట్లాడింది నా దగ్గర రెడీగా ఉంది. ప్రతి విషయంలో కూడా అనేక క్వశ్చన్స్ వేశారు. నీటి పంపకం మీద కూడా మాట్లాడారు, ఏ విధంగా జరగాలి అని అన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుతామన్నారు. ఇక్కడికి వచ్చేసరికి ఎట్టి పరిస్థితులలో ప్రాజెక్టులేవి కూడా చేపట్టడానికి వీలు లేదని చెప్పారు. కృష్ణాలో మాకు పంచేది మాకు పంచేవరకు మాట్లాడేది లేదన్నారు. మా మంత్రులు లేకుండా క్యాబినెట్ పెట్టొదంటే ముఖ్యమంత్రి గారు ఆపేశారు. వాళ్లేమో పద్యాలు చెబుతున్నారు. వాళ్లు ఈనాడు ఆరు మంది మంత్రులున్నారు. ఈ ప్రాంతంలో దురదృష్టం కాకపోతే ఒకసారి ఆలోచించండి. ఇక్కడ ఉన్నడుపంటి ట్రెడీషన్స్, ప్రాక్టీసెస్ ప్రకారంగా మంత్రి పవర్‌తో ఉంటే ఆ జిల్లాలకు ఎక్కువ నిధులు వస్తాయి, యంత్రాంగాన్ని సమగ్రంగా పని చేయించగల్గుతాడు, ఆ విధంగా ఎఫెక్టీవ్‌నెస్ వల్ల మంత్రుల మూలంగా ఆయా ప్రాంతాలకు లాభం చేకూరుతాయి. కాంగ్రెస్ వారు తంటాలు పడి ఈనాడు 13, 15 రోజులకు క్యాబినెట్ ఏర్పాటుచేసుకుంటున్నారు. కె.సి.ఆర్ మాట్లాడుతూ మేము లిస్ట్ ఇచ్చే దాకా క్యాబినెట్ గురించి మాట్లాడొద్దంటే వీళ్లు ఆగిపోయారు. పాపం రాజశేఖర రెడ్డి గారు మాట్లాడే అవకాశం లేదు. కే.సి.ఆర్ వెళ్లి ఢిల్లీలో కూర్చున్నారు. ఆ విధంగా మాట్లాడి మంత్రి పదవులను తీసుకున్నారు. ఆరు మంత్రి పదవులను చిక్కించుకున్నారు. అవి ఏమిటంటే, మైనర్ ఇరిగేషన్, సివిల్ సప్లైయిస్, బి.సి. వెల్ఫేర్, ట్రాన్స్‌పోర్ట్ ఈ విధంగా ఉన్నాయి. మేము ఒక అధికారిని అడిగితే ఆయన ఏమంటున్నాడంటే, వాళ్లు చెబితే మేము వినే పరిస్థితే లేదు, దిక్కున్న చోట చెప్పుకో అని అంటున్నారు. ఈ విధంగా వాళ్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. వాళ్లు చెబితే వినే నాధుడు లేడు. వాళ్లు

అనాధల్లాగ ఇక్కడా చెప్పలేక, అక్కడా చెప్పలేక గాలిలో ఊగిసలాడుతుంటే తెలంగాణాకి ఏమి న్యాయం చేసారు?

(INTERRUPTIONS)

వాళ్ల నాయకుడు సత్యన్నారాయణ రెడ్డి గారు పద్యాలు చెబుతున్నారు. మేము ఈరోజు .....

(INTERRUPTIONS)

మేము మాట్లాడిన తరువాత మీరు చెప్పండి.

(INTERRUPTIONS)

DR.G.VIJAYARAMA RAO: He cannot mislead the House. He cannot make a false statement without any base, without any information and also without any evidence. Mr.Devender Goud is not expected to make any adverse comments on T.R.S. Ministers. It is highly objectionable. He must withdraw his Statement. Without any base and without any authentic information, he cannot speak like that. He must withdraw his statement. Where is the authenticity? From where did he get the information? What is the source for his information? Sir what is the source of information? How can he speak like that? Being a responsible Ex-Minister, and a senior leader, he cannot speak like that.

రా.8.30

DR. G. VIJAYARAMA RAO : Sir, let Mr. Devender Goud tell the source of information. Where did he get that information ? He must prove it. Sir, he must prove it.

(టిఆర్ఎస్ మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి పరస్పర అంతరాయం)

అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారిని మేము చాలా గౌరవిస్తాము. అయితే ఆయన తప్పుడు సమాచారంతో ఈ శాసనసభను తప్పు దోవ పట్టిస్తున్నారు. వారి స్టేట్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోవాలి.

(అంతరాయం)

డాక్టర్ జి. విజయరామారావు : సార్, ఆయనకు ఆ ఇన్‌ఫర్మేషన్ ఎక్కడి నుండి వచ్చిందో .. he should prove it.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ఐ యామ్ సారీ .... దేవేందర్ గౌడ్‌గారూ మీరు కన్‌క్లూడ్ చేస్తున్నారా లేదా?

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి నుండి అంతరాయం)

శ్రీ నాయిని నరసింహారెడ్డి : సార్, ఒక్క నిమిషం . కేంద్రంలో గతంలో అనేక పార్టీలతో కూడిన గవర్నమెంట్‌ను వీళ్లు నడిపించారు. కాబట్టి వారికి అటువంటి అనుభవాలు ఏమైనా ఉన్నాయోమో. వారికి అటువంటి పరాభవాలు జరిగాయేమో ! దేవేందర్‌గౌడ్ చెప్పినట్లు, ఆ ఆఫీసర్ ఎవరు, ఏ ఆఫీసులో జరిగింది సాక్ష్యాలతో చెప్పాలి. పట్టిగా మిస్‌లీడ్ చేయకూడదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ఎనిమిదన్నర అయిపోయింది. మీరు కూర్చోండి.

డా.జి. విజయరామారావు : ఎక్కడ జరిగింది ఆ సంఘటన? ఆ ఆఫీసర్ ఎవరో చెప్పాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారు అడిగారు.

శ్రీ నాయిని నరసింహారెడ్డి : అధ్యక్షా, సార్ నాదొక అబ్జెక్షన్.

మిస్టర్ స్పీకర్ : ఏమిటి మీ అబ్జెక్షన్ చెప్పండి.

(తెలుగుదేశం నుండి అంతరాయం)

శ్రీ నాయిని నరసింహారెడ్డి : సార్, దేవేందర్‌గౌడ్ మంత్రిగా పనిచేశాడు. కాబట్ట తన తోటి మంత్రిని ఇట్లా ఇన్‌సల్ట్ చేయడం న్యాయం కాదు. ఆయన చంద్రబాబునాయుడు చేతిలో అవమానం పొంది ఉంటాడు. ఆయనకు జరిగిన అవమానమే ఇతరులకు కూడా జరిగి ఉంటుంది అనుకుంటున్నాడు. అలిపిరి సంఘటన జరిగిన తరువాత, ముఖ్యమంత్రి అవుట్ అయిపోయాడని చెప్పి, ముఖ్యమంత్రి ఛాంబర్స్‌లోనే మీటింగ్ పెట్టి, ఆయన్ను వెన్నుపోటు పొడవపోయాడు. అంత స్వార్థపరుడు ఆయన. తెలంగాణా ప్రజలకు ద్రోహం చేశాడు. .....

(డా.ఎన్. జనార్దన రెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : వారిద్దరు మినిస్టర్స్. దేవేందర్‌గౌడ్‌గారి కామెంట్ మీద ....they have raised their objections.

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఎందుకు వాళ్లు ఉలిక్కిపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. సార్ మా జిల్లాకు ....

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మా మహబూబ్‌నగర్ జిల్లాకు మంత్రి లేడు. ఖమ్మం జిల్లాకు మంత్రి లేడు. తెలంగాణ ప్రాంతం నుండి ఎంతో మంది కాంగ్రెస్ వాళ్లు గెలిచి వచ్చారు. ఆ ఎం.ఎల్.ఏ.ల పరిస్థితి నాకు అర్థమవుతున్నది. వాళ్లు కారిడర్‌లో ఏమనుకుంటున్నారంటే, ఈ టిఆర్ఎస్ వాళ్లు ఎక్కడి నుండి వచ్చారండీ, మేము 185 మంది గెలిచి వస్తే, మా

మంత్రి పదవులను వాళ్లే కొట్టేసుకునిపోయారు, కె.సి.ఆర్. వచ్చి మా కొంపలు ముంచాడు అని అనుకుంటుంటే మేము విన్నాము.....

(Interruptions)

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, పాయింట్ ఆఫ్ సబ్మిషన్. వీళ్లకు నిజంగా తెలంగాణా మీద ప్రేమ ఉంటే, వాళ్లు మంత్రి పదవులు వదులుకోవాలి. అధ్యక్షా, వాచ్ డాగ్స్ ఉండటానికే మంత్రిపదవులు తీసుకున్నామన్నారు. అధ్యక్షా, ఇన్ని వాచ్ డాగ్స్ ఉండాలా? ఒక్క డాగ్ సరిపోదా? ఎట్లా సార్ ఇది?

శ్రీ ఎస్. సంతోష రెడ్డి : అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు మా పేర్లు తీసుకుని మా పోర్టుఫోలియోల గురించి మాట్లాడుతూ ఎద్దేవా చేస్తూ, మమ్మల్ని రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడటం న్యాయం కాదు. దేవేందర్‌గౌడ్‌గారిని నిన్నటి వరకు, ఈ రోజు వరకు గౌరవించే వాళ్లము. చాలా సౌమ్యుడు, సభా సాంప్రదాయాలను గౌరవిస్తాడు అనే భావన ఉండేది. కాని మొన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఏ విధంగా ఆవేశపడ్డారో, అదే విధంగా ఈ రోజు ఈయన సహనం కోల్పోయి, మమ్మల్ని ఎద్దేవా చేస్తూ మాట్లాడుతున్నాడు. మొన్న ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణా ప్రాంతం నుండి 11 మంది మాత్రమే మిగిలారు. అసలు తెలంగాణాలో టిడిపి లేకుండా పోయింది. కాని ఇంకా సిగ్గు, ఎగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ రాష్ట్రం ముందుకు పోతున్న తరుణంలో , ప్రజల విశ్వాసంతో ముందుకు పోతుండటంతో, దానిని సహించలేక, జీర్ణించుకోలేక , మమ్మల్ని విడగొట్టడానికి చూస్తున్నారు. మీరు అనుకున్నది ముమ్మాటికీ జరగదు. మీ ఆశలు నెరవేరవు అని మీకు తెలియచేసుకుంటున్నాను. జనార్దనరెడ్డి, నీ సంగతి ఏమిటో, మిగతా పెద్ద మనుష్యుల సంగతి ఏమిటో నాకు తెలుసు. మీ ప్రతి ఒక్క పేరు తీసుకుంటా. ...

(డా.ఎన్. జనార్దన రెడ్డి నుండి అంతరాయం)

అధ్యక్షా, మావి చిన్న పోర్టుఫోలియోలు అంటున్నారు. అసలు పోర్టుఫోలియోకు అర్థం తెలుసా వాళ్లకు. దమ్ము ఉండి, సత్తా ఉండి, థర్డ్ క్లాస్ పోర్టుఫోలియోలు ఇచ్చినా , వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తే ఏ పోర్టుఫోలియో అయినా పరవాలేదు. అసలు చిన్న పోర్టుఫోలియోలు, పెద్ద పోర్టుఫోలియోలు అంటే ఏమిటి? అన్నిటికీ ఒకే గౌరవం ఉంటుంది. ఈరోజున మేము సమష్టి బాధ్యతతో వ్యవహారం చేస్తున్నాము. రాజశేఖర్‌రెడ్డిగారిని స్ట్రెంథన్ చేస్తున్నాము. మీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. అధికారాలన్ని ఒక్క ముఖ్యమంత్రి చేతిలోనే ఉండేవి తప్ప ఒక్క మంత్రికి కూడా అధికారాలు లేవు .....

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వనాలు)

మీ ముఖ్యమంత్రే వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి జిల్లా కలెక్టర్లతో చర్చించేవాడు. మీ మంత్రులు చెప్పితే ఒక్క ఫైల్ కూడా కదిలేది కాదు. ఆ విధమైన అసమర్థ మంత్రులుగా వ్యవహరించిన మీరు మా గురించి మాట్లాడుతారా? మాకు ఈరోజు ఫుల్ ఫ్రీడమ్ ఉంది. మా శాఖలనే కాదు, ఇతర శాఖలను కూడా మేము శాసించే అధికారం ఉందని మనవి చేస్తున్నాను. కాబట్టి మీరు మమ్మల్ని విడగొట్టాలని ప్రయత్నం చేస్తే, మీ ఆశలు నెరవేరవు. ఈ విధంగా తెలంగాణా గురించి, తెలంగాణా నాయకుల గురించి మాట్లాడితే మేము సహించేది లేదని చెపుతున్నాను.

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, ఆయన నా పేరు తీశాడు.

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి.

రా.8.40

డా. ఎన్. జనార్థన్ రెడ్డి ః సార్, ఇపుడు పెద్దలు నా పేరు తీసుకుని నా సంగతేంటో చెబుతానన్నారు. సార్, మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం, ఈ రెండు పార్టీలు విలీనమైపోతాయి, ఆ విలీనానికి మమ్ములను ఆహ్వానిస్తే తప్పకుండా వస్తాం, వెనకాడమని చెప్పాం . కాని మా సంగతేంటో బయట పెడతామని భయపడిస్తు న్నారు. వీళ్ల సంగతి ఇప్పుడిపుడే ప్రజలందరికీ అర్థం అవుతోంది. నిన్న కూడా వరంగల్ సభలో అక్కడ వాళ్లు కూడా వీళ్ల గురించి అర్థం చేసుకున్నారు. అందుకని వాళ్ల సంగతేదో వాళ్లు తెలుసుకోమని చెప్పండి, మా సంగతి అవసరం లేదు. అధ్యక్షా, ఇప్పుడు మాకు ఏమి అధికారాలున్నాయి, మేము మంత్రులుగా వున్న పుడు ఏవిధంగా చేశామో ప్రజలందరికీ తెలుసు .

శ్రీ టి .దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, తమరు ఛైర్‌లో లేరు, ఇంతకు ముందు టిఆర్ఎస్ సభ్యులు సత్యనా రాయణ రెడ్డిగారు మాట్లాడారు. తమరు అది విన్నారో లేదో నాకు తెలియదు, ఎంతో humiliate చేస్తూ మాట్లాడారు. పద్యాలు, పాటలు, భజనలు, హరికథలు, చెక్క భజనలు చేస్తూ వారు మాట్లాడారు. అప్పుడు మేము ఏమీ అనలేదు, మనం మాట్లాడినపుడు దానికి జవాబు చెబుదాములే అని కామ్‌గా కూర్చున్నాం . పెద్దలు రోశయ్యగారు ఇక్కడే వున్నారు. ఒక్క మాట కూడా అనలేదు మేము, వాళ్లు మాట్లాడి నంత సేపూ we allowed it. నేను, జనార్థన్ రెడ్డి అందరమూ ఇక్కడే వున్నాం . అపుడు కనీసం ఎవ రైనా లేచి ఎందుకయ్యా ఆవిధంగా మాట్లాడుతున్నావని అంటారేమో అనుకుంటే ఎవ్వరూ అనలేదు. వాళ్లు పద్యాలు, భజనలు చేస్తూ మాట్లాడుతుంటే మేము కామ్‌గా వున్నాం . అధ్యక్షా, ఇపుడు నేను ఏమి తప్పు మాట్లాడాను? మీరు(టిఆర్ఎస్) ఈరోజు మంత్రివర్గంలో చేరారు. తెలంగాణా పేరుతో ఉద్యమాన్ని లేవ నెత్తారు. తెలంగాణా ప్రాంతం యొక్క సమస్యలను అనేక విధాలైన వేదికల ముందుకు తీసుకొచ్చారు, వాటిని ఏవిధంగా పరిష్కారం చేస్తారో చెప్పాలని అంటున్నాను. దానికి మీరు అవలంబిస్తున్న మార్గాలేమిటి? ఆ మార్గాల ద్వారా పరిష్కారం చేయబోతున్నారా? Sir, I am not bothered about this TRS. My worry is about Telangana area.

(INTERRUPTIONS)

ఈ ప్రాంతానికి సంబంధించి efficient Ministers, important portfolios, efficient persons ను పెట్టండి. మీరు కనీసం ఆవిధంగా పెట్టకుండా ఏదో వీళ్ల ఏడుపు భరించలేక బలవంతంగా కొందరికి మంత్రి పద వులు ఇస్తే తెలంగాణాకు సంబంధించి ఏ ఒక్క విషయంపై గట్టిగా మాట్లాడలేకపోతున్నారు. వాళ్ల మనసుకు కూడా తెలుసు వారి పరిస్థితి ఏమిటో . ఆ విధమైన వ్యక్తులను ఇవ్వడం వల్ల ఫైనల్‌గా నష్టపోతున్నది తెలంగాణా ప్రాంతం . టిఆర్ఎస్ వాళ్లు ఇక్కడ అధికారంలో చేరారు, అదే విధంగా పరిగెత్తిపోయి ఢిల్లీలో అధికారంలో చేరారు. వీళ్లు ఢిల్లీలో చేసిన హడావుడి, ఇక్కడ చేసిన హడావుడి చూసిన తర్వాత మేము ఎక్స్‌పెక్ట్ చేసిందేమంటే తప్పకుండా ఇక తెలంగాణాకు ఎక్కువ నిధులు తెస్తారని, ఎక్కువ ప్రాజెక్టులు తెస్తారని, ప్రత్యేక మైన ఒక స్పెషల్ ప్యాకేజీ తెస్తారని అనుకున్నాం . కాని ఈరోజు కళ్లు మూసుకుని ఒక్క మాట కూడా మాట్లా డడం లేదు. ఈ ప్రాంతంలోని ఏ ఒక్క ప్రాజెక్టు గురించి గాని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో లేకుంటే వీళ్లు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆరోజు 610 జీ.ఓ . గురించి ఊరూరికి పోయి ప్రచారం చేశారు. మేము ప్రకా శ్‌రెడ్డిగారి నాయకత్వంలో దానిపై ఒక హౌస్ కమిటీ వేశాం . అందులో వున్న కొన్ని లొసుగులను బయటకు

తీసుకొచ్చారు, వాటిని సరిచేసి అమలు చేశాం, ఇంకా కొన్ని అమలు చేయాలి . మాకు తెలుసు, పోలీసు డిపార్టు మెంటుకు సంబంధించిన విషయం ఆనాడు సుప్రీం కోర్టులో పెండింగులో వుంది. Meanwhile, immediately I ordered on the day itself for the recruitment according to the said G.O. ఎంత మంది ఆఫీసర్స్ అన్నా we over-ruled them and gave order for appointing them. Fresh recruitment లో అమలు చేశాం . సర్వీస్ కండిషనాలిటీస్ పాతవి సుప్రీంకోర్టులో పెండెన్సీలో ఉండడం వల్ల అవి ఆగిపోయాయి. ఆ పెండెన్సీ ఏమిటో మీరు ఆలోచన చేయండి. 610 జీ.ఓ. ఇపుడు ఏమైందంటే, మా తెలంగాణా వచ్చిన తర్వాత చూసుకుందాం, ఇప్పుడెందుకని మాట్లాడుతున్నారు, ఇదండీ వీళ్ల బాధ్యత . మన తెలంగాణా వచ్చిన తర్వాత మన ప్రాజెక్టులను గురించి మాట్లాడుదామంటున్నారు. మొన్న రేసు కారు విషయం గురించి మాట్లాడారు. రేస్ కారు అంశం పోతే తెలంగాణాలోని పేదలకు ఒక్కొక్కరికి మూడు ఎకరాలు ఇస్తామన్నారు. రేసు కారు పోయింది కదా, ఇక ఇవ్వండి. అమ్ముతామన్నారు కదా, మొత్తం అమ్మి ఇవ్వండి. దానికి సంబంధించి మేము చేసిందీ లేదు, అక్వైర్ చేసిందీ లేదు, అసలు ప్రాజెక్టే రాలేదు,కేవలం అది కాగితాల మీద వుంటెనే అన్ని విధాలుగా మీరు చెప్పారు. ఢిల్లీకి వెళ్లి నిజాం నగలు తీసుకొచ్చి వాటిని అమ్మి తెలంగాణాలో ప్రాజెక్టులు కడతామంటిరి కదా, తీసుకరండి. నిజాం నగలను తీసుకొచ్చి వాటిని అమ్మి ఆ డబ్బుతో కేవలం తెలంగాణాలోనే ప్రాజెక్టులు కడతామని ముఖ్యమంత్రిగారికి చెప్పండి. అవేమీ చెప్పకుండా తమాషా చేసుకుంటూ, రోజూ డిన్నర్లు, పార్టీలు చేసుకుంటున్నారు. రోజు బిర్యానీ వంటకాలు తయారు చేసి, అవసరం వున్న వారిని పిలిచి దావత్తులు చేసుకోవడమే సరిపోతోంది మీకు . అధ్యక్షా, తెలంగాణాలో ఒక విధానం వుంది. వెనుకబడిన ఈ ప్రాంతంలో వుండే కొంత మంది పెత్తందార్లు ఎవరైతే అధికారంలో వుంటారో వాళ్లను పిలిపించి, వారికి బ్రహ్మాండమైన దావత్తులు ఇచ్చి, బిర్యానీలు తినబెట్టి, వారి మెప్పు పొంది, వాళ్ల ద్వారా అధికారాన్ని పొంది గ్రామాల మీద పడి దోచుకతినే వాళ్లు . ఈరోజు వీళ్లు కూడా అధికారంలో వున్న వాళ్ల చుట్టూ తిరుగుతూ, సోనియాగాంధీ గారిని ఒకదాన్ని పట్టుకుని, మేము ఏదో రకంగా సాధించుకొస్తామని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఏదైనా ఉద్యమం తీయాలంటే ప్రజాస్వామ్యవాదులు తీయాలి, ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్న వాళ్లు తీయాలి, not autocrats. ఈరోజు మీరు ఏమి మాట్లాడుతున్నారు, ఎలా తెలంగాణాను తీసుకరాదలిచారు, తెలంగాణా సమస్యలను పరిష్కారం చేయడానికి మీకేమైనా ఆలోచనా వుంటే తెలియజేయండి. రోజూ ఒక మాట మాట్లాడుతున్నారు. ఈ ప్రాంతంపై ఏమి ప్రేమ వుంది, ఈ ప్రాంతానికి మీరు ఏమి చేయదలుచుకున్నారో స్పష్టంగా ఇంతవరకూ ఒక్కటి కూడా చెప్పలేదు. తెలంగాణా వచ్చిన తర్వాత మాట్లాడుకుందామని చెబుతున్నారే తప్ప డెబ్భై రోజులైంది ఈనాటి వరకు ఈ ప్రాంతానికి మీరు ఒక కొత్త పథకం గాని ఏదైనా తీసుకొచ్చారా? సోనియా గాంధీతో సెల్‌ఫోనులో మాట్లాడుతున్నానంటారు, సోనియా గాంధీ దీనిపై ఇప్పుడే చెబుతారని అంటారు, మీరేమైనా ఈ ప్రాంతానికి ఒక కొత్త విషయం తీసుకొచ్చారా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, పొద్దున రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. He started his speech with one serious objection. you were in the Chair Sir. అదే మంటే, మీరు ఈవిధంగా సోనియాగాంధీని పొగుడుతున్నారు, అడ్వర్టయిజ్ చేస్తున్నారు, మావో తో, మహాత్మాగాంధీతో ఆమెను పోలుస్తున్నారు, ఏమిటిది అని ప్రశ్నించారు. అధ్యక్షా, వీళ్లు ఆమెను ఏకంగా శ్రీరామచంద్రుడితో పోల్చారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను. చరిత్ర తెలిసిన వాళ్లెవరూ కూడా ఆ విధంగా మాట్లాడరు. అధ్యక్షా, last 20th Century లో , మానవ చరిత్రలో ఇద్దరు మహానుభావులను నేను చాలా రెస్పెక్ట్ చేస్తాను . The greatest personalities, I can say, one is Mavo and another one is Mahatma Gandhi . These two persons though they never met each other, వాళ్ల ఒక్క పిలుపుతో కోట్లాది మంది ప్రజలు వారి బాటలో నడిచారు, ప్రపంచ చరిత్రను ప్రభావితం చేసిన మహానుభావులు సార్ వాళ్లు . సార్, నేను చైనాకు పోయినపుడు మావో విగ్రహం దగ్గరకి వెళ్లి

చూశాను, చూడగానే ఆ క్షణంలో నేను ఎంతో పులకించిపోయాను. The way he contributed to the human kind తెలుసుకోండి. మహాత్మాగాంధీతో, మావోతో సోనియాగాంధీని మీరు పోల్చుకుంటున్నారు. కాని అసలు రహస్యం అది కాదు సార్. శ్రీరామచంద్రునితో పోల్చుకోవడం కాదు. చంద్రశేఖర్ రావేమో సోనియా గాంధీతో మాట్లాడు తున్నాని అంటాడు, ఆయన లోపల వీళ్లు బయట . ముఖ్యమంత్రిగా వుండి ఈయన బయట కూర్చుంటే , నేను ఇప్పుడే సోనియాగాంధీతో మాట్లాడి బయటకు వస్తున్నానని ఆయన చెబు తారు. ఆయనకంటె ఎక్కువగా పొగడాలని తాపత్రయపడుతున్నారు. ఆయన ఎప్పుడూ వాళ్ల చుట్టూ చేరి ఏమి చేస్తున్నాడనే చిక్కులో పడి ఒకరి మీద ఒకరు పోటీ పడి చేస్తున్నారే గాని యాక్చ్యువల్‌గా మీరు ఈ రాష్ట్రా నికి ఏమి చేయదలుచుకున్నారో చెప్పండి. ఈ వెనుకబడిన ప్రాంతానికి ఏమి చేయదలుచు కున్నారో ఒక స్పష్టత లేని నిస్సహాయులు, అసమర్థులు, రాజకీయ దివాలాకోరుతనం పున్న మీరు ఈరోజు మమ్ములను బెదిరిస్తున్నారా? మాగురించి మాట్లాడుతారా? ఈనాడు ఏదో చెబుతున్నారు, అలిపిరి సంఘటన జరిగిన తర్వాత ఏదో ద్రోహం చేయబోయామంటున్నారు. At that time, I was the Home Minister of the State. I knew what was my responsibility on that day. ఎపుడైతే సెంబర్ పన్ పొజిషన్‌లో పున్న వ్యక్తిపై దాడి జరిగిందో, it was my duty to inform to the State what was going on. It was my duty to inform to my colleagues what was going on. I had done my duty on that day. రాత్రి 8,9 గంటల ప్రాంతంలో మీటింగు పెట్టాను. ఒక్కసారిగా అందరిలో ఆందోళన మొదలైంది . మా నాయ కునికి ఏమి జరిగింది, మా నాయకుడు ఎలా పున్నాడు అనే దానిపై సమాచారం తెప్పించుకుని మేమంతా ఆరోజు మాట్లాడుకున్నాం .

రా.8.50

ఇమ్మిడియేట్‌గా we arrived by flight from Chennai and we have made several arrangements. ఆ రోజున స్పెషల్ డాక్టర్స్ అందరినీ పిలిపించి నా డ్యూటీ నేను చేశాను. ఏదో మనిషి బావిలో పడితే తాడు కోసం పరిగెత్తడం కన్నా, ఆ టైమ్‌లో ఒక సీనియర్ మినిస్టర్‌గా ఆ టైమ్‌లో చేయపలసిన డ్యూటీని రెస్పాన్సిబుల్‌గా డిశార్చ్ చేశాను తప్ప ఇంకొకటి కాదు. అటువంటి దివాళాకోరుతనపు ఆలోచనలు మీకు వస్తాయి తప్ప మాకు రావు.

సరే, టిఆర్ఎస్ యొక్క భవిష్యత్ ఏమిటో త్వరలోనే తెలుస్తుంది. నా రిక్వెస్టుల్లా 610 జి.ఓ.పైన కొంత exercise జరిగింది. My only request to this government is that many other departments have to be reviewed. ఇంకా కొన్ని డిపార్టుమెంట్లను రివ్యూ చేయవలసి ఉంది. కాబట్టి again you constitute a House Committee on 610 G.O., so that they can go in depth. మొన్ననే ఇంటిరిమ్ రిపోర్టు చదివాను. ఇంకా కొన్ని ఇంప్లిమెంట్ కావాలి. ఇంకా కొన్ని డిపార్టుమెంట్స్ రివ్యూ జరగవలసి ఉంది. కాబట్టి ఇంకొక కమిటీని ఏర్పాటు చేసినట్లయితే, వాళ్లు చెపుతారు, తీసుకొని వస్తారు, మీరు ఇంప్లిమెంట్ చేయండి. మేము కూడా మా యొక్క అనుభవంతో దానిని ఏ విధంగా తీసుకొని రావాలో తీసుకొని వస్తామని తెలియచేస్తున్నాను. అదే విధంగా టిఆర్ఎస్ వాళ్లు చెపుతున్నారు అదిగో వచ్చేస్తున్నది, అదిగో దిగుతున్నది అనే మాట అంటున్నారు. అది వస్తుందో, పోతుందో నాలుగు రోజుల్లో మనకు తెలిసిపోతుంది. మనకు ఈనాడు కావలసిందల్లా అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా మా రిక్వెస్టు ఏమిటంటే, మీరు టోటల్‌గా.....

MR. SPEAKER: Please conclude now.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మొత్తం ప్రాజెక్టులపైన మీరు రివ్యూ చేయండి. తరువాత మరో ముఖ్యమైన సెక్టార్ వచ్చేసి పవర్ ప్రాజెక్ట్స్. పవర్ ప్రాజెక్ట్స్ పైన, పవర్ సెక్టార్ గురించి మేము మొదట్లోనే చెప్పాము. ఈ రోజు కూడా చెపుతున్నాను. పవర్ సెక్టార్ చాలా ముఖ్యమైన సెక్టార్. దానిని మీరు ఈజీగా తీసుకుంటున్నారు. బడ్జెట్ కేటాయింపులు సరిగా చేయలేదు. మీరు మాఫీలు చేస్తున్నారు. దానికి సరిపడ ప్రొవిజన్ ఇవ్వడం లేదు. ఈ సెక్టార్ కొలాప్స్ అయిపోతుంది. I would like to give one example. Punjab is the richest state in the country. అయితే వారు పవర్ సెక్టార్‌లో చేసిన పొరపాట్ల వల్ల ఈ రోజు అక్కడ ప్రజలకు కరెంట్ ఇవ్వలేకపోతున్నారు. మొన్న నేను పంజాబ్‌లో చూశాను. అక్కడి ఎం పి.లు ఇద్దరు ముగ్గురు ఇక్కడకు వచ్చారు, వాళ్లు చెపుతున్నారు. 8 గంటల నుండి 2 గంటల వరకే కరెంట్ ఇస్తున్నారు. షాపులకు పవర్ ఇచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా అక్కడ పవర్ సెక్టార్ కొలాప్స్ అయిపోతున్నది. అంతా గందరగోళంలో పడ్డారు. కాబట్టి మీరు కళ్లు తెరవకపోతే, ఇక్కడ కూడా అటువంటి situation రాబోతున్నది. ఆల్‌రెడీ మన పవర్ సెక్టార్ ఎన్నో రకాల ఇబ్బందులతో ఉంది. ప్రతి సంవత్సరం 18 పర్సెంట్ గ్రోత్ రేటు ఉన్న సెక్టార్ ఇది. 18 పర్సెంట్ మామూలు విషయం కాదు. You have to add 2000 MWs. దానికి డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లైన్స్ కావాలి. ప్రొడక్షన్ కావాలి. గతంలో ఉన్న ప్రొడక్షన్‌కు అదనంగా కలిపితే తప్ప పరిస్థితి బాగుపడదు. అందుకు కనీసం 15, 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ఆ సెక్టార్ రివైవ్ కాదు. అడిషన్స్ కాకపోయినా ఉన్న దానిని సర్‌వైవ్ చేసే పరిస్థితి లేదు. అటువంటి ప్రమాదం రాబోతున్నది కాబట్టి, in advance we are cautioning this government. దాని మీద మీరు దృష్టి కేంద్రీకరించడం లేదు. దయచేసి దాని మీద దృష్టి పెట్టండి. దానిని రక్షించండి. అందుకోసం ఈ పవర్ సెక్టార్‌ను మేము ఏ స్టేజ్‌లో ఉంచామో, ఆ స్టేజ్‌లో అయినా దానిని కంటిన్యూ చేయమని చెపుతున్నాము. మేము మీలాగా ఫ్రీగా ఇచ్చి ఉండలేకపోవచ్చు. మాకు ఉన్న బాధలు మాకు ఉన్నాయి, మాకు ఉన్న పాలసీలు మాకు ఉన్నాయి ఆ రోజున. అయితే ఈ రోజు పరిస్థితి ఏమిటి? ఫ్రీగా కరెంట్ ఇస్తామంటున్నారు. మొన్న నేను మా మండలంలోని ఒక ఊరుకి వెళ్లితే రైతులు కరెంట్ లేక ఇబ్బంది పడి, ఎ.ఇ. దగ్గరకు వెళ్లి అయ్యా మా ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది, రిపేర్స్ చేయమంటే, ఫ్రీ కరెంట్ ఇట్లాగే ఉంటుంది, నువ్వు ఏమైనా రూపాయి అయినా కడుతున్నావా చేయడానికి అని సమాధానం చెప్పాడంట. ఆల్‌రెడీ స్టార్ట్ అయిపోయింది. మీరు తెలుసుకోవడం లేదు. కాబట్టి ఫ్రీగా కరెంట్ ఇస్తే ఇట్లాగే ఉంటుంది. కనుక ఈ పరిస్థితుల్లో .....

MR. SPEAKER: It is already 9.00 p.m. When you are going to conclude your speech?

SRI T. DEVENDER GOUD: I am concluding, sir. ఈనాడు మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద 40,50 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టబోతున్నామని చెపుతున్నారు. దాని గురించి ఆలోచన చేయండి. 50 వేల కోట్ల రూ.లకు మీరు ఆల్‌రెడీ బిడ్డింగ్సు కొరకు ముందుకు పోతున్నారు. ప్రీ క్వాలిఫికేషన్ కోసం టెండర్లు పిలిచారు. ఆ విషయం గురించి అడిగితే లేదూ ఆ ఆలోచన చేయడం లేదంటున్నారు. మొన్న అసెంబ్లీలో దీని గురించి అడిగిన తరువాత చూస్తామన్నారు. మీరు చేస్తారనే నమ్మకం లేదు. ఈ అసెంబ్లీ అయిపోయాక ఎక్కడకి తీసుకొనిపోతారో నాకు అయితే అర్థం కావడం లేదు. పది మంది కంట్రాక్టర్లకు conditionalities will be like this అని చెప్పారు. ఇంకొక కంట్రాక్టరు వచ్చి ఆల్‌రెడీ వర్క్ బిగిన్ చేశారు. ఆ విధమైన ఒక ప్రమాదం ఉంది. దయచేసి ....

MR. SPEAKER: I am sorry, please conclude now.

SRI T. DEVENDER GOUD: I am concluding. ఆ విధంగా మనం తీసుకోవలసిన కేర్ మనం తీసుకోవాలి. ఈ రోజు ఏ విధంగా అడ్మినిస్ట్రేషన్ జరుగుతున్నదో ఆలోచన చేయండి. ఈ రోజు accountability పూర్తిగా పోయింది. మీరు ఈ రోజు ఏదో మాట్లాడుతున్నారు బ్రహ్మాండంగా ఉందని. కాని accountability పోయింది. వీళ్ల ముఖ్యమంత్రి ఇప్పుడు రాజీవ్ పల్లె బాట తీసుకున్నారు. తీసుకోవచ్చు, ఎవరైనా ఏ కార్యక్రమం అయినా తీసుకోవచ్చు. అయితే మేము ఆనాడు నమ్మాము జన్మభూమి కార్యక్రమం ఒక ఉన్నతమైన కార్యక్రమం అని.. .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఓహో ఓహో అనసాగారు)

ఆ విధంగా జన్మభూమి కాన్సెప్ట్‌ను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లాము. మేము ప్రజల వద్దకు వెళ్లాము. నేను అయిదు సంవత్సరాలు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పనిచేశాను. అధికార యంత్రాంగం గ్రామాలకు ఒక్కసారి కూడా పోరు ఒక్కొక్క సందర్భంలో. ఎం ఆర్.ఓ.లు, ఎం .డి.ఓ.లు ఏ విధంగా తిరుగుతారో మీకు తెలియనది కాదు. కాబట్టి కనీసం జన్మభూమి పేరుతో అయినా మొత్తం యంత్రాంగం గ్రామాలకు పోయింది. సామాన్య ప్రజలు తమ కనీస సౌకర్యాలను అడిగే హక్కు మా ప్రభుత్వం కల్పించింది. ఆ విధంగా కొన్ని పనులు జరిగాయి. పది అడిగితే, రెండు, మూడైనా అయి ఉండవచ్చు. కాని అడిగే హక్కు మాత్రం కల్పించబడింది. ఈనాడు పల్లె బాట అని పోతున్నారు. మీరు ఈ కార్యక్రమం కింద ఎంత మందితో ఇంటరాక్ట్ అవగల్గుతారు? Is it practically possible? మేము కూడా మంత్రులుగా చేశాము. మేము ఒక జిల్లాకు వెళ్లినట్లయితే, మొత్తం జిల్లా యంత్రాంగం అక్కడే ఉంటుంది. మూడు రోజుల ముందు నుండి arrangements చేయాలి, దానికి కావలసిన exercise చేసుకోవాలి. పల్లెబాటలో మీరు అధికారుల్లో ఏ విధంగా జవాబుదారీతనం తీసుకొని వస్తారు అడ్మినిస్ట్రేషన్ విషయంలో. అది సాధ్యమయ్యేనా ! Is it practicable? .....

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

ఎస్....టెక్నాలజీ మేము వాడాము. మీరు కూడా వాడండి. ఈ రోజు మనమందరం ఆలోచన చేయాలి. అదృష్టవశాత్తు మన ఎం.ఎల్.ఏ.లమందరం ప్రభుత్వంలో ఒక మంచి దశలో ఉన్నాము. మానవ చరిత్రలో ఎవరికీ లేని అవకాశం మనకు ఉంది. Technology is providing opportunities to us. భారతదేశం వైపు మొట్టమొదటిసారిగా ప్రపంచం మన వైపు చూస్తున్నది. ఎన్నడూ గతంలో అలా చూడలేదు. ఈనాడు మన వైపు చూస్తున్నారు. ఈనాడు టెక్నాలజీ రంగంలో మన వాళ్లు ముందుకు వెళ్లిపోతున్నారు. ఆ టెక్నాలజీని వాడుకోండి. ఆ టెక్నాలజీతో మీరు పేదరికం తొలగించండి. దానికి అనేక అవకాశాలున్నాయి. ఆ విధమైన కార్యక్రమాలు తీసుకోవాలి తప్ప, మేము వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టము, మేము ఎవరితోనూ మాట్లాడం, మేము మా పాత పద్ధతుల్లోనే పోతాము, మేము పల్లె బాటలోనే పోతాము అనడం మంచిది కాదు. You use the latest technology. దాని కోసం కావలసిన రిపోర్టులు తెప్పించుకోండి. ఈనాడు cheapest technology మనకు అందుబాటులో ఉంది. దానిని సమస్యలు పరిష్కరించుకోవడానికి, జవాబుదారీతనం తీసుకొని రావడానికి, కరప్షన్ కంట్రోల్ చేయడానికి ఉపయోగించుకోండి. ఒకాయన అయితే పాపం పద్యాలు కూడా పాడి వినిపించాడు....

(అంతరాయం)

ఒకసారి సెక్రటేరియేట్ దగ్గరకు వెళ్లండి. సుల్తాన్ బజార్ కన్నా అధ్వానంగా ఉంది. ఏ ఛాంబర్ అయినా చూడండి అధ్యక్షా, ఎక్కడ చూసినా ఫైరవీలే. పేపర్లో పుంఖాను పుంఖలుగా వస్తున్నాయి. ఆ విధంగా అవినీతి

విచ్చలవిడిగా ఉంది. వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. కనుక ఇటువంటి వాటిని కంట్రోలు చేయాలని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. అడ్వయిజర్స్‌ను మీరు పెట్టుకుంటున్నారు. అడ్వయిజర్స్ గురించి మనం చాలా చర్చ చేశాము.....

MR. SPEAKER: You have to conclude now. You have already taken one hour twenty minutes.

SRI T. DEVENDER GOUD: O.k., sir. నేను కోరుతున్నది ఒక్కటే, ఈ రాష్ట్రంలో మీరు ప్రతి ఒక్క విషయంలో తొందర పడుతున్నారు. మారటోరియం విషయంలో తొందర పడ్డారు. ముస్లిం రిజర్వేషన్ విషయంలో తొందర పడ్డారు. నేను ఆ రోజే గట్టిగా చెప్పాను ఇది నిలవదని. మీరు సరైన exercise లేకుండా తీసుకుని వస్తున్నారు, సమస్యలు వస్తాయని చెప్పాము...

(శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి అంతరాయం)

అయ్యా !నీకు టిక్కెట్ ఇవ్వకపోతే, ఏదో పార్టీ గుర్తుతో గెలిచి వచ్చావు. అబ్బబ్బ, ఈయనకు ఏదో ఒకటి ఇవ్వండయ్యా, ఈయనతో పడలేకపోతున్నాము. ఆయన గోల భరించలేకుండా ఉన్నాము.

అధ్యక్షా, మీరు ఆ రకంగా అన్ని విషయాల్లోనూ hasty decisions తీసుకుంటున్నారు.

రా.9.00

ఇంతవరకూ మీరు చెప్పిన కార్యక్రమాలలో ఎక్సెప్ట్ పవర్ బిల్స్ విద్యుత్ బకాయిలు మాఫీ చేసుకున్న నిర్ణయం తప్ప ఏం కొత్త నిర్ణయం తీసుకున్నారు? ఆ రోజు మేము ముక్కు పిండి వసూలు చేస్తే బకాయిలు రూ.1300 కోట్లు ఉండేవా? ఆ విధంగా చూసీ చూడనట్లు ఉండేవాళ్లం. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్త పడేవాళ్లం.

ఈ రోజు మీరు ఆ ఒక్క పాజిటివ్ నిర్ణయం తప్ప మరో నిర్ణయం ఏదైనా చేశారా? ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులలో ఖచ్చితంగా, మారటోరియం పెట్టి, రైతాంగాన్ని ఇబ్బంది పెట్టారు. ముస్లిముల రిజర్వేషను తీసుకువచ్చి, మేమెంత చెప్పినా వినకుండా కోర్టులో పడేశారు. దీనిని ఏమి చేయాలో తెలియని పరిస్థితి. హెల్ప్ లైన్సు అన్నారు. అవి హెల్ప్‌లెస్ లైన్సు అయిపోయాయి. కొత్త పద్ధతిలో రోజుకు ఒక జీవో ఇస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇస్తున్నారు. దిక్కుతోచని దిశలో వేలాది కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కడతామంటున్నారు. నీళ్లున్నాయా లేవా, పర్మిషన్సు ఉన్నాయా లేవా అనేది చూడకుండా అయోమయ పరిస్థితులలో ఈనాడు సాగునీటి మీద పోతున్నారు. తొందరపాటు నిర్ణయం వల్ల రాష్ట్రం నష్టపోతోంది. దయచేసి, ప్రతీదీ తొందరపాటుగా ఆలోచన చేయకండి. ప్రాబ్లెం వస్తే ఎక్స్‌పర్టులను పిలవండి. ఆల్‌పార్టీ మీటింగు పిలవండి. ఇదీ కాకుండా అదీ కాకుండా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనుకబాటు తనం వైపు నెట్టేస్తున్నారు. 5 సంవత్సరాల టైము ఉందంటున్నారు. ఒక్క మెతుకు ముట్టుకుంటే తెలుస్తుంది వీళ్ల ఆలోచనా ధోరణి. ఈ ఆలోచనలతో ముందుకుపోతే రాష్ట్రం నష్టపోతోంది. దయచేసి, నిదానంగా ఆలోచించి, ప్రజోపకరమైన పనులు చేపట్టండి .

9 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఈ రోజు అధికారం మీ చేతిలోకి వచ్చింది. రకరకాల పొత్తులు పెట్టుకున్నారు. రకరకాల హామీలు ఇచ్చారు. ఏదో రకంగా మోసం చేసి, అధికారంలోకి వచ్చారు. కనీసం

ఇప్పుడైనా అధికారంలోకి వచ్చేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సేవ్ చేసే విధంగా, మెచ్చుకునే విధంగా చరిత్రలో మిగిలిపోవాలి గానీ చరిత్ర హీనులుగా, అవగాహన లేని వ్యక్తులుగా మిగిలిపోయే పరిస్థితి బాగా లేదు. ఆ విధంగా ఉండవద్దని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి (పసపర్తి): అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు 610 జీవో విషయంలో చాలా మాటలు మాట్లాడేరు. 610 జీవో విషయంలో ఆనాడు సభాసంఘం ఇంటెరిం రిపోర్టు ఇచ్చారు. దానిలో వారు నిర్వహిస్తున్న పోలీసు శాఖలో 6 వేల మంది కానిస్టేబుల్స్ ఆరు సూత్రాల పథకాన్ని ఉల్లంఘించి, ఉద్యోగాలు పొందడం జరిగింది. వారిని వెనక్కి పంపించాలని క్లియర్‌గా రికమెండ్ చేయడం జరిగింది. దాదాపు 250 మంది ఎస్.ఐ.లు అన్యాక్రాంతంగా ఉద్యోగాలు చేస్తున్నారు ఈ ప్రాంతంలో. వారిని వెనక్కు పంపమని చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఈ హైదరాబాదు పట్టణంలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ చదువుకున్న యువకులే దొరకలేదా ఈ 6 వేల కానిస్టేబుల్సును రిక్రూట్ చేయడానికి? ఈనాడు రాజశేఖర రెడ్డి గారు చాలా క్లియర్‌గా మేము 610 జీవోకు కట్టుబడి ఉన్నామని, ఆ విషయంలో సభా సంఘం ఇచ్చిన రికమెండేషను అమలు చేస్తామని అన్నారు. వారు – మేము ఇంటెరిం రిపోర్టును ఇంప్లిమెంట్ చేశామంటున్నారు. ఆనాడు కేవలం ఒక్క ఎక్సైజు శాఖ మాత్రమే ఇంప్లిమెంటు చేశారు. ఆనాడు హోం మినిస్టరు గా వారి పైన బాధ్యత లేదా అని అడుగుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చి 75 రోజులవుతోంది, మీరేం చేశారో చెప్పండి అన్నారు. ఒక విద్యుత్ బకాయిల మాఫీ, ఉచిత విద్యుత్తు తప్ప ఏం చేయ లేదంటున్నారు. మళ్లీ వారే అంటున్నారు, తొందరపడవద్దు, తొందర పడవద్దు, తొందరపడి చేస్తే ఏదో అయిపోతుంది అంటూ వారే కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఒక పక్క ఏం చేశారంటారు, ఇంకో పక్క తొందర పడవద్దంటారు, ఏది నిజమో ఏది అబద్ధమో వారే తేల్చుకోవాలి.

SRI T. DEVENDER GOUD: I want to clarify to my learned friend. అధ్యక్షా, 610 జీవో పైన ఇంటెరిం రిపోర్టు ఇచ్చారు. వారు చెప్పినట్లు ఒకటి కాదు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరో రెండు మూడు డిపార్టుమెంట్సు క్లారిఫై చేశాము. పోలీసు డిపార్టుమెంటులో there were two issues in police department. మేము కూడా చెప్పాము. Let him verify. Even though there was lot of resistance, I have implemented it in the new recruitment. ఆ విధంగా న్యూ రిక్రూట్‌మెంటు ఎలా చేశాము.

Immediately, the day I received the report, I have convened a meeting with the senior officials. We have taken a decision on that day. తర్వాత వచ్చే బ్యాక్‌లాగ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని, -- because a case was pending in the Supreme Court and because సర్వీసు మేటర్సు ఇన్‌వాల్వు అయి ఉంటాయి కాబట్టి, I took a decision in the police department because it is a very important department. గందరగోళం అయిపోతుందని. ఇమీడియెట్‌గా పర్‌న్యూ చేయమని సుప్రీం కోర్టులో లాయర్సుని పెట్టాము. అదే అడగదలచుకున్నాను. రీకానిస్టిట్యూట్ చేయమని చెబుతున్నాను. సుప్రీం కోర్టులో ఏం ప్రాసెస్ అవుతోంది, ఏం చర్య తీసుకోవాలి అనేది వర్కవుట్ చేశాను. ఇదే కాకుండా ఇతర డిపార్టుమెంట్సు ఇంకా రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఏనాడూ మేము వెనక్కి పోలేదు. జడ్‌పి ఛైర్మన్‌గా

I was the first person to open this issue. రంగారెడ్డి జిల్లాలో స్టార్టు చేశాము. అదే పద్ధతిలో కంటిన్యూ చేసి మీ పార్టీలో చేసిన అన్యాయాలను సరి చేసుకుంటూ వచ్చాము.

డా. జి. విజయ రామారావు : గిర్‌గ్లాని రిపోర్టును తొక్కి పెట్టారు. ఆ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాలి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Nothing is going into records.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ 12 గంటలకు ప్రారంభమైంది. సరిగా 9 గంటల 10 నిమిషాలైందిప్పుడు. నేను కొంచెం సేపు తీసుకుంటే, 10 గంటలు దాటుతుంది. చాలామంది మిత్రులు చాలా మంచి సూచనలు చేశారు. మిత్రులు రామకృష్ణుడు గారు, మనోహర్ గారు, నోముల నరసింహయ్య గారు, వెంకట రెడ్డి గారు, సోదరీమణి అరుణ గారు, ఎం. సత్యనారాయణ రెడ్డి గారు, కె. రాములు గారు, కిషన్ రెడ్డి గారు, ఒవైసీ గారు, శ్రీధర్ బాబు గారు, దేవేందర్ గౌడ్ గారు మొత్తం 11 మంది మాట్లాడేరు. వారు చెప్పిన మాటలను ప్రభుత్వం పెడ చెవిన పెట్టే ఆలోచన లేదు. మంచి మాటలు ఎవరు చెప్పినా వినదగినవే. ఆ సూత్రం ప్రకారం నడిచేవాళ్లం. చాలా సలహాలు రామకృష్ణుడు గారు చెప్పారు. దేవేందర్ గౌడ్ గారు తమ అనుభవాలు చెప్పారు. మంచిని తీసుకుని, చెడు ఉంటే వాటిని మాత్రమే విసర్జిస్తాము తప్ప వేరే కాదు.

రా . 9 . 10

ఈ ధీమ్ మొట్టమొదట నుండి కనిపిస్తున్నది . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాసివ్ మ్యాన్‌డేట్ కావడమే కాకుండా మ్యాసివ్ ప్రోగ్రాం పెట్టారు . ఇరిగేషన్ ప్రాజెక్టులు మొత్తం పూర్తిచేస్తామని అంటున్నారు, రు. 46 వేల కోట్ల రూపాయల డబ్బు తెస్తామని అంటున్నారు . ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తున్నారు . పనులు పూర్తిచేస్తున్నారు, ఇవన్నీ చూచి, ఇక్కడ నిజంగా అవుతున్నది కనుక అవుతాయో కాదో అనే సందేహం ఉంటే వారి సలహా అంగీకరిస్తాను . కానీ అలా కాకుండా, ఏదో అవుతుంది, నిజంగా వాళ్లంతా చేసేట్లు వున్నారు . ఈ ప్రాజెక్టులు అయితే మన సంగతి ఏమిటి అనే బాధ, ఆవేదనతో కూడా – కొంచెంసేపు ఆగు, మిత్రమా, జనార్ధన రెడ్డిగారూ, ఇంకా నేను మొదలు పెట్టకుండానే ఎట్లా ? దేవేందర్ గౌడ్‌గారు ఒక మాట అన్నారు . నేను చాలాసార్లు చెప్పాను, అయినా, మళ్లీ రిపీట్ చేస్తే ఆయనను స్తోత్రపాఠం చేసినట్లు, చంద్రబాబు నాయుడును విస్మరించినట్లు, వాళ్లిద్దరి మధ్య పేచీ వస్తుంది అని, దేవేందర్ గౌడ్‌గారు మంచివాడు అని మరీ మరీ అనను . టెండర్లు పిలుస్తున్నారని పత్రికలలో వస్తున్నాయి అన్నారు . . మేము డైరెక్ట్‌గా చంద్రబాబు నాయుడుగారిని, మిమ్ములను ఇద్దరినీ ఒక ప్రశ్న వేస్తున్నాను . జూరాల ప్రాజెక్టు ఎక్విప్‌మెంట్ కోసం ప్రాజెక్టుకు క్లియరెన్స్ 1992 లో వస్తే, 2004 వరకు కదిలీ కదలకుండా, 2004 , ఏప్రిల్‌లో మొదటి దఫా ఎన్నికలు , మళ్లీ 26 న రెండవ దఫా ఎన్నికలు ఐపోయి, కౌంటింగ్ మిగిలి ఉండగా, రు 362 కోట్ల 78 లక్షల ఎక్విప్‌మెంట్‌కు ఆర్డర్ ఇవ్వడం ఏనాటి నీతి ? ఏ దేశం చెప్పింది ? ఎవరు చెప్పారండీ ఇది ? కేర్ టేకర్ గవర్నమెంట్ టైం కూడా ఐపోయింది . ఎన్నికల పెట్టెలు తెరవాలి, చూడాలి .

(అంతరాయం)

మీరు ఇప్పుడు కాదు చివరకు మాట్లాడాలి . అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు టెండర్ల భాగవతం ఎత్తకపోతే, నేను మాట్లాడవలసిన అవసరం లేదు . మీరు టెండర్ల భాగవతం ఎత్తితే నేను మీ భాగవతం చెప్పనక్కరలేదా ? చెప్పకపోతే చెప్పకుండా పారిపోయాడని మీరే అంటారు.. అందుకనే చెబుతున్నాను .

(అంతరాయం)

I am not yielding. ఇప్పటికే చాలా టైం అయింది . అడిగితే చంద్రబాబు నాయుడుగారు క్లారిఫికేషన్ అడుగవచ్చు . మీకు సందేహం వస్తే నన్ను అడగండి . అంతే కానీ మొదలు పెట్టీ పెట్టకుండానే ఈ విధంగా మాట్లాడితే బహుశా, నిజాలు వినే ఓపికగానీ , శక్తి గానీ మీకు లేదని జనం అనుకుంటారు . గుర్తు పెట్టుకోండి .

(అంతరాయం)

అధ్యక్షా, శాసనసభ సమావేశాలు మొదలుపెట్టి ఈ రోజుతో 28 రోజులయింది . నిన్నటి వరకు , 28వ తేదీ సాయంత్రం వరకు I am not yielding. ఎన్ని వందల క్లారిఫికేషన్లు అడిగినా జవాబు చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను .

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః ఇన్ని గంటలు చర్చ జరిగింది . కూర్చోండి .

శ్రీ కె రోశయ్య ః ఏదీ చెప్పకుండానే ఒక్కమాటకే మెలికలు తిరిగిపోతే ఎట్లా ? ఇంకా చాలా వున్నాయి . అంత మెలికలు తిరగవద్దు, కూర్చోండి .

మిస్టర్ స్పీకర్ ః. I will come back.

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, నేను ఈల్డ్ అవుతున్నానా ? చెప్పండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మీరే చూశారు, చాలా గమ్మున కూర్చున్నాను . గుమ్మడికాయలదొంగ అందరికీ తెలుసు, మీరు ఏమి మాట్లాడుతున్నారో అన్నీ తెలుసు .

(అంతరాయం)

ఇది 28 రోజుల నుండి చూస్తున్నాము . ఇప్పుడు మేము అధికారంలో లేము, అపోజిషన్‌లో ఉన్నాము . ఒకటి గుర్తు పెట్టుకోండి, ఆర్‌టిపిఎస్, బిటిపిఎస్ , కొత్తగూడెం గానీ, జూరాల హైడల్ గానీ జెన్‌కో చేస్తారు . ఆయన కూడా పవర్ మినిస్టరుగా చేశారు . ఇప్పుడు చేస్తున్నారు . ఆ ఫైల్స్ ఇప్పుడు చూస్తున్నారు . మీరు ఇంకా ముందుకు వెళ్లి మేము చేసిన ఫైల్ రెవ్యూ చేసుకుని ఏ యాక్షన్ తీసుకున్నా నాకు బాధ లేదు . మిగిలిన ఫైల్స్ తిరిగి గవర్నమెంట్‌కు పంపాను . జూరాల కు సంబంధించి కర్ణాటకతో డిస్‌ప్యూట్ ఉంది . వాటిని సార్టవుట్ చేసి ఫైనలైజ్ చేశారు తప్ప ఇంకొకటి కాదు . మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటిపైన 12 ఎంక్వయిరీలు వేశారు . 12 కాదు రోశయ్యగారూ, ముఖ్యమంత్రిగారు ఇక్కడలేరు, ఎన్ని ఎంక్వయిరీలు వేసుకున్నా భయం లేదు . బాధపడే పనిలేదు . ఈ హౌస్‌లో చూశారు .

మంత్రిగారు ఐ మ్యాక్స్ ధియేటర్ గురించి, అంతా కరక్టు గా జరిగిందంటే ఎంక్వయిరీ వేసుకున్నారు షుగర్‌ఫ్యాక్టరీ అయితే చెప్పాల్సిన అవసరం లేదు . ఇవన్నీ బాధపడలేదు . చాలా స్పష్టంగా మీరు ఎలిగేషన్స్ చేసినపుడు ఇంకొక ఎంక్వయిరీ వేసుకోండి . అందులో తప్పులుంటే పనిష్ చేయండి లేకపోతే క్యాన్సిల్ చేయండి మీ మినిస్టరుగారు ఉదయం సబ్ కమిటీకి కూర్చున్నారు . మేము 143 ఎకరాల భూమి ఇచ్చాము . ఇంకా చాలా ఇచ్చాము . దీనిని ఎంక్వయరీ చేయించి క్యాన్సిల్ చేయండి . మీకు అధికారం ఉంది, ఇంకా కావాలంటే ఎంక్వయరీ చేసుకుని పనిష్ చేయండి గానీ బురదచల్లే కార్యక్రమం చేయడం మంచిది కాదు . మేము రెచ్చగొట్టే ప్రయత్నం చేయడంలేదు . దీని ప్రాధాన్యత దృష్ట్యా, ప్రభుత్వం టెండర్లు వేయడంతో వాస్తవాలు చెప్పారు . మీ దగ్గర సమాచారం ఉంటే ఏ విధంగా సమాధానం చెప్పాలో చెప్పండి గానీ యాక్ట్ చేస్తూ, డ్యాన్సింగ్ చేస్తూ, ఇది పెద్దరికం కాదని తెలియజేస్తూ, మమ్ములను రెచ్చగొడితే ప్రయోజనం ఉంటుందని భావించవద్దని మనవిచేస్తూ, ఈ జూరాల విషయంలో మీరు కూడా ఒకటి ఆలోచించాలి, ఎంత రెచ్చగొట్టినా, రెచ్చిపోకుండా చాలా ..... మీరు ఈ విధంగా మైక్ కట్ చేయడం కరక్టు కాదు . జూరాల విషయంలో ఏ ఎంక్వయరీ వేసినా, ఇమీడియట్‌గా క్యాన్సిల్ చేసి, మేము వింటున్నాము , పేపర్లో చూస్తున్నాము, జూరాల విషయంలో పనులు నిలిపివేసి , ఎందుకు నిలిపివేశారో నాకు అర్థం కాలేదు గానీ, క్యాన్సిల్ చేయించి, ఎంక్వయిరీ వేయించి ఎవరు తప్పుచేసినా, వారిపై యాక్షన్ తీసుకోవాలని గవర్నమెంట్‌ను డిమాండ్ చేస్తున్నాను .

రా.9.20

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు ఒక ప్రశ్న లేవనెత్తి, పత్రికలలో వచ్చిన ఒక వార్త ఆధారంగా, టెండర్లు ఖాయం కాకుండానే మొన్న మాట్లాడారు. ఈవాళ మళ్లీ పత్రికలలో చాలా వస్తున్నాయి, టెండర్లన్నీ ఏవేవో చేస్తున్నారని అంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వంలో మంత్రిగా, అప్రాప్రియేషన్ బిల్‌కు సమాధానం చెప్పవలసిన మంత్రిగా, నేను జవాబు చెప్పాలంటారా, అక్కర లేదా ?

నేను ఒక్కటే అడుగుతున్నాను. 20, ఏప్రిల్ 2004 నాడు మొదటి దఫా ఎన్నికలు జరిగాయి. 26 నాడు రెండవ దఫా ఎన్నికలు అయ్యాయి. మీరు కేర్ టేకర్ గవర్నమెంట్‌గా వుండి అప్పటికి 6 నెలల టైమ్ దాటిపోయింది. 11వ తారీఖున కౌంటింగ్ కాబోతోంది. 28వ తారీఖున మీకు తెలియకుండానే ట్రాన్స్కో ఎంత ఇండిపెండెంట్ బాడీ అయినప్పటికీ కూడా ఈ ఆర్డర్‌ను మీకు తెలియకుండానే, మీ నోటీస్‌లో లేకుండానే ఇచ్చిందని నన్ను అనుకోమంటారా ?

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా, దయచేసి గుర్తు తెచ్చుకోండి బాబు గారూ, ఆయన ఒక్క మాటన్నారు. నేను అమెరికాలో వున్నాను, నేను జర్మనీలో వున్నాను, నేను జపాన్‌లో వున్నాను. నేను ఒక్క బటన్ నొక్కితే ప్రపంచమంతా సాక్షాత్కారం అవుతుందని అన్నారు. ప్రపంచం సంగతి దేవుడెరుగు కాని, మీ ఆధీనంలో వున్న ట్రాన్స్కో వారు 28-4 నాడు ఒక ఆర్డర్ ఇస్తే, మీకు తెలియకుండానే జరిగిందని అనుకోమంటారు. ఒ.కె., ఆ మాట కూడా నేను అంగీకరిస్తాను. 'నాకు తెలియకుండానే జరిగింద'ని మీరు అంటే, నేను అంగీకరించడానికి తయారుగా వున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం)

అధ్యక్షా, నాకు ఏమనిపిస్తోందంటే, వారిలో ఏదో ఒక రకమైన పరివర్తన కనపడుతోంది. మాట్లాడితే రావడం, ' అది రద్దు చేయండి, ఇది రద్దు చేయండి ' అని అంటుంటే, గతంలో చేసిన పనులన్నీ తప్పని ఇప్పుడు వివేకంతో ఆలోచించి చెబుతున్నారా ?

శ్రీ పి.కేశవ్ : మీది రద్దుల ప్రభుత్వం, అన్నీ రద్దులే.

శ్రీ కె.రోశయ్య : అయ్యా కేశవ్‌గారూ, కొంచం ఓపిక పట్టండి. యువకుడివి, కొంచం ఆగితే ఎవరిది రద్దుల ప్రభుత్వమో, ఎవరిది ఎంక్వైరీల ప్రభుత్వమో నీకు చదివి వినిపిస్తాను. ఓపిక పట్టు, తొందర పడకు.

శ్రీ పి.కేశవ్ : నేను ఆల్‌రెడీ చదివాను.

శ్రీ కె.రోశయ్య : ఓహో, చదువుకున్నావన్న మాట, సరే. ఇక్కడ జరిగిన చర్చలలో ఎన్నో సందర్భాలలో నేరారోపణలు వచ్చినపుడు విచారణకు ఆదేశించవలసి వచ్చింది. నేను ఆ పరిస్థితులను మళ్లీ వివరించి మీరు కోరితేనే వేసానని కూడా చెప్పను. మేము ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత, మా దృష్టిలో తప్పు జరిగిందని అనుకున్న చోట మీ సలహా ప్రకారం, ' ఒక విచారణ జరపడం మంచిది, మా నిజాయితీ తెలుస్తుందనే ' భావనను మీరు బాహాటంగానే బల్ల గుద్ది మరీ చెప్పిన తరువాత ఎంక్వైరీ వేసాము.

ఏలేరు స్కామ్ మీద కొత్త ఎంక్వైరీ ఏమైనా వేసామా ? మీరే వేసారు. మీరు వేసిన ఎంక్వైరీని మీరే మధ్యలో ఎత్తేస్తే, ప్రభుత్వం సుప్రీం కోర్టుకు చేయవలసిన అపీల్‌ను చేయకుండా వుంటే, సుప్రీం కోర్టుకు మా జనార్ధన రెడ్డిగారు వెళ్లి అపీల్ చేసిన తరువాత, సుప్రీం కోర్ట్ ఒక డైరక్షన్ ఇచ్చి, హైకోర్ట్ ఇచ్చిన తీర్పు తప్పని చెప్పిన తరువాత మీరు ఇమ్మీడియట్‌గా రివైవ్ చేసి వుండాల్సింది. మీరు తప్పు చేసారా, మేము చేసామా ? అది మా ఖాతాలో వేసిన ఎంక్వైరీ కాదు కదా. దానిని తీసివేయండి.

ఆప్కాబ్ లోన్స్ మీద మేమే ఎంక్వైరీ వేసాము. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద మేమే ఎంక్వైరీ వేసాము. ఎందుకంటే చాలా సార్లు చాలా ఆరోపణలు వచ్చాయి. చాలా మంది ' మా మంచితనాన్ని రుజువు చేసుకోవాలని ' అన్నారు. రేషన్ కార్డ్స్ మీద మేమే ఎంక్వైరీ వేసాము. కోనసీమ పవర్ ప్రాజక్ట్ మీద మేమే ఎంక్వైరీ వేసాము. హైటెక్ సిటీ మీద మేమే ఎంక్వైరీ వేసాము. వీకర్ సెక్షన్స్ హౌజింగ్ మీద మేమే ఎంక్వైరీ వేసాము. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ మీద ఎంక్వైరీ వేయలేదు, కేవలం క్యాబినెట్ సబ్‌కమిటీ రెవ్యూ చేస్తోంది. అంతే కాని అది ఎంక్వైరీ కాదు. ఇక చంద్రబాబు నాయుడు గారి పాలనలో 1995-96 లో,

(శ్రీ ఇ.దయాకర రావుచే అంతరాయం)

దయాకర రావు గారూ, కొంచం ఓపిక పట్టండి. మీరు ఒక మాటన్నపుడు మరల నేను రెండు మాటలంటే, చంద్రబాబు నాయుడు గారు ' ఒకటికి నాలుగు అన్నాడు ' అంటారు. ఎట్లా చావమంటావు, ఎక్కడ పడాలి ? మామూలు వాడు ఎవడైనా మీ దెబ్బ తట్టుకోగలడా ? మీరు మాట్లాడుతుంటే నేను కూర్చుని విన్నాను. నేను మాట్లాడుతుంటే ఇంత అసహనమైతే ఎట్లా ?

(సభలో నవ్వులు)

డా. నాగం జనార్ధన రెడ్డి : సర్, ఈ వయస్సులో కూడా రోశయ్య గారు చాలా బలంగా వున్నారు.

శ్రీ కె.రోశయ్య : అయ్యా, నా ఆరోగ్య రహస్యం ఏమీ లేదు. నేను 2 పచ్చి కూరగాయలు, ఒక పూట అన్నము, రొట్టెలు తింటాను, చంద్రబాబు నాయుడు గారి లాగానే ఆరోగ్యంగా వుంటాను. బాగా ఎక్కువగా తింటే, ఒళ్లు వస్తుంది, లేనిపోని రోగాలు వస్తాయి.

(ఈ దశలో డా.నాగం జనార్ధన రెడ్డి లేచి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

అధ్యక్షా, ఇది న్యాయం కాదు. నేను మీ పేరు చెప్పలేదు, కూర్చోండి. అధ్యక్షా, 1995-96లో మొత్తం 21 ఎంక్వైరీలను హౌజ్ కమిటీ రూపంలో వేసారు. nearly 21 House Committees were constituted. House Committee on Corporate Hospitals, on Scholarships, on Prawn Culture, on Dundigal and Bollaram Lands, on Wakf Properties, on Zaheerabad Sugar Factory, on Pushpathota - Tirupathi, on Printing of Text Books, on DCCBs, on Co-operative Societies, on Unathorised lands, on Sirsilk, on Unlawful cutting of stones in Gunadala, on Payment of Minimum Wages in unorganised sectors, on Budan Lands, on Purchase of Machinery, on Tandur Lands, on Secretariat Buildings, on Girijan Co-operative Corporation etc. ఇవి కాక, అప్పట్లో విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా 1994 డిసెంబరు 12వ తేదీ వరకూ వున్నారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారూ, నేను మిమ్మల్ని ఒక రిక్వస్ట్ చేస్తున్నాను. దయచేసి కొంచం నోరు పారేసుకోవడం ఆపమని మీ వాళ్లకు చెప్పండి. నేను ఎక్కడైనా పొరపాటు చేసానని మీకు అనిపిస్తే, మీరు లేచి చెప్పండి. ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటి ? అసలు విషయం మొదలు పెట్టకుండానే, లేచి 10 నిమిషాలు కూడా కాకుండానే ఈ తత్తరపాటు ఎందుకు, కొంచం ఆగండి.

అధ్యక్షా, 1994వ సంవత్సరం డిసెంబర్ 12వ తారీఖు వరకూ విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నారు. ఆ సంవత్సరం ఎన్నికలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆగ్రహానికి గురి కావడం, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఒక ప్రైవేటు ఏజన్సీకి ఇచ్చారని ఒక జుడిషియల్ ఎంక్వైరీ వేసారు. నేను అనేది కంపారిటివ్‌గా చదివారు కదా. మీరు 21 హౌజ్ కమిటీలు, అదీ 1994-95 ఒక్క సంవత్సరం కాలంలోనే వేస్తే, మేము ఇంకా అందులో మూడో వంతులోనే వున్నాము.

నేను అనేకసార్లు చెప్పాను. మేము ఇక్కడకు వచ్చింది ఒక మంచి పరిపాలన, గతంలో కంటే మెరుగైన పరిపాలన, నీతివంతమైన పరిపాలన, ప్రజలకు జవాబుదారీగా వుండే పరిపాలన ఇవ్వడం కోసం. ప్రజలు మమ్మల్ని అందుకోసమే కోరుకున్నారు కాని మీ మీద కక్ష ఎక్కడుందో చెప్పండి. గట్టు దగ్గర ఏమైనా తగాదా వుందా, గనుల దగ్గర ఏమైనా తగాదా వుందా, నీటి దగ్గర తగాదా వుందా ? లేక పిల్లను ఇచ్చి పుచ్చుకున్న చోట ఏమైనా తగాదా వుందా ? మీరు అట్లా ఎందుకు అనుకుంటున్నారు ? మాట్లాడితే తగాదా పెట్టుకున్నట్లుగా ఎందుకంత వైరం తెచ్చుకోవాలి ? మీరు ఎందుకంత కోపం తెచ్చుకోవాలి ?

అట్టు పెడితే అట్టుస్నర. అధ్యక్షా, నేను వారి ఇంటికి వెళ్లాను, ఒక అట్టు పెట్టారు, మరి మా ఇంటికి వచ్చిన తరువాత ఒక మోతాదు ఎక్కువ పెట్టక పోతే ఏమనుకుంటారు ? తప్పదు, ఈ ఎంక్వైరీ రిపోర్ట్స్ వస్తాయి. వచ్చిన తరువాత దాని మీద ఏమి చేయాలనేది చూద్దాము.

రా.9.30

ఇక అసలు విషయానికి వద్దాము. రామకృష్ణుడుగారు పదే పదే మీ రిసోర్సెస్ ఎక్కడ ఉన్నాయో, మీరేమిటో, మీ ఫిస్కల్ డెఫిసిట్ ఏమిటో, మీ సంగతి ఏమిటోఅని అంటున్నారు. చాలా వివరంగా చెప్పారు. అనుభవంతో కూడిన మాటన్నారు. వ్యవసాయానికి 0.3 శాతం పెట్టాము, మీరేమి పెట్టారని మమ్ములను ఉద్ధేశించి వారు అడిగారు. నేను రెండు, మూడు మాటలు చెబుతాను. రామకృష్ణుడుగారిని దయచేసి రికలెక్ట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. 2002-03 రెవెన్యూ డెఫిసిట్ యాక్చుల్స్ ప్రకారంగా రు.3,053.97 లక్షలు, 2003-04 రెవెన్యూ డెఫిసిట్ రివైజ్డ్ రు.2,904.51 లక్షలు, అసలు బడ్జట్‌లో రు.2,131.58 లక్షలు అనుకున్నారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో రు.2,904.50 లక్షలు అయింది. యాక్చుల్స్ వచ్చేసరికి రు.3,053.97 లక్షలు అయింది. మేము ఈ సంవత్సరం రెవెన్యూ డెఫిసిట్‌ని రు.1,970 కోట్లకు కంట్రోల్ చేయగలిగాము. ఎక్స్‌పెండిచర్ పెరుగుతున్నప్పటికి కూడా వారు అనుకున్నట్లుగా పెద్ద పెద్ద కార్యక్రమాలు చేపట్టకపోయినా, రెవెన్యూ డెఫిసిట్‌ని కంట్రోల్ చేసుకోవాలి. ఫిస్కల్ డెఫిసిట్‌ని కంట్రోల్ చేసుకోవాలనే భావనతో మేము ప్రజెంట్ చేసిన బడ్జట్‌లో గత సంవత్సరం ఎస్టిమేట్‌కన్నా, తక్కువగా రు.1,970.50 లక్షలు మాత్రమే చూపించడం జరిగింది.

అదృష్టం కలిసివచ్చింది. కేంద్రంలో చిదంబరంగారు ప్రవేశ పెట్టిన బడ్జట్‌లో రాష్ట్రానికి కొంత అదనపు సాకర్యం కలిగించడం వల్ల మన రాష్ట్రానికి మేము అంచనా వేసుకోలేదు. ఊహించని విధంగా రు.280 కోట్లు కేంద్రం నుండి బడ్జట్ లెవెల్‌లో మనకు వచ్చింది. మనకు అందువల్ల రు.1,970 కోట్లు, రు.1,690 కోట్లకు త గ్గింది. మేము అనుకున్న దాని కన్నా కొంచెం రివైజ్డ్ ఎస్టిమేట్‌లో ఇంకా తగ్గింది. యాక్చ్యల్ వచ్చేసరికి ఎలా ఉంటుందని వారికి సందేహం ఉండవచ్చు. సాధ్యమైనంతవరకూ కంట్రోల్ చేయవచ్చు. వీరు కూడా చేశారు. వీరు కంట్రోల్ చేయాలనుకున్నా కూడా ఒకోసారి క్రాస్ అవుతుంది. అంతేకాకుండా, ఫిస్కల్ డెఫిసిట్ కూడా ఒరిజినల్ రు.7,570 కోట్లు ఉంటుందని అంచనా వేసాము. జి.ఎస్.డి.పి.,లో 3.74 శాతం, కలిసి వచ్చినందువల్ల రు.7,290 కోట్లకే ఫిస్కల్ డెఫిసిట్ తగ్గి జి.ఎస్.డి.పి.,లో 3.6 శాతానికి సర్దుబాటు అయింది. మొన్ననే కేంద్ర ప్రభుత్వంలో చిదంబరంగారు ప్రకటించిన బడ్జట్‌లో రేటాఫ్ ఇంట్రస్ట్ 10.5 శాతం నుండి 9 శాతానికి 1.4.2004 నుండి అమలులోకి వచ్చింది. ఈ సంవత్సరం రు.4,228 కోట్లు కేంద్రం నుండి రుణంగానీ, మరొక విధంగా గానీ తెచ్చుకుందామని అనుకుంటే దాని మీద 10.5 శాతం వడ్డీకి బదులుగా 9 శాతం అయినందుకు రు.31.74 లక్షలు కొంచెం కలిసివచ్చి భారం తగ్గింది.

కేంద్రం ఇచ్చే సహాయంకానీ, మేము చేసేది కానీ ఇందాక మిత్రులు మాట్లాడుతూ, విజన్ 2020 అన్నారు. నేను ఆ పుస్తకాలు చూసాను. బహుశా నేను అనుకున్నాను ఇది ఇండియాలో ప్రింట్ అయిందా,

ఎక్కడ ప్రింట్ అయిందని అనుకున్నాను. ఎంతో అందంగా ఉంది. గ్రాఫ్స్ అంతా బాగున్నాయి. విజన్ 2020కి ఆ నాటి లెక్కల ప్రకారంగా అంచనా రు.37.00 లక్షల కోట్లు కావాలి. పెరుగుదల కూడా 10 శాతం ఆన్యుల్ గ్రోత్ రేట్ పెరుగుతూ, ఈ విధంగా ఎన్‌హ్యాన్స్‌మెంట్ అవుతూ ఉంటుంది. అది కూడా లెక్క వేసుకుంటే అల్టిమేట్‌గా విజన్ 2020 వచ్చేసరికి ఆ ప్రోగ్రామ్ వారు ఆశించిన లక్ష్యంతో స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మారి, తారు రోడ్లన్నీ కూడా, కనీసం బంగారం కాకపోయినా వెండి రోడ్లయి బాగా ఉండడానికి కనీసం రు.74 లక్షల కోట్లయి ఉండాలి. వీరు ఆ నాడు ఆ డాక్యుమెంట్లు తయారుచేశారు. దానికి కొన్ని కోట్లు ఇచ్చారు. మేము అప్పుడు ఎందుకు చేయించారని వారిని అన్నామా, అలా అనలేదు. ఆలోచన సాధ్యం కాదేమోనని ఆలోచించమన్నాము. అప్పుడు వారు where there is a will there is a way అని అన్నారు. మేము నోరు మూసుకుని ఉన్నాము. మూడు సంవత్సరాలు మారిపోయింది. ఏమయ్యింది? అప్పుడు వ్రాసిన డాక్యుమెంట్ కట్టలు లోపల పెట్టారా? ఏమయినా విజన్ కనిపించిందా? అందువల్ల వారు కానీ, నేను కానీ, మరొకరుకానీ ఆలోచన అనేది చేస్తాము. కొన్నిసార్లు ఆలోచనలు ఫలిస్తాయి. కొన్నిసార్లు సరిగ్గా ఫలించవు.

మొదట్లో దేవేందర్‌గౌడ్‌గారు చాలా ఊపుగా చెప్పారు. ప్రాజెక్టులు వచ్చేసరికి మేము అన్నీ చేశాము కానీ, కొన్ని అడ్డం వచ్చినవి చేయలేదని అన్నారు. నిజానికి నేను వారి మాటలు అంగీకరిస్తాను. మేము కూడా దేవుళ్లమని అనుకోవడం లేదు. దేవతలకు కూడా కొన్ని ఇబ్బందులు ఉంటాయి, కాబట్టి ఒక ప్లాన్ మాకు ఉండాలి. మా ఆలోచన ఇప్పుడు కూడా 5 సంవత్సరాల ప్లాన్ తప్ప 20, 25, 50 సంవత్సరాల ప్లాన్ కాదు. ఎందుకంటే, ఈ దేశ స్వాతంత్ర్యం రాకముందు కూడా బాగా గుర్తు చేసుకుంటే, పెద్దలు, రాజేశ్వరరావుగారికి గుర్తు ఉండి ఉంటుంది. 1937 నుండి కూడా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా ఈ దేశానికి ప్లానింగ్ కావాలని మాట్లాడే వారు. కాంగ్రెస్‌లో ప్లానింగ్ కమీషన్ ఒకటి పెట్టుకున్నారు. మొట్టమొదటి నుండి పంచవర్ష ప్రణాళిక గురించే ఆలోచన జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుండి దేశ స్థాయిలోకానీ, రాష్ట్ర స్థాయిలో కానీ మేము 20, 25 సంవత్సరాల ప్లాన్ ఎప్పుడూ తీసుకోలేదు. ఎందుకంటే, ప్రాక్టికల్‌గా ఉండాలి. 5 సంవత్సరాలయితే సరిపోతుంది. మళ్లీ 5 సంవత్సరాలకు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆన్యుల్ ప్లాన్ ఉంటుంది. అందరికి తెలుసు. 2004-05లో వార్షిక ప్రణాళిక మీద రు.13,291.20 లక్షల పెట్టుబడి పెట్టబోతున్నాము. బడ్జట్‌లో చూపించాము. ఇది క్రితం సారి ఆన్యుల్ ప్లాన్ కంటే 21.5 శాతం హెచ్చుఅనే మాట గుర్తు పెట్టుకోవాలి. సెంట్రలీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కలిపితే 2004-05లో ఆన్యుల్ ప్లాన్ రు.15,207.85 లక్షలు అయితే కంపారిటివ్‌గా ఇంక్లూడింగ్ సెంట్రలీ స్పాన్సర్డ్ స్కీమ్స్ 2003-04లో రు.13,175.56 లక్షలు అంటే, ఇన్ని యాంబీషియస్ ప్రోగ్రామ్స్ పెట్టుకున్నా, ఆన్యుల్ ప్లాన్ మీద పెట్టుబడి తగ్గకుండా మా విశ్వాసం ప్రకారంగా, ఇతరత్రా ఖర్చులు ఎన్ని పెట్టినా వార్షిక ప్రణాళికకి తగు మోతాదులో డబ్బు ఖర్చు పెట్టకపోతే ప్రగతిని సాధించలేము. కాబట్టి దానిని భయం అనండి ఏమయినా అనండి.

గత ప్రభుత్వం ఆదరణ, ముందడుగు, చేయూత, రోష్ణి, దీపం, గోపాల మిత్ర, పాల మిత్ర, సుబ్బలక్ష్మి మిత్ర, ఇంపుడు గుంతలు, జల సంరక్షణ, వాటర్ షెడ్, వన సంరక్షణ, అన్నింటికన్నా పెద్దది జన్మభూమి వంటి కార్యక్రమాలు పెట్టారు. వీటన్నింటి మీద పెద్ద ఎత్తున ఖర్చు పెట్టారు. నేను తప్పు పట్టడం లేదు. వారి విశ్వాసం ఈ ప్రోగ్రామ్స్ ద్వారా ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి, వికాసం చెంది సమాజం బాగు పడుతుందనీ, పేద వారికి సహాయం చేయవచ్చని పెట్టారు తప్ప, సమాజం కృంగిపోవాలనికానీ, రాష్ట్రంలో అభివృద్ధి సాగరాదని చంద్రబాబునాయుడుగారుకానీ, వారి ప్రభుత్వంకాని ఆలోచించ లేదు. అయితే వారి ఆలోచన ఆ

రకంగా సాగింది. మేమంతా కన్‌జర్వేటివ్ టైప్. మాకు ఈ కొత్త పేర్లు తెలిసి చావవు. మేము మామూలుగా ఇదివరలో ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఏమి సాధించాము. మనం అనుసరించిన పద్ధతిలో ఏమి సాధించాముఅని చూస్తున్నాము. ఇందాకే దేవేందర్‌గౌడ్‌గారో, రామకృష్ణుడుగారో అన్నట్లుగా ఉంది. ఒకవేళ కరెక్ట్ కాకపోయినా పొరపాటున అని ఉంటే క్షమించమని అంటున్నాను. ఇద్దరిలో ఒకరు అన్నారు. ఈరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 రోజులయింది. ఏమి చేశారని అన్నారు. ఈ దేశంలో 44 సంవత్సరాలు పరిపాలించాము, ఆ మాట మర్చిపోయారా అని తమ ద్వారా రామకృష్ణుడుగారిని అడుగుతున్నాను. బి.హెచ్.ఇ.ఎల్., రామచంద్రాపురంలోనిది వీరి 9 సంవత్సరాల కాలంలో వచ్చింది కదూ? ఐ.డి.బి.ఎల్.,ని ఎన్.డి.ఏ ప్రభుత్వం మూసి వేసింది. వీరి స్నేహం, వీరి సలహాలు తీసుకొని అది మూసివేశారా? హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, హిందుస్తాన్ మిషీన్ టూల్స్, నేషనల్ ఫ్యూల్ కాంప్లెక్స్, ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ లిమిటెడ్, మిథాని., భారత్ డైనమిక్స్ లిమిటెడ్., డి.ఆర్.డి.ఎల్., హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, విశాఖలో బి.హెచ్.పి.వి., షిప్‌యార్డ్, విశాఖ స్టీల్ ప్లాంట్ ఇవన్నీ ఎవరి కాలంలో వచ్చాయి.

రా.9.40

అధ్యక్షా, ఇవన్నీ ఎవరి కాలంలో వచ్చాయి. కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు, రాష్ట్రానికి ఈ పరిశ్రమలు కావాలని కోరితే వారు అంగీకరిస్తే చాలా పెద్ద స్థాయిలో పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చాయి. ఇంకా ఎక్కువగా రావాలని కోరుకున్నాము. నేను ఒకటే చెపుతున్నాను. మీరు 9 సంవత్సరాల పాటు రాష్ట్రంలో పరిపాలన చేశారు. కొంత కాలం పాటు ఢిల్లీలో కేంద్ర మంత్రి వర్గంలో మీ పార్టీ వారు చేరారు. మంత్రులుగా చేరిన వారు, అమ్మో ఆకాశానికి ఎదిగి పోతున్నారని అనుకొన్నారో ఏమో, మంత్రి పదవులు వద్దని అనుకొన్నారు. నేను ఎందుకు ఆ మాట అంటాను అది మీ పార్టీ ఆంతరంగిక వ్యవహారం. అయినా కూడా మీరు 9 సంవత్సరాల పాటు కింగ్‌పిన్‌గా ఉన్నారు. ఎవరు కూర్చోమంటే వారు ప్రధాని కావాలి. మిమ్మల్ని ప్రధాని కమ్మంటే మీరు వద్దన్నారు. నాకు అక్కర లేదు. నాకు రాష్ట్రమే కావాలని అన్నారు. దేవ గౌడని ప్రధానిగా ఉండమన్నారు. దేవగౌడ గారు ఎప్పుడూ అంటుంటారు, చంద్ర బాబునాయుడు దయ వల్ల నేను 11నెలలు ప్రధానిని అయ్యాను. ఆయన ప్రధానమంత్రి అయిన తరువాత, కర్నాటకను మర్చిపోకుండా ఆల్‌మట్టికి రూ.700 కోట్ల స్పెషల్‌గా ఇచ్చారు. ఎత్తు పెంచారు. ఐ.కె. గుజరాల్ ఎవరైనా మీ ప్రమేయం లేకుండా, మీ తోడ్పాటు లేకుండా ప్రధాని అయ్యారా? మీ తోడ్పాటుతోనే ప్రధానులయ్యారు. 9 సంవత్సరాల కాలంలో మీరు ఒక్క ప్రాజెక్టునైనా రాష్ట్రానికి తీసుకు వచ్చారా? తమిళనాడులో కరుణానిధి నా కంటే కొంచెం పెద్ద వాడు. ఆయన నాకు మల్లేనే పరుగెత్త లేడు. కానీ మీరు అట్లా కాదు. అంతర్జాతీయంగా పరిచయాలు ఉన్నవారు. టెలీఫోన్‌లో మీరు 'హలో బుష్ హౌ ఆర్ యు ' , హలో టోనీ బ్లెయర్, వాట్ ఆర్ యు డూయింగ్ అని అడగగల్గే వారు. తమిళనాడు రాష్ట్రానికి మూడు ఆటో మొబాయిల్ కారు ఫ్యాక్టరీలు వస్తే, కర్నాటకుకు మూడు ఆటో మొబాయిల్ ఫ్యాక్టరీలు వస్తే, బాబూ చెప్పండి ఒక్కటైనా మనం తెచ్చుకోగలిగామా, ఎక్కడ వైఫల్యం ఉంది. మాదా వైఫల్యం ఒకసారి ఆలోచించండి. దేవేందర్‌గౌడ్, రామకృష్ణుడు గార్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఏమీ అభివృద్ధి జరగలేదు, జరగలేదని అంటే ఎట్లా ? నాకు ఈ మధ్య ఒక దుబాయి స్నేహితుడు ఒకడు కలిశాడు. ఆయన ఒక ఫొటో చూపించాడు. నాగార్జునసాగర్ తటాకం నిండుగా ఉంది. అధునాతన దేవాలయ నిర్మాత అని ఫొటో ఉంది. జవహర్‌లాల్ నెహ్రూ గారు ఎప్పుడో పోయాడే ఇదేమిటి ఈ ఫొటో ఏమిటా అనుకొన్నాను. ఏమి చేయమంటారు. అధునాతన దేవాలయ నిర్మాత అంటే సత్యనారాయణరావు గారి ఫొటో వేస్తే, ఆయన తో తగాదా పెట్టుకోమంటారా ఎందుకు ఫొటో వేయించుకొన్నావు అని. నేను ఒకటే

అడుగుతున్నాను, మీరు 9 సంవత్సరాలు పరిపాలన చేసి ఏమి సాధించారో చెప్పి, మా ఫెయిల్యూర్స్‌ని చెపితే, స్వీకరించి జవాబు చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రంలో, దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటికి.... వారికీ తెలుసు, వారూ చాలా కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న రోజుల్లో కాంగ్రెస్ చేసిన పనులు వారికి తెలియనివా? స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 33కోట్ల జనాభా ఉంది. అదే 2000 సంవత్సరానికి ఎంత ఉంది? బెంగాల్‌ల్లో కరువు వస్తే, 12 లక్షల మంది అన్నమో రామచంద్రా ఆకలి,ఆకలి అంటూ వీధుల్లో చచ్చిపోయారు. గుజరాత్, రాజస్థాన్‌లలో కరువు పరిస్థితులు వస్తే, లక్షలాది మంది చనిపోయారు. అటువంటి భారతదేశంలో హరిత విప్లవం తీసుకు వచ్చింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ హయాంలో కాదా? 1991లో తెలుగు వాడైన పి.వి. నర్శింహారావు గారు, ప్రధాన మంత్రి అయిన తరువాత, ఆయన ఒకరోజు ఒక మాట చెప్పారు. రోశయ్య ఒక నాడు మనం ఆహార ధాన్యాల కొరతతో సతమతమయ్యాము. బర్మా నుండి అమెరికా నుండి పుచ్చిపోయిన గోధుమలను తెప్పించుకొని తిన్నాము. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పరిస్థితి అది కాదు. ఆనాటి మాట, మన దగ్గర ఉన్న 2కోట్ల 38లక్షల టన్నుల ఆహారధాన్యాలు మన దగ్గర నిల్వ ఉన్నాయి. ఎవరు కొంటారు? ఎవరూ కొనకపోతే, మనం ఎట్లా రైతుకి మార్కెటులో కొంటాం. ఇది ఈనాటి ప్రశ్న అనే మాట చెప్పారు. ఇది వాస్తవం కాదా. ఈ దేశం వంద కోట్ల జనాభాకి చేరిన తరువాత , ఒకవేళ డబ్బులేనటువంటి పేదవారు ఉంటే ఉండవచ్చు, కానీ ఆహార ధాన్యాల కొరత ఉందా? దయచేసి చెప్పండి. ఎవరైనా,ఇదంతా మేమే చేశామంటే.... ప్రొద్దున సత్యనారాయణరెడ్డి గారు చెప్పినట్లు ఫౌండేషన్ ఒకతనుకట్టి, ఫస్ట్ ఫ్లోర్ కట్టి, పై అంతస్తు కట్టిన తరువాత సున్నం వేసిన ఆయన నేనే మొత్తం కట్టానంటే, రిబ్బను కత్తిరించిన ఆయన నేనే కట్టానంటే, అది వేరే విషయం. వ్యవసాయ రంగంలో కానీ, పారిశ్రామిక రంగంలో కానీ, ఈ దేశంలో మనం చూస్తున్న పెద్ద, పెద్ద బ్రాకానంగల్ ఇరిగేషన్ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టులు మన కంటికి కనిపిస్తుంటే, మన రాష్ట్రంలో పోచంపాడు స్టేజ్ 1, నాగార్జునసాగర్, వంశధారా ఫేజ్ 1, శ్రీశైలం .... శ్రీశైలం ప్రాజేక్టు సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉంటే, ఆనాడు, పవర్ నీడ్స్ ఇంత ఉంటాయని ఆయన ఊహించి ఎరగడు. చాలా మంది సంజీవరెడ్డి గారు మామూలుగా చదువు కొన్నారు ఆయనకేమి తెలుసని, నేటితరం అనుకొంటే నేనేమి చెప్పలేను. వాస్తవమైన విజన్ ఉంది. ఆయనకు ముందు చూపు ఉంది. 900 MW పవర్ జనరేట్ చేయడానికి ప్రాజెక్టు కడితే, అప్పుట్లో వరల్డ్ బ్యాంకు ఖాతా తెలియదు, అప్పు ఇచ్చే పడు తెలియడు, మన దగ్గర ఉన్న సొమ్ముతో కట్టాడు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే ప్రస్తావన చేయకండి. మాకు కితాబు ఇవ్వమనను. ఏమీ చేయలేదని అంటే ఎట్లా? మీరేమి చేశారు. అధ్యక్షా, ఒక రాజు గారు కొలువు దీరి ఉన్నారు. ఒక యువకుడు పరుగు పరుగున అక్కడకి వచ్చాడు.

(అంతరాయం)

జనార్ధనరెడ్డి గారు మనిద్దరం కూర్చొనప్పుడు నేను పాట పాడతాను, మీరు డోలు వాయిద్దురుగానీ. అధ్యక్షా, ఒక యువకుడు రాజుగారి కొలువులోకి పరుగు,పరుగున వచ్చి , రాజా, నేను మీకు, మీ భార్యకు సమర్పించడానికి అధునాతనమైన వస్త్రాలు తెచ్చానని అన్నాడు. రాజు అటు, ఇటు చూశాడు. అతని చేతుల్లో ఏమీ లేదు. ఎంటయ్యా అది అని రాజుగారు అన్నాడు. అప్పుడు అతను జేబులోంచి ఒక అగ్గిపెట్టెను తీసి ఇదిగో మీకు 8 గజాల పంచ, నాలుగు గజాల ఉత్తరీయం, రాణీగార్కి కూడా చీరా, పైన వేసుకోడానికి వల్లే అన్ని ఉన్నాయని చేతికి ఇచ్చాడు. రాజు, అగ్గిపెట్టెలో దుస్తులు ఎట్లా పడతాయి అని రాజు తీసుకోబోయాడు. అప్పుడు అతను, ఆగు రాజా అలా తీసి చూడవవద్దు. ' ఎవరైతే తల్లిదండ్రులకు సక్రమంగా కలిగిన సంతానానికి మాత్రమే' అవి కనిపిస్తాయి, మిగతా వారికి కనిపించవు అన్నాడు. రాజు గార్కి డౌట్ వచ్చింది. అగ్గి పెట్టె తీసి చూస్తే, దాంట్లో ఏమీ లేదంటే, ఎప్పుడో పరమపదించిన ఆయన తల్లిని శంకించిన వాడౌతాడు. ప్రక్కనే రాణి

గారు కూర్చొన్నారు. చీర ఏమిటి దీంట్లో ఉందని చూడబోయి, మనకెందుకు వచ్చింది ఎదో సంసారం సక్రమంగా సాగుతోంది. దీంట్లో నాకు ఏమీ కనిపించలేదంటే, రాజుగారు విడాకులు ఇస్తాడేమో అని, ఆ రకంగా దేవతా వస్త్రాలు ధరించినట్లు మీరు చెప్పడం తప్ప ఈ 9 సంవత్సరాల్లో ... అబ్బా .....అబ్బా..... ఎమి అభివృద్ధి చెందింది, ఏమి అభివృద్ధిచెందింది. నేను ఒకటే అడుగుతున్నాను. ఒక మాట చెప్పండి. నా 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో ఇదిగోఈ పరిశ్రమను తెచ్చాను. ఈ కారు ఫ్యాక్టరీ తెచ్చాను, ఈ నీటి పారుదల ప్రాజేక్టుని పూర్తి చేశాను. అని ఒక్కటి చెప్పండి. మాట్లాడకుండా కూర్చోవచ్చు. అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటే.....

(అంతరాయం)

జనార్ధనరెడ్డి గారు, ఉదయం రామకృష్ణుడుగారు రెండు గంటలు మాట్లాడితే సందడిలేకుండా వింటావా.... నేను నిజంగా రెండు గంటలు మాట్లాడితే నీవు ఇంటికి వెళ్లి ఏమి చేసినా, ఏమి తిన్నా, ఏమి చేసినా నిద్ర కూడా పట్టదయ్యా నీకు. నిన్ను నేను అంత ఇబ్బంది పెట్టను.

(అంతరాయం)

రామకృష్ణుడు గారు ఒకమాట అన్నారు. తమరు రికార్డులు చూడండి. ఆయన డినై చేయరనుకొంటున్నాను. కాంగ్రెస్ హయంలో అసలు రెవెన్యూ సర్ప్లస్ ఉందా, ఒక్క ఏడాది తప్ప అని ప్రొద్దున అన్నారు. వారు మర్చే పోయి ఉంటారని వారి ఇన్ఫర్మేషన్ నిమిత్తం మళ్లీ ఒకసారి చెపుతాను.
రా.9.50

అధ్యక్షా, 1980-81 వసంవత్సరంలో రూ. 88 కోట్ల 17లక్షల సర్ప్లస్, 1981-82 లో రూ. 44 కోట్ల, 4 లక్షలు రెవిన్యూ సర్ప్లస్. 1982-83 లో , రూ. 132 కోట్ల 57 లక్షలు . అధ్యక్షా, కొత్త యుగం ప్రారంభం అయింది. టిడిపి అధికారంలోకి వచ్చింది. 1983-84 లో మైనెస్ రూ.88 కోట్ల 57 లక్షలు. 1984-85 లో మైనస్ రూ. 169 కోట్ల 4 లక్షలు. 1985-86 లో మైనస్ రూ. 7 కోట్ల 31 లక్షలు . 1986-87 లో మైనస్ రూ. 188 కోట్ల 45 లక్షలు. 1987-88 లో ప్లస్ రూ. 37 కోట్ల 15 లక్షలు . 1988-89లో రూ. 33 కోట్ల 30 లక్షలు. 1989-90 లో, మైనస్ రూ. 238 కోట్లు. 1990-91 లో అధ్యక్షా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దయచేసి చూడండి. 1989-90 లో రూ. 238 కోట్ల 23 లక్షలు రెవిన్యూ డెఫిసిట్ ఉంది. మేము రాగానే మా దగ్గర మంత్రదండం లేదు. ఏమీ లేకపోయినా మాకు ఉన్నటువంటి పద్ధతులలో పరిపాలన చేయడం వల్ల రెవిన్యూ డెఫిసిట్ హాస్ కమ్ డౌన్ టు రూ. 157 కోట్ల 60 లక్షలు. 1991-92 లో మైనస్ రూ. 169 కోట్ల 57 లక్షలు. 1992-93 లో మైనస్ రూ. 123 కోట్ల 81 లక్షలు. 1993-94 లో 232 కోట్ల 28 లక్షలు రెవిన్యూ సర్ప్లస్‌తో బడ్జెట్‌ను ప్రెజెంట్ చేశాము. అంతే కాదు, వారు ఇందాక ఒక మాటడిగారు. గత మూడు మాసాలుగా ఎలా ఉంది అని.

(అంతరాయం)

అధ్యక్షా, జనార్దన రెడ్డి గారికి అర్థం కావడం లేదు. మేము ఓడిపోయినా, మీరు ఓడిపోయినా, గెలుపు ఓటములు రాజకీయాలలో ఉంటాయి. అవి అనేక కారణాలు దానిలో కాంట్రిబ్యూట్ అవుతాయి. అంతే గానీ , కాదు కాదు, గెలిచినప్పుడు మీ ప్రతిభ అని, ఓడిపోయినప్పుడు చంద్రబాబు నాయుడు చేస్తే మమ్మల్ని ఏమిచేయవంటారని అనడం న్యాయం కాదు. అధ్యక్షా, మన రామకృష్ణుడు గారు మాజీ ఆర్థిక శాఖా మంత్రి . కాబట్టి ఫస్ట్ క్వార్టర్ రిసీప్ట్స్ ఎలా ఉన్నాయి? స్టేట్ ఇన్‌కం ఎలా ఉంది? మీ ఎస్టిమేషన్ ప్రకారం వస్తున్నాయా లేదా? ఎంత బొక్కపడింది? ఏమిటో జాగ్రత్తగా చేయమని హెచ్చరిక చేశారు. దానిని నేను

మంచి సలహాగా తీసుకున్నాను. తీసుకుని ఈ లెక్కలు అన్నీ చూశాను. రూ. 1412 కోట్ల 41 లక్షలు లాస్ట్ ఇయర్ ఫస్ట్ క్వార్టర్‌లో కంటే ఎక్కువ వచ్చింది. ఫస్ట్ క్వార్టర్‌లో మీరు పరిపాలన చేసిన రోజులలో వచ్చిన ఆదాయం కంటే ఇప్పుడు అదనంగా వచ్చింది. మేము పన్ను వేయము. ఎవరినీ బాధ పెట్టకుండా ఏమీ లేకుండానే కలెక్షన్స్ నవ్యంగా చేసినందువల్ల వచ్చినటువంటి ఆదాయం అని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మేము వచ్చిన తర్వాత మీరు ఏమి సాధించారని, సంపాదించారని వారు అడిగారు. వారు బహుశా ఫైనాన్సు మినిష్టరుగా చేయలేదు. కాబట్టి వీటిలోని మతలబు మీకు అర్థం కావడం లేదు. అధ్యక్షా, అసలు ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తామని ఇంత మాసివ్ ప్రోగ్రాం పెట్టుకుంటే ఎలా? ఎలా మీట్ చేస్తారు, ఏమిటని అడిగారు.

అధ్యక్షా , ' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ' అంటే మొన్న 2002-03 అకౌంట్స్‌ని ఆయన ఆడిట్ చేసి మూడు పుస్తకాలను ఇచ్చాడు. ఇవ్వాళ దానిని అందరికీ ఇచ్చాను. బహుశా వారు ఇంకా చూచి ఉండరు. చూసిన వాళ్లు ఎవరైనా ఉంటే వారికి ధన్యవాదాలు. లేకపోతే దయచేసి చూడమని కోరుతున్నాను. దానిలో వారు ఒక మాట అన్నారు. అధ్యక్షా, ' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ' ఏమన్నారంటే at the end of March, 2003 the uncollected revenue in Sales Tax, State Excise Duties, Motor Vehicle Tax, Stamp Duty and Registration Fees, Purchase Tax on Sugarcane and tax and duties on electricity etc., amounted to Rs. 3020.80 crores; of which, Rs. 1320.80 crores were pending for more than five years. అధ్యక్షా, రావల్సింది రూ. 3వేల 20 కోట్ల, 80 లక్షలు అయితే వారు చేసిన ప్రయత్నాలు చూసినా కూడా డబ్బు రాకుండా ఆగిపోయింది. రూ. 1320 కోట్ల 80 లక్షలు . వారు చేసిన ప్రయత్నాలు మంచివి అయితే, మంచి చేసి ఉంటే , ఆ మంచి ఎక్కడ ఆగిపోయిందో చూసి అక్కడ నుంచి మొదలు పెట్టి ఈ డబ్బును వసూలు చేయడానికి ప్రయత్నిస్తాం. ఆ రకంగా గ్యాప్ కొంత తగ్గించవచ్చు.

రెండవ పాయింట్ during the year 2002-03 under Assessment/Short Levy/Loss of revenue amounting to Rs. 1760.92 crores in 3159 cases was revealed. అధ్యక్షా, 3,159 కేసులలో అండర్ ఎసెస్‌మెంట్ కానీ, షార్ట్ లెవీ గానీ, లాస్ గానీ సరిగా రావలసినటువంటి పన్ను రాబట్టకుండా పదిలింది రూ 1760,92 లక్షలు. కాబట్టి 2002-03 లో లేటెస్ట్‌గా, ఏ కారణంతో మీరు ప్రయత్నం చేయలేదని అడగను. మీరు సదుద్దేశ్యంతో ఆగారేమో నాకు తెలియదు. మేము డబ్బు రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. Sales Tax deferment and exemptions sanctioned amounting to Rs. 3719.46 crores granted to 8 mega projects were found to be irregular. అధ్యక్షా, ఇది నా మాట కాదు . ' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ' రాసిన మాట. అది ఇర్రెగ్యులర్ అని అన్నారు. నేను రూ. 3,719 కోట్లు కూడా ఊరికేనే ఎవరికి ధారాదత్తం చేశారని ఆరోపణ చేసే నీచమైన స్థాయికి రాను. కొన్ని కొత్త పరిశ్రమలు ఏవైనా రావలసి ఉంటే, అవి రావడానికి ఇంటెన్సివ్ కింద వచ్చారో, ఏమి చేశారో, ఎగ్జామిన్ చేయాలి. అయితే ఒక మాట మాత్రం సీరియస్‌గా తీసుకోవాలి . ' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ' సుప్రీం కోర్టు జెడ్జీ స్టేటస్ ఉన్నటువంటి వాడు. అకౌంట్స్‌కు సంబంధించిన అంతవరకు his word is final. ఆయన ఆడిట్ చేసి ఆయనకు ఎవిరి మీదా కోపం లేదు. ఏ పార్టీ వాడూ కాదు. ఆయన చేసినటువంటి కామెంట్ ఇర్రెగ్యులర్‌గా ఉంది. అది కొంచెం ఆలోచించవలసిన విషయం . అలాగే అధ్యక్షా,

Stamp duty, registration tax on vehicles, rural development cess of Rs. 50.81 crores were short levied in 41 circles in 1213 cases. 1213 కేసులు ఇలా అనేకమైన కామెంట్స్‌ను ఆయన చేశారు. ఇవన్నీ జాగ్రత్తగా చూసి దానిలో రాదగిన డబ్బు ఎంత? దీనిని రాబట్టడం ఎలా? ఆ రాబట్టే సందర్భంలో మిత్రులు ఇందాక చెప్పారు. మా సలహాలు తీసుకోండి అని. తప్పకుండా తీసుకుంటాము. నేను ఆషామాషీగా చెప్పడం లేదు. నేను అవసరం వచ్చినప్పుడు రామకృష్ణుడి గారి దగ్గరకు నేనే వచ్చి, ' రామకృష్ణుడు గారూ ఇబ్బంది ఉంది నాకు సలహా చెప్పమని ' అడుగుతాను. దేవేంద్ర గౌడ్ గారినీ అడుగుతాను. చంద్రబాబు నాయుడుగారిని కుడా వారు అంగీకరిస్తే , ఆయనకు నా మీద కోపం లేకపోతే ఆయన దగ్గరకు కూడా వచ్చి అడుగుతాను నాకు ఏమీ ఇబ్బంది లేదు.

(అంతరాయం)

జనార్దన రెడ్డి గారూ , దయచేసి మా ఇద్దరికీ తగాదా పెట్టి ఆనందిద్దామని అనుకోకు.

అధ్యక్షా, ' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ' మరి కొన్ని ప్రధానమైనటువంటి , మరి కొన్ని హైలైట్స్ కూడా ఈ సందర్భంలో సభ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉంది. The total expenditure in 2002-03 has increased by Rs. 1573 crores over previous year mainly due to increase in interest payment by Rs. 1547 crores. The expenditure on general service and interest payment considered as non-developmental expenditure together accounted to 36% in 2002-03 as against 28% in 1998-99. On the other hand, the developmental expenditure has been accounted for 60% in 2002-03 as against 62% in 1998-99.
రా. 10.00

అధ్యక్షా, కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్, ఎక్స్‌పెండించర్ కూడా 1998-99లో వారు పరిపాలన చేసిన రోజుల్లోనే ఇంత కంటే మెరుగ్గా చేశారు. చివరకు వచ్చేటప్పటికి కొంచెము పదను తగ్గిందనో లేకపోతే బాగా లేదని అన్నారు. ఇంకోక మాట చెప్పాలి, ఈ ప్రభుత్వం పైదొలిగేనాటికి అసలు లాస్టు క్వార్టర్‌కి బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టి డబ్బు రిలీజ్ చేశారా? జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఫస్టు క్వార్టర్ అంటే ఎన్నికలు వచ్చే ముందు మీరు బడ్జెట్‌లో ప్రొవిజన్ ఎక్కడైనా రిలీజ్ చేశారా? రామకృష్ణుడుగారు గుర్తుకు తెచ్చుకోండి. చేయలేదు, వాళ్లేమో అప్పులు చేసి వెళ్లారు. బాకిలు ఎగగొట్టిపెళ్లారు. అది కట్టేబాకీలు మా మీద పడ్డాయి, తరువాత వచ్చాము కదా? ఎలా ఉందంటే, 5 గురు స్నేహితులు కలసి ఉన్నారు. ఒకడు ఏమన్నాడు అంటే తిన్దాం, తిన్దాం అన్నాడు, రెండవ వాడు ఏమన్నాడు అంటే ఎక్కడ నుంచి తెచ్చుకు తిన్దాంరా అన్నాడు, మూడువ వాడు అప్పతెచ్చుకొని తిన్దాం అన్నాడు, 4వ వాడు అప్పు ఎట్లా తీరుస్తాము అన్నాడు, 5 వాడు ఎగగొట్టిపోదామని అన్నాడు. వాళ్ల పరిపాలన చేసి ఒక క్వార్టర్‌కు డబ్బు రిలీజ్ చేయకుండా, ...

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారు, ఫైనాన్సు మంత్రిగారు పాపం డబ్బులు మొబలైజ్ చేయాలి. చాలా మంది ఫ్రీ ఎంట ర్‌టైన్‌మెంటు చూస్తున్నారు. వీళ్ల అందరి మీద ట్యాక్సి వేస్తే ఫ్రీ ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి చాలా బాగా వస్తుంది. రోశయ్యగారు బహుశ రికార్డ్సు అన్ని చూసి వుంటారు, లాస్టు క్వార్టర్‌లో పేమెంట్సు అన్ని అయ్యాయి, ఇన్‌సెంటివ్స్ రావడంలో లేటు అయినది అదే విధంగా ఎస్ఎఎన్ రావడంలో కొంత లేటు అయినది. ఒక వారం రోజుల్లో 10 రోజులో గ్యాప్ వుంటే ఉండవచ్చు. At the end of last year we have paid everything. ఇవాళ చూస్తే మైనస్ బ్యాలెన్సు ఉంది, క్లోజింగ్ బ్యాలెన్సు ఓపెనింగ్ బ్యాలెన్సు ఎంత ఉంది అనేది కూడా తెలుసుకోవలసిన అవసరం వున్నది. పరఫెక్టుగా చూసి వుంటారు, చూసి

వుండి, ఇట్లా మాట్లాడుతున్నారు కాని క్యాష్ మేనేజ్‌మెంటులో ఒక వారం రోజులో, 10 రోజులో గ్యాప్ వుంటుంది. ముందువుంది ముసళ్ల పండగ ఫైనాన్సు మంత్రిగారు ఎర్‌రెస్పాన్సుబుల్‌గా మాట్లాడ కూడదు. 5, 10 రోజులు క్యాష్ మేనేజ్‌మెంటులో కొంత డిఫరెన్సు వచ్చినప్పుడు అటోమేటిక్‌గా లాస్టు క్వార్టర్ మనకు వచ్చినటువంటి పవర్ ఇన్‌సెంటివ్స్ కాని లేకపోతే ఎస్ఎఎన్ ఇవి అన్ని రావడంవల్ల అదే విధంగా మనకు ఇరిగేషన్ బాండ్స్ వచ్చాయి. అదే విధంగా ఫిసికల్ ఇన్‌సెంటివ్స్ వచ్చింది. ఇవి అన్ని వచ్చిన తరువాత పే చేయగల్గాము. పే చేయకపోవడం అనేది లేదు. మీ దగ్గర రికార్డ్సు వుంటే మళ్లీ ఒకసారి పెరిఫై చేసుకుంటే బాగుంటుంది. మేము చాలా స్పెసిఫిక్‌గా అడిగాము, ఎస్, మొబలైజ్ చేయండి, మేము కాదనడం లేదు. మీకు చాలా ఎమౌంట్ కావాలి, ఇంత ఎమౌంట్ ఏ విధంగా రిసోర్‌సెస్ వస్తాయి అనేటటువంటిది చూడాలి. విజన్ 2020 గురించి చెప్పారు, 30 లక్షల కోట్ల రూపాయులు కావాలి, మీరు ఒకసారి రికార్డు చూడండి, 1995-96లో ఎంత పబ్లిక్ ఇన్‌వెస్టుమెంటు జరిగింది, ఎంత ప్రయివేటు ఇన్‌వెస్టుమెంటు జరిగిందో ఒకసారి చూడండి. దానికి గ్రోత్ రేటు ప్రొజక్టు చేసి చూడండి. విజన్ 2020లో మీరు చూసినట్లయితే ఫస్టు ఫేజ్ 1995-96 నుంచి 2000-01వరకు, మీరు డైరక్టర్, స్టాటిస్టిక్సును పిలిపించుకొని చూడండి. దాంట్లో ఎచ్‌వ్ చేశామో లేదో, ఏ క్వార్టర్లో ఎచ్‌వ్ చేయలేదో మీరు చూడండి.అంతే కాని, ఉట్టిగే పిట్ట కథలు చెప్పి మామూలు కథలు చెబితే కుదరదు. ఫిగర్సు అన్నీ కూడా మీ రికార్డ్సులో ఉంటాయి. రోశయ్యగారు చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. ఐ నెవర్ సెడ్ స్టోరీస్, మీకు డబ్బు కావాలి కాబట్టి రిసోర్‌సెస్ మొబలైజ్ ఏట్లా కావాలి అనేది చెప్పాలి, కాగ్ 3 వేల కోట్ల పైచిలుకు అన్‌కలెక్టడ్ మనీ వుందని దాంట్లో క్యాటగిరిస్ చెప్పమనండి, దేనికి కలక్టు కాలేదు, క్యాటగిరిస్ చెప్పడం లేదు. ఎందుకు కలక్టు కాలేదు చెప్పడం లేదు. కాని 3 వేల కోట్లు కలెక్టు కావాలని చెబుతున్నారు. ఎంత పెండింగ్ చెప్పాలి, కాగ్ రిపోర్టు అనేది ప్రతి సంవత్సరం ఇస్తారు. I never said any stories. Let us wait and see for one more year. కాగ్ రిపోర్టులో ఏమి వస్తుంది చూద్దాము.

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, నేను ఉన్న మాట చెప్పాను ఒకటి. నేను పిట్ట కథలు చెప్పాను అన్నారు, పిట్ట కథలు అందరికి వస్తాయా? మీకు పిట్టలు కథలు రావు నీకు వచ్చే కథలు వేరే వస్తాయి, నేను పిట్ట కథలు చెప్పినా కూడా, మోస్టు ఏప్రాప్రియేట్‌గా మీరు చెప్పిన మాటకే జవాబు చెబుతున్నాను తప్ప బౌట్ ఆఫ్ ట్యూన్ ఎక్కడ లేదు. ఇన్ని సంవత్సరాలుగా వారు ఫైనాన్సు మినిష్టర్‌గా చేశారు. కంట్రోల్ ఆండ్ ఆడిటర్ జనరల్ ఊరికే కామెంటు చేస్తారు తప్ప, వివరాలు అన్ని రాసి ఇచ్చి, కూడికలు, తీసివేతలు ఇచ్చి ఇవి అన్ని తీసుకొనివెళ్లి రామకృష్ణుడుగారికి చూపించమని ఇస్తారా?

SRI Y. RAMAKRISHNUDU: Again, he is doing a mistake. Again, he is misleading. కాగ్ రిపోర్టులో ఫస్టు పేజిలో బ్రీఫ్‌గా అక్కడ క్కడ ఒక లైనో, రెండు లైన్సో ఇస్తూవుంటారు. ఫలనా పేజిలో దీనియొక్క ఫుల్ ఇన్‌ఫర్మేషన్ Let the Finance Minister wait for full information published in the CAG Report. అంతే కాని ఈ రెండు లైన్సు చదువుకోవడం కాదు. ఎందుకు ఏక్యాటగిరిలో ఏమి వున్నది, అనే అటువంటిది దాంట్లోనే ఫుల్ ఇనఫర్మేషన్ వుంటుంది, తెలుసుకొని చెప్పవలసిన అవసరం వున్నది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒకసారి రికార్డ్సు తిరగవేయండి. నేను ఏమన్నాను కాగ్ రిపోర్టు ప్రొద్దున ఇచ్చాము. ఇంతవరకు చాలామంది చదివి వుండరు అని చెప్పానా ? లేదా? అందుకని నేను చెప్పేది ఒకటే. కంట్రోల్ ఆండ్ ఆడిటర్ జనరల్, వారు అన్నట్టు బ్రీఫ్‌గానే వుంటుంది. ఆ బ్రీఫ్‌గా ఉన్నటువంటిదే

.....

(అంతరాయం)

ఇప్పటికే కొంచెము కష్టం అయినటువంటిని చెప్పాను, మా బండారమా, అందుకనే వద్దు వద్దు అని గోల పెట్టారు. జనార్దనరెడ్డిగారు వెనుక అయితే ఇక్కడ ఏమి జరిగేది బయట వాళ్లకు తెలిసేది కాదు. చంద్రబాబునాయుడుగారి కృషివల్ల లైవ్ టెలికాస్టు పెట్టించాడు, ఆంధ్రప్రదేశ్‌లో జనం అంతా చూస్తున్నారు, ఎవరి బండారం ఏమిటో, ఎవరిగోల ఎమిటో, ఎవరు చెబితే జనం అంతా ఏమి అంటున్నారో చూడకుండా వుంటారా? మనం దాచి పెడితే కూడా దాగదు అది . మనందరికి నేను చెబితే మిగతా వాళ్లకి వర్తించదా? కాకపోతే ఒకటి ఏమంటే మీరు కొంచెము నా కంటే ఉన్నారు. కాబట్టి మీది ఎక్కువగా కనబడుతుంది. నాది సన్నగా పీలగా కనబడుతుంది అంతే తేడా? బహుస నేను ఇప్పటికే కొంచెము మనసుకు కష్టం పెట్టే మాటలు కొన్ని చెప్పాను. అంతే కాకుండా గౌరవ మిత్రులు చాలామంది మాట్లాడారు. ముఖ్యంగా అక్బర్‌ఉద్దీన్ మాట్లాడిన మాటాలు మిగతా వాళ్లకి ఎట్లాంటి ఇంప్రెషన్ కల్గిందో తెలియదు కాని మంచి బ్రైట్ ఫ్యూచర్ ఉన్నటువంటి యంగ్‌స్టర్‌గా తాను చెప్పదల్చుకుంది వెరీ పరఫెక్టుగా చెప్పాడు. ముస్లిం మైనారిటిస్‌కు అదనపు సహాయం కావాలి అనే విషయంలోకూడా ఎక్కడ బ్లింక్ చేయకుండా మాటలు చాలా గట్టిగా చెప్పారు. తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచించి కార్పోరేషన్‌కి ఇచ్చింది 50 కోట్ల రూపాయలు అన్నారు, నిజమే మెట్రో వాటర్ సప్లయికి 50 కోట్ల రూపాయలు, ఇది అది కలిపి ఇచ్చాము. ఏమైనా మీ డిమాండ్ పూర్తిగా కాకపోయినా ఈ సంవత్సరం కొంత అదనమైన సౌకర్యం కల్పించే దానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాను.

రా.10.10

అధ్యక్షా, ఇండివిడ్యువల్‌గా మాట్లాడిన మిత్రులందరూ చెప్పినని నోట్ చేసుకున్నాను. వాటికి నావద్ద రెడీగా సమాధానాలు లేవు. ప్రధానమైన అంశాలకు సంబంధించిన సమాచారం మాత్రమే నావద్ద ఉన్నది. దేవేందర్‌గౌడ్‌గారు అయితే మార్క్స్, లెనిన్‌వరకు వెళ్లారు. అంతవరకు వెళ్లకుండా మన దేశం, మన కథ వరకే నేను మాట్లాడాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి: మార్క్స్, లెనిన్‌వరకు ముఖ్యమంత్రిగారు వెళ్లారు.

శ్రీ కె. రోశయ్య: నేను సభలో ఉన్నాను. దేవేందర్‌గౌడ్‌గారు చెప్పిన మాట విన్నాను. ఆ మాటను దృష్టిలో పెట్టుకునే అన్నాను. నాకు అది తెలియదు, మన వరకే కుదించుకుని నేను మాట్లాడాను. ఇండివిడ్యువల్‌గా సభ్యులు ప్రస్తావించిన వాటిని పరిశీలించి చెబుతాను. మంచి డిమాండ్స్ వచ్చాయి. పరిపాలనలో కావలసిన మార్పులు తీసుకురావాలని చెప్పారు. కరప్షన్‌గురించి ఒకరిద్దరు మిత్రులు మాట్లాడారు. కరప్షన్‌ను తగ్గించవలసిన అవసరం ఉన్నది. దీనిని తగ్గించటానికి ప్రయత్నం చేస్తాము, జవాబుదారీ ప్రభుత్వం ఇవ్వటానికి ప్రయత్నం చేస్తాము. ఏ లక్ష్యాలైతే పెట్టుకున్నామో వాటిని సాధించటానికి అవిరళమైన కృషిచేస్తాము. అందుకు మీ అందరి తోడ్పాటు కూడా కావాలి. సమారు గత పదేళ్లుగా వ్యవసాయరంగం నిర్లక్ష్యం చేసిన కారణంగా 24% కంట్రిబ్యూషన్ కాస్త 13%నికి తగ్గిపోయింది. ఈ సంవత్సరం అగ్రికల్చర్ సెక్టార్‌కు 42% పైచిలుకు నిధులు అదనంగా పెట్టాము. అన్ని సెక్టార్లకు జాగ్రత్తగా కేటాయింపులు చేశాము. ఏ సెక్టార్‌కు ఎంత అవసరమో అంత పెట్టామని భావించటంలేదు. మనవద్ద పిండి ఎంత ఉంటే అంతమేరకు రొట్టె చేసుకుంటాము. ఇది తరతరాలుగా వస్తోన్న సామెత. పిండి ఎక్కువ ప్రోగుచేస్తే పంపిణీ చేసేప్పుడు ఎక్కువ

ఇస్తాము. పిండి ప్రోగుచేయకుండా పంపిణీచేయటం కష్టమౌతుంది. నేను చెప్పిన ఈ నాలుగు మాటలు విని డిమాండ్స్ ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(ఆమోదించబడినది)

MR. SPEAKER: The question is:

" That the Andhra Pradesh Approprifation Bill, 2004 be takne into cofnsideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

" That Clause 2 and 3 Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill "

(Pause)

The motion was adopted and Clause 2 and 3 Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROFSAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesg Appropriation Bill, 2004 be passed"

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesg Appropriation Bill, 2004 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

పన్నెండవ శాసనసభ మొదటి సమావేశ కాలంలోని రెండవ సమావేశపు గణాంక వివరములు

Andhra Pradesh Legislative Assembly's statistics for the second meeting of the 1st Session started from 21-06-2004 to 29-07-2004.

Number of days	---	28days
Number of hours	---	177 hours 16 minutes
Number of Starred Questions answered (Orally)	---	231
Number of Unstarred Questions answered	---	20
Number of Short Notice Questions answere	---	34
Number of Supplementaries answered	---	1082
Notice 304 ____ and statement made by the ministers	---	6
Number of answers placed on the table of the House on 29-07-2004	---	98
Number of answers to Unstarred Questions placed on the table of the House on 29-07-2004	---	18
Number of answers to Short Notice Questions placed on the table of the House	---	77
Number of speeches made by the members	---	428
Number of statements made by the ministers	---	48
Number of Bills introduced	---	8
Number of Bills passed	---	7
Number of Short Discussions	---	3
Number of Committee reports laid on the table of the House	---	6

PARTY-WISE POSITION IN THE ASSEMBLY AS ON 29-072004:

I.N.C.	---	185
T.D.P.	---	46
T.R.S.	---	25
C.P.I.(M)	---	09
C.P.I.(I)	---	06
M.I.M.	---	04
B.J.P.	---	02
Janata Party	---	02
B.S.P.	---	01
S.P.	---	01
Independents	---	11
Vacant (including one To be nominated)	---	3
TOTAL =		295

MADAM SPEAKER: I, now, with the consent of the House is adjourned *sine die*.

(The House then adjourned *sine die* at 10.18 P.M.)